# సంఘ కాపరులు

## పరిచర్య విధి విధానాలు



ఈ బోధనా పుస్తకంలోని విషయాంశాలను మా 'చర్చ్ ఆఫ్ హోప్ ట్రయినింగ్ మాన్యువల్'' నుండి సేకరించినవి. ఈ బోధనాంశాలను సంఘకాపరుల వర్క్‌షాప్ మార్గదర్శక పుస్తకంతో కలిపి ఉపయోగించుకోవచ్చు.,


సంకలనం :

**కాన్‌రాడ్ ఫెంటన్**

అనువాదం :

**దేవదాస్**

**పాస్టర్ జె.విజయకుమార్ ఆమోస్**

సంఘకాపరులు:
**పరిచర్యా విధి విధానాలు**

సంకలనం :
**రెవ. కాన్‌రాడ్ ఫెన్‌టన్**

అనువాదం :
**దేవదాస్**
**పాస్టర్ విజయకుమార్ ఆమోస్**
**పాస్టర్ జాషువ టైటస్**

ప్రతులకు :
**డా॥ పి.జాన్‌మార్క్**
డబ్ల్యు.యం.ఇ.చర్చ్ ఆఫ్ హోప్
గోపాలపురం, సూర్యాపేట జిల్లా.
ఫోన్ : 08684-225483,
సెల్ : 98482 61829.

ప్రింటింగ్ :
**పిఆర్ ప్రింట్‌ప్రెస్**
ఫ్లాట్ నెం. 202, కళ్యాణ్ ఆర్కేడ్,
మియాపూర్ క్రాస్ రోడ్, హైదరాబాద్.
సెల్ : 7386608079,

Notes complied by : **Rev. CONRAD FENTON**
Covering Church : Church of Hope Inc
GPO Box 3552, Melbourne, 3001.
No Copyright
Please reproduce as much as you want
web site : www.coh.org.au

# కృతజ్ఞతలు

## సంఘ కాపరులు - పరిచర్యా విధి విధానాలు

దేవుని మహాకృప ద్వార "Pastor's Work Shop Teaching Notes" రెవ. కాన్‌రాడ్ ఫెన్‌టన్ చర్చ్ ఆఫ్ హోప్ (ఆస్ట్రేలియా) గారి ద్వారా రచించబడినది. రెవ. కాన్‌రాడ్ ఫెన్‌టన్ గారిని డా॥ కె.యన్.సిల్వి సిలోయంగారు సూర్యాపేట పట్టణమందు పాస్టర్స్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి 100 మంది దైవజనులను సంఘము అభివృద్ధి, చిన్న బృందాలుగా తయారు చేయు విధానము గూర్చి బోధించిరి. దానినే ఇంకా ఆంధ్ర రాష్ట్రంలో 23 జిల్లాలలో ఫెరిసాస్ ప్రెయర్ నెట్‌వర్క్ ద్వారా చర్చ్ ఆఫ్ హోప్ వారు ఈ నోట్స్‌ను ఇంగ్లీష్ నుండి తెలుగులోనికి అనువదించి ముందు 1000 కాపీలను ముద్రించిరి.

ఈ పుస్తకము ముద్రించుటకు సహాయం చేసిన "రెవ. కాన్‌రాడ్ ఫెన్‌టన్" గారికి, తెలుగులో అనువాదం చేసిన రెవ. దేవదాస్, ఆమోస్ గారికి, సూర్యాపేట పట్టణమునకు కాన్‌రాడ్ గార్ని పరిచయం చేసిన డా॥ కె.ఎన్.సిల్వి గారికి, చర్చ్ ఆఫ్ హోప్ వర్క్ షాప్స్‌లో అనువాదం చేయుచు మమ్ములను బలపర్చుచున్న దైవసేవకులకు ఈ పుస్తకం ముద్రించుటకు సహకరించిన శ్రీ పి.జి.రమేష్‌నాయుడు, పి.ఎ.రాజు, నియోఎరా ప్రింట్‌మీడియా, మియాపూర్ గార్లకు నా వందనములు.

ప్రతి సంఘ కాపరి ఇందులోని ప్రతి పాఠమును చదివి మీ పరిచర్యలను అభివృద్ధి పరచుకొనగలరని ఆశిస్తున్నాను. దేవుడు ఈ పరిచర్యలను దీవించునుగాక!

**డా॥ పి.జాన్‌మార్క్**
డబ్ల్యు.యం.ఇ. చర్చ్, గోపాలపురం
సూర్యాపేట, నల్లగొండ

## ముందు మాట

మన ప్రభువును, రక్షకుడయిన యేసుక్రీస్తు నామములో ఈ ''సంఘ కాపరులు - సంఘ పరిచర్యా విధి విధానాలు'' పుస్తకం ''Pastor's Work Shop Teaching Notes'' పరిశుద్ధాత్మ ద్వార ప్రేరేపించబడి భారతదేశంలో ప్రభురాజ్య విస్తరణను కోరుచు, ఆంధ్రప్రదేశ్‌లో పాస్టర్స్ వారి సంఘములను అభివృద్ధి చేసుకొనుటకు ఈ టీచింగ్ నోట్స్ తెలుగు అనువాదం చేయించి పుస్తక రూపంలో మనకు అందించిన రెవ. కాన్‌రాడ్ ఫెన్‌టాన్ గారిని అభినందిస్తున్నాను.

రెవ.కాన్‌రాడ్ ఫెన్‌టన్ గారి ద్వార మొదటిసారిగా నల్గొండ జిల్లా, సూర్యాపేట నందు 100 మంది పాస్టర్స్‌తో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసితిమి. ఈ కాన్ఫరెన్స్‌లో వారి బోధనలు మరువలేనివి. సంఘ అభివృద్ధి కొరకు సంఘ కాపరి ఏ విధమైన పరిచర్య చేయాలో చిన్న బృందాల పరిచర్యలు ఏర్పాటు చేసి సంఘములు స్థాపించు విధము గూర్చి బోధించిరి. దానినే ఇంగ్లీష్‌లో టీచింగ్ మ్యాన్యువల్స్‌గా మాకందించిరి. దీనిని తెలుగులోనికి అనువదించి అనేకమందికి అందజేయవలెనని కోరినప్పుడు భారంతో సహాయం చేసిన కాన్‌రాడ్ గారికి వందనములు. దీనిని తెలుగులో అనువాదం చేసిన దేవదాస్, పాస్టర్ ఆమోస్ గారికి, పుస్తకరూపంలో అందించిన పాస్టర్ జాన్‌మార్క్ గారికి నా అభినందనలు. ఈ టీచింగ్ నోట్స్ అనేకమంది దైవజనులు సేవ పరిచర్యలు అభివృద్ధి పొందాలని కోరుచున్నాను.

ప్రభువు పరిచర్యలో
**డా॥ కె.ఎన్.సిల్వి సిలోయం**
సిలోయం ఇవాంజికల్ మిషన్
సూర్యాపేట, నల్లగొండ

# పాస్టర్స్ వర్క్‌షాప్ మార్గదర్శక పుస్తకము నుండి సేకరించి బోధించిన బోదనాంశాల

**విషయాంశాలు**

**1. ఒకటో అంశము**

నాయకత్వ, శిష్యత్వ పుస్తకంలోని విషయాంశాలు (బోధన నం.1)
క్రైస్తవుడైన ప్రతి గొప్ప నాయకుని తమ జీవితాన్ని గురించి, సంఘాన్ని గురించిన స్పష్టమైన దర్శనం ఉంటుంది.
పరిచర్య శిక్షణా వర్క్‌షాప్ పుస్తకం (మాన్యువల్) (బోధన నం. 15) దర్శనం గల నాయకునిగా (భాగం ఎ)
పరిచర్య శిక్షణ వర్క్‌షాప్ పుస్తకం (బోధన నం.16) గల నాయకునిగా (భాగంబి)
నాయకత్వ, శిష్యత్వపు పుస్తకంలోని విషయాంశాలు (బోధన నం. 26) సంఘ నాయకులందరికి ముఖ్యమైనదాన్ని గురించిన విషయాంశాలు (ఈ బోధన ఎన్నిక చేసిన కొన్ని పఠనాంశాలు) "కింగ్స్ క్రాస్ చర్చ్'' ని గురించి "చర్చ్ అఫ్ హోప్''కు గల దర్శనం.

**2. రెండో అంశము**

నాయకత్వం, శిష్యత్వం, పుస్తకంలోని విషయాంశాలు (పరిచయం) దేవుని వాక్యం, మీద మీ జీవితాన్ని కట్టుకొనుట.
నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాలు (బోధన నం. 30) జవాబు పొందిన ప్రార్ధనకు కొన్ని ముఖ్యాంశాలు.
దేవునితో ఐక్యత, సాన్నిహిత్యం కలిగి వుండడంలోని ప్రాముఖ్యత (కెన్యాలోని వర్క్‌షాప్‌లలో కాన్‌రాడ్ ఫెన్‌టన్ చేసిన బోధనా సంకలనాలు).

**3. ముడో అంశము**

నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాలు (బోధన నం.9) మంచి నాయకుడు ఇతరులకు ఉపదేశిస్తాడు.
పరిచర్యా పుస్తకం (బోధన నం.4) పరిణితి చెందిన విశ్వాసులతో సంఘాన్ని కట్టుట.
భాగం 1 : సిద్ధాంతపరమైన నమ్మకాలు (మన విశ్వాసాన్ని వ్యక్తం చేయుట)
భాగం 2 : మన విశ్వసం యొక్క మొదటి మూడు పునాదులు.
పరిచర్యా పుస్తకం (బోధన నం.33) అనుభంధము 1. పన్నెండు మంది సిద్దాంతం.
పరిచర్యా పుస్తకం (బోధన నం.17) మంచి నాయకునికి అన్వయాలు.

**4. నాల్గవ అంశం**

పరిచర్యా పుస్తకం (బోధన 19)
ప్రయోజనకరమైన పరిచర్యా జట్టులను కలిగి ఉండుట (నాయకత్వం)

**5. ఐదవ అంశం**

నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయంలో విషయాంశాలు (బోధన నం.6) మనం సేవ చేయడానికి పిలువడ్డాం.
నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాలు (బోధన నం.8) పరిచర్యా పుస్తకం (బోధన నం.9) కలుపబడింది. రాజ్యశక్తి (పరిశుద్దాత్మను పొందుట)

**6. ఆరవ అంశం**

పరిచర్యా శిక్షణ పుస్తకం (బోధన నం. 11)

కృపా సువార్త

**7. పరిచర్యా పుస్తకం (బోధన 2)**

నిరీక్షణా సంఘం (చర్చి ఆఫ్ హోప్) క్రైస్తవ పునాదుల ప్రధాన విలువల పుస్తకం (Extracts from Church of Hope Christian Foundations Manual).

**ముంగింపు :** .........జ్ఞానములవారు ఇతరులను రక్షించుదురు (సామెతలు 11:30). జాన్ హార్పర్ (నిజమైన విశ్వాస వీరుడు)

**అంశము 1 : ఎన్నిక చేసిన బోధనలు**

నాయకత్వం, శిష్యత్వం పుస్తకం వివరణలు (బోధన నం.1) క్రైస్తవుడైన ప్రతి గొప్ప నాయకుని తమ జీవితాన్ని గురించి, సంఘాన్ని గురించిన దర్శనం ఉంటుంది,

దేవుడు హబక్కూకుతో చదువువాడు పరుగుత్తుచు చదువ వీలుగునట్లు నీవు ఆ దేవుని విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము అని చెప్పాడు (హబక్కూకు 2:2)

దేవుని స్పష్టమైన దర్శనం నాయకుణ్ణి కేంద్రంగా క్రమశిక్షణతో వుండేందుకు సహాయం చేస్తుంది. నాయకుడు ఫలవంతమైన జీవితాన్ని జీవించేందుకు, దేవుడిచ్చిన దర్శనం సహాయం చేస్తుంది.

“దేవోక్తి లేని యెడల జనులు కట్టులేక తిరుగుదురు. ధర్మశాస్త్రము అనుసరించువాడు ధన్యుడు” అని సామెతల గ్రంథం వివరిస్తోంది.

నాయకులు క్రమశిక్షణతోను, దైవభక్తిగల జీవితాన్ని జీవించేందుకు దేవుని దర్శనం సహాయం చేస్తుంది. దర్శనం లేనివారు తప్పు నిర్ణయాలు చేసి వారి జీవితాలను కలలను సులభంగా నాశనం చేసుకొంటారు (1 పేతురు 5:8) (యోహాను 10.10).

సంఘ నాయకులందరు తప్పిపోయిన వారికి సువార్తను బోధించాలంటే వారి దగ్గరకు వెళ్ళాలన్న ఎడతెగని కోర్కె, దర్శనం వుండాలి.

ఎవరు కూడా నశించకూడదన్నది దేవుని ఆకాంక్ష (లూకా 15:1-7).

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా అయన తన అద్వితీయ కుమారునిగా పుట్టివానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశించక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యోహాను 3:16) తాను కాపరిగా వున్న సంఘం తప్పిపోయిన వారికి సువార్త చెప్పి, వారిని శిష్యులుగా చేయాలన్న దర్శనం సంఘ నాయకునిగా తనకున్నదో లేదో ముందతడు తెలుసుకోవాలి. తన జీవితాన్ని గురించి స్పష్టమైన దర్శనం, ఆసక్తి సంఘ నాయకునికి కూడా వుండాలి.

“మరియు వాటియందు మనము నడుచుకొనవలెను దేవుడు ముందు సిద్ధపరిచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసు నందు సృష్టింబడినవారమై ఆయన చేసిన పనియై యున్నాము (ఎఫెసి 2:10)

మనము కూడా స్పష్టమైన దర్శనం వుంటే మన జీవితాలల్లో నిరుత్సాహాలు, లేక గొప్ప శోధనలు, కష్టాలు బాధలు బాధలు వచ్చినప్పుడు వాటిని అధిగమించడానికి సహాయం చేస్తుంది.

దేవుడనుగ్రహించే ప్రతి దర్శనం ఇతరులకు దేవుడనుగ్రహించిన లక్ష్యన్ని నెరవేర్చేందుకు సహాయం చేయగలిగేట్టు చేస్తుంది.

మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము యిచ్చుటకును వచ్చెను అని యేసు ప్రభువు కూడా చెప్పాడు (మార్కు 10:45) ఇంకా గోధుమ గింజ భూమిలో పడి చారకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారంగా ఫలిచునని కూడా యేసు చెప్పాడు (యోహాను 12:24).

మన జీవితాన్ని గురించి మనం ఆలోచించినదానికంటే, ఊహించినదానికంటే మనలను గురించి దేవునికి గొప్ప ప్రణాళిక వుంది ( ఎఫెసి 3:20) మన ఉద్దేశాలను (ప్రణాళికలను) మనం దేవునికి అప్పగించాలి (సామెతలు 1:3) మన జీవితాన్ని గురించి, మన సంఘాన్ని గురించి ఆయన దర్శనం ఏమిటో తెలుసుకోవడం కోసం ప్రత్నించాలి. దర్శనాన్ని కోరే నాయకుడు తన జీవితం, సంఘాన్ని గూర్చి దేవుడి ఉద్దేశాన్ని తెలుసుకోడానికి, తెలుసుకొని దాన్ని అనుసరించడానికి నిర్ణయించుకోవాలి. ( ఎఫెసి 2:10).

దర్శనంతో నాయకులు దేవుని ఉద్దేశాలను తెలుసుకోవడం కోసం ప్రార్థనా పూర్వకంగా ప్రయత్నించాలి. స్పష్టమైన వ్యూహాలతో తన దర్శశనాన్ని అమలుచేయడానికి విశ్వాసంతో అడుగు వేయాలి. నడిపింపు రక్షణ పొందిన వారు, పరిణితి పొందిన శిష్యులను పరిచర్యకు సిద్ధపరిచి, అధికారమిచ్చిన వారిని లేవనెత్తాలి.

### పరిచర్య శిక్షణ వర్క్‌షాప్ పుస్తకం (బోధన నం.15)

## దర్శనంగల నాయకునిగా (భాగం ఎ)

సంఘకాపరుల, నాయకులుగా (విశ్వసులందరూ) మనం దర్శనం, ఉద్దేశం గలవారమని తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మనకున్నది ఒకే ఒకజీవితకాలం. దానిలోనే మనం నిత్యం జీవితలో లెక్కించబడాలి. ఇంకా రాబోయే తరంవారికి సువార్తను అందించాల్సిన బాధ్యత కూడా మనకున్నది. ఇతరులకు దేవుడునుగ్రహించిన లక్ష్యలను వారు నెరవేర్చునట్లు సహాయపడే విధంగా క్రైస్తవ మహానాయకులు జీవించాలి. దైవదర్శనం గల నాయకుడు ఇతరుల విషయంలో దేవుని ఉద్దేశాన్ని వారు అనుసరించునట్లు వారిని ప్రేరేపించాలి.

దేవుడనుగ్రహించు ప్రతి దర్శనాన్ని నెరవేర్చడం మన సహజ సమర్ధతలకు అందనిది. మన జీవితాలను గురించి, మన సంఘాలను గురించి మనం ఆయనపై ఆధారడి, ఆయన ప్రణాళికను (ఉద్దేశాన్ని) విశ్వాసంతో అనుసరించాలని అడుగువేసినప్పుడు, దేవుడు దానిని నెరవేరుస్తాడు. ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి బయటికి తీసుకొని రమ్మని దేవుడు మోషేను అడిగినప్పుడు తనకు దేవుని మహా సహాయం అవసరమని మోషేకు తెలుసు (నిర్గమ 3:11-12). దర్శనం పొందిన నాయకులుగా మనం దేవుని మీదనే మన పూర్తి నమ్మకముండాలి. యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే'' (కీర్తన 127:1)

దేవుడు మనకిచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చడానికి సొలొమోను దేవుని అడిగినట్లు ఆయన జ్ఞానాన్ని (1 రాజు 3:7-13), ఆయన వ్యూహాలను ఇమ్మని మనం కూడా దేవుని అడగాలి. ఇతరుల జీవితాలకు దేవుడనుగ్రహించిన ప్రణాళికను వారు నెరవేర్చడానికి ఈ జ్ఞానం వారికి దీవెనకరంగా, సహాయకరంగా ఉంటుంది. (2 దిన 9:7,22-23) దేవుడు పూర్తిగా నమ్మదగినవాడు. తమకు కీడు కలుగకుండా తమను అభివృద్ధి పథంలో ముందుకు నడుపగల ప్రణాళికలు ఆయనకే ఉన్నాయని ఆయన్నే నమ్మి, ఆయనకు విధేయులై వుండాలి దర్శనం గల మహానాయకులకు తెలుసు (యిర్మియా 29:11). మన జీవితం, సంఘాలకు దేవుని మానవాతీత ముందు ఏర్పాటును చూడాలంటే విధేయతా జీవితం ముఖ్యావసరం.

"మిక్కిలి కొంచెములో నమ్మకముగా వుండువాడు ఎక్కువలోను నమ్మకముగా వుండును'' ఇంకా "కాబట్టి మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండని యెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? (లూకా 16-10-11). మన జీవితాలకు దేవుడుద్దేశించిన అత్యుత్తమైన దేవుని ఉద్దేశాలను మనం నమ్మకంగా అనుసరిస్తే ఆయన మనకు అవకాశము, బాధ్యతలనే నూతనమైన గొప్ప ద్వారాలను తెరవడం మొదలుపెడుతాడు (యెషయా 55:8-9) (ఎఫెసి 3:20). దేవుని ప్రేమించేవారు ఆయన ఆజ్ఞలకు విధేయులగునట్లు గొప్పవాడైన నాయకుడు దేవుని ప్రేమిస్తాడు. ఆయన్ను సంతృప్తిపరచాలన్న కోర్కె కలిగి వుంటాడు.

గొప్పవాడైన ప్రతి నాయకుడు ఇతరుల కొరకు జీవిస్తాడు. తాను పరిచర్య చేయించుకొనుటకు కాక పరిచర్య చేయడానికి, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనంగా తన ప్రాణం పెట్టడానికి ఈ లోకానికి వచ్చానని యేసు ప్రభువు తానుగా చెప్పాడు (మార్కు 10:45).

సంఘాన్ని మార్చిన దేవుని దర్శనం అమలగునట్లు, దానిని ఇతరులు చూడగలిగేట్టు నాయకులు వారిని ప్రేరేపించాలి, సంఘాన్ని గురించిన దర్శనం నిజమగునట్లు ప్రజలకు ఒక జట్టుగా కలిసి పనిచేసేటట్టు దర్శనం గల నాయకులు ప్రోత్సహించాలి (నెహెమ్యా 2:11-2-17-18). సంఘ నాయకులుగా మన గ్రామాలు, పట్టణాలు, రాష్ట్రం, మన దేశాన్ని యేసు కొరకు జయించే దర్శనం కొరకు ప్రయత్నించాలి. (లూకా 11:2). సంఘంగా వున్న మనం తప్పిపోయినవారి ప్రేమ కలిగి క్రీస్తు ప్రేమ మన సమాజాన్ని మార్చాలన్న ఆశ, ఆసక్తి కలిగి వుండాలి.

ప్రతి నాయకుడు తన జీవితాన్న గురించి స్పష్టమైన దర్శనం కలిగి వుండాలి. (హబక్కూకు 2:2) సంఘకాపరి, లేక నాయకుడు దర్శనం, ఒక లక్ష్యం కలవారిగా వుండాలంటే ఈ క్రింది గుణాలను పెంపొందించుకోవాలి.

1. ఒక వ్యక్తి దేవునితో సమయం గడుపుతూ క్రీస్తులో నిలిచి వుండాలి. (యోహాను 15:4-5)
    1) ప్రార్ధనాపరునిగా వుండాలి (యిర్మియా 33:3, నెహెమ్యా 1:4-6)
    2) విశ్వాసంగల వానిగా వుండాలి (దేవునిపై ఆధారపడే వానిగా వుండాలి)
    3) (కీర్తన 22:4-5; హెబ్రీ 11:6; మార్కు 19:23) వలన అలవడుతుంది) కీర్తన 3:7

4) తన మొదటి ప్రాధాన్యతగా యేసుక్రీస్తును ప్రేమించే నాయకునిగా వుండాలి (గలతీ 2:20; ఫిలిప్పి 3:7; నిర్గమ 33:14-15)

5) పరిశుద్ధాత్మచే నడిపించబడే నాయకునిగా వుండాలి (తన ప్రతి అడుగు దేవుని ఆదేశం గలదిగా వుండాలి) నిర్గ 33:13)

2. తమ సంఘం లేక పరిచర్య తనజీవితం దేవుని ప్రణాళిక ప్రకారం అనుసరించే నాయకుడై వుండాలి.

3. తన సమాజాన్ని, తన దేశాన్ని క్రీస్తు కోసం జయించాలన్న నిశ్చయతతో పనిచేసే నాయకునిగా వుండాలి ( నెహెమ్యా 2:2-5)

4. ఇతరుల విశ్వాసాభివృద్ధిని గురించి అత్యాసక్తి కలిగి వారికి సహాయం చేసే నాయకుడే వుండాలి.

5. తనకున్న వరాల, పరిచర్యా పిలుపుకు కట్టుబడి వుండే వ్యక్తిగా వుండాలి (నెహెమ్యా 6:1-4)

6. సేవకుడు నాయకుడుగా వుండాలి (ఇతరుల కోసం తన ప్రాణం పెట్టగలవాడై వుండాలి)

7. పరిచర్యలో ఇతరులకు అధికారమివ్వగల హృదయం (ఇష్టం) గల నాయకుడై వుండాలి. (నిర్గమ 18:18-20)

10. సువార్త ప్రకటించబడాలన్న అత్యాసక్తి గల నాయకునిగా వుండాలి (ఎఫెసి 3:19-20).

11. తాను కాపరిగా వున్న ప్రజలకు దర్శనాన్ని తెలియజేయగల వ్యక్తగా వుండాలి.

12. నాయకుడు ఇతరులు తమకున్న వరాలను, పిలుపును అమలుజరిపే వారినిగా ప్రోత్సహించగల వానిగా ఉండాలి.

1) మంచి నాయకుడు ఇతరుల జీవితాలను గురించి న దేవుని ప్రణాళిక ఏమిటో తెలుసుకోగలిగేట్టు వారిని ప్రోత్సహిస్తాడు.

2) మనం ఎక్కడో ఒకచోట బేధాని కలిగంచగల కోర్కెను, లేక ఆసక్తిని మనందరింకీ దేవుడనుగ్రహిస్తాడు.

3. దేవుడు ప్రతి హృదయాన్ని భిన్నంగా సృజించాడు. ఆయన మన హృదయాల్లో పరిచర్య గురించి కోర్కెను, పిలుపులను ఉంచాడు మన హృదయం పరిచర్యవైపు మనలను ఆకర్షిస్తూ వుంటుంది (కీర్తన 37:4)

4) తామే యే పరిచర్యలు చేయాలని దేవుడు వారి హృదయాల్లో పెట్టాడో వాటిని గుర్తించునట్లు దర్శనం గల నాయకులు వారికి సహాయం చేయాలి.

13. ఉపదేశించాలన్న ఆసక్తి గల వ్యక్తి (పనిచేసే వ్యక్తి) (నెహెమ్యా 6:15-16)

14. వ్యూహాలు, లక్ష్య నిర్ణయాల కోసం దేవుని వుద్దేశాన్ని, సహాయాన్ని వెదకే నాయకుడై వుండాలి.

15. నూతన సవాళ్ళను స్వీకరించడానికి భయపడక, సేవకు మార్గం సరాళం చేసే ఆత్మ (పట్టుదల) గలవాడైన వ్యక్తి వుండాలి.

16. సువార్తకోసం, దైవభక్తిగల విలువలకు నిలువగల ధైర్యంగల వ్యక్తిగా వుండాలి.

17. ఇతరులను నాయకులుగా లేవనెత్తి వారికి ఉపదేశం చేయగల నాయగునిగా వుండాలి.

18. నాయకుడు ఐక్యతనుకొనసాగించగల సమర్ధత గలవానిగా ఉండాలి.

    1) జ్ఞానం, వివేకం గలవానిగా ఉండాలి.

    2) కాపరిగా హృదయం (విశ్వాసుల తండ్రి), నాయకత్వపు జట్టును నడిపిస్తున్న వానిగా ఉండాలి.

19. ఇతరుల్లో సమర్థుడైన వ్యక్తి అభిప్రాయం గలవాడై ఉండాలి (ఇతరులను వారి పరిచర్యా పిలుపుల్లోకి నడిపించగలవాడై ఉండాలి.

20. నాయకుడు ఇతరుల ప్రయత్నాలను (పనులను) గుర్తించి, అభినందించగలవాడై ఉండాలి (ఇది జట్టు ఐక్యతకు ముఖ్యం)

21. ప్రోత్సహించువాడై వుండాలి (నెహెమ్యా 2:19-20)

22. **దేవుని రాజ్య మనస్తత్వం గల వ్యక్తిగా ఉండాలి (ఇతర నాయకులు, సంఘాలతో కలిసి పనిచేసే) వాడై వుండాలి.**

23. నాయకుడు అందరికి మాదిరిగా (ఉండి) నడిపించేవాడై ఉండాలి. మనమీ లోకంలో క్రీస్తుతో పరిపాలించు వారిగా ఉండడానికి పిలువబడ్డాం. కాగా క్రైస్తవులుగా ఈ లోకాంలో వారికి మాదిరిగా ఉండడానికి, నాయకత్వ లక్షణాలు గల వారిగా ఉ ండడానికి పిలువబడ్డాం ( ప్రకటన 5:9-10). భర్తకు తమ కుటుంబంలో నాయకత్వ బాధ్యత యివ్వబడింది. దేవుని రాజ్యం ఈ భూమ్మీద ముందుకు సాగునట్లు క్రీస్తుసంఘం సిద్ధపడినట్లు సహాయం చేయడానికి, వారికి సూచనలివడానికి దేవుడు కొందరిని ప్రత్యేకమైన నాయకులనుగా, వారికి అధికారమిచ్చి సంఘంలో నియమించాడు.

పరిచర్య నాయకత్వ అన్ని ఉద్యోగ నియామాకలు దేవుడు అభిషేకించినవే. దేవుడే పిలిచి వారిని నాయకులుగా లేపుతాడు. ప్రజలను అయిదు విధాల పరిచర్యల్లో పెట్టేవాడు ఆయనే (1 తిమోతి 1:12) (ఎఫెసి 4:11-12) (1 తిమోతి 1:1) (నిర్గమ 3:7-10) (ద్వితీ 31:1-3: 7-8; 34:9) యెహోషా 1:1-3).

## పరిచర్యా శిక్షణ వర్క్ షాప్ పుస్తకం (బోధన నం. 16)

### దర్శనం గల నాయకునిగా (భాగం బి)

సంఘ కాపరులు, నాయకులుగా (విశ్వాసులందరూ) మనం ఒక దర్శనం, ఉద్దేశం గల వారమని తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మనకున్న ఒకే ఒక జీవితకాలంలోనే మనం నిత్యజీవితంలో లెక్కించబడాలి. ఈ బోధనా దర్శనం గల ఒక నాయకునిగా కొన్ని అనుసరణీయమైన విభాగాలను గురించి వివరిస్తూ. ఈ క్రింది అంశాలన్ని దర్శనం గల నాయకులు సూక్ష్మమైన వాటిని గమనించగలిగేట్టు (గుర్తించగలిగేట్టు) తేటపరుస్తాయి.

1. తర్వాత తరం వారిని (యువకులను) సిద్ధపరిచేటట్టు సహాయం చేస్తుంది సంఘానికి హాజరయ్యేవారంతా తమకున్న ఆత్మవరాలను పూర్తిగా ఉపయోగించి ఫలవంతమైన జీవితాలు గడుపునట్లు వారిని ప్రోత్సహిస్తుంది ( ఎఫెసి 4:11-12; 2తిమోతి, 2:2; 1 పేతురు 5:1-4).
2. నూతన విశ్వాసుల శిక్షణను నొక్కి వక్కాణిస్తుంది. నూతన విశ్వాసులందరు తమ క్రైస్తవ విశ్వాసం స్థిరమైన పునాది పై స్థిరపరుచుకొన గల శిక్షణా అవకాశాన్ని తప్పక యిస్తుంది.
3. సంఘంలోని విశ్వసులందరు తమ ఆత్మ వరాలను గుర్తించునట్లు సహాయం చేయుటదేవుడు వరాలను ఆయన చిత్తము చొప్పున అనుగ్రహిస్తాడు (1 కొరింథీ 12:11)

   విశ్వసులందరు పరిచర్యలో పాలుపంచుకొనునట్లు దర్శనం గల నాయకుడు వారిని ప్రొత్సహిస్తు పరిచర్యలను ప్రారంభించేటట్టు సహాయం చేస్తాడు. విశ్వాసులు తమ తమ ఆత్మవరాలను పరీక్షించుకొనడం వలన తమ వరాలను, పిలుపులను గుర్తించడానికి సహాయపడుతుంది.

**4. మాదిరిగా ఉంటు నడిపించుట :**

దర్శనం గల నాయకుడెప్పుడు మాదిరిగా ఉంటు ఈ క్రంది అంశాలలో ఇతరులను నడిపిస్తాడు :

**1) ప్రవర్తన / ప్రేమ గలిగి జీవిస్తూ / దేవునిలో విశ్వాసం గలిగి ఉంటాడు (1తిమోతి 4:12).**

**2) సావార్తికతా విస్తరణాసక్తి కలిగి వుంటాడు (దానియేలు 12:3; సామెతలు 11:30).**

**3) సేవకుని హృదయం కలగి ఉంటాడు (మత్తయి 20:26-28)**

**4) ప్రోత్సహించేవానిగా ఉంటాడు (హెబ్రి 10:24-25)**

**5) ఇతరులు తమకంటే గొప్పవారిని భావించి గౌరవిస్తాడు (ఫిలిప్పి 2:3)**

**5. ఇతరులకు దేవునుగ్రహించిన లక్ష్యాలను నెసవేర్చువారిని చేయడానికి నిర్ణయించుకొంటాడు.**

1) ప్రతి విశ్వాసిలో సమర్ధత కోసం ఎదురుచూస్తూ
2) ప్రతి విశ్వాసిలో మూర్తిమత్వ విధానాలు అర్థంచేసుకొంటు
3) విశ్వాసుల జీవిత లక్ష్యాలను గురించి మాట్లాడుతూ

4) సంఘంలోని ప్రతి సభ్యుడు దేవుని రాజ్యం కోసం ఫలవంతమైన ప్రయోజనకరంగా జీవించేటట్టు ప్రయత్నించాలి.

5) దేవుని నడిపింపు ననుసరించి ఇతరులకు పరిచర్యలను అప్పగించుట (ప్రతినిధిగా నియమించుట)

**6. జట్టులో భాగంగా**

క్రీస్తు శరీరంలో (సంఘంలో) ప్రతి వ్యక్తినీ దేవుడు తన ఇష్టప్రకారం ఉంచాడని దర్శనం గల నాయకుడు అంగీకరిస్తాడు ( 1 కొరింథీ 12:18) జట్టులో ప్రతి సభ్యుడూ అందరి మేలు, లాభం కోసం తన ఆత్మ వరాలనుపయోగించునట్లు మంచి నాయకునిగా జట్టు ఐక్యతగా ఉండునట్లు నడిపిస్తాడు ( 1కొరింథీ 12:4-7)

**7. నాయకుడు పరిశుద్ధాత్మ సూచనలను (ఆజ్ఞలను) అనుసరిస్తాడు**

నాయకుడు దేవుణ్ణి నమ్మి, ఆయనకు విధేయుడై, తన జీవితం పట్ల దేవుని ఉద్దేశాన్ని అనుసరించడానికి నిశ్చయించుకొంటాడు (కీర్తన 127:1)

**నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాలు**
**(బోధనలు నం. 26)**

## సంఘ నాయకులందరికి ముఖ్యమైనదాన్ని గురించిన విషయాలు

1. తప్పిపోయిన వారిని చేరే దర్శనాన్ని పొందుట ఇంకా నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురుగదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలమును చూడుడి, అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నదని మీతో చెప్పుచున్నాను అని యేసు ప్రభువు చెప్పాడు. ఇంకా విత్తువాడును కోయువాడును కూడా సంతోషించునట్లు కోయువాడు జీతము పుచ్చుకొని నిత్య జీవార్థమైన ఫలము సమకుర్చుకొనుచున్నాడు. విత్తువాడొకడు కోయువాడొకడను మాట ఈ విషయంలో సత్యమే (యోహాను 4:35- 37). తప్పిపోయిన ఆత్మల కోత విషయంలో (రక్షించు విషయంలో) మనందరం భాగస్వాములమే.

దేవునికి ప్రతి (ప్రాణం) విలువైనది. ప్రతి సంఘం కూడా తప్పిపోయిన వారిని రక్షించాలన్న స్పష్టమైన దర్శనం, ప్రణాళిక (ఉద్దేశం) కలిగి ఉండాలి.

దేవుడు ప్రవక్తయైన హబక్కూకుతో చదువువాడు పరుగెత్తుచు చదువ వీలుగునట్లు నీవు ఆ దర్శనం విషయము పలకమీద స్పష్టముగా రాయుము అని దేవుడు చెప్పడు. (హబక్కూకు 2:2)

2. నాయకులను సిద్ధపరిచడానికి దర్శనాన్ని పొందుట (దేవుని రాజ్యమును కట్టు విషయంలో) ప్రతి నాయకుడు తర్వాత నాయకుల బృంధాభివృద్ధికి సహాయం చేయడానికి కొంత సమయాన్ని వెచ్చించాలి. భావి నాయకులకు ఉపదేశించడం, వారిని శిష్యులుగా చేయడం వలన దేవుని రాజ్య విస్తరణ కొనసాగుతుంది నిశ్చయత ఉంటుంది.

యువకుడు తిమోతితో అపొస్తలుడైన పౌలు నాకుమారుడై, క్రీస్తు యేసు నందున్న కృపచేత బలవంతుడవు కమ్ము. నీవు అనేక సాక్షుల యెదుట నావలన వనిన సంగతులను ఇతరులకు బోధించుటకు నమ్మకమైన మనుష్యులకు అప్పగించుము అని చెప్పాడు (2 తిమోతి 2:1-2)

**ప్రతి విశ్వాసికి ఒక పరిచర్య, ఒక పరిచర్య ప్రాంతం ఉంటుంది (ఎఫెసి 2:10)**

ఒక్క శరీరములో మనకు అనేక అవయములుండినను, ఈ అవయవములన్నికిని ఒక్కటే పని ఏలాగుండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరము ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము. మనకను గ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము. కనుక, ప్రవచన వరమైతే విశ్వస పరిమానము చొప్పున ప్రవచింతము. పరిచర్యయ్యేతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధి మనస్సుతోను పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను (రోమా 12:8).

కృపా వరములు నానా విధముగా ఉన్నవి. కాని ఆత్మ ఒక్కడే. మరియు పరిచర్యలు నానావిధముగా ఉన్నవిగాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యక్రములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివారికి అత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది. (కొరిథి 12:4-7)

**సామెతల గ్రంథం యిలా వివరిస్తోంది**

జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు (సామెతలు 11:30)

క్రైస్తవులందరిని తమకున్న పరిచర్యా వరాలను ఉపయోగించి అవిశ్వసులతో తమ విశ్వాసాన్ని ఎంత ఉపయెగకంగా పంచుకోగలరో చూపింగలుగునట్లు, సిద్ధపరిచి, ప్రోత్సహించాలి.

క్రైస్తవులందరూ వారు ఆత్మ వరాలనుపయోగించేట్టు సహాయంచేయగల దర్శనం సంఘ నాయకులందరికీ ఉండాలి.

ఆత్మవరాల వర్క్‌షాపులను క్రమంగా నిర్వహించడం గొప్ప ప్రారంభాంశం

అపోస్తలుడైన పౌలు ఎఫెసీయులకు రాస్తూ మనమందరము విశ్వాస విషయంలోను దేవుని కుమారుని గూర్చి జ్ఞాన విషయంలోను ఏకత్వము పొంది, సంపూర్ణత పురుషులమగువరకు, అనగా క్రీస్తు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులుగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకు, పరిచర్య ధర్మం జరుగుటకు, ఆయన కొందరిని అపొస్తలుగాను, కొందరిని ప్రవక్తలనుగాను కొందరిని సువార్తికులను గాను కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను అని వివరించాడు (ఎఫెసి 4:11-13)

**4. శిష్యులనుగా చేయవలసిన ప్రాముఖ్యత (గొర్రెలను మేపుట)**

పరిశుద్ధాత్మ తమకు అప్పగించిన వారిని కాపాడవలసిన బాధ్యత కాపరులందరికి ఉంది. (అపో 20:28)

ఈ బాధ్యత లో బాగంగా సంఘంలోని సభ్యులందరూ తమ విశ్వసంలో బలంగా ఎదిగే అవకాశం కలిగించడానికి కాపరులు వారికి బోధించాలి, తమ మందను కాయాలి.

తమ శ్రద్ధకు అప్పగించిన వారందరికీ ఆ సంఘం కాపరి మాదిరిగా ఉండగలుగుటలో తమ జీవితమెంత ప్రాముఖ్యమైనదో తెలుసుకోవాలి.

ఈ విషయంలో అపొస్తలుడైన పేతురు యిలా హెచ్చరించాడు. బలిమిచేత గాక దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను దుర్లాభాపేక్షతో కాక సిద్ధ మనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు. చిన్నలారి, మీరు పెద్దలకు లోబడియుండుడి, మీరందరూ ఎదుటివారి యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహిచును (1 పేతురు 28:19-20).

యేసు అపొస్తలుడైన పేతురును పునరుద్ధరించిన తర్వాత తన గొర్రెలకు కాపరిగా ఉండమని మూడు పనులకు అభిషేకించాడు.

నా గొర్రె పిల్లలను మేపుము

నా గొర్రెలను కాయుము

నా గొర్రె మేపుము (యోహాను 21:15-17)

నూతన క్రైస్తవులను సంఘ జీవితంలో కలపడానికి క్రైస్తవులందరు తమ విశ్వాసంలో ఎదగడానిక, వారికున్న ఆత్మవరాలను ఉపయోగించేట్టు ప్రోత్సహించడానికి చిన్న బృందాలుగా ఉండడం మంచి పద్దతి.

## నిరీక్షణా సంఘం

కింగ్స్ క్రాస్ చర్చ్ ని గురించిన దర్శనం

దేవుని ప్రేమ వలన సమాజాలు మార్పుచెందునట్లు చూచుట.

సిడ్ని (కింగ్స్ క్రాస్) ఇతర ప్రాతంతాలకు వెళ్ళుట, పరిచర్య శిక్షణా కేంద్రము.

పరిమిత వసతులు, సౌకర్యాలు గల సమాజంలోని వారికి దేవుని ప్రేమ, సన్నిధి స్పష్టంగా లభిస్తూ, ఆరాధన, ప్రార్థనకు ప్రాధాన్యత ప్రధానంగా గల స్థానాన్ని కల్పించడం (ఆదివారాలు, వారం మధ్య ప్రార్థనల జరిగించే )

- వారికి 24/7 సౌకర్యం అందుబాటులో ఉండేట్టు సహాయం చేయడానికి ఇతర స్థానిక సంఘాలతో కలిసి పనిచేయడం, ప్రోత్సాహం అవసరత ఉ న్నవారు ఏ సమయంలోనైనా పరిణితి గల ఇతర క్రైస్తవుల వలన కాపరి సహాయం పొందగలుగుటకు
- కింగ్స్ క్రాస్‌లోనికి రాజ్య విలువలను తెచ్చునట్లు సహాయం చేయడానికి (ప్రతి శనివారం వీధీ కూడికల ద్వారా)
- ప్రతి ఆదివారం బాహ్య కూడికలను నిర్వహించడం (సెయింట్ జాన్స్అప్పర్ లాంజ్), అక్కడ వారు ఉచిత భోజనాన్ని తింటూ, బైబిలు ఆధారిత సువార్త ప్రబోధాన్ని వింటూ క్రీస్తు నిజమైన ప్రేమ అనుభవంతో దేవునిలో జీవించగలుగునట్లు ప్రోత్సహాన్నిచ్చుటకు.
- శిష్యత్వపు గృహాన్ని ప్రారంభించి, ఆశ్రయం, ఆధారం ఉద్యోగం (పనిలేని) లేక వీధుల్లో ఉన్న ముగ్గురు, నలుగురిని ఒక్కొక్కసారి ఉంచి, వారొక శాశ్వత జీవనోపాధిని సంపాదించుకొనేంతవరకు తాత్కాలికంగా ఆ గృహంలో ఉంచి ఆహారం, దుస్తులు, నివాసం కల్పించడం.

- నూతన విశ్వాసులను, క్రైస్తవులనుగా పరిచర్యా పనికి శిక్షణనివ్వడానికి వారం మధ్యలో చిన్న బృందాలకు నాయకత్వ శిక్షణనిచ్చు.
- బాహ్య ప్రాంతాల్లో సంఘ స్థాపన జట్టులుగా పంపడానికి చిన్న బృందాల నాయకులను శిక్షణనిచ్చి, జట్టులుగా, పంపుట, మూడవ ప్రపంచ దేశాలలోనిల సంఘ కాపరులకు శిక్షణనిచ్చి, సిద్ధపరచటానికి విదేశీ పరిచర్యా బృందాలకు పంపి వర్క్‌షాప్‌లు నిర్వహించడం. అక్కడ శిక్షణ పొందినవారు యితర సంఘ కాపరులకు వర్క్‌షాప్‌లు నిర్వహించునట్లు చేయుట, ఈ వర్క్‌షాపులలో శిక్షణ పొందిన కాపరులు తమ స్వంత సంఘాల్లో శిక్షణ తరగతులను నిర్వహించునట్లు సిద్ధపరుచుట.

  సిడ్నీ (క్రైస్తవులు బాహ్య ప్రాంతాలలో సంఘస్థాపన అయినట్లు వారిని సిద్ధపరచి, ప్రేరేపించుట)

  దేవుని నడిపింపు ప్రకారం ఉన్నత వర్గాలలో (చిన్న బృందాలుగా) గృహ సంఘాలను స్థాపించుట.
- దేవుని నిర్దేశం ప్రకారం నగరాలలోని వెనుకబడిన ప్రాంతాలోని పేదలను, అవసరమైన జీవనాధారాలు సరిగా లేనివారికి అవసరమైన పరిచర్యలు చేయడానికి సౌవార్తిక జట్టులను పంపించుట.
- కింగ్స్ క్రాస్ చర్చ్ మాదిరిలో నూతనంగా వారం వారం బాహ్య ప్రాంతలలో ఉజ్జీవ సభలు, చిన్న బృందాలకు నాయకత్వ శిక్షణ తరగతులను నిర్వహించుట.
- దేవుని నడిపింపులో ఇతర సంఘాలను స్థాపించునట్లు, ఉజ్జీవ సభలు నిర్వహించునట్లు సహాయం చేయుట.

**అంశం 2: కొన్ని ఎన్నిక చేసిన బోధనలు**

**నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాలు (పరిచయం)**

## దేవుని వాక్యం ఆధారంగా మీ జీవితాన్ని కట్టుకొనుట

క్రైస్తవులుగా దైవభక్తిలేని ప్రభావానికి కొన్నిసార్లు దేవుని విషయాలకు వ్యతిరేకత విరోధం గల లోకంలో మనం జీవిస్తున్నాం. విశ్వాసులు ఈ జీవితాన్ని జయించాల్సిన ప్రాముఖ్యతను గురించి బైబిలు అనేకాంశాలను వివరిస్తుంది (ప్రకటన 21:7:11,17, 26;2:5, 10-12,21).

యేసుక్రీస్తు ఈ లోక జీవితాన్ని గడిపినప్పుడు తన శిష్యులను ప్రోత్సహించడానికి వారికి అనేక సంగతులను వివరించాడు. వాటిలో ఒకటి నా యందు మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి. నేను లోకమును జయించి ఉన్నాను అని చెప్పాడు (యోహాను 16 :33)

ఈ యుగాంతాన్ని గురించి చెప్పడం మొదలు పెట్టి యేసు యిలా చెప్పాడు. “అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును. అంతము వరకు సహించిన వాడెవడో వాడే రక్షింపబడును (మత్తయి 24:12-13).

అపొస్తలుడైన పౌలు యువకుడైన సంఘకాపరి తిమోతికి యిలా రాశాడు. క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింస పొందుదురు (2 తిమోతి 3:12)

ఈ లోకంలో అంధకార రాజ్యాధికారంలో ఉన్నవారు (ఈ లోక సంబధులు) (ఎఫెసి 2:1-3), దేవుని రాజ్య సంబంధులు అనే రెండు రకాలవారున్నారు (తిరిగి పుట్టిన (మారుమనస్సు పొందిన) విశ్వాసులైన దేవుని కుటుంబానికి చెందినవారు) ( 1 పేతురు 2:9; ఎఫెసి 2;4-6). క్రైస్తవులుగా మనమీ లోకంలోని జీవించాలి. కాని మనమీ లోక సంబంధులుగా ఉండకూడదు (1 యోహాను 2:15-17), ఇతరులు మన మంచి పనులను చూసి పరలోకంలో ఉన్న పరమ తండ్రిని మహిమపరుచునట్లు వారి ముందు మన వెలుగు ప్రకాశించునట్లు జీవించాలి (మత్తయి 5:16) దేవుని విషయాలపై మనకున్న ప్రేమను ఈ లోకాలు ఆకర్షించకుండునట్లు మనం జాగ్రత్తగా వుండాలి.

మన ఈ లోక జీవితంలో దేవుని ప్రేమించే వారితోను (విశ్వాసులతోను), దేవుని విషయాలను తిరస్కరించేవారితోను మనం జీవిస్తున్నామని గోధుమలు, గురుగులు అన్న ఉపమానంలో యేసుప్రభువు చెప్పాడు (మత్తయి 13:24-30; 36-43). మన విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు సహాయకంగా ఉండేందుకు దేవుడు తన వాక్యన్ని మనకనుగ్రహించాడు.

ప్రతి విశ్వాసి జీవితాన్ని గురించి దేవునికొక ప్రత్యేక ప్రణాళిక ఉద్దేశం ఉంది (ఎఫెసి 2:10; యోహాను 15:16).. దేవుని వాక్యాధారంగా మన జీవితాన్ని కట్టుకోగలిగినప్పుడే మనం క్రైస్తవ జీవితంలో స్థిరంగా వుండగలం. దేవుడు మన జీవితాలను నిర్ణయించిన లక్ష్యాలను నెరవేర్చగలం.

విశ్వాసులకు దేవుడనుగ్రహించిన లక్ష్యాన్ని నెరవేర్చడానికి దేవుని వాక్యధానం సహాయం చేస్తుంది.

ఇశ్రాయేలీయులను వాగ్దానదేశంలోనికి నడిపించడానికి ముందు దేవుడు యెహోషువతో యిలా చెప్పడు.

ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో రాయబడిన వాటిన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడుచున్నట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు (యెహోషువ 1:8).

దేవుని వాక్యధ్యాన ప్రాముఖ్యతను మొదటి కీర్తన కూడా నొక్కి వక్కాణిస్తోంది.

దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక, అపహాసకులు కూర్చుండుచోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటి కాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు నుండును. అతడు చేయునదంతయు సఫలమగును (కీర్తన 1:1-3).

మనం దేవుని వాక్యాధారంగా మన జీవితాలను కట్టుకొంటే మన జీలితాల్లో గొప్ప పరీక్షలకు, సవాళ్ళకు లోనైన పరిస్థితులో మన విశ్వాసం స్థిరంగా ఉండేందుకది సహాయం చేస్తుంది.

బండ మీద మన జీవితాన్ని కట్టుకోవలసిన అవసరతను గురించి కూడా యేసు ప్రభువు నొక్కి చెప్పాడు. కాబట్టి ఈ నా మాటలను విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండ మీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతునీ పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను. గాలి విసిరి ఆ యింటి మీద కొట్టెను. కాని దాని పునాది బండ మీద వేయబడెను గనుక అది పడలేదు మరియు ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయని ప్రతివాడు ఇసుక మీద

తన ఇల్లుకట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను. గాలి విసిరి అ ఇంటి మీద కొట్టెను. అప్పుడు కూలబడెను. దాని పాటు గొప్పది అని చెప్పాడు మత్తయి 7:24-27)

యేసు ప్రభువు చెప్పిన మాటల్లో ఎవరు ప్రతివాడు అన్న పదాలు దేవుని వాక్యంపై మన జీవితాలను కట్టుకోవలసిన ప్రాముఖ్యత వివరిస్తున్నాయి. బైబిల్ ఆద్యంతం దేవుని ప్రేరణ వలన రాయబడినదే ( 2 తిమెతి 3:16) మన లోక జీవితం ఫలవంతమైనదిగా వుండడానికవసరమైనవన్ని అందులోనే ఉన్నాయి. తన బోధనలపై, జ్ఞానాధారంగా తమ జీవితాలను కట్టుకోన్నవారు వారికొచ్చిన పరీక్షలు, సవాళ్ళును సులభంగా ఎదుర్కొని జీవించగలరని యేసు స్పష్టంగా వివరించాడు.

మన జీవితాల్లో మన మందరం ఎప్పుడో ఒకకప్పుడు పరీక్షలు, సవాళ్ళ ఎదుర్కొన్న అనుభవాలుంటాయని ఈ లేఖన భాగంలో చూస్తాం. జ్ఞానం గలవారు, బుద్ధిహీనులు కూడా తమ జీవితాన్ని తుఫానుల (సవాళ్ళు) ఆనుభావాన్ని పొందుతారు.

యేసు బోధనలు లక్ష్యపెట్టక, దేవుని వాక్యం మీద తమ జీవితాలను కట్టుకొనిన వారికి జీవిత పరీక్షలు, నిరుత్సాహాలు వచ్చినప్పుడు వారు సరిగా సిద్ధపడలేదు గనుక వాటిని వారు తట్టుకొని ఎదిరించలేరు అని ఈ లేఖన భాగం స్పష్టం చేస్తుంది.

మన జీవితాలను గురించి దేవుడుద్దేశించిన వాక్యం మనలను పూర్తిగా సిద్ధపరిచి, దాన్ని నెరవేరేందుకు తగ్గన జ్ఞానాన్ని యిస్తుంది.

అపొస్తులుడైన పౌల్ దైవజనుడు సన్నదుధడై ప్రతి సత్కార్యమును పూర్ణముగా సిద్ధిపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉద్దేశించుటకును ఖడించుటకు, తప్పుదిద్దుటకును నీతియందు శిక్షచేయుటకు ప్రయోజనకరమై యున్నది. అని వివరించాడు (2 తిమోతి 3:16-17).

మనం క్రైస్తవులమైనప్పుడు మనకున్న తప్పు ఆలోచన విధానాలను దేవుని వాక్యంలో వున్న సత్యాలతో నింపుకోవాలి.

ఈ విషయంలో యేసు యిలా చెప్పాడు. మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై ఉండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును (యోహాను 8:31-32).

మనం విశ్వాసులమైనప్పుడు మన మనస్సులను నూతనపరచుకోవడం ఎంతో ముఖ్యావసరమని అపొస్తలుడైన పౌలు నొక్కి చెప్పాడు.

మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును,

సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి (రోమా 12:2)

మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయచాలినంత బలము కలవైయున్నవి. మేము విపత్కరములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించిన ప్రతి అటంకములను పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్టు చెరపట్టి యున్నాము (2 కొరింథీ 10:4-5).

మనం క్రైస్తవులమైన తర్వాత మనకు క్రీస్తులో ఉండే స్వాస్థమును గురించిన పూర్తిగా అవగాహనను పొందాలి. దేవుని బిడ్డగా మనం ఎలా జీవించాలో నేర్చుకొంటు క్రీస్తులో  మన గమ్యాన్ని ఎలా నెరవేర్చగలమో తెలుసుకోవాలి (రోమా 12:9-21) ఎఫెసీయులు క్రీస్తులో ఉన్న జ్ఞానంలోని గొప్ప ప్రత్యక్షతను తెలుసుకోవాలని పౌలు వారి కొరకు ప్రార్థించాడు (ఎఫెసి 1:15-23)

దేవుని వాక్యాన్ని మనం ధ్యానించడం మొదలుపెట్టినప్పుడు మనం దేవుని రాజ్య విలువలను, ఆ విధానాలను మన జీవితాల్లో అలవర్చుకోవడం మొదలుపెట్టాలి. నిందాస్పదమైన  నేపథ్యం నుండి వచ్చివారు, లేక ఇతర సాంప్రదాయాల్లో పెరిగినవారు దేవుని వాక్యాన్ని ధ్యానించినప్పుడు వారు యేసుక్రీస్తులో శక్తివంతమైన వ్యక్తిగత సంబధం కలిగిన ఇతరులతో సత్సంబంధాలు పొందే సాధికారతను పొందుతారు.

విశ్వాసులు దేవుని వాక్యాన్ని ధ్యానించునప్పుడు వారు అనేక అనుభావాన్ని పొందుతారు వారిలో కొన్ని మేళ్ళు:

- మన జీవతాలకు సంబంధించి స్పష్టమైన నిర్దేశాలను పొందుతాం.
- నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది (కీర్తన 119:105)
- దేవుని వాక్యం నుండి గూఢమైన సంగతులను తెలుసుకొంటాం.
- నీ  శాసనములు కావున నేను వాటిని గైకొనుచున్నాను. నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును. అవి తెలివిలేని వారికి కలిగించును (కీర్తన 119:129-130).
- జీవిత తుఫానులలో  (ఆటుపోట్లులో) సమాధానం కలిగి ఉండటం. నీ ధర్మశాస్త్రమును ప్రేమించువారికి ఎంతో  నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు (కీర్తన 119 : 165). ఎవని మనస్సు నీ మీద అనుకొనునో వానిని నీవు పూర్ణశాంతి గలవానిగా కాపాడుకొందువు. ఏలాయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు (యెషయా 26:3).
- దేవుని మహా ప్రేమ మనపట్ల ఉంటుందన్న అభయం మనకున్నది. మనపట్ల దేవునికి గల మహాప్రేమ గురించి బైబిలు ఎంతో వివరిస్తోంది. మరణమైనను జీవమైనను దేవదూతలైనను, ఎత్తయినను లోతైనను సృష్టంపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన యేసుక్రీస్తు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచూన్నాను. (రోమా 8:38-39).

- అనుదిన జీవితం కోసం జ్ఞానాన్ని పొంది నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది.దినిమెల్లగా నేను దానిని ధ్యానించుచున్నాను. నీ ఆజ్ఞలు నిత్యము నాకు తోడుగా నున్నవి. నా శత్రువులను మించిన జ్ఞానము అవి నాకు కలుగజేయుచున్నవి. (కీర్తన 119-97-98).
- మన పాత అలవాట్లనుండి మనం పవిత్రపరచబడి, పరిశుద్ధపరుచుబడుదుము. యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు ? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుకచేతనే గదా? నా పూర్తి హృదయముతో నిన్ను వెదకియున్నాను. నన్ను నీ ఆజ్ఞాలను విడిచి తిరిగనియ్యకుము. నీ ఎదుట నేను పాపము చేయకుండుకట్లు నా హృదయములో వాక్యము ఉంచుకొనియున్నాను (కీర్తన 119:9-11)
- మన విశ్వాసం ప్రోత్సహించబడి, పైకెత్తబడును. కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తు గూర్చిన మాట వలన కలుగును (రోమా 10:17) నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది. (కీర్తన 119:50)
- దేవుడు తన వాక్యం ద్వారా మాట్లాడుతు ఉండగా ఆ సమయానికి తగిన ప్రోత్సాహాన్ని పొందుతాం. సరిగా ప్రత్యుత్తరమిచ్చిన వారికి దాని వలన సంతోషము పుట్టును. సమయోచితమైన మాట ఎంత మనోహరము (సామెతలు 15:23) మనం దేవుని వాక్యం చదువుతూ ఉండగా తన వాక్యం ద్వారా మనతో మాట్లాడుతాడు. మనం సహాయం కోసం, లేక దేవుని నిర్దేశం (సూచన) కోసం ప్రార్థన చేస్తూ వుండగామనలను ప్రోత్సహించడానికి నిర్దేశించడానికిపరిశుదద్దాత్మ ఒక లేఖన వాక్యాన్ని, లేక లేఖన భాగాన్ని (ఆ సమయానికి తగన) మన ముందుంచుతాడు.
- తగిన జ్ఞానంతో (సమయస్ఫూర్తితో) పరిచర్యకు సిద్ధపడుట దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కారమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకు, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16-17).
- మనలను వంచించడానికి వచ్చే ఎదురుచూడని ప్రమాదాల నుండి తప్పించుకొని, మనలను మనం సరిదిద్దుకోవడానికి సహాయాన్ని పొందుతాం. దేవోక్తి లేనియడల జనులు కట్టులేక తిరుగుదురు. ధర్మశాస్త్రము ననుసరించువాడు ధన్యుడు (సామెతలు 29: 18) నా జనులు జ్ఞానములేనివారు నశించుచున్నారు హోషేయ 4:6).
- జీవితంలో ఆశీర్వదించబడి, అభివృద్ధి పొందుదుము. యెహోవా ధర్మశాస్త్రమునసరించి నిర్దోషముగా నడుచుకొనువారు ధన్యులు. ఆయన శాసనములను గైకొనుచు పూర్ణహృదయముతో ఆయనను వెదెకువారు ధన్యులు (కీర్తన 11: 9-2)

- మనం ఈ యుగాంతానికి సమీపస్తూ ఉండగా ఏమి జరుగుతుందో వివరించిన ప్రవచన వాక్యాన్ని తెలుసుకొంటాం. రాబోవు యేసుక్రీస్తు రెండవ రాకడ, ఈ లోకంలో ఆయన వెయ్యేళ్ళ పాలనకు మనం సమీపిస్తుండగా యింకా ఏమి జరగనైవుందో ఆ వివరాలు సువార్తలు, కొన్ని పత్రికలు, చిన్న పెద్ద ప్రవక్తల గ్రంథాలు అనగా దానియేలు, యెహెజ్కేలు, ప్రకటన గ్రంధాలు వివరిస్తున్నాయి.
- మనం తప్పు సిద్ధాంతంలో కొట్టుకొని పోకుండా మనలను కాపాడుతుంది. దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనబరుచుకొనుటకు జాగ్రత్తపడుము ( తిమోతి 2:15)
- వాక్యం మన హృదయాల్లో నిండే కొలది మన జీవితాల్లో ఉజ్జీవం కలిగిస్తుంది. యెహోవా, నీ కట్టడలను అనుసరించుటకు నాకు నేర్పుము అప్పుడు నేను కడమట్టుకు వాటిని గైకొందును. నీ ధర్మశాస్త్రము ననుసరించుటకు నాకు బుద్ధి దయచేయుము. అప్పుడు నా పూర్ణ హృదయముతో నేను దాని ప్రకారము నడుచుకొందును. నీ ఆజ్ఞల జాడను చూచి నేను ఆనందించుచున్నాను. దానియందు నన్ను నడువజేయుము. లోభము తట్టుకాక నీ శాసనముల తట్టు నా హృదయము త్రిప్పుము. వ్యర్థమైన వాటిని చూడకుండా నా కన్నులు త్రిప్పివేయుము. నీ మార్గములలో నడుచుకొనుటకు నన్ను బ్రతికింపుము. నీవిచ్చిన వాక్యమును మనుష్యులలో నీ భయమును పుట్టించుచున్నది. నీ సేవకునికి దాని స్థిర పరుచుము.... నీ ఉపదేశములు నాకు అధిక ప్రియములు. నీతిని బట్టి నన్ను బ్రతికింపుము

( కీర్తన 119:33-38.40).

**నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాల (బోధన నం.30)**

**జవాబు పొందిన ప్రార్థనకు కొన్ని ముఖ్యాంశాలు**

**( "అడుగుడి అన్న సూత్రం" జాన్ హగ్గీ గారి సందేశం ఆధారంగా)**

ప్రార్థనా ప్రాముఖ్యతను గురించి, మన జీవితంలో అవసరమైన వాటిని గురించి మనం దేవుని అడగాలని యేసుప్రభువే చాల సంగతులు చెప్పాడు. మన జీవితంలో దేవుని నిర్దేశం కొరకు అడగడం వలన అందుకు ఆయన సహాయం ఎలాంటిదో మన అవసరాలు తీరిన విధానంలో ఆయనపై మన ఆధారం, నమ్మకం తెలియజేస్తుంది. దీన్ని గురించి "యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు. యెహోవా వానికి ఆశ్రయముగా వుండునూ" అని యిర్మియా ప్రవక్త వివరిస్తున్నాడు (యిర్మియా 17:7)

యేసు తన శిష్యులతో "ఆ దినమున మీరు దేని గూర్చియు నున్న అడుగరు. మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇది వరకు మీరేమియు నా పేరట అడుగలేదు. మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి మీకు దొరకును" అని చెప్పాడు (యోహాను 16:23-24)

ఇంకా యాకోబు పత్రిక ఇలా వివరిస్తోంది. "మీరాశించుచున్నారుగాని మీకు దొరకుట లేదు. నరహత్య చేయుదురు. మత్సరపడుదురుగాని సంపాదించుకొనలేరు, పోట్లాడుదురు యుద్ధము చేయుదురు గాని దేవుని అడుగనందున మీకేమియు దొరకదు".

క్రైస్తవులుగా మన అనుదిన జీవితంలో ప్రార్థన ఒక అంతర్భాగంగా ఉండి పిల్లల మనస్తత్వంవలె మనం దేవునిపై ఆధారపడి ఉండాలి. ఇప్పుడు బైబిల్లో ప్రార్థనకు సంబంధించి తొమ్మిది కీలకాంశాలను నేను వివరిస్తాను.

**మన ప్రార్థన, జవాబు పొందగల ప్రార్థనకు సంబంధించిన బైబిల్లోని తొమ్మిది కీలకాంశాలు :**

1) యేసు నామములో తండ్రికి ప్రార్థన చేయుట (యోహాను 16:23-24, 15:16) విశ్వాసులుగా యేసు నామమును ఉపయోగించినప్పుడు మనకు శక్తి, ఆధికారం ఉంటాయి (మార్కు 16:17-18, 14:14).

2) స్తుతిస్తూ, కృతజ్ఞతలు చెల్లిస్తూ ప్రార్థన చేయాలి (కీర్తన 100:4, మత్తయి 21:15-16, ఫిలిప్పీ 4:6, కీర్తన 34:1).

3) మీ జీవితంలో మీకు తెలిసిన పాపం లేకుండా ప్రార్థన చేయాలి (1 తిమోతి 2:8)

4) దేవుడు మన ప్రార్థనలకు జవాబిస్తాడు అన్న నమ్మకంతో మన ప్రార్థన చేయాలి, (మార్కు 11:23-24, మత్తయి 21:21-22)

వినుట వలన విశ్వాసం కలుగుతుంది. వినుట దేవుని వాక్యం వలన కలుగుతుంది. (రోమా 10:17)

**దేవుని వాక్యంలోని వాగ్దానాలను చెప్పడం**

- ధ్యానించడం ప్రాముఖ్యమైనది (యోహోషువ -1:8)
- మన విశ్వాసాన్ని కించపరిచే ప్రతికూలమైన ఈ లోక విషయాలను నీ జీవితంలో అనుమతించకు (కీర్తన 1:1-3, ఫిలిప్పీ 4:8, కొలస్సీ 3:16)

5) కుమారునిలో తండ్రి మహిమపరచబడునట్లు సరైన ఉద్దేశంతో (దేవుని మహిమార్థం) ప్రార్థించాలి (యెహాను 14:13, 2 కొరింధీ 1:20)

6) సత్సంబంధాలు కలిగి వుండడం (ఇతరులను క్షమిస్తూ జీవించడం) మార్కు 11:25, 1 పేతురు 3:7) మొదటిగా దేవుని రాజ్యాన్ని, ఆయన నీతిని వెదకడం (మత్తయి 6:33), ప్రేమామయ జీవితంలో ఎడతెగక జీవించాలని యేసుక్రీస్తు నొక్కిచెప్పాడు (యోహాను 13:34).

7) మన ప్రార్థనలు పరిశుద్ధాత్మ నడిపించేవిగా ఉండాలి (రోమా 8:26-27)

8) మన జీవితాలను గురించిన దేవుని వాక్యం, ఆయన ఉద్దేశం ప్రకారం ప్రార్థించాలి (యోషయా 55:11, లూకా 1:38, 1 యోహాను 1:14)

"ఆయన బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగిన యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని ఎరుగుదుము" ( యోహాను 5:14-15)

9) ఏకీభావంతో కూడిన ప్రార్థన (మత్తయి 18-19)

## దేవునితో ఐక్యత, సాన్నిహిత్యం కలిగి ఉండడంలోని ప్రాముఖ్యత

### పరిచయం

సంఘం (అనేక మంది విశ్వాసులతో కూడినది) ఈ లోకానికి ఉప్పు సారంగా, వెలుగుగా ఉండాలి. మనలో మహిమా నిరీక్షణగా గల క్రీస్తును బట్టి మనం అనేకులు క్రీస్తును ఆకర్షించేటట్టుగా (అంగీకరించేవారినిగా) చేయాలి. అపొస్తలుడైన పౌలు యిలా మరుగుచేయబడియున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మా నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని ఏర్పాటు ప్రకారము, నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని, అన్య జనులలో ఈ మర్మము యొక్క మహిమైశ్వర్యము ఎట్టిదో అది, అనగా మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన శుద్ధులకు తెలియపరచగోరి ఇప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను" (కొలస్సీ 1:25-27)

"ప్రతి మనష్యుని క్రీస్తు నందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టువలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనష్యునికి బోధించుచు ఆయనను ప్రకటించుచున్నాము" (కొలస్సీ 1:28).

క్రైస్తవులుగా మనం ఎక్కడ, ఏ స్థితిలో ఉన్నా మన జీవితంలో ప్రజలు దేవుని రాజ్యవిలువలను చూడగలుగునట్లు మనం సజీవ పత్రికలుగా జీవించాలి. ఈ విషయంలో యేసుప్రభువు యిలా చెప్పాడు.

"మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేని వలన సారము పొందును? అది బయట పారవేయబడి మనష్యులచేత తొక్కబడుటకేగాని మరి దేనికిని పనికిరాదు (మత్తయి 5:13)

"మీరు లోకమునకు వెలుగైయున్నారు. కొండమీద నుండు పట్టణము మరుగైయుండనేరదు. మనష్యులు దీపము వెలిగించి కుంచము క్రిందపెట్టరు. కాని అది ఇంటనుండు వారికందరికిని వెలుగించుటకై దీపస్తంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5:14-16)

క్రైస్తవులుగా మనం సమయమందును, అసమయమందును సువార్తను ప్రకటించడానికి సిద్ధపడి ఉండాలి. ఈ విషయాన్ని గూర్చి అపొస్తలుడైన పౌలు యిలా వివరించాడు :

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన - నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది'' (రోమా 1:16-17)

ఈ ఉపదేశంలో మన జీవితాలుచ సంఘము మన సమాజాలపై గొప్ప ప్రభావం (ముద్రవేయగల) చూపగల అతి ముఖ్యమైన రెండు కీలకాంశాలను (ముఖ్యాంశాలను) చెప్పాలనుకొంటున్నాను. అవి,

1) సంఘం ఐక్యతతో ఉండాలి.

2) దేవునితో మనం సత్సంబంధం కలిగి ఉండాలి.

మొదటిగా, క్రీస్తు శరీరమైన సంఘం ఐక్యత కలిగి ఉండాలన్న దానితో మొదలుపెడతాను. యేసు విశ్వాసులందరూ ఐక్యత కలిగి ఉండాలన్న ముఖ్యాంశాన్ని గూర్చి తీవ్రంగా ప్రార్థన చేశాడు. తన ప్రార్థనలో యేసు, "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును వున్నాలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను. మనము ఏకమైయున్నలాగున, వారును ఏకమైయుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నాయందు నీవును వుండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి ఏకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని'' (యోహాను 17:20-23)

"నీవు నాయందు వుంచిన ప్రేమ వారియందు వుండునట్లును, నేను వారియందు వుండునట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియజేసెదనని చెప్పెను'' (యెహాను 17:26)

క్రైస్తవులుగా దేవుని ప్రేమను పరిశుద్ధాత్మ మన హృదయాలలో కుమ్మరించాడు.

**"ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింబడియున్నది" (రోమా 5:5).**

ప్రభువునందు సోదరీ సోదరుల పట్ల నిజమైన ప్రేమ కలిగియుండడమే క్రీస్తు శరీరమైన సంఘంలో ఐక్యతకు కీలకాంశం.

ఇతరులకు ఇచ్చుట, వారిని ప్రేమించుటయే దేవుని రాజ్య లక్షణం. దేవునికి గల ఈ ప్రేమ, యిచ్చే హృదయ గుణాన్ని యోహాను 3:16లో చూస్తాం.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయన అనుగ్రహించెను''.

పరిశుద్ధాత్మ క్రైస్తవులైన మన హృదయాలలో కుమ్మరించిన దేవుని ప్రేమ జీవితంలో తప్పిపోయిన వారిని, మన సమాజాలలో బాధపడుతున్నవారిని మన ద్వారా వారిని ఆదరించాలి.

నిజమైన ప్రేమ అవసరంలో వున్నవారిపట్ల దయాపూర్వకమైన క్రియలను చేస్తుంది. దీన్ని గూర్చి అపోస్తలుడైన యోహాను యిలా వివరించాడు.

"లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. ఆయనయందు విశ్వాసముంచు వారికి తీర్పు తీర్చబడదు. విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుముందే తీర్పు తీర్చబడెను'' (యోహాను 3:17-18)

ఆది సంఘములోని క్రైస్తవులు కూడ ఒకరినొకరు ప్రేమించి, ఒకటినొకరు సహాయం చేసుకొన్నారు. (క్రియాశీలక ప్రేమ).

"విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు. వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను. ఇదియుగాక అపోస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా వుండెను'' (అపొ 4:32-33).

"భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మినవాటి వెల తెచ్చి అపోస్తలుల పాదములయొద్ద పెట్టుచు వచ్చిరి. వారు ప్రతివానికి వారి వారి అక్కర కొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపోయెను''

(అపొ 4:34-35).

ఆది సంఘం గొప్ప ఐక్యత కలిగి శక్తి గలిగి వ్యవహరించింది.

క్రీస్తు శరీరమైన సంఘంలోనూ, మన స్వంత సంఘాల్లోనూ ఐక్యత ఎంతో ముఖ్యం అనడానికి నేను అనేక కారణాలను వివరిస్తాను.

**1. మన సంఘాల్లో దేవుని శక్తిని చూడ్డమే ముఖ్యాంశం**

శిష్యులలో ఐక్యతను గురించి అపోస్తలుల గ్రంథంలో చదువుతాం. "వీరందరును, వీరితో కూడ కొందరు స్త్రీలను, యేసు తల్లియైన మరియయు ఆయన సహోదరులను ఏక మనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి'' (అపొ 1:14)

పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడి యుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న ఇల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడిన వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలలో మాటలాడసాగిరి'' (అపొ 2:1-4).

"మరియు వారేక మనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోనూ, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను'' (అపొ 2:46-47).

అది సంఘం ఎంతో హింసననుభవించిన తర్వాత ధైర్యం కొరకు ప్రార్థించడం మొదలుపెట్టింది. "వారు విని, ఏక మనస్సుతో దేవునికిట్లు, బిగ్గరగా మొర్రపెట్టిరి - నాథా, నీవు ఆకాశమును, భూమిని, సముద్రమును వాటిలోని సమస్తమును కలుగజేసిన వాడవు" (అపొ 4:24) వారు ఏకమనస్సుతో కలసి ప్రార్థించగా దేవుడు (దేవుని సన్నిధి) వారి మధ్య ఎంతో శక్తివంతంగా ఉంది.

"ప్రభువా, ఈ సమయమునందు వారి బెదిరింపులు చూచి రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము" (అపొ 4:29-30)

"వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి" (అపొ 4:31)

"విశ్వసించిన వారందరును ఏక హృదయమును, ఏకత్మాయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు. వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా వుండెను. ఇదియును గాక అపొస్తలులు బహుబలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా వుండెను" (అపొ 4:32-33).

**2. అది ఉపయోగకరమైన పరిచర్య జట్టులను కలిగి వుండడానికి మూలము (క్రీస్తు శరీరంలో మనందరికి ఒకరి అవసరం మరొకరికి వుంది. మనం ఒక జట్టుగా పనిచేయాలి).**

"మన మనందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులుగాను, కొందరిని కాపరులను గాను ఉ పదేశకులనుగాను నియమించెను" (ఎఫెసి 4:11-13).

"ఆయన శిరస్సయియున్నాడు. ఆయన నుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమును అభివృద్ధి కలుగజేసికొనుచున్నది"

(ఎఫెసి 4:16)

**3. రక్షణ పొందనివాడు క్రీస్తు దగ్గరకు వచ్చునట్లు అది సహాయం చేస్తుంది.**

"మీరు ఒకరినొకరు ప్రేమించవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీని బట్టి నా శిష్యులని అందరును తెలుసుకొందురు" (యోహాను 13:34-35).

"నీవు నన్ను పంపితివి అని లోకము నమ్మునట్లు తండ్రీ, నా యందు నీవును, నీ యందు నేనును వున్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రమే నేను ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుడవలెనని వారి కొరకు ప్రార్థించుచున్నాను'' (యోహాను 17:20-21).

**4. దేవుని దీవెనలు, అనుగ్రహమును అనుభవించుటకు అదే మూలము**

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలము వలె నుండును.

"సీయోను కొండల మీదికి దిగివచ్చి హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు'' (కీర్తన 133:1-3).

**5. మన సంఘాలు సంఖ్యాపరంగా ఎదగడానికి అదేమూలం**

"మరియు వారేక మనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయ పొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను'' (అపొ 2:46-47).

**6. మన సంఘాలు మన సమాజాల మీద గొప్ప ప్రభావం చూపడానికిది సహాయం చేస్తుంది.**

ఐక్యమత్యంతో కలసి పనిచేయుట వలన క్రీస్తు ప్రేమ వలన సమాజాల మార్పు చెందడానికి మన సంఘాలు చూడగలవు. ఒక జట్టుగా పనిచేస్తే మనమెంతో సాధించగలం.

"కృపావరముల నానా విధములుగా ఉన్నవిగాని ఆత్మ యొక్కడే. మరియు పరిచర్యలు నానా విధములుగా ఉన్నవిగాని ప్రభువు ఒక్కడే. నానా విధములైన కార్యములు కలవుగాని ప్రతివారికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది

(1 కొరింథీ 12:4-7).

"ఒక్క శరీరంలో మనకు అనేక అవయవములుండినను ఈ అవయవలములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా వుండి, ఒకని కొకరము ప్రత్యేకముగా అవయవలములమై యున్నాము'' (రోమా 12:4-6).

**7. సహోదరులలో చెడును ప్రోత్సహించుటను దేవుడే బలంగా అనంగీకారాన్ని అసహ్యాన్ని తెలియజేశాడు**

"యెహోవాకు అసహ్యములైనవి ఆరు కలవు. ఏడును ఆయనను హేయములు. అవేవనగా, అహంకార దృష్టియు, కల్లలాడు నాలుకయు, నిరపరాధులను చంపు చేతులును, దుర్యాలోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు హృదయములను, లేని వాటిని పలుకు అబద్ధ సాక్షియు, అన్న దమ్ములలో జగడములు పుట్టించువాడును'' (సామెతలు 6:16-19).

దేవునితో సాన్నిహిత్యం

**అపొస్తలుడైన పౌలు యిలా వివరించాడు:**

"…. ఏవేని నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని, నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను" (ఫిలిప్పీ 3:7-8)

**ఎఫెసులోని క్రైస్తవులకు పౌలు యిలా రాశాడు :**

"మీరు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తమ మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ అని వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమును మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను." (ఎఫెసి 3:15-19)

అపొస్తలుడైన పౌలుకు క్రీస్తు ప్రేమను, ఎంతో సన్నిహితంగా తెలియజేయడమే గాక, దేవునితో సన్నిహిత సంబంధం కలిగియుండడంలోని ప్రాముఖ్యతను ఇతరులకు చెప్పడం కూడా తెలుసు. దేవునితో సాన్నిహిత్య సంబంధం కలిగి యుండడం వలన

1) పరిచర్యలో ప్రయోజనకరంగా వుండగలం

2) ప్రజలను గురిచిన దేవుని హృదయాన్ని (ప్రేమను) తెలుసుకోగలం

3) మన జీవితాన్ని గురించిన దేవుని ఉద్దేశం మధ్యలో ఉండగలం.

4) మన పరిచర్యలో, జీవితంలో మనమెదుర్కొనే గడ్డు సమయాల్లో కూడా ఆనందంగా వుండగలుగునట్లు

5) దేవునితో మన సంబంధంలో ఎదుగుతూ, బలంగా వుండగలం.

6) మన అలసిపోయినప్పుడు మన శక్తిని పునరుద్ధరించుకోగలం

దేవుని సన్నిధిలో సంపూర్ణ ఆనందం కలదని, దేవుని కోసం ఎదురుచూచువారు తమ శక్తిని నూతనపరచుకొనగలరని బైబిలు స్పష్టంగా తెలియజేస్తోంది. ఇప్పుడు, దేవునితో సన్నిహిత సంబంధాన్ని పెంపొందించుకోవలసిన అనేక సందర్భాలను నేను వివరిస్తాను.

**1) ప్రార్థనను జీవిత విధానంగా చేసికొనుట**

- మన జీవితంలోని ప్రతి సందర్భంలోనూ దేవుణ్ణి చేర్చుట (పాలి భాగస్తునిగా చేయుట)

"ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులను చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" అని పౌలు వివరిస్తున్నాడు (1 థెస్సలోనిక 5:17-18)

- మన శ్రద్ధలు, అవసరాలన్నీ దేవునికి అప్పగింఇచడం మనం నేర్చుకోవాలి.

"దేనిని గూర్చియు చింతపడకండి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును, మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీ 4:6-7).

- మన ప్రార్థనలను దేవుడు జవాబులిస్తాడని స్థిరంగా నమ్మవచ్చు (మన జీవితంలోని కొండలను గురించి మనం ఎడతెగక మాట్లాడకూడదు)

"నమ్ముట నీ వలనైతే నమ్మువానికి సమస్తమును సాధ్యమే'' అని యేసు చెప్పాడు'' (మార్కు 9:23)

మన ప్రార్థనలకు జవాబులు ఇచ్చువానిలో మనం నమ్మకం వుంచవచ్చునని యేసు స్పష్టం చేశాడు.

"అందుకు యేసు వారితో ఇట్లనెను మీరు దేవుని యందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

''అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను'' (మార్కు 11:22-24)

మన జీవితాన్ని గురించి దేవుని ఉద్దేశానికి అనుగుణంగా వున్న మన ప్రార్థనలకు దేవుడు జవాబులిస్తాడని అపొస్తలుడైన యోహాను స్పష్టం చేశాడు.

"ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగిన యెడల మన మాయనకు వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదము'' ( 1 యోహాను 5:14-15).

యేసు తానుగా యిలా చెప్పాడు

"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు. మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని (యోహాను 15:16).

మన జీవితాన్ని గురించి దేవుడు ఉద్దేశించిన వాటిలో మనం అడుగుపెట్టకుండా మన పరిస్థితులు మనలను ఆటంకపరచనివ్వకూడదు. మనం ప్రార్థనచేస్తూ, ఆయన ముఖాన్ని చూడ్డానికి ప్రయత్నిస్తే మన జీవితాల్లో అద్భుత కార్యాలను చూడగలం.

"నేను తండ్రియెద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును. వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాడు. మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును'' (యోహాను 14:12-14)

**2. మన మొదటి ప్రేమను సజీవుడైన యేసు కొరకు కాపాడుకొనుట**

- మంచి పనులు చేస్తూ కూడా ప్రేమలేని ఎఫెసు సంఘాన్ని యేసు గద్దించాడు.

"ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈలాగు రాయుము -

ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని ఏడు దీపస్తంభముల మధ్య సంచరించువాడు చెప్పు సంగతులేవనగా - నీ క్రియలను, నీ కష్టములను, నీ సహనమును నేనెరుగుదును. నీవు

దుష్టులను సహింపలేవనియు, నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి ఆలయలేదనియు నేనురుగుదను. అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది. నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి, లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్థంబమును దానిచోట నుండి తీసివేతును'' (ప్రకటన 2:1-5)

- చివరి (అంత్య) దినాలలో అక్రమమము విస్తరిస్తుంది గనుక, అనేకుల ప్రేమ చల్లారిపోతుంది అని యేసు ఈ మాటలు చెప్పాడు.

"అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును. అంతము వరకు సహించిన వాడెవరో వాడే రక్షింపబడును'' (మత్తయి 24:12, 13)

- క్రైస్తవులుగా మనకు క్రీస్తు దయ అవసరం.

"యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతి విధమైన రోగమును, ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణముల యందును గ్రామములయందును సంచారము చేసెను. ఆయన సమూహములను చూచి, వారు కాపరులు లేని గొర్రెల వలె విసుగుచెందియున్నందున వారి మీద కనికరపడెను'' (మత్తయి 9:35-38).

"కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా వున్నారు. కనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమాని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను'' (మత్తయి 9:37-38).

- ఆయన దయతో (కనికరముతో) తప్పిపోయినవాడు క్రీస్తు దగ్గరకు రావాలన్న గొప్ప కాంక్షతో ఆసక్తి గలిగి మనం బోధ చేద్దాం.

"నశించిన దానిని వెదకి రక్షించుటకు'' యేసు వచ్చాడు (లూకా 19:10)

- దేవుని కొరకు మనం చేసేదేదైనా ప్రేమతో ప్రేరణగలదై వుండాలి.

అపోస్తలుడైన పౌలు యిలా వివరించాడు : "మనుష్యుల భాషలతోను, దేవదూతల భాషలతోను నేను మాట్లాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును, గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడైనను, ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను, బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేని వాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు'' (1 కోరింథీ 13:1-3).

- మనము ఎడతెగక ఆయనతో నిలిచి వుండడం నేర్చుకొన్నప్పుడే మన జీవితాలు అధిక ఫలాలను కలిగి వుండడం మొదలవుతుంది.

యేసు చెప్పినదేమంటే, "నా యందు నిలిచి వుండుడి. మీ యందు నేనును నిలిచియుందును. తీగ ద్రాక్షవల్లిలో నిలిచి వెంటేనేగాని తనంతట తానే ఏలాగు ఫలింపదో అలాగే నా యందు నిలిచి వుంటేనేగాని మీరు ఫలింపరు. ద్రాక్షవల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచి వుండునో నేను ఎవని యందు నిలిచి వుందునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా వుండి మీరేమియు చేయలేరు'' (యోహాను 15:4-5).

రాజైన దావీదు యిలా రాశాడు. "యెహోవాను బట్టి సంతోషించుము. ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును" (కీర్తన 37:4).

నిజమైన ఆరాధన తప్పిపోయిన వారి కొరకు తండ్రి హృదయాన్ని, ఆయన ప్రేమను పొందడానికి మనకు సహాయం చేస్తుంది.

"యథార్థంగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది యిప్పుడును వచ్చేయున్నది. తనను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను" అని యేసు చెప్పాడు (యోహాను 4:23-24).

**3. పరిశుద్ధాత్మ స్వరాన్ని తెలిసికొనుట, వినుట:**

- అది మన జీవితాన్ని గురించిన సాటిలేని ప్రణాళికను అనుసరించడానికి సహాయం చేస్తుంది.

"మరియు వాటి యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసునందు సృష్టించబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము" (ఎఫెసి 2:10)

- మన జీవితానికి దేవుడుద్దేశించిన ఉద్దేశాన్ని నెరవేర్చాలంటే దేవుని నిమ్మి, పరిశుద్ధాత్మ యొక్క మెల్లని స్వరాన్ని విని దానికి విధేయులము కావడమొక్కటే మార్గం.

అపొస్తలుడైన పౌలు యిలా రాశాడు. "దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు" (రోమా 8:14).

యేసు యిలా చెప్పాడు, "ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీరు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (యోహాను 14:26).

"అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే ఏమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" (యోహాను 16:13).

**- యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. (కీర్తన 127:1).**

- దేవుని మార్గలు మన మార్గాలకంటే చాలా తరచుగా వేరుగా వుంటాయి. అది మన మార్గాలకంటే ఎంతో ఉన్నతమైనవిగా ఉంటాయి.

"నా తలంపులు మీ తలంపులు వంటివి కావు మీ త్రోవలు నా త్రోవలు వంటివి కావు. ఇదే యెహోవా వాక్కు, ఆకాశములు భూమికిపైన ఎంత ఎత్తుగా వున్నవో, మీ మార్గములకంటె నా మార్గములు, మీ తలంపులకంటె నా తలంపులు అంత ఎత్తుగా ఉన్నవి (యెషయా 55:8-9).

- మన జీవితాన్ని గూర్చిన ఆయన ఉద్దేశం ఎంతో గొప్పది. అపొస్తలుడైన పౌలు యిలా అంటున్నాడు. "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటె ఊహించు వాటన్నింటికంటెను అత్యధికముగా చేయు శక్తిగల దేవుడు"

(ఎఫెసి 3:20). పరిశుద్ధాత్మ మనలను నడిపిస్తూ, మన అడుగులను నిర్దేశించునట్లు మనం అంగీకరిస్తే మన జీవితంపట్ల దేవుని ఉద్దేశమేమిటో మనకు తెలియజేయబడుటకు మనం దేవునికి సన్నిహితంగా ఉండాలి. సామెతల గ్రంథంలో యిలా చదువుతాం -

"నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరళము చేయును" (సామెతలు 3:5-6).

**4. మన జీవితాలను దేవుని వాక్యం మీద కట్టుకొనుట**

- మన జీవితాల్లో స్థిరత్వానికి మూలం

"కాబట్టి ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను. గాలి విసిరి ఆ ఇంటిమీద కొట్టెను. అప్పుడది కూలబడెను. దాని పాటు గొప్పది" అని యేసుప్రభువు చెప్పాడు. (మత్తయి 7:24-27).

"నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను. నీ ఆజ్ఞలు నిత్యము నాకు తోడుగా నున్నవి. నా శత్రువులను మించిన జ్ఞానము అవి నాకు కలుగజేయుచున్నవి" (కీర్తన 119:97-98).

- మన జీవితంలో మనకు దిశా నిర్దేశం చేయడానికి తన వాక్యం ద్వారా దేవుడు మనతో మాట్లాడుతాడు.

"నీ వాక్యము నా పాదములకు దీపమును, నా త్రోవకు వెలుగునైయున్నది"
(కీర్తన 119:105).

"నీ వాక్యమును బట్టి నా అడుగులు స్థిరపరచుము. ఏ పాపమును నన్ను ఏలనియ్యకుము" (కీర్తన 11:133).

**- దేవుని వాక్య ధ్యానం మనలో విశ్వాసాన్ని కలిగిస్తుంది.**

"దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్లుగానే యున్నవి. కనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి" (2 కొరింథి 1:20).

"కాగా వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17).

యెహోషువా దేవుని పిల్లలైన ఇశ్రాయేలీయులను వాగ్దానదేశంలోనికి నడిపించకముందు దేవుడు యెహోషువాతో యిలా చెప్పాడు :

"నీవు నిబ్బరము కలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగా నుండి, నా సేవకుడైన మోషే నీకు అజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దాని నుండి కుడికి గాని, ఎడమకు గాని తొలగకూడదు" (యెహోషువా 1:7)

ఈ ధర్మశాస్త్ర గ్రంథమున నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో రాయబడిన వాటిన్నింటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమున వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు" (యెహోషువ 1:8).

- మన జీవితం పట్ల దేవుని సిద్ధాంతాలు ఆయన వాగ్దానాల మీద కట్టుకొనగలుగునట్లు మనం దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ మన మనషులను ఎడతెగక పునరుద్ధరించు కొంటూ వుండాలి.

- మన మీ లోకంలో దైవభక్తిలేని సంగతులను, దేవునిలో మన విశ్వాసాన్ని పోగొట్టే వ్యతిరేక సంగతులను మన జీవితంలో అనుమతించకూడదు.

**అపొస్తలుడైన, పౌలు ఈ విషయాన్ని గూర్చి యిలా రాశాడు.**

"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమంగుటలత వలన రూపాంతరము పొందుడి" (రోమా 12:2)

**ఈ విషయాన్ని గూర్చి యేసు యిలా చెప్పాడు:**

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును" (యోహాను 8:31-32)

- మన జీవితాల్లో ఉజ్జీవం చూడాలంటే దేవుని వాక్యాన్ని ధ్యానించాలి.

"నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" (సామెతలు 4:23).

**ఈ విషయాన్ని గూర్చి కీర్తనకారుడిలా చెబుతున్నాడు :**

"యెహోవా, నీ కట్టడలను అనుసరించుటకు నాకు నేర్పుము. అప్పుడు నేను కడమట్టుకు వాటిని గైకొందును. నీ ధర్మశాస్త్రముననుసరించుటకు నాకు బుద్ధి దయచేయుము. అప్పుడు నా పూర్ణ హృదయముతో నేను దాని ప్రకారము నడుచుకొందును. నీ ఆజ్ఞల జాడను చూచి నేను ఆనందించుచున్నాను. దాని యందు నన్ను నడువజేయుము. లోభము తట్టుకాక నీ శాసనములతట్టు నా హృదయము త్రిప్పివేయుము. నీ మార్గములలో నడచుకొనుటకరు నన్ను బ్రదికింపుము. నీవిచ్చిన వాక్యము మనష్యులలో నీ భయమును పుట్టించుచున్నది. నీ సేవకునికి దాని స్థిరపరచుము. నీ ఉపదేశములు నాకు అధిక ప్రియములు. నీతిని బట్టి నన్ను బ్రదికింపుము" (కీర్తన 119:33-38, 40).

మన హృదయములో ఏముందో అది మన నోటి ద్వారా బయటికి వస్తుందని బైబిలు స్పష్టంగా వివరిస్తోంది.

"సజ్జనుడు తన హృదయమును మంచి ధన నిధిలో నుండి సద్విషయములను బయటికి తెచ్చును. దుర్జనుడు చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములను బయటికి తెచ్చును. హృదయము నిండి యుండు దానిని బట్టి ఒకని నోరు మాట్లాడును" (లూకా 6:45)

ఈ కారణంగా మనం ఏమి చేస్తున్నామో, ఏమి వింటున్నామో మన కన్నులను చెవులను కాపాడుకోవాలి. అపొస్తలుడైన పౌలు అన్నాడు. "మెట్టుకు సహోదరులారా, ఏ యోగ్యతయైనను, మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటి మీద ధ్యానముంచుకొనుడి" (ఫిలిప్పీ 4:8).

దైవభక్తిలేని ప్రభావాలు మనపై పడకుండ మన హృదయాలను కాపాడుకోవాలని యాకోబు గ్రంథం హెచ్చరిస్తుంది.

"శోధన సహించువాడు ధన్యుడు. అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తనను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును. దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు. ఆయన ఎవరిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు - నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును. నా ప్రియ సహోదరులారా, మోసపోకుడి" (యాకోబు 1:12-16)

**5. పశ్చాత్తాప హృదయం దేవునితో సన్నిహిత సహవాసానికి సహాయం చేస్తుంది**

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును. నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులుగా చేయును" (1 యోహాను 1:9)

**6. దేవునితో ఏకాంతంగా గడపడానికి సమయాన్ని ప్రత్యేకించడంలోని ప్రాముఖ్యత. యేసు మానవునిగా ఈ లోకంలో ఉన్నప్పుడు పరలోకంలో ఉన్న తన తండ్రితో ప్రార్థనలో గడపడానికి తరచుగా ఒంటరిగా వెళ్ళేవాడు.**

"ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్ళుచుండెను" (లూకా 5:16) "సాయంకాలము ప్రొద్దుగుంకినప్పుడు... ఆయన నానావిధ రోగములచేత పీడింపబడిన అనేకులను స్వస్థపరచి, అనేకమైన దయ్యములను వెళ్ళగొట్టెను" (మార్కు 1:32-34)

"ఆయన పెందలకడనే లేచి ఇంకను చాలా చీకటి యుండగానే బయలుదేరి అరణ్య ప్రదేశములనకు వెళ్ళి అక్కడ ప్రార్థన చేయుచుండెను" (మార్కు 1:35)

**7. దేవునితో మనం సమయం గడిపినప్పుడు మనలో ధైర్యం పెరుగుతుంది.**

"వారు పేతురు, యోహాను ధైర్యమును చూచినప్పుడు వారు విద్యలేని పామరులని గ్రహించి ఆశ్చర్యపడి, వారు యేసుతో కూడా వుండినవారని గుర్తెరిగిరి" (అపొ 4:13).

**8. ఎడతెగక దేవుని సన్నిధిలో వుండి, ఆత్మలో ప్రార్థన చేస్తూ మనలను మనం కట్టుకోవడంలోని ప్రాముఖ్యత**

"ప్రియులారా, మీరు విశ్వసించు అతి పరిశుద్ధమైన దాని మీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయు, నిత్య జీవార్థమైన మన ప్రభువగు యేసుక్రీస్తు కనికరము కొరకు కనిపెట్టుచు, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి" (యుదా 20, 21)

"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి. అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపించబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు" (గలతీ 5:16-18).

## అంశం 3 : ఎన్నిక చేసిన ఉపదేశాలు
## నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని విషయాంశాలు
## (బోధన నం.9)

మంచి నాయకుడు ఇతరులకు ఉపదేశిస్తాడు (మంచి నాయకుడు ఇతర విశ్వాసులు, నాయకులు జీవితాలలో పెట్టుబడి పెడుతాడు) మంచి నాయకుడు సంఖ్యను పెంపొందిస్తాడు ( ఆత్మ సంబంధమైన అనేక మంది కుమారులను, కుమార్తెలను పెంపొందిస్తాడు.

అపొస్తలుడైన పౌలు తిమోతి ఇలా రాశాడు నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృప చేత బలవంతుడవు కమ్ము. నీవు అనేక సాక్షుల యెదుడ నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులను అప్పగింపుము (2 తిమోతి 2:1-2).

అపోస్తలు పౌలు విశ్వాసంలో తండ్రిగా ఇతరులకు దేవుడిచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చునట్లు అనేకులను ప్రోత్సహిస్తాడు ( అపొ. 14:21-22; 11:21-26).

గొప్పనాయకుడు ఇతరులకు ఉపదేశించి, వారి జీవితాలలో దేవుని లక్ష్యన్ని నెరవేర్చునట్లు అనేకులను ప్రోత్సహిస్తాడు (అపో 14:22; 11:21-26) సంఘనాయకులు, సంఘ కాపరులందరూ ఈ తరం నాయకులు జీవితాలలో పెట్టుబడి పెట్టాలి(కీర్తన 145:4)

అపొస్తలుడైన పౌలు కొరింథులోని సంఘానికి రాసిన పత్రికలో యిలా రాశాడు, క్రీస్తు నందు మీకు ఉపదేశకులు పదివేల మంది ఉన్నను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తు యేసునందు సువార్త ద్వారా నేను మిమ్ములను కంటి గనుక మీరు నన్ను పోలి నడుచుకొనువారై యుండువలెనని మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. ఇందు నిమిత్తము ప్రభువునందు నాకు ప్రియుడును నమ్మకమైన నా కుమారుడునగు తిమోతిని మీ యొద్దకు పంపియున్నాను.

అతడు క్రీస్తు నందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను సంఘములోను నేను భోధించు విధమును మీకు జ్ఞాపకము చేయును (కొరింథి 4:15-17).

శిష్యులను చేయవలసిన అవసరాన్ని యేసు నొక్కి చెప్పాడు.

యేసు తన శిష్యులతో “మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:19-20).

మంచి నాయకుడైన ప్రతి ఒక్కరు తన సంఘంలోని విశ్వాసులందరు పరిణితి గల శిష్యులగునట్లు వారికి అవకాశం కలిగించాలన్న సమర్పణ కలిగి ఉండాలి. సిద్ధపరచడంలో చిన్న బృందాల ప్రాముఖ్యతను గుర్తించాలి.

తన శిష్యులను పరిచర్యకు సిద్ధపరుస్తూ యేసు వారికేం నేర్పించాడన్న దానిమీద సిడ్ని (ఎన్ఎస్‌డబ్ల్యు )లోని “చాట్స్ వుడ్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్”కు చెందిన పాస్టర్ జాన్ లువియానో అనే ఆయన అధ్యయనం చేశాడు.

తన శిష్యులు చేయాలని యేసు ఆజ్ఞాపించిన 350 ఆజ్ఞలను ఏడు ముఖ్యమైన ప్రాథమిక విలువలుగాసమీక్షించారు. పరిణితి చెందిన శిష్యుని ఏడు ప్రాథమిక విలువలు

**శిష్యుడు**

1. **దేవుని ప్రేమిస్తాడు**

"నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణా బలముతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ" (మార్కు 12:30).

- దేవుని సన్నిధిలో ఉంటే సంపూర్ణ ఆనందం దేవుని నుండి వస్తుందని వారికి తెలుసు (కీర్తన 16:11)
- దేవుని గురించిన ఆకలి, ఆయన వాక్యాన్ని ధ్యానించాలన్న ప్రేమ వారికి ఉంది. (కీర్తన 1:1-3; 37:4).
- దేవుణ్ణి ఆత్మతోను, సత్యముతోను ఆరాధించడాన్ని వారు ప్రేమిస్తారు (యోహాను 4:23-24; ఎఫెసి 5:19-20; కొలస్సీ 3:16)
- తమ జీవితాల పట్ల దేవుని ఉద్దేశానికి విధేయులై జీవించాలన్న కోర్కె వారికున్నది.

ఈ విషయాన్ని గురించి, "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నామాట గైకొనును". అప్పుడు నా తండ్రి వారిని ప్రేమించును.

మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము (యోహాను 14:23).

2. **ప్రజలను ప్రేమిస్తాడు**

"రెండవది. నీవు నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమింపవలెనునది రెండవ ఆజ్ఞ. వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియులేదు" అని యేసు చెప్పాడు (మార్కు 12:31).

- వారికి ఇతరుల పట్ల నిజమైన ప్రేమ ఉంది ( ఎఫెసి 4:32-5:2).
- ఇతరులకు సేవ చేయాలని,వారిని ప్రోత్సహించాలన్న కోర్కె వారికున్నది (మత్తయి 20:26-28).
- ఇతరుల కోసం జీవించాలన్న కోర్కె వారికుంది. (ఫిలిప్పీ 2:3-4)
- ఇతరుల పట్ల వారు కృప చూపుతారు. ఇతరులలో ఉత్తమమైన దాన్ని చూడాలని అందుకు ప్రయత్నిస్తారు. (యాకోబు 3:18, రోమా 13:8, కొలస్సీ 4:6) ప్రేమ అనేక పాపాలను కప్పుతుంది (యాకోబు 5:20)
- అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడాన్ని వారు అభ్యాసపూర్వకంగా నేర్చుకొన్నారు. (1 యోహాను 3:16-17, అపో 2:44-45).

3. **దైవభక్తి గల జీవిత విధానాన్ని ప్రేమిస్తాడు**

"మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా వుండెదరు" (మత్తయి 5:48)

- తమ జీవితాలతో దేవుని మహిమపరచాలన్న నిజమైన కోర్కె వారికుంది (మత్తయి 5:13-16).

- తమ జీవితాన్ని గురించిన దేవుని ఉద్దేశానికి విధేయులై, ఆయన మార్గాలను (విధానాలను) అనుసరించాలన్న కోర్కె వారికుంది (రోమా 8:14)
- ఈ లోకాశలకు (ఈ లోక సంబంధమైన వాటికోసం) జీవించాలన్న ఆశ (కోర్కె) వారికి లేదు (1 యోహాను 2:15-17)
- దేవుని సేవచేయాలన్న మహా కోర్కె ఇతర విశ్వాసులతో సహవాసం కలిగి వుండాలన్న ఆకాంక్ష వారికున్నది. (గలతీ 2:20)
- దేవుని విషయాలను గురించిన మహా ఆకలి వారికుంది (కొలస్సీ 3:2)

4. **దేవుని కుటుంబాన్ని ప్రేమిస్తాడు**

   "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" అని యేసు వారికి చెప్పాడు (మార్కు 16:15)

- తప్పిపోయిన వారిపట్ల వారికి గొప్ప ప్రేమ, కనికరం వున్నాయి.
- తమ విశ్వాసాన్ని ఇతరులకుఉపయోగకరంగా వుండేటట్లు వారితో పంచుకోగలిగేటట్టు, సువార్త సందేశాన్ని ఇతరులకు స్పష్టంగా తెలియజేయగలిగేటట్టు వారు సిద్ధపడ్డారు. (2 తిమోతి 2:15)
- తప్పిపోయిన వారికి సువార్త సందేశాన్ని అందించాలన్న గొప్ప ఆకాంక్ష వారికున్నది. ప్రజలను క్రీస్తు కొరకు జయించడానికి అపొస్తలుడైన పౌలు అన్ని విధాలైన విధానాలను ప్రయత్నించాడు (2 కొరింథి 9:19-22).
- వారి కుటుంబాలు, స్నేహితులందరూ రక్షణ పొందాలని, ప్రజలను క్రీస్తు దగ్గరకు నడిపించడానికి అవకాశాలను కల్పించాలని వారు ప్రార్థన చేస్తారు.
- ప్రతి అవకాశంలోను క్రీస్తులో తమకున్న నిరీక్షణను ఇతరులతో పంచుకోవాలని ప్రయత్నిస్తారు. సమయమందును, అసమయమందును కూడా ఎల్లప్పుడూ సువార్త సందేశాన్ని పంచుకోవడానికి సిద్దంగా వుంటారు (2 తిమోతి 4:2).
- ప్రజలు క్రీస్తు దగ్గరకు రావడం చూసినప్పుడు మహదానందాన్ని పొందుతారు.

5. **దేవుని కుటుంబాన్ని ప్రేమిస్తాడు**

   "మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలుసుకొందురు" అని యేసు వారితో చెప్పాడు (యోహాను 13:35)

- ప్రభునందు తమ సోదరీ సోదరులపట్ల వారికి నిజమైన ప్రేమ వుంది (1 పేతురు 1:22, 1 యోహాను 3:14)
- ఇతర విశ్వాసంలో కష్టపడుతున్న వారిని ప్రోత్సహించి, వారి విశ్వాసంలో స్థిరులనుగా చేయాలన్న కాంక్ష వారికుంది.

6. **దేవుని రాజ్యాన్ని ప్రేమిస్తాడు**

   "మీరు ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" (మత్తయి 6:33)

- దేవునికి సంబంధించిన విషయాలపట్ల వారికి మహాప్రేమ (ఫిలిప్పీ 3:7-8)

- ఈ లోక విషయములకంటె దేవుని విషయాలను వారెక్కువ ప్రేమిస్తారు. నిత్యత్వపు విషయాలను సమకూర్చుకోవాలని కాంక్షిస్తారు. (మత్తయి 6:19-21) తాత్కాలికమైన ఈ లోక విషయాలపై కంటె నిత్యలోకాంశాలను వారెక్కువ కాంక్షిస్తారు.
- క్రీస్తులో దేవుని వాగ్దానాలన్నీ నెరవేరతాయి, ఆయనలో మన ద్వారా దేవుని మహిమార్థం అవి జరుగుతాయని వారికి తెలుసు (2 కోరింథీ 1:20)
- దేవుని సంఘమంటే వారికెంతో ప్రేమ. ఈ లోకంలో దేవుని రాజ్య విస్తరణను చూడ్డం వారికెంతో ఇష్టం.
- వారి సమాజాలను దేవుని రాజ్య విలువలు మార్చడం చూడాలని వారెంతగానో ఆశిస్తారు (మత్తయి 6:7-10)

7. **ఇవ్వడాన్ని ప్రేమిస్తాడు**

"క్షమించుడి, అప్పుడు మీరు క్షమించబడుదురు. ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును. అణచి కుదించి, దిగజారునట్లు నిండు కొలతను మనష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలవబడునని" యేసు చెప్పాడు (లూకా 6:38).

- దేవుని రాజ్యం అంతా ఇవ్వడాన్ని గురించే వివరిస్తుంది. దేవుడు తనకున్న మంచి అయిన తన ఏకైక కుమారుడైన యేసును ఇచ్చాడు.
- "దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని అనుగ్రహించాడు" (యోహాను 3:18)
- రాజ్య పనికి, అవసరంలో వున్నవారికివ్వడంలోనే వారు నిజమైన ఆనందాన్ని పొందుతారు.
- తీసుకొనుటకంటే ఇచ్చుటలోనే ఎక్కువ ఆశీర్వాదమన్న అవగాహన వారికుంది (అపో 20:35)
- దేవుని ఉద్దేశాల కొరకు తమ హృదయపూర్వకంగా వారు ఉదారతతో యిస్తారు.
- దేవునికి యివ్వకుండా వుండలేమని వారికి తెలుసు.
- మనం యిచ్చేదాన్ని బట్టి మనకు దేవునిపై ఎంత ప్రేమ వుందో తెలుస్తుంది.
  మంచి యిచ్చేదాన్ని బట్టి మనకు దేవునిపై ఎంత ప్రేమ వుందో తెలుస్తుంది.

మంచి నాయకునికి ఇతర క్రైస్తవ నాయకులు పరిణితిగల శిష్యులై, మళీకళ వారు ఇతర క్రైస్తవుల ప్రయోజనకరమైన పరిచర్యలతో పరిణితిగల శిష్యులనుగా తయారు చేయగలుగునట్లు వారికి శిక్షణనిచ్చిన ఉపదేశించగల సమర్థతగలవాడై వుంటాడు (2 తిమోతి 2:2).

మంచి నాయకుడు ఇతర క్రైస్తవులు దేవుని పట్ల ప్రేమ, ఏ నేపథ్యంలోని వారైనా వారి పట్ల ప్రేమగలవారగునట్లు వారికి సహాయం చేస్తూ, ప్రోత్సహిస్తాడు. ఇంకా మంచి నాయకుడు ఇతరులు మరింతగా క్రీస్తు మాదిరిగా వుండడానికి తనను సమర్పించుకొనునట్లు వారిలో పట్టుదల కలిగేటట్టు సహాయం చేస్తాడు.

వారింకా రక్షణ పొందని వారికి సువార్తను చెప్పడమెంత ముఖ్యమో తెలిసి, ఇతర విశ్వాసులను ప్రోత్సహించాలన్న మనస్సు కలిగి, దేవుని విషయాలందు ఆసక్తి కలిగి, దేవుని పనికి ఉదారంగా యిచ్చువారికి శిక్షణనిచ్చి, శిష్యులనుగా తయారు చేయడానికి సహాయం చేస్తాడు.

ఎవరైతే ప్రయోజనకరమైన పరిచర్యల్లో కొనసాగుతూ, ఆ తర్వాత చాలా కాలానికి తాముగా దేవునితో వుండడానికి వెళ్తారో అలాంటి చాలా మందిని నాయకులనుగా తయారుచేసే వారే గొప్ప నాయకులు.

మంచి నాయకుడు ఇతరులను తయారు చేయడంలో కొనసాగగల అనేకమందికి శిక్షణనివ్వగల సమర్థత కలిగి వుంటాడు. అప్పుడే ఈ లోకంలో వారి పరిచర్య కొనసాగుతుంది.

ఇందుకు యేసుక్రీస్తు జీవితమే మంచి ఉదాహరణ. ఆయన కొద్దికాల పరిచర్యలో సంఘాన్ని స్థాపించడానికి సహాయపడిన కొద్ది మంది శిష్యులను తయారు చేశాడు. ఆ సంఘం నేటికీ ఇంకా ఎదుగుతూనే ఉంది. యేసు ఈ లోకంలో చేసిన పరిచర్యలో పరిణితిగల శిష్యులను తయారు చేయడానికి నాలుగు అంశాల విధానాన్ని ఉపయోగించాడు.

**యేసు ఈ లోక పరిచర్యలో ఒక జట్టు శిష్యులను ఈ క్రింది విధంగా తయారు చేశాడు :**

1. శిష్యులు అవుతారని తాను నమ్మిన కొందరిని యేసు మొదటిగా ఒక బృందాన్ని ఎంచుకొన్నాడు. (మార్కు 1:16-18, 1:19-20, 2:14).
2. యేసు తన శిష్యులను ఏర్పరచుకొన్న తర్వాత వారిని ప్రసంగ యాత్రలకు తీసుకొని వెళ్ళి ఈ క్రింది వాటిని మాదిరిగా చెప్పాడు.

1) వారి జీవితాలపట్ల దేవుని ఉద్దేశాన్ని కనుగొని, దాన్ని నెరవేర్చుట (మార్కు 1:38)
2) రాజ్య సువార్తను ఎలా బోధించాలి (మార్కు 1:39)
3) ప్రజలకు పట్టిన దయ్యాలను వెళ్ళగొడుతూ, రోగులను స్వస్థపరచుచూ ప్రజలకెలా సేవచేయాలి (మార్కు 1:39-41)
4) నిజంగా దేవుని మహిమపరిచే జీవితాన్ని ఎలా జీవించాలి (మార్కు 1:38-42)

నిజమైన రాజ్య జీవితం ఎలా ఉంటుందో వారికి మాదిరిగా వుంటూ, వారి జీవితాల్లో దేవుడు పనిచేస్తున్నాడని, ఒక రోజున వారు బోధిస్తారని, రోగులను స్వస్థపరుస్తూ, దయ్యాలు పట్టినవారి నుండి వాటిని వదిలిస్తారని శిష్యులను ప్రోత్సహించాడు. యేసు పన్నెండుమంది శిష్యులనుగా నియమించి భావికాలంలో వారేం చేస్తారో వారికి చెప్పాడు. (మార్కు 3:13-15).

శిష్యులను తయారు చేసేవారిగా, వారు ఎలాంటి వారు కాబోతున్నారో వారికొక దర్శనాన్ని మనం యివ్వాలి. నిజమైన శిష్యునిగా వుండడమంటే ఏమిటో వారికి చూపిస్తూ, వివరిస్తూ వారికి బోధించాలి.

3. **తర్వాత యేసు ఆ పన్నెండు మందికి ఉపదేశించడం మొదలు పెట్టాడు**

వారిని మార్కు 3:13లో శిష్యులనుగా నియమించినా, మార్కు 6:7 వరకు యేసు వారిని అధికార పూర్వకంగా బయటికి (బోధించడానికి) పంపించలేదు.

"ఆయన పండ్రెండుగురు శిష్యులను తన యొద్దకు పిలిచి, వారిని ఇద్దరిద్దరినిగా పంపుచు, అపవిత్రాత్మల మీద వారికధికారమిచ్చెను".(మార్కు 6:7)

వారు తమ పరిచర్య యాత్రను ముగించి తిరిగి వచ్చినప్పుడు తాము చేసిన దానిని వారి బోధకునికి తెలియజేసారు.

"అంతట అపొస్తలులు యేసు నొద్దకు కూడివచ్చి తాము చేసినవన్నియు, బోధించినవన్నియు ఆయనకు తెలియజేసిరి" (మార్కు 6:30)

ఉపదేశించే విధానంలో వారు చేసినదేమిటో చెప్పడం ముఖ్యాంశం. 1)వారేం చేశారో (2) వారేం బోధించారో రెంటిలోనూ యేసుకు ఆసక్తి వుంది. ఏ వ్యక్తి మొదటిసారి తన పనిని సంపూర్ణంగా చేయలేడు ఒక వ్యక్తి తప్పులు చేసిన దాన్ని సరిదిద్దుకొనేందుకు అవకాశమివ్వాలి. శిష్యులను తయారుచేసే వ్యక్తి సిద్ధం చేయగలవానికిగా నేర్చుకోవాలి. ఒక పనిని పూర్తి చేయడానికి ఒక పనిని అప్పగించేటప్పుడు ఉపదేశకులు వారికి మూడు సంగతులను చెప్పాలి.

1) ఏది బాగా చేయాలి

2) దేని మెరుగైనదానిగా చేయగలరు

3) ఇప్పుడు మెరగ్గా చేయలేనిదాన్ని ఈసారి చేయడానికి ఏమి అవసరమో చెప్పాలి.

ప్రజలను జ్ఞానంతో నింపుటకు చేసేందుకు రూపించిన విధానమే ఉపదేశం అంటే, విశ్వాసులను పరిణితిగల శిష్యులనుగా ప్రోత్సహించునట్లు సహాయం చేయడానికి విశ్వాసం గల తండ్రులనేకమంది కావాలని అపొస్తలుడైన పౌలు నొక్కి చెప్పాడు (1 కొరింథి 4:15-17)

తాము ఉపదేశిస్తున్న వారు జ్ఞానం గల వారగునట్లు ప్రయోజనకరమగు ఉపదేశాన్ని చేయడానికి "అసెంబ్లీస్ ఆఫ్ పాస్టర్స్ ఇంటెన్సివ్ హాండ్ బుక్"లో ఆరు ముఖ్యాంశాలను (లేక కిటుకులను) వివరించారు.

1) తాము ఉపదేశిస్తున్న వారిని ప్రోత్సహిస్తాడు.
(ప్రోత్సహించుట అంటే ధైర్యపరచడమని అర్థం. ప్రజలు తాము చేయలేకపోయాను. అన్న వాటిని, వారి భయాలను, అభద్రతలను జయించడమని అర్థం).

2) తాము ఉపదేశించేవారిని దానిలో పెంచి పోషించాలి.
(దానిలో పెరిగి పోషించబడినవారు బలంగా (స్థిరంగా) ఉంటారు. అశ్రద్ధ చేయబడినవారు బలహీనులుగా, తప్పు ఆలోచనలను ఎంచుకొందురు)

3) వనరులున్నవారు తమ జ్ఞానం, వరాలు, తలాంతులు, సమర్థతలను ఇతరులకు వనరులుగా వుండునట్లు చేస్తారు.

4) తమ జీవితాలను ఇతరుల జీవితాలకు పెట్టుబడిగా పెడతాడు.
(ఇతరులపట్ల మనకు నిజమైన సమర్పణ, ప్రేమలుండాలి)

5) వారెవరికి ఉపదేశిస్తున్నారో వారిని తర్ఫీదు చేయాలి.
నడిపించాలి గాని అదుపు చేయకూడదు.

6) వారెవరికి ఉపదేశం చేస్తున్నారో వారిని అంటిపెట్టుకొని ఉండాలి (వారికేం జరుగుతున్నా ప్రజలకు వారిని విడిచిపెట్టకూడదు).

**4. చివరిగా, యేసు పరలోకానికి ఆరోహణం కాకముందు, ఆయన శిష్యులు ఏం చేయాలని వారికి శిక్షణనిచ్చాడో అది చేసేందుకు పురికొల్పాడు.**

"మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచూ. నేను మీకు ఏయే సంగతులను అజ్ఞాపించితినో వాటినన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ వున్నాను అని వారితో చెప్పెను" (మత్తయి 28:19-20)

యేసుక్రీస్తు శిష్యులు తాను వెళ్ళి, ఇతరులను శిష్యులనుగా చేయగలవానిగా పంపించబడేంతవరకు అతడు పూర్తి శిష్యుడు కానేరడు.

చలింపజేయడం హెచ్చింపజేయగల "డిఎన్ఏ"ను జేస్తుంది. అయినా చాలా సంఘాలు నూతన నాయకులను (శిష్యులను) మాదిరిగా ఉండే విషయంలోను, ఉపదేశించే దశలో శిక్షణ యివ్వడంలో తగినంత సమయం వెచ్చించలేకపోతున్నందున వారు సంఘాలను పెంపొందించలేకపోతున్నారు.

యేసు తన శిష్యులను పరిచర్యకు పంపించే స్థాయికి ముందు సుమారు మూడు సంవత్సరాలు వారికి శిక్షణను యిచ్చాడు.,

సమాజంలో తర్వాత తరంలో నాయకులు కాబోయే ఈ తరం యువత ఈ తరం క్రైస్తవ నాయకులు శిక్షణనివ్వడంలో ఎక్కువ సమయాన్ని వెచ్చించాలి.

## పరిచర్యా పుస్తకం (బోధన నం.4)

## పరిణితి చెందిన విశ్వాసులతో సంఘాన్ని కట్టుట

భాగం 1 : సిద్ధాంతపరమైన నమ్మకాలు (మన విశ్వాసాన్ని వ్యక్తం చేయుట)

1. **బైబిలు** : సిద్ధాంతపరమైన సమస్త సత్యాలను 100 శాతం నిర్ణయించగలిగేది పరిశుద్ధ గ్రంథమైన బైబిలు మాత్రమేనని మనం నమ్ముతాం.

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమోతి 3:16-17), సామెతలు 30:5, కీర్తన 1, 119:105).

2) **త్రిత్వము (శాశ్వతమైన దైవత్వం)** : నిజమైన, సజీవుడైన దేవుడు శాశ్వతుడని, ఆయన స్వయంభవుడని, ఆయన తండ్రి, కుమారుడు (యేసు), పరిశుద్ధాత్మ అనే ముగ్గురై వుండి, ఒకే వ్యక్తిగా తనను తాను ప్రత్యక్షపరచుకొన్నాడని, ఆయనే దృశ్యాదృశ్యములైన వాటిని సృజించి, కాపాడుతున్నవాడని మేము నమ్ముతున్నాం. (ద్వితీ 6:4, మార్కు 12:29, మత్తయి 28:19, ఆది 1:1, కీర్తన 86:9-10, యెషయా 43:10-11, యోహాను 1:1-3).

3) **ప్రభువైన యేసుక్రీస్తు** : త్రిత్వంలో (దైవత్వంలో) రెండవవాడు ఆయన ఇదివరకు, ఇప్పుడు వున్న దేవుని శాశ్వత (అద్వితీయ) కుమారుడైన ప్రభువైన యేసుక్రీస్తు ఆయన పరిశుద్ధాత్మ వలన కన్యకయైన మరియ ద్వారా నరునిగా జన్మించాడని మేము నమ్ముతున్నాము. (దేవుడైన పరిశుద్ధాత్మ వలన మరియ యేసుక్రీస్తును గర్భం ధరించింది) ఈ భూమి మీద ఆయన నూరుశాతం దేవునిగా, 100% మానవునిగా జీవించాడు (యెషయా 7:14, మత్తయి 1:23).

ఆయన నిష్పాపపు జీవితాన్ని మేము నమ్ముతాం (హెబ్రి 7:26, 1 పేతురు 2:22, 2 కొరింథి 5:21), అద్భుత, ఆశ్చర్య కార్యాలతో కూడిన పరిచర్యను (అపొ 2:122, 10:38) ఆయన ప్రత్యామ్నాయ పాపపరిహార మరణాన్ని (హెబ్రి 9:12), శారీరక పునరుత్థానాన్ని (లూకా 24:39, 1 కొరింథి 15:4), మహిమకరమైన ఆరోహణాన్ని (అపొ 1:9) విజ్ఞాపనా పనిలో వున్నాడని (హెబ్రి 7:25) మేము నమ్ముతున్నాం.

4. **పరిశుద్ధాత్మ :** త్రిత్వంలో (దైవత్వంలో) మూడవ వ్యక్తి అయిన పరిశుద్ధాత్మను మేము నమ్ముచున్నాము. ఆయన తండ్రి, కుమారుల నుండి వచ్చి తన పాపాన్ని పాపి ఒప్పుకొనేటట్టు చేయడంలో (యోహాను 16:7-11), ఆ పాపికి పునర్జన్మ నివ్వడంలో, అతన్ని శుద్ధీకరించి నడిపించడంలో (రోమా 8:14), విశ్వాసిని సర్వసత్యంలోనికి నడిపించడంలో (యోహాను 14:26, 16:13) ఎప్పుడూ పని చేస్తున్నాడని మేము నమ్ముతున్నాం. (శుద్ధీకరించడం అంటే మరింతగా క్రీస్తు సారూప్యంలోనికి వచ్చుటకు దేవునికి లొంగిపోయేటట్లు కొనసాగే విధానం) (రోమా 12:1-2, 2 కొరింథీ 3:18, థెస్స 4:3, రోమా 8:29, 1 థెస్స 5:23).

5. **పాప పరిహారం :** మానవుని పాపపు స్థితికి దేవుని జవాబు, ఆయన కుమారుడు ప్రభువైన యేసుక్రీస్తు మరణమని ఆయన సిలువలో శ్రమపడి, కార్చినరక్తం సమస్తమైనదని, అసలైన పాపాలను పరిహరించినదని, అది తప్ప రక్షణకు మరో ఆధారం లేదని మేము నమ్ముచున్నాం. (2 కొరింథి 5:18-21, గలతీ 1:4, కొలస్సీ 1:20, రోమా 5:9, ఎఫెస్సీ 1:7, కొలస్సీ 1:14, హెబ్రి 9:25-28, 1 పేతురు 1:18-20, 1 యోహాను 1:7).

యేసుక్రీస్తు కల్వరి కొండమీద సిలువలో కార్చిన రక్తం నిష్కాలమైనదని మానవుని సమస్త పాపాలను క్షమించడానికి అది నూరుశాతం తగినది. మనం చేసిన పాపాలకు శిక్షననుభవించడానికి యేసుక్రీస్తు తనను తాను అప్పగించుకొని, మానవజాతి ఆ పాప శిక్ష అయిన మరణం నుండి విడుదల పొందే అవకాశాన్ని అనుగ్రహించాడు. ప్రతి వ్యక్తీ తర్కించగల (అనగా కార్యాకారణం విచక్షణ చేయగల) వయస్సు వాడైనప్పుడు దేవుని క్షమాపణ పొంది నిత్య జీవాన్ని వరంగా పొందడానికి పశ్చాత్తాపంతో మారు మనస్సు పొంది దేవునిలో, యేసుక్రీస్తులో విశ్వాసం కలిగి వుండాలి. (యోహాను 1:29, ప్రకటన 1:5, 5:9)

6. **మానవుని రక్షణ :** దేవుని పక్షంగా, ప్రభువైన యేసుక్రీస్తు పక్షంగా పశ్చాత్తాపం వలన రక్షణ పొందగలమని మేము నమ్ముచున్నాము. ఈ అనుభవాన్ని నూతన జననం అని కూడా అంటారు. (యోహాను 3:31) (తిరిగి పుట్టుట అని కూడా అంటారు) ఇది పరిశుద్ధాత్మ (మనం మారు మనస్సు పొందిన వెంటనే యిచ్చే (చేసే) సంపూర్ణ కార్యం, దేవుని కుటుంబంలో దత్తతను పొందుతాడు. దానితో అతడు క్రీస్తు యేసులో నూతన సృష్టి అవుతాడు. (2 కొరింథీ 5:17). నిత్య జీవానికి వారసుడవుతాడు. (తీతు 2:11, 3:5-7, 1 పేతురు 1:23).

పశ్చాత్తాపము (మారుమనస్సు) అనగా మన జీవితాల్లోని ప్రతి అంశంలోని పాపాన్ని విడిచి, క్రీస్తును అనుసరిస్తానని నిర్ణయించుకొనుట (అపొ 2:38, 3:19)

రక్షణ అనగా అది సంపాదించుకొనలేనిది, దేవుడిచ్చే వరం, లేక బహుమానం. అది మనం మంచి పనుల మీద, లేక మానవ ప్రయత్నాల మీద ఆధారపడి ఉండదు.

"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు. కనుక ఎవడును అతిశయపడవీలులేదు" (ఎఫెసి 2:8-9).

7. **అపవాది :** అపవాది వ్యక్తిత్వాన్ని, అతడు తన ప్రభావంతో మానవ పతనం కలిగించాడని, ఇప్పుడు ప్రభువైన యేసుక్రీస్తులో విశ్వాసికి గల విశ్వాసాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాడని మేము నమ్ముతున్నాము (అది 3:1-15, మత్తయి 4:1-11, లూకా 4:1-13, యాకోబు 4:7, యోహాను 13:2, 1 పేతురు 5:8, యోహాను 13:2).

8. **మానవుని పతనం :** మానవుడు దేవుని ప్రత్యేకమైన క్రియ ద్వారా, ఆయన స్వరూపంలో ఆయన పోలికలో నైతిక సత్యవంతునిగా, పరిపూర్ణంగా సృజింపబడ్డాడు. అయితే స్వచ్ఛందమైన అపరాధం (ఆజ్ఞోల్లంఘన) వలన పడిపోయాడు. దాని ఫలితంగా మానవులు అసలైన నీతినుండి వేరుచేయబడ్డారు. దుర్నీతి పరుడైనందువలన ఆధ్యాత్మిక జీవితం లేకుండా ఉన్నాడని మేము నమ్ముతున్నాము. (ఆది 1:26-28, 3:1-7, రోమా 5:12-21).

9. **సంఘం :** సంఘం క్రీస్తు శరీరం, దేవుని నివాసస్థానం. ఆత్మ ద్వారా దేవుని నియామకాలంతో దాని మహా నియామకపు పనిని నెరవేరుస్తుంది. ఆత్మద్వారా పుట్టిన ప్రతి విశ్వాసి సాధారణంగా సమావేశం, సంఘంలో తొలి సంతానంగా అంతర్భాగంగా వున్నాడని పరలోకంలో రాయబడి వుండి (ఎఫెసి 1:22-23, 2:19-22, హెబ్రీ 12:33).

10. **నీటి బాప్తిస్మం :** ఎవరైతే యేసులో మనస్సు పొంది, క్రీస్తు రక్షకుడని, ప్రభువని (దేవుడని) నమ్ముతారో వారు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో ఒకేసారి మునిగిన నీటి బాప్తిస్మాన్ని పొందితే అది క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానాలలో మనం గుర్తింపుకు చిహ్నం అని మేము నమ్ముతున్నాం. ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించి, ఆయన్ను నమ్మి అనుసరించిన నూతన విశ్వాసి నీటిలో పూర్ణంగా ముంచడం అనే బాప్తిస్మాన్ని పొందాలని దేవుని వాక్యం ఆజ్ఞాపిస్తోందని మేము నమ్ముతున్నాం.

11. **ప్రభురాత్రి భోజన సంస్కారం :** మన ప్రభువైన యేసుక్రీస్తు దైవస్వభావాన్ని మనం పంచుకొంటున్నామని (2 పేతురు 1:4), ఆయన ప్రేమ, మరణాలను జ్ఞాపకం చేసుకొంటున్నామని (1 కొరింథీ 11:26). ఇది "ఆయన తిరిగివచ్చు పర్యంతం" విశ్వాసులందరిపై వున్న ఆజ్ఞ అని (లూకా 22:14-20, అపొ 20:7, మత్తయి 26:26-28). ఈ సంస్కారంలోని రొట్టె, ద్రాక్షరసం (ప్రభువైన యేసుక్రీస్తు విరిచిన శరీరానికి, కార్చిన రక్తానికి ప్రాతినిధ్యమని) క్రీస్తు మనకొరకు సిలువపై చేసిన త్యాగాన్ని జ్ఞాపకంచేసుకొంటూ, దేవుని సన్నిధిలో గడిపే సాటిలేని సమయం అని మేము నమ్ముతున్నాం (1 కొరింథి 11:23-25).

12. **శుద్ధీకరణ :** చెడు, లేక పాపం నుండి వేరుచేయబడి, దేవునికి ప్రతిష్ఠించబడు కార్యమే శుద్ధీకరించబడుట, ఇది క్రీస్తులోని ప్రతి విశ్వాసి హృదయం యేసురక్తం, దేవుని వాక్యం వలన పూర్తిగా పవిత్రపరచబడే మహిమావకాశమని మేము నమ్ముతున్నాం (1 థెస్సా- 5:23-24) (యోహాను 17:15-19, అపొ 15:8-9, 1 థెస్సా 4:3-5, హెబ్రీ 2:11, 10:16-19, రోమా 12:1-2).

13. **పరిశుద్ధాత్మలో బాప్తిస్మం :** పరిశుద్ధాత్మలో బాప్తిస్మం విశ్వాసి క్రీస్తులో వుపయోగకరమైన సాక్షిగా వుండుటకు అతనికి శక్తి (అధికారాన్ని) యిచ్చు కార్యం. ఈ అనుభవం ప్రత్యేకమైనది. నూతన జననానికి తర్వాతిది. ఇది విశ్వాసం ద్వారా పొందగలిగి, ఆత్మచేత బాషలో మాట్లాడగలుగునట్లు చేస్తుందన్నది ప్రాథమిక రుజువు అని మేము నమ్ముతున్నాము. (లూకా 24:49, అపొ 1:4-5, 1:8, యోవేలు 2:28-29, అపొ 2:1-4, 2:17-18, మార్కు 16:1, అపొ 8:15-19, 11:14-17, 19:1-7, మత్తయి 3:11).

ఇది పెంతెకోస్తు రోజున అనుగ్రహించబడినది. ఇది సంఘం భూలోకమంతా సువార్తను ప్రకటించడానికి, విశ్వాసులకు జ్ఞానాభివృద్ది కలుగజేయడానికి (1 కోరింథి 14:4), విశ్వాసుల

ప్రార్థనా జీవితాన్ని పెంపొందించడానికి, అవిశ్వాసులకు ఒక సూచనగా యేసు ఆరోహణం తర్వాత యేసు తండ్రి వాగ్దానం ప్రకారం పంపినది (1 కోరింథి 14:22).

14. **వరాలు** : 1 కొరింథి 12 అధ్యాయములోని 9 మానవాతీత పరిశుద్ధాత్మ వరాలను (బుద్ధి, వాక్యము, జ్ఞాన వాక్యము, విశ్వాసము, స్వస్థపరచు వరము, అద్భుత కార్యములను చేయు శక్తి, ప్రవచన వరము, ఆత్మల వివేచన, నానావిధ భాషలు, భాషల అర్థము చెప్పు శక్తి) నేటికిని జరుగుచున్నవని మేము నమ్ముతున్నాము. ఇంకా క్రీస్తు యొక్క అయిదు పరిచర్యా వరాలను (ఎఫెసి పత్రిక 4:11-13 లో చెప్పినట్టు) అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఫుపదేశకులు) కూడా మేము నమ్ముతున్నాం.

తండ్రి అనుగ్రహించిన ఇతర వరాల ప్రవచనం, ప్రోత్సహించుట (బుద్ధి చెప్పుట, ఇచ్చుట నాయకత్వం, కరుణ చూపుట, పరిచర్య చేయుట, ఉపదేశించు వరం (బహిరంగ పనికాక) (రోమా 12:3-8) సహాయపడుట, కార్యనిర్వాహకత్వం అనే రెండు ఇతర వరాలు (1 కొరింథి 12:28)

మన జీవితంలో మనమేం చేసినా దానిని ప్రేమతో చేయాలన్న సంగతిని మనం మరువకూడదు. (ఈ విషయాన్ని అపొస్తలుడైన పౌలు 1 కొరింథి 13 అధ్యాయంలో నొక్కి చెప్పాడు) (రోమా 12:9-21 కూడా చూడండి).

15. **దైవిక స్వస్థత** : లేఖనాల వుపదేశం ప్రకారం మన పరలోక తండ్రి మన శరీరాలను అస్వస్థత నుండి, రోగాల నుండి కాపాడి, స్వస్థపరుస్తాడని మేము నమ్ముతున్నాం (యెషయా 53:5) మన శరీరానికి దేవుని విమోచనా దీవెనలతో, మన ప్రభువైన యేసుక్రీస్తు పాపపరిహార మరణం, విజయవంతమైన పునరుత్థానం ద్వారా మన శరీరానికి కలుగుతుందని, అది మన పరలోక తండ్రి తప్పిపోని వాగ్దానాలలె సరియైన విశ్వాసం వలన విశ్వాసులందరికీ కలిగే అధికృత అని మేము నమ్ముచున్నాము (నిర్గ 15:26, మత్తయి 8:16-17, కీర్తన 03:3, 1 పేతురు 2:24, యాకోబు 5:14-15, మార్కు 16:17-18, యోహాను 4:12-14).

16. **క్రీస్తు రెండవ రాకడ** : వెయ్యేళ్ళ పాలనకు ముందు మన ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రజలను తన వద్ద సమకూర్చుకొనడానికి వ్యక్తిగతంగా తప్పక తిరిగి వస్తాడు. ఆయన వచ్చినప్పుడు ఆయన్ను కలుసుకోవడానికి ఆయన పరిశుద్ధుడు గనుక మనం కూడా పరిశు ద్ధులనుగా పవిత్రపరచుకొని ఆయన రాకడకోసం మహిమా నిరీక్షణతోను, ఆసక్తితో ఎదురుచూస్తున్నామని మేము నమ్ముతున్నాం (1 థెస్స 4:15-18)

తన రాజ్యాన్ని, స్థాపించడానికి యేసుక్రీస్తు శారీరకంగా రెండోసారి తిరిగి ఈ లోకానికి వస్తాడు, అందరికీ కనిపిస్తాడు. ఈ రాకడ విధానాన్ని లేఖనాల వివరించలేదు. కనుక ఈ రాకడ ఎప్పుడైన సంభవించవచ్చు (మత్తయి 24:36).

**ఆనందపారవశ్యం** : (ప్రవచనం) నిజమైన విశ్వాసుల ఆనందపారవశ్యపు సమయాన్ని (క్రీస్తు రాకడ వలన వారు పొందే ఆనందం) గూర్చి అనేక వేదాంత దృక్పధాలున్నాయి.

**1) వెయ్యేళ్ళ పాలనకు ముందు కలిగే 7 సం॥ల మహాశ్రమల కాలంలో మధ్యంతరంలో కలిగే శ్రమల దృక్పథం** : విశ్వాసులందరు 42 మాసాలు (1,260 రోజుల) ఆనందాన్ని అనుభవిస్తారు. ఆనంద పారవశ్యం, రెండవ రాకడ వేర్వేరు సంఘటనలుగా కనిపిస్తున్నాయి.

**2) వెయ్యేళ్ళ పాలనకు ముందు ఉగ్రతకు ముందు పారవశ్య దృక్పథం** : ఆనంద పారవశ్యకాలం, రెండవ రాకడ కాలం వేర్వేరు సంఘటనలుగా కనిపిస్తున్నాయి. కనుక విశ్వాసులందరూ మహాశ్రమల కాలంలో ఆనందపారవశ్యాన్ని అనుభవిస్తారు. అయితే అది "దేవుని ఉగ్రతాదినానికంటె" ముందే ఉంటుంది. (ప్రకటన 6:17) విశ్వాసులుగా దేవుని ఉగ్రతకు నియమించబడలేదు, కాని వారు మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణ పొంది "దేవుని ఉగ్రతా దినానికి" ముందే ఆనందపారవశ్యాన్ని పొందుతారని ఈ దృక్పథం వివరిస్తోంది (1 థెస్స 5:9).

మత్తయి 24 అధ్యాయాన్ని ప్రకటన 6 అధ్యాయాధారంగా వివరించాలి. దాని ప్రకారం ఆనంద పారవశ్య సమయం ప్రకటన 6:12, మత్తయి 23:29 వివరించినట్టు జగత్సంబంధమైన అంతరాయాలనంతరం "ఆయన ఉగ్రతకు కొంచెం ముందు" (ప్రకటన 6:17) "శ్రమల - మధ్యకాలంలో" (మత్తయి 24:31) సంభవిస్తుంది.

3. **దైవ విధి విధానాన్ని గురించిన వివరణ (శ్రమలకు ముందు)** : ఇది నిజమైన విశ్వాసుల ఆనందపారవశ్యం (ప్రకటన 4:1) క్రీస్తు విరోధి అధికారంలోకి లేవడానికి ముందు సంభవిస్తుందన్నట్టు కనిపిస్తోంది. ఈ వివరణ మొదటి ముద్రతో మహాశ్రమల ప్రారంభంలో ఆయన విజయునిగా ఉండకూడదన్నట్టు కనిపిస్తోంది (ప్రకటన 6:1).

4. **వెయ్యేళ్ళు పాలనకు ముందు మహాశ్రమలకు ముందు పాక్షిక ఆనంద పారవశ్యధృక్పదం** : మహాశ్రమలకు ముందు కొద్దిమంది విశ్వాసులు మాత్రమే "ఆనంద పారవశ్యాన్ని" అనుభవిస్తారనిపిస్తోంది. "సిద్దంగా లేనివారు" ఆనంద పారవశ్యం, రెండో రాకడ వేర్వేరు సంఘటనలు గనుక వారు వారి విశ్వాసాన్ని స్థిరపరచుకోవడానికి హతసాక్షులవుతారు.

5. **వెయ్యేళ్ళ పాలన ముందు, మహాశ్రమల తర్వాత దృక్పథం** : ఆనందపారవశ్యం, రెండవ రాకడ ఒకే సంఘటన గనుక విశ్వాసులందరూ మహాశ్రమల అంతంలో ఆనందపారవశ్యాన్ని అనుభవిస్తున్నట్టు కనిపిస్తోంది. విశ్వాసులు దేవుని ఉగ్రతకు నియమించబడలేదు. కాని వారు రక్షణ పొందడానికి, ఇవ్వబడతారు. ఈ ప్రత్యేక దృక్పథం యుక్తంగా కనిపించదు.

ఆనంద పారవశ్యాన్ని గురించి యింకా ఇతర వేదాంత దృక్పథాలు వున్నాయి. అవి "అంత్యకాల విషయాలను" వివరిస్తాయి.

ఏమైనప్పటికి, ఈ భూమ్మీద నివసిస్తున్న వారందరి మీదకు రాబోయే తీర్పు సమయంలో తమ క్రైస్తవ జీవితంలో విశ్వాసంతో (నమ్మకంగా) ఉన్నవారు ఆ తీర్పు నుండి కాపాడబడతారని బైబిలు వాగ్దానం చేస్తోంది. (ప్రకటన 3:10)

ఏ సమయంలోనైన ప్రభువును కలుసుకోవడానికి మనం సిద్దంగా ఉండాలి.

17. **వెయ్యేళ్ళ పాలన** : ప్రభువైన యేసుక్రీస్తు భూమ్మీద తన వెయ్యేళ్ళ పాలన స్థాపించడానికి తిరిగి వస్తాడని మేము నమ్ముతున్నాము. (జెకర్యా 14:5, దానియేలు 7:22, ప్రకటన 5:9-10, కీర్తన 96:10-13, ప్రకటన 20:1-10).

18. **దుష్టులను శిక్షించుట** : మానవుల రక్షణార్థం దేవుడు తన అద్వితీయ కుమారుని సిలువమీద చేసిన బలియాగ ప్రేమను కావాలని తిరస్కరించిన, తూలనాడిన దుష్టులందరూ

నిత్య శిక్షను (నిత్య నరక శిక్షను) అనుభవిస్తారని మేము నమ్ముచున్నాం. (రోమా 6:23, మత్తయి 25:46, 13:49-50, లూకా 12:47-48, 2 థెస్స 1:8-9, ప్రకటన 20:11-15) అపవాది (సాతాను) అతని దూతలు, జీవ గ్రంథంలో తమ పేర్లు రాయబడని వారందరూ నిత్య నరకాగ్ని గుండంలో శిక్షించబడతారు. అనగా అగ్ని గంధకాలతో కాల్చబడతారు. అది రెండవ మరణం అని మేము నమ్ముతున్నాం (ప్రకటన 19:20, 20:10-15).

19. **నూతన ఆకాశాలు, నూతన భూమి :** "అయినను మనమాయన వాగ్దానముబట్టి క్రొత్త ఆకాశముల కొరకును, క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. వాటి యందు నీతి నివసించును" (2 పేతురు 3:13, ప్రకటన 21, 2 అధ్యాయాలు).

20. **పునరుత్థానం :** యేసుక్రీస్తు సిలువమీద మరణించిన తర్వాత మూడవరోజున మృతులలో నుండి మహిమ శరీరంతో శారీరకంగా పునరుత్థానుడైనాడని, క్రీస్తులో మృతులైన విశ్వాసులందరూ ఒకరోజున మహిమ శరీరాలతో భౌతికంగా పునరుత్థానులవుతారు. పరలోకంలో వారి బహుమతుల కోసం (ప్రతి ఫలం కోసం) తీర్పు తీర్చబడి శాశ్వతకాలం దేవునితో నివసిస్తారని మేము నమ్ముతున్నాము (లూకా 24:36-40, 1 కొరింథి 15:42-44, యోహాను 20:26-28, 21:4, లూకా 24:15-18).

చివరి పునరుత్థానం వెయ్యేళ్ల పాలనా ముగింపులో జరుగుతుంది. అది ఎవరు శరీరులుగా వున్నప్పుడు క్రీస్తును తిరస్కరించారో వారి తీర్పు కొరకు జరుగుతుంది. ఆ తీర్పు ననుసరించి క్రీస్తును తిరస్కరించినవారు నిత్యనరకాగ్ని గుండంలో పడవేయబడతారు. (వారి ఆత్మ, ప్రాణం, శరీరం) (ప్రకటన 20:13-14).

చివరి పునరుత్థానంలో రెండు వర్గాల ప్రజలుంటారు. వారు పునరుత్థాన జీవులై, శిక్ష పొందనివారు, అనగా రక్షణ కొరకు క్రీస్తు పాపపరిహార బలియాగం (త్యాగం) ఎవరికైతే ప్రత్యక్ష పరచబడక నమ్మిన వారిని యేసు వివరించాడొ ఆ దక్షిణ దేశపు రాణి (షేబా) నీనెవె ప్రజలు (లూకా 11:31-32), రెండో వర్గం ఈ భూమ్మీద క్రీస్తు వెయ్యేళ్ళ పాలనలో నీతిమంతులుగా చనిపోయినవారు (క్రీస్తు తిరిగి వచ్చుటలోని వుద్దేశాల్లో ఇశ్రాయేలు జాతి రక్షణ ఒక ఉద్దేశం).

21. **సృష్టి :** ఆకాశములు, భూమి, మానవులతో సహా జీవజాతులు అనగా ఆదికాండంలో వివరించిన సృష్టి కార్యాలన్నీ, సృష్టి నుండి ఇప్పటి వరకు ప్రతిజాతిలో జరిగిన భౌతిక మార్పులకు పరిమితమైనవన్నీ దేవుని వలన జరిగినవేనని మేము నమ్ముతున్నాం.

**భాగం -2 : మన విశ్వాసం యొక్క మొదటి మూడు పునాదులు**

"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసుక్రీస్తే" 1 కొరింథి 3:11).

"కాబట్టి నిర్జీవ క్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవుని యందలి విశ్వాసమును బాప్తిస్మమును గూర్చిన బోధయు, హస్తనిక్షేపణమును, మృతుల పునరుత్థానమును, నిత్యమైన తీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తును గూర్చిన మూలోపదేశమును మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదము" (హెబ్రి 6:1-2).

**ఈ లేఖన భాగంలొ మన విశ్వాసానికి సంబంధించిన ఆరు సిద్దాంతాలను గుర్తించవచ్చు :**

1) మృతప్రాయమైన క్రియలనుండి పశ్చత్తాపం (మారుమనస్సు)
2) దేవునియందు విశ్వాసం
3) బాప్తిస్మాలకు సంబంధించిన సిద్దాంతం
4) హస్తనిక్షేపణ
5) మృతుల పునరుత్థానం
6) నిత్య తీర్పు

**ఈ ఆరింటిలో ఇప్పుడు మూడు సిద్దాంతాలను చర్చించుకొందాం.**

**1. మృతప్రాయమైన క్రియల నుండి పశ్చాత్తాపం (మారుమనస్సు)**

నిజమైన మారు మనస్సు (పశ్చాత్తాపం) నిజమైన పని మాత్రమే అవుతుంది. "మారు మనస్సు పొంది నమ్మండి" అని క్రీస్తు, అపొస్తలులు కూడా బోధించారు. మారు మనస్సు పొందుడని పిలుపుని ఏ బోధి పాపాత్ములను తప్పు మార్గంలోనికి నడిపిస్తుంది. మారుమనస్సు దేవుని గూర్చి తప్పుగా బోధిస్తుంది. పిలాతు చంపిన గలిలయులను గూర్చి చెప్పినప్పుడు యేసు ".... మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు" అని చెప్పాడు (లూకా 13:3).

ఏది మారుమనస్సు కాదు

- పాపాన్ని ఒప్పుకోవడం మారుమనస్సు కాదు. ఒప్పుకోలు మనష్యులలో మారుమనస్సును తీసుకొని వస్తుంది. అయినా చాలామంది, తమ పాపం వలన నేరస్థులమని కృపాపీఠం దగ్గరకు వెళ్తారు. కాని వారిలో నుండి పాపం పోవడానికి వారిష్టపడరు.

- మారుమనస్సు దుఃఖకరం కాదు :తాను చేసిన దానికి ఒక వ్యక్తిలో దుఃఖం, లేక పశ్చాత్తాపం వుండవచ్చు. కాని తానేం చేశాడో, దాని గూర్చి మారుమనస్సు పొందాలన్న వ్యక్తి కన్నీటితో తన పరిస్థితికి దుఃఖిస్తూ, చెరసాల కెళ్ళడానికిష్టం లేకుండా న్యాయాధిపతి ముందు నిలువవచ్చు. అయినా చట్టాన్ని భంగపరచినందుకు బాధ, లేక దుఃఖపడుతూ నిలువడు.

- ఇంతకుముందు కంటె యింకా మంచిగా చేయాలన్న (సంస్కరణతో) నిర్ణయం మారు మనస్సు కాదు. చాలా మంది నూతన సంవత్సరం చాలా తీర్మానాలు చేస్తారు. కాని అవెక్కువ రోజులు నిలువవు. మారుమనస్సులో సంస్కరణ లేకుంటే, ఆ సంస్కరణలో దేవుని జోక్యం లేకుంటే, అది సిలువ పని ఆధారమైనది కాకుంటే అది మారుమనస్సు కాదు. అది చివరికి భంగమైపోతుంది.

మారుమనస్సులేని క్రైస్తవులు చాలా మతపరమైన పనుల్లో పట్టుబడుతుంటారు.

- కేవలం మతస్థులుగా వుండడం మారుమనస్సు కాదు. మనుష్యులు సంఘంలో సేవచేస్తూ వుంటారు. చేతులెత్తి "హల్లెలూయా" అని పెద్దగా అరుస్తూ ఉంటారు అయినా వారు మారు మనస్సు పొందరు.

- కేవలం "నమ్మడం" మారు మనస్సు కాదు. మారు మనస్సు కేవలం భావోద్రేకం కాదు.

**మనం మారు మనస్సు పొందాల్సిన అవసరమేంటి**

మనమందరం పాపం చేసినవారమే గనుక మనం మారుమనస్సు పొందడం అవసరం. "ఏ బేధమును లేదు. అందరూ పాపం చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). ఊహించదగిన ప్రతి వర్గానికి సంబంధించి 103 పాపాలను బైబిలు వివరిస్తోంది. అయినా ఈ పాపాలన్నింటికీ మూలం ఒకటే. అపనమ్మకం వలన దేవుని సిద్ధాంతాన్ని, ఆయన మార్గాలను తిరస్కరించడమే మూలకారణం. ఈ అపనమ్మకాన్ని మారుమనస్సు ద్వారా పోగొట్టవచ్చు.

"దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు అయినను అనుగ్రహించెను" (యోహాను 3:16) పరిశుద్ధుడైన దేవుని యందు ఒక వ్యక్తి యొక్క హృదయస్థితిని బట్టి ఆ వ్యక్తి మారుమనస్సు అవసరతను చెప్పాలి. యిర్మీయా ప్రవక్త యిలా వివరించాడు "హృదయము అన్నిటికంటె మోసకరమైనది అది ఘోరమైన వ్యాధికలది. దాని గ్రహింపగల వారెవరు" (యిర్మియా 17:9).

ఒక వ్యక్తి దేవుడు లేకుండా తన స్వంత మార్గమున నడుస్తూ, తన స్వంత పనులు చేయువాడు మారుమనస్సు లేనివాడు.

**నిజమైన మారుమనస్సు ఏది**

**నిజమైన మారుమనస్సులో రెండు తప్పనిసరి అంశాలుంటాయి.**

1) నిజమైన మారుమనస్సు మనం పాపం చేశామన్న గుర్తింపుపై ఆధారపడి ఉంటుంది. సువార్తలో ఉన్న మానవాతీత శక్తి మారు మనస్సు పొందేటట్టు చేస్తుంది.

2) నిజమైన మారుమనస్సు అంటే మనం దేవునిపట్ల చేస్తున్న పాపాలను మానివేయాలన్న వ్యక్తిగత బాధ్యతను గుర్తింపచేస్తుంది. మారుమనస్సు అంటే మనసులో జరిగే మార్పు దాని ఫలితంగా బాహ్య ప్రవర్తలో పాపం చేయడంలో వెనుకడుగు వేయడం లేకపూర్తిగా నూతన దశను ఎదుర్కొడానికి, లేక తన దిశలో జీవితాన్ని ప్రారంభించడాన్ని నిజమైన మారుమనస్సు అంటారు.

   ఇలా పూర్తిగా తిరగడంలో మూడు అంశాలున్నాయి. (1) పాపాన్ని చేయడం మృతమైన కార్యాలు చేయడం మానివేయడం (2) దేవునివైపు తిరగడం, ఆయన సేవ చేయాలని ఉద్దేశించడం (3) ఆయన ఆజ్ఞలకు విధేయులు కావడం.

2) **దేవుని పట్ల విశ్వాసం**

   ఒక వ్యక్తి మారుమరస్సు పొందిన తర్వాత అతడు సువార్తకు వ్యక్తిగతంగా ప్రతిస్పందించాలి.

   **సువార్త ప్రాథమిక సత్యాలు:**

1) మన పాపాల కారణంగా శిక్షను అనుభవించడానికి తండ్రియైన దేవుడు క్రీస్తును అప్పగించాడు.
2) క్రీస్తు సమాధి చేయబడ్డాడు.
3) సమాధి చేసిన మూడవ రోజున దేవుడాయన్ను మృతులలో నుండి సజీవునిగా లేపాడు.
4) ఈ సత్యాలను నమ్ముటద్వారా దేవుని నుండి నీతిని పొందుతాం. రక్షణ నిత్యజీవమనే వరాన్ని పొందాలంటే ప్రతివ్యక్తీ నేరుంగా క్రీస్తుకు జవాబు చెప్పాలి.

**క్రీస్తును వ్యక్తిగత జవాబు చెప్పడమనేదాన్ని అనేక విధాలుగ వివరించవచ్చు:**

**1) క్రీస్తే ప్రభువు (దేవుడు) అని ఆయన పేరున ప్రార్థన చేయుట.**

"ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:13)

**2) క్రీస్తు దగ్గరకు వచ్చుట**

"ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనాలారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేస్తాను" అని యేసు చెప్పాడు (మత్తయి 11:20) " ... నా యొద్దకు వచ్చు వారిని నేనెంత మాత్రమును బయటికి త్రోసివేయను" (యోహాను 6:37).

**3) వ్యక్తిగతంగా క్రీస్తును అంగీకరించుట**

"ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను. ఆయన స్వకీయుల ఆయనను అంగీకరింపలేదు. తనను ఎందరు అంగీకరించిరో వారికందరికీ, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తము వలననైనను శరీరేచ్ఛ వలననైనను, మనుషేచ్ఛ వలననైనను పుట్టినవారు కారు" (యోహాను 1:11-13).

**4) క్రీస్తు మాత్రమే ఇవ్వగల జీవజలమును త్రాగుట**

"నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై వానిలో వూరెడి నీటి బుగ్గగా వుండును" అని యేసు చెప్పాడు. (యోహాను 4:14).

ప్రతి వ్యక్తి ఆత్మ హృదయపూర్వకంగా నేరుగా క్రీస్తుతో వ్యక్తిగతంగా జవాబు చెప్పాలి.

"ఇదిగో నేను తలపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల నేను అతని యొద్దకు వచ్చి, అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము అని యేసుక్రీస్తు చెప్పాడు (ప్రకటన 3:20)

**3. బాప్తిస్మముల సిద్ధాంతం**

క్రైస్తవ బాప్తిస్మంలో రెండు విధానాలున్నాయి. ఒకటి నీటి బాప్తిస్మం, రెండోది యేసుద్వారా పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందుట. వాటినిప్పుడు చర్చించుకొందాం.

**నీటి బాప్తిస్మము**

"నీటి బాప్తిస్మం అదనమైనది కాదని బైబిలు స్పష్టం చేస్తోంది. యేసు తన పాపానికి పశ్చాత్తాపం చెందాల్సిన అవసరం ఆయనకు లేకపోయినా తానుగా నీటి బాప్తిస్మాన్ని పొందాడు (మార్కు 1:9) నూతన విశ్వాసులకు బాప్తిస్మమిమ్మని యేసు తన శిష్యులను ఆజ్ఞాపించాడు (మత్తయి 28:19). నీటి బాప్తిస్మం విశ్వాసులందరి కోసం (మార్కు 16:16) నూతన విశ్వాసి హృదయంలో ఇప్పటికే దానికి బాహ్యా వ్యక్తీకరణే నీటి బాప్తిస్మం.

ఒక వ్యక్తి బాప్తిస్మం తీసుకోవడానికి ముందు తన పాపాల నిమిత్తం మారుమనస్సు పొంది ప్రభువైన యేసుక్రీస్తును నమ్మాలి (అపొ 16:30-33) నీటి బాప్తిస్మం, లేక పూర్తిగా ముంచడమనే బాప్తిస్మాన్ని "విశ్వాసుల బాప్తిస్మం" అని కూడా పిలుస్తారు.

యేసుక్రీస్తు మరణించడం, సమాధి చేయబడ్డం, పునరుత్థానమవడాన్ని గురించి మాట్లాడేదే బాప్తిస్మం. బాప్తిస్మాన్ని పొందడాన్ని ప్రభువు ఆజ్ఞను మనం అనుసరించేటప్పుడు

ఆయన మార్గంలోనే మనలను మనం గుర్తించుకొంటాం. నీవు క్రీస్తును నీ రక్షకునిగా అంగీకరించినప్పుడు నీ కృపాక్షమాపణ కలిగింది, నీ గత జీవితానికి సంబంధించినంతవరకు నీవు పోయినట్టే (2 కొరింథీ 5:17) ఈ మరణానికి సాదృశ్యం బాప్తిస్మం. ఏ నీటిలో అయితే నీవు మునిగావో అది సమాధి వంటిది (సమానం) నీవు సమాధి చేయబడ్డావని, ఆ నీటి మునక సూచిస్తుంది. నీవు నీటిలో నుండి లేచినప్పుడు నీవు నూతన సృష్టి అని, క్రీస్తులో నూతన జీవిత విధానంతో లేచావని (పునరుత్థాన శక్తితో) నీవు సాక్ష్యమిస్తున్నావు (రోమా 6:4, కొలస్సీ 2:12)

నీటి బాప్తిస్మంలో మనం యేసుక్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానాలలో మనలను మనం గుర్తింపజేసుకొంటున్నాం. "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను. ఇంకను జీవించువాడనునేను కాను. క్రీస్తే నా యందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తనను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీ 2:20) నూతన విశ్వాసి తన పాత పురుషుడు. పాపానికి మరణించాడని అతని నుండి ప్రత్యేకించబడ్డానని యేసుక్రీస్తులో నూతన జీవితాన్ని ప్రారంభిస్తున్నానని చెప్పగలిగేటట్టు చేస్తుంది నీటి బాప్తిస్మం (రోమా 6:1-14).

**పరిశుద్ధాత్మ బాప్తిస్మం**

ఒక వ్యక్తి ఎప్పుడైతే క్రైస్తవుడవుతాడో అప్పుడు దేవుడతనికి పరిశుద్ధాత్మ అనే అద్భుతమైన వరం దేవుని దగ్గర సిద్ధంగా వుంటుంది. ఈ వరాన్ని "పరిశుద్ధాత్మలో బాప్తిస్మం" అని అంటారు. ఈ పరిశుద్ధాత్మ బాప్తిస్మ వరాన్ని గురించి బైబిలు చాలా వివరిస్తోంది. దీన్ని గురించి బాప్తిస్మమిచ్చువాడని తెలియజేశాడు (మార్కు 1:8) పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని అనేక విధాలుగా వివరించవచ్చు. ప్రతి విధానం దాని అద్భుత కార్యంలోని ఒక దృక్పధాన్ని తెలియజేస్తుంది.

1) పరిశుద్ధాత్మలో బాప్తిస్మం (యోహాను 1:33) - అంటే ఆత్మలో ముంచబడుట అని అర్థం.
2) ఆత్మవరం (1 కొరింథి 12) - వరాల విధానాన్ని నొక్కిచెప్పుట.
3) ఆత్మను పొందడం (అపొ 19:2) ఆత్మ పొందడంలో వాస్తవంగా జరిగే క్రియను వివరించుట.
4) ఆత్మతో నింపబడుట (అపొ 2:4) - ఒక వ్యక్తిలో కుమ్మరింపబడిన దాని గురించి సూచించుట.

పరిశుద్ధాత్మ బాప్తిస్మం తండ్రి వాగ్దానమని, దానిని శిష్యులు పెంతెకొస్తు రోజున పొందుతారని (అపొ 2:33) అంతవరకు వారు దానికోసం ఎదురుచూస్తుండాలని చెప్పబడింది (లూకా 24:29).

ఒక వ్యక్తి పరిశుద్ధాత్మను పొందడానికి ముందు అతడు రక్షణ పొందాలి (తిరిగి జన్మించాలి) (అపొ 19:2)

పరిశుద్ధాత్మ బాప్తిస్మమంటే దేవుని ఆత్మలో పూర్తిగా కలసిపోవుట అని అర్థం. అంటే పరిశుద్ధాత్మ తానుగా ఆ వ్యక్తిలో నివసించునట్లు అతనిలో నింపబడుట అని అర్థం.

ఇతరులకు పరిచర్య చేయు సాధికారతను పరిశుద్ధాత్మ మనకిస్తాడు. పరిశుద్ధాత్మ వారిమీదకి వచ్చినప్పుడు వారు తనకు సాక్షులుగా వుండే శక్తి పొందుతారని యేసు తన శిష్యులతో వాగ్దానం చేశాడు (అపొ 1:8) శిష్యులు పరిశుద్దాత్మను పొందిన తర్వాత వారంతా శక్తివంతమైన బోధకులైనారు పరిశుద్దాత్మలో బాప్తిస్మం పొందిన తర్వాత విశ్వాసులు మహా ఆనందంతోను, స్వేచ్ఛగా, యేసు ఎవరో, వారికి యేసు ఏం చేశాడో మరింత ధైర్యంగా చెప్పగలిగేటట్టు ఆ పరిశుద్దాత్మ చేస్తాడు. ఇంకా విశ్వాసులు ప్రభువును గురించిన మరింత అధిక ఆత్మజ్ఞానం పొందడానికి సహాయపడుతుంది.

మనం పరిశుద్దాత్మలో బాప్తిస్మం పొందామనడానికి రుజువుగా దేవుడే ఒక శాశ్వత గుర్తునిచ్చాడు. అది భాషలలో మాట్లాడ్డం, ఆత్మలోప్రార్థన చేయడం (మార్కు 16:17) (అపొ 2:4) పరిశుద్దాత్మలో బాప్తిస్మం పొందినప్పుడు నీవు మనస్సుతో నేర్చుకొనని భాషను పొందుతావు. అయినా దేవుడు నీకిచ్చే మాటను మాట్లాడ్డానికి నీ నోరును, నీ నాలుకనే ఉపయోగించాలి.

దేవుడు మంచి వరాలనే యిస్తాడని బైబిలు చెబుతోంది (యాకోబు 1:17). అలా దేవుని నుండి పొందే పరిపూర్ణ వరాలలో పరిశుద్దాత్మ ఒకటి. పరిశుద్దాత్మ బాప్తిస్మం విశ్వాసులందరికీ లభిస్తుంది. "కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి ఈవులనియ్యనెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తనను అడుగు వారికి పరిశుద్దాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును'' అని యేసు చెప్పాడు. (లూకా 11:13) మన వ్యక్తిగత విధానంలో, మన వ్యక్తిగత జీవితాలకు, వ్యక్తిత్వాలకు సరిపడు విధంగా యేసు పరిశుద్దాత్మలో బాప్తిస్మం ఇస్తాడు.

కొందరికి అది ఇంట్లోనే, ఇతర క్రైస్తవుల కొరకు ప్రార్థిస్తున్నప్పుడు మరికొందరికి యిస్తాడు. అది గృహ సంఘాలలో అతి సామాన్యంగా జరిగిన (అపొ 8:17), 19:6). కాని అన్నివేళలా అలాగే జరుగలేదు (అపొ 10:44-46). పరిశుద్దాత్మను పొందటానికి ప్రాధమికావశ్యకత విశ్వాసమును గురించి వినుట అని అపొస్తలుడైన పౌలు వివరించాడు. ఒక వ్యక్తి పరిశుద్దాత్మలో బాప్తిస్మం పొందడానికి ఆరు సోపానాల విశ్వాసం, విధేయత సహాయం చేస్తాయి.

1) మారుమనస్సు (అపొ 3:19)
2) నీటి బాప్తిస్మం
3) మరింత ఆత్మ కొరకు మరెక్కువ ఆకలిదప్పులు కలిగి ఉండాలి (యోహాను 7:37-38, మత్తయి 5:6)
4) పరిశుద్దాత్మ కొరకు అడుగుట (లూకా 11:13)
5) పానము చేయుట (పొందడంలో చురుకైన భాగం) (యోహాను 7:37, కీర్తన 81:10).
6) లొంగుబాటు (చిత్తాన్ని, శరీరక అవయవాలను, తెలివిని) (రోమా 6:13)

(పరిశుద్దాత్మను పొందడంలో మరింత వివరణాత్మక ఉపదేశం కోసం రాజ్యాధికారం అనే ఉపదేశం చూడండి.)

## పరిచర్యా పుస్తకం (బోధన నం. 33) అనుబంధం -1

## పన్నెండు మంది సిద్ధాంతం

యేసు తన పన్నెండు మంది శిష్యులకు శిక్షణ నివ్వడంలోను, పరిచర్యలోను ఎక్కువ సమయం గడిపేవాడు. యేసు తిరిగి పరలోకానికి ఆరోహణమై వెళ్ళబోయేముందు, 'మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి... నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నింటిని గైకొనవలెనని వారికి బోధించుడి'' అని ఆజ్ఞాపించుడి (మత్తయి 28:19-20)

ఇతరులను పరిణితి గల శిష్యులనుగా ఇతర క్రైస్తవులకు శిక్షణనివ్వాల్సిన ప్రాముఖ్యతను అపొస్తలుడైన పౌలు నొక్కిచెప్పాడు. యువకుడైన సంఘకాపరియైన తిమోతికి అపొస్తలుడు ఉత్తరం రాస్తూ "నా కుమారుడా, క్రీస్తుయేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము. నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనష్యులకు అప్పగించుము'' (2 తిమోతి 2:1-2).

చిన్నబృందాల సందర్భంలో, లేక గృహ బృందాల విషయంలో సంఘంలోనే క్రైస్తవులను పరిచర్యా పాత్రలనుగా సిద్ధపరచవచ్చు. నూతన క్రైస్తవులు స్థానిక సంఘానికి జతచేయబడ్డానికి వాహకాలుగా ఈ చిన్న బృందాలు సహాయపడతాయి.

ఆదిసంఘంలో గృహ సహవాస బృందాలు అనేకం ఉండేవి (అపొ 5:42) దాని ఫలితంగా "పురుషులును, స్త్రీలును అనేకులు మరి యెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి'' (అపొ 5:14). ఈ కాలంలో శిష్యుల సంఖ్య అసంఖ్యాత్మంగా పెరిగింది. (అపొ 6:1) సంఘ ఎదుగుదలకు స్థానిక సంఘాల్లోని సహవాస చిన్న బృందాలే కీలకమైనవి. అది వ్యక్తిత్వంగా విశ్వాసులు తమ పరిచర్యా పిలుపులతో శిక్షణను పొంది - సంఘ విస్తరణా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

లారీ స్టాక్‌వెల్ గారు తన సంఘంలో మాదిరి చిన్ని బృందాలను తయారు చేశారు. ఈ మాదిరి స్థానిక సంఘాల్లో చిన్న బృందాలను, లేక గృహ సహవాస బృందాలను ఎలా స్థాపించి పెంపొందించాలో ఈ క్రింది ఉదాహరణలో వివరించారు.

**చిన్న బృందాలను ఏర్పాటు చేయుట, వాటి సంఖ్యను పెంపొందించుట (గృహ సంఘాలు)**

1. నూతన సంఘనాయకుడు, లేక సంఘకాపరి తమ సంఘంలో చిన్నబృందాలు లేకుంటే, సమర్థులైన నాయకుల కోసం ఆ చిన్న బృందాలను ప్రారంభించాలి. కొద్ది రోజులకు ఈ చిన్న బృందంలో పన్నెండుమంది సభ్యులయ్యేట్టు అనుమతించాలి.
2. సమర్థులైన నాయకుల కోసం సీనియర్ పాస్టర్‌గారు నడిపించే ఈ చిన్న బృందంలో భావి చిన్న బృందాల నాయకులు శిక్షణ పొందుతారు. సీనియర్ పాస్టర్ గారి నాయకత్వంలోని శిక్షణలో భాగంగా సంఘంలోని యితర పరిచర్యలను నిర్వహించడానికి నాయకులను తయారుచేయడంలో చిన్న బృందాలు పాలిభాగస్తులు కావాలి.
3. దేవుని నడిపింపులో, కొంత కాలానికి సీనియర్ పాస్టర్ గారు చిన్న బృందాల నాయకులుగా సమర్థులైన నాయకులను తయారుచేయగలరు.

4. ఈ చిన్న బృందాల నాయకులు ఇప్పుడు పాస్టరు గారి సహాయకులుగా ఆయన నాయకత్వంలోని చిన్న బృందాల నాయకత్వంలో కొనసాగుతారు. ఈ విధంగా సీనియర్ పాస్టర్ గారు స్థాపించిన చిన్న బృందాల నాయకులు తమ స్వంత చిన్న బృందాలతో పరిచర్య చేసేంతవరకు ఆయన పరిచర్యలో ఉంటూ, ఆయన పర్యవేక్షణలో అభివృద్ధి చెందుతారు.
5. పాస్టర్ గారి సహాయకులు సీనియర్ పాస్టర్ గారి నాయకత్వంలోని చిన్న బృందాలతో శిక్షణ పొందుతూ, ఉపదేశాలను పొందుతూ ఉంటారు. తమ చిన్న బృందాల నాయకత్వ శిక్షణకు తోడు ఈ సహాయకులు, సంఘం సంఖ్యలో ఎదుగుతుండగా వారు భావి పరిచర్యలో పాల్గొని, నూతన కుటుంబాలు సంఘానికి జోడించబడునట్లు సీనియర్ పాస్టర్ గారు వారిని తయారు చేస్తారు.
6. పాస్టరు గారి చిన్న బృందాల సహాయకుల జీవితాలలో సీనియర్ పాస్టరు గారు చేసిన సిద్ధపాటు చాలా ప్రాముఖ్యమైంది. ఆ చిన్న బృందాల నాయకులు పాస్టర్ గారి హృదయాన్ని ప్రవర్తనను ప్రతిబింబిస్తారు. ఈ విషయంలో యేసు యిలా చెప్పాడు. "శిష్యుడు తన బోధకునికంటే అధికుడు కాడు. సిద్ధుడైన ప్రతివాడును తన బోధకునివలె వుండును" (లూకా 6:40).
7. పాస్టరు గారి సహాయకుల్లో ప్రతి ఒక్కరూ ఒక చిన్న బృందం నాయకునిగా నియమించకముందు సీనియర్ పాస్టర్ గారి ద్వారా తమ స్వంత చిన్నబృందంలోని పన్నెండుమందిని శిష్యులనుగా చేసేందుకు పూర్తిగా శిక్షణపొందారు. ఇంకా తన చిన్న బృందలోని ప్రతి ఒక్కరూ భావినాయకునిగా చేయునట్లు శిక్షణ పొందారు. తమ నూతన చిన్నబృందాలలో సువార్తకు ప్రాధాన్యతను ఇచ్చేవారినిగా ప్రోత్సహించాలి. ఈ విధంగా ప్రతి చిన్న బృందం త్వరగా పన్నెండుమంది సభ్యులు గల బృందంగా ఎదుగుతుంది. ఈ బృందంలోని ప్రతి ఒక్కరూ ఇతరులకు సువార్తను చెప్పేవారిగా సాధికారతను యివ్వాలి.
8. చిన్నబృందం యొక్క ప్రతినాయకుడు ఆత్మలను జయించడంలోను, తమ చిన్న బృందంలో వున్నవారిని సౌవార్తికతలో సిద్ధపరడంలోను చురుకుగా పనిచేయాలి. ప్రతి చిన్నబృందం నాయకుడు సమర్ధులైన నాయకులను బోధిస్తూ, వారిని సిద్ధపరచాలి. సౌవార్తికతలో సీనియర్ పాస్టర్గారికున్న ఆసక్తి పాస్టర్గారి సహాయకుల జీవితాలలో ప్రతిబింబిస్తుంది. కనుక వారు భావికాలంలో వారి సహాయకులకు శిక్షణనిచ్చి, శిష్యులనుగా చేయునట్లు వారికి శిక్షణనివ్వాలి. ఈ కారణంగా ప్రతిసంఘంలోని సీనియర్ పాస్టర్గారు తప్పిపోయిన వారిపట్ల దేవుని హృదయమేమిటో దాన్ని పొందడానికి ప్రయత్నించాలి.
9. మన ఉజ్జీవాన్ని అనుభవిస్తున్నప్పుడు తప్పిపోయిన ఆత్మల కోతను (సేకరణను కాపాడాలంటే చిన్న బృందాలలోని వారిని మంచి నాయకులనుగా శిక్షణనిచ్చి అభివృద్ధి పరచాలి. ఒక సంఘం అనేకమంది సమర్ధులైన నాయకులను తయారు చేస్తే వారి ద్వారా వందలు వేలమంది రక్షింపబడతారు. ఈ నూతన విశ్వాసులను గృహ బృందాలలో వుంచాలి. పెంతెకొస్తు అపొస్తలుడైన పేతురు చేసిన మొదటి ప్రసంగం తర్వాత మూడువేల మంది యేసు నామములో రక్షణ పొందారు.

10. సీనియర్ పాస్టర్ గారు తన పాస్టర్ గారి సహాయకులకు శిక్షణనిచ్చిన తర్వాత, దేవుడిచ్చే తగిన సమయంలో వారు నూతన చిన్న బృందాలను స్థాపించునట్లు, ఇతరులను శిష్యులనుగా చేసి బోధించునట్లు ఈ నూతన బృందాలను నడిపించేవారిని పంపించాలి. పాస్టర్ గారి ఈ సహాయకులు యిప్పుడు తాముగా నూతన బృంద నాయకులకు శిక్షణనిస్తూ, వారిని సిద్ధపరచేవారిగా తయారుచేయాలి. అప్పుడు వారు (సీనియర్ పాస్టర్ గారి సహాయకులు) తాముగా సీనియర్ పాస్టర్ గారి చిన్న బృందంగా కొనసాగుతారు. అయితే ఇప్పుడు వారు శిష్యులనుగా చేసి, బోధించాల్సిన వారి చిన్న బృందాల నాయకులకు వీరు బాధ్యులై యున్నారు.
11. పాస్టరు గారి సహాయకులకు ఇప్పుడు తమ స్వంత చిన్న బృందాలలోని వారు భావి కాలంలో చిన్న బృందాల నాయకులగునట్లు వారికి శిక్షణనిచ్చి, వారిని సిద్ధపరచాల్సిన బాధ్యత వారిపై ఉంది. దేవుడు వారిని నడిపిస్తూ వుండగా పాస్టరు గారి సహాయకులు సీనియర్ పాస్టర్ గారి అంగీకారం, అనుమతితో నూతన బృందాలను స్థాపించడం మొదలుపెట్టాలి. కొంతకాలానికి పాస్టర్ గారి సహాయకుల్లో ప్రతిఒక్కరూ తాము శిష్యులనుగా చేసి, ఉపదేశిస్తున్న వారికి పన్నెండు మంది చిన్న బృందాల నాయకులు తయారవుతారు. అలా సహాయకులు దేవుని సమయంలో వారి స్వంత బృందాలను తయారు చేయునట్లుగా వారిని అనుమతించి పంపించాలి.
12. ఇప్పుడు తమకున్న చిన్నబృందాల నాయకులను ఇతర చిన్న బృందాల నాయకులకు శిక్షణనిచ్చునట్లు వారిని పంపించాలి. వీరు ఇంకా పాస్టరు గారి సహాయకుల చిన్న బృందంలో నాయకత్వ శిక్షణను కొనసాగించడానికి హాజరవుతూనే ఉండాలి. అయినా వారు కూడా ఇప్పుడు చిన్న బృందాలను స్థాపించు నాయకులనుగా కొందరిని శిక్షణనిచ్చి, సిద్ధపరుస్తున్నారు.
13. ఆ నూతన చిన్న బృందాల నాయకులు భావికాలంలో తర్వాత చిన్న బృందాలను ఆ బృంద నాయకులకు శిక్షణ నిచ్చి తయారు చేయడానికి అనుమతించినప్పుడు అదనంగా 20,736 నూతన చిన్న బృందాలు స్థాపించబడతాయి. ఇందుకే యేసు ఈ లోకంలో ఉన్నప్పుడు తన శిష్యులకు తానేం బోధించాడో దానిని వారు ఇతరులకు, వారు యింకా యితరులకు అలా కొనసాగునట్లు పన్నెండుమంది శిష్యులను ఏర్పాటుచేసుకొన్నాడు (మత్తయి 28:20)

శిష్యత్వపు మాదిరికి అనేక గొప్ప అనుకూలతావకాశాలున్నాయి. మొదటిది, సంఘలోని ప్రతి చిన్న బృంద నాయకుడు తాను పరిచర్య పొందుతూనే, ఇతరులకు పరిచర్య చేస్తుంటాడు. రెండవది, ప్రతి చిన్న బృంద నాయకుడు మరో నాయకునికి జవాబుదారియై వుంటాడు. చివరిగా, ఈ మాదిరి ప్రతిచిన్న బృందం నాయకుడు, భావికాల నాయకత్వపు పాత్రకు, తన పరిచర్య పిలుపుకు తగిన వానికగా సిద్ధపడు అవకాశాన్ని యిస్తుంది.

15. ఈ మాదిరిలో అందరూ చిన్న బృందం నాయకుడు పరిచర్యను పొందుతూ తర్వాత వారు భావికాలంలో తాముగా, సమర్థవంతమైన చిన్న బృందాల నాయకులను తయారు చేయగలుగుతారు.

16. ఈ సంఘాభివృద్ధి మాదిరి చిన్న బృందాల నాయకులందరికి మంచి శిక్షణను, బాధ్యతను, జవాబుదారత్వాన్ని కలిగియుండేటట్లు చేస్తుంది. ఇది సౌవార్తికతతో కూడా జతపరిస్తే ప్రతి చిన్న బృందంలో సౌవార్తికతా శిక్షణపై శ్రద్ధ వుంచితే, చిన్న బృందాల సంఖ్య అధికంగా పెరుగుతుంది.

(అంటే, ఒక స్థిరపడిన సంఘ పాస్టరు గారు కొంతకాలంలో ఆయన నిర్వహించే చిన్న బృందంలో పన్నెండుమందికి "పాస్టరు గారి సహాయకులుగా" గా నాయకత్వ శిక్షణనివ్వగలరు. ఈ పన్నెండుమంది సహాయకులు, దేవుని నిర్దేశంలో, వేర్వేరు గ్రామలలో చిన్న బృందాల నాయకులను తయారు చేయగలరు. పై విధానంలో శిష్యుల సంఖ్యను పెంపొందించడం మొదలుపెడతారు. ఈ శిష్యత్వపు మాదిరిని క్రింది ఉదాహరణలో స్పష్టంగా అర్ధం చేసుకోగలం.

**ఈ శిష్యత్వపు మాదిరికి ఉదాహరణ**

**సీనియర్ పాస్టరు గారు**

(సీనియర్ పాస్టర్ పన్నెండు మంది సహాయకులు)

సీనియర్ పాస్టర్ గారి దగ్గర శిక్షణ పొంది, పరిచర్యకు సిద్ధపరచబడిన ప్రతి పాస్టర్ గారి సహాయకునికి తానుగా నడిపించడానికొక చిన్న బృందాన్ని అప్పగించాలి.

దశ A పాస్టరు గారి సహాయకులు వారి చిన్న బృందాలను నమ్మకంగా నడిపించగలిగినప్పుడు సీనియర్ పాస్టర్ గారు వారిని కొత్త చిన్న బృందాల నాయకులకు (12 మంది వరకు) శిక్షణనిచ్చునట్లు వారిని పంపించాలి.

దశ B వారు సీనియర్ పాస్టర్ గారి నాయకత్వపు తరగతిలో భాగంగానే వారు కొనసాగుతారు.

తన సంఘ సభ్యులు విశ్వాసంలో మరింతగా ఎదుగునట్లు, తన సంఘాన్ని భావికాలంలో అభివృద్ధికి చిన్న బృందాలను కలిగి ఉండాలని, పాస్టర్ జాన్ షెప్పర్డ్‌గారు గుర్తించారు.

ఈ రెండు సంఘాలు ఇంతవరకు చిన్న బృందాలను ప్రారంభించలేదు.

ఈ కార్యనిర్వాహక మాదిరిలో శిష్యత్వపు మాదిరిని వివరించడానికి పాస్టర్ షెప్పర్డ్ గారి సంఘాన్ని ఉపయోగించుకొందాం.

1. పాస్టర్ జాన్ షెప్పర్డ్ గారు సమర్థులైన చిన్న బృందం కూడికలు ప్రతి సోమవారం సాయంత్రం 7.30లకు జరిగేవి.

గమనిక : ఈ చిన్నబృందం కూడిక వారంలో రాత్రిపూటైనా, ఆదివారం మధ్యాహ్నలైనా జరుపవచ్చు. కాని ఈ కూడిక వారం మొదట్లో జరగడం మంచిదని నా ఉద్దేశం. ఎందుకంటే సంఘంలో జరిగే ఏ సంఘటనలనైనా, లేక భావికాలపు సంఘవిధానాన్ని చిన్న బృంద నాయకులందరూ తర్వాత వారి చిన్న బృందాల్లో కూడికలు నిర్వహించడానికి ముందే వారు వాటిని తెలుసుకోవడం మంచిదనేది సీనియర్ పాస్టర్ గారి అభిప్రాయం.

2. సమర్ధులైన నాయకుల్లో ప్రతిఒక్కరూ తమ స్వంత చిన్న బృందాలను స్వయంగా నడపడానికి ముందు వీరిని పాస్టర్ జాన్ షెప్పర్డ్ గారు కొంతకాలంపాటు సిద్ధపరచారు. ఉదాహరణకు పాస్టర్ జాన్ షెప్పర్డ్గారి చిన్న బృందాలలో ఒకదాన్ని పరిశీలించి చూద్దాం. ఈ ఉదాహరణలో చిన్న బృందం సభ్యులను మనం పీటర్ సాంప్సన్ ప్రతి గురువారం రాత్రి 7.30లకు నిర్వహించేటట్టు నియమించాడు. 12 నెలల కాలంలో పీటర్ సాంప్సన్ చిన్న బృందం 12 మంది సభ్యులుగా ఎదిగింది.

4. పాస్టర్ జాన్ షెప్పర్డ్గారు ఇప్పుడు పీటర్ సాంప్సన్ తన స్వంత చిన్న బృందాలను ప్రారంభించి, వారు గురువారం రాత్రి బృందంలో చిన్న బృందాల నాయకులకు శిక్షణనిచ్చి, సిద్ధపరచునట్లు వారిని పంపించారు.

5. పీటర్ సాంప్సన్ చిన్న బృందం (దేవుని నిర్ధేశంలో నడిపింపుకు) ఇప్పుడు అవి ప్రతి మంగళవారం రాత్రి తమ స్వంత చిన్న బృందాలను ప్రారంభించేంతగా ఎదిగాయి. ఉదాహరణకు పీటర్స్ సాంప్సన్ నుండి ఈ నూతన మంగళవారం రాత్రి చిన్న బృందాల నాయకుల బృందాన్ని జాన్ మోసస్ అని పిలుస్తున్నారు.

6. పన్నెండు నెలల కాలంలోని మంగళవారం రాత్రి కూడికల్లో జాన్ మోసస్ తన స్వంత చిన్న బృందాన్ని పన్నెండుమంది సభ్యుల చిన్న బృందంగా స్థాపించిన తర్వాత, సీనియర్ పాస్టర్గారైన పాస్టర్ జాన్ షెప్పర్డ్ గారి అంగీకారంతో జాన్ మోసస్ తన నూతన చిన్న బృందం నాయకులకు శిక్షణనిచ్చేందుకు అనుమతించాడు.

7. ఈ నూతన చిన్న బృందాలు గురువారం రాత్రి జరుపుకోవచ్చు. (లేదా వారంలో అనుకూలమైన ఏ రాత్రియైనా), ఉదాహరణకు జాన్ మోసస్ ప్రారంభించిన నూతన చిన్న బృందం నాయకులను జాన్పాల్ అని పిలుస్తున్నారు. అది ప్రతి గురువారం రాత్రి 7.30 గం॥ 7 లకు తన స్వంత చిన్న బృందాన్ని నిర్వహించడం మొదలుపెట్టింది.

8. వారం మధ్యతరంలో చిన్నబృందాల కూడికలకు మంగళవారం, గురువారాలు సిఫారసు చేసిన రోజులు, అందుకు రెండు కూడికలకు మధ్య ఒక్కొక్కరోజు వ్యవధి ఉంటుంది. ఈ రోజులు మిక్కలి అనుకూలం అయినా చిన్నబృందం కూడికలు ఆదివారాల్లో కూడా, లేక ఆదివారం సంఘరాధనలు అయిన తర్వాత కూడ జరుపుకోవచ్చు.

9. ఈ మాదిరిలో ఈ చిన్న బృందం కూడికలు చిన్నబృందం నాయకులను ప్రోత్సహించడానికి, తమకు తాము పరిచర్య పొందేటట్టు చేసుకొనవచ్చు. అప్పుడు వారు నడిపే చిన్న బృందాలలోని వారికి పరిచర్య చేయడానికి మరింత సాధికారతను పొందవచ్చు. ఈ విధంగా చిన్న బృందాల నాయకులందరూ తాముగా ఎదగడానికి. తన స్వంత చిన్న బృందాలను నడిపించడంలో మరింతగా సిద్ధపడ్డానకి సహకరిస్తాయి. భావి సంఘ స్థాపకులు నూతన సంఘ స్థాపకులుగా దేవుడు లేపినపుడు తప్పనిసరిగా చిన్న బృందాల నాయకులలో నుండి వచ్చినవారే.

దశ A

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 8 | 10 | 11 | 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

సీనియక్ పాస్టరుగారి సహాయకులలో ప్రతి ఒక్కరూ స్వయంగా పన్నెండుమంది గల చిన్నబృందానికి కాపరులుగా ఉండాలి

పన్నెండు చిన్నబృందాల నాయకులు (పాస్టరు గారి సహాయకులు) సీనియర్ పాస్టరు గారి నాయకత్వపు బృందం ఉపదేశంలో కొనసాగుతూ ఉంటారు.

దశ B

ఇప్పటి వరకు సీనియర్ పాస్టర్ గారి సహాయకుల ద్వారా ఉపదేశం (శిక్షణ) పొందుతున్న అదనపు చిన్నబృందాల నాయకుల సంఖ్య 144)

పాస్టరు గారి ప్రతి సహాయకుడు తానుగా చిన్న బృందాల నాయకులకు శిక్షణ నిచ్చునట్లు వారిని పంపించాలి (12 మంది వరకు చిన్న బృందాల నాయకులను)

సీనియర్ పాస్టరు గారి సహాయకులు నిర్వహిస్తున్న చిన్న బృందాల సభ్యులు తాముగా చిన్నబృందాల నాయకులగునట్లు శిక్షణ పొందారు. (దశ C) కొంతకాలం అయిన తర్వాత వారు తాముగా చిన్న బృందాల నాయకులను తయారు చేయునట్లు వారిని పంపించాలి. (దశ D) వారు పాస్టరు గారి సహాయకులు నిర్వహిస్తున్న(నాయకత్వ శిక్షణ చిన్న బృందాలలో శిక్షణను కొనసాగుతూనే ఉంటారు.

**దశ C**

ఇప్పటి వరకు అదనపు 1728 మంది నూతన చిన్న బృందాల నాయకులు (దశ D) తయారై ఉండాలి. వారు సీనియర్ పాస్టర్ గారి 12 మంది సహాయకుల శిక్షణలో, శిష్యత్వంలో బోధ నొందుతున్నారు.

సీనియరు పాస్టరు గారి సహాయకులలో ప్రతి ఒక్కరి ద్వారా శిక్షణ పొందిన పన్నెండుమంది చిన్న బృందనాయకులు ఇప్పుడు పన్నెండు మంది సభ్యుల వరకు వున్నా వారి స్వంత చిన్న బృందాలను నిర్వహిస్తున్నారు. తద్వారా వారందరు (దశ D) తాముగా నూతన చిన్న బృందనాయకులను తయారుచేయడానికి పంపించాలి. (ఒక్కొక్కరు 12మంది చిన్న బృందం నాయకులను తయారుచేయాలి)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 8 | 10 | 11 | 12 |

దశ Dలో చిన్న బృందంలోని ప్రతి సభ్యుడు తమ స్వంత నూతన చిన్న బృందాన్ని ప్రారంభించగలుగునట్లు శిక్షణ పొంది, సిద్ధపరచబడ్డారు.

చిన్నబృందాల నాయకులను పెంపొందించుట. ఈ శిష్యత్వపు మాదిరినుపయోగించి ఇతర నాయకులకు జవాబుదారిగా వుండే పరిణితి గల నాయకులను తయారు చేయవచ్చును. చిన్నబృందాల నాయకులందరూ పరిచర్య పొందుతూనే, ఇతరులకు పరిచర్య చేస్తుంటారు. సీనియర్ పాస్టర్ గారి 12 మంది సహాయకుల వలన పంపబడిన పన్నెండు మంది చిన్నబృందాల నాయకులందరు (12×12=144) మరో 12మంది చిన్నబృందాల సంఘాలను నిర్వహిస్తారు. ఈ నూతన నాయకులను తయారుచేస్తారు. అలా వారు అదనంగా 1728 నూతన నాయకులు భావికాలంలో మరోచిన్న బృందం నాయకులను తయారు చేస్తే అప్పుడు సుమారు 20,736 మంది అదనపు చిన్నబృందాల నాయలకులుంటారు (1728×12)

ఈ ఉదాహరణ క్రింది విధంగా సూక్ష్మీకరించవచ్చును.
**సోమవారం రాత్రి :** పీటర్స్ సాంప్సన్ పన్నెండుమంది గల చిన్న బృందాన్ని నడిపిస్తుంది.
(ఈ చిన్న బృందానికి జాన్‌మోసస్ హాజరవుతారు)
(ఈ స్థాయి శిష్యత్వపు మాదిరిలో పీటర్స్ సాంప్సన్ 12మంది నూతన చిన్న బృందాల నాయకులు గలది ఒకటి)
**మంగళవారం రాత్రి :** జాన్ మోసస్ పన్నెండుమంది గల చిన్న బృందాన్ని నడిపిస్తుంది.
(జాన్‌పాల్ ఈ చిన్న బృందానికి హాజరవుతారు)
(ఈ స్థాయి శిష్యత్వపు మాదిరిలో అదనంగా 144 మంది నూతన బృందాల నాయకులు తయారయ్యే ఒక కూడిక)
**గురువారం రాత్రి :** జాన్‌పాల్ పన్నెండుమంది గల చిన్న బృందాన్ని నడిపిస్తుంది.
(ఈ స్థాయిలో శిష్యత్వపు మాదిరిలో జాన్‌పాల్ యింకా 1728 నూతన చిన్న బృంద నాయకులను తయారుచేస్తుంది)
పరిచర్యా పుస్తకం (బోధన నం.17)
**ఒక మంచి నాయకునికుండే, లేక ఆపాదించదగు గుణాలు:**
- క్రైస్తవులుగా మన ప్రభావ పరిధిలో నాయకులుగా వుండడానికి పిలువబడ్డాం. మనమందరం ఈ లోకంలో క్రీస్తుతో కూడా పరిపాలిచడానికి పిలువబడ్డాం. (ప్రకటన 5:9-10).
- దేవుడు కొందరు క్రైస్తవులను పరిచర్యా నాయకత్వానికి పిలుస్తాడు (1 తిమోతి 1:1, 1:12)
- యేసు తానుగా "…. కొందరిని అపొస్తలులుగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులుగాను, కొందరిని కాపరులుగాను, ఉపదేశకులనుగాను నియమించెను" (ఎఫెసి 4:13).
- సంఘంలో కొందరిని కాపరిగా ఉండి, ఇతర విశ్వాసులపై పర్యవేక్షకులుగా వుండే నాయకులుగా దేవుడు లేపుతాడు. దేవుడు తనకు అప్పగించిన వారికి సంఘకాపరి మాదిరిగా ఉండాలి (1 పేతురు 5:1-4).
- సంఘ కాపరి మంచివానిగా, శ్రద్ధ తీసుకొని జాగ్రత్త వహించేవానిగా ఉండాలి.
- సంఘ నాయకుడు మంచి నాయకునిగా, 1) దేవుని సేవ చేస్తూ 2) ఇతరులకు సేవ చేస్తూ కాపరిగా జీవించాలి.
- దైవభక్తి గల నాయకుడు తన స్వంత కార్యక్రమానికి తన ప్రాణం పెట్టాలి. (యోహాను 12:24-26). (గలతీ 2:20, లూకా 9:23). తమ జీవితాలపట్ల దేవుని ఉద్దేశాలను అనుసరించాలి. అప్పుడు మంచి ఫలితాలను పొందుతాడు.
**మంచి నాయకునికుండవలసిన లక్షణాలు:**
1. వారు వినయం గలవారై ఉండాలి (ఫిలిప్పీ 2:5-8, సంఖ్యా 12:3)
2. వారు సేవకులుగా ఉండాలి (మత్తయి 20:25-28) మాదిరియై నడిపించాలి (1 తిమోతి 4:12).

3. దేవుని వాక్యం కోసం ఆకలి దప్పులు గలవారై ఉండాలి (యెహోషువ 1:8, కీర్తన 119:105). (మత్తయి 7:2-27), కొలస్సీ 3:16, 2 తిమోతి 3:10-17, హెబ్రీ 4:12, కీర్తన 1:1-3, కొలస్సీ 2:6-8).

4. వారి జీవితానికి, సంఘానికి ఒక దర్శనం ఉంది. దాన్ని ఇతరులకు పయోగకరంగా ఉండేటట్టు తెలియజేయాలి (హబకు 2:2-3), సామెతలు 29:18, ఎఫెసి 5:15-17).

5. వారు స్థిరంగా, ధైర్యవంతులుగా ఉండాలి (తమ జీవితాన్ని గురించిన దేవుని ఉద్దేశాన్ని ఎప్పుడూ విడిచిపెట్టకూడదు (ద్వితీ 31:6, యెహోషువ 1:6-9, హెబ్రీ 10:36, ప్రకటన 3:12, 2 తిమోతి 4:7)

6. వారు అందరికీ అందుబాటులో ఉండాలి (1 పేతురు 5:2-3, తీతు 1:7-8, కొలస్సీ 3:12-14, 2 తిమోతి 2:23-25)

7. తాము నడిపిస్తున్నటవారి పట్ల, లేక వారు కాపరిగా వున్నవారిపట్ల ప్రేమ, సమర్పణ కలిగి వుండాలి (అపొ 20:28, 1 పేతురు 5:1-4, యోహాను 10:11, యోహాను 21:15-17, 10:15).

8. వారు పూర్తిగా దేవునిపై ఆధారపడి ఉండాలి (నిర్గ 33:11-13, విలాప 3:24-25), విధేయత గల జీవితాన్ని గడపాలి (అపొ 13:22). అబ్రాహాము దేవునిలో ఎడతెగని నమ్మకాన్ని ఉంచాడు (రోమా 4:20-21).

9. వారు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందినవారు (ఆత్మవరాల్లో, జ్ఞానవాక్యం బుద్ధివాక్యం విశ్వాసవరం కలిగివుంటారు) (1 కొరింథి 12:7-9).

10. వారు దేవునితో సన్నిహిత సంబంధం కలిగివుంటారు. ఇంకా
1) ఆరాధకులు (యోహాను 4:23-24), మహారాజు అయిన దావీదు మహా ఆరాధకుడు, దేవుని హృదయానుసారి, ఆయన చాలా కీర్తనలు రాశాడు.
2) ప్రార్థనా వీరులుగా ఉండాలి (యెహెజ్కేలు 22:30, 2 దిన 7:14)
3) దేవుని వాక్యం సంపూర్ణంగా గలవారై ఉండాలి (యోహోషువ 1:8)
4) తప్పిపోయిన ఆత్మలపట్ల హృదయారాటం కలిగి వుంటారు (మత్తయి 9:35-36, సామెతలు 11:30)

11. వారికి ఉపదేశించే ఆసక్తి (ఆత్మ) గలవారై ఉంటారు (హోషేయ 4:67, సామెతలు 9:9, 10:1, 11:34, 12:1, 15:22, 16:20, 19:20) సోలోమోనులా జ్ఞాన ప్రాముఖ్యత తెలిసి, దాన్ని పొందాలని కోరుకుంటారు. (సామెతలు 2:1-12).

12. వారు ఇతరులను బహుగా ప్రోత్సహిస్తారు (అపొ 11:22-24, 1 కొరింథి 14:12, హెబ్రీ 10:24-25). వారు ఇతరులను దిగజార్చడానికి ఇష్టపడరు.

13. వారి కార్యములకు వారు బాధ్యత వహిస్తారు. వారు పొరపాట్లు చేసినప్పుడు వాటిని వినయంతో ఒప్పుకొంటారు. పనులు చేయటంలో ఇతరుల తమకంటే మంచి మార్గం (విధానం) వుంటే తమ విధానంలో నిష్కపటంగా (లేక ఇష్టపూర్తిగా) అవసరమైన మార్పులు చేసుకొంటారు.

14. ఇతరులకు అధికారమివ్వటానికి వారు యిష్టపడతారు (ద్వితీ 1:9-14), నిర్గ 18:21-23)

15. వారిలో మంచి ఆత్మ (ఉద్దేశం) ఉంటుంది. (దానియేలు 6:3) తమ మంచిని దేవునికిస్తారు (1 కోరింధి 15:58, రోమా 12:6-8, హెబ్రి 6:10-12). చిన్న విషయాల్లోనూ వారెంతో నమ్మకంగా ఉంటారు (లూకా 16:10)

16. విధేయతతో వర్గీకరింపబడిన జీవితాన్ని వారు గడుపుతారు (యోహాను 14:21, 14:23-24, యెషయా 1:19)

17. వారు పనులను పూర్తిచేస్తారు (వారినేం చేయమని దేవుడు చెబుతాడో దాన్ని పూర్తి చేయడానికి సమర్పించుకొంటారు) (గలతీ 6:9). మోషే చివరి వరకు నమ్మకంగా వున్నాడు. (ద్వితీ 34). ఈ లోకంలోని తన పరిచర్యలో తానేం చేయాలని తండ్రి అయన్ను పిలిచాడో యేసు దాన్ని పూర్తి చేయడానికి దానికి తనను తాను సమర్పించుకొన్నాడు (యోహాను 4:34, 1:4).

18. వారు నమ్మకస్థులు, నిష్కకపటులు, వారిలో మంచితనం ఉంది. (మంచి ప్రవర్తన) (తీతు 1:5-9, 1 తిమోతి 6:11, 3:2-3).

19. తమను బాధించిన వారిని, లేక తమపట్ల క్రూరంగా వ్యవహరించిన వారిని, లేక తమపై అపవాదులు ప్రచారం చేసిన వారిని వారు ఇట్టే క్షమించివేస్తారు (లూకా 6:27-28). సిలువ మీద ఉన్న యేసును హేళన చేస్తున్న, విమర్శిస్తున్న వారిని ఆయన క్షమించాడు (లూకా 23:23-36).

20. తమ సమయాన్ని వారు సద్వినియోగం చేసుకొంటారు. వారు బాగా నిర్వహించబడిన (గల)వారు (ఎఫెసి 5:15-17) వారు ప్రతిదిన ప్రాముఖ్యతను అభినందిస్తారు.

21. తర్వాత తరం వారికి ఉపదేశించిన వారిని సిద్ధం చేస్తారు (2 తిమోతి 2:1-3, ద్వితీ 34:9)

22. వారు ఇతరులలోని సమర్ధతను చూస్తారు. వారు ప్రజల నెప్పుడు విడిచిపెట్టరు. ప్రజల జీవితాలను గురించిన గమ్యాన్ని, దర్శనాన్ని గూర్చి ఎడతెగక మాట్లాడతారు. దావీదుకున్న 400 మంది శూరులందరూ నిస్పృహతో, అసంతృప్తితో ఆపదలో ఉన్నారు. అయినా రాజైన దావీదు నాయకత్వంలో వారెన్నో గొప్ప శక్తివంతమైన దాడులలో విజయాన్ని సాధించారు (1 సమూయేలు 22:1-2, 2 సమూయేలు 23:8-39, 1 కోరింధి 1:26-31).

23. సమస్త జ్ఞానమునకు మూలమైన దేవుడంటే నిజమైన భయభక్తులు వారికున్నాయి. (సామెతలు 1:7)

24. వారు జట్టుగా పరిచేసేవారు.

# అంశం : 4 ఎంపిక చేసిన ఉపదేశాలు
# పరిచర్యా పుస్తకం (బోధన 19)
# ఉపయోగకరమైన పరిచర్యా (నాయకత్వం) జట్టులు

**పరిచయం :**

ఒకరు వెయ్యిమందిని తరిమివేయగలడు. ఇద్దరు పదివేల మంది పారిపోయేటట్టు చేయగలరు. ఐక్యమత్యంతో ఒక జట్టుగా పనిచేయగలిగితే వ్యక్తిగా ఒంటరిగా వారు చేసిన దానికంటే ఎంతో ఆనందించగలలరు. ఒక జట్టుగా వివిధ వరాలను, తలాంతులను కలిపితే ఒక వ్యక్తి వేరుగా చేసినదానికంటే ఎంతో సమర్ధవంతంగా ఎక్కువ సాధించగలరు.

సంఘమనే శరీరంలోని ప్రతి సభ్యుడు కలసి, ఇతరులతో సంబంధం కలిగి ఉండాలని దేవుడి కొరుకొంటున్నాడు. దేవుడు మన జీవితాల్లోకి తెచ్చిన ఇతరులతో కలసి పనిచేయడం వలన మన జీవితంలోనే బలం (సమర్ధత) గలవారమని గ్రహించగలం.

తనతో కలసి నడిచే పన్నెండుమంది శిష్యులు యేసుకు ఉన్నారు, ఇతరులతో కలసి ఉండడాన్ని గురించి బైబిలు ఎంతో వివరిస్తుంది. ఆది నుండి కూడా నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు (ఆది2;18). అని దేవుడు చెప్పాడు. తాను వెళ్ళబోవు ప్రతి చోటుకు తనకంటే ముందు ఇద్దరిని పంపించాడు (లూకా 10:1)

"వివేకము గల నాయకుడువై యుద్దము చేయుము. ఆలోచన చెప్పవారు అనేకులుండుట రక్షణకరము" (సామెతలు 24:6). ఆలోచన చెప్పవారు లేనిచోట ఉద్దేశములు వ్యర్ధమగును. ఆలోచన చెప్పవారు బహుమంది యున్నయెడల ఉద్దేశములు దృఢపడును (సామెతలు 15:22)

"ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమును ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యను ఉందునని చెప్పెను" (మత్తయి 18:20).

"వేరుండగోరువాడు స్వేచ్చానుసారముగా నడుచువాడు. అట్టివాడు లెస్సైన జ్ఞానమునకు విరోధి" (సామెతలు 18:1)

"పెంతెకొస్తు రోజును పేతురు ప్రసంగం చేయడం మొదలుపెట్టగానే (అపొ 2:14-36) మిగతా పదకొండుమంది శిష్యులు ఐక్యమత్యంతో అతనితో నిలిచారు" (అపొ 2:14).

ఆరోజు మూడువేల ఆత్మలు (మంది) రక్షణ పొందాయి. (అపొ 2:41).

ఒక జట్టుగా ప్రభావం కలిగి వుండడానికి అనేక కీలకాంశాలున్నాయి.

1. **దర్శనాన్ని పంచుకోవాలి ( ఒకరితో ఒకరు ) :**

"దేవోక్తి లేని యెడల జనులు కట్టు లేక తిరుగుదురు ( సామెతలు 29:18)
"చదువువాడు పరుగెత్తుచు చదువు వీలగునట్లు నీవు దర్శన, విషయమును పలకమీద స్పష్టముగా రాయుము" (హబక్కూకు 2:2).

2. **మనం సంఘాన్ని / జట్టులను కట్టునట్లు మనం దేవునికి అవకాశం ఇవ్వాలి:**

నాయకులు తమ సంఘానికి దేవుని వ్యూహాలేమిటో వెదకి తెలుసుకోవాలి.

"నీ పనులు భారము యెహోవా మీద నుంచుము. అప్పుడు నీ ఉద్దేశములు సఫలమగును" ( సామెతలు 16:3).

"నీ స్వబుద్ధిని ఆధారం చేసికొనక నీ పూర్ణ హృదయంతో యెహోవాయందు నమ్మిక యుంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము.

అప్పుడు ఆయన నీ త్రోవలను సరళము చేయును ( సామెతలు 3:5-6).

3. మనం (ఒకజట్టుగా) దేవుని విశ్వాసముంచాలి :

ఇశ్రాయేలీయులు నలభై సంవత్సరాలైన వాగ్దానభూమిలో ఎందుకు ప్రవేశించలేకపోయారంటే :

1) పన్నెండుమంది వేగుల వారిలోని పదిమందికి అనమ్మకముంది.

2) ఈ పదిమంది వేగులవారు భయం వలన అసహాయులయ్యారు.

3) ఆ దేశంలో వారు భయం దీర్ఘదేహలును (శత్రువు ఆకారాన్ని ) చూశారు.

4) దేవుణ్ణి, వారిపట్ల ఆయన వాగ్దానాన్ని వారు నమ్మలేకపోయారు (తాము వాగ్దాన భూమిని అక్రమించుకోలేమని అనుకొన్నారు.)

5) పన్నెండుమందిలో ఇద్దరు మాత్రమే వాగ్దనభూమిని స్వాధీనం చేసుకొనగలమని విశ్వాసించారు.

మన సంఘాలు, మన నగరాలను, దేశాన్ని క్రీస్తు కొరకు జయించగలమని మన సమాజాల్లో నమ్మకాన్ని కలిగించమన్న నమ్మకం కలిగిం ఉండాలి.

"దేవుడు చెప్పన ఏ మాటయైనను నిరర్థకము కానేకారాదు" (లూకా 1:37)

- మనం దేవుని మీద ఆధారపడేవారంగా ఉండాలి (యేసు ఏమి చెప్పడో దాన్ని చేయడమే).

- మన మార్గాలకంటే దేవుని మార్గాలు ఉన్నతమైనవని మనం ఒప్పుకోవాలి.

"దేవుని వెర్రితనము మనుష్య జ్ఞానముకంటే జ్ఞానము గలది (1కొరింధి 1:25)

"నా తలంపులు మీ తలంపుల వంటివి కావు. మీ త్రోవలు నా త్రోవల వంటివి కావు. ఇదే యెహోవా వాక్కు ఆకాశములు భూమిపై ఎంత ఎత్తుగా ఉన్నావో మీ నా మార్గముము మీ తలంపులకంటె నా తలంపులకి అంత ఎత్తుగా ఉన్నవి ( యెషయా 55: 8-9).

ఆయనే మన శక్తియై ఉండాలి.

దేవుడు అపోస్తలుడైన పౌలుతో "నా కృపకు నీకు చాలును. బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది" అని చెప్పాడు ( 2కొరింధి 12:9)

మనం సంఘంలో, పరిచర్యా జట్టులో ప్రార్థనకు ప్రాధాన్యత ఉండాలి.

ఆది సంఘంలో ప్రార్ధనే సింహభాగంగా (పెద్దస్దానం ) ఉండేది. హింస తొలి శిష్యులను కలసి ప్రార్ధన చేసేదిగా చేసింది (అపొ 4:24-31)

వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి (అపొ 4:31)

మనం ఆయన బలంలో, ఆయన అధికారంలో పనులు చేయాలి. జెరుబ్బాబెలుతో దేవుడిలాగు సెలవిచ్చాడు "శక్తిచేతనైనను, బలముచేతనైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగునని" (జెకర్యా 4:6)

4. **మన దర్శనాన్ని మన కేంద్ర ఆకర్షణగా చేయలి.**

- మన గమ్యాన్ని పూర్తిచేయునట్లు సమర్పించుకోవాలి.

- "నాగటి మీదచెయ్యి పెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడని'' యేసు చెప్పాడు (లూకా 9:62)

ఇంకా ఆయన "మీలో ఎవడైనను ఒక గోపురము కట్టింపగోరినయెడల దానిని కొనసాగించుటకు కావలసినది తన యొద్ద ఉన్నదో లేదో కూర్చుండి తగులబడి మొదట లెక్కచూచుకొనడా? చూచుకొనని యెడల అతడు దాని పునాది వేసి, ఒకవేళ దానిని కొనసాగింపలేకపోయినందున, చూచువారందరు- ఈ మనుష్యుడు కట్ట మొదలుపెట్టెను గాని కొనసాగింపలేకపోయెనని ఆతని చూసి ఎగతాళి చేయసాగుదురు'' అని చెప్పాడు (లూకా 14:28-30)

మనమేం చేయాలని దేవుడు మనలను పిలిచాడో దానిని మనమెప్పుడూ విడిచిపెట్టకూడదు. అయినా అది ఎప్పుడు మనం ఈ క్రిందివి చేయాలన్న ఆజ్ఞ అది

1) మనం ఏం చేయాలని దేవుడు కోరుతున్నాడో దాన్నే చేయాలి.

2) మన జట్టును ఆయన కట్టునట్లు, స్థిరపరుచునట్లు మనం అంగీకరించాలి.

3) మనం దేవునికంటె ముందుగా పరుగెత్తకూడదు.

మన సంఘాన్ని గురించి, పరిచర్యా జట్టులను గూర్చిన దేవుని ఊహ ఏమిటో వాటిని మనం అంగీకరించాలి. మన తర్వాత పనిని, లేక పరిచర్య స్థాయిని ప్రారంభించడానికి ముందు ఆయన ముందు కాలాల్లో మన సిద్ధపాటును మనం పూర్తి చేయాలి.

- మంచి చేయడంలో మనమెప్పుడూ అలసిపోకూడదు.

"మనము మేలు చేయుటయందు విసుగక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంటకోతుము'' (గలతీ)

మనలో పట్టుదల (నిశ్చయత) ఉండాలి.

మీరు దేవుని నిమిత్తమును నెరవేర్చనవారై, వాగ్దానము పొందు నిమిత్తము మీరు ఓరిమి అవసరమైయున్నది (హెబ్రి 10:36).

- ధైర్యంలో మన గమ్యాన్ని తుదముట్టించాలి.

"నిన్ను విడువను, నిన్ను ఎడబాయను, నిబ్బరముతో ధైర్యముగా నుండుము. వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన ఈ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవు''.

అయితే నీవు నిబ్బరము కలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగా నుండి, నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దానినుండి కుడికిగాని, ఎడమకు గాని, తొలిగకూడదు. ఈ ధర్మశాస్త్ర గ్రంధమును నీవు బోధింపక తప్పిపోకూడదు.

దానిలో రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసి చక్కగా ప్రవర్తించెదవు.

నేను నీకు ఆజ్ఞ యిచ్చియున్నాను గదా, నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము, దిగులుపడకుము. జడియకుము, నీవు నడుచు మార్గముంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును" (యెహోషువ 1:6-9)

- మనం త్యాగాలు చేయడానికి సిద్ధపడి ఉండాలి.

"గోధుమగింజ భూమిలోపడి చావకుండన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చినయెడల విస్తారముగా ఫలించును. తమ ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును. ఈలోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యము జీవము కొరకు దానిని కాపాడుడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని అన్నాడు యేసు (యెహాను 12:24-25)

శోధనలు, పెడమార్గాలు, సవాళ్ళు నిండి ఈ లోకంలో మన సంఘం, మన జీవితం, మనమేలాంటి పరిచర్యల్లో నిమగ్నమైయున్నా వాటిని గురించిన దేవుని ఉద్దేశానికి మనలను మనం సమర్పించుకోవాలి. పైనున్న విషయాలపైన మన మనస్సును మనం లగ్నం చేయాలి.

**5. ఐక్యతా ప్రార్ధనా శక్తి:**

అది సంఘంలో మెదటి శిష్యులు ప్రార్ధానా శక్తితో (అధికారంతో) జరిగించుట వలన వారి సువార్తకు వేలాదిమంది ప్రభావితులైనారు, ఆసువార్త బోధనసరించి సూచన క్రియలు, అద్భుతాలు జరిగాయి. ఆది సంఘాభివృద్ధకీ కీలకమైన కారణం ప్రార్ధనే.

"వీరందరును (శిష్యులు) వీరితోకూడ కొందరు స్త్రీలును, యేసు తల్లియైన మరియయు, ఆయన సహోదరులును ఏక మనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండిరి. (అపొ 1:14).

వీరు అపొస్తులుల బోధయందును, సహవాసమునందును, రొట్టె విరుచుటయందును, ప్రార్ధన చేయుటయందున ఎడతెగక యుండిరి. అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములను, సూచకక్రియలును అపొస్తులుల ద్వారా జరిగెను ( అపొ 2:42-43).

యేసుతో వారి విశ్వాసమును పంచుకొనినందువలన వారిని హింసించిన తర్వాత శిష్యులు ఏకాత్మతో దేవునికి ఎలుగెత్తి ప్రార్థన చేశారు.

"ప్రభువా, ఈ సమయమునందు వారి బెదిరింపులు చూచి రోగులను స్వస్థపరుచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచిక్రియలను, మహాత్కార్యములను చేయుటకు నీ చెయ్యి చాచి యుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్దాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యంగా బోధించిరి (అపొ 4:29-31).

**6. జట్టు ఐక్యత శక్తివంతమైన ఫలితాలను కలిగిస్తుంది**

ఆది సంఘంలో , ఐక్యతకు, ప్రార్ధనకు అధిక ప్రాధాన్యతను యిచ్చారు. ఆది సంఘ నాయకులు ఏకమనస్సు, ఏకాత్మ కలిగి ఉండడం వారి లక్షణం. వారి ఐక్యత పరస్పర అంగీకారం ఆధ్మాత్మికమైనది. ఆచరణీయమైనది. అది వేదాంతమయమైనదే గాక, వారు తమ జీవితాలను , ఆస్తిపాస్తులను ఒకరితో ఒకరు పంచుకొన్నారు. తరుచుగా

వారు ఒకరితో ఒకరికి గల సంబంధాన్ని బయల్పరుస్తూ, పూర్తిగా దేవునిపై నమ్మకంగా ప్రార్థన చేసేవారు.

విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరచిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి. మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయలో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై అనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను ( అపొ 2:44-47), ఐక్యత వున్నచోట శక్తి, కృపలు ఉంటాయి.

ఆది సంఘం ఏక హృదయం, ఏకాత్మ కలిగి ఉన్నాయి.

“విశ్వసించిన వారందరును ఏక హృదయమును, ఏకాత్మయు గలవారైయుండిరి. ఎవడను తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు. వారికి కలిగిన దంతయు వారికి సమిష్టిగా ఉండెను. ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుద్దానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. (అపొ 4:32-33)

మన ఆర్థిక వనరులకు ఈ రాజ్య దృక్పధం సంఘం సమాజం మీద ప్రభావం చూపడానికొక కీలకమైన అంశం, యేసుగాని నిజంగా మన హృదయాలకు ప్రభువైతే మన ఆర్థిక వనరులన్నీ కూడా ఆయనవే అవుతాయి. మనం యిచ్చునట్లు ఆయన మన హృదయాలను ప్రేరేపించిన విధంగా మనం సౌవార్తిక పనికి, పరిచర్యలకు మనం యివ్వగలుగుతాం. మనం పరిచర్యా మనస్సులు కలిగి ఉండాలి.

అన్ని సమయాలలోను ఐక్యత కలిగిఉండునట్లు మనం ప్రత్నించాలి. ఒక గొలుసులా, ఒక జట్టు ఆగొలుసులోని కొక్కెంలా (జట్టు సభ్యునిలా) బలంగా ఉంటుంది. మన జీవితాలు యితరుల జీవాతాలపై ప్రభావం చూపాలి.

“తనకు తానే విరోధముగా వేరుపడిన ప్రతిరాజ్యము పాడైపోవును. తనకు తానే విరోధముగా వేరుపడిన ఏ పట్టణమైనను, ఏ ఇల్లయినను నిలువదు అని యేసుప్రభువు చెప్పాడు (మత్తయి 12:25)

మన క్రైస్తవులందరితో ఐక్యత కలిగి మన సంఘాలలో పరిచర్యా జట్లలో ఏకాత్మ గలవారై వుండడానికి ప్రయత్నించాలి.

ఐక్యతను కొనసాగించడానికి (కలిగి వుండడానికి) కొన్ని ముఖ్యాంశాలు :

**1 ఒకరిపట్ల ఒకరు ప్రేమ గలిగ వుండుట (దీనవలన మనం ప్రభువు శిష్యులమని ప్రజలు తెలుసుకొంటారు).**

మీరు ఒకరినొకరు ప్రేమింపవలెని. మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమ గలవాడై యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు అని చెప్పాడు యేసు ( యోహాను 13:34-35)

**2. జట్టు సభ్యులందరూ ఆత్మానుసారంగా ఎలా నడవాలో తెలుసుకోవాలి.**

"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారంగా నడుచుకొనుడి. అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు'' అని చెప్పాడు అపొస్తలుడైన పౌలు (గలతీ 5:16)

**బైబిల్‌లోని యాకోబు గ్రంథం యిలా వివరిస్తోంది :**

"అయితే మీ హృదయములో సహింపనలవికాని మత్సరమును, వివాదమును వుంచుకొనిన వారైతే అతిశయపడవద్దు. సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ వుండునో అక్కడ అల్లరియు. ప్రతి నీచకార్యమును ఉండును''.

"నీతిఫలము సమాధానము చేయువారికి సమాధాన మందు విత్తబడును'' (యాకోబు 3:14,16,18).

**అపోస్తలుడైన పౌలు గలతీ సంఘాన్ని యిలా హెచ్చరించాడు.**

"ధర్మశాస్త్రమంతయు - నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుము అను ఒక్కమాటలో సంపూర్ణమైయున్నది. అయితే మీకు ఒకని నొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి'' (గలతీ 5:14-15)

**3 ఏర్పాటు ఆత్మ దేనితోనైనా వెంటనే దానిని పరిష్కరించాలి.**

అవివేక తర్కములును, వంశావళులును, కలహములును, ధర్మశాస్త్రమును గూర్చిన వివాదములును, నిష్ప్రయోజనమును వ్యర్థమైయున్నవి గనుక వారికి దూరముగా వుండును. "మత భేదములు కలిగించు మనుష్యునికి ఒకటి రెండు మారులు బుద్ధి చెప్పిన తరువాత వానిని విసర్జించుము''.

"అట్టివాడు మార్గము తప్పి తనకు తానే శిక్ష విధించుకొనినవాడై పాపము చేయుచున్నాడని నీవెరుగుదువు'' (తీతు 3:9-11). అపోస్తలుడైన పౌలు రోమాలోని సంఘానికి రాసిన ఈ పత్రికలో సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా బేధములను, ఆటంకములను కలుగుచేయువారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలో నుండి తొలిగిపోవుడి.

"అట్టివారు మన ప్రభువైన క్రీస్తు కు కాక తమ కడుపునకే దాసులు, వారు ఇంపైన మాటల వలనను, ఇచ్చకముల వలనను, నిష్కపటముల మనస్సులను మోసపుచ్చుదురు" అని చెప్పాడు (రోమా 16:17-18).

**4 . జట్టులోని ప్రతి సభ్యునికి ఇతరులకు సేవచేయు హృదయం వుంటుంది.**

"మీలో అలాగుండకూడదు. మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై వుండవలెను...''

"అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను'' అని ప్రభువు చెప్పాడు (మత్తయి 20:26,28).

**5. జట్టులోని ప్రతి సభ్యుడు (సంఘునాయకుడు ) స్వార్థపూరితమైన ఆశకు చచ్చినవాడై**

**వున్నాడు నాయకత్వంలో వన్నువారందరిలో భక్తి వినయం అనే రెండు గుణాలు వుండాలి.**

"సహోదర ప్రేమ విషయంలో ఒకనియందొకడు అనురాగము గలవాడై, ఘనత విషయంలో ఒకనియందొకడు గొప్పగా ఎంచుకొనుడి" (రోమా 12:10).

"కక్షచేతనైనను, వృథాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై యొకని నొకడు తనకంటే యోగ్యుడని ఎంచుము" (ఫిలిపీ 2:3).

విశ్వాసులందరు ఆత్మఫలములో ఎదుగునట్లు సహాయం చేయగల శిష్యత్వపు ఏర్పాట్లు వారి జీవితాలకు దేవుని ఉద్దేశాలను కనుగొని, వాటిని అనుసరించే ఏర్పాట్లు సంఘంలో తప్పనిసరి వుండాలి.

**7. జట్టులోని ప్రతి సభ్యుడు వ్యాక్తిగతంగా మరింతగా క్రీస్తును పోలి వుండడానికి ప్రత్నించాలి**

శిష్యత్వానికి పిలుపు అంటే అడుగులను అనుసరించడం, మరింతగా క్రీస్తువలె వుండాలి. శిఘ్యునిగా అవడం అంటే నీ జీవితాననీ యేసుక్రీస్తుకు అప్పగించాలి. సంఘ నాయకత్వంలో వున్నవారు యేసుక్రీస్తు శిఘ్యునిగా వుండడమంటే ఏమిటో దానిని సజీవ ఉ దాహరణగా జీవించాలి.

దేవుని విషయాలందు , తప్పపోయిన ఆత్మలను రక్షించాలన్న తపన, సేవక హృదయం గల నాయకుడు ఇతరులు తమ జీవితాలు యేసుకొరకు సమర్పించునట్లు వారికి మాదిరిగా జీవించాలి.

"ఆయన అందరితో ఇట్లనెను - ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను".

తను ప్రాణమును రక్షించుకొనువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగోట్టుకొనువాడు దానిని రక్షించుకొనును అని యేసుప్రభువు చెప్పాడు (లూకా 9:22-24)

నూతన విశ్వాసులను శిఘ్యులనుగా చేసి, వారు వారి విశ్వాసంలో ఎదగాలంటే చిన్న (ఎదుగుదల) బృందాలు, లేక శ్రద్ధ (గృహ) తీసుకొనే బృందాలే కీలకమైనవి.

క్రైస్తవులు తమ విశ్వాసంలో ఎదిగేటట్టు చూడ్డానికి పరిణితి గల క్రైస్తవులు నూతన విశ్వాసులకు ఉపదేశం చేసేటట్టు వారిని ప్రోత్సహించడం మరో ముఖ్యాంశం. నాయకులందరూ మరి ముఖ్యంగా ఇతర పరిణితి గల క్రైస్తవులు విషయంలో లెక్కచెప్పేవారై వుండాలి.

తిమెతితో అపొస్తలుడైన పౌలుకున్న సంబధం ఉపదేశించడంలో బైబిలు మాదిరి

సంఘంలో మంచి శిష్యత్వం, ఉపదేశ విధానాలుంటే అని నూతన విశ్వాసులు తమ విశ్వాసంలో, క్రైస్తవ, ప్రవర్తనలో మరింత త్వరగా ఎదిగేటట్టు చేస్తాయి (ఆత్మఫలం)

క్రైస్తవుల జీవితాల్లో ప్రాముఖ్యమైనవి, చిన్న బృందాలలో ఉపదేశించే సంబంధాలను కలిగించటానికి ఈ క్రింది ప్రవర్తనలు ముఖ్యమైనవి. ఈ విషయాల్లో శ్రమపడే క్రైస్తవులు ఏ సంఘ గమ్యంలోనైనా, బృందంలోనైనా, జట్టులోనైనా అనైక్యతను కలిగించగలుగుతారు.

**1) ఏ విధమైన గర్వం (గర్విష్టులను దేవుడు అడ్డగిస్తాడు).**

అ ) తిరుగుబాటుతత్వం

ఆ) సులభంగా కోపగించుకొనుట

ఇ) మతగర్వం

ఈ ) పొగడ్తలను అతిగా ఆశించడం

ఉ) తప్పు చేసి కూడా క్షమించు (సారి) అని చెప్పలేకపోవడం

ఊ) తప్పును ఒప్పుకోలేకపోవడం

తప్పుచేసి తప్పును ఒప్పుకోలేకపోవడం

ఋ) తనను తాను సమర్ధించుకోవడం / సందిగ్ధత

**2) బోధించిన వినని తత్వం**

"అనేకులు విశేముగా సున్నతి సంబంధులును, అవిధేయులును, వదుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్ళు మూయింపవలెను. అట్టివారు ఉపదేశించకూడదని వాటిని దుర్లభము కొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు.

"..... దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురుగాని, అసహ్యులును, అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునై యుండి, తమక్రియల వలన ఆయన ఎరుగుమన్నట్టున్నారు'' (తీతు 1:10-11,16).

**3 ) బృందం, లేక జట్టుకున్న ఉత్తమమైన ఆస్తకులను అలవర్చుకోవడం, లేక** వాటికి లోంగడం ( స్వతంత్రేచ్ఛ కలిగియుండుట)

**4) ఈర్ష్య, లేక స్వార్ధం చూసుకొనే వ్యక్తి**

ఒక చిన్న బృందాన్ని, లేక సంబంధ బాంధవ్యాన్ని ఉపదేశించడానికి ఈ క్రింది గుణాలను ప్రోత్సహించి, పెంపొందించాలి.

1) వినయం

2) క్షమించటం, సమాధానపడడం

3) నీతి, న్యాయగుణం ( ఇతరుల విషయంలో జవాబుదారిత్వం కలిగి వుండుట)

4) వ్యక్యిగతంగా దేవునికి విధేయత కలిగి యుండును.

5) నూతన విశ్వాసులు ఇతరులను ప్రోత్సహించువారినిగా సహాయం చేయుట

**8) ఇతరులు నీకంటే ఉత్తములని గౌరవించుటలోని ప్రాముఖ్యత (తమ లక్ష్యాలను నెరవేర్చునట్లు ఇతరులకు సహాయం చేయుట) :**

"సహోదర ప్రేమ విషయంలో ఒకనియందొకడు అనురాగమును గలవారై, ఘనత విషయంలో ఒకనినొకడు గొప్పగా ఎంచుకొనుడి'' (రోమా 12:10).

కక్షచేతనైనను, వృధాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై ఒకనినొకడు తనకంటే యోగ్యుడని ఎంచుడి (ఫిలిప్పీ 2:3)

**9. జట్టులోని ప్రతిసభ్యుడు తమ వరాలను ఉపయోగంచుట :**

క్రీస్తు శరీరంలోని (సంఘంలో) దేవుని రాజ్య విస్తరణకు ఉపయోగించడానికి దేవుడు ప్రతి విశ్వాసికి వరాలను, సమర్థతలను అనుగ్రహిస్తాడు. విశ్వాసులు తమ ఆత్మవరాలను వుపయోగించే అవకాశాన్ని వారికివ్వడం చాలా ముఖ్యం. విశ్వాసులు తమ పరిచర్య, ఆత్మ

వరాలను అమలుచేసి జ్ఞానాభివృద్ధని, క్రీస్తు శరీరాన్ని విస్తరించునట్లు సంఘం వారిని ప్రోత్సహించాలి.

"కృపావరములు నానా విధములుగా వున్నవి. కాని ఆత్మ ఒక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా వున్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవుగాని అందరిలోను, అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికిని ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది. ఏలాగనగా ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మ ననుసరించిన జ్ఞానవాక్యమును, మరియొకనికి ఆ ఆత్మ వలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మ వలననే స్వస్థపరుచు వరములను, మరియొకనికి అద్భుత కార్యములను చేయు శక్తియు మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ బాషలను, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహించబడియున్నది. అయినను వీటన్నిటిని ఆత్మయొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు" (1కొరింథీ 12:4-11)

**10) జట్టులోని ప్రతి సభ్యుని పరిచర్య వరాలు, పిలుపులను బట్టి దేవుడు వారిని ఆ జట్టులో వుంచాడు:**

ప్రతి ఒక్క క్రైస్తవుని జీవితాన్ని గురిచి దేవునికొక సాటిలేని ప్రణాళిక, ఉద్దేశం వున్నాయి (ఎఫెసి 2:10) ఆయన్ను సేవించుట వలన (ఆయన సేవచేయుట వలన) వచ్చే సమృద్ధి జీవితానుభవం మనం చేయాలని ఆయన పిలచిన పిలుపును నెరవేర్చునప్పుడే దాన్ని అనుభవించగలం. విశ్వాసులందరూ క్రీస్తు శరీరంలో తగిన స్థానంలో సరిపోయేట్టు మంచి నాయకుడు అందరికీ సహాయం చేస్తాడు. క్రమంగా "ఆత్మ వరాల వర్క్‌షాప్‌లు" జరిగించడం వలన అది విశ్వాసులు తమకున్న ఆత్మవరాలేవో తెలుసుకోవడానికి సహాయపడుతాయి. ప్రభావం గల జట్టు వుండాలంటే జట్టులోని ప్రతి సభ్యుడు :

1) వారికున్న పరిచర్యాలను బట్టి జట్టులో దేవుడొక హోదానిస్తాడు. అయితే దేవుడు అవయములలో ప్రతిదానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను ( 1కొరింథీ 12:18).

ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, అవయవము లన్నింటికి ఒంక్కటే పని ఎలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొరకు ప్రత్యేకముగా అవయవలములపైన యున్నాము (రోమా 12:4-5)

"ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును. వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును" (కీర్తన 37:23).

2) జట్టులోని ప్రతి సభ్యుడు వారికున్న సాటిలేని వరాలు, పిలుపులను బట్టి పనిచేయుచున్నాడు.

అపొస్తలుడైన పౌలు యిలా రాశాడు, "కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మ ఒక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవుగాని అందులోని అన్నిటిని జరిగించు దేవుడు

ఒక్కడే అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహించబడుచున్నది" (1 కొరింథి 12:4-7)

3) ప్రతిసభ్యునికి అతనికున్న పరిచర్యా వరాలను ఉపయోగించు పాత్రలో అతడుంచబడియున్నాడు.

అపొస్తలుడైన పౌలు యిలా రాశాడు. "మనకనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము, పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందుము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగించవలెను" (రోమా 12:6-8)

అపొస్తలుడైన పౌలు కొలస్సీ సంఘానికి రాసిన పత్రికలో యిలా వివరించాడు. "మరియు - ప్రభువునందు నీకు అప్పగించబడిన పరిచర్యను నెరవేర్చుటకు దాని గూర్చి జాగ్రత్తపడుమని అర్ఖిప్పుతో చెప్పుడి" (కొలస్సీ 4:17).

"మరియు వాటి యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టించబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము" (ఎఫెసి 2:10)

**4) జట్టులోని సభ్యులందరికీ తమ వరాలను ఉపయోగించు అవకాశం యివ్వబడింది.**

"ఆయన శిరస్సై యున్నాడు. ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది॥ (ఎఫెసి 4:16).

"స్వహస్తములతో పనిచేసి కష్టపడుచున్నాను. నిందింపబడియు జీవించుచున్నాము, హింసింపబడియు ఓర్చుకొనుచున్నాము" (1 కొరింథి 4:12).

క్రైస్తవులందరు క్రీస్తు శరీరంలో తమకు తగిన స్థానాన్ని కనుగొని తమకున్న ఆత్మ, పరిచర్య వరాలను పూర్తిగా ఉపయోగించునట్లు మంచి నాయకుడు వారిని ప్రోత్సహించాలి.

ఒక సంఘ నాయకత్వ జట్టును పరిచర్యా జట్టులను ఏర్పాటుచేయునప్పుడు, మనం చేసేదంతా దేవుని అదుపాజ్ఞలకు మనం అంగీకరించాలన్న ఆజ్ఞ ఉన్నది. "యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే" (కీర్తన 127:1). అన్న ఆజ్ఞకు లోబడి మనం పనిచేస్తున్నాం. దేవుడు ఒక జట్టుకు కడుతూ ఉన్నప్పుడు:

1) జట్టు ఐక్యత కొనసాగుతున్నప్పుడు వారిలో గొప్ప ఏకత్వం ఉంటుంది.

2) జట్టులోని ప్రతి సభ్యుడు (అతడు/ఆమె) వారి పనిని నెరవేర్చు పాత్రలో వుంటారు.

3) జట్టును కట్టు పనివిధానం చాలా సులభంగా ఉంటుంది.

4) జట్టుతో శక్తివంతంగా పనిచేయించగలగాలి. అప్పుడు ఎక్కువ ఫలితాన్ని పొందగలం.

5) జట్టులో ప్రతి ఒక్కరూ తమ వంతు పనిని చేస్తూ జట్టు పని సరళంగా, మృదువుగా

జరిగేటట్టు చూడాలి.

11. ప్రజలను యేసు కొరకు జయించబడాలన్న హృదయాలోచన జట్టులోని ప్రతి సభ్యునికి ఉండాలి. (ఆత్మలను జయించు వ్యక్తి (సంపాదించు వ్యక్తి వివేకం గలవాడు). యేసుక్రీస్తే నశించిన దానిని వెదకి రక్షించడానికి వచ్చాడన్న సత్యాన్ని ప్రతి సంఘ నాయకత్వ జట్టు, పరిచర్యా జట్టు విస్మరించకూడదు. ప్రతి సంఘం, పరిచర్యా జట్టు నరకాన్ని కొల్లగొట్టి పరలోకాన్ని జనసమర్ధంతో నింపాలన్న హృదయస్పందన కలిగివుండాలి. తప్పిపోయిన వారిని గురించిన జాలి యేసుప్రభువుకు ఉంది.

"యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణముల యందును సంచారముచేసెను. ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొర్రెలవలె విసిగి చెదరియున్నందున వారి మీద కనికరపడెను'' (మత్తయి 9:35-36)

**యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళడానికి ముందు**

"కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమియ్యుడి'' అని చెప్పాడు (మత్తయి 28:19).

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తకు ప్రకటించుడి'' అని చెప్పాడు (మార్కు 16:15).

మనష్యులందరూ నిత్య జీవాన్ని పొందాలని దేవుడు కోరుకుంటున్నాడు.

"కాగా వారితో ఇట్లనుము - నీ జీవముతోడు దుర్మార్గుడు మరణము నొందుట వలన నాకు సంతోషము లేదు. దుర్మార్గుడు తన దుర్మార్గత నుండి మరలి బ్రదుకుట వలన సంతోషము కలుగును'' (యెహెజ్కేలు 33:11)

12. సంఘ నాయకులందరూ, చిన్నబృందాలు. పరిచర్యా జట్లు యితర జట్టులు/బృందాలు వారు:

| | |
|---|---|
| **శిక్షణ** | **ఉపదేశం** |
| సిద్దపరచుట | సాధికారత |
| సహాయం చేయుట | స్థిరపరచుట |
| సంఖ్యను పెంపొందించుట | నిర్వహించుట |

వారు క్రీస్తు శరీరంలో (సంఘంలో) వారికి తగిన స్థానాన్ని పొంది దేవుడు జట్టుకిచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చునట్లు జట్టులో భాగస్వాములుగా తమ వంతు పనిని నెరవేర్చునట్లు ఇతరులు వారికి సహాయం చేయాలి.

**అయిదు విధాలైన పరిచర్య పాత్ర:**

''మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్దులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిశుద్ధ ధర్మము జరుగుటకును,

ఆయన కొందరిని అపొస్తలులగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులను గాను నియమించెను" (ఎఫెసి 4:11-13).

కాగా ప్రతిభాగం (క్రీస్తు శరీరం యొక్క ప్రేమలో) క్రీస్తు శరీరంలో మనవంతు పనిచేసే పాత్ర మనందరికీ వుంది. మనమందరం పెద్ద జట్టులా భాగమై వున్నాం. కనుక ఇతర వరాలతో కలిసి ఈ క్రీస్తు కొరకు జయించబడునట్లు ఇతరులకు సహాయం చేయాలి. సంఘనాయకులు తమ సంఘంలోని ప్రతి విశ్వాసి తమ జీవితాలపట్ల దేవుని ఉద్దేశాన్ని తెలుసుకొని దాన్ని అనుసరించునట్లు వారిని ప్రోత్సహించాలి. వివేకవంతము, ప్రయోజనకరమైన సంఘం తమ సంఘంలోని ప్రతి విశ్వాసి జీవితం పట్ల దేవునికి గల ఉద్దేశాన్ని తెలుసు కొని, దాన్ని అనుసరించు అవకాశాన్ని కలిగించాలి.

విశ్వాసులు ఆత్మవరాలను గుర్తించునట్లు ఆత్మవరాల వర్క్‌షాపులు సహాయం చేస్తాయి. చిన్నబృందాలు, సంబంధాలకు కలిగించే ఉపదేశాలు విశ్వాసులు తమ క్రైస్తవ జీవన విధానంలో నడుచునట్లు సిద్ధపరచి, వారి పరిచర్య, ఆత్మవరాలను ఉపయోగించునట్లు సహాయం చేస్తాయి.

"నా కుమారుడా, క్రీస్తుయేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము. నీవు అనేక సాక్షులయెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" (2 తిమోతి 2:1-2).

13. మన లక్ష్యాన్ని నెరవేర్చుటకు మన గత ఆటంకాలను అడ్డుకో తప్పిపోయిన వాటి వలన ఆగిపోయిన వాటిని ఒప్పుకొనుము :

ప్రతి సంఘము, వ్యక్తులు కూడా ఏదో ఒక సమయంలో, కొన్నిసార్లు తప్పిపోవడం, లేక నిరుత్సాహం చెందిన అనుభవం సహజం. మన సంఘం, లేక పరిచర్యా జట్టు, మన స్వంత జీవితానికి కూడ మనం ఎప్పుడూ యేసు మీద, ఆయన దర్శనం మీద మన నమ్మకం ఉంచాలి.

దేవునికి మన సంఘం మీద మన వ్యక్తిగత జీవితాల మీద ఉద్ధేశాలన్నింటినీ నెరవేర్చాలన్న ఉద్దేశం కలిగి ఉండాలి.

దేవుడు ప్రారంభించినది ఆయనే పూర్తిచేస్తాడు.

"... మీలో ఈ సత్క్రియను ఆరంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢి నమ్ముచున్నాము" (ఫిలిప్పీ 1:6)

మనం భంగపాటుల (చేయలేకపోయిన) అనుభవం పొందినప్పుడు మనమెప్పుడూ భంగపడము. అయితే మనం చేయలేకపోయామే అని దాన్ని విడిచిపెట్టినప్పుడు మాత్రమే మనం చేయలేకపోతాం. అపొస్తలుడైన పౌలులా మనం ఏకమనస్సు కలిగి వుండాలి.

**అపొస్తలుడైన పౌలు:**

1) తాను గతంలో చేయలేకపోయినవి తనను ఓడించడానికి ఒప్పుకోలేదు.

"సహోదరులారా, నేనిదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను. వెనుక వున్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచున్నాను" (ఫిలిప్పీ 3:13)

2) తన జీవితం పట్ల దేవుని ఉద్దేశం మీదనే లక్ష్యముంచాడు

"ఇదివరకే గెలిచితిననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుటలేదు గాని నేను దేని నిమిత్తము క్రీస్తుయేసుచేత పట్టుబడితినో దాని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను.

"క్రీస్తు యేసునందు దేవుని ఉన్నత పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యెద్దకే పరుగెత్తుచున్నాను" (ఫిలిప్పీ 3:12, 14)

3) తన పరుగు తుదముట్టించాలని, తనకు దేవుడిచ్చిన గమ్యాన్ని నెరవేర్చాలన్నదే పట్టుదలగా పెట్టుకొన్నాడు.

ఈ లోకంలో తన జీవిత చివరికాలంలో అపొస్తలుడైన పౌలు ఇలా అన్నాడు. "మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు తుదముట్టించితిని. విశ్వాసము కాపాడుకొంటిని.

"ఇక మీదట నా కొరకు జీవకిరీట ముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను ఆపేక్షించు వారికందరికిని అనుగ్రహించును" (2 తిమోతి 4:7-8).

**14. జట్టు సభ్యులు ఒకరితో నొకరు క్రమంగా సహవాసం (నాయకుల కూడికలు), వాడుక ప్రకారమైనవే గాక కలసి ఐక్యత పొందడానికి కూడికలు నిర్వహించాలి.**

సంఘనాయకులు, జట్టు సభ్యులు ఐక్యతను కొనసాగించడానికి, కేంద్రీకరించి వుండుటకు క్రమంగా కలుసుకుంటూ ఉండాలి. ఈ కూడికలు జట్టు సభ్యులు తమ విశ్వాసంలో, మరి ముఖ్యంగా కష్టసమయాలలో ఒకరినొకరు ప్రోత్సహించుకొనునట్లు చేస్తాయి. ఈ కూడికల్లో ప్రార్థన, ఆరాధన ముఖ్య భాగంగా వుండాలి.

నాయకులు, జట్టు సభ్యులు కావడం పరిచయస్తులుగా గాక స్నేహితులుగా వుండాలి. కలసి (సహవాస కాలక్షేప సమయం) అప్పుడప్పుడు గడిపితే పరిచర్యలోను, సంఘ నాయకత్వ జట్టులోను ఐక్యత బలపడ్డానికి సహాయపడతాయి. మనమెప్పుడూ సహజమైన ఆధ్యాత్మికతతోను మన ఆధ్మాత్మిక సహజమైనదిగా వుండేటట్టు ఉండాలి. మనం కలసి సహవాసంతో వున్నాం గానీ పట్టుదలల్లో లేము.

"కొందరు మానుకొనుచున్నట్లుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా అలాగు చేయుచూ ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రి 10:24-25).

**15. ఇదంతా మన హృదయాలను గురించే :**

మనం సంఘం, పరిచర్యా జట్టులు మనం స్వంత జీవితాలు సమాజం మీద చూపిన

ప్రభావం, లేక వేసిన ముద్ర ప్రాథమికంగా మన హృదయ స్థితిమీద ఆధారపడి వుంటుంది. మన జీవితాలు, సంఘాలు వేలాదిమంది మీద, ఇంకా యేసుక్రీస్తు కొరకు నగరాలనే జయించగల ప్రభావం చూపగల సమర్థవంతమైనవై ఉండాలి. ఆఫ్రికా ఖండంలో ఎక్కువ భాగం సువార్త ప్రభావానికి లోనగునట్లు దేవుడు రెన్ హార్డ్‌బోంకే గారిని ఉపయోగించుకొన్నాడు.

యెషయాలా మనం కూడా దేవుని పిలుపుకు సమాధానం చెప్పాలి.

"నేను ఎవరిని పంపెదను? మా నిమిత్తము ఎవరు పోవుదురు అని ప్రభువు సెలవియ్యగా'' (యెషయా 6:8)

"చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము'' అని హృదయపూర్వకంగా జవాబు చెప్పాడు యెషయా (యెషయా 6:8)

సరైన హృదయం కలిగి వుండడమంటే అర్థం :

**1) దేవుని ప్రేమించుట :**

"నీ పూర్ణ హృదయములోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను'' (ద్వితీ 6:5)

**2) ఆయనకు విధేయుడగుట**

"మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు. నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు. ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నామాట గైకొనును. అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వారి యొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపనివాడు నా మాటలు గైకొనడు...'' (యోహాను 14:15,21, 23, 211) బలులను అర్పించుటకంటె మాట వినుట శ్రేష్ఠము (1 సమూయేలు 1522).

**3) ఇతరులను ప్రేమించుట**

"మీరు ఒకనినొకరు ప్రేమింపవలెనని మీకు కొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించనట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు'' అని యేసు చెప్పాడు (యోహాను 13:34-35).

**4) ఇతరులకు సేవచేయుట**

"... అన్య జనులలో అధికారులని ఎంచబడిన వారి మీద ప్రభుత్వము చేయుదురు. వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురని మీరు తెలియును.

"మీలో ఎవడైనను ప్రముఖుడై యుండగోరిన యెడల, వాడు అందరికి దాసుడై యుండవలెను''

"మనష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను'' అని యేసు చెప్పాడు (మార్కు 10:42-45).

చివరిగా విశ్వాసులుగా మనకున్న పరిచర్యా దృక్పథమనే దృష్టిని మనం కోల్పోకూడదు. యేసుక్రీస్తులో మనకున్న నిరీక్షణా సందేశాన్ని మనం ఇతరులకు చెప్పాలి. (ఇతరులతో

పంచుకోవాలి). నరకాన్ని కొల్లగొట్టి పరలోకం జనసమర్థంగా వుండునట్లు మనం పనిచేయాలి.

**ఆంశం : 5 కొన్ని ఎన్నిక చేసిన బోధనలు**

**నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని కొన్ని విషయాలు**

**(బోధన సం. 6)**

**సేవచేయడానికి మనం పిలువబడ్డాం**

(మన జీవితాలు దేవుని విధానంలో లెక్కించబడునట్లు చేయుట) యేసు 'తలాంతులను గురించిన ఉపమానాన్ని' చెప్పాడు.

"పరలోక రాజ్యము ఒక మనుష్యుడు దేశాంతరమునకు ప్రయాణమై తన దాసులను పిలిచి తన ఆస్తిని వారికప్పగించునట్లుండును. అతడు ఒకనికి అయిదు తలాంతులను (తలాంతు సుమారు రూ.3,600లు). ఒకనికి రెండు, ఒకనికి ఒకటియు ఎవని సామర్థ్యము చొప్పున వారికిచ్చి, వెంటనే దేశాంతరము పోయెను'' (మత్తయి 25:14-15).

"అయితే ఒక తలాంతు తీసికొనినవాడు వెళ్ళి, భూమి త్రవ్వి తన యజమానుని సొమ్ము దాచిపెట్టెను'' (మత్తయి 25:18)

''బహుకాలమైన తరువాత ఆ దాసుల యజమానుడు వచ్చి వానియొద్ద లెక్కచూచుకొనెను'' (మత్తయి 25:20)

అప్పుడు అయిదు తలాంతులు తీసికొనినవాడు మరి అయిదు తలాంతులు తెచ్చి అయ్యా, నీవు నాకు రెండు తలాంతులప్పగించితివే అవియుగాక మరి అయిదు తలాంతులు సంపాదించితినని చెప్పెను (మత్తయి 25:22).

కొద్ది విషయాలలో నమ్మకంగా వున్నందుకు ఆ యజమాని ఆ యిద్దరిని అభినందించాడు. వారిని అనేకమైన వాటిపై అధికారులనుగా నియమించాడు. మీరిద్దరు మీ యజమాని సంతోషంలో పాలుపొందమని చెప్పాడు. (మత్తయి 25:21,23).

అయితే తన తలాంతులను పాతిపెట్టిన సేవకునితో (అతన్ని దుర్మార్గుడు, సోమరియైన సేవకుడని వివరించారు). అతనితో అతని యజమాని "ఆ తలాంతును వానియొద్ద నుండి తీసివేసి పది తలాంతులు గలవానికియ్యుండి. కలిగిన ప్రతివానికి ఇయ్యబడును. అతనికి సమృద్ధి కలుగును. లేనివాని యొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడును. మరియు పనికిమాలిన ఆ దాసుని వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి. అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు వుండుననెను'' (మత్తయి 25:28-30).

దేవుని సేవ చేయడం వలన మహా సంతోషం కలుగుతుంది. సమర్పణా సేవకు దేవుని రాజ్యంలో అతడు పొందే ప్రతిఫలాన్ని మరచిపోతే మహా పశ్చాత్తాపం, విచారాలు పొందవలసి వస్తుందన్న సత్యాన్ని యేసు ఈ ఉపమానంలో చెప్పాడు.

(ఒకనికున్న వరాలు, తలాంతులు దేవుని మహిమార్థం ఉపయోగించకుండా వాటిని పాతిపెట్టడం వలన పశ్చాత్తాపం, విచారం పొందవలసి వస్తుంది)

అపొస్తలుడైన యోహాను యిలా రాశాడు. " ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను. గనుక దీని వలన ప్రేమ ఎట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడా సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము''. (1 యోహాను 3:16)

"మరియు వాటి యందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తుయేసు నందు సృష్టించబడినవారమై ఆయన చేసిన పనియై యున్నాము'' అని అపొస్తలుడైన పౌలు రాశాడు (ఎఫెసి 2:10)

"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు. మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీ కనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించతిని. మీరు ఒకనినొకడు ప్రేమింపవలెనని ఈ సంగతులను మీకు ఆజ్ఞాపించుచున్నాను'' అని యేసు చెప్పాడు (యోహాను 15:16-17)

యేసే ఉదాహరణ (ఆయన తన శిష్యులతో యిలా చెప్పాడు)

మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను. మీలో ఎవడు ముఖ్యుడై వుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనష్యుకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను'' అని యేసు చెప్పాడు (మత్తయి 2026-28).

**మన జీవితాలు లెక్కించబడునట్లు ఎలా చేయగలం?**

(దాని వలన నిత్యాత్వానికి మన జీవితాలు సత్ఫలితాలను యివ్వాలి)

1) మనష్యుల ఎదుట మన వెలుగు ప్రకాశించునట్లు మనం చేయాలి.

''మీరు లోకమునకు వెలగైయున్నారు. కొండమీద నుండు పట్టణము మరుగైయుండనేరదు. మనుష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు. కాని అది ఇంటనుండు వారి కందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమరచునట్లు వారి ఎదుట మీ వెలుగ ప్రకాశించనియ్యుడి'' (మత్తయి 5:14-16).

2. **ఇతరులకు సేవచేయుట వలన (దేవుని ప్రేమతో)**

"సహోదరులారా, మీరు స్వతంత్రులుగా వుండుటకు పిలువబడిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక క్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవాడై యొకనికొకడు దాసులైయుండుడి'' (గలీ 5:13)

మనము ఒకసారి క్రైస్తవులమైనప్పుడు దేవుని ప్రేమ మన హృదయాలలో వుంటుంది.

"ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. (రోమా 5:5).

అపొస్తలుడైన పౌలు గలతీ సంఘం వారికి యిలా రాశాడు.

"మనము మేలు చేయుట యందు విసుగక యుందము, మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోతము'' (ఫిలిప్పీ 2:3).

3. **దేవుడు మనకనుగ్రహించిన వరాలను, సమర్థతలను ఉపయోగించుట**

(మనమందరం సాటిలేని వారం) అపొస్తలుడైన పౌలు యిలా రాశాడు "తన్ను తాను

ఎంచుకొనతగినదాని కంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాస ప్రమాణము ప్రకారము, తాను స్వస్థబుద్ధి గలవాడగుటకై తగిన రీతిగా తన్ను ఎంచుకొనవలెనని నాకు అనుగ్రహించబడిన కృపను బట్టి మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను. ఒక్కశరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నింటికిని ఒక్కటే పని ఎలాగుండదో అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి ఒకనికొకరు ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. మనకనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము. గనుక ప్రవచనవరమైతే విశ్వాసపరిమాణము చొప్పున ప్రవచింతము. పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువారైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగి యుండుము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను (రోమా 12:3-8).

**4. దేవుడు మనలను ఎక్కడ వుంచుతాడు?**

"అయితే దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడా శ్రమపడును. ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడా శ్రమపడును. ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితోకూడా సంతోషించును"

(1 కొరింథీ 12:18, 26)

"యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్ధిల్లుదురు. నాకు ఆశ్రయదుర్గమైన యెహోవా యదార్థవంతుడనియు ఆయన యందు ఏ చెడుతనము లేదనియు ప్రసిద్ధి చేయుటకై" (కీర్తన 93:13-14). ః

**5. ప్రజలను క్రీస్తు దగ్గరకు నడుపుటకు, ఇతరులను కట్టుటకు**

**ప్రజలను క్రీస్తు దగ్గరకు నడుపుట**

".... జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు" (సామెతలు 11:30)

అపొస్తలుడైన పౌలు కొలస్సీయులతో యిలా చెప్పాడు.

"ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన ఎదుట నిలువబెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము. అందు నిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధి కలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను" (కొలస్సీ 1:28-29). అపొస్తలుడైన పౌలు రోమా వారికి పత్రికలో యిలా రాశాడు. "ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? అందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించు వారి పాదములెంతో సుందరమైనవి" (రోమా 10:15)

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి,

మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది' (రోమా 1:16)

**మన సహోదరి సహోదరులకు ప్రభువులో కట్టుట**

"మీరు ఆత్మ సంబంధమైన వరముల విషయమై ఆసక్తి గలవారు గనుక సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగు నిమిత్తము అవి మీకు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి" (1 కొరింథి 14:12)

"మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను.

"పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులను గాను నియమించెను. అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనష్యుల మాయోపాయములచేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశములకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక, ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె" వుండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము.

" ఆయన శిరస్సయి యున్నాడు. ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతికీలు వలన కలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకుక్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది" (ఎఫెసి 4:11-16).

**మనమొక జట్టు**

"కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఒకని నొకరు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా అలాగు చేయుచు, ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్ప వలెనని ఆలోచింతము" (హెబ్రి 10:24-25)

**6. ఇతరుల కొరకు మన ప్రాణం పెట్టాలి**

"దేవుని చిత్తము చొప్పున జరిగించువాడే నా సహోదరుడును, సహోదరియు, తల్లియునని" యేసు చెప్పాడు (మార్కు 3:35).

"మనష్యకుమారుడు మహిమ పొందవలసిన గడియ వచ్చియున్నది. గోధుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును. ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనును" (యోహాను 12:23-25).

**7. దేవుని కొరకు మనం చేసిన ప్రయాస వ్యర్థం కాదని తెలుసుకొనుట**

"కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలని వారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి" (1 కొరింథి 15:58)

"ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడింపవలెను. అప్పుడు నేను ఎక్కడ వుందునో అక్కడ నా సేవకుడును వుండును. ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును" (యోహాను 12:26)

శోధనలు, ప్రక్కకు లాగు మార్గాలతో నిండియున్న ఈ లోకంలో యేసును, ఇతరులను సేవించాలన్న మన ఆసక్తిని ఎలా కాపాడుకోగలం?

1) యేసుకోసం జీవించాలని అనుదినం చేసుకోవలసిన నిర్ణయం.

2) మనంతట మనమే ప్రభువునందు ఆనందించాలి (నిజమైన ఆరాధకుడు)

3) పైనున్నవాటియందే మన మనస్సులను మనం లగ్నం చేయాలి (మన దృష్టి యేసుపై వుంచి)

4) ఈ లోక విషయాలకు ఆకారం లేకుండా మన కళ్ళను, చెవులను మనం కాపాడుకోవాలి.

5) మేలుకరమైన జ్ఞానాభివృద్ధి కలిగించే వాటినిగూర్చి ధ్యానం చేయాలి.

6) మన జీవితాలపట్ల దేవుని ఉద్దేశాన్ని అనుసరిస్తామని మనలను మనం సమర్పించుకోవాలి.

7) మనం విధేయత, పశ్చాత్తాప హృదయం కలిగి ఉండాలి.

8) మనమెప్పుడు ఇతరులపట్ల ప్రేమకలిగి ఉండాలి.

"మెట్టుకు సహోదరులారా, ఏ యోగ్యతయైనను, మెప్పైనను వుండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి శూర్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి ఖ్యాతి గలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి" (ఫిలిప్పి 4:8)

"యెహోవాను బట్టి సంతోషించుము. ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును" (కీర్తన 37:4)

"నీ పనుల భారము యెహోవా మీద నుంచుము. అప్పుడు నీ ఉద్దేశములు సఫలమగును" (సామెతలు 16:3)

"కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా వున్నారు" (మత్తయి 9:37).

**నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని కొన్ని అంశాలు**
**(బోధన నం.8) పరిచర్యా పుస్తకం (బోధన నం.9) కలిసి**
**రాజ్యాధికారం (పరిశుద్ధాత్మకు పొందుట)**

- క్రైస్తవులమైనప్పుడు మనం యేసుక్రీస్తుతో సహవాసులమైనాము.

"ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము - అబ్బా తండ్రి అని మొర్రపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము. క్రీస్తుతో

కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల క్రీస్తులోనే వారసులము'' (రోమా 8:15-17).

- విశ్వాసులుగా ఈ లోకములో యేసుక్రీస్తుతోబాటు పరిపాలించుటకు మనం పిలువపడ్డాము.

"ఆ పెద్దలు - నీవు గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను దేవుని కొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురుని క్రొత్తపాట పాడుదురు'' (ప్రకటన 5:9-10).

ఒక రాజయోగ్యమైన యాజకత్వంతో పరిశుద్ధులు (విశ్వాసులందరు) ఇప్పుడు క్రీస్తుతో కూడ భూమిమీద తమ ఆరాధన, ప్రార్ధనలు, వారి మాటలు, క్రియాశీలకమైన సాక్ష్యాలతో పరిపాలన చేస్తారు.

- క్రైస్తవులుగా మనం ఈ లోకంలో క్రీస్తు రాయబారులం.

క్రైస్తవులుగా మనం దేవుని శక్తితో, అధికారంతో జీవించాలి. జెరుబ్బాబెలుకు దేవుని వాక్యం ప్రత్యక్షమై "శక్తిచేతనైనను, బలముచేతనైనను కాక నా ఆత్మచేతనే యిది జరుగును. సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను'' (జెకర్యా 4:6).

మొదటి సంఘం దేవుని శక్తితో ముందుకు సాగింది. (పేతురు నీడ కూడా ప్రజలను స్వస్థపరచింది. అతని ద్వారా పనిచేసిన దేవుని శక్తి అంత గొప్పది).

"ప్రజలు వారిని ఘనపరచుచుండిరి. పురుషులను, స్త్రీలును అనేకులు మరి ఎక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి. అందుచేత పేతురు వచ్చుచుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి, వారిలో ఎవనిమీదనైనను అతని నీడయైనను పడవలెనని మంచముల మీదను, పరుపుల మీదను వారిని వుంచిరి. మరియు యెరుషలేము చుట్టు నుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మలచేత పీడింపబడిన వారిని మోసికొని కూడి వచ్చిరి. వారందరు స్వస్థత పొందిరి''(అపొ 5:14-16).

క్రైస్తవులు పరిశుద్ధాత్మ శక్తితో పనిచేయడాన్ని గూర్చి యేసు కూడా నొక్కి వక్కాణించాడు.

1) యేసు తానుగా విశ్వాసులకు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చాడు. బాప్తిస్మమిచ్చు యోహాను కూడా నీటితో బాప్తిస్మమిస్తూ యేసు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిస్తాడని చెప్పాడు.

"యోహాను - నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను. అయితే నాకంటె శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు. ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను పాత్రుడను కాను. ఆయన పరిశుద్ధాత్మలోను, అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును'' అని చెప్పాడు. (లూకా 3:16).

యేసు పరలోకమునకు ఆరోహణము కాకముందు తన శిష్యులతో యిలా చెప్పాడు. అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, కొందరును సమరయ దేశములయందుండుటను, భూదిగంతముల

వరకును నాకు సాక్షులై యుందురు'' (అపొ 1:8).

ఈ శక్తిని పెంతెకొస్తు రోజున పొందారు.

"పెంతెకొస్తు పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి ఒక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న ఇల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కరి మీద వ్రాలగ అందరు పరిశుద్ధత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి'' (అపొ 2:1-4).

**పరిశుద్ధాత్మను పొందిన ఈ అనుభవం శిష్యుల జీవితాలను మార్చివేసింది.**

వారు పూర్తి గుణదోషాలున్న శిష్యబృందం, యేసును బంధించడంతో పారిపోయినవారు. పరిశుద్ధాత్మను పొందిన తర్వాత ఆ ప్రవర్తన నుండి మార్పు చెంది శిష్యబృందంగా సువార్తతో ప్రపంచాన్నే తలక్రిందులు చేశారు.

**ఎఫెసులోనున్న క్రైస్తవుల కొరకు అపొస్తలుడైన పౌలు యిలా ప్రార్థన చేశాడు**

"జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకు తగిన శక్తి గలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను'' (ఎఫెసి 8:19)

**రాజ్యశక్తికి సంబంధించిన అనేక అంశాలను గూర్చి పరిశీలిద్దాం.**

**1. దేవుని వాక్యం:**

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా వుండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది'' (హెబ్రి 4:12)

- దేవుని వాక్యము వ్యర్థంగా తిరిగిరాదు

"... అలాగే నా నోట నుండి వచ్చు వచనమును వుండును. నిష్ఫలముగా నా యొద్దయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును'' (యోషయా 55:10-11).

- బోధించిన వాక్యంలో శక్తి ఉన్నది.

"కాగా వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును'' అని అపొస్తలుడైన పౌలు రాశాడు.

ఆయన ఇంకా "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఎలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది'' అని కూడా రాశాడు (రోమా 1:16).

"ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాప్తించెను'' (అపొ 19:20)

- దేవుని వాక్యములో నిలిచి వుంటే అది ప్రజలను స్వతంత్రులుగా చేస్తుంది.

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో - మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయునని చెప్పెను'' (యోహాను 8:31-31)

- దేవుని వాక్యానికి అవిధేయులవడమంటే దేవుని శక్తి మన జీవితాల్లో పూర్తిగా పనిచేయడాన్ని ఆటంకపరచడమే.

2) దేవుని శక్తి మననుండే ప్రవహిస్తుంది (మనం ఒక నీటి పంపువంటి వారం, మనం బోధించడం మొదలుపెట్టినప్పుడు పంపు తెరచుకొని దేవుని శక్తి మననుండి ప్రవహిస్తుంది.

"మా వలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు, మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది" (2 కొరింథి 3:5).

"నన్ను బలపరచువానియందు నేను సమస్తమును చేయగలను' అని అన్నాడు పౌలు (ఫిలిప్పీ 4:13)

మనం చేయడానికి దేవుడు మనకిచ్చే ప్రతిపనిని ఆయన అభిషేకించి, సాధికారతను అనుగ్రహిస్తాడు. కొరింథి సంఘంలోని వారికి అపొస్తలుడైన పౌలు యిలా చెప్పాడు.

"మరియు బలహీనతతోను, భయముతోను, ఎంతో వణుకుతోను మీ యొద్దనుంటిని. మీ విశ్వాసము మనష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని నేను మాటలాడినను, సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు, దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగించితిని" (1 కొరింథి 2:3-5).

**3. మన బలహీనతలో దేవుని శక్తి పరిపూర్ణము చేయబడినది**

"అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు" (2 కొరింథి 4:7)

ప్రభువైన యేసు అపొస్తలుడైన పౌలుతో యిలా చెప్పాడు : "నా కృప నీకు చాలును. బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది" (2 కొరింథి 12:9)

**4. సువార్త సందేశంలో శక్తి ఉన్నది**

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది" (రోమా 1:16)

"సిలువను గూర్చిన వార్త నశించుచున్నవారికి వెర్రితనము కాని రక్షింప బడుచున్న మనకు దేవుని శక్తి" (1 కొరింథి 1:18)

**ఏమైనప్పటికి పరిశుద్ధాత్మ శక్తిలో సువార్తను ప్రకటించాలి :**

"... మా సువార్త మాటతో మాత్రము గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మీకు తెలియును" (1 థెస్స 1:5).

**కొరింథి సంఘంతో**

"నేను, యేసుక్రీస్తును అనగా, సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరి దేవుని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని, మరియు బలహీనతతోను, భయముతోను ఎంతో వణుకుతోను మీ యొద్దనుంటిని. మీ విశ్వాసము, మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసుకొని యుండవలెనని నేను మాటలాడినను సువార్త ప్రకటించిన జ్ఞానయుక్తమైన తియ్యని మాటలనుపయోగించక పరిశుద్ధాత్మయు, దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే

వినియోగించితిని'' (1 కొరింథీ 2:2-5).

సువార్తికుడైన ఫిలిప్పు సమరయలో బోధించినప్పుడు జనసమూహములు క్రైస్తవులయ్యాయి.

దేవుని వాక్యమునుసరించి స్వస్థతలు, విడుదలలు కలిగాయి. ఆ పట్టణంలో గొప్ప ఆనందం కలిగింది.

“కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి. అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించు చుండెను. జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచకక్రియలను చూచించినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా అనేకులను పట్టిన పవిత్రాత్మలు పెద్దకేకలు వేసి వారిని వదలిపోయెను. పక్షవాయువు గలవారును, కుంటివారును, అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను'' (అపొ 8:4-8).

**5. స్తుతి, ఆరాధన శక్తి ఉన్నది**

పౌలు, స్త్రీలను బాగా దెబ్బలు కొట్టి చెరసాలలో వేసినప్పుడు వారు ప్రార్థన చేయడం, కీర్తనలు పాడడం మొదలుపెట్టారు.

“అయితే మధ్యరాత్రివేళ పౌలును, సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. ఖైదీలు వినుచుండిరి. అప్పుడు అకస్మాత్తుగా మహా భూకంపము కలిగెను. చెరసాల పునాదులు అదిరెను. వెంటనే తలుపులన్నియు తెరచుకొనెను. అందరి బంధకములు వూడెను'' (అపొ 16:25-26).

చెరసాలాధికారి, అతని కుటుంబ సభ్యులందరూ రక్షణ పొందిరి.

**6. విశ్వాసులు రాజ్యశక్తితో పనిచేయడానికి యేసువారికి సాధికారతను, అధికారాన్ని ఇచ్చాడు.**

“నమ్మిన వారి వలన ఈ సూచనక్రియలు కనబడును. ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్తభాషలు మాటలాడుదురు. పాములను ఎత్తి పట్టుకొందురు. మరణకరమైనదేది త్రాగినను అదివారికి హాని చేయదు. రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత పొందుదురని'' యేసు చెప్పాడు (మార్కు 16:17-18)

మనము ఎడతెగక ఆయనలో వుండాలి.

(యేసే ఎప్పుడూ మన ప్రథమ ప్రేమగా వుండాలి) (యోహాను 15:4-5)

యేసు నామములో శక్తి ఉన్నది (అది అన్ని నామములకంటె పైనున్న నామము)

“నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును. ఏవనగా, నా నామమున దయ్యములు వెళ్ళగొట్టుదురు. క్రొత్తభాషలు మాటలాడుదురు'' (మార్కు 16:17) యేసు శిష్యులతో ఇంకా యిలా చెప్పాడు. “నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను. కనుక నేను చేయు క్రియలు, నా యందు విశ్వాసముంచు వాడును చేయును. వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును'' అని కూడా యేసు వారితో చెప్పాడు (యోహాను 14:12-14).

యేసు రక్తంలో శక్తి ఉంది. యేసుక్రీస్తు రక్తం మన ఆస్తుల మీద, మన జీవితాల మీద, మన ఆర్థిక వనరుల మీద ఉండాలని మనం అడగాలి. గొర్రెపిల్ల పవిత్ర రక్తములో శక్తి, అధికారం, అద్భుతం చేసే శక్తి వున్నాయి. మనలను ఆటంకపరచాలని, మనతో యుద్ధం చేయాలని ప్రయత్నించే చీకటి శక్తులను యేసుక్రీస్తు రక్తం ఎదిరిస్తుంది. యేసు రక్తంలో జీవం వుంది.

'దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము. అనగా మన అపరాధములకు క్షమాపణ కలిగియున్నది'' (ఎఫెసి 1:7).

తాము పరిశుద్ధాత్మతో నింపబడేవరకు మొదటి శిష్యులు యెరుషలేములోనే వున్నారు. పరిశుద్ధాత్మను పొందిన తర్వాత వారు సువార్తను బోధించినప్పుడు వారు శక్తితో పనిచేయడం మొదలుపెట్టారు

విశ్వాసులుగా మనం పరిశుద్ధాత్మ శక్తిలో జీవించడం, పరిచర్య చేయడం ఎంతో ముఖ్యం. మన ఎడతెగక ఆయన శక్తితో నింపబడుతూ ఉండాలి.

ఈ లోకంలో యేసు చేసిన పరిచర్యలో ఆయన కూడా పరిశుద్ధాత్మ మీద ఆధారపడ్డాడు. లూకా సువార్తలో మనం యిలా చదువుతాం. "అప్పుడు యేసు, ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్ళెను. ఆయనను గూర్చిన సమాచారము ఆ ప్రదేశమందంతటా వ్యాపించెను. ఆయన అందరిచేత ఘనతనొంది, వారి సమాజ మందిరములో బోధించుచు వచ్చెను'' (లూకా 4:14-15)

**అపొస్తలుల గ్రంథంలో యిలా చదువుతాం** : "ఆదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను, శక్తితోను, అభిషేకించెననునదియే, దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను'' (అపొ 10:38)

**పరిశుద్ధాత్మను ఎలా పొందగలం**

బాప్తిస్మమిచ్చు గొప్పవాడు (యేసుక్రీస్తు) రావలసి వుందని, బాప్తిస్మమిచ్చు యోహాను యొర్దాను నదిలో ప్రజలకు బాప్తిస్మమిస్తున్నప్పుడు చెప్పాడు.

"మారుమనస్సు నిమిత్తము నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను. అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటె శక్తిమంతుడు. ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను. ఆయన పరిశుద్ధాత్మలోను, అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును'' అని చెప్పాడు (మత్తయి 3:11)

మొదటి శిష్యులు తమ తిరిగి పుట్టిన అనుభవాన్ని పునరుత్థాన ఆదివారంనాడు వారు యేసు వలన నియమించబడినప్పుడు అనుభవించాడు.

నూతన నిబంధన రక్షణ పొందడానికి రెండు సంగతులు అవసరం:

"యేసుప్రభువుని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9)

పునరుత్థాన ఆదివారానికి ముందే యేసు తమ ప్రభువని అపొస్తలులు ఒప్పుకున్నారు.

(మార్కు 8:29, యోహాను 6:67-79) అయితే ఇప్పుడు, దేవుడాయన్ను మృతులలో నుండి లేపాడని మొదటిసారి వారు నమ్మారు. అలా వారి రక్షణ కార్యం పూర్తి అయింది. వారి నూతన జన్మమప్పుడు వారనుభవించినది అదే. యేసు వారిలో పరిశుద్దాత్మను వూదాడు. వారికి పూర్తిగా నూతనమైన, పాపంమీద, సాతాను మీద, మరణం మీద, సమాధిమీద, విజయాన్నిచ్చే నిత్యజీవాన్ని వారికిచ్చాడు.

అపొస్తలులు పరిశుద్దాత్మను పొంది, నూతన జన్మను అనుభవించారు.

పునరుత్థాన ఆదివారం యేసు తన శిష్యులకు ప్రత్యక్షమై "మీకు సమాధానము కలుగును గాక. తండ్రి నన్ను పంపిన ప్రకారము నేను మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను. ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి" అని చెప్పాడు (యోహాను 20:21-22).

అద్భుతమైన ఈ అనుభవం తర్వాత, వారి పరిశుద్ధాత్మ అనుభవం యింకా అసంపూర్ణమైనదని యేసు అపొస్తలులకు స్పష్టంగా చెప్పాడు.

"ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదకి పంపుచున్నాను. మీరు పై నుండి శక్తి పొందువరకు పట్టణములోనిలిచియుండుడని వారితో చెప్పెను" (లూకా 24:49)

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదకి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు. గనుక మీరు... నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అపొ 1:8)

పరిశుద్ధాత్మ సంపూర్ణత వాగ్దానం విశ్వాసులందరికీ అన్వయిస్తుంది.

గుడారాల (పర్ణశాలల) పండుగను, యజకులు ఆనందంగా జరుపుకునే ఉత్సవం. (ఇది నిర్గమకాండం 17లో బండనుండి నీళ్ళను సరఫరా చేసే దానికి చిహ్నం) ఆ రోజు యాజకులు సిలోయమను కోనేటి బంగారు పాత్రలో నీరు దేవాలయానికి తీసుకొని వస్తారు.

"ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి - ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులో నుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను" (యోహాను 7:37-38).

యేసు వలన సంతృప్తి చెందినవారు ఇతరుల అలసట తీర్చుమార్గాలుగా ఉంటారు. యెహాను 4:14లోని నీటిపూట వలన నూతన జన్మను సూచిస్తుండగా, యోహాను 7:38లోని జీవజలన నదులు పరిశుద్ధాత్మ బాప్తిస్మంలో నిండి పొర్లుచున్న జీవితానికి ప్రతీకలు.

**ఆత్మవాగ్దానము**

"తన యందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు. గనుక ఆత్మ ఇంకను అనుగ్రహించబడి యుండలేదు (యోహాను 7:39).

పునరుత్థాన ఆదివారం నాడు అపొస్తలులు పరిశుద్దాత్మను పొంది నూతన జన్మ అనుభవాన్ని అనుభవించారు.

"పరిశుద్దాత్మను పొందుట" అన్నదానికి పెంతెకోస్తు ఆదివారం నుండి మాత్రమే

పరిశుద్ధాత్మలో బాప్తిస్మ అనుభవం అన్నదానికి'' అర్థం.

"ఆయన వారికి కలుసుకొని ఈలాగు ఆజ్ఞాపించెను - మీరు యెరుషలేము నుండి వెళ్ళక, నా వలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి. యోహాను నీళ్ళతో బాప్తిస్మము పొందెదరనెను'' (అపొ 1:4-5).

**ఇది పెంతెకొస్తు ఆదివారం జరిగింది**

"అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి'' (అపొ 2:4)

పరిశుద్ధాత్మలో బాప్తిస్మం విశ్వాసికి ప్రభుకు సాక్షిగా వుండు సాధికారతనిచ్చి పరిశుద్ధాత్మతో వారి అనుభవాన్ని పూర్తిచేస్తుంది.

అపొస్తులుల కార్యముగ గ్రంథం అధ్యయనం తిరిగి పుట్టుట అనే అను దానికి, పరిశుద్ధాత్మను పొందటం అన్నదానికి మధ్యగల భేదాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది.

యేసును గూర్చి సమరయలో బోధించినప్పుడు

1. **పట్టణంలోని జనసమూహాలు తిరిగి జన్మించాడు**

"అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకు వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా'' (అపొ 8:5-6).

2. **అప్పుడు నీటి బాప్తిస్మమిచ్చారు**

"అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసుక్రీస్తునామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులను, స్త్రీలును బాప్తిస్మము పొందిరి'' (అపొ 12:8)

3. **చివరికి పరిశుద్ధాత్మలో బాప్తిస్మాన్ని పొందారు (పరిశుద్ధాత్మను పొందారు)**

"సమరయ వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరుషలేములోని అపొస్తలులు విని, పేతురును, యోహానును వారి యొద్దకు పంపిరి. వీరు వచ్చివారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారి కొరకు ప్రార్థన చేసిరి. అంతకుముందు వారిలో ఎవరిమీద ఆయన దిగియుండలేదు. వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొంది యుండిరి. అప్పుడు పేతురును, యోహానును వారి మీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి'' (అపొ 8:1-17).

విశ్వాసి పరిశుద్ధాత్మ వరాన్ని పొందాలంటే ప్రత్యేకమైన పరిశుద్ధాత్మ కోసం వారు పరలోకతండ్రిని అడగాలి.

"పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను'' (లూకా 11:13)

రక్షణ వరంలాగే పరిశుద్ధాత్మను - క్రియల వలన గాక విశ్వాసము ద్వారా - కృప వల్లనే పొందాలి.

"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన కలిగినది

కాదు. దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు. గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు'' (ఎఫెసీ 2:8-9)

విశ్వాసి కేవలం విశ్వాసం వలన మాత్రమే పరిశుద్ధాత్మ వరాన్ని పొందుతాడు.

"ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించును'' (గలతీ 3:14) విశ్వాసము విధేయతకు ఎప్పుడూ ప్రత్యామ్నాయం (బదులు) కాదు. నిజమైన విశ్వాసం ఎప్పుడూ విధేయతతో తెలియబడుతుంది.

యూదులు మహాసభలో పేతురు నిజమైన విశ్వాసం యొక్క విధేయతా ధృక్పదాన్ని గూర్చిన తన వాదాన్ని స్పష్టంగా తెలియజేశాడు.

"మేమును, దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని'' చెప్పిరి (అపో 5:32)

పరిశుద్ధాత్మను పొందుటకు విధేయతకు, విశ్వాసానికి సంబంధించిన ఆరు ఆత్మకార్యాలు :

**1,2 మారుమనస్సు పొంది, బాప్తిస్మాన్ని పొందుట**

మొదటి రెండంశాలు అపొస్తలుడైన పేతురు చెప్పాడు. అవి, నిజమైన మారుమనస్సు, విశ్వాసి అయిన తర్వాత నీటి బాప్తిస్మాన్ని పొందుట.

"పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు'' (అపో 2:38)

**3. ఆత్మ సంపూర్ణత కొరకు ఆకలిదప్పులు కలిగి యుండుట.**

"…. ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనములు చెప్పినట్లు వాని కడుపులోనుండి జీవజలములు పారును'' అని యేసు చెప్పాడు (యోహాను 7:37-38).

**4. పరిశుద్ధాత్మ వరం కొరకు మన పరలోక తండ్రిని అడుగుట**

'పరలోకమందున్న మీ తండ్రి తనను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను'' '(లూకా 11:13).

**5. మనం తప్పక పరిశుద్ధాత్మను పొందాలి (తాగాలి)**

"ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను'' (యోహాను 7:37)

"త్రాగుట'' అన్నది పొందుట అన్నదానికి ప్రతీక. పరిశుద్ధాత్మ లోపల నింపబడుట అనేది, నోరు మూసుకొని ఎవరూ నీరు తాగలేనట్టే ప్రత్యక్ష పరోక్ష స్వభావం వలన పొందలేము. దీన్ని గురించి దేవుడు యిలా అన్నాడు. "నీ నోరు బాగుగా తెరువుము నేను దాని నింపెదను'' (కీర్తన 81:10). దేవుడు మూసిన నోరును నింపలేడు గదా! సంపూర్ణ ఆత్మను పొందడానికి మనం మన నోరు తెరవాలి.

**6. మనంతట మనమే దేవునికి "లొంగిపోవాలి"**

క్రైస్తవులు రెండు విధాలుగా దేవునికి లొంగిపోవాలని అపొస్తలుడైన పౌలు

చెబుతున్నాడు.

"మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగించకుడి, అయితే మృతులలో నుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి" (రోమా 6:13)

మొదటిగా మనంతట మనం లోబరచవలసినవి "మన ఉద్దేశాన్ని, మన వ్యక్తిత్వాన్ని దేవునికి లోబరచాలి.

రెండోది, మన శరీర అవయవాలను లోబరచాలి

మన శరీర అవయవాలను లోబరబడంలో, దేవుడు మనలనేమడుగుచున్నాడని ఆలోచించనవసరం లేదు. మనమేవిధంగాను వెనుకాడక దేవుడు ఆయన చిత్తం చొప్పున, ఉద్దేశం ప్రకారం వాడుకొనునట్లు, దేవుడేం చేస్తున్నాడు అని అనుకొనక, ఏం చేస్తాడు అని అడక్కుండా మన అవయవాలన్నింటినీ ఆయనకు లోబరచాలి. ఏ మానవుడు సాధుచేయలేని నాలుకను ఆయన తన పూర్తి ఆధీనంలో వుంచుకోగలడు. అలా ఆత్మకు మన నాలుకను లోబరచడం అంటే మన అవయవాలన్నింటినీ లోబరచినట్లు, అలా లోబరచినప్పుడు మనం పరిశుద్ధాత్మ వరాన్ని పొందగలం. కొందరు విశ్వాసులు పరిశుద్ధాత్మ వరాన్ని పొందినప్పుడు పై చెప్పుకొన్న విధేయత, విశ్వాసమనే ఆరు అంశాలను ఎల్లప్పుడు నెరవేర్చరు. అయితే పరిశుద్ధాత్మలో బాప్తిస్మాన్ని కోరుకునే వారికి ఇవి బోధించాల్సిన ముఖ్యాంశాలు.

**అంశం : 6 కొన్ని ఎన్నిక చేసిన బోధనలు**

**పరిచర్యా శిక్షణ పుస్తకం (బోధన నం.11)**

**కృపా సువార్త**

**నిత్య జీవితం ఒక ఉచిత వరం**

దేవుని కృపావరములు మన ప్రభువైన యేసుక్రీస్తునందు నిత్యజీవము (రోమా 6:23)

మీరు విశ్వాసము ద్వారా కృపాచేతనే రక్షించబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు (ఎఫెసి 2:8 -9)

ఎందుకనగా నిత్యజీవము మనం సంపాదించుకొనే వరము కాదు. దానికి మనం అర్హులం కాదు.

వ్యక్తిగతమైన ఏ ప్రయత్నం వలనగాని, మంచి పనిచేయుట వలన గాని, లేక మత నిష్ట కలిగి వుండడం వలన గాని మనం నిత్య జీవాన్ని సంపాదించలేము.

అది దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు. కనుక ఎవడును అతిశయపడవీలులేదు (ఎఫెసి 2:8-9).

మనలో ప్రతి ఒక్కరికి దేవుడు పరలోకం వరంగా ఒక స్థానం యివ్వకపోతే, ఎవరు అక్కడికి వెళ్ళలేరు, ఎందుకంటే ప్రతి ఒక్కరూ పాపం చేసినవారే.

.....అందరును పాపంచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23).

"నీతిమంతుడు, లేడు, ఒక్కడును లేడు" రోమా 3:10)

మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి. మా నీతి క్రియలన్నియు మురికిగుడ్డవలె నాయెను (యెషయా 64:6

హృదయము అన్నింటికంటే మోసకరమైనది. అది ఘోరమైన వ్యాధి కలది (యిర్మియా 17:9)

మనమందిరము గొర్రలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడు తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మన యందరి దోషమును అతని మీద మోపెను (యెషయా 53:6) పాపమంటే ఏమిటో మనకందరికి మన స్వంత ప్రమాణాలున్నాయి. కాని అది పరలోక సంబంధంతో చూచినప్పుడు దేవుని ప్రమాణమే తగినది. దేవునికి హత్య, వ్యభిచారం ఎంత పాపమో ద్వేషించడం, సుఖభోగాన్నాశించడం (అత్యాశపడ్డం) కూడా అంతే పాపమైనవి. ఎందుకంటే ఈ రెండు స్వార్థన్ని కోరుకుంటాయి, దేవుని నామాన్ని అశ్రద్ధ చేస్యాయి.

మన పూర్ణహృదయంతోను, పూర్ణాత్మతోను, పూర్ణ మనస్సుతోను, పూర్ణ బలంతోను, దేవుని ప్రేమించాలి. మనవలె యితరులను ప్రేమించాలి అన్నది దేవుడిచ్చిన ఆజ్ఞలు. ప్రతిసారి యిలా ప్రేమింపలేకపోతున్నాం, పాపం చేస్తున్నాం. అందుకని అందరు పాపంచేసి దేవుడనుగ్రహించిన మహిమను పొందలేకపోవుచున్నారు అని బైబిలు చెబుతోంది (రోమా 3:23).

**మనలను మనం రక్షించుకోవడానికి మనమేమి చేయలేము**

మనలను మనం రక్షించుకోవడానికి కారణం మనమందరం గురితప్పిపోయి దేవుని పరిపూర్ణ ప్రమాణాన్ని నెరవేర్చలేకపోవుచున్నాం.

మీ పరలోక తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా వుండెదరు (మత్తయి 5:48)

మనమెంత మంచిగా వున్నా ఏ పాపమైన అదెంత చిన్నదని అనిపించినా చిన్నదిగా కనిపించినా అది దేవుడుకోరే పరిపూర్ణతను చెడగొడుతుంది.

ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకోనియు, ఒక ఆజ్ఞా విషయంలో తప్పిపోయిన యెడల అజ్ఞాలన్నిటి విషయంలో అపరాధియగును (యాకోబు 2:10)

కొందరు ఇతరులకంటేమంచివాగా వున్నా మంచిగా ఉన్నంత మాత్రన చాలదు ఇది ఇద్దరు వ్యక్తులు ఒక లోతైన గుంటను ఇవతల నుండి అవతలికి దూకాలని ప్రత్నించినట్లుంటుంది. ఒక వ్యక్కి, అ గుంట దాటడానికి ఇంకా రెండడుగులు దూకలేకపోయాడనుకొంటే, అతడంతకు ముందువాడు సగందూరమే దూకగలిగినవాని కంటే ఎక్కువేం దూకలేకపోయినట్టే గదా !

మనమందరం పాపం చేసినవారమే గనుక మనస్సులో ఎవరు మనంతట మనలను రక్షించుకోలేరు. పరలోకంలోని ప్రవేశించగల మంచివారు ఎవరూ మనలో లేరు. అయినా దేవుడు యేసుక్రీస్తులో మనకు నిత్యజీవనాన్ని ఉచితంగా యిస్తాడు.

**దేవుడెవరికైన నిత్యజీవమనే వరాన్ని ఎందుకిస్తాడు?**

ఎందుకంటే, దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, ఆయన దయగలవాడు. ఆయన మనలను శిక్షించాలనుకవడం లేదు.

యెహోవా దయాదాక్షిణ్యములు గలవాడు. ఆయన దీర్ఘశాంతుడు, కృపాతిశయము గలవాడు. యెహోవా అందరికి ఉపకారి. ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నావి (కీర్తన 100:5).

మీ దేవుడైన యెహోవా కరుణ వాత్సల్యములు గలవాడును, శాంతిమూర్తియు అత్యంత కృపగలవాడునైయుండి, తాను చేయునుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములు గాక మీ హృదయములను చింపుకొని ఆయన తట్టు తిరుగుడి (యోవేలు 2:13).

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16)

"ఏలయనగా, మనమింక బలహీనులమై యుండగా క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు మంచివాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మన యెడల ప్రేమను వెల్లడిపరుచుచున్నాడు. ఏలయనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను (రోమా 5:6-8)

**"వాస్తవంగా దేవుడుప్రేమాస్వరూపి" అని బైబిలు వివరిస్తోంది**

**(1 యోహాను 4:8).**

దేవుడు పరిపూర్ణ న్యాయవంతుడు గనుక ఆయన పాపాన్ని కూడా శిక్షించగలడు దేవుని ప్రేమ ఆయన న్యాయాన్ని తూలనాడదు.

"మన దేవుని మహాత్మ్యమును కొనియాడుడి. ఆయన ఆశ్ర దుర్గముగా నున్నాడు. ఆయన కార్యము సంపూర్ణము. ఆయన చర్యలన్నియము న్యాయములు ఆయన నిర్దోషియై నమ్మకొనదగిన దేవుడు. ఆయన నీతిపరుడు, యదార్థవంతుడు" (ద్వితీ 32;3-4)

"నేను దుష్టుని నిర్దోషిగా ఎంచను" (నిర్గ 23:7)

"లోకుల చెడతనమునుబట్టియు, దుష్టుల దోషమునుబట్టియు నేను వారిని శిక్షింపబోవుచున్నాను. అహంకారుల అతిశయమును మాన్పించెదను బలాత్కారుల గర్వమును అణచివేసెదను" (యెషయా 13:11) మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపడెను . ఆతరువాత తీర్పు జరుగును (హెబ్రీ 9:27).

తన ప్రేమ వలన దేవుడు మన పాపాన్ని పట్టించకొనకపోతే ఆయనేమాత్రము న్యావంతుడు కాడు. ఆయన చట్టం పరిపూర్ణమైనది. ఆయన తీర్పు చెప్పడం జరిగిపోయింది. "పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమా 6:23)

**అయినప్పటికి దేవుడు తన ప్రేమను, న్యాయాన్ని యేసుక్రీస్తు అనే వ్యక్తిలో ఒకటిగా తీసుకొని వచ్చాడు**

యేసు దేవుడు అని బైబిలు స్పష్టం చేసింది. యేసు పరిపూర్ణంగా దేవుడు, అయిన ఆయన పరిపూర్ణ మానవుడు కూడా "ఆదియందు వాక్యముండెను, వాక్యం దేవుని యొద్ద వుండెను. వాక్యము దేవుడై యుండెను.... ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా

మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమలె మనము ఆయన మహిమను కనుగొంటిమి (యోహాను1:1,14).

"ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు - అనగా దేవుడు మనకు తోడై అని అర్థం" (మత్తయి 1:23)

మన పాపాలకు మూల్యం చెల్లించడానికి, దేవుని నీతిని నెరవేర్చడానికి యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడు

యేసుక్రీస్తు లేకుంటే మన పాపాల నిమిత్తం మనలో ప్రతి ఒక్కరం దేవుని ముందు నేరస్థులుగా నిలువవలసి వస్తుంది. అయితే మనపట్లఆయన మహా ప్రేమ కారణంగా ఆయన మన పాపాలను యేసుమీద మోపాడు.

మన పాపాలకు మూల్యం చెల్లించడానికి, దేవుని నీతిని నెరవేర్చడానికి యేసు సీలువ మీద చనిపోయాడు .

- మూడవ రోజున అయన మృతులలో నుండి లేచాడు. ఆయన సదాకాలం జీవించి వున్నాడు.
- యేసు నమ్మిన వారందరికి ఆయన నిత్యజీవమనే వరాన్ని ఇచ్చాడు
- ఇందుకనే మనం ఈస్టర్‌ను జరుపుకొంటున్నాం.

ఇది నమ్మిని వారికి బోధించాల్సిన సువార్త సందేశం (రోమా 1:16-17: కొరింధి 1:17-24; 2:1-5; 4:20; అపో 8:4-8 చూడండి ) అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను (రోమా 5:8).

సిలువ మీద యేసు మరణం దేవునితో మనకున్న సంబంధ బాంధవ్యాన్ని సరిచేసింది. ఇప్పుడు మనందరికీ దేవుని పవిత్రమైన, పరిపూర్ణ సన్నిధికి వచ్చుటకు మనందరికొక మార్గం ఏర్పడింది.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యో హాను 3:16).

ఎవరైతే ఆయన్ను విశ్వసిస్తారో వారికి నిత్యజీవమనే వరం అనుగ్రహించబడింది". ఎవరైతేలో నీవు కూడా వున్నావు.

విశ్వాసం ద్వారా నిత్యజీవాన్ని పొందగలవు

మీరు విశ్వాసము కృపద్వారానే రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన కలగినది కాదు. దేవుని వరమే. అది క్రియల కలిగినది కాదు గనుక ఎవడునుఅతిశయపడ వీలులేదు ( ఎఫెసీ 2: 8-9)

మీ స్వంత ప్రయత్నాల మీద, లేక మానవ తార్కికత మీద లేక మత కార్యాలు చేయుట వలన అవి నిన్ను రక్షించలేవు. కాని యేసుక్రీస్తులో విశ్వాసం వలన మాత్రమే దేవుని క్షమాపణ పొంది, నిత్యజీవనమనే వరాన్ని పొందగలం.

విశ్వాసం ద్వారా మనం నిత్యజీవాన్ని ఎలా పొందగలం మన సమస్త నమ్మకాన్ని

యేసుక్రీస్తు పై మార్పు చేయడం వలనే మనకోసం దేవుడేం చేశాడో దాన్ని నమ్మి యేసుక్రీస్తును మాత్రమే నమ్మి ఆయన ఇస్తానన్న నిత్యజీవితాన్ని అంగీకరించాలి. అంతకు తప్ప మరో మార్గం లేదు.

మన పాపాలన్నిటికీ మనం మారు మనస్సు పొందాలి.

"ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లు మీ కొరకు నియమించి యేసుక్రీస్తును ఆయన పంపునట్లు మీ పాపములు తుడిచివేయబడును నిమిత్తము మారు మనస్సు నొంది తిరుగుడి (అపొ 3:19-20) మారుమనస్సు అనేది యు-టరన్ చేయడం వంటిది (వెనుదిరిగి చూడ్డం)

1) మనం తప్పు దిశలో వెళ్తున్నామని గుర్తించుట
2) దేవుని స్వంతమైన ఆయన క్షమాపణను కోరుట
3) ఇప్పుడున్న దానికి వ్యతిరేక దిశలో వెళ్ళలని నిశ్చియించుకొనుట (దేవుని మార్గలన్ని ఎంచుకొనుట)

మన మార్గం నుండి దేవుని మార్గానికి తిరుగుట అంటే యేసుక్రీస్తు మన జీవితానికి ప్రభువని అంగీకరించుటే.

"నేను క్రీస్తు కూడా సిలువవేయబడియున్నాను. ఇంకను జీవించువాడును నేను కాను, క్రీస్తే నాయందు జీవించున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీ 2:20)

మనకేది మంచిదో అది దేవుని తెలుసు, ఆయన కోరుకునే మనమనుభవించాల్సిన సంపూర్ణ జీవితంలోనికి ఆయనే నడుపుతాడని మనం ఆయన్ను నమ్మాలి.

"దొంగ దొంగతనమును, హత్యను, నాశనమును చేయుటగు వచ్చును. కాని మరి దేనికిని రాడు. గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిని అని యేసు చెప్పాడు (యోహాను 10;10)

"మనం ఆయన మార్గంలో జీవించినప్పుడే సంపూర్ణ జీవితం కలుగుతుంది. ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాటగైకొనును" (యోహాను14:23) దేవుని ఆత్మ పరిశుద్ధాత్మ ప్రతి విశ్వాసికి జీవితాన్ని జయించు శక్తినిస్తుంది.

దేవునికి విధేయమగుట అంటే మన జీవితాన్ని జయించు శక్తిని ఇస్తుంది. దేవునికి విధేయుమగుట అంటే మన జీవితంలో కొన్ని నూతన సంగతులు చేయడం, కొన్ని ఇప్పటికంటే భేదంగా చేయడం అని అర్థం. బైబిలంతా జ్ఞానంతో నిండినది. దాన్ని మనం చదవడం వలన మనం తెలుసుకోగలం. (కీర్తన 119:133)) అది మనలను ప్రోత్సహిస్తుంది (కీర్తన 119:107) మన జీవితాల కది స్పష్టమైన నిర్దేశానిస్తుంది (కీర్తన 119:105) బైబిలు దేవుడు మనకు రాసిన ప్రేమలేఖ (2తిమోతి 3:16-17)

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో - మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించేదరు. అప్పుడు సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును అని చెప్పాడు

(యోహాను 8:31-32)

మనం మంచి పనులు చేయుట వలన రక్షణ పొందలేకపోయినా, (నిత్యజీవం ఉచిత వరం) విశ్వాసిగా దేవునికి సంతోషం కలిగించే విధంగా జీవించడమనేది యేసుక్రీస్తు నిజంగా మీ జీవితానికి ప్రభువడానికి, స్థిరపరచడానికి జీవితం ఒక రుజువు

పరిశుద్ధాత్మ విశ్వాసులందరికి నూతన జీవితాన్ని ఇస్తాడు.

విశ్వాసులు విజయవంతంగా జీవించేట్లు పరిశుద్ధాత్మ చేయడమే గాక, వారికి సాధికారతను ఇస్తాడు. మన జీవితాల్లో పరిశుద్ధాత్మ నడింపింపులో నడుస్తూ, మన జీవితాలకు దేవుని ఉద్దేశమేమిటో దాని అనుసరించడం విశ్వాసిగా సమృద్ధియైన జీవితాన్ని అనుభవించడానికది కీలకమైన మార్గం.

"శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది" (యోహాను 3:6)

"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను" ( 2కొరింధి 5:17)

"మృతులలలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములనుకూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును" (రోమా 8:11)

దేవుని ఆత్మల వలన మనం నూతన జీవితాన్ని పొందడం అంటే ఇప్పుడు మనం నూతన కుటుంబంలో భాగస్వాములమని అర్థం.

విశ్వాసులందరు దేవుని కుటుంమంలో భాగమే.

"తనను ఎందరంగీకరించిరో వారికందరికి అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవునికి పిల్లగుటకు అయన అదికారము అనుగ్రహించెను" (యోహాను 1:12)

విశ్వాసి (క్రైస్తవుడు) విజయవంతమైన జీవితం గడపాలంటే బైబిలు చదవడం, దేవునికి ప్రార్ధించుట, సంఘ గృహాన్ని కనుగొనుట అనేవి సహాయకరంగా ఉంటాయి. సంఘ సహవాసంలో భాగస్థునిగా ఉండడం వలన విశ్వాసంలొ స్థిరపడగలడు.

"యెహోవా మందిరంలో నాటబడిన వారు మన దేవుని ఆవరణములలో వర్థిల్లుదురు. నాకు ఆశ్రయదుర్గమైన యెహోవా యదార్ధవంతుడనియు ఆయన యందు ఏ చెడుతనమును లేదనియు ప్రసిద్ధి చేయుము" (కీర్తన 92:13-14)

**అంశం 7: కొన్న ఎన్నిక చేసిన బోధనలు**

**పరిచర్యా పుస్తకం (బోధన నం.2)**

**నీరిక్షణా సంఘునికి మూలమైన విలువలు**

**(చర్చ్ ఆఫ్ హోప్ క్రిష్టియన్ ఫౌండేషన్స్ మాన్యువల్ నుండి**

**1 ఇతరులకు సేవ చేయుట (అపొ 6:1-3)**

యేసు సేవకుడైన రాజుగా పేరుపొంది మానవులందరికి తననుతాను

సమర్పించుకొన్నాడు. ఒక సంఘంగా సమాజంలోని వారిమీద ప్రభావం చూపాలంటే ఇతరులకు సేవ ద్వారా ఆ పని చేయగలం. ఇతరులు తమ విశ్వాసంలో ఎదిగి, పరిచర్యలో సిద్ధపడాలంటే నాయకులందరూ సేవాహృదయంతో ఇతరులకు సేవ చేయాలి.

తెలివి గల సంఘం సమాజంలో, పాఠశాలతో, సంత బజారులతో సంబంధం పెట్టుకొని అవకాశాల కోసం వెతకాలి దేవుని ప్రేమను ప్రదర్శించినప్పుడు సమాజం మీద ముద్ర వేయగలదు. మీసంఘం సమాజంతో, లేక గ్రామంలో కలగి వుండడానికి ప్రయత్నిస్తోందా?

"మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు పరిచారకుడై యుండవలెను. మీలో ఎవడు ముఖ్యడై ఉండగోరురో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులుకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమును ఇచ్చుటకు వచ్చెనని యేసు చెప్పాడు" ( మత్తయి 20:26-28).

**2. ఇతరుల పట్ల అభ్యాస పూర్వకరంగా శ్రద్ధ తీసుకొనుటలో ప్రాముఖ్యత**

**(అపో 4:32-35)**

1) సమాజంలోకి వెళ్ళి బాధపడుతున్న వారితో సంబంధం కలిగించుకొనుట
2) అవకాశాలను లేనివారిని, ఇళ్ళు లేని వారిని ప్రేమించి వారికి సహాయం సహకారాలు అందించుట

3) ప్రజలు దేవుని అంగీకరించి వారిని అదరించు ఒక స్థలాన్ని ఏర్పాటు చేయుట (ఆశ్రయం కల్పించుట).

3) సువార్త బోధించాల్సిన ప్రాముఖ్యత (అపొ 8:4-8, రోమా 10:13-15)

ప్రజలు క్రీస్తు దగ్గరకు రావాలన్న వారి జీవితాలు మార్పు చెందాలన్న సువార్తను వారికి ప్రకటించడము ముఖ్యమని చర్చ్ ఆఫ్ హోప్ నమ్ముతుంది కుమారుడు స్వతంత్రులనుగా ఎవరిని చేస్తాడో వారు స్వతంత్రులు అని అన్నాడు యేసు. ప్రతి ఒక్కరి ఆత్మ దేవునికి ముఖ్యమైనది. దేవుని యందు మారుమనస్సు పొంది యేసుక్రీస్తును నమ్మిన వ్యక్తి ద్వారానే నిత్యజీవమిస్తుంది. సువార్తను ప్రకటించడమే "చర్చ్ ఆఫ్ హోప్" యొక్క ప్రధాన కార్యక్రమం.

సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను గాను ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. (రోమా 1:16)

ఆత్మల కోసం కలిగియుండాలన్నది ఆజ్ఞ అందుకు నాయకులు మాదిరిగి వుండాలి.

**4. పూర్తి ఐక్యత ప్రాముఖ్యత (అపొ 2:46-47)**

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు !

1) ప్రేమతో జీవించుట ( యోహాను 13:34, 1 కొరింధి 13:1-8:1 పేతురు 1:22)
2) క్షమించే మనస్సు కలిగి వుండుట (మత్తయి 6 :14-15)
3) ఇతరుల పట్ల ఎలాంటి గుణ దోషములు ఎంచని, తీర్పు తీర్చని మనస్సు కలిగివుండాలి (మత్తయి 7:1-4).
4) ఇతరుల ఆసక్తులను తీర్చేందుకు ప్రయత్నించాలి (ఫిలిప్పీ 2:1-4)
5) ఇతరులను ప్రోత్సహించుట (థెస్స 5:1)
6) ఇతరులను నిజమైన ప్రేమతో అంగీకరించాలి (ఇతరులలో మంచిని చూడాలి).

"కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజంగా కోడుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా ఆలాగున ఆలోచింతము (హెబ్రీ 10:24-25) నాయకత్వ జట్టులో ఐక్యత కట్టునట్లు నాయకుడు ఉద్దేశించాలి. పరిచర్య జట్టులలో (నాయకత్వం) ప్రయోజనకరమైన పరిచర్యను కలిగి వుండుటకు అనే బోధతో ఐక్యత నిర్వహించగల కొన్ని కీలకాంశాలను చర్చించారు".

**5. ఆరాధన (మనలను దేవునికి దగ్గరగా వుండునట్లు చేసే ముఖ్యాంశాలు)**

ఒక విశ్వాసి బలమైన క్రైస్తవ జీవితాన్ని దేవునితో సన్నిహిత సంబంధాన్ని కొనసాగించడానికి అందరితో కలసి (సంఘములో) వ్యక్తిగతంగా అరాధించడం చాలా ముఖ్యమని "చర్చ్ ఆఫ్ హోప్" గుర్తించింది. రాజైన దావీదు దేవున్ని ఆరాధించడాన్ని ప్రేమించేవాడు. ఆయన దేవుని హృదయానుసారి అని బైబిలు చెప్పుతుంది. (ఇందువలన మన కూడికలు అధ్యాయన బృందాలలో ఆరాధన ముఖ్యాంశంగా వుంటుంది.)

యదార్ధముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యంతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది. తనను తాను ఆరాధించేవారు అట్టివారే

కావాలని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనకు ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించువలెను అని యేసుప్రభువు చెప్పాడు (యోహాను4:23-24)

దేవుని సన్నిధిలో వుండడానికి ఆరాధన ముఖ్యమైన నిజమైన హృదయం భావిస్తుంది. (దేవుడు మన ఆరాధన, స్తుతులలో నివసిస్తాడు) దేవునితో మన సానిహిత్యాన్ని కొనసాగించే కీలకాంశం ఆరాధనే.

**6. ప్రార్థన ప్రాముఖ్యత ( అపొ 4:23-31)**

మన సంఘం ప్రార్థనాశక్తిని అంగీకరించి విశ్వాసులందరు చురుకైన ప్రార్థనాజీవితము కలిగివుండాలని ప్రోత్సహిస్తుంది. బలమైన ప్రార్థనా జీవితం దేవుని మీద ఆధారపడివుండడం శోధనలను ఎదురించే పరీక్షలలో స్థిరంగా వుండు సాధికారతను ఇస్తుంది

మానవాతీత సందర్భలలో దేవుని సంచారాన్ని చూడాలంటే బలమైన ప్రార్థన జీవితం ముఖ్యఅవసరం. మన ప్రార్థనలు దేవుని చిత్తప్రకారం అయినవై. మన విశ్వాసం వలన బలపరిచబడినదైతే మన ప్రార్థనలకు జవాబులు పొందగలం.

“అయితే అన్నింటి అంతము సమీపమై యున్నది కాగా మీరు స్వస్థబుద్ధి గలవారై ప్రార్థనలు చేయుటకు మెలకువగా వుండుడి'' (1 పేతురు :7)

“నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడు చేయును. వాటికంటే మరి గొప్పవియు అతడుచేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేనిని అడుగుదురో తండ్రి కుమారుని యందు మహిపరుచబడుటకై వానిని చేతును. నా నామమును మీరు నన్నేమి అడిగినను నేను చేతును అని చెప్పాడు యేసు (యోహాను 14:12-14)

“ప్రియురాలా, వీటికొరకు మీరు కనిపెట్టువారు గనుక శాంతము గలవారై ఆయన దృష్టికి నిష్కళంకులుగాను, నిందారహితులు గాను కనబడునట్లు జాగ్రత్త పడుడి. మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదిని ఎంచుకొనుడి. అలాగు మన ప్రియ సహోదరుడైన పౌలు కూడా తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు రాసియున్నాడు'' (1 యొహాను 5:14-15)

**7. ఇచ్చుటలోని ప్రాముఖ్యత (మీ స్థానిక సంఘంం కోసం) :**

తీసుకొనుటకంటే ఇచ్చుట ఎక్కువ సంతోషకరమునదని బైబిలు చెప్పుచున్నది. ఇంకా ఇచ్చుట ఆర్థక దీవెనలు పొందడానికి కీలకమైనది కూడా బైబిలు చెప్పుచున్నది. తనకు దశమభాగాన్ని ఇచ్చేవారు ఆర్థిక సమృద్ధి దీవెనలు పొందుతారని దేవుడు చెప్పాడు (మలాకీ 3:10-11)

“నా మందిరంలో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసుకోని రండి. దీన చేసి మీరు నన్ను శోదించిన యెడల నేను ఆకాశవాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారంగా దీవెనలు కుమ్మరించెదని సైన్యములు కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు''.

“మీ పంట తినివేయు పురుగులను నేను గద్దించెదను. అవి మీ భూమిపంటలను

నాశనము చేయును. మీ ద్రాక్ష చెట్లు ఆ కాల ఫలములను రాల్పకయుండునని సైన్యాములకదిపతియగు యోహోవా సెలివిచ్చుచున్నాడు".

"దేవుని వాగ్దనములను ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునట్లుగానే యున్నవి. గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిత్యములై యున్నవి" అన్నది దేవుని అద్భుతమైన వాగ్ధానము (2కొరింధి1:20)

**8. శిష్యత్వము యొక్క ప్రాముఖ్యత (మత్తయి 28:19-20)**

విశ్వాసులందరు బలమైన, స్థిరమైన క్రైస్తవులుగా అభివృద్ధి చెందాలని వారు తమకిచ్చిన పరీక్షలలో, శోధనలలో స్థిరంగా నిలబడిగలగాలని, భంగపడిన జీవితాలను పునరుద్దరించగల యేసుక్రీస్తు సజీవ ఉదాహరణలగా వుండాలని, ప్రజలు విజయవంతంగా జీవించినట్లు చూచువారిగా ఉండాలని చర్చ్ ఆఫ్ హోప్ ఆకాంక్షిస్తుంది "చర్చ్ ఆఫ్ హోప్" ఇంకా ఈ క్రింది వాటి ప్రాముఖ్యతను నమ్ముతుంది.

1) ప్రజలు బైబిల్ గురించిన ఆకలి గలవారగునట్లు ప్రోత్సహించుట (2 తిమోతి 3:16-17)
2) మన కేంద్రానికి హాజరయ్యేవారందరు క్రైస్తవ సిద్దాంతాన్ని అభినందింగలవారిని చేయుట
3) తమ జీవితాలను గురించిన దేవుని ప్రణాళికను గుర్తించి దానిననుసరించునట్లు సహాయము చేయుట .
4) మన ప్రజలు ఇతరులకు తెలియచేయుటలో మంచి నైపుణ్యాలను పెంపొందించునట్లు ప్రోత్సహించుట.
5) ఇతరులకు అర్ధవంతమున సంబంధాలను పెంపొందించుకొనునట్లు సహాయము చేయడానికి మంచి జీవిత నైపుణ్యాలను పెంపొందించుకొనునట్లు సహాయము చేయుట.
6) జీవితాన్ని అదుపు చేసే సమస్యలు గుర్తించి వాటిని అధిగమించునట్లు ఇతరులకు ప్రోత్సహిస్తూ వారికి సహాయము చేయుట.
7) విశ్వాసులందరు ప్రార్ధన, ఆరాధన జీవిత విధానంగా గలిగి దేవునికి సన్నిహితంగా జీవించగలుగునట్లు సహాయము చేయుట.
8) ప్రజలు పరిచర్యకు సిద్దపడేటట్లు ససాయము చేసి వారిని పరిచర్యకు పంపించుట.

**9) ప్రజలను పరిచర్యకు సిద్దపరుచుట**

ప్రతి క్రైస్తవుని గురించి దేవునికొక ప్రత్యేకమైన ప్రణాళిక, ఉద్దేశం వున్నాయి. చాలామంది విశ్వాసులుఇతరులకు క్రీస్తుప్రేమను పంచగల పని ప్రదేశాలు, అనగా పాఠశాలలు, ఇతర ప్రాంతాలు వారికున్నాయి.

దేవుడు తానెంచుకున్న విధంగా ప్రతి విశ్వాసిని క్రీస్తు శరీరంలో ఏదో ఒక స్థానంలో వుంచాడు. మన జీవితాలను గురించిన దేవుని ఉద్దేశమేమిటో మనం కనుగొని, దాన్ని నెరవేర్చి, యేసు చెప్పిన సమృద్ధి జీవితాన్ని అనుభవించాలి.

"నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటయు, ఆయన పని తుదిముట్టించుటయు నాకు ఆహారమైన యున్నది" అని యేసు చెప్పాడు (యోహాను 4:34)

విశ్వాసులందరి జీవితాలను గూర్చిన దేవుని ప్రణాళికను వారు కనుగోని దాని ననుసరించునట్లు వారికి సహాయం చేస్తూ ప్రోత్సహించడం "చర్చ్ ఆఫ్ హోప్" ఉద్ధేశం ఇంకా

విశ్వాసులను పరిచర్యలోని ఏయే విభాగాలలో వారికి సమర్థతలనిచ్చాడో వాటిని గుర్తించునట్లు చేసి వారికి శిక్షణనిచ్చి సిద్ధపరచడానికి, "చర్చ్ ఆఫ్ హోప్" నిర్ణయించుకొన్నది. వారికి పరిచర్యలోని ఏయే విభాగాలలో వారికి సమర్థతలనిచ్చాడో వాటిని విశ్వాసులందరికి, పూర్తికాల పరిచర్యకు పిలువబడిన వారితో సహా అయిదు విధాలైన పరిచర్య వరాలలో వారిని సిద్ధపరచగలమని మా నమ్మకం.

మన మందరము విశ్వాస విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగువరకు అనగా క్రీస్తు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వలరకు ఆయన ఈలాగు నియమించెను (ఎఫెసి 4:11-12)

**10. విశ్వాసులకు అవకాశాలను సృష్టించుట(రోమా 12:4-8; 1కొరింధి 12:4-7; 2:10).**

విశ్వాసులందరికి పరిచర్యా అవకాశాలు కల్పించాలన్నది చర్చ్ ఆఫ్ హోప్ ఆకాంక్ష. మాశుక్రవారం. శనివారం రాత్రి బాహ్యా ప్రదేశాలలో సువార్తను క్రటించుట, ఆదివారం రాత్రి కూడికలు క్రైస్తవులందరు సిద్ధపడి సౌవార్షకతలొను, బాహ్య ప్రాంతాలోల వుపయోగపడే అవకాశాలను కల్పిస్తుంది.

పరిచర్యా వరాలన్నీ మెల్‌బోర్న్ వీధులలో వుపయోగిస్తున్నాం. ఇందులో మరి ముఖ్యంగా, రక్షణ పొందని వారు క్రైస్తవుల్లోని నిశ్చయతను చూసి వారి దగ్గరకు వచ్చునట్లు ప్రయత్నించడం.

మా కేంద్రంలో కాపరి శ్రద్ధ, ఆతిధ్య సౌవార్తికతలో క్రైస్తవులు కొంత అనుభవం పొందే అవకాశాలను కల్పిస్తున్నాం.

మరి మీ సంఘం ప్రతివారు తమ పరిచర్యా వరాలనుపయోగించినట్లు అవకాశాలను కల్పిస్తున్నదా ?

సమర్పణ గల క్రైస్తవులకు చిన్న బృందాలలో నాయకులగునట్లు, కాపరి శ్రద్ధా విషయాలలో సహాయకులుగా, సంఘంలో పరిచర్యా కలపాలను విస్తరించే పనుల్లో పాల్గొనేటట్లు అవకాశాలు యివ్వాలి.

దేవుని కొరకు మన కృషి వ్యర్థం కానిదని తెలుసుకొని మా సంఘంలోని క్రైస్తవులందరూ తమ వరాలను, సమర్థతలను వుపయోగించేట్టు ప్రోత్సహిస్తోంది. "కాగా నా ప్రియ సహోదరులారా, ఈ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని మెరిగి, స్థిరులును, కదలని వారను, ప్రభువు కార్యాభివృద్ధి ఎప్పటికిని ఆసక్తులనై యుండుడి" (1కోరంధి 15:58).

**11. సౌవార్తికత, సంఘస్థాపన**

ప్రజలను సౌవార్తకతలో సిద్దపరిచడానికి "చర్చ్ ఆఫ్ హోప్" సౌవార్తిగా పాఠశాలలను నిర్వహిస్తూ సహాయం చేస్తుంది (ఈ శిక్షణ మెల్బోరన్, సిడ్నీ సంఘాలలో మా నాయకులందరిని సిద్ధపరిచే శిక్షణ భాగం. అ సౌవార్తికా శిక్షణ ఒక భాగంగా సంఘస్థాపనా జట్టులను సిద్ధపరచడం జరుగుతోంది.

మా సంఘం మెల్‌బోర్న్ నగరంలో ప్రతి వారాంతంలో 7 ఆరాధన / బోధనా ప్రాంతాలను ఏర్పాటుచేయాలన్నది మా సంఘ ఉద్దేశం. అక్కడ ఆ నగరంలో ఇంకా క్రీస్తును ఎరుగని వారు ఆయన్ను తెలుసుకొనునట్లు సహాయం చేయడానికి ఇతర క్రైస్తవులు కూడా

మాతో చేరవచ్చు. ఈ నగరంలోనికి వచ్చే ఇతర క్రైస్తవ జట్లకు సహాయ సహాకారాలను అందించి, బోదనా రంగంలో వారిని ఉపయోగించునట్లు వారిని సిద్దపరిచే ఉద్దేశం కూడా వుంది.

"చర్చ్ ఆఫ్ హోప్" ఈ పదకొండు ముఖ్య విలువలను రెండు ప్రధాన విలువలుగా క్లుప్తీకరించవచ్చు.

1) మన సమాజంలో వున్నవారందరూ, మా సంఘ కూడికలకు హాజరయ్యేవారు దేవుని ప్రేమను అనుభవించి, యేసుక్రీస్తుతో సంబంధంలో ఎదుగునట్లు ప్రోత్సహించుట

2) మా సంఘ కూడికలన్నింటిలో, సహవాసాల్లో ఎవరినైన ప్రేమించే అంగీకరించే వాతావరణం వుంటుంది. ఇందులో విశ్వాసులందరూ వారి విశ్వాసంలో ఎదుగునట్లు, వారికి దేవుడిచ్చిన లక్ష్యాన్ని ప్రోత్సహం యివ్వబడుతుంది.

**ముగింపు :**

"జ్ఞానమును గలవారు ఇతరులను రక్షించుదురు" (సామెతలు 11:30)

జాన్ హార్పర్ (నిజమైన విశ్వాస వీరుడు)

- జాన్ హార్పర్ ఒక మంచి క్రైస్తవ దంపతులకు మే 29, 1872 లో జన్మించినారు.
- 1886 మార్చి చివరి ఆదివారం జాన్ హార్పర్ గారు పదుమూడేళ్ళ ప్రాయంలో వుండగా యేసుక్రీస్తు తన జీవితానికి ప్రభువుగా అంగీకరించాడు.
- ఆ తర్వాత నాలుగేళ్ళకు, అంటే ఆయన 17 సం॥ ప్రాయంలో తన గ్రామంలో తప్పిపోయి నలారు క్రీస్తు దగ్గరవచ్చునట్టు తన హృదయపూర్వకంగా వీదుల్లో ప్రసంగించడం మొదలు పెట్టాడు - జాన్ హార్పర్ గారు జీవితం ప్రారంభించినప్పుడు దేవుని వాక్యాన్ని చదవాలి. దాన్ని బోధించాలన్న ఆసక్తి ఆయనలో బలంగా కలిగింది
- తర్వాత అయిదారేళ్ళు. ఒక మిల్లులో పగలంతా పనిచేయడం, సాయంత్రం వీధుల్లో సువార్తను ప్రకటించడం చేశాడు. 1896 సెప్టెంబరులో ఆయన తన సొంత సంఘాన్ని ప్రారంభించాడు.
- 25 మంది సభ్యులతో ప్రారంభమైన సంఘ తర్వాత 13 సం॥ లలో 500 మంది సభ్యులుగా అభివృద్ధి చెందింది.
- ఈ కాలంలోనే జాన్ హార్పర్ గారికి వివాహం కావడం కొద్దికాలంలోనే భార్య చనిపోవడం జరిగింది. ఆకొద్ది కాలంలోనే నాని అనే కుమార్తెనిచ్చి దేవుడాయన్ను దీవించాడు.
- జాన్ హార్పర్‌గారు మూడు సందర్భల్లో దాదాపు నీట మునిగిపోయాడు
- ఆయన రెండున్నర సం॥ల ప్రాయంలో వుండగా ఆయనొక బావిలో పడ్డాడు. కాని వాళ్ళ అమ్మగారు తిరిగి బ్రతికించారు.
- 26 సం॥ల ప్రాయంలో సముద్ర ఆటులో కొట్టుకుపొయి ఎలాగో బ్రతికి బయటపడ్డాడు.
- అది ఆ తర్వాత రాబోయే దానికి దేవుడాయన్ను సిద్ధపరిచాడు.
- 1912 ఏప్రిల్ 14న ఆర్.ఎం.ఎస్ టైటానిక్ గడ్డగట్టే చల్లని మహాసముద్రంలో ప్రయణం చేశాడు.
- ఈ ఓడ పైభాగంలో అనేకమంది ధనవంతులున్నారు.

- ఆ రాత్రి 11:40 ని॥ లకు ఒక మంచుకొండ ఓడ స్టార్డ్‌బోర్డ్ ప్రక్కన రాసుకుపొయి, 6చోట్ల చిల్లులు పడేట్లు చేసింది.
- దాంతో సముదపు నీరు లోపలికి పొంగి వచ్చింది.
- ఆ రాత్రి ఓడ పైభాగాన జాన్ హార్పర్ గారు, తన ఆరేళ్ళ కుమార్తె నాన కూడా ఆయనతోనే వుంది.
- ఆ ప్రమాదాన్ని గురించిన వివరణలను బట్టి ఆ ఓడ మునిగిపోతున్న సమయంలో ఆయన తన కుమార్తెనొక లైఫ్‌బోట్ దగ్గరకు తీసుకొని వెళ్ళాడు.

ఈయన కూడా ఆ లైఫ్‌బోట్‌లో ఎక్కితన ప్రాణాన్ని తేలిగ్గా కాపాడుకొవడం మంచి నిర్ణయమే

కాని ఆ ఆలోచన జాన్ హార్పర్ గారికి రానేలేదు.

- అతడు వంగి ప్రియమైన కుమార్తెను ముద్దుపెట్టుకొని, ఆమె కళ్ళలోకి చూస్తూ ఏదో ఒక రోజున నీవు నన్ను చూస్తావు అని చెప్పాడు.
- వెంటనే ఆ చీకటిలో కన్నీళ్ళు మెరుస్తూ వుండగా ఆ మునికిపోతున్న ఓడలో ఏం చేయాలో తోచక భయభ్రాంతుల్లో వున్నవారి దగ్గరకు ఆయన వెళ్ళాడు.
- ఆ పెద్ద ఓడ వెనుక భాగం ఒక ప్రక్కకు వొరిగిపోవడం మొదలైంది. జాన్ హార్పర్ గారు ఓడ పైభాగానికి వెళ్ళ స్త్రీలను, పిల్లలను రక్షణ లేనివారికి, లైఫ్‌భోట్‌లోకి వెళ్ళమని అరవడం మెదలు పెట్టాడు.
- ఆ ఓడ సగానికి విరిగిపోవడం మొదలయ్యేటప్పటికి చాలామంది చల్లని నీళ్లలోకి దూకేశారు. గడ్డ కట్టిన ఆ నీళ్ళలోకి 1528 మంది వెళ్ళరు.
- అప్పుడు జాన్ హార్పర్ గారు ఆ చల్లని నీళ్ళతో గడ్డగట్టుకొని చనిపోక మందు వారి దగ్గరకు ఈదుకొంటు వెళ్ళి వారిని క్రీస్తు దగ్గనకు నడిపించడం మొదలుపెట్టాడు.
- అప్పుడాయన ఒక చెక్కముక్కమీదకు ఎక్కిన ఒక యువకుని దగ్గరకు ఈదుకొంటు వెళ్ళాడు.
- జాన్ హార్పర్ గారు ఊపిరి ఎగబీలుస్తూ “నీవు రక్షణ పొందావా?” అని ఆ యువకుణ్ణి అడిగారు. అందుకతడు లేదని చెప్పాడు.
- అప్పుడతణ్ణి క్రీస్తు దగ్గరకు నడపడానికి ప్రయత్నించాడు. కాని ఆయువకుడు ఆ ప్రమాదపు పరిస్థితిలో ఏం జవాబు చెప్పలేదు.
- వెంటనే జాన్ హార్పర్ గారు తన లైఫ్ “జాకెట్ తీసి” ఆతని మీదకి విసిరివేశాడు.
- ఆతర్వాత కొన్ని నిమిషాలకు హార్పర్‌గారు అదని దగ్గరకు ఈదుకొని వెళ్ళి అతణ్ణి క్రీస్తు దగ్గరకు నడిపించాడు.
- ఆ రాత్రి ఆ గడ్డకట్టే నీళ్ళలో దూకిన 1528 మందిలో ఆరుగురు మాత్రమే బ్రదికారు. వారిలో ఈ యువకుడు.

ఆ తర్వాత నాలుగు సం॥లకు ప్రమాదం నుండి బ్రదికిన వారి కూడికలో ఈ యువకుడు లేచి జాన్ హార్పర్ గారు తననెలా క్రీస్తులోనికి నడిపించారో కన్నీళ్ళు కారుస్తూ చెప్పాడు.

 - జాన్ హార్పర్ గారు యింకా కొందరి సహాయం చేయడానికి ఈదుకొంటూ వెళ్ళారు గాని, ఆ చల్లని నీళ్ళలో ఈదలేకపోయారు.
- ఆయన ఆ గడ్డకట్టిన నీళ్ళక్రింద మునికిపోకముందు ఆయన పలికిన చివరి మాటలు - యేసు నామములో నీవు నమ్మిన యెడల నీవు రక్షించబడుతావు  అని అన్నాడు.

**పాస్టర్ల వర్క్‌షాప్ పద్దతికి సూచనలు**

**(సూచించిన ప్రాంతాలు, అంశాలు, పాస్టర్ల వర్క్‌షాప్‌లలో వివరింపబడును)**

**పరిచయం : ( పాస్టర్ల వర్క్‌షాప్‌లలో వివరించదగు 8 అంశాలు)**

1. దర్శనాన్ని పొందడంలోని ప్రాముఖ్యత
2. దేవుని వాక్యం, ప్రార్థన మీద మన జీవితాలను కట్టుకొనుట
3. పరిణితి (పరిపక్వత) గల శిష్యులను తయారుచేయుట (మంచి ప్రవర్తన గల నాయకులుగా) క్రైస్తవులు తమ విశ్వాసంలో ఎదుగునట్లు సహాయం చేయడానికి చిన్న బృందాల ప్రాముఖ్యత)
4. బలమైన నాయకత్వం జట్టులను కట్టుట
5. క్రీస్తు శరీరాన్ని పరిచర్య పనికి సిద్ధపరుచుట

   ( పరిశుద్ధాత్మలో బాప్తిస్మం యొక్క ప్రాముఖ్యతను కూడా)
6. విశ్వాసులందరు తమ విశ్వాసాన్ని పంచుకొనునట్లు సిద్ధపరుచుట
7. మంచి సంఘము, కీలకాంశమును
8. అరునెలలు సావార్తిక పాఠశాలలను నిర్వహించడానికి పరిచర్యా పుస్తకాల నుపయోగించుట.

**అనుబంధం 1**

**సావార్తిక శిక్షణా పాఠశాల**

**(ఆరునెలల సావార్తికా శిక్షణా కోర్సుకు సూచించిన వివరణలు)**

**పరిచయం :**

# పాస్టర్ల వర్క్‌షాప్‌లు

మార్గదర్శకాల పుస్తకం



**పాస్టర్ల వర్క్‌షాప్‌లు పద్ధతులకు సూచనలు**

**సహాయక పాస్టర్లు, నాయకులు, వర్క్‌షాపులను**

**జరుపునట్లు సహాయం చేయుటకు**

ఈ పాస్టర్స్ వర్క్‌షాప్ మార్గదర్శక పుస్తకం, చర్చ్ ఆఫ్ హోప్ మినిస్ట్రీ ట్రయినింగ్ పుస్తకాలు లేక బోధనవాంశాలను ఉపయోగిస్తూ ఇతర పాస్టర్లకు వర్క్‌షాప్‌లను నిర్వహించే పాస్టర్ ఒక ముఖ్య పరికరంగా ఉపయోగించుకొనేట్లు సహాయం చేయాలన్నది ఉద్దేశం పాస్టర్ల వర్క్‌షాప్‌లో వివరించే ప్రధాన భాగాలు, అంశాల సారాంశాలు ఈ పుస్తకంలో వివరించాం. దీనిలోని ప్రతిభాగంలో మెదటిగా అంశాన్ని అనగా పరిచర్యలో దాన్నెందుకు వుపయోగించాలో దాని సమీక్షకు యిచ్చాం.

ఆ తర్వాత పాస్టర్ల వర్క్‌షాప్‌లో కీలకాంశాలు, పరిచర్యా బోధనా భాగాలను గురించి చర్చించాల్సిన ప్రతి అంశాన్ని గురించి వివరించాం, చివరిగా ప్రతి అంశానికి సంబంధించి చర్చించాల్సిన అంశాలను పరిచర్యా పుస్తకాల నుండి బోధనలను, జాబితాలను వివరించాం.

పాస్టర్లు ఇతర పాస్టర్లకు శిక్షణనిచ్చి, భావికాలంలో పాస్టర్ల వర్క్‌షాప్‌లు నిర్వహించగల సాధికారతను యిచ్చేదుకు సహాయకరంగా వుండాలన్న ఉద్దేశంతో ఈ మార్గదర్శక పుస్తకాన్ని కూడా దినితో జతపరిచాం. ఈ విధంగా క్రైస్తవులందరూ పరిపక్వత (సమర్ధులైన) గల శిష్యులగుటకు సహాయంకరంగా పాస్టర్ల అనేక వర్క్‌షాప్‌లు నిర్వహించేబడేట్టు చూస్తున్నాం.

ఇలా స్ధానిక పాస్టర్లు వారి సభ్యులకు సౌవార్తిక శిక్షణ కూర్సులను నిర్వహిస్తే, ప్రపంచంలో తప్పిపోయిన వారంతా బోధన విశ్వాసించేవారిగా చూడగలం. ఇంతే గాక బైబిలు బోధన విశ్వాసులు తప్పుసిద్దాంతాల్లోకి తోలిగిపోకుండా సహాయపడుతాయి. (కొలస్సీ 2:1-10).

పాస్టర్ల వర్క్‌పాప్‌లు, ఆరునెలల సౌవార్తిక శిక్షణ తరుగతులను నిర్వహించడానికి అవసరమైన శిక్షణా పుస్తకాలను సమాచారాన్ని చర్చ్ఆఫ్ హోప్ వెబ్‌సైట్ నుండి

సేకరించుకొనవచ్చును,

**రెండు శిక్షణ కోర్సులకు అవసరమైన మూలాంశ వివరాలు :**

**పాస్టర్ల వర్క్‌షాపులు :**

- పాస్టర్ల వర్క్‌షాపుల మార్గదర్శక పుస్తకాలు
- పరిచర్యా శిక్షణా వర్క్‌షాప్ పుస్తకం
- నాయకత్వపు, శిష్యత్వపు పుస్తకంలోని ముఖ్యాంశాలు

అరునెలల సౌవార్తి శిక్షణా కోర్స్

- సౌవార్తిక శిక్షణా పాఠశాల (కోర్స్‌ను గురించిన సూచనలు)
- పరిచర్యా శిక్షణా వర్క్‌షాపు పుస్తకం
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యాంశాలు

దేవుని పిలుపునుసరించి రాజ్య విస్తరణా పనిలో మీ జీవితాలను ఏ విధమైన పనిలో వినియోగిస్తూ కొనసాగిస్తున్నా మిమ్ములను దేవుడు దీవించుగాక.

**1. ఒక దర్శనం కలిగివుండడంలోని ప్రాముఖ్యత, అంశం యొక్క సమీక్ష**

“దేవోక్తి లేని యెడల” జనులు కట్టులేక తిరుగుదురు అని బైబిలు స్పష్టంగా వివరిస్తోంది (సామెతలు 29:18). మన జీవితానికి, పరిచర్యకు స్పష్టమైన దేవుని దర్శనం వుండడం ఎంతో ముఖ్యం (హబక్కూకు 2:2-3). ఒక దర్శనం ఉంటే ఆ దర్శనం వాస్తవం కావడానికి మనం ప్రార్థన పూర్వకంగా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోగలుగుతాం. ఇంకా మన ఈ దర్శనాన్ని మనం ఇతరులతో పంచుకోగలిగినప్పుడు ఆ దర్శనం నెరవేర్చునట్లు ఇతరులు కూడా సహాయం చేయగలుగునట్లు దేవుడు వారిని నడిపిస్తాడు. అంతేగాక మనమొక దర్శనం కలిగివుంటే దేవుని రాజ్య విస్తరణ కోసం మన సమయాన్ని, దేవుడిచ్చిన అవకాశంలో ఎక్కువభాగాన్ని వినియోగించటానికి వీలుగా కల్పించుకొని పనిచేయగలం (ఎఫెసి5:15-17)

మనకొక దర్శనం వుంటే మన జీవితాల్లో మనమెదుర్కొనే సవాళ్ళలో, శోధనల్లో మన స్థిరంగా వుండి పట్టుదలతో పనిచేయడానికి సహాయపడుతుంది. ఇంకా అది మన పనిలో మనం అలసిపోకుండా మనకు సహాయపడుతుంది. (గలతీ 6:9) మన, పూర్తిచేయాల్సిన ముఖ్యమైన భాగాలు

- ఒక దర్శనానికి నాయకునిగా
- దేవునికి దర్శనాన్ని వెదకి, మన జీవితాలకు, సంఘాలకు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవడంలోని ప్రాముఖ్యత.

దర్శనాన్ని అర్థం చేసుకోగలిగే విధంగా స్పష్టం చేయడం ముఖ్యం. దర్శనాన్ని ఒక కాగితంమీద రాయడం ముఖ్యం.

మన దర్శనాన్ని ఇతరులకు స్పష్టంగా తెలియచేయడం ముఖ్యం. పుస్తకాల నండి సూచించిన బోధనలు

- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యాంశాలు (బోధన నం.1) ప్రతి క్రైస్తవ గొప్ప నాయకునికి తన జీవితాన్ని గూర్చిన స్పష్టమైన దర్శనం వుంది.
- పరిచర్యా శిక్షణా వర్క్‌షాప్ పుస్తకం (బోధనలు 15,16) దర్శనం పొందిన నాయకునిగా

(భాగం ఎ), దర్శనం నాయకునిగా ( భాగం బి)

- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యాంశాలు ( బోధన నం. 26) సంఘనాయకులందరికి ఏది ముఖ్యామో - సమీక్ష
  (ఎన్నిక చేసి పాఠనభాగాలు)
- కింగ్ క్రాస్ చర్చ్ కోసం చర్చ్ ఆఫ్ హోప్ దర్శనం

**2. మన జీవితాలను దేవుని వాక్యం, ప్రార్ధనల మీద కట్టుకొనుట అంశాన్ని గూర్చిన సమీక్ష**

క్రైస్తవలందరు తమ జీవితాలు వాక్యం, ప్రార్ధనమీద కట్టుకోవాలి క్రైస్తవలుగా మన జీవితాలను దేవుని వాగ్ధానాల మీద, దేవుని వాక్యంలో జ్ఞానం మీద కట్టుకోవాలి. (2 తిమోతి 3:16-17) ఇంకా చేయడం వలన మనం కొన్నిసార్లు అనుభవించే జీవిత తుపానుల సమయాల్లో కదలక స్థిరంగా వుండగలం (మత్తయి 7:24-27)

ఎప్పుడు అంధకారమయమువుతున్న, వ్యతిరేకతలున్న ప్రపంచం మనం నివసిస్తున్నాం. కనుక దాన్ని జయించడానికి అనుదినం మనం దేవుని వాక్యాన్ని ధ్యానించాలి. (యెహోషువ 1:8) అప్పుడు మన మనస్సులు నూతన పరచబడుతాయి (రోమా 12:2)

దేవుని మార్గలల్లో కొనసాగుతాం. అనుదినం మనం దేవుని వాక్యాని ధ్యానిస్తూ వుంటే మనం తప్పులు చేయకుండా దేవుని వాక్యం మనలను నడిపిస్తూ వుంటుంది (కీర్తన 119:105).

క్రైస్తవ నాయకులుగా మనకప్పగించబడిన వారికి దేవుని వాక్యం చెప్పాల్సిన బాధ్యత మనకున్నది. పేతురును యేసు ప్రభువు పునరుద్దరించిన తర్వాత తన మందను కాయవలసిన దాన్ని మేపవలసిన ప్రాముఖ్యమైన పనిని అతనికి అప్పగించాడు (యోహాను 21:15-17).

కాపరులుగా మనం బలపడి, మన జాగ్రత్తకు అప్పగించబడిన సంఘాన్ని (క్రైస్తవులను) కట్టడానికి మనం దేవుని వాక్య పాఠనంలో, ఆధ్యయనంలో సమయాన్ని గడపడం ఎంతో అవసరం (1తిమోతి 4:12-16)

మన జీవితాలకు, సంఘాలకు దేవుని ప్రణాళికను, ఉద్దేశాన్ని తెలుసుకోవడానికి ప్రార్ధన ముఖ్యంశం. యేసుప్రభువు తరుచుగా ఒంటరిగా వెళ్ళి తన తండ్రి ప్రార్ధన చేయడంలో సమయాన్ని గడిపేవాడు(లూకా 5:16) మనం కూడా ఎడతెగక ప్రార్ధన చేయాలి. (1 థెస్స 5:17) మన జీవితాలకు దేవుని సూచనలను వెదకాలి. (సామెతలు 3:5-60) ఆ ప్రార్ధనలో మన అవసరాలను దేవునికి తెలియజేయాలి. ప్రార్ధన అంటే దేవునితో సహవాసం కలిగివుండడమే. మన ప్రార్ధనను మన జీవిత విధానంగా చేసుకొనప్పుడు మనలనెదుర్కొనే అవసరాలను, సవాళ్ళ నెదుర్కోవలసిన పరిస్థితులు వచ్చినప్పుడు మనలోనున్న ఆతృతను ఎదుర్కోగలం (ఫలిప్పి) 4:6-7) మనలను గురించి శ్రద్ధ దేవునికి అప్పగించడం ప్రార్ధనలో నేర్చుకోగలుగుతాం. మన జీవితాలను గూర్చిన దేవుని చిత్తమేదో దాని ప్రకారం ప్రార్ధన చేసినప్పుడు మన ప్రార్ధనలకు జవాబునిస్తానని దేవుడు తన వాక్యంద్వారా వాగ్ధానాలు చేశాడు (1 యోహాను 5:14-15; మార్కు 11:22-24; యోహాను 14:12-14; 16: 23 -24).

కొన్నిసార్లు దేవుడు విశ్వాసుల నూతన జీవితానికి ముందు వారిని ఉపవాసముండి. ప్రార్ధన చేసేటట్లు నడిపిస్తాడు. ఉపవాసం దేవుని ముందు విధేయులుగా

వుండడానికి (ఎజ్రా 8:21) ఆయనతో సన్నిహితంగా వుండడానికి నడిపిస్తుంది. ఇందుకనే తాను శారీరకంగా వారితో లేని రోజుల్లో వారిని ఉపవాసం వుండి ప్రార్ధన చేయమని యేసుప్రభువు తన శిష్యులతో చెప్పాడు (లూకా 5:35) ఉపవాసమున్న సమయాల్లో దేవుడు భావికాల సూచనలను స్పష్టంగా తెలియజేయుడమేగాక, ఆధ్యాత్మిక విషయాల పై మరింత ఆసక్తిని కలిగిస్తాడు. ఉపవాస సమయాల్లోనే దేవుని స్వరాన్ని తెలుసుకోగలగడం చాలా సులభంగా వుంటుంది. ఈ ఉపవాస సమయాల్లోనే మన బలహీనతల్లో ఆయన బలం

మనలో పరిపూర్ణమవుతుంది గనక మనం ఎంతో ఆత్మ శక్తిని అనుభవించగలం. (2 కొరింధి 12:9)

యేసుప్రభువు కూడా తన పరిచర్యను ప్రారంభించడానికి ముందు 40 రోజులు ఉ పవాసముండి, ప్రార్ధన చేశాడు (లూకా 4;1 మార్కు 1:13-15) ఆది సంఘంలోని వారు కూడా తరుచుగా వుపవాసం వుండి, ప్రార్ధన చేశారు (అపొ 13:2-3) మనుష్యులు వారిని బానిసలుగా చేసుకొన్న దురలవాట్లునుండి, అపవాది బంధకాలనుండి విడుదల పొందడానికి ఉపవాసం, ప్రార్ధనలు, సహాయం చేస్తాయి (మత్తయి 17:18-21)

**వివరించాల్సిన ముఖ్య భాగాలు :**

- దేవుని వాక్యాన్ని ధ్యానించడంలోని ప్రాముఖ్యత (తల నుండి హృదయం వరకు
- దేవుని వాక్యన్ని మన జీవితాలకు అన్వయించుకోవడంలోని ప్రాముఖ్యత (వాక్య ప్రకారం నడుచువాడు)
- మన అవసరాలన్నీ దేవునికి అప్పగించుట
- ప్రార్ధనే జీవిత విధానంగా జీవించుట (మన జీవితంలోని అన్ని దశల్లోను ప్రభువును పాలిభాగస్థుని చేయుట.

**పుస్తకాల నుండి సూచించిన బోధనలు :**

- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యాంశాలు (పరిచయం). మీ జీవితాన్ని దేవుని వాక్యం మీద కట్టుకొనుట.
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యంశం (బోధన నం30) ప్రార్ధనా జవాబుల కోసం కొన్ని కీలకాంశాలు.

**3. పరిణితి గల శిష్యులనుగా చేయుట**

(మంచిప్రవర్తన గల నాయకులనుగా ):

(క్రైస్తవులు తమ విశ్వాసంలో ఎదుగునట్లు సహాయపడే చిన్నబృందాల ప్రాముఖ్యత)

**అంశాన్ని గూర్చిన సమీక్ష :**

ప్రతి విశ్వాసి జీవితాన్ని గూర్చి దేవునికొక సాటిలేని ప్రణాళిక, లక్ష్యం వుంది (ఎఫెసి 2:10) తన జీవితానికున్న ఈ ప్రణాళిక నెరవేర్చుడానికి విశ్వాసి తన విశ్వాసంలో బలంగా ఎదగడం నేర్చుకోవాలి. ఆజీవిత ప్రణాళికను అనుసరించడినికి తాము సమర్పించుకోవాలి. “నా జనులు (దేవుని నమ్మినవారు ) జ్ఞానములేనివారై నశించుచున్నారు.....'' అన్ని బైబిలు వివరిస్తోంది (హోషేయ 4:6) ఈ లోకమంలో మనకొక శత్రువున్నాడు. అతడే సాతాను

క్రైస్తవులుగా దేవుడు మన జీవితాలకు ఉద్దేశించిన ప్రతి మంచి పనిని అతడు నాశనం చేయడానికి ప్రతి అవకాశంకోసం ఎదురుచూస్తున్నాడు అని బైబిలు స్పష్టంగా చెబుతుంది ( యోహాను 10: 10; 1 పేతురు 5:8).

ప్రేమగల చిన్న బృందంలో భాగంగా, అది క్రైస్తవులను సంఘ జీవితానికి అనుబంధం అయ్యేట్లు, ఇతరుల విషయంలో జవాబుదారులయ్యేట్టు సహాయం చేస్తుంది.

ఒక వ్యక్తి మొదట విశ్వాసి అయినప్పుడు వారి జీవితం ప్రభువుతో ఎదుగునట్లు అతనిని పెంచాలి. ప్రోత్సహించాలి. విశ్వాసులందరూ వారి జీవితంలో ప్రభువుతో ఎలా నిలవాలో వారికి నేర్పించాలి. అప్పుడు తన జీవితాలనుండి దారి తొలిగకుండా, నిరుత్సాహం చెందకుండా వారిపట్ల దేవుడుద్దేశించిన పరిచర్యను వెదకి అనుసరించగలుగుతారు.

పరిచర్యకు ఐదు విధాల పరిచర్యా పాత్రః పరిచార్యనికి పరిశుద్ధులకు సహాయం చేసి వారిని సిద్ధం చేస్తుంది ( ఎఫెసి 4:11-14) యేసు పరలోకానికి తిరిగి వెళ్ళడానికి సిద్ధపడుతు మీరు పరలోకమునకు వెళ్ళి సకల జనులకు శిష్యులను చేయండి అని తన శిష్యులకు చెప్పాడు (మత్తయి 28:19-20)

అపొస్తలుడైన పౌలు కూడా ఇతరులకు శిక్షనిస్తే తర్వాత వారు ఇతరులకు బోధించడంలోని ప్రాముఖ్యతను గూర్చి నొక్కి చెప్పాడు (2తిమోతి 2:2) ఒక సంఘంలో పరిణితి చెందిన విశ్వాసులంటే ఆ సంఘం సమాజం మీద ఎంతో ప్రభావం గలిగి వుంటుంది.

అన్ని సంఘాల్లోను శిష్యులను చేసే ప్రయత్నలుంటే అది విశ్వాసులందరూ తమ విశ్వాసంలో బలంగా ఎదుగునట్లు సహాయం చేస్తుంది. అలా చేసినప్పుడు అన్ని సంఘల్లోను మతాన్ని నమ్మినవారుగాక విశ్వాసంగల శిష్యులుంటారు. పరిణితి గల ప్రవర్తన, నీతిగల నాయకులనుగా శిక్షణనివ్వాలన్న దర్శనం సంఘానికి వుంటే, వారు దేవుని వాక్యంలో బాగా పరిపక్వత చెంది, సమాజం మీద గొప్పప్రభావం చూపలవారిగి సమర్ధవంతమైన సంఘంగా వుంటుంది

**వివరించాల్సిన ముఖ్యాంశాలు**

- శిష్యులను చేసే విధానం
- పరిణితి గల నాయకులను తయారుచేయడం
- క్రైస్తవులు చిన్న బృందాలకు జతచేయడంలోని ప్రాముఖ్యత

**పుస్తకాల నుండి సూచించిన బోధనలు :**

- పరిచర్యా పుస్తకం (బోధన నం.4) పరిణితి గల విశ్వాసులు గల సంఘాన్ని కట్టుట
- పరిచర్యా పుస్తకం ( బొధన నం. 23) మన విశ్వాసం యొక్క చివరి మూడు పునాదులు (అనుబంధం బి)
- నాయకత్వం; శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యాంశాలు (బోధన నం. 18) ఒక మంచి సంఘనాయకునికి చిన్న బృందాలు కలిగి వుండాల్సిన ప్రాముఖ్యత తెలుసు).
- పరిచర్యా పుస్తకం (బోధన నం17) మంచి నాయకునికి వుండే ప్రభావం, లేక అన్వయాలు పరిచర్యా పుస్తకం (బోధన నం 33) పన్నెండు మంది సిద్దాంతం

(అనుబంధం)

**4. బలమైన నాయకత్వ జట్టులను కట్టుట**

**అంశాన్ని గూర్చిన సమీక్ష :**

మంచి నాయకులతో నిండివున్న సంఘం శక్తివంతంగా, ఉపయోకరమైనదిగా ఎదుగుతుంది. నాయకులుగా శిక్షణనిచ్చి, వారిని సిద్ధపరచడం సీనియర్ పాస్టర్ గారి పాత్రలో ముఖ్యభాగం. ఆ సంఘం బాగా ఎదగాలంటే ఇది ముఖ్యాంశంగా ఆయన ఎంచాలి.

ఎక్కువమంది రక్షణ పొందినప్పుడు వారిని సంఘసభ్యులనుగా చేర్చాలి. ఆది సంఘంలో కూడా కొత్తగా రక్షణ పొందిన వారిని సంఘంలో చేరుస్తూ వుండేవారు (ఆపొ 2:47)

బలమైన పాస్టర్ల జట్టుగా శిక్షణనివ్వడం వలన నూతనంగా ప్రభువును నమ్మినవారిని వారు మరింతగా ఎదుగునట్లుగా నడిపించి వారు విశ్వాసంలోనికి వచ్చినప్పుడు వారిని శిష్యులనుగా చేయగలరు.

చిన్న బృందం నాయకులను వారం మధ్యలో బైబిలు అధ్యయన బృందాలను నడిపే కాపరి హృదయం గల వారిగా తయారుచేస్తే, సంఘ సభ్యులకుండే కాపరి అవసరాలన్నీ వారు తీర్చగలరు, సంఘ సంఖ్యలో ఎదిగేకొద్ది చిన్నబృందాలు మరింత ప్రాముఖ్యమైన అవుతాయి, వారం మధ్యలో జరిగే సహవాస బృందాలు సంఘ సభ్యులు విశ్వాసంలో ఎదగడానికి సహాయం చేస్తాయి. క్రైస్తవులందరూ క్రమమైన సహవాస కూడికలు (హెబ్రీ 10:24-25), చిన్న బృందాల నిర్వహణా ప్రాముఖ్యతను బైబిలు స్పష్టంగా చెబుతుంది.

ఆది సంఘంలో గృహ సహవాస బృందాలు సంఘంలో ముఖ్యపాత్రను పోషించాయి. (అపొ 2:46;5:420 మూడవ అంశంలో పన్నెండుమంది శిష్యత్వపు మాదిరి సిద్ధాంతంలో సీనియర్ పాస్టర్‌గారు పన్నెండుమంది పాస్టర్లగల చిన్న బృందాలు , ఇతర నాయకులు శిష్యులను శిక్షణ నిచ్చునట్లు వారికి శిక్షణనిచ్చి, ఎలా తయారుచేయాలో చర్చించాం. ఈ విధంగా సహవాస చిన్న బృందాలు సంఖ్యలో ఎప్పుడు పెంపొందితూ వుండాలి (తిమోతి 2:2)

నాయకులకు శిక్షణ నివ్వడం హడావడిగా గాక దీర్ఘకాలం జరగాల్సిన అంశం. యేసుప్రభువు కూడా పన్నెండుమంది శిష్యుల కు దాదాపు మూడు సం॥లు శిక్షణనిచ్చాడు మంచి నాయకునికి భావికాల నాయకునిగా అభివృద్ధి చెందాలంటే వారిలో సేవకుని హృదయాన్ని పెంపొందిచాలి (మత్తయి 20:25-28). పరిచర్య అంతటిని ప్రేమ చేయడం నేర్చుకోవాలి ( కొరింధి 13:1-8).

చివరిగా, నాయకులుగా నియమించే విషయంలో సంఘనాయకులు దేవుని కొరకు వేచి వుండాలి ( 1తిమోతి 3:8-10; 3:6; 5:22 యాకూబు3:1) నాయకులనుగా నియమించబోయేవారిలో బోధించు ఆత్మను వున్నాదో లేదో గమనించాలి.

**వివరించాల్సిన ముఖ్యంశాలు :**

- సంఘంలో నాయకులనుగా శిక్షణనిచ్చి, ఉపదేశించాల్సిన ప్రాముఖ్యత.
- సీనియర్ పాస్టర్ గారు ముఖ్యమైన నాయకుల కోసం తన జీవితాన్ని పెట్టుబడిగా పెట్టాల్సిన ప్రాముఖ్యత.

- చిన్నబృందాల నాయకులనుతయారు చేయడంలో ప్రాముఖ్యత, పుస్తకాలనుండి సూచించిన బోధనలు
- పరిచర్యా పుస్తకం (బోధన నం. 18) పలుకుబడి ప్రాధాన్యం గల నాయకునిగా వుండుట.
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకాలల ముఖ్యాంశాలు (బోధన నం.10) మంచి నాయకుడు ఇతర నాయకులను నియమించడంలో వివేకం కలిగి వుండాలి.
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యంశాలు (బోధన నం. 19) మంచి నాయకుడు ఇతరులకు మాదిరిగా వుండాలి.
- పరిచర్యా పుస్తకం (బోధన 19) ప్రయోజనకరమైన పరిచర్యా జట్టులను కలిగి వుండాలి.

**5. క్రీస్తు శరీరాన్ని పరిచర్యా పనికి సిద్ధపరుచుట**

( పరిశుద్ధాత్మలో బాప్తిస్మ ప్రాముఖ్యతతో సహా అంశాన్ని గూర్చిన సమీక్ష ప్రతి విశ్వాసికి తన జీవితాన్ని గురించిన సాటిలేని దేవుని ప్రణాళికను, లక్ష్యాన్ని కలిగి వుండాలి (ఎఫెసి 2:10) ప్రతి విశ్వాసిని దేవుడే ఎంచుకొని, క్రీస్తు శరీరంలో వుంచుతాడు. అపొస్తలుడైన పౌలు సంఘాన్ని మానవ శరీరంలతో పోల్చాడు (1 కొరింధి 12:12-26) ఆ శరీర ప్రతి అవయవం అవసరమైనదే. క్రీస్తు శరీరం ఎదుగుదలకు మనమందరం నిర్వహించాల్సిన పాత్ర వున్నది.

క్రీస్తు శరీరంలో నానా విధాలైన వరాలున్నాయి కాని ఒకే ఆత్మ, నానా విధాలైన పరిచర్యలు, ఒకే ప్రభువు, నానా రకాలైన కార్యకలాపాలు కాని అన్నింటిలో ఒకే దేవుడు పనిచేస్తున్నాడు. విశ్వాసులందరి మేలు కొరకు ప్రతి ఒక్కరికి ఆత్మ ప్రత్యేక్షత అనుగ్రహించబడింది అని (1 కొరింధి 12:4-7) అలాగే ఆయన చిత్త ప్రకారం ఆత్మ వరాలు ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా అనుగ్రహింపబడ్డాయని అపొస్తలుడైన పౌలు స్పష్టంగా వివరించాడు (1 కొరింధి 12:11).

ప్రతి విశ్వాసికి దేవుడు విశ్వాసాన్ని ఒక పరిమాణంలో వారికిచ్చిన కృప ప్రకారం వివిధ వరాలను అనుగ్రహిస్తాడని బైబిలు తేటపరుస్తోంది ( రోమా 14:4-5). విశ్వాసులందరూ వారి వరాలనుపయోగించాల్సిన ప్రాముఖ్యతను అపొ॥ కూడా వివరించాడు (రోమా 12:6) ప్రతి విశ్వాసి తమ వరాలను ఉపయోగిస్తే క్రీస్తు శరీరరం ఎదగడమే గాక, జ్ఞానాభివృద్ధి చెందుతుంది ( ఎఫెసి 4:16) ఈ కారణంగానే యేసు కొందరిని అపొస్తలులుగాను, కొందరిని కాపరులుగాను , ఉపదేశాకులుగాను క్రీస్తు శరీరంలో జ్ఞానాభివృద్ధి నిమిత్తం పరిచర్యలో సిద్ధపరిచాడు ( ఎఫెసి 4:11-12) ఐదు రకాలైన పరిచర్యలో వున్నారు విశ్వాసులు జీవితాలపట్ల దేవుని ప్రణాళికను ఉద్దేశాన్ని వారు నెరవేర్చునట్లు వారిక జ్ఞానాభివృద్ధి కలిగించి, వారిని సిద్ధపరిచడం వారి ప్రధాన పాత్ర. ప్రతి క్రైస్తవునికి ఒక పరిచర్యా పని, ప్రాంతం ఉన్నాయి. విశ్వాసులందరికీ పరిశుద్ధాత్మలో బాప్తిస్మం ముఖ్యమని అది ఇతరులకు సాక్ష్యమిచ్చుకు సాధికారతనుల ఇస్తుందిని ఉపదేశించడం ముఖ్యం ( అపో 1:8)

**అంశాన్ని గూర్చిన ముఖ్యాంశాలు**

- క్రైస్తవులందరూ దేవుని సేవ చేయునట్లు ప్రోత్సహించాల్సిన ప్రాముఖ్యత.

- క్రైస్తవులందరూ వారి పరిచర్యా పిలుపును నెరవేర్చునట్లు సిద్ధపరచడానికి సహాయం చేయుట.
- విశ్వాసులందరూ తమ ఆత్మ వారాలను ఉపయోగించునట్లు అవకాశాలను కల్పించుట
- పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందడంలోని ప్రాముఖ్యత, పుస్తకాలనుండి సూచించిన బోధలు
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యంశాలు (బోధన నం6) మనం సేవచేయడిని పిలువబడ్డాం.
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ముఖ్యంశాలు (బోధన నం6) మంచి నాయకుడు ఇతరులకు ఉపదేశం చేస్తాడు
- పరిచర్యా పుస్తకం (బోధన 20) క్రీస్తులో శరీరంలో నీకు తగిన స్థానాన్ని కనుగొనేందుకు సహాయంకరమైన 7 కీలకాంశాలు
- నాయకత్వం, శిష్యత్వం పుస్తకంలోని ( బోధన నం. 8) రాజ్యశక్తి పరిచర్యా పుస్తకం (బోధన9) పరిశుద్ధాత్మను పొందుట.
- విశ్వాసులందరూ తమ విశ్వాసాన్ని పంచుకొనునట్లు సిద్ధపరచుట

**అంశాన్ని గుర్చిన సమీక్ష :** ఏంచేయాలో నిర్ణయించుకోవలెను లోయలో బహుజనసమూహాలున్నాయి. పంట కోతకు వచ్చియున్నది ( యోహాను 4:35) కాని కోత పనివారు కొద్దిగా వున్నారు (లూకా 10:2) అని యేసు చెప్పాడు. చాలా దేశాల్లో ప్రభువునెరుగని ప్రజలు అధికశాతం మంది వున్నారు. వారు నరకానికి నాశనానికి నడిపే విశాలమార్గంలో పయనిస్తున్నారు.

క్రైస్తవులందరూ ఆత్మలను జయించువారై వుండునట్లు, వారు ఇతరులకు సాక్ష్యం చెప్పు పరిశుద్ధాత్మ మీద ఆధారపడి వుండేవారగా సంఘం వారి దగ్గర వెళ్లి వారిని సిద్ధిపరచాలి. (1కొరింధి 2:1-5; లూకా 21:14-15)

ఈ విషయాన్నిగూర్చి "వారు విశ్వసింపని వారికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిన ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు ? అని అపొ॥ పౌలు రాశాడు (రోమా 10:14) ప్రతి విశ్వాసికి సౌవార్తిక వరం లేనప్పుడు, ప్రతి విశ్వాసి తమ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవాలి. నిర్మలమైన మనసాక్షి కలిగినవారై, మీలో వున్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగును ప్రతివానికిని సాత్వికముతోను, భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండుడి అని పేతురు రాశాడు (1పేతురు 3:15-16) ఆత్మలను జయించడంలోని ప్రాముఖ్యత పౌలుకు తెలుసు (1కొరింధి 9:19-23). అయన యువకుడైన తిమోతికి రాసిన ప్రతికలో ''వాక్యమును ప్రకటించుము, సమయమందును, అసమయమందును ప్రయాసపడుము, సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము బుద్ధి చెప్పుము'' అని రాశాడు పౌలు (2తిమోతి 4:2)

అయిదు రకాల పరిచర్య విశ్వాసితన విశ్వాసానికి ఇతరులతో పంచుకొనేటట్టు సిద్దపరచడం ఒక ముఖ్యంశం, సంఘనాయకులందరూ తప్పిపోయిన వారి దగ్గరకు వెళ్లి వారిని దేవుని కొరకు ఆకర్షించాలన్న హృదయం కలిగి వుండాలి. తప్పిపోయిన వారికి సువార్త సందేశాన్ని

చెప్పాలన్న ఆసక్తి నాయకునికి వుంటే తన సంఘంలో వున్నవారిలో కూడా తన ఆసక్తిని కలిగించాలి. విశ్వాసులందరూ రోగుల కొరకు ప్రార్థించునట్లు (మార్కు 16:17-18). ఆ బోధననుసరించి అద్భుతాలు జరుగునట్లు ఎదురుచూడాలి. (మార్కు 16:20)

సంఘంలో సౌవార్తిక శిక్షణ కోర్సులను నిర్వహిస్తే విశ్వాసులను ఆత్మలను జయించువారినిగా సిద్ధపరిచి ఆ పనిలో వారిని పంపించవచ్చు. ప్రతి నెల ప్రతి సంఘం సభ్యుడు ఒక వ్యక్తిని ప్రభువు దగ్గర నడిపిస్తే ప్రతినెల ఆ సంఘం రెట్టింపుగా ఎదుగుతుంది.

**అంశాన్ని గూర్చిన ముఖ్యాంశాలు**

- తప్పిపోయిన వాని సందేశంతో కలుసుకోవలసిన అవశ్యకత
- క్రైస్తవులందరిని సౌవార్తికతకు సిద్ధపరిచి,పంపించాల్సిన అత్యవసరత
- పరిశుద్ధాత్మ శక్తిలో బోధించుటకు, సాక్ష్యం చెప్పడంలోని ప్రాముఖ్యత
- క్రైస్తవ క్షమాపణ ప్రాముఖ్యత ప్రశ్నలకు జవాబు చెప్పగలగు పుస్తకాలనుండి సూచించిన బోధలు
- పరిచర్యా శిక్షణా పుస్తకం (బోధన 11) కృపా సువార్త
- పరిచర్య పుస్తకం ( బోధన 8) మనం సువార్త బోధిస్తుండగా సూచకక్రియలు మహాత్కార్యాలు జరుగుట
- పరిచర్యా పుస్తకం (బోధన 21) సౌవార్తికత పరిశుద్ధాత్మ నడిపింపు పుస్తకములోని భాగాలు
- పరిచర్యా పుస్తకం ( బోధన 26) ప్రజలు విశ్వాసంలోనికి వచ్చునట్లు ధర్మశాస్త్రమునుపయోగించుట

**7. అభివృద్ధి చెందుచున్న సంఘం యొక్క కీలకాంశాలు:**

**అంశాన్ని గూర్చిన సమీక్ష :**

సమాజమంటే ప్రేమించు, సేవచేయడానికి సమర్పించుకొని, జీవితంలో తప్పిపోయిన వారిని దర్శిస్తూ వుండే సంఘం అనేక జీవితాలపై ప్రభావం చూపగలుగుతంది. అనుదినం క్రీస్తును నమ్మినవారి సంఖ్య సంఘానికి జతచేయబడుతూ, వారు సంఘ జీవితంలో చురుగ్గా పాలుపంపులు పంచుకొనేవారు క్రైస్తవుడు తన విశ్వాసం ఎదగాలన్నా వారి సమర్ధలన్నీ నెరవేర్చాలన్నా వారు తప్పనిసరిగా స్థానిక సంఘంలో స్థిరంగా వుండాలి.

క్రైస్తవులందరూ వారు ఎదిగి విశ్వాసంలో బలంగా వుండాలంటే ఇతర విశ్వాసులతో సహవాసం కలిగి వుండాలి. ( హెబ్రి 19:23-25). స్థానిక సంఘంలో స్థిరంగా వుండే విశ్వాసులు వారి వృద్ధాప్యంలో కూడా ఫలిస్తూ వుంటారు (కీర్తన 92:13-14).

సంఘం అసంపూర్ణతతో చేయబడింది గనుక ఏ సంఘం ఎప్పుడూ పరిపూర్ణమైనదిగా వుండదు. ప్రతి తన సంఘసహవాసాన్ని కట్టడానికి ప్రతి నాయకుడు దేవుని జ్ఞానాన్ని ఆయన నిర్దేశాన్ని వెదకాలి. అప్పుడు వారి సంఘం అభివృద్ధి చెందుతూ,సమతుల్యంగా వుంటూ, ప్రజలు దేవునితోను, ఇతరులతోను సత్సంబంధాలు కలిగి వుంటారు. బైబిలు ఆధారితమై, ఆత్మ నింపుదల గల సంఘం విశ్వాసులు తమ ఆత్మ నింపుదల గల వరాలను ఉపయోగిస్తూ,

ఈ లోకంలో దేవుని రాజ్యం విస్తరిస్తుస్థిరంగా కట్టబడాలంటే తనలోని విశ్వాసులను ప్రోత్సహిస్తూ, వారికి సాధికారతనినివ్వాలి. యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాస వ్యర్ధమే అని బైబిలు బోధిస్తుంది (కీర్తన 127:1)

"అభివృద్ధి చెందుతున్న సంఘంలో విశ్వాసులు తమ పరిచర్య పిలుపులను నెరవేర్చాలంటే వారు తమ విశ్వాసంలో ఎదుగునట్లు వారిని ప్రోత్సహించి, సిద్ధపరచాలి. ఏ రెండు సంఘాలు ఎప్పుడూ ఒక్కటిగా వుండవు. స్థాపించబడిన ప్రతి సంఘం తానున్న ప్రాంతానికి, ఆ సమాజంలో జీవిస్తున్నవారికి, ఆసంఘానికి హాజరువుతున్న వారికి తగిన విధంగా, తన సొంత విధానంలో, సాటిలేని విధంగా కొనసాగుతూ వుంటుంది. ప్రతి సంఘనాయకుడు ఆ సంఘాన్ని దేవుని ప్రణాళికను, ఆయన వ్యూహాలేమిటో వెదకుతూ వాటిని సమాజానికి అందిస్తూ, వాటిని నెరవేరుస్తూ సంఘాన్ని కట్టాలి. ఇందుకు సంఘ జీవితంలో ముఖ్యమైన భాగాలుంటాయి. ప్రధానమైన విలువలు ఆ సంఘంలో భాగంగా వుంటియి. వాటిని పూర్తిచేయాల్సిన ముఖ్యాంశాల్లో వివరించబడ్డాయి.

**అంశాన్ని గూర్చిన ముఖ్యాంశాలు:**

- సంఘ సమాజ అవసరాలను తీర్చాలి.
- సమాజంలో అనుకూలతలు లేని వారి విషయంలో అనుసరణీయమైన మార్గాలలో శ్రద్ధ తీసుకోవాలి.
- సంఘం ఎప్పుడు సువార్త బోధన ప్రధానంగా ఎంచాలి.
- సంఘంలో తప్పనిసరిగా ఐక్యత కొనసాగేటట్టు చూడాలి.
- ప్రజలు ఆశతోను, సత్యముతోను ఆరాధించునట్లు కూడికలను నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించాలి.
- సామాజం కోసం ప్రార్థన, విజ్ఞాపన ప్రాముఖ్యతను సంఘం వివరించాలి.
- ప్రజలు ఉదాహరణతో ఇచ్చునట్లు సంఘం వారిని ప్రోత్సహించాలి.
- విశ్వాసులంరూ శిష్యులయ్యే అవకాశాలను సంఘం కల్పించాలి.
- విశ్వాసులందరూ తమ పరిచర్యా వరాలను ఉపయోగించునట్లు సంఘం వారిని స్థిరపరచి వారికా అధికార్యిన్నివ్వాలి.
- సంఘానికి హాజరవుతున్నవారికి పరిచర్య చేయగల అవకాశాలు కల్పించాలి
- అభివృద్ధి చెందుతున్న సంఘం సువార్త ప్రకటనలోను, సంఘ స్థాపనలోను చురుగా వుండాలి.

**పుస్తకాల నుండి సూచించిన బోధనలు :**

- పరిచర్యా (బోధన 2) "చర్చ్ ఆఫ్ హోప్" ముఖ్య విలువలు.
- పరిచర్యా పుస్తకం ( బోధన 3) మీ సమాజంలో ప్రభావం గల సంఘంగా ఎలా వుండగలదు.
- పరిచర్యా పుస్తకం (బోధన 1) సంఘస్థాపన సమయంలో అనుసరించాల్సిన విషయాలు.

**8. ఆరునెలల సావార్తిక శిక్షణ పాఠశాలలను నిర్వహించడానికి పరిచర్య పుస్తకాలను వుపయోగించుట**

**అంశాన్ని గూర్చి సమీక్ష:**

క్రైస్తవులందరు తమ విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడానికి తమకున్న పరిచర్య వరాలను ఉపయోగించునట్లు వారికి శిక్షణనిచ్చి వారిని సిద్ధ పరచాలని బైబిలు స్పష్టంగా వివరిస్తోంది.

క్రైస్తవులు దేవుని వాక్యాన్ని చదువుట ద్వారా, పరిచర్యకు, తమనుతాము సిద్ధపరుచుకోవడంలో వారు చురుగ్గావున్నట్లు వారు ఇతరులకు పరిచర్య చేయుగలుగునట్లు వారికి శిక్షణనివ్వల్సిన అవసరతను అపొ॥ పౌలు నొక్క వక్కాణించాడు. ఇంకా "దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉ పదేశించువానికగాను నిన్ను నీవే కనబరుచుకొనుటకు జాగ్రత్త పడుము'' (2తిమోతి 2:15) అని కూడా రాశాడు

"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కారమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పుదిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకు ను ప్రయోజనకరమైన యున్నది అని కూడి వివరించాడు పౌలు ( 2తిమోతి 3:16-17)

పౌలు ఐదు రకాల పరిచర్యప్రాముఖ్యతలను నొక్కి చెప్పుతూ క్రైస్తవులందరూ తమకున్న ఆత్మ పరిచర్య వరాలను ఉపయోగంచునట్లు వారిని ప్రోత్సహించాలి. విశ్వాసులందరికి పరిచర్య పనికి శిక్షణనిచ్చి సిద్ధపరచాలి అని చెప్పాడు.

మనమందరం విశ్వాస విషయంలో దేవుని కుమారునికి గూర్చిన జ్ఞాన విషయంలోను ఏకత్వం పొంది పరిపూర్ణ పురుషులమగువరకు అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు ఆయన ఈలాగు నియమించెను.

పరిశుద్ధులు సంపూర్ణలగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగటకును, ఆయన కొందరిని అపొస్తలుగాను కొందరిని ప్రవక్తలను గాను, కొందరని సువార్తకులను గాను నియమించెను ( ఎఫెసి 4:11-13) అని పౌలు రాశాడు

ఆయన ఇంకా యువకుడైన కాపరి తిమోతికి ఇలా రాశాడు

నీవు అనేక సాక్షల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యములగల నమ్మకమైన మనుష్యలకు అప్పగింపుము (2తిమోతి 2:27)

క్రైస్తవులందరూ వారికున్న పరిచర్యా వరాలను ఉపయోగించాల్సిన ప్రాముఖ్యతను కూడా పౌలు నొక్కి చెప్పాడు.

మనకునుగ్రహింపబడిక కృప చొప్పున వేర్వురు కృపావరములై కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణ చొప్పున ప్రవిచింతము, పరిచర్యతే పరిచర్యలను, బోధించువాడైతే భోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను

పని కలిగి వుందుము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను మనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను (రోమా 12:6-8)

కాగా తమ సంఘాలకు హాజరగువారందరికి తమ పరిచర్య వరాలను వుపయోగించే అవకాశాలను కల్పించి తమ విశ్వాసాన్ని పంచుకొనినట్లు. సాధికారతనిచ్చునట్లు సంఘనాయకులు, పాస్టర్లందరు ప్రత్నించాలి.

ఆరునెలల సౌవార్తక కోర్స్ (అనుబంధం 1) దీనికి జత చేయండి. దీని క్రింది విధానాలలో ఏ విధంగానైన నిర్వహించవచ్చు. దేవుడు తన రాజ్యము నిమిత్తము మీ పనినంతటి దీవించుగాక.

ప్రతి శనివారం (ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 6 గం॥ల వరకు) సంఘ నాయకులకు శిక్షణనిచ్చుటకు ఆదర్శవంతంగా వుంటుంది. వారం మధ్యలో గృహబృందాలకు వారంలో ఒకరాత్రి ( సాయంత్రం 7గం॥ల నుండి 9.30 ని॥లకు వరకు)

ప్రతి ఆదివారం మధాహ్నం సంఘ సభ్యులందరికి (1.30 నుండి 5 గం॥ల వరకు) పూర్తి కాల పాస్టర్లకు, వారానికొక పూర్తి రోజు ( బుధవారం ఉదయం 9.30ని॥ లనుండి సాయంత్రం 4గం॥ల వరకు ) పూర్తికాల బైబిలు అధ్యాన పాఠశాల / కాలేజివారంలో 3-5 రోజులు (రోజుకు 4 సెషన్లుగా)

## అనుబంధం 1
## సౌవార్తిక శిక్షణ పాఠశాలు
( ఆరునెలల సౌవార్తిక శిక్షణ కోర్స్‌కు సూచన)

| (శిష్యత్వపు పుస్తకం) | | **(పరిచర్య పుస్తకం) (నాయకత్వపు పుస్తకం)** |
|---|---|---|
| వారం | అంశాలు | **ఉపయోగించుదగు బోధనలు** |
| 1) | ప్రార్థన ప్రాముఖ్యత | D.M. / (బోధన నం. 30) |
| | దేవుని వాక్యం మీద మీ జీవితాన్ని కట్టుకొనుట | D.M./ (పరిచం) |
| 2) | ప్రేమ సర్వోత్తమైనది | M.M./ (బోధన నం. 7) |
| | ఇతరులకు సేవ చేయుటలో ప్రాముఖ్యత | D.M./ (బోధన నం. 6) |
| | | D.M./ (బోధన నం. 20) |
| 3,4) | సౌవార్తికతను గురించిన దేవుని హృదయం | D.M./ (బోధన నం. 5) |
| | సులభమైన సువార్త సందేశం | M.M./ (బోధన నం. 13) |
| | పరిపూర్ణ సువార్త సందేశం | M.M./ (అనుబంధం డి) |
| | నిరీక్షణా సువార్త | M.M./ (బోధన నం. 10) |
| | కృపా ప్రార్థన | M.M./ (బోధన నం. 11) |
| 5,6) | 90% మంది క్రైస్తవులు క్రీస్తు కోసం ఎవరిని ఎందుకు జయించలేరు | M.M./ (బోధన నం. 21, అంశం 11) |
| | ఆటంకాలను జయించుట (కఠినమైన ప్రశ్నలకు జవాబు) | M.M./ (బోధన నం. 21, అంశం 11) |
| | ఆత్మలను జయించుటకు కీలకాంశము (సౌవార్తికరణకు అనేక మార్గాలున్నాయి) | M.M./(బోధన నం.21,అంశం 11) |
| | ప్రజలు విశ్వాసంలోకి వచ్చినట్లు ధర్మశాస్త్రమును ఉపయోగించుట. | M.M./ (అనుబంధం ఇ) |

| | |
|---|---|
| 7) సౌవిర్తకతకు సంబంధించిన | M.M./ (బోధన నం. 1) |
| నట్లు తప్పిపోయినవారిని | |
| గురించి దేవుని హృదయము | D.M./ (బోధన నం. 3) |
| 8) మన సిద్ధాంతపరమైన నమ్మకాలు | M.M./ (బోధన నం. 4, భాగం.2) |
| | M.M./ (అనుబంధం బి) |
| 9,10) మన క్రైస్తవ విశ్వాసానికి | M.M./ (బోధన నం.4,భాగం బి) |
| ఆరు పునాదులు | M.M./ (అనుబంధం బి) |
| 11) పరిశుద్ధాత్మను పొందుట | M.M./ (బోధన నం. 9) |
| ఆత్మ వరాలు | |
| 12) మనం బోధిస్తుండగా జరిగే | M.M./ (బోధన నం. 8) |
| సూచకక్రియలు, మహత్కార్యాలు | |
| దేవుని రాజ్య శక్తి | D.M./ (బోధన నం. 8) |
| 13) అభివృద్ధి చెందిన సంఘ | M.M./ (బోధన నం. 2) |
| ముఖ్య విలువలు | |
| పరపతి గల సంఘంగా ఎలి ఉండగలం | D.M./ (బోధన నం. 31) |
| 14,15) క్రైస్తవులందరిని వారి పరిచర్యా | M.M./ (బోధన నం. 20) |
| పిలుపులోనికి నడిపించుట | |
| ప్రతి క్రైస్తవుడు తన ఆత్మ వరాలను | M.M./ (అనుబంధం జి) |
| తెలుసుకొనుట | |
| శిష్యులు చేయు విధానం | L.M./ (బోధన నం. 9) |
| పన్నెండుమంది సిద్ధాంతం | M.M./ (అనుబంధం ఎల్) |
| 16, 17) దర్శనం గల నాయకుని వుండుట | L.M./ (బోధన నం. 1) |
| మంచి నాయకుని లక్షణాలు | M.M./ (బోధన నం. 15,16) |
| అభివృద్ధ పరచుకోవలసిన క్రైస్తవ | M.M./ (బోధన నం. 19) |
| ప్రవర్తనా భాగాలు | |
| లక్ష్యాలను నిర్ణయించడంలోని | L.M./ (బోధన నం. 19) |
| ప్రాముఖ్యత | M.M./ (అనుబంధం జె) |
| | M.M./ (అనుబంధం కె) |

| | | |
|---|---|---|
| 18,19) | ప్రయోజనకరమైన పరిచర్య జట్టులను కట్టుట | M.M./ (బోధన నం. 19) |
| | చిన్న బృందాల ప్రాముఖ్యత | L.M./ (బోధన నం. 18) |
| | నాయకులను నియమించడంలో వివేకం | L.M./ (బోధన నం. 10) |
| | పోరాట తీర్మానం (ఐక్యతను కొనసాగించడానిక కీలకం) | MM/(అనుబంధం హెచ్) |
| | సంఘస్థాపన విషయంలో తీసుకోవల్సిన అంశాలు | M.M./ (అనుబంధం ఐ) |
| 20) | ముందు వరుసలో వుండుట | M.M./ (అనుబంధం ఎ) |
| | జయించగలనన్న విశ్వాసం | D.M./ (బోధన నం. 2) |
| | మన క్రైస్తవ జీవితాన్ని బలంగా పూర్తిచేయుట | M.M./ (అనుబంధం సి) |
| 21) | సంఘ నాయకులకు ఏది ముఖ్యమో అన్న సమీక్ష | D.M./(బోధన నం. 26) |

(ఒక వారం అగ్ని సమావేశం (Fire Conference) (భారతదేశం, కెన్యా)

ఆరునెలల శిక్షణ పాఠశాల కోర్స్‌లో పాస్టర్లనుప్రోత్సహించడానికి వారిలో సౌవార్తికాసక్తిని రంగలించడానికి ఒక అగ్ని సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఇది శిక్షణ పాఠశాల రెండవ సంఘంలో జరిగిస్తే బాగుటుంది.

**Abbrevations:**
M.M - Ministry Manual
D.M. - Discipleship Manual
L.M. - Leadership Manual

# సువార్త అగ్ని

పనిచేయు విధానమును తెలియజేయు చిన్న పుస్తకము



**-: విషయ సూచిక :-**

సువార్తను తెలియజేయుటకు కొన్ని ప్రయోజనకరమైన దేశములో ఉజ్జీవాని చూచుటకు ప్రార్థన యే మూలం.

1. శ్రేష్టమైనది ప్రేమ.

2. దేవుని రాజ్యపు శక్తి (పరిశుద్ధాత్మను పొందుకొనుట).

3. కృపా సువార్త.

4. సువార్త ప్రకటించుటలో అద్భుతాలు.

5. సూచక క్రియలు మాదిరికరమైన బైబిల్ భోధన అంశాలు (జక్కయ్య).

6. ఎందుకు 90% క్రైస్తవులు ఇతరులను క్రీస్తు వైపుకు నడిపించడము లేదు.

7. జాన్ హార్పర్ (ఒక నిజమైన విశ్వాస వీరుడు).

**1. సువార్త అందజేయుటకు కొన్ని మూల సూత్రాలు:-**

పరిశుద్ధాత్మ నడిపింపు కలిగి పరిచర్య చేయుట చాలా ప్రధానమైనది. (దేవుని నియమాకానికే అధిక ప్రాధాన్యత) దైవ ప్రేరణతో నడిపించబడు స్థలలల్లో సువార్త ప్రకటించుట సరియైన సమయములో సరియైన స్థలంలో ప్రకటించుట ఫలభరితమైన సువార్త వ్యాప్తికి మూలం అని యేసు చెప్పెను.

అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. యోహాను 16 : 13

**కీర్తన 37లో ఇలా చదువుతాము:-**

" ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును". కీర్తన 37 : 23

**అపొస్తలుడైన పౌలు ఇలా వ్రాసాడు:-**

దేవని ఆత్మ చేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులైయందురు. రోమా 8 : 14

యెహాను సువార్త 4 అధ్యాయములో మనం చూస్తాము. దైవ నిర్బంధము కలిగి యేసు ఎలా గలిలయదేశమునకు వెళ్ళు ప్రయానములో సమరయ మార్గమున వెళ్ళవలసివచ్చెను అక్కడ ఆయన యాకోబు బావి యొద్ద ఒక సమరయ స్త్రీ తటస్థించెను. ఈ సమరయ స్త్రీ యేసును కలుసుకొన్న తరువాత ఆమె జీవతం పూర్తిగా రూపాంతరము చెంది ఆ ఊరిలోని అనేకులను క్రీస్తు యొద్దకు నడిపించుటకు సహాయపడెను.

యోహాను 4 : 1-7, 39-42

యేసు వలె మనము పరిశుద్ధాత్మ నడిపింపును, గ్రహించే సున్నితమైన మనస్సు కలిగి ఉండాలి.

**2. పరిశుద్ధాత్మ మీద ఆదారపడుట వలన మనం సాక్షమిచ్చుటకు ప్రసంగించుటకు అధికారమిచ్చును.**

**అపొస్తలుడైన పౌలు వ్రాసెను:-**

బలహీనతతోను భయముతోను ఎంతో వణుకుతోను మీ యొద్ద నుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసుకొని యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినయోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగింతిని. 1 కొరింధీ 2 : 3-4

**యేసు తానే చెప్పెను:-**

" కాబట్టి యేమేమి సమాధానము చెప్పుదుమా అని ముందుగా చింతింపకుందుమని మీ మనస్సులో నిశ్చయించుకొనుడి. మీ విరోధులందరు ఎదురాడుటకు, కాదనుటకు వీలుకానీ వాక్కును జ్ఞానమును నేను మీకు అనుగ్రహింతును". లూకా 21 : 14-15

**పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలన ఒక విశ్వాసి ఇతరులకు సాక్షమిచ్చుటకు అదికారం పొందును. అపోస్తలుల కార్యములో చదువగలము.**

" పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతను బూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను. అపోస్త 1 : 8

**పరిశుద్ధాత్మతో నిరంతరం నింపబడి ఉండుట ఎల్లప్పుడు ఫలవంతమైన సాక్షిగా ఉండుటకు మూలం (సమయమందు మరియు అసమయమందు).**

అపోస్తలుడైన పౌలు వ్రాసెను " మరియు మద్యముతో మత్తు లైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మపూర్ణులైయుండుడి''. (ఎఫిసి 5 : 18)

**అపోస్తలుల కార్యములో ఇలా చూస్తాము యేసునామమును బట్టి ఎంత మాత్రమును మాటలాడకూడదు, బోధింపకూడదని ఆజ్ఞాపించి బెదిరించినపుడు శిష్యులు ప్రభువునకు ప్రార్థించగా అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.**

వారు ప్రార్థనచేయగానే వారు కూడియున్న చోటు కంపించెను, అప్పుడు వారందరు పంరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.

(అపోస్త 4 : 31)

3. దేవునితో సవాసము కలిగి ఆయనను ఆరాధించే జీవన విదానము (ప్రార్థన). యదార్థమైన హృదయము కల్గి ఉండాలి (ఇతరులకు పరిచర్య చేయుటకు దేవుని కనికరము మనకు అవసరం) దేవనితో ఉన్న అతి సన్నిహిత సంబంధము మనము ప్రకటించునప్పుడు ఎమి చెప్పాలో, ఎప్పుడు ఏవిదముగా చెప్పాలో తెలియజేసి సహాయపడును.

**దావీదు రాజు ఇలా వ్రాసెను.**

" యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును''.

(కీర్తన 37 : 4)

దావీదు దేవుని హృదయానుసారి అతని నిరంతర కోరిక దేవునితో సవాహసము కల్గి ఉండాలనీ కీర్తన 63లో ఇలా వ్రాసెను.

" దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును. నీ బలమును నీ ప్రభావమును చూడవలెనని పరిశుద్ధాలయమందు నే నెంతో ఆశతో నీ తట్టు కనిపెట్టుయున్నాను. నీళ్ళు లేకయెండియున్న దేశమందు నా ప్రాణము నీ కొరకు తృష్టిగొనియున్నది. నీ మీద ఆశచేత నిన్ను చూడవలెనని నా శరీరము కృశించుచున్నది''.

(కీర్తన 63 : 1-2)

ఎంత ఎక్కువగా దేవునితో సన్నిహిత సంబంధము కలిగి ఉంటామో అంత ఎక్కువగా దేవుని హృదయాన్ని కనికరాన్ని నశించుపోతున్న వారి యెడల మనకు కలిగి ఉంటాము.

**మత్తయి సువార్తలో ఇలా చదువుతాము:-**

'యేసు వారి సమాజమందిరములలో బోధించుచు రాజ్యసువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతివిదమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణముల యందును గ్రామములయందును సంచారము చేసెను. ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడి.

(మత్తయి 9 : 35-36)

"కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతను పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పును.

(మత్తమి 9 : 37-38)

**4. మనకు కృపా సువార్తను గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి. అప్పుడు ప్రయోజనకరముగా ఇతరులకు ప్రకటించే సామర్థ్య ఉంటుంది. మనం ప్రకటించు సువార్తలోనే దేవుని రక్షణ కృపా ప్రజల హృదయాల మీద దిగి క్రీస్తును వారి ప్రభువుగా, రక్షకుడుగా అంగీకరించుటకు శక్తినిస్తుంది.**

అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-

" సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికీ, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది". (రోమా 1 : 16)

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దాని యందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేగాని, నేను ఏ ఉపదేశరూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల **ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు.**

నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను. లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను. (I కొరింధి 15 : 1-4)

**ఈ వాక్యబాగములో మనం 4 ప్రాముఖ్యమైన సువార్త సత్యాలను చూస్తాము. ఇవి మనము ప్రకటించుటకు, తెలియజేయుటకు అవసరమైనవి.**

1. మన పాపముల నిమిత్తం క్రీస్తు శిక్ష పొందుటకు తండ్రియైన దేవుడే పంపెను.
2. క్రీస్తు సమాధిచేయబడెను.
3. దేవుడు మరణము నుండి క్రీస్తును మూడవ దినముగా లేపెను.
4. ఈ సత్యాలను విశ్వాసించుట వలన దేవుని నుండి నితీని పొందుకుంటాము.

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

" ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను. (II కొరింధి 5 : 21)

ప్రతి ఒక్కవ్యక్తి తప్పకుండ ఈ సువార్త సత్యాలను గ్రహించి రక్షణ ద్వారా వచ్చు నిత్యజీవాన్ని పొందాలి. ఎప్పుడైతే పశ్చాత్తప్తము నొంది యేసుక్రీస్తున విశ్వసించినపుడు మన పాపములన్ని క్షమించబడి దేవుని నీతిని ధరించుకుంటాము ( క్రీస్తులో మనము దేవుని నీతి అయియున్నాము) దీనికి మూలము ఆయన నీతి ఆరోపించబడినది విశ్వాసులమైన మనమందరము చనిపోయిన తరువాత పరలోకమునకు ప్రవేశ అర్హత పొందియున్నాము (మత్తయి 5 : 48). దేహము నుండి వేరు అవుట అనగా దేవునితో ఉండుట మనము వ్యక్తిగతముగా ప్రతిస్పందించుటకు పరిశుద్ధగ్రంధము అనేకమార్గాలు సూచిస్తుంది.

## I. ప్రభువు నామమున ప్రార్థించుట:-

**" ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయువాడెవడో వాడు రక్షింపబడును".**

**( రోమా 10 : 13)**

## II. క్రీస్తు యొద్దకు వచ్చుట:-

" యేసు చెప్పెను " ప్రయాసపడిన భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకురండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. (మత్తయి 11 : 28)

నా యొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయును.

(యోహాను 1 : 11-13)

## III. వ్యక్తిగతముగా క్రీస్తును అంగీకరించుట:-

ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవునివలన పుట్టినవారేగాని, రక్తమువలనైనను శరీరేచ్ఛవలనైనను మనుషేచ్ఛవలనైనను పుట్టినవారు కారు. **(యోహాను 1 : 11-13)**

## IV. క్రీస్తు మాత్రమే జీవజలాన్ని త్రాగుటకు ఇచ్చును:-

" యేసు చెప్పెను " నేనిచ్చు నీళ్ళు త్రాగువాడు దప్పిగొనడు, నేను వానికిచ్చు నాళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండుననెను. (యోహాను 4 : 14)

**ప్రతి యొక్క ప్రాణి హృదయాంతరంగమున తప్పనిసరిగా క్రీస్తుకు ప్రతిస్పందించాలి.**

" యేసు చెప్పెను" ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను, ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము. (ప్రకటన 3 : 20)

**రక్షణ మరియు నిత్యజీవం కేవలం ఉచిత బహుమానం విశ్వసించి పశ్చాత్తప్త హృదయంతో క్రీస్తు వైపుకు నడచుట ద్వారా పొందుకుంటాము.**

" మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే అది క్రియలవలన కలగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు". (అపోస్త 3 : 19)

**బైబిల్ చాలా స్పష్టముగా రక్షణలో ఉన్న రెండు ప్రాముఖ్య బాగాలను తెలుపుతుంది. పశ్చాతప్త మరియు దేవుని యందు విశ్వాసము.**

"అపోస్తలుల కార్యములో పేతురు మాటలను చదువుతాము, మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి ప్రభువు సముఖము నుండి విశ్రాంతికాలములు వచ్చునట్లు ". (అపోస్త 3 : 19)

**యేసు తానే స్వయముగా ఈ రెండింటిని పశ్చాతాప్తం మరియు దేవుని యందు విశ్వాసమును గూర్చి తన సందేశాలలో బోదించాడు.**

"మార్కు సువార్తలో ఇలా చదువుతాము " యోహాను చెరపట్టబడిన తరువాత యేసు కాలము సంపూర్ణమైయున్నది. దేవుని రాజ్యము సమీపించియున్నది, మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను. (మార్కు 1 : 14-15)

**లూకా సువార్తలో యేసు ప్రభువు పశ్చాతాప్తమును గుర్చిన ప్రాముఖ్యతను చాలా స్పష్టముగా తెలుపుతున్నాడు.**

"మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును అలాగే నశింతురు. (లూకా 13 : 3)

**సువార్త ప్రకటించుటలో అతి ప్రాముఖ్యముగా మనం విశదపరచవలసినవి రెండు పాపము నుండి పశ్చాతాప్తం మరియు యేసు క్రీస్తు నందు విశ్వాసం, ఆయనే మన రక్షకుడు, ప్రభువు (అందరి ప్రభువు).**

**నిజమైన పశ్చాతాప్తం లేకుండా చేసే విశ్వాస ప్రమాణం, నిష్పలమైన ఓప్పుకోలు.**

**నిజమైన పశ్చాతాప్తములో తప్పనిసరిగా రెండు భాగాలు ఇమిడి ఉంటాయి.**

1. **నిజమైన పశ్చాతాప్తం:-** ఎదనగా మనం పాపులమనే గుర్తించడము, సువార్తలో దాగా ఉన్న అద్భుతమైన దేవుని శక్తి ఒక వ్యక్తిని పశ్చాతాప్తమునకు నడిపించును (దేవుని రక్షణ కృపా).
2. **నిజమైన పశ్చాత్తాపంలో:-** ఎమి జరుగునంటే పాపము నుండి దేవుని వైపుకు తిరుగవలసిన భాద్యత మనదే అని గుర్తించుట. పాశ్చతాప్తం అంతరంగములో కల్గిన మార్పుకు బాహ్యముగా దేవునివైపు తిరిగి, ఆయన వైపు చూస్తూ నూతన మార్గములో పూర్ణముగా నడుచుట. దేవుని వైపు తిరుగుటలో 3 అంశాలున్నాయి. 1) పాపము నుండి మరణకార్యముల నుండి తిరుగుట, 2) దేవునివైపు మరలుట, 3) దేవున్ని సేవ, పరిచర్యలో ఆయన ఆజ్ఞాలకు విదేయత కలిగి ఉండడము.

మన పాత జీవితాన్ని విడిచి, కేవలము క్రీస్తునందున్న నూతన పునరుత్థాన జీవాన్ని హత్తుకోవాలి.

" యేసు చెప్పెను " దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు, గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్దిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ( యోహను 10 : 10)

“ గోదుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును, ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించినయెడల నన్ను వెంబడింపవలెను, అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును. ఒకడు నన్ను సేవించినయెడల నా తండ్రి అతనిని ఘనపరచును.

(యెహను 12 : 24-26)

**కేవలము యేసు క్రీస్తు ఒక్కడే పాపముల నుండి రక్షించును.**

“ మరి ఎవనివలనను రక్షణ కలుగదు, ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున **రక్షణ పొందలేము అనెను”** **( అపోస్తు 4 : 12)**

**యేసు చెప్పెను** నేనే ద్వారమును, నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటికి వచ్చును మేత మేయుచుండును.

(యోహను 10 : 9)

యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు. ( యోహను 14 : 6)

కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని.

(రోమా 3 : 24-25)

**పరిశుద్ధగ్రంథము చాలా స్పష్టముగా తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరు పాపము చేసి దేవుడు అనుగ్రహించు నీతిస్థానమును పొందలేకపోయిరి (పరలోకమునకు ప్రవేశ అర్హత) పాపరహిత స్థితి.**

“ యేసు చెప్పెను ’’ మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు. ( మత్తయి 5 : 48)

“ గోదుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును, ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించినయెడల నన్ను వెంబడింపవలెను, అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును. ఒకడు నన్ను సేవించినయెడల నా తండ్రి అతనిని ఘనపరచును. (యోహను 12 : 24-26)

“ ఏ భేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు **మహిమను పొందలేక పోవుచున్నారు ”.** **( రోమా 3 : 23)**

"హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు ". ( యిర్మయా 17 : 9-10)

**పాపము మరియు దేవుని ఉగ్రత నుండి తప్పింపబడుటకు ప్రతి ఒక్కరును పాపముల నిమిత్త పశ్చతాప్తం పొంది దేవుని యందు విశ్వాసముతో క్రీస్తునందు రక్షణ పొందాలి.**

**అపోస్తులుడైన పౌలు వ్రాసెను:-**

" ఏలయనగా పాపమువలన వచ్చు జీవితము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్యజీవము. (రోమా 6 : 23)

**యోహాను సువార్తలో మన ఇలా చదువుతాము:-**

" కుమారునియందు విశ్వాసముంచువాడే నిత్యజీవముగలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును ". ( యోహాను 3 : 36)

**పరిశుద్ధగ్రంథం చాలా స్పష్టంగా తెలియజేస్తుంది. ఏమనగా ఎవ్వరు నశించిపోవడం దేవుని చిత్తంకాదు. అందరు దేవునితో నిత్యసహవాసం కల్గివుండాలని. ఇది దేవుని ప్రేమ, దయ ( దేవుని మంచి మనస్సు ) ప్రకటించు సువార్తలో క్రీస్తు మన కొరకు చేసిన త్యాగము ప్రజలను పశ్చాతాప్తమునకు నడిపించును.**

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

"ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తుయుక్తకాలమున బలహీనులకొరకు చనిపోయెను. నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు. మంచివానికరొకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. కాబట్టి రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదము. (రోమా 5: 6-9)

**యేసు తానే స్వయంగా చెప్పెను - మనపై ఉన్న దేవుని విశిష్టమైన ప్రేమనుబట్టి తనను విశ్వసించుట వలన నిత్యజీవం దొరుకును. అయితే ప్రతి ఒకిరికి ఉన్న స్వేచ్ఛ నిర్ణయాదికారములో క్రీస్తును అంగీకరించుటకు అందరికి స్వేచ్ఛగలదు.**

**యేసుతానే చెప్పెను**

" దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు, విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు. గనుక వానికి ఇంతకు మునుపే గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును. తన క్రియలు దుష్క్రియలుగా

కనబడకుండునట్లు వెలుగునొద్దక రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవని ప్రత్యక్షపరచబునట్లు వెలుగునొద్దకు వచ్చును. (యోహాను 3 : 16-21)

**ఈ వాక్యబాగాన్ని సువార్త సందేశంతో అపోస్తులుడైన పౌలు చెప్పిన దానితో ముగిందాం.**

" కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసమువలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము''. (రోమా 3 : 28)

**మనమందరము రక్షించబదినది కేవలం కృపావలన మాత్రమే కృపావలన క్రీస్తు నందు విశ్వాసం ద్వారా అద్భుతమైన దేవుని ప్రణాళికలో ఉద్దేశంలో రక్షించబడినాము.**

**ఈ క్రింది ప్రార్థన ఒక అన్యుని క్రీస్తునకు నడిపించుటకు సహాయపడును:-**

" ప్రియమైన తండ్రి, నా పాపముల నుండి ఈ దినము నీ వైపుకు తిరుగుటకు ఇష్టపడుతున్నాను. యేసుక్రీస్తు నా పాపముల కొరకు చనిపోయి మూడవ దినమున లేచాడని నమ్ముచున్న ఈ రోజు యేసు ప్రభుని నా హృదయంలోనికి, నా జీవితంలోనికి రక్షకునిగా, ప్రభువుగా మరియు నా స్నేహితునిగా ఉండంటకు నీ పరిశుద్ధాత్మతో నింపుమని యేసు నామమున ప్రార్థిస్తున్నా ఆమెన్ ''.

**అపోస్తులుడైన పౌలు వ్రాసెను** " అదేమనగా - యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు''. ( రోమా 10 : 9)

**మన సమాజమును మార్చగల శక్తి సువార్తకు ఉన్నది అన్న సత్యాన్ని ఎల్లప్పుడు నమ్మాలి. అపోస్తులుల కార్యములో చదువుతాము.**

" కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారముచేసిరి. అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జనసమూహములు విని ఫిలిప్పుచేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా అనేకులకు పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలువేసి వారిని వదలిపోయెను, పక్షవాయువు గలవారును కుంటివారును అనేకులు స్వస్థతపొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను.

**(అపోస్త 8 : 4-8)**

**యేసు చెప్పెను:-**

" నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు, క్రొత్త బాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను''.(మార్కు 16 : 17-18)

వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి ప్రభువు వారికి సహకారుడైయుండి, వెనువెంట జరుగుచువచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను ఆమేన్. ( మార్కు 16 : 20)

**5. సువార్తను ప్రకటించుటకు సమయమందు అసమయమందు సిద్ధంగా ఉండాలి. కొన్నిసార్లు దేవుడు మన విశ్వాసాన్ని ప్రకటించుటకు అవకాశాన్ని కల్పిస్తాడు. అది మనం సరియైన సమయప్రాముఖ్యత కాదనుకున్నపుడే.**

**అపోస్తలుడైన పౌలు యవ్వనస్థుడైన తిమోతికి చెప్తున్నాడు:-**

" దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము, సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము.

(II తిమోతి 4 : 1-2)

**6. ఇతరులకు సాక్ష్యమిస్తున్నప్పుడు వాక్యలను కంఠస్తచేసియుండుట చాలా ప్రాముఖ్యం వాక్యపరిచర్య చేయుటలో గొప్ప శక్తి ఉంది. అపోస్తలుడైన పౌలు వ్రాసెను.**

" కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును''. ( రోమా 10 : 17)

**హెబ్రీ పత్రికలో ఇలా చదువుతాము:-**

" ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది''.

( హెబ్రీ 4 : 12)

**యెహోషువా గ్రంథములో ఇలా చదువుతాము:-**

" ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ద్యానించిన యెడల నీ మార్గమును వర్థిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు". (యెహోషువా 1 : 8)

**7. నశించువారిపట్ల దేవుని నమ్మలేని అద్భుతమైన, ఆశ్చర్యమైన ప్రేమను మనం గుర్తించాలి. యేసు నశించినదానిని వెదకి రక్షించుటకు వచ్చెను. తప్పిపోయిన గొర్రెపిల్ల ఉపమానములో.**

**యేసు చెప్పెను:-** " మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయినయెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరుకువరకు దానిని వెదక వెళ్లడా ? అది దొరకినప్పుడు సంతోషముతో దానిని తన భుజములమీద వేసికొని యింటికి వచ్చి తన స్నేహితులను పొరుగువారిని పిలిచి మీరు నాతో కూడ సంతోషించుడి, తప్పిపోయిన నా గొఱ్ఱె దొరకినదని వారితో చెప్పును గదా. అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల మిషయమై కలుగు సంతోషముకంటే మారు మనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును. ( లూకా 15 : 4-7)

**అపోస్తలుడైన పేతురు వ్రాసెను:-**

" కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు''.

( II పేతురు 3 : 9)

**యేసు చెప్పెను:-**

'' దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వారియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకుగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు''. (యోహాను 3 : 16-17)

**8. ప్రజల జీవితాల పట్ల యదార్థమైన ఆసక్తికల్గి ఉండాలి. మొదలు సమాజములో మరియు ఆత్మీయముగా ప్రజలపట్ల యదార్థపైన ప్రేమ మరియు కనికరంతో ఉండాలి.**

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-** "అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మద్యను సాదువులమై యుంటిమి. మీరు మాకు బహు ప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రము గాక మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్దపడియుంటిమి''. (IIథెస్సలోనీక 2:7-8)

**9. యేసు చెప్పినట్లుగా మనం కొన్ని సమయాలో కలుగు భయాలను అధికమించి ఆయన చెప్పినట్లుగా చేయాలి ఆయన శక్తినిచ్చి అభిషేకించి గొప్పసాక్షులుగా ఉంచును.**

**అపోస్తుల కార్యములో ఇలా చదువుతాము:-**

"వారు పేతురు యెహానుల ధైర్యమును చూచినప్పుడు వారు విద్యలేని పామరులని గ్రహించి ఆశ్చర్యపడి, వారు యేసుతో కూడ ఉండినవారని గుర్తెరిగిరి''. ( రోమా 4 : 13)

**10. ప్రజలు క్రీస్తును అంగీకరించుటకు ఆరాధన శక్తి ఒక మంచి వాతావరణాన్ని ఏర్పస్తుంది. (దేవుని సన్నిది మన కూడికలో సువార్త ప్రకటనలో ఎంతో అవసరం).**

**అపోస్తలుడైన పేతురు వ్రాసెను:-**

" అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యజకసమూహమును పరిశద్ధజనమును దేవుని సోత్తయిన ప్రజలునైయున్నారు''.

( I పేతురు 2 : 9)

**దావీదురాజు ఇలా వ్రాసెను**

జీవమార్గమున నీవు నాకు తెలియజేసెదవు నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదనీ నీ కుడి చేతిలో నిత్యసుఖములుకలవు, నీవు ఇశ్రాయేలు చేయు స్తోత్రముల మీద ఆసినుడవైయున్నావు. దేవుడు స్తుతి వాతవరణములో నివసించును.

(కీర్తన 16 : 11, 22 : 3)

**యేసు తానే స్వయముగా చెప్పెను**

" అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది, తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను''. (యోహాను 4 : 23-24)

**11. పరిచర్యచేయు సహోదరుల మధ్య ఐక్యత చాలా ప్రాముఖ్యం (ఒకరిపట్ల ఒకరు కల్గి ఉన్న ప్రేమ వలన మనం ఆయన శిష్యులమని లోకానికి తెలుస్తుంది). పరిచర్య అందరు కలిసి చేయుట ద్వారా ఎక్కువ సాధించగలము అందుకు ఒకరి సహాయం మరొకరికి అవసరము.**

అపోస్తులుల కార్యములో ఇలా చదువుతాము:-

" వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను. ( అపోస్త 2 : 46-47)

**కీర్తన గ్రంథములో ఇలా చదువుతాము:-**

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు, ఎంత మనోహరము అది తలమోద పోయబడి అహరోను గడ్డముమీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలెనుండును. సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చి యున్నాడు. ( కీర్తన 133 : 1-3)

**యేసు తానే స్వయముగా చెప్పెను**

మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞా ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్టి మీరును ఒకరి నొకరు ప్రేమింపకవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులనీ అందరును తెలిసికొందురనెను. ( యోహాను 13 : 34-35)

**12. దేవుడు ప్రతి ఒక్క విశ్వాసికి వేరు వేరు తలాంతులను ఇచ్చాడు. మనం మన పరిచర్యలో, మన పిలుపులో అధికమైన అభిషేకము కలిగి అధికమైన ప్రయోజలకులమై ఉన్నాము. కొందరు దయతో, ప్రేమతో చేసే కార్యాలు ఇతరులను క్రీస్తు వద్దకు నడిపించే గొప్ప మార్గం.**

**అపోస్తులుడైన పౌలు ఇలా వ్రాసెను**

మనము నడచుకొనవలసినవి దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. ( ఎఫిసి 2 : 10)

మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము,

పరిచర్యయైతే పరిచర్యలోను, హెచ్చరించువారైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తాతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను. ( రోమా 12 : 6-8)

**13. సువార్త నిమిత్తం మనం అందరికి అందుబాటు స్థాయి కలిగి త్యాగానికి సిద్ధము ఈ లోకములో సువార్త నిమిత్తం ప్రత్యేకముగా మరియు ఫలభరిత జీవించడానికి సిలువ వేయబడిన జీవితం అవసరం. లేనియెడల దేవుడు ఉద్దేశించిన మార్గము తొలగిపోయి నాశనదిశలో లేదా కొంచెమే ఫలించే జీవితాన్ని కలిగి ఉంటారు.**

**యేసు తానే స్వయముగా చెప్పెను:-**

గోదుమగింజ భూమిలో పడి చావకుండినయెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును, ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించినయెడల నన్ను వెంబడింపవలెను. అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును. ఒకడు నన్ను సేవించినయెడల నా తండ్రి అతని ఘనపరచును. ( యోహను 12 : 24-26)

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడును నేను కాను, క్రీస్తే నా యందు జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని తన కూమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను. ( గలతీ 2 : 20)

**ప్రవక్తయైన యోషయాలగా మనం ఉండాలి.**

"నేను ఎవని పంపెదను ? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా".

( యెషయా 2 : 20)

**14. సువార్త మరియు ప్రార్థన కలసి ఉండును. మనకు ఈ రెండు అవసరము. నశించు ఆత్మల కొరకు విజ్ఞాప ప్రార్థన మరియు దేవుడు నడిపించువారి యొద్దకు వెళ్ళి సువార్త ప్రకటించుట (నశించు వారికై ప్రార్థించుట రక్షణలేని వారిపై గొప్ప ప్రేమ, కనికరాన్ని చూపుతుంది).**

**అపోస్తలుల కార్యములో ఇలా చదువుతాము:-**

" వారు విడుదల నొంది తమ స్వజనులయొద్దకు వచ్చి, ప్రధానయజకులను పెద్దలను తమతో చెప్పిన మాటలనన్నిటిని వారికి తెలిపిరి, వారు విని ఏకమనస్సుతో దేవునికి బిగ్గరగా మొఱపెట్టిరి. నాథా నీవు ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోని సమస్తమును కలుగజేసినవాడవు". (అపోస్త 4 : 23-24)

ప్రభువా, ఈ సమయమునందు వారి బెదిరింపులు చూచి, రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును ఈ చెయ్యి చూచియుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము. ( అపోస్త 4 : 29-30)

" వారు ప్రార్థన చేయగానే నాకు కూడియున్న చోటు కంపించెను, అప్పుడు వారందరు పరిశుద్ధత్మాతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి".

( అపోస్త 4 : 31)

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

ప్రకటించువారు పంపబడనియెడల ఎట్లు ప్రకటించుదురు ? ఇందువిషయమైన ఉత్తమైనవాటినిగూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి.

(రోమా 10 : 15)

**సామెతల గ్రంథములో ఇలా వ్రాయబడినది:-**

నీతిమంతులు ఇచ్చు ఫలము జీవ వృక్షము జ్ఞానముగలవారు ఇతరులను రక్షించుదురు. ( సామెతలు 11 : 30)

**బి) దేశములో - ఉజ్జీవము, క్రీస్తు యొద్దకు ప్రజలు నడిపించబడుటకు ప్రార్థనయే మూలం.**

**దేవుడు ఎలాంటి విశ్వాసుల కొరకు చూస్తున్నాడంటే సిద్దపాటు కలిగి బద్దలైన సందులో నిలిచి, దేశంలో దేవుని రక్షణ మరియు స్వస్థల కలుగునట్లుగా విజ్ఞాపణ చేయువారిని దేవుడు గమనిస్తున్నాడు. ఆయన కార్యము చేయునప్పుడు మనము ఆయన బలమును ప్రభావమును చూడగలము. మన:పూర్వకమైన ప్రార్థనే. పునశ్శక్తితో వృద్ధిపొందుటకు మూలం.**

**యెహెజ్కేలు గ్రంథములో ఇలా చదువుతాము.**

నేను దేశమును పాడుచేయుకుండునట్లు ప్రాకరమును దిట్టపరచుటకును, బద్దలైన సందుల నిలచుటకును, తగినవాడెవడని నేను ఎంత విచారించినను ఒకడైనను కడబడలేదు.

(యెహెజ్కేలు 22 : 30)

## II. దినవృత్తాంతములు గ్రంథంలో ఇలా చదువుతాము:-

నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడచినయెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును.

**(II దిన 7 : 14)**

**దేవుడు ఆయన మనలను వెదకుచు, దేశం కొరకు ప్రార్థించెడి విశ్వాసుల కొరకు చూస్తున్నాడు. మన హృదయాలు సంపూర్ణముగా దేవునివైపు తిరిగి దేశంలో ఆయన కనికరం, స్వస్థత ఉండునట్లు విలపించెవారిని చూస్తున్నాడు. క్రీస్తు యొద్దకు ప్రజలు నడిపించబడుట వలనే విడుదల మరియు స్వస్థత ప్రభావమును మనం చూడగలము. ఆస్ట్రేలియాలో ఉన్న అనేక యవ్వనస్తులకు పరలోక తాకుదల అవసరమున్నది.**

**కేవలం ఒక్క వ్యక్తి చేసే మన:పూర్వకమైన ప్రార్థన ద్వారా దేశంలో దేవుని ప్రభావమును చూడగలదు. మనమందరము మన దేశం దేవుని శక్తితో తాకబడుటకు కలసి ప్రార్థించాల్సిన అవసరమున్నది.**

**సి. శ్రేష్ఠమైనది - ప్రేమ**

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమ లేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయూ ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను, ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను.

బీదల పోషణ కొరకు నా ఆస్థి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమలేనివాడనైతే నాకు ప్రయోజనము లేదు.

( I కొరింధి 13 : 1-3)

ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడుడి ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో అపేక్షించుడి, విశేషముగా మీరు ప్రవచనవరము అపేక్షించుడి. ( I కొరింధి 14 : 1)

యేసు చెప్పెను:- మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను. (యోహను 13 : 34-35)

ఒకరియెడల మరొకరు యదార్థ ప్రేమ కలిగి ఉండుటే ఐక్యతకు - దేవుని రాజ్యాధికారమునకు మూలం.

దేవుడు లోకంలో ఉన్న ప్రతి ఒక్కరిని ప్రేమిస్తున్నాడు. ( యోహను 3 : 16)

**యేసు బాధింపబడువారిపై రోగులపై నశించు ఆత్మలపై కనికరము చూపుతున్నాడు.**

యేసు వారి సమాజామందిరమలలో బోధించుచు రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును, ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణములయందును గ్రామములయందును సంచారముచేసెను. ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి. ( మత్తయి 9 : 35-36)

**మనం కూడ ఒకరియెడల మరొకరు యదార్థమైన ప్రేమ కల్గి ఉండాలి.**

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ! ఎంత మనోహరము! సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు.

( కీర్తన 133 : 1 & 3) వేరు వేరు సహవాసములు అనేకమైన గాని సంఘం ఒక్కటే **అదిమ సంఘం ఐక్యతలో, గొప్ప శక్తి ప్రబావము కలిగి ఉంది.**

“ ప్రజలమధ్య అనేకమైన సూచిక క్రియలును, మహత్కార్యములును అపోస్తలుల చేత చేయబడుచుండెను మరియు వారందరు ఏకమనస్కులై సొలొమోను మంటపములో ఉండిరి”. ( అపోస్త 5 : 12)

యేసు తాను స్వయముగా చెప్పెను తనకు తానే విరోదమైన ఇల్లు కూలిపోవును.

(ఐక్యత బలమైన సంఘ స్థాపనకు మూలం)

**యేసు చెప్పెను** -తనకు తానే వ్యతిరేకముగా వేరుపడిన ప్రతి రాజ్యమును పాడై పోవును, తనకు తానే విరోధమైన యిల్లు కూలపోవును. (లూకా 11 : 17)

**నిజమైన ఆగాపే ప్రేమ గుణ లక్షణాలు**

**1. ఇది ఆచరణాత్మకమైనది. ( లేదా కార్యశీలీ)**

విశ్వసించినవారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటికి ఏదియు తనదని అనుకొనలేదు. వారికి కలిగినదంతయు వారికి సమష్టిగా ఉండెను. ఇదియుగాక అపోస్తలు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్షమిచ్చిరి. దైవ కృప అందరియందు అధికముగా ఉండెను. భూములైనను, ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి, వారు ప్రతివానికి వాని వాని అక్కరకొలది పంచి పెట్టిరి గనుక వారిలో ఎవనికి కొదువలేకపోయెను. ( అపోస్త 4 : 32-35)

**2. ఇది యదార్థమైనది.**

ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా నడువదు, స్వప్రయోజనమును విచారించుకొనదు. త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు, దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటి నమ్మును అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును భాషలైనను నిలిచిపోవును, జ్ఞానమైనను నిరర్థకమగును. ।కోరింధి 13 : 4-8)

**3. ఇది క్షమించును.**

సమస్తమైన ద్వేషమును, కోపము, క్రోదము, అల్లరీ, దూషణ, సకలమైన దుష్టత్వము విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి. (ఎఫెసి 4 : 31-32)

**4. ఇతరులపై దృష్టిసారించును.**

కక్ష చేతనైనను వృధాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను. ( ఫిలిప్పి 2 : 3-4)

**5. ఇది త్యాగపూరితమైనది ( క్రీస్తు వలె మనము కూడె ఇతరుల కొరకు ప్రాణము పెట్టుటకు సిద్ధపడాలి).**

"మీలో అలాగుండకూడదు, మీలో ఎవడు గొప్పవాడై యుండగోరనో వాడు మీ పరిచారకుడై యుండవలెను, మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండువలెను. అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా వియోచన క్రయధనముగా తన ప్రాణమును ఇచ్చుటకు వచ్చెనని చెప్పెను. ( మత్తయి 20 : 26-28)

**ఇది కేవలము ఇతరుల కొరకు మనము ప్రాణము పెట్టుట (నిజమైన శిష్యరికపు లక్షణం) అందువలన మన జీవితా నిత్యజీవ ఫలాలు ఫలిస్తాయి.**

ఒకవేళా మనము దేవుని నిర్ణయ ప్రణాళిక ప్రకారము జీవించాలనీ అనుదినం నిర్ణయించుకోక పోతే - చాలా సులభముగా త్రోవ తప్పి, సుఖా సంపదలు చింత శోదనలతో జీవితం శూన్యముగా, ఫలహీనులుగా లేదంటే పక్వానికి రాని కొద్ది ఫలాలను ఈ భూమి మీద కలిగి ఉంటాము. (లూకా 8 : 14)

**యేసు చెప్పెను:-**

" గోధుమగింజ భూమిలో పడి చావకుండినయెడల అది ఒంటిగానే యుడును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును ". ( యోహాను 14 : 24)

**సమర్పణ జీవితం కలిగిన క్రైస్తవలేవరైతే - దేవున్ని సేవించాలనీ, ఇతరును ప్రేమించాలనీ దృడ సంకల్పము ఉన్నవారు - గొప్ప శక్తి కార్యములు జరిగిస్తారు.**

" ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది ". ( గలతీ 5 : 22-23)

**విశ్వాసుల ప్రేమ ప్రవాహాన్ని ఆటంకపరచేవి**

1. **యేసుతో సన్నిహిత సంబంధం లేకపోవుట.**

ı) నీ తరము మనము ఆయన ప్రేమలో నిలిచి ఉండాలీ. (యోహాను 15:4-5)

ıı) నిరంతరము పరిశుద్ధ తో నింపబడాలి. (ఎఫిసి 5 : 18)

ııı) దేవున్ని ప్రార్థించి - ఆరాదించే జీవన విధానాన్ని మనము కలిగి ఉండాలి. (అన్నింటిలో దేవునికి స్థానమివ్వాలి). ( యోహాను 4 : 23-24)

2. **మన స్వభావం (శరీరానుసారం నడుచుట).**

ı) విమర్షణ లేదా తీర్పు తీర్చే స్వబావం. ( మత్తయి 7 : 1-5)

ıı) విరోధబావం కలిగి లేదా ఇతరులపట్ల అసూయ కల్గి ఉండుట. ( యాకోబు 3 : 14-16)

ııı) స్వార్థపూరితమైన ఆశయాలు కల్గి ఉండుట. ( ఫిలిఫి 2 : 3)

ıııı) అహంకార జీవితాన్ని కల్గి ఉండుట. ( కొలస్సీ 3 : 12 & 4:6)

3. **మానవ భయమును కల్గి ఉండుట (తృణీకరింపబడుతాననే భయం).**

ప్రేమలో భయముండదు, అంతేకాదు, పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును, బయము దండనతో కూడినది, భయపడువాడు ప్రేమ యందు పరిపూర్ణము చేయబడిన వారు కాడు. ( ı యోహాను 4 : 18)

**ముగింపు**

-: ఎక్కడైతే ప్రేమ, ఐక్కత ఉంటుందో - అక్కడ దేవుని శక్తిని చూడగలము. ( ı యోహాను 4 : 7 & 11)

-: మనం అందరము ఇతరులను ప్రేమించాలనీ నిర్ణయించుకోవాలి. ( ı యోహాను 4 : 7 & 11)

-: మనం ఒకనినొకడు ప్రేమించాలనీ యేసు ఆజ్ఞాపించెను.

( యోహాను 13 : 34)

-: క్రీస్తులో నిలచియుండకపోతే - మన జీవితాలు ఫలించలేవు.

( యోహాను 15 : 4-5)

-: దేవునితో సాన్నిహిత సంబంధము - ఈ లోకంలో గాయపరచబడి నశించిపోతున్న ఆత్మలపట్ల ఆయనవలె మనము కనికరము కలిగి ఉంటాము.

( కీర్తన 37 : 4)

-: ఒకవేళా మనం ఆయన ప్రేమ, కనికరాన్ని కల్గి ఉంటే - మన జీవితాలు ఈ లోకంలో అనేకులు నిత్యజీవపు బహుమానాన్ని పొందుటకు ప్రభావం చేయును.

( యోహాను 14 : 12)

**డి) దేవుని రాజ్యాధికారం (పరిశుద్ధాత్మను పొందుట)**

**నాయకత్వము మరియు శిష్యరికం**

**(బోధనాంశము 8వ) మరియు పరిచర్య విదానము (బోధనాంశం 9వ) గ్రంథములోని బాగాలు.**

**ఎప్పుడైతే మనం క్రైస్తవులమో - అప్పుడు క్రీస్తుతో పాలి వారసులము.**

" ఎలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము - అబ్బా తండ్రి అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిలల్లమైతే వారసులము, అనగా దేవుని వారసులము, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడివారసులము.

( రోమా 8 : 15-17)

**విశ్వాసులు - క్రీస్తుతో పాటు భూమి మీద పరిపాలన చేయుటకు పిలువబడినాము.**

" వారు ఆ పెద్దలు - నీవు ఆ గ్రంథము తీసికొని దాని ముద్రలు విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని, మా దేవునికి మారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి, గనుక వారు భూలోకమందు ఎలుదురని క్రొత్త పాట పాడుదురు''. ( ప్రకటన 5 : 9-10)

యాజకులైన పరిశుద్దులు (విశ్వాసులు) క్రీస్తుతో రాజ్యమేలును - వారు మాటలోను క్రియలోను ప్రార్థన ఆరాధనలో సాక్షులుగా ఉందురు.

**భూమి మీదనున్న క్రీస్తువులు - క్రీస్తు రాయబారులు.**

క్రైస్తవులుగా మనం - దేవుని శక్తి మరియు అధికారంతో ఉన్నాము. జెరుబ్బాబెలునకు ప్రత్యక్షమగు యెహోవా వాక్కు ఇదే, శక్తి చేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను. ( జెక్యర్యా 4 : 6)

**అదిమ సంఘం - దేవుని శక్తితో నడచినది.**

**(పేతురు నీడలో కూడ ప్రజలు స్వస్థతనొందారు. అలాగే దేవుని శక్తి ఆయన ద్వారా కార్యము చేసెను)**

“ ప్రజలు వారిని ఘనపరచుచుండిరి. పురుషులును స్త్రీలును అనేకులు మరియెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి. అందుచేత పేతురు వచ్చుచుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి, వారిలో ఎవనిమీదనైనను అతని నీడయైనను పడవలెనని మంచము మీదను పరు వారిని ఉంచిరి. యోరుషలేము చుట్టునుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మలచేత పీడింపబడినవారిని మోసికొని, కూడివచ్చిరి. వారందరు స్వస్థత పొందిరి”. ( అపోస్త 5 : 14-16)

**యేసు చాలా ప్రాముఖ్యముగా తెలిపిన ముఖ్యము - పరిశుద్ధాత్మ శక్తితో క్రైస్తవులు ఈ కార్యములు జరిగింతురు.**

**యేసు తాను పరలోకమునకు కొనిపోబడక ముందు శిష్యులకు చెప్పెను.**

“ అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యోరుషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదింతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను ”.

( అపో 1 : 8)

**యోహను - నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను.**

“ యోహను - నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను, అయితే నాకంటే శక్తిమంతుడొకడు వచ్చుచున్నాడు, ఆయన చెప్పుల వారును విప్పుటకు నేను పాత్రుడను కాను, ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును”.

( లూకా 3 : 16)

**పరిశుద్ధాత్మలో బాప్తిస్మము ఇచ్చువాడు - యేసు మాత్రమే.**

**పెంతెకోస్తు దినమున ఈ శక్తిని పొందుకున్నారు.**

“పెంతెకోస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొకని మీద వ్రాలగ, అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మవారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. ( అపో 2 : 1-4)

**పరిశుద్ధాత్మను పొందుతున్న అనుభవం - శిష్యుల జీవితాలను రూపాంతరపరెచెను.**

“యేసును బందించిన తరువాత పారిపోయిన శిష్యులే సువార్తతో ఈ లోకాన్ని తల క్రిందుచేసారు”.

**అపోస్తలుడైన పౌలు - ఎఫిసీలో ఉన్న క్రైస్తవుల కొరకు ఇలాగు ప్రార్థించెను.**

జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాము. ( ఎఫిసి 3 : 19)

**దేవుని రాజ్యాధికారానికి సంబందించిన కొన్ని విషయాలు**

**1. దేవుని వాక్యం**

దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. ( యెషయా 4 : 12)

**దేవుని మాట నిష్ఫలముగా తిరిగిరాదు:-**

" నా నోట నుండి వచ్చు మాట నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును నేను పంపిన కార్యమును సఫలముచేయును".

( రోమా 55 : 11)

**ప్రకటించిన వాక్యంలో శక్తి:-**

అపోస్తలుడైన పౌలు వ్రాసెను - వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును. ( రోమా 10 : 17)

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

" సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు, దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ( రోమా 1 : 16)

" ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను".

( అపో 19 : 20)

**దేవుని వాక్యమందు నిలచి ఉన్న ప్రజలు విడిపించబడుదురు**

యేసు చెప్పెను - " మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనగా చేయునని చెప్పెను". **( యోహాను 8 : 31-32)**

ఏది ఏమైన దేవుని వాక్యానికి - అవిదేయత, మన జీవితాలతో దేవుని కార్యములు జరుగకుండ అటంకము.

**2. దేవుని శక్తి - మన ద్వారా ప్రవహించును. (మనం ఒక నీటి కుళాయి లాంటి వాళ్ళము, వాక్యము ప్రకటించునప్పుడు, తెరవబడి దేవుని శక్తి - మన ద్వారా ప్రవహించును).**

" మా వలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మా యంతట మేమే సమర్థులమని కాదు, మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది".

( II కొరింధీ 3 : 5)

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

" నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చయగలను".

( ఫిలిప్పీ 4 : 13)

**దేవుడు అప్పగించిన ప్రతి పని - నేరవెర్చుటకు ఆయన మనలను అభిషేకిస్తాడు, శక్తినిస్తాడు అపోస్తలుడైన పౌలు కొరింధీలో ఉన్న వారితో ఇలా అన్నాడు.**

" మరియు బలహీనతతోను భయముతోను ఎంతో వణకుతోను మీ యొద్ద నుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు, దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వినియోగించితిని". ( I కొరింధి 2 : 3-5)

**3. దేవుని శక్తి - మన బలహీనతలతో ప్రత్యక్షమవును.**

"అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవుని దైయుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు". ( ॥ కొరింధి 4 : 7)

**అపోస్తలుడైన పౌలునకు ప్రభువు పెలవిచ్చెను:-**

" నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను". ( 2 కొరింధి 12 : 9)

**4. సువార్త సందేశములో - గొప్ప రక్షణ శక్తి.**

అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-

" సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఎలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది". ( రోమా 1 : 16)

మరియు " దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతిమీదను దేవుని కోపము పరలోకము నుండి బయలుపరచబడుచున్నది". ( రోమా 1 : 18)

**ఎలాగైన - సువార్తను తప్పనిసరిగా పరిశుద్ధాత్మ శక్తితోనే ప్రకటించాలి.**

అపోస్తలుడైన పౌలు వ్రాసెను:- " మా సువార్త మాటతో మాత్రమేగాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి తెలియును, మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు". ( ၊ థెస్స 1 : 5)

**కొరింథి సంఘమునకు**

నేను యేసు క్రీస్తును అనగా, సిలువవేయబడిన యేసు క్రీస్తును తప్ప, మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని మరియు బలహీనతతోను భయముతోను ఎంతో వణుకుతోను మీ యొద్ద నుంటిని. నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కలపరచు దృష్టాంతములనే వినియోగించితిని". ( ၊ కొరింధి 2 : 2-4)

**సువార్తకుడైన ఫిలప్పు సమరయ లో ప్రకటించినప్పుడు అనేకులు క్రైస్తవులయినారు.**
**వాక్యము ప్రకటించునప్పుడు - స్వస్థత మరియు విడుదల కలుగును.**
**ఆ పట్టణములో గొప్ప సంతోషము కలిగెను.**

" కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమను ప్రకటించుచు సంచారముచేసిరి. అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జన సమూహములు వని ఫిలప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా. అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలువేసి వారిని వదలిపోయేను, పక్షవాయువుగలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణమలో మిగుల సంతోషము కలిగెను". ( అపో 8 : 4-8)

**5. ప్రార్థన మరియు ఆరాధనలో గొప్ప శక్తి.**

పౌలును, సీలయు కొట్టబడి చెరసాలలో బందించబడినప్పుడు వారు ప్రార్థించి పాటలు పాడిరి.

" అయితే మధ్యరాత్రివేళ పౌలును, సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి, ఖయిదీలు వినుచుండిరి. అప్పుడు ఆకస్మాత్తుగా మహాభూకంపము కలిగెను, చెరసాల పునాదుల అదరెను, వెంటనే తలుపులన్నియు తెలచుకొనెను, అందరి బంధకములు ఊడెను". ( అపో 16 : 25-26)

**ఫిలిప్పి జైలు అధికారి మరియు తన ఇంటివారందరును రక్షణ పొందిరి.**

**6. దేవుని రాజ్యములో పనిచేయుటకు - విశ్వాసులందరికి యేసు బలమును, అధికారాన్ని అనుగ్రహించును.**

"మీరు నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు, క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తిపట్టుకొందరు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదరని వారితో చెప్పెను.

( మార్కు 16 : 17-18)

**ఎల్లప్పుడు ఆయనలో - మనం నిలచి ఉండాలి ( మన హృదయాలలో మొదటి ప్రేమ యేసుకే చెందాలి). ( యోహాను 15 : 4-5)**

**యేసు నామములో శక్తి (అన్నినామములకన్న పై నామము)**

యేసు చెప్పెను "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది". ( మత్తయి 28 : 18)

" నమ్మిన వారివలన ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు". ( మార్కు 16 : 17)

**యేసు తన శిష్యులకు చెప్పెను:-**

" నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటే, మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును".( ఎఫిసి 14 : 12-14)

**యేసు రక్తములో శక్తి ఉంది. మన జీవితములో కలిగి ఉన్న ప్రతి దానికొరకు - ధనము, సంపద, ఆస్తులు, కుటుంబము మరియు సంఘ సరిహద్దుల కాపుదలకై ఆయన రక్తమును వేడుకొనాలి. అద్భుతమైన శక్తి ప్రశస్తమైన గొర్రెపిల్ల రక్తములో ఉంది. మనలను ఎదిరించే చీకటి శక్తులను యేసు రక్తము అడ్డుకొని బందించును. యేసు రక్తములో జీవమున్నది.**

" దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకుక్షమాపణ మనకు కలిగియున్నది".

( ఎఫిసీ 1 : 7)

**యోరుషలేము మేడగదిలో ప్రథమ శిష్యబృందం వేచి ఉండినప్పుడు - పరిశు ద్ధాత్మతో నింపడిన తరువాత శక్తితో సువార్త ప్రకటించారు.**

**పరిశుద్ధాత్మ శక్తితో - జీవించడము, పరిచర్యచేయుట ఒక విశ్వాసికీ చాలా ప్రాముఖ్యం మరియు ప్రతిదినం ఆయన శక్తితో నింపబడాలి.**

**యేసు కూడ తాను పరిశుద్ధాత్మ ఆధారముతో భూమి మీద పరిచర్య జరిగించాడు.**

**లూకా సువార్తలో ఇలా చదువుతాము:-** " అప్పుడు యేసు, ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్ళెను, ఆయనను గూర్చిన సమాచారము ఆ ప్రదేశమంతయు వ్యాపించెను - ఆయన అందరిచేత ఘనతనొంది, వారి సమాజమందిరములలో బోధించుచువచ్చెను". ( లూకా 4 : 14-15)

**అపోస్తలుల కార్యములో ఇలా చదువుతాము:-** " అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారనందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను". ( అపో 10 : 38)

## పరిశుద్ధాత్మను ఎలా పొందగలము
## (పరిశుద్ధాత్మలో బాప్తిస్మము)

**యోర్దాను నదిలో బాప్తిస్మమిచ్చుచున్న యోహాను నా కన్న గొప్పవాడు బాప్తిస్మమిచ్చుటకు వస్తున్నాడని చెప్పెను (యేసు క్రీస్తు).**

" మారు మనస్సు నిమిత్తము నేను నీళ్ళలో మీకు బాప్తిస్మమిచ్చుచున్నాను. అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నాకంటే శక్తిమంతుడు, ఆయన చెప్పులు మోయుటకైనను నేను పాత్రుడను కాను, ఆయన పరిశుద్ధాత్మలోను అగ్నితోను మీకు బాప్తిస్మమిచ్చును". ( మత్తయి 3 : 11)

**ప్రథమ శిష్యులు తిరిగిన జన్మించిన అనుభవాన్ని పునరుత్థానపు ఆదివారమున వారు మరల యేసుతో ఆజ్ఞాపింపబడినప్పుడు కలిగెను.**

నూతన నిబంధనపు రక్షణ పొందుటకు రెండు విషయాలు " అదేమనగా - యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు". ( రోమా 10 : 9)

పునరుత్థానపు ఆదివారమునకు ముందే అపోస్తలులు యేసు ప్రభువని ఒప్పుకున్నారు. ( మార్కు 8 : 28 మరియు యోహాను 6 : 67-69)

**యోహాను 6 : 67-69 మరలమీలా చదువుతాము:-**

"కాబట్టి యేసు - మీరు కూడ వెళ్ళిపోవలెనని యున్నారా ? అని పండ్రెండుమందిని అడుగగా, సీమోను పేతురు - ప్రభువా, యెవనియొద్దకు వెళ్ళుదుము ? నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు, నీవే దేవుని పరిశుద్ధడవని మేము విశ్వసించి యెరిగియున్నామని ఆయనతో చెప్పెను". (యోహాను 6 : 67-69)

అయితే ఇప్పుడు, పునరుత్థానపు ఆదివారమున, మొదటిసారిగా దేవుడు మరణము నుండి లేపాడని వారు విశ్వసించారు. అయితే రక్షణ కార్యము పూర్తియినది. ఇదేవారి తిరిగి జన్మించిన అనుభవము.

యేసు వారి మీదికి పరిశుద్ధాత్మను ఊది పూర్ణమైన నూతనజీవమును - నిత్యజీవము పొందుటకు పాపమును మరియు సాతానును మరణమును సమాదిని జయించుటకు పరిశుద్ధాత్మ శక్తినిచ్చును.

**అపోస్తలులు పరిశుద్ధాత్మను పొంది - తిరిగి జన్మించుట అనుభవాన్ని కల్గిఉన్నారు.**

" పునరుత్థానపు ఆదివారమున యేసు శిష్యులను ప్రత్యక్షమై వారితో ఇట్లనెను. అప్పుడు యేసు మరల మీకు సమాధానము కలుగునుగాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను. ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది పరిశుద్ధాత్మను పొందుడి".(యోహాను 20 : 21-22)

ఈ అద్భుతమైన అనుభవం తరువాత యేసు అపోస్తలులతో ఈ పరిశుద్ధాత్మ అనభవము ఇంకా సంపూర్ణము కాలేదని చాలా స్పష్టముగా తెలియజేసాడు.

" ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను, మీరు పై నుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను".

( లూకా 24 : 29)

" అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు సాక్షులైయుందురు". ( అపో 1 : 8)

**విశ్వాసులందరిపై పరిశుద్ధాత్మ నింపుదల గూర్చిన వాగ్దానము.**

**పర్ణశాల పండుగను చాలా ఆనందముతో ఆచరిస్తారు. యాజకులు బంగారుపాత్రలో సిలోయం కోనేరు నుండి నీళ్ళను దేవాలయానికి తెస్తారు (నిర్గమకాండములో బండ నుండి నీళ్ళను ఇచ్చెనందుకు సాక్ష్యార్థం).**

ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నా యందు విశ్వావసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. ( యోహాను 7 : 37-38)

యేసుతో తృప్తిచెందినవారు, ఇతరులకు ఆత్మీయముగా సెద దీర్చెడు సెలయేరుగా మారుతారు, "నీటి బుగ్గ యోహాను 4:14 తిరిగి జన్మించటను సూచించును జీవ జల నదులు యోహాన 7:38 పొర్లి ప్రవహించే ఆత్మ నింపుదల జీవితము - పరిశుద్ధాత్మ బాప్తిస్మము వలన కలుగును.

**పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానాము.**

" తన యందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు".

( యోహాను 7 : 39)

**పునరుత్థాపు ఆదివారమున అపోస్తలులు పరిశుద్ధాత్మను పొంది - నూతన జన్మ అనుభవమును కల్గి ఉన్నారు.**

**పరిశుద్ధాత్మను పొందుట అనేపదం కేవలము పెంతెకోస్తు ఆదివారము నుండి మాత్రమే ఆ తరువాత ఎల్లప్పుడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మపు అనుభవ సమాచారమే కనబడుతుంది.**

ఆయన వారిని కలిసికొని ఈలాగు ఆజ్ఞాపించెను మీరు యేరుషలేము నుండి వెళ్ళక, నా వలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి, యోహాను నీళ్ళతో బాప్తిస్మమిచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను.

( అపో 1 : 4-5)

**ఇది పెంతెకొస్తు ఆదివారమున జరిగెను.**

" అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. ( అపో 2 : 4)

**పరిశుద్ధాత్మలో బాప్తిస్మము - ప్రభువుని గూర్చి సాక్షమిచ్చుటకు విశ్వాసికి శక్తినిస్తుంది మరియు పరిశుద్ధాత్మ వారి అనుభవము సంపూర్ణచేయబడుతుది.**

**అపోస్తలుల కార్యముల అధ్యాయనములో చాలా స్పష్టముగా తిరిగి జన్మించిన అనుభవానికి మరియు పరిశుద్ధాత్మను పొందుకొనుట అను ఈ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలుపుతుంది. (పరిశుద్ధాత్మలో బాప్తిస్మము)**

**యేసునుగూర్చి సమరయలో భోదించినప్పుడు**

**i) పట్టన ప్రజలనేకులు తిరిగి జన్మించిరి.**

అప్పుడు ఫిలిప్పు నమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జన సమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఎక మనస్సుతో లక్ష్యముంచగా.

(అపో 8 : 5-6)

**తరువాత నీటి బాప్తిస్మము పొందిరి.**

అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసు క్రీస్తునామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతనీ నమ్మి, పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి.

(అపో 8 : 12)

**iii) చివరికి పరిశుద్ధాత్మలో బాప్తిస్మాన్ని పొందారు.**

**( పరిశుద్ధాత్మ నింపుదల)**

"సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యోరుషలేములోని అపోస్తలులు విని పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారి కొరకు ప్రార్థనచేసిరి. అంతకుముందు వారిలో ఎవని మీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మ మాత్రము పొందియుండిరి.

అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి". (అపో 8 : 14-17)

**పరిశుద్ధాత్మవరమును పొందుటకు కేవలము పరలోకపు అడగాలనీ యేసు చెప్పెను.**

" పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను". ( లూకా 11 : 13)

**అలాగే రక్షణ అనే బహుమానమును - కృప ద్వారా విశ్వాసమును బట్టే కలుగును-గానీ క్రియల వలన కాదు.**

మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు, ఇది మీ వలనది కాదు, దేవుని వరమే అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయ వీలు లేదు. ( ఎఫీసీ 2 : 8-9)

**ఒక విశ్వాసి కేవలము విశ్వాసము ద్వారానే పరిశుద్ధాత్మ వరమును పొందుతారు.**
**( గలతీ 3 : 14)**

**విశ్వాసము విధేయతకు ప్రత్యామ్నాయం కాదు. నిజమైన విశ్వాసము ఎల్లప్పుడు విధేయతను కనపరచును. అపోస్తలుడైన పేతురు యూదుల మహాసభలో నిజమైన విశ్వాసం యొక్క విధేయత దృక్పధాన్ని చాలా స్పష్టముగా తెలియజేసెను.**

" మేమును, తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి. ( అపో 5 : 32)

**విదేయత - విశ్వాసము మరియు పరిశుద్ధాత్మను పొందుకొనుటను గూర్చి లేఖానానుసారమైన 6 మెట్లు.**

**1) పశ్చాత్తప్తము.**

**2. బాప్తిస్మము:-** ఈ మొదటిది మరియు రెండవ మెట్లును గూర్చి అపోస్తలుడైన పేతురు చాలా స్పష్టముగా తెలియజేస్తున్నాడు. ఏమనగా యదార్థమైన మరుమనస్సు మరియు బాప్తిస్మము వలన విశ్వాసిగా మారును.

" పేతురు మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు". ( అపో 2 : 38)

**3. పరిశుద్ధాత్మ నింపుదల (సంపూర్ణత) కొరకు ఆకలి దప్పి కలిగి ఉండుట.**

**యేసు చెప్పెను:-** ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నా యందు విశ్వాసముంచువాడెవడో లేఖనములు చెప్పినట్టు వాని కడుపులో నుండి జీవ జల నదులు పారును. ( యోమను 7 : 37-38)

**4. పరలోక తండ్రిని పరిశుద్ధాత్మ వరమిమ్మని అడుగుట.**

పరలోకమందున్న మీ తండ్రి తనను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించెననెను.

**5. ఖచ్చితముగా మనము పరిశుద్ధాత్మను పొందాలి.**

యేసు చెప్పెను "ఎవడైనను దప్పిగొనినయెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను". ( యోహను 7 : 37)

" త్రాగుట" - అనగా పరిశుద్ధాత్మను పొందుకొను కార్యము కొనసాగింపునకు సాదృశం - పరిశుద్ధాత్మ నింపుదలకు వ్యతిరేకముగా లేదా ఉదాసీన స్వబావముతో పొందుకోలేము. నోరు మూసుకొని ఎవరు నీరు త్రాగలే అందుకే దీన్ని గురించి ప్రభువు ఇలా అంటున్నాడు " నీ నోరు బాగుగా తెరువుము నేను దాన్ని నింపెదను" (కీర్తన 81 : 10) దేవుడు మూసిన నోరును నింపలేడుగదా ! సంపూర్ణ ఆత్మను పొందటానికి మనం నోరు బాగా తెరవాలి.

**6. మనం దేవునికి లొంగిపోవాలి.**

క్రైస్తవులు రెండు విధాలుగా దేవునికి లొంగిపోవాలని అపోస్తలుడైన పౌలు చెబుతున్నాడు " మీ అవయములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి".
( రోమా 6 : 13)

-: మొదట మన తలంపులను, వ్యక్తిత్వాన్ని దేవునికి లోబరచాలి.

-:	రెండోది, మన శరీర అవయవాలను లోబరచాలి.

శారీరక అవయవాలను  లోపరచిన తరువాత దేవుడు అడుగువాటిని గూర్చి జ్ఞానముతోత కారణాలు వెదకవద్దు.  మనం కేవలము ఏమి దాచుకోకుండా మన శరీర అవయవాలను దేవుని చిత్త ప్రకారము పనిచేయుటకు అనుమతించాలి.

ఏ మానవుడు సాధుచేయలేని నాలుక ఒక ప్రత్యేకమైన బాగము, సంపూర్ణ అధికారము కలిగి నియంత్రించలేనిది.

మన నాలుకను దేవుని ఆత్మకు లోబరచినప్పుడు మనము పరిశుద్ధాత్మ వరమును పొందుతాము.  నాలుకను లోబర్చుట అంటే అన్ని అవయవాలను లోబర్చినట్లే అలా నాలుకను లోబర్చినప్పుడు పరిశుద్ధాత్మ వరమును పొంతుదాతము.

లేఖానానుసారమైన ఈ 6 విషయాలు పరిశుద్ధాత్మను పొందియుంటువలన సంపూర్ణమైన విశ్వాసము - విధేయతను కొంతమంది విశ్వాసులు కనుపరచలేదు.  పరిశు ద్ధాత్మలో బాప్తిస్మమాన్ని పొందుగోరే వారికి ఇవి చలా ప్రాముఖ్యమైనవి.

**ఇ)	దేవుని కృప సువార్త**

**నిత్య జీవము ఉచితమైన బహుమానం**

" ఏలయనగా పాపమువలన వచ్చు జీవితము, మరణము, అయితే దేవుని కృప వరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్య జీవం.

( రోమా  6 : 23 బి)

" మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు,  ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే.  అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.	( ఎఫిసీ  2 : 8-9)

**నిత్య జీవితం - బహుమానమెందుకంటే దానిని సంపాదించలేము మరియు పొందే యోగ్యత లేదు.  పరిశుద్ధగ్రంధ చాలా స్పష్టముగా తెలియజేస్తుంది.  ఏమనగా మానవ ప్రయత్నాలతో గాని మంచి కార్యాలతోగాని మతపరంగా నిష్టగా ఉండుటువలన నిత్యజీవం పొందలేము.**

" మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు,  ఇది మీవలన కలిగినది కాదు,  దేవుని వరమే.  అది క్రియలవలన కలిగినది కాదునుక ఎవడును అతిశయపడ వీలులేదు. (ఎఫెస్సీ 2:8సి -9) ఒక వేళ దేవుడే - ప్రతి ఒక్కరికి పరలోకములో స్థలం ఇవ్వకపోతే - ఎవ్వరుకూడ అక్కడికి చేరుకోలేదు.

ఎందుకంటే

అందరు పాపం చేసినారు

" ఏ బేదమును లేదు:  అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు''.	( రోమా  3 : 23)

" నీతుమంతుడు లేదు,  ఒక్కడును లేదు''.  (రోమా 3:10ఎ)

"మేమందరము అపవిత్రులవంటివారమైతిమి. మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డవలె నాయెను''	(యెషయా 64:6ఎ)

" హృదయము అన్నిటికంటే మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది. దాని గ్రహింపగలవాడెవు" (యిర్మీయా 17:9)

" మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహొవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. (యెషయా 53:6)

దేవునికి దురాశ, ద్వేషము, వ్యబిచారము, హత్యతో సమానం ఎందుకంటే రెండు స్వార్థాన్ని దేవుని నియమాన్ని నిర్లక్ష్యం చేయుటకు వ్యక్తపరచును. అది గొప్ప ఆజ్ఞ ఏమనగా, నీ దేవున్ని పూర్ణ మనస్సుతో, ఆత్మతో బలముతో ప్రేమించాలి. నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించాలి. ప్రేమలో ఓడిపోయిన ప్రతిసారి, పాపము చేస్తున్నాము. అయితే పరిశుద్ధ గ్రంథం ఇలా అంటుంది.

"ఏ బేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు''. ( రోమా 3 : 23)

**ఏ విధము చేతనైనను మనల్ని మనం రక్షించుకోలేము.**

మనల్ని మనం ఎందుకు రక్షించుకోలేము అంటే గురితప్పిపోయి దేవుని స్థానమును (పరిపూర్ణమైన స్థానమును) పొందలేకపోవుచున్నాము.

" మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడుగనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు''. ( మత్తయి 5 : 48)

మనం ఎంత మంచివారమైన ఏ ప్రయత్నమైనా, ఏ పాపమైన దేవుడు కోరిన పరిపూర్ణతను చెడగొడుతుంది.

" ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పిపోయిన యెడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును''. ( యాకోబు 2 : 10)

కొంతమంది ఇతరులకంటే మంచివారై ఉంటారు. ఇతరులకంటే ఎక్కువ మంచితనం కాదు కావలసినది, ఇది ఎలాగంటే ఇద్దరు వ్యక్తులు లోతైన గొయ్యి పైనుంచి దూకడానికి ప్రత్నిస్తున్నారు, ఒకరు రెండు అడుగులు అవతలికి దూకలేక పడిపోయెడు, మరోకరు సగంలోనే పడిపోయెను, సగంలో పడిపోయిన వానికంటే రెండు అడుగులతో అవతలికి చేరుకొనివాడు గొప్పవాడేమికాదు.

ఎందుకనగా

అందరు పాపం చేసినవారు. ఎవరు తనను తాను రక్షించుకోలేక పరలోక ప్రవేశమునకు కావలసిన అర్హతను పొందలేక పోయిరి. అందువలన దేవుడు క్రీస్తు ద్వారా నిత్యజీవ బహుమానాన్ని ఉచితంగా ఇచ్చాడు.

**దేవుడు అందరికి నిత్యజీవ బహుమానాన్ని ఎందుకిస్తున్నాడు ?**

ఎందుకనగా, దేవుడు ప్రేమమయుడు, కనికరం గలవాడు గనుక మనలను శిక్షించడము ఆయనకిష్టము లేదు.

'' యెహోవా దయాదాక్షిణ్యములు గలవాడు ఆయన దీర్ఘశాంతుడు కృపాతిశయముగలవాడు. యెహోవ అందరికి ఉపకారి ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి''. ( కీర్తనలు 145 : 8-9)

"యెహోవా దయాళుడు ఆయన కృప నిత్యముండును ఆయన సత్యము తరతరములుండును" ( కీర్తనలు 100 : 5)

" మీ దేవుడైన యెహోవా కరుణావాత్సల్యములు గలవాడును, శాంతమూర్తియు అత్యంతకృపగలవాడునైయుండి, తాను చేయనుద్దేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును. ( యోవేలు 2 : 13బి)

" దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" ( యోహాను 3: 16)

" ఏలయనగా మన మింక బలహీనులమైయుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను. నీతిమంతునికొరకు సహితము ఒకడు చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను".

( రోమా 5 : 6-8)

**వాస్తవముగా బైబిల్ చెప్తుంది............దేవుడు ప్రేమాస్వరూపి (1 యోహాను 4 : 8)**

ఎలాగనగా దేవుడు పరిపూర్ణమైన న్యాయవంతుడు గనుక తప్పకుండా పాపమును శిక్షించును.

**దేవుని ప్రేమ - ఆయన న్యాయమును అతిక్రమించదు.**

" మన దేవుని మహత్మ్యమును కొనియాడుడి ఆయన ఆశ్రయదుర్గముగానున్నాడు. ఆయన కార్యము సంపూర్ణము ఆయన చర్యలన్నియు న్యాయములు ఆయన నిర్దోషియై నమ్మకొనదగిన దేవుడు ఆయన నీతిపరుడు యధార్థవంతుడు".

(ద్వితి 32 : 3-4)

**" నేను దుష్టుని నిర్దోషినిగా ఎంచను" (నిర్గమ 23:7)**

" లోకుల చెడుతనమునుబట్టియు దుష్టుల దోషమును బట్టియు నేను వారిని శిక్షింపబోవుచున్నాను. అహంకారుల అతిశయమును మాన్పించెదను. బలాత్కారుల గర్వమును అణచివేసెదను". (యెషయా 13:11)

మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును". **( హెబ్రీ 9 : 27)**

**ఒక వేళ దేవుని ప్రేమ పాపములను ఉపేక్షిస్తే ఆయన ఎంతమాత్రము న్యాయవంతుడుకాడు. ఆయన చట్టము / శాసనము దోషలేనిది....... ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమా 6:23ఎ) ఆయన మాట నెరవేరును.**

**ఎలాగైతేనే దేవుడు తన ప్రేమను న్యాయమును క్రీస్తు ద్వారా బయలుపరచెను.**

**పరిశుద్ధగ్రంథం చాలా స్పష్టముగా యేసు దేవుడు అని తెలియజేస్తుంది.**

**యేసు సంపూర్ణమైన దేవుడు సంపూర్ణమైన మానవుడు.**

" ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను..... ఆ వాక్యము శరీరదారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య

నివసించెను, తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము మహిమను కనుగొంటిమి''                    ( యోహాను 1 : 1 & 14)

" ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు, ఇమ్మానుయేలనుపేరు పెట్టుదురు. అనగా దేవుడు మనకు తోడు అని అర్థం''

( మత్తయి 1 : 23)

**ఈ లోకములోనికి యేసు క్రీస్తు పాపములకు ప్రాయశ్చిత్తము చేసి దేవుని న్యాయమును నెరవేర్చుటకు యేసు వచ్చెను.**

క్రీస్తు లేకపోతే మనమంతా పాపము నిమిత్తం దేవుని యెదుట శిక్ష విధింపబడినవారము, అయినప్పటికి మనపై ఉన్న దేవుని ప్రేమ మన పాపములను క్రీస్తు మీద మోపెను.

-: **యేసు దేవుని న్యాయమును నేరవెర్చుటకు, పాపమునకు వెల చెల్లించుటకు సిలువలో మరణించెను.**

-: **మూడవ దినమున తిరిగి లేచెను. ఆయన సదాకలం సజీవుడై ఉన్నాడు.**

-: **యేసును - తనను అంగీకరించు వారందరికి - నిత్యజీవమిచ్చును (ఆయనను విశ్వసించుట).**

-: **ఇందుకొరకే - మనము ఈస్టర్ జరుపుకుంటాము.**

**ఇది సాదరణమైన సువార్త సందేశం - అన్యులకు తప్పనిసరిగా ప్రకటించవలసినది.** (రోమా 1:16-17, I కొరింధి 1:17-24, I కొరింధి 2:1-5, I కొరింధి 4:20, అపొ 8:4-8) " అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను''.

( రోమా 5 : 8)

సిలువలో క్రీస్తు మరణం దేవునితో తెగిపోయిన సంబంధాన్ని సరిచేసింది మనమంతా ఇప్పుడు ఆయన సన్నిదికి, పరికళంకములేని దోషరహితముగా వెళ్ళుటకు మార్గము ఎర్పడినది. '' దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన ఆద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను''.           ( యోహాను 3 : 16)

ఆయన విశ్వాసముంచుట ద్వారా రక్షణ అనే బహుమానం పొందగలము. విశ్వాసము ద్వారా మాత్రమే నిత్యజీవం పొందగలము.

" మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు''.                    ( ఎఫెస్సీ 2 : 8-9)

**నీ ప్రయత్నాలు మానవ తర్కము, మత సంబంధమైన ఆచరణ ఏది రక్షించలేవు. యేసు క్రీస్తునందు విశ్వాసం దేవునిచే క్షమించబడుటకు నిత్యజీవం బహుమానం పొందుటకు ఏకైక మార్గం.**

**విశ్వాసము ద్వారానే నిత్యజీవపు బహుమానమను పొందగలమా ?**

**మన నమ్మకాన్ని ఖచ్చితంగా యేసుక్రీస్తు ఆదినంలో ఉంచాలి.**

దేవుడు మనకొరకు చేసిన కార్యమును కేవలము విశ్వాసముంచి వేరొక మార్గము లేదని ఆయన ఇచ్చు ఉచితమైన నిత్యజీవపు బహుమానాన్ని అంగీకరించి క్రీస్తు నందు సంపూర్ణమైన నమ్మకాన్ని ఉంచాలి.

**మనం అన్ని పాపముల నుండి ప్రాయశ్చిత్తము పొందాలి**

"ప్రభువు సముఖము నుండి విశ్రాంతికాలములు వచ్చునట్లును, మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి" ( అపొ 3 : 19-20)

**ప్రాయశ్చిత్తముగా - పాపములను ఒప్పకొని వెనుకకు తిరుగుట**

1. **ఇది అక్రమమైన దిశలో వెళుతున్నామని గుర్తించుట.**
2. **ఇలా చేయుట దేవునికి భయబడి - క్షమించమని అడుగుట**
3. **పాపమునకు వ్యతిరేక మార్గములో వళ్ళుటకు నిర్ణయించుకొనుట - (ఆయన మార్గము)**

**మన స్వమార్గము నుండి దేవుని మార్గము వైపు తిరుగుట యేసు క్రీస్తు మన జీవితానికి ప్రభువు అని ఎరుగుట.**

**అపోస్తలుడైన పౌలు వ్రాసెను:-**

"నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను, ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారునియందలి విశ్వాసము వలన జీవించుచున్నాను". ( గలతీ 2 : 20)

**మనకేది మంచిదో - దేవునికి తెలుసు సంపూర్ణమైన జీవితానికి నడిపించబడతామని, ఆయనను నమ్మాలి. మనం సమృద్ధి జీవపు అనుభవం కలిగి ఉండాలని కోరుతున్నాడు.**

యేసు చెప్పెను:- "దొంగ దొంగతనము హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు, గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". ( యోహాను 10 : 10)

**ఆయన మార్గములో నివసించినప్పుడే - సమృద్ధి జీవాన్ని కల్గి ఉంటాము.**

యేసు చెప్పెను:- ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నా మాట గైకొనను.

( యోహాను 14 : 23)

**దేవుని ఆత్మ (పరిశుద్ధాత్మ) ప్రతి యొక్క విశ్వాసికి ఆటంకమును అధిగమించి జయించే శక్తిని యిచ్చును.**

ఒక నూతన క్రియ చేయుట, ప్రత్యేకముగా కార్యములు చేయుట, దేవునికి విధేయత చూపడములో భాగములు. పరిశుద్ధ గ్రంథము జ్ఞానములో నిండి ఉంది. మనము చదివిన కొలది దేవుడు మనతో మాట్లాడతాడు (కీర్తనలు 119:133). మనలను బ్రతికించును (కీర్తనలు 119:107) మన త్రోవకు వెలుగై యుండును (కీర్తనలు 119:105) ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్షచేయుటకును

ప్రయోజనకరముగా ఉన్నది (తిమోతి 3:16-17) **యేసు చెప్పెను** " మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును''. (యోహాను 8:31-32).

మన క్రియలను బట్టి రక్షించబడుటలేదు గాని (నిత్యజీవం ఉచితమైన బహుమానం), మన జీవనవాధానం, దేవున్ని సంతోషపెట్టుటే నీ నూతన జీవితానికి రుజువు. ఒక విశ్వాసిగా యేసుక్రీస్తే నీ జీవితానికి ప్రభువుగా రూఢిపరుస్తావు.

బైబిలు మనకు దేవుడు వ్రాసిన ప్రేమలేఖ

**పరిశుద్ధాత్మ - విశ్వాసులందరికి నూతన జీవమిచ్చును**

పరిశుద్ధాత్మ - జయ జీవితములో నడుచుటకు, విశ్వాసులకు శక్తిని, అధికారమును ఇచ్చును. పరుశుద్ధాత్మచే నడిపంచబడుటవలన మన జీవితం దేవుని ప్రణాళికలో ఉండి సమృద్ధి జీవపు అనుభావాన్ని పొందుటకును మూలము.

" శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది''. (యోహాను 3:6) కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడునూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను

(2 కొరింథీ 5:17).

"మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతలలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును''. (రోమా 8:11).

"దేవుని ఆత్మవలన కలుగు నూతన జీవమనగా మనము ఒక నూతనమైన కుటుంబ సభ్యులమని.

**విశ్వాసులందరు దేవుని కుటుంబములో బాగస్తులైనారు.**

తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన ఆధికారము అనుగ్రహించెను. (యోహాను 1:12).

బైబిలు చదువుటకు, దేవునికి ప్రార్థించుటకు ఒక క్రైస్తవునిగా, విశ్వాసిగా, సంఘ కుటుంబమును కనుగొనుట ప్రధానమైనది. మంచి కదలిక ఉన్న సంఘ సహవాసము, విశ్వాసములో స్థిరపడుటకు సహయపడును.

యెహోవా మందిరములో నాటబడినవారై వారు మన దేవుని ఆవరణములలో వర్థిల్లుదురు. వారు ముసలితనమందు ఇంక చిగుర పెట్టుచుందురు సారము కలిగి పచ్చగా నుందురు. ( కీర్తనలు 92 : 13-14)

**ఎఫ్) సువార్త ప్రకటించుటలో - అద్భుతాలు, సూచక క్రియలు.**

స్వస్థతలు దేవుని శక్తిని చూపే గొప్ప మార్గము. అలాగే మనం ప్రకటించే సువార్తకు మంచి సహకారి. యేసు తన శిష్యులకు ఈ విధంగా చెప్పెను - మీరు వెళ్ళి సువార్తను ప్రకటించుడి మరియు రోగులను స్వస్థపరచుడి. పరలోక రాజ్యము సమీపించి యున్నది. నీ ప్రకటించుడి. రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి. కుష్ఠురోగులను శు

ద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్ళగొట్టుడి, ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి (మత్తయి 10:7-8)

" ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, సమస్తమైన దయ్యములమీద శక్తిని అధికారమును, రోగములు స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి దేవుని రాజ్యమను ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారినంపెను (లూకా 9:1-2).

**అపోస్తలులు కూడా ప్రార్థించెను:-** ప్రభువా, ఈ సమయమందు వారి బెదిరింపులు చూచి రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహుధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము (అపో 4:29-30).

మన జీవితములో అన్వయించుకొనుటకు అనేకమైన మూల సూత్రాలు కలవు. మనము ఇతరులకు చేయు పరిచర్యలో, సువార్త ప్రకటించుటలో అధికారమును, స్వస్థతలు జరిగించుటకు పరిచర్యలో భాగమైవుండాలి.

**1. నశించు ఆత్మ యెడల మనం కనికరము కలిగి ఉండాలి.**

ఈ కనికరము మొదట యేసును ప్రేమించుట వలన కలుగును. "ఆయన వచ్చి ఆ గొప్ప సమూహమును చూచి, వారి మీద కనికరపడి, వారలో రోగులైన వారిని స్వస్థపరచెను'' (మత్తయి 14:14). యేసు వారి సమాజమందిరములలో బోధించుచు రాజ్యసువార్త ప్రకటించిచు, ప్రతి విధమైన రోగమును, ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణములయందును గ్రామములయందును సంచారము చేసెను. ఆయన సమూహాలను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడెను. ( మత్తయి 9 : 35-36)

**2. యేసుతో మనము సమయం గడుపుట.**

" వారు పేతురు యోహానుల ధైర్యమును చూచినప్పుడు వారు విద్యలేని పామరులని గ్రహించి ఆశ్చర్యపడి, వారు యేసుతో కూడా ఉండినవారని గుర్తెరిగిరి.

-: **యేసుతో ఉన్న సంబంధాన్ని బట్టి అభిషేకము వచ్చును.**

-: **పరిశుద్ధాత్మచే ప్రార్థనలు ప్రేరేపించబడాలి.**

-: **దైవ నియామకాలు (మనం పరిశుద్ధాత్మతో నడిపించబడాలి).** " లుస్త్రలో బలహీన పాదములు గల యొకడుండెను. అతడు పుట్టినది మొదలుకొని కుంటివాడై యెన్నడును నడువలేక కూర్చుండియుండువాడు. అతడు పౌలు మాటలాడుట వినెను. పౌలు అతనివైపు తేరిచూచి స్వస్థత పొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి నీ పాదములు మోపి సరిగా నిలువు మని బిగ్గరగా చెప్పినప్పుడు అతడు గంతులు వేసి నడువసాగెను (అపో 14:8-10).

**-: మన జీవితమంతటిలో యేసు కార్యము చేయునట్లుగా అనుమతించాలి మరియు ఎల్లప్పుడు ఆయనతో సంబంధము కలిగి ఉండాలి.**

-: **మనము ఎల్లప్పుడు పరిశుద్ధాత్మతో నిండివుండాలి (ఎఫెసీ 5:18).**

-: **మనము నిశ్శబ్దమైన పరిశుద్ధాత్మ స్వరమును వినుట నేర్చుకోవాలి.**

**యేసు చెప్పెను:-**" ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.

-: మనము దేవున్ని ఆత్మతో సత్యముతో ఆరాధించుటకు వెతకాలి.

**3. మనల్ని మనం తగ్గించుకొని దేవునికి మహిమ ఇవ్వాలి.**

-: **అపోస్తలుడైన పేతురు కుంటివానిని బాగుచేసినపుడు సమస్త మహిమ దేవునికే చెల్లించెను.** "వాడు పేతురును యోహానును పట్టుకొని యుండగా, ప్రజలందరు విస్మయమెంది సొలామోను మను మంటపములో ఉన్న వారి యొద్దకు గుంపుగా పరుగెత్తి వచ్చిరి. పేతురు దీనిని చూచి ప్రజలతో ఇట్లనెను - ఇశ్రాయేలేయులారా, మీరు వీని విషయమై యెందుకు ఆశ్చర్యపడుచున్నారు ? మా సొంత శక్తి చేతనైనను భక్తిచేతనైనను నడవను వీనికి బలమిచ్చినట్టుగా మీరెందుకు మా తట్టు తెరిచూచుచున్నారు ? ఆయన నామమందలి విశ్వాసమూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగియున్న దీనిని బలపరచెను, ఆయన వలన కలిగిన విశ్వాసమే మీ అందరియెదుట వీనికి ఈ పూర్ణ స్వస్థత కలుగజేసెను".

( అపో 3 : 11,12 & 14)

-: **ఎల్లప్పుడు సమస్త ఘనత దేవునికే ఇవ్వాలి.** అపోస్తలుడైన పౌలు చెప్పెను, " కాబట్టి మీరు భోజనముచేసినను పానము చేసినినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి". ( కొరింధీ 10 : 31)

-: **క్రైస్తవులుగా మనము గొప్పవారము దేవుని రాజ్యము వ్యత్యాసముగా ఉండును. ఎంత ఎక్కువగా మనల్ని మనము తగ్గించుకుంటామో - అంత ఎక్కువగా దేవుడు తన కొరకు గొప్ప కార్యములు చేయుటకు హెచ్చించును.**

**యేసు చెప్పెను:-**" మీలో అందరికంటే గొప్పవాడు మీకు పరిచారకుడై యుడవలెను తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును, తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చిపబడును. ( మత్తయి 23 : 11-12)

**4. స్వస్థత, అద్భుతాలు గురించి మనం లేఖనాలను ద్యానింతుము. మనం వాటిని మన ఆత్మలోనికి పొందుకోవాలి. వినుట వలన విశ్వాసము కలుగును. దేవుని వాక్యమును వినుట, అపోస్తలుడైన పౌలు అనెను.** కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మీరు వలన కలుగును.

**5. సంశయము సందేహము కలిగి స్వస్థతలకు విరుద్ధముగా మాటలాడు వారితో నీ సమయము గడుపుటకు అనుమతింకు. (వారు నీ కడుపులో ఉన్న మంటను చల్లార్చి నీ విశ్వాసమును బలహీనపరుచును.) మొదటి కీర్తనలో ఇలా చదువుతాం.**

దుష్టుల ఆలోచన చొప్పున నడువక పావుల మార్గమున నిలువకఅపహసకులు కూర్చుండు. చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. అతడు నీటి కాలువల మొరను నాటబడినదై

ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలెనుండును అతడు చెయునదంతయు సఫలమగును. ( కీర్తనలు 1 : 1-3)

**మన జీవితములో మనతో మాట్లాడే ప్రజల పట్ల మనం చాలా జాగ్రత్త కలిగి ఉండాలి.**

6. **యేసు ప్రతి ఒక్క విశ్వాసికి తన నామమున ప్రజలను స్వస్థపరచుటకు బలమైన బంధకాల నుండి విడిపించుటకు శక్తిని, అధికారమును ఇచ్చెనను. యేసు సువార్త ప్రకటించుటకు, ప్రజలను స్వస్థపరచుటకు, విడిపించుటకు, శిష్యులకు ఆజ్ఞాపించినట్లే. (లూకా 9:1-2) విశ్వాసులందరికి కూడ ఆజ్ఞ ఇచ్చెను.**" నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదరు, క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మారణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను. (మార్కు 16:17-18).

7. **దేవుని మాటకు మన విదేయత చూపడమే దేవుని శక్తి మనలో కార్యము చేయుటకు మూలం.**

- చిన్న చిన్న విషయాలను నమ్మకుండ ఉండుట.
- మన విధేయత నిరంతరం స్పష్టముగా దేవుని స్వరమును వినుటకు సహాయపడును.
- కొంతమట్టుకే విధేయత అనేది. అవిధేయతకు సమానం.
- ఆలస్యముగా చూసే విధేయత - అవిధేయతకు సమానం.
- దేవుని చిత్తము చేస్తూ - సణుగుకొనుట కూడా అవిధేయతే.
- ఎవరైతే దేవుని పిలుపుకు తగినట్లుగా వారి జీవితాలను విప్లవాత్మకమైన విధేయత కలిగివుండిన విశ్వాసపు స్త్రీలు, పురుషుల కొరకు దేవుడు నుండి క్రైస్తవ సైన్యం కొరకు ఎదురుచూస్తున్నాడు.
- మనకు చిన్నపిల్లల వంటి విశ్వాసము మరియుదేవునిపై ఆధారపడుట అలవాటు కలిగివుండాలి.
- దేవుడు తన మహిమను పరిశుద్దమైన పాత్రలతో నింపును ఎవరైతే ప్రజలు క్రమశిక్షణ కలిగిన క్రియలు మరియు ఆలోచనలు గల జీవితాలను క్రీస్తునలె పరిశుద్ధత కొరకు ఆశపడాలి. ఇది ఎలా వస్తుందంటే విధేయతతో ఆత్మలో నడచుట వలన వచ్చును. ఇది నిర్బంధమైనది కాదు గాని ఆత్మలో స్వేచ్ఛ కలిగి వుండటం. పరిశుద్ధాత్మచే మార్గదర్శము చేయబడి నడిపించబడినపుడు పశ్చాత్తాప హృదయం కలిగి - దేవుని యెదుట లెక్కచెప్పు వారమని గుర్తించుట - జయకరమైన క్రైస్తవ జీవితమునకు మూలం.

8. **అతి ప్రాముఖ్యమైనది పరిశుద్ధాత్మచే నింపబడుట. (పరిశుద్ధాత్మను పొందుట - దేవుని రాజ్యాధికారం భోదనకు సమాచారమును చూడు).**

9. **అద్భుతాలు, సూచక క్రియలు, సువార్తను ప్రకటించుట. సువార్తను ప్రకటించుటలో అద్భుతాలు, సూచక క్రియలు జరుగుతాయని ఆశించాలి. మార్కు సువార్తలో మనం ఇలా చూడవచ్చు.**

" నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును, ఏవనగా నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు, క్రొత్త భాషలు మాటలాడుదురు. పాములను ఎత్తి పట్టుకొందురు, మారణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినపుడు వారు స్వస్థత నొందుదురని వారితోచెప్పెను. (మార్కు 16:17-18)

" వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి వెను వెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను ఆమేన్''. (మార్కు 16 : 20)

**అపోస్తులుల కార్యములో మనము చూడగలము, సమరియ పట్టణములో ఫిలిప్పు ప్రసంగించుచుండగా :-** " అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జనసమూహములు వని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా అనేకులనుపట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిన వదలిపోయెను, పక్షవాయువు గలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను.

**యేసు వెళ్ళు ప్రతిచోట స్వస్థతలు జరిగించెను, అపోస్తులుల కార్యములో ఇలా చదువుతాము.**

" అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను. (అపో 10:38).

**మత్తయి సువార్తలో ఇలా చదువుతాము.** " యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు, రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణములయందును గ్రామములయందును సంచారముచేసెను. (మత్తయి 9:35).

**యేసు చెప్పెను:-** "నేను తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికండె మరి గప్పవియు అతడచేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును నా నామమున మీరు ననేగమి అడిగినను నేను చేతును. (యోహాను 14:12-14).

**జి) పరిశుద్ధ గ్రంథము లేఖనాల నుండి మాదిరికరమైన ప్రసంగ అంశాలు యేసు జక్కయ్య ఇంటిలోకి వెళ్ళెను.**

" ఆయన సంచరించుచు మెరికో పట్టణములో ప్రవేశించి దానిగుండా పోవు చుండెను. ఇదిగో సుంకప్ర గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య అను పేరుగల ఒకడు యేసు ఎవరోయని చూడగోరెనుగాని, పొట్టి వాడైనందున జనులు గుంపుకూడియుండుటవలన చూడలేకపోయెను''.

" అప్పుడు యేసు ఆ త్రోవను రానైయుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి, ఆయనను చూచుటకు ఒక మేడి చెట్టెక్కెను. యేసు ఆ చోటికి వచ్చినప్పుడు, కన్నులెత్తిచూచి

జక్కయ్య త్వరగా దిగుము, నేడు నేను నా యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా".

" అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. అందరు అది చూచి ఈయన పాపియైన మనుష్యుని యొద్ద బసచేయ వెళ్లెనని చాల సణుగుకొనిరి".

"జక్కయ్య నిలవబడి ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగుము బీదలకిచ్చుచున్నాను. నేనెవని యొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతునని ప్రభువుతో చెప్పెను".

"అందుకు యేసు ఇతడును అబ్రాహాము కుమారుడే, ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను". (లూకా 19:1-10).

- జక్కయ్య ధనవంతుడే కాని జీవితానికి అవసరమైనవి కొన్ని వున్నవని గుర్తించా.
- పన్ను వసూలు చేసే వారికి గుత్తేదారుడైన జక్కయ్య సామాజికంగా మతపరంగా ప్రత్యేకమైన ఎన్నిక గల వ్యక్తి రోమా ప్రభుత్వపు వృత్తికి పనిచేస్తున్నాడు.
- యేసు యొద్దకు వచ్చువారి నెవరిని ఆయన నిరాకరించడు.
- ప్రజలను పీడించి పన్ను వసూలుచేసి ధనం సంపాదించుటకంటే జీవితములో ఇంకా ఏదో అవసరమని ఎరిగి యేసును చూడగోరెను.
- యేసు ఒక్కడే మనజీవితాలను సంతృప్తిపరచగలడు.
- ఎందుకనగా జక్కయ్య సొట్టివాడు. జన సమూహములో యేసును చూడలేకపోయెను.
- నీవు ఒకవేళ దేవుని దృష్టిలో తక్కువ వాడవు కావుచ్చు. కాని దేవుడు కనికరం గలిగి నిన్ను ప్రేమిస్తున్నాడు. ఆయన నీతో సంబంధము కలిగి ఉండాలని కోరుతున్నాడు.
- జక్కయ్య యేసును కలిసికొనగోరెను. అందుకే ముదుగానే పరుగెత్తి మేడిచెట్టు ఎక్కెనుతన జీవితములో ఒక మార్పును కనుగొనెను.
- యేసు నొద్దకు వచ్చినపుడు పాపాలు క్షమించబడి, రాతి గుండెను తీసివేసి మాంసపుగుండెను ఇచ్చి దేవుని కుటుంబములో తిరిగి జన్మింపజేయును.
- నీ వెక్కడ వున్నావో దేవునికి తెలుసు, నీ జీవితమును నున్న ప్రతి అవసరత ఆయనకు తెలుసు.
- యేసు జక్కయ్య ఉన్న స్థలమునకు వచ్చి, తలయెత్తి చూచి క్రిందికి రా అని చెప్పెను. యేసు అతని స్థానములో నిలిచెను. ఒకవేళ దేవుని నీ పూర్ణహృదయముతో వెదికితే ఆయనను నీవు కనుగొంటావు. రక్షించబడుటకు అందరూ ఆయన యొద్దకు రావాలని యేసుప్రభు ఆశిస్తున్నాడు.
- జక్కయ్య ఎప్పుడైతే యేసుప్రభువును ఎదుర్కొన్నడో తన జీవితమును మారిపోయి రూపాంతరము చెంది గొప్ప ఆనందము అనుభవించెను. జీవితములో నిజమైన

ఉద్దేశము మరియు సంతోషము యేసు యొద్దకు వచ్చినపుడు ఎల్లప్పుడు అనుభవిస్తాము.

- యేసు పాపులతో గడుపుతున్నాడని మతపెద్దలు ఫిర్యాదు చేసినప్పటికి యేసు జక్కయ్యను అంగీకరించాడు. యేసు తన యొద్దకు వచ్చువారి నెప్పుడు త్రోసివేయడు.
- మనలను శిక్షించుటకు కాదుగాని పాపమునకు ప్రాయశ్చిత్తము చేయుటకు క్రయ ధనమును చెల్లించుటకు యేసు ఈ లోకమునుకు వచ్చెను.
- జక్కయ్య నిలువబడి ఇదిగో ప్రభువా నా ఆస్తిలో సగము బీదలకిచ్చుచున్నాను. నేనెవని యొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనిన యెడల అతనికి నాలుగంతలు మరల చెల్లింతుతని ప్రభువుతో చెప్పెను. (లూకా 19:8).
- యేసుతో వ్యక్తిగతముగా సంబంధము కలిగివున్నప్పుడు క్రీస్తులో నూతన సృష్టంగా ఉంటాము. రూపాంతరము చెందిన హృదయము. జక్కయ్య తాను దొంగిలించి సంపాదించినదంతా తిరిగి ఇవ్వాలని కోరుకొనెను. ఇపుడు జక్కయ్య జీవితములో నూతనమైన ఉద్దేశాన్ని కనుగొన్నాడు. దొంగ దొంగతనమును, హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని దేనికిని రాడు. గొఱ్ఱలకు జీవముకలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితిననిమీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

( యోహాను 10:10)

- దేవుడు ప్రతి ఒక్కరిపట్ల శ్రేష్ఠమైన ప్రత్యేకమైన ప్రణాళిక కలిగివున్నాడు. అది క్రీస్తును అంగీకరించిన సమయము నుండి ప్రారంభమగును . అపోస్తులుడైన పౌలు వ్రాసెను. " మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడ ముందుగా సిద్దపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. (ఎఫీసి 2:10)
- యేసు చాలా స్పష్టముగా తెలియజేసెను, " ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు. మంచివాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు రునయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకనుపాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.

(రోమా 5:6-8)

- యేసు క్రీస్తు మన పాపమునకు ప్రాయశ్చిత్తము చేయుటకు సిలువలో మరణించెను. కాని మరణము ఆయనను ఆపలేకపోయెను. మూడవ దినము ఆయన విజయోత్సవముగా సమాదినుండి లేచి ఇపుడు పరలోకమును ఉండెను. ఈ దినమున యేసు నీ హృదయపు తలుపు తడుతున్నాడు.
- యేసు యొద్దకు వచ్చువారిని ఆయన ఎప్పుడు తృణీకరించడు.
- జక్కయ్య ధనవంతుడైనప్పటికి తాను శూన్యములో ఉన్నాడు. అతనికి తెలుసు జీవితానికి కావలసింది ఒకటి ఉంది. అదేమనగా తన జీవితానికి యేసు కావాలి.

జక్కయ్య తాను పన్ను వసూలు చేయు వారికి గుత్తేదారుడైనప్పటికి ఆయన యేసును కలుపుకోవాలని ఆశించిప్పుడు జక్కయ్యను యేసు తృణీకరించలేదు.

- ఈ దనమును నీవు యేసు నావద్దకు వస్తే ఆయన తృణీకరించడు.
- జక్కయ్య నేను ఈనాడే యేసు కొరకు నీ జీవితాన్ని ఇవ్వడము వలన నీవు కూడా అదే అనుభావాన్ని పొందగలవు.
- ఈ దినమున యేసు నీ హృదయపు తలుపు తట్టుచున్నాడు. ఇపుడు నీ హృదయము తెలచి యేసును నీ లోనికి రానిమ్ము. నీ జీవితానికి ప్రభువుగా రక్షకునిగా అంగీకించుము.

**హెచ్) 90% క్రైస్తవులు ఎందుకు ఇతరులను క్రీస్తు వైపునకు నడిపించుట లేదు.**

**ఎ) సంఘములో సరియైన భోదలేక, సువార్తికులను. విశ్వాసులను బలపరచి సాక్షులనుగా చేయకపోవుట.**

**బి) మనష్యులకు భయపడి.**

**సి) మానువుని మెప్పుకొరకు ఎక్కువ చింతించటము.**

**డి) లోక సంబంధమైన వాటిలో పట్టబడి వుండడం. అవి స్థాయి అందం పేరు (యాకోబు 4:4) లోక సంబంధమైన భాద్యతలు వీటి నియమాలకు రాజిపడి, టి.వి., వీడియోలు, సినవాలు, పత్రికలు, లోకపరమైన ఆస్థుల (మత్తయి 16:26) లక్ష్యం, (పని, వినోదం). నిత్యమైన వాటికి నిజమైన జాగ్రత్త లేదు.**

**యేసు చెప్పెను:-** భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు, ఇకక్కడ చెమ్మటయు, తుప్పును తినివేయుము, దొంగలు కన్నము వసి దొంగిలెదరు, పరలోకమందు మీ ఒకరకు ధనమును కూర్చుకొనుడి. అచ్చట చిమ్మెటమైనను, తప్పైనను దాని తిని వేయదు. దొంగలు కన్నము వేసి దొంగిలరు. నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును. (మత్తయి 6:19-21).

**ఇ) దేవుని సంబంధము తెగిపోయి / రక్షణలేని లోకస్తులలో సరిపోల్చు కొనినుండుట.**

"క్రైస్తవుడు (సమాజమైన ఆత్మీయత కలిగివుండాలి) సంఘ వ్యతిరేకులతో స్నేహం కలిగి ఉండకూడదు. సంఘముగా సామాజిక కార్యక్రమము కలిగివుండాలి.

వాక్య సాదమైన ప్రవర్తన కలిగివుండాలి. (నశించు ఆత్మపై కనికరం కలిగివుండాలి).

" నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువ మందిని సంపాదించికొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చెపికొంటిని. యూదులను సంపాదించికొనుటకు యూదులకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రయునకు లబడినవారిని సంపాదించికొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవారనివలె ఉంటిని. దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కాను గాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రములేనివారిని సంపాదించికొనుటకు ధర్మశాస్త్రము లేనివారికి

ధర్మశాస్త్రము లేనివానినవలె ఉంటిని. బలహీనులను సంపాదించికొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విషయ చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాను. (కొరింథీ 9:19-22), (ఫిలిపీ 3:12-14)

**ఎఫ్) విశ్వాసమును పంచుకొనుట యందు గతములో జరిగిన ఓటములు నరుత్సాహము.**

**జి) తిరిగి జన్మిరానని మన స్నేహితులు కటుంబ సభ్యులకు నరకము, వాస్తవమైనది గ్రహించుటలో ఓటమి.**

**హెచ్) మానవులపై సరియైన ప్రేమలేక పోవుట. (I కొరిథీ 13:1-3)**

**ఐ) శిష్యరికపు మూల్యమును లెక్కించుటలో నిర్లక్ష్యం అపోస్తలుడైన పౌలు ప్రభువు కొరకు హృదయపూర్వకముగా జీవించిన వ్యక్తి.**

" వారు క్రీస్తు పరిచారకులా ? వెట్టివానివలె మాటలాడుచున్నాను, నేనేను మరియెక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాసమపడితిని. మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని, అపరిమితముగా ఒకటి తక్కువ నలువది దెబ్బలు తింటిని. ముమ్మారు బెత్తములతో కొట్టుట, ఒకసారి రాళ్ళతో కొట్టుట, అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలననైన ఆపదలలోన, దొంగలవలననైన ఆపదలలోను, నా స్వజనులవలననైన ఆపదలలోను, అన్యనుల వలనైన ఆపదలలోను, పట్టణములో ఆపదలలలోన, కపట సహోదరులవలనని ఆపదలలోను ఉంటిని. ప్రయాసతోను, కష్టముల లోను, తరచుగా జాగరణములతోను, ఆకలిదప్పురితోను, తరచుగా ఉపవాసములతోను, చలితోను, దిగంబరత్వముతోను ఉంటిని. అతిశపడవలని యుండే నేను నా బలహీనత విషయమైన సంగతులను గూర్చిఏయే అతిశయపడును. (2 కొరింథీ 11:23-30)

**యేసు చెప్పెను:-**

"గోదుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణములను ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును. ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవముకొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడింపవలెను. అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును. ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును. (యోహాను 12 :24-26)

**జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదు (పామెతలు 11:30)**

**జాన్ హార్పర్ (ఒక నిజమైన విశ్వాస వీరుడు)**

- జాన్ హార్పర్ క్రైస్తవ దంపతులకు 29, మే, 1872న జన్మించెను.
- 1886 మార్చి చివరి ఆదివారం జాన్ హార్పర్ గారు పదమూడేళ్ళ ప్రాయంలో వుండగా యేసు క్రీస్తును తన జీవితానికి ప్రభువుగా అంగీకరించాడు.

- ఆ తరవాత నాలుగేళ్ళకు అంటే ఆయన 17వ సం॥ల ప్రాయంలో తన గ్రామంలో తప్పిపోఇయన వారు క్రీస్తు దగ్గరకు వచ్చునట్లు తన హృదయపూర్వకంగా వీదుల్లో ప్రసంగించడం మొదలు పెట్టాడు - జాన్ హార్పర్ గారు జీవితం ప్రారంభించినప్పుడు దేవుని వాక్యాన్ని చదవాలి. దాన్ని బోధించాలనన్న ఆసక్తి ఆయనలో బలంగా కలిగింది.
- ఆ తర్వాత అయిదారెళ్ళు ఒక మిల్లులో పగలంతా పనిచేయడం, సాయంత్రం వీధుల్లో సువార్తను ప్రకటించడం చేశాడు. 1896 సెప్టెంబరులో ఆయన తన స్వంత సంఘాన్ని ప్రారంభించాడు.
- 25మంది సభ్యులతో ప్రారంభమైన సంఘం తర్వాత 13 సం॥లో 500 మంది సభ్యులుగా అభివృద్ధి చెందింది.
- ఈ కాలంలోనే జాన్ మర్పర్ గారికి వివాహం కావడం కొద్దికాలంలోనే భార్య చనిపోవడం జరిగింది. ఆ కొద్ది కాలంలోనే నాన అనే కుమార్తె నిచ్చి దేవుడాయన్ను దీవించాడు.
- ఆయన రెండున్నర సం॥ల ప్రాయంలో ఉండగా ఆయనొక బావిలో పడ్డాడు. కాని వాళ్ళ అమ్మగారు తిరిగి బ్రతికించారు.
- 26 సం॥ల ప్రాయంలో సముద్రపు ఆటులో కొట్టుకుపోయి ఎలాగో బ్రతికి బయట పడ్డాడు.
- అది ఆ తర్వాత రాబోయే దానికి దేవుడాయన్ను సిద్ధపరిచాడు.
- 1912 ఏప్రిల్ 14న ఆర్.ఎం.ఎస్. టైటానిక్ గడ్డకట్టే చల్లని మహాసముద్రంలో ప్రాయణం చేశాడు.
- ఈ ఓడ పై భాగంలో అనేకమంది ధనవంతులున్నారు.
- ఆ రాత్రి 11:40 ని॥లకు ఒక పమంచుకొండ ఓడ స్టార్‌బోర్డు ప్రక్కన రాసుకొపోయి, 6 చోట్ల చిల్లులు పడేట్లుచేసింది.
- దాంతో సముద్రపు నీరు లోపలికి పొంగివచ్చింది.
- ఆ రాత్రి ఓడ పై భాగన జాన్ హార్పర్ గారు, తన ఆరేళ్ళ కుమార్తె నాన కూడా ఆయనతోనే వుంది.
- ఆ ప్రమాదాన్ని గురించిన వివరణలను బట్టి ఆ ఓడ మునిగిపోతున్న సమయంలో ఆయన తన కుమార్తెనొక లైఫ్ బోటు దగ్గరకి తీసికిని వెళ్ళాడు.
- ఈయన కూడా ఆ లైఫ్ బోటులో ఎక్కితన ప్రాణాన్ని తెలిగ్గా కాపాడుకోవడం మంచి నిర్ణయమే.
- కాని ఆ ఆలోచన ఆయనను అధిగమించనీయలేదు.
- అతడు వంగి తన ప్రియమైన కుమార్తెను ముద్దుపెట్టుకొని ఆమె కళ్ళలోకి చూస్తూ ఏదో ఒక రోజు నీవు నన్ను చూస్తావు అని చెప్పాడు.
- ఎంతో విశాలమైన నల్లని మేఘాలు కమ్మిన ఆకాశములో తన కన్నీటి ముఖము ప్రతిబింబించినది. మునిగిపోవుటకు సిద్దమగా నున్న దిక్కుతోచని మానవాళివైపు ముందుకెళ్ళాడు.

- ఆ పెద్ద ఓడ వెనుక భాగం ఒక ప్రక్కకు ఒరిగిపోవడం మొదలైంది. జాన్ హార్పర్ గారు ఓడ పై భాగానికి వెళ్ళి "స్త్రీలను పిల్లలను రక్షణ లేనివారిని, లైఫ్ బోటులోకి వెళ్ళమని అరవడం మొదలుపెట్టాడు.
- ఆ ఓడ సగానికి విరిగిపోడం మొదలయ్యేటప్పటికి చాలామంది చల్లని నీళ్ళలోకి దూకేశారు. గడ్డకట్టిన ఆ నీళ్ళలోకి 1528 మంది వెళ్ళారు.
- అప్పుడాయన ఒక చెక్కముక్కమీదకు ఎక్కిన ఒక యువకుని దగ్గరకు ఈదుకొంటు వెళ్ళాడు.
- జాన్ హర్పర్ గారు ఊపిరి ఎగబీలుస్తూ నీవు రక్షణ పొందావా ? అని ఆ యువకుణ్ణి అడిగారు అందుకతడు లేదని చెప్పాడు.
- అప్పుడతన్ని క్రీస్తు దగ్గరకు నడపడానికి ప్రయత్నించాడు. కాని ఆయువకుడు ప్రమాదపు సరిస్థితిలో ఏం జవాబు చెప్పలేదు.
- వెంటనే జాన్ హార్పర్ గారు తన లైఫ్ జాకెట్ తీసి అతని మీదకు విసిరివేశాడు.
- ఆ తర్వాత కొన్ని నిమిషలకు హార్పర్ గారు అతని దగ్గరకు ఈదుకొని వెళ్ళి అతన్ని క్రీస్తు దగ్గరకు నడిపించాడు.
- ఆ రాత్రి ఆ గడ్డకట్టే నీళ్ళలో దూకిన 1528 మందిలో ఆరుగురు మాత్రమే బ్రతికారు వారిలో ఆ యువకుడుకడు.
- ఆ తర్వాత నాలుగు సం॥లకు ఆ ప్రమాదం నుండి బ్రతికిన వారి కూడికలో ఈ యువకుడు లేచి జాన్ హార్పర్ గారు తననెలా క్రీస్తులోనికి నడిపించారో కన్నీళు ళ్ కారుస్తూ చెప్పాడు.
- జాన్ హార్పర్ గారు యింకా కొందరికి సహాయం చేయడానికి ఈదుకొంటూ వెళ్ళారుగాని ఆ చల్లని నీళ్ళలో ఈదలేకపోయారు.
- ఆయన ఆ గడ్డకట్టిన నీళ్ళక్రింద మునిపోకముందు ఆయన పలికిన చివరి మాటలు **"యేసు నీమములో నీవు నమ్మిన యెడల నీవు రక్షించబడతావు"** అని అన్నాడు.

**చివరగా అపోస్తలుడైన పౌలు గారి మాటలతో నేను ముగిస్తాను.**

" కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభునందు వ్యర్థము కాదని యెరిగి స్థిరులను, కదలినివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి.

( ၊ కొరింథీ 15:58)

**ఇతరులతో మన విశ్వాసమును పంచుకొనుటకు యేసు ప్రభువే మనకు మంచి మాదిరి (ప్రార్థనతో సువార్తికరణ) - అనుబంధం - 1**

**సువార్త యొక్క అగ్ని కార్యలయము**

సువార్తికరణకు యేసు ఒక మంచి మాదిరిని ఇచ్చెను. మనము ఎదుర్కొనువారికి ఏ విధముగా సువార్త చెప్పాలో ఈ మాదిరి సహాయపడును. ఈ మాదిరి మన పొరుగువారికి, సహ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, సువార్తతె విధానములకు ఆలోచన కల్గించును. లూకా సువార్తలో యేసు చూపిన మాదిరి కూడ ఇతరులకు సువార్త సందేశాన్ని తెలిపే క్రమాన్ని తెలుపుతుంది.

ఈ క్రింది మాదిరి - వీధీ ప్రచారానికి సువార్త సంబంధమైన ప్రయత్నాలతో జట్టుగా కలిసి మన సమాజమునకు సేవ చేయుటకు సహాయపడును.

70 మంది శిష్యులను - ఇద్దరిద్దరిగా - తాను వెళ్ళు ప్రతి స్థలానికీ ముందుగానే యేసు పంపెను. (లూకా 10:1) వారికి యేసు ఈ క్రింది సూచనలు ఇచ్చెను.

" మీరు ఎ ఇంటానైనను ప్రవేశించునప్పుడు మొదట ఆ ఇంటికి సమాధానము చెప్పడి, సమాదాన పాత్రుడు అక్కడ నుండిన యెడల మీ సమాధానము వారి మీద నిలచును, లేనియెడల మీకు తిరిగివచ్చును, మిమ్మును చేర్చుకొంటే మీ ముందర పెట్టిన పదార్థములను తినుడి, ఆ ఇంటిలోనే యుండుడి, పనివాడు జీతమునకు పాత్రడు ఇంటింటికి తిరుగవద్దు, మరియు మీరు ఏ పట్టణములోనైన ప్రవేశించినప్పుడు వారు మిమ్మును చేర్చుకొంటే మీముందరపెట్టునవి తినుడి. అందులో నున్న రోగులను స్వస్థపరచుడి - దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి". (లూకా 10:5-9)

యేసు 70 మందికి 4 విధాల సువార్త క్రమపద్దతిని తెలియజేసెను.

1. మీరు కలుసుకొనువారికి సమాదానము చెప్పుడి.
2. వారితో సహవాసము కలిగి ఉండుట.
3. వారి అవసరతలను తీర్చుట.
4. సువార్త - శుభవార్తమును ప్రకటించుడి.

ఇప్పుడు నేను ఈ నాలుగు పద్దతుల గురించి వివరిస్తాను.

**1. మీరు కలుసుకొనువారికి సమాధానము పలుకుట.**

ఇది చాలా ప్రాముఖ్యమైనది. ఎమనగా యదార్థమైన ప్రేమ ఇతరులకు సాక్షమిచ్చుటను బట్టి తెలుస్తుంది. చాలా మంది ప్రజలు నశించు ఆత్మలపట్ల క్రీస్తు చూపిన ప్రేమను గమనించలేక పోతున్నారు. మరికొంతమంది వారికందించబడిన సువార్తను బట్టి కేవలము పశ్చాతాప్త అనుభవాన్ని మాత్రమే కల్గిఉన్నారు.

యేసు నశించువారిపై గొప్ప కనికరము కలిగి, తన ప్రాణమును త్యాగముచేసి 3వ దినమున సమాధికి జన్మించి సమస్త మానవాళి పాపమును నిమిత్త బలి అయినాడు.

దేవుని హృదయకోరిక ఎమనగా - ఎవ్వరు నశించిపోకుండె నమ్మి రక్షణ పొందాలి.

ఒక విశ్వాసి క్రీస్తు ప్రేమను ప్రతిబింబచేయుట ఎంతో ప్రాముఖ్యం ఇతరుల సమంలో మనము చేయు ప్రతిదానిలో ఆయన ప్రేమను ప్రతిబింబింపచేయాలి.

గతములో చెడ్డ అనుబావలను కలిగిన వారిని ప్రత్యేముగా క్రీస్తునొద్దకు నడిపించబడుటకు బలవంతముగా ప్రయత్నించబడినను వెనుదిరిగినవారి మొదట సమాదానము పలికి వారి జీవితాలను దీవించాలి. ఇతరులపట్ల యదార్థమైన ప్రేమతో ఇది మనం మొదట చేయవలసిన క్రియ మనం వారి మేలు కోరి క్రీస్తునొద్దకు నడిపించాలి.

ఒకవేళా మనం ఉద్యేశపూర్వకముగా ఇతరులపై ఆశీర్వాదములను పలికినపుడు అది మనలను ఏవిధుమగానైన శపించకుండా ఆపుతుంది. అవి ఏవనగా వీడెప్పుడు మారడు, మీడు చచ్చేదాక తాగుతూనే ఉంటారు, అనే శాపాలు, మనం ఉద్దేశ్యపూర్వకముగా ఇతరుల మేలే కోరాలి. దేవుడు వారి జీవితాలలో కార్యము చేస్తాడు. మన పొరుగువారిని దీవించినప్పుడు మన పట్టణము దీవించబడుతుంది.

**2. ఇతరులలో మంచి సహవాసము కలిగి ఉండాలి.**

ఒకసారి మన స్నేహితులతో, పొరుగువారితో బందాన్ని తెంచుకుంటే మనం సాక్షమిచ్చుటకు దేవుడు పంపినవారిని కోల్పోతాము. అందువలన ఇది ప్రాముఖ్యమైనది వాస్తవముగా మంచి సంబందము కల్గి ఉండాలి. ఒకవేళా నిరాకరించబడిన పాపులను భోజనానికి పిలచి సువార్త ప్రకటించవలసిన, అవసరతలోనున్న వారికి వెంటనే ఆత్మసంబంధమైన నియమాలను పంచుకోవద్దుకాని మొదట వారితో సహావాన్ని వెదకాలీ. యుదార్థముగా రక్షణలేని వారిని అంగీకరించలీ. మనం చేసే అపరాధాలలో అతిచెడ్డవి ఎమనగా సువార్త ప్రకటించునప్పుడు అన్యులను తిరస్కరిస్తాము. వారికి తీర్పు తీర్చకూడదు కాని వారిని క్రీస్తు చూచినవిదముగా మనము చూడాలి. యేసు ఎల్లప్పుడు పాపులను గౌరవించి ఆదరించెను. జక్కయ్య మరియు వ్యభిచారం చేస్తు పట్టబడిన స్త్రీ ని దీనికి ఉదాహరణ. (లూకా 19:1-10 మరియు యోహాను 8:2-11).

గౌవర స్వభావముతో ఇంటికి పిలిచి అతిత్యమిచ్చి వారితో మంచి సహవాసము కలిగిఉండుట వలన క్రీస్తు కొరకు వారి హృదయాలు తెరవబడును. అందుకే లూకా 10:7 లో యేసు చలా స్పష్టముగా ఆజ్ఞాపించెను. మన ముందు పెట్టిన వాటిని తేవాలి - త్రాగాలి - మన చేయు అధిత్య ప్రయత్నాలను బట్టి వారి అభినందించాలి.

ప్రజల పట్ల మనము చూపే ప్రేమ, నమ్మకము వారి నుండి ఇచ్చిపుచ్చుకొనుటకు మంచి మనస్సుగలవారమని గుర్తించి వారి జీవిత అవసరతల కొరకు ప్రార్థించే అవకాశం ఎర్పడును.

**3. వారి అవసరతలను తీర్చుట.**

మనం ఇతరులతో కలిగిఉన్న సహవాసము వలన వారి జీవితములో కొదువ కలిగి బాదపడుచున్న విషయాలు ఆర్థిక పరిస్థితులు కావచ్చు, శరీరానికి స్వస్థత కావచ్చు - అలాగే జీవితములో కలిగిఉన్న బందాకాలనుండి విడిపించబడుటకు ప్రార్థిం.

**4. శుభ సందేశాన్ని ప్రకటించుట.**

దీవెలను - సహవాసమునకు - సహవాసము నమ్మకమును దారితీయును, మన పొరుగువారి అక్కరలను పంచుకొని వాటి గురించి ప్రార్థించుట. పొరుగువారి నిమిత్తం ప్రార్థన విజ్ఞాపనలతో దేవుని రాజ్యము వారికి సమీపించునట్లుగా ప్రార్థించాలి. యేసు చెప్పెను. దేవుని రాజ్యము మీ దగ్గరు వచ్చియున్నదని వారితో చెప్పుడి. (లూకా 10:9) ఇతరుల పట్ల మనం చూపే ప్రేమ నమ్మకాలు, సహవాసము వారి హృదయాలను తెరచి సువార్తను అంగీకరించుటకు సిద్ధపరచును హృదయపూర్వకమైన ప్రార్థన సహవాసము - వారి యెడల కలిగిఉన్న ప్రేమను కనపరచును.

**చర్చ్ ఆఫ్ హోప్ వారి**
**సువార్తీకరణ మరియు**
**పరిచర్య కొరకైన తర్ఫీదు కోర్సు**

(పాఠ్యాంశ మూల్యాంఖనము).
బై. పాస్టర్ కాన్‌రాడ్ ఫెంటన్ గారు
పాఠ్యాంశములు :-

1. ప్రార్థన జీవితాన్ని కలిగియుండుట. (Having a lifestyle of prayer)
2. దేవుని వాక్యం మీద మన జీవితం నిర్మించబడవలసిన ప్రాముఖ్యత. (The importance of building our life on the Word of God).
3. శ్రేష్ఠమైనది ప్రేమయే. (The greatest is love).
4. మనకు మన సంఘంపట్ల దేవుని యొక్క స్పష్టమైన దర్శనాన్ని కల్గియుండుట మరియు పరిశుద్ధాత్మ చేత నింపబడి నడిపింపబడుట. (The importance of having a clear God given vision for our life and church and being continually filled with the Holy Spirit).
5. ప్రభువుతో సన్నిహితమైన సంబంధం కలిగి నశించిపోతున్న ఆత్మల పట్ల దైవిక హృదయాన్ని కలిగియుండుట. (The importance of having intimacy with the Lord and God's heart for the lost).
6. సువార్త చేయుట యొక్క ప్రాముఖ్యత మరియు సువార్తీకరణ పట్ల దేవుని హృదయం. (The urgency to evangelize and God's heart for Evangelism)
7. శిష్యులను తయారు చేయుట యొక్క ప్రాధాన్యత - పరిచయం. (The importance of making disciples - Introduction).
8. ప్రభావితం చేసే నాయకత్వాన్ని కలిగియుండుట. (Becoming a leader of influence)
9. క్రైస్తవ విశ్వాసం యొక్క ఉపదేశాలు మరియు దేవునితో కలిసి నడుచుటలో పరిపక్వత కలిగి ఎదుగుట. (Doctrines of our Christian faith & kesy to growing in maturity in our walk with the Lord)
10. ఆరోగ్యకరమైన సంఘం యొక్క గుణములు / మన ఆరాధనల్లో దేవుని శక్తిని అనుభవించుట. (Attributes of a healthy church / Experiencing God's power in our meetings)
11. నాయకులను తయారు చేయుట యొక్క ప్రాముఖ్యత మరియు బయటవారిని సంపాదించాలన్న కోణంలో చిన్న చిన్న గుంపులను అభివృద్ధి చేయుట. (The importance of mentoring leaders and establishing multiplying small groups with an outreach focus).

12. ఆరోగ్యకరమైన సేవా గుంపులను తయారు చేయుటకు సూత్రాలు / విశ్వాసులందరు వారి ఆత్మీయ వరాలను ఉపయోగించుటకు ప్రోత్సాహపరచుట. (Keys to building healthy ministry teams / Encouraging all believers to use their spritital gifts)
13. లోతుకు వెళ్లుట / అద్భుతాల్లో జీవించుట మరియు కృతనిశ్చయత యొక్క ప్రాముఖ్యత. (Lanunching out into the deep / Living in the miraculous and the importance of commitment)
14. ఈ పాఠ్యాంశములకు సంబంధించిన ప్రశ్నలు మరియు జవాబులు. (Open book questions and Answers relating to course (can be use if desired for open book exams)

**పరిశుద్ధాత్మ వరములు :-**

ఆత్మచేత నింపబడుట అనునది 'భాషలు మాట్లాడుట'కు మాత్రమే పరిమితం కాదు. క్రొత్త నిబంధనలో వ్రాయబడిన ప్రకారం ఇది ఆత్మ యొక్క పరిపూర్ణమైన వరములను మరియు ఆత్మ ఫలాలను కలిగి నడవడం. (1 కొరింథి 12:7-11) (గలతీ 5:22-23)

గడచినటువంటి శతాబ్దాలలో వాక్యము యొక్క పరిచర్యలన్నిటిలో పరిశుద్ధాత్మ దేవుడే ప్రధానమైన నాయకత్వాన్ని వహించినట్టు బైబిల్ తెలియజేస్తుంది. ఈ క్రింద తెలుపబడిన పనుల్లో పరిశుద్ధాత్మ దేవుడు ప్రత్యేకమైన విధానంలో పనిచేసినట్లు మనం చూడగలం.

1. పాతనిబంధనకు పరిశుద్ధాత్ముడే గ్రంథ కర్త (2 సమూయేలు 23:2; యెషయా 59:25; యిర్మియా 1:9; 2 తిమోతి 3:15-17; 2 పేతురు 1:21)
2. క్రొత్త నిబంధనకు పరిశుద్ధాత్ముడే గ్రంథ కర్త (యోహాను 14:25-26; 1 కొరింథి 2:13; 1 థెస్సలోనికయ 4:15; ప్రకటన 1:10-11; ప్రకటన 2:7)
3. పాతనిబంధనలో ఆయనే అభిషేకాన్ని ఇచ్చాడు (అభిషేకించాడు). పాతనిబంధనలో దాదాపు 16 మంది ఇశ్రాయేలు నాయకులు ఈ అభిషేకాన్ని పొందుకున్నారు. వారు ఎవరనగా : యోసేపు (ఆది 41:38); మోషే (సంఖ్యా 11:17); యెహోషువ (సంఖ్యా 27:18); ఓత్నీయేలు (న్యాయాధిపతులు 3:10); గిద్యోను (న్యాయాధిపతులు 6:34); యెఫ్తా (న్యాయాధిపతులు 11:29); సమ్సోను (న్యాయాధిపతులు 14:6) (న్యాయాధిపతులు 14:19) (న్యాయాధిపతులు 15:14-15); సౌలు (1 సమూయేలు 10:10) (1 సమూయేలు 11:6); దావీదు (1 సమూయేలు 16:13); ఏలీయా (1 రాజులు 18:12) (2 రాజులు 2:16); ఎలీషా (2 రాజులు 2:15); అజర్యా (2 దినవృత్తాంతము 15:1); జెకర్యా (2 దినవృత్తాంతము 24:20); యెహెజ్కేలు (యెహెజ్కేలు 2:2); దానియేలు (దానియేలు 4:9) (దానియేలు 5:11) (దానియేలు 6:3); మీకా (మికా 3:8)

4. ఆది సంఘము యొక్క కాలంలో పరిశుద్ధాత్ముడు విశ్వాసులను శక్తితో నింపాడు. (అ.కా. 1:8) (1 కొరింథి 2:3-5) (1 థెస్సలోనికయ 1:5) (1 కొరింథి 12:7-11)

**పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణత లేక నింపుదల లేక పరిశుద్ధాత్మ బాప్తిష్మము పొందుటల:-**

అపోస్థులు కార్యములు గ్రంథంలో ఐదు సందర్భాలలో ప్రజలు పరిశుద్ధాత్మ యొక్క పరిపూర్ణతను లేక నింపుదలను లేక పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందడం మనం చూడొచ్చు. (అ.కా. 2:4) (అ.కా. 8:14-25) (అ.కా. 9:17-20) (అ.కా. 10:44-48) (అ.కా. 19:1-7). ఈ లేఖన భాగాల్లో ఐదు వాస్తవాలు బయలుపడతాయి.

**అపోస్తల కార్యాల్లో వ్రాయబడిన ప్రకారం పరిశుద్ధాత్మ చేత నిలపబడిన సందర్భంలో జరిగిన ఐదు బహిరంగ కార్యములు :-**

1) అక్కడ ఉన్న వారందరూ దేవుని యొక్క సన్నిధి మహాప్రభావముతో వారి మధ్యలోనికి రావడం అనుభవించగలిగారు.

2) అక్కడ ఉన్న శిష్యుల జీవితంలో, సాక్ష్యమిచ్చుటలో ఒక రూపాంతరం రావడం జరిగింది.

3) అక్కడ వారు అనుభవించిన దాన్ని తర్వాత వారి సంఘంలో, సంఘం యొక్క అభివృద్ధిలో ఆచరించగలిగారు. "ప్రతి దినము దేవాలయములోను ఇంటింటను మానక భోదించుచు, యేసే క్రీస్తుని ప్రకటించుచుండిరి." (అ.కా. 5:42)

4) జరిగిన ఐదు సంఘటనలలో మూడు చోట్ల ప్రజలు అన్యభాషలలో మాట్లాడుతూ, దేవుని మహిమ పరచుచు ఉన్నారు. (అ.కా. 10:46) (అ.కా. 2:4) (అ.కా. 2:11)

5) ఈ అనుభవం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సాక్ష్యులుగా ఉండుటకు కావలసిన శక్తిని పొందుటకు (అ.కా.1:8) మరియు ఒక క్రైస్తవునిగా ఆనందాన్ని స్థాపించుటకు ఒక కృతనిశ్చయతను ఇవ్వడానికి (ఎఫెసీ 5:19); కృతజ్ఞత కలిగియుండుటకు (ఎఫెసీ 5:20); లోబడియుండుటకు (ఎఫెసీ 5:21), ఫలబరితంగా జీవించుటకు (గలతీ 5:22-23).

కాబట్టి అన్య భాషల్లో మాట్లాడటం అనేది పరిశుద్ధాత్మతో నింపబడ్డాము అనడానికి మరియు సాక్షులముగా జీవించుట కావలసిన శక్తిని మనము పొందాము అనుటకు ఒక గుర్తు. అంతేగాని అన్యభాషల్లో మాట్లాడటమే పరిశుద్ధాత్మ పొందుటకు ఒక అర్హత అని ఎక్కడా చూపించబడలేదు. బదులుగా నింపబడ్డాము అనుటకు అది ఒక గురుతు మాత్రమే.

**అన్యభాషలు అనే వరం యొక్క రెండు రకాల పనులు :-**

అన్యభాషలు రెండు రకాలైన పనులు నిర్వర్తించడం గురించి బైబిల్ మాట్లాడుతుంది. మొదటిది వ్యక్తిగత క్షేమాభివృద్ధి కోసం, రెండవది ప్రజలకు బోధించుట కోసం. పరిశుద్ధాత్మ అభిషేకాన్ని ఆనాడు వారు పొందినపుడు "భాషలు" అనేది ఒక గుర్తుగా పనిచేసింది. యేసు ఈ విషయాన్ని ముందే ప్రవచించాడు (మార్కు 16:17), పౌలు కూడా దీన్ని సూచనతోనే

పోల్చాడు (1 కొరింథి 14:22), పేతురు కూడా అన్యజనుల యొక్క గుర్తింపును వారు పరిశుద్ధాత్మలో నిలపబడి అన్యభాషలతో మాట్లాడటంతోనే గ్రహించగలిగాడు. (అ.కా. 10:44-46) (అ.కా. 11:16-17) (అ.కా. 15:7-9).

**వ్యక్తిగత క్షేమాభివృద్ధి కోసం అన్యభాషలు :-**

మొదటిది, 'అన్యభాషల్లో మాట్లాడటం' అనేది ఒక వ్యక్తి యొక్క అతని క్షేమాభివృద్ధికి సంబంధించిన విషయం. (1 కొరింథి 14:24) మరియు పరిశుద్ధాత్మ చేత కదిలించబడినపుడు అతడు దేవునితో అత్యంత సన్నిహితుడై తన ఆధ్యాత్మికతలో తన దేవునితో మాట్లాడతాడు. ఈ అవగాహణతోనే ఈ క్రింది కారణాలు అన్యభాషలు మాట్లాడుటకు ఇవ్వబడ్డాయి.

1) పరిశుద్ధాత్మ దేవుడు శక్తినిచ్చినపుడు అన్యభాషల్లో మాట్లాడటం అనేది ఒక ప్రత్యేకమైన ఆత్మీయ వరం ఇది సంఘంతో గుర్తింపు పొందింది. మిగతా వరాలు, అద్భుతాలు మరియు ఆత్మ సంబంధమైన ప్రత్యక్షతలు ఇవన్నీ పాత నిబంధన కాలం నుండి మనం గమనించవచ్చు. పెంతుకోస్తు ముందు వరకు మాత్రం భాషల్లో మాట్లాడటం కనబడదు. అయితే ఈ నూతన వరం భాషల్లో మాట్లాడటం సంఘం కోసం దేవునిచే నిర్ణయించబడింది. (1 కొరింథి 12:28) (1 కొరింథి 14:21).

2) భాషల్లో మాట్లాడటం అనేది యెషయా ద్వారాను, యేసు ద్వారాను ప్రవచించబడిన ప్రత్యేకమైన నెరవేర్పు. (యెషయా 28:11)ను (1 కొరింథి 14:21)తో పోల్చండి. అలాగే (మార్కు 16:17)ను (అ.కా. 2:4) (అ.కా. 10:46) మరియు (అ.కా. 19:6).

3) భాషల్లో మాట్లాడటం అనేది యేసుక్రీస్తు యొక్క పునరుద్ధానమునకు ఆయన మహిమనొందడానికి ఋజువైయున్నది. (యోహాను 16:7) (అ.కా. 2:26).

4) భాషల్లో మాట్లాడటం అనేది పరిశుద్ధాత్మ బాప్తిస్మమునకు లేక నింపుదలకు ఆధారమైయున్నది. లేక పొందాము అనుటకు ఋజువునైయున్నది. (అ.కా. 2:4) (అ.కా. 10:45-46) మరియు (అ.కా. 19:6).

5) భాషల్లో మాట్లాడటం అనేది వ్యక్తిగత క్షేమాభివృద్ధి కోసమైన ఆత్మీయ వరం. (1 కొరింథి 14:4) (యూదా 20).

6) భాషల్లో మాట్లాడటం ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మనతో కలిసి ప్రార్థనలో విజ్ఞాపన చేస్తున్నాడు. (రోమా 8:26) (1 కొరింథి 14:14) (ఎఫెసీ 6:18).

7) భాషల్లో మాట్లాడటం అనేది వ్యక్తిగత ఆరాధనలో దేవునితో సహవాసం చేయుటకు ఇవ్వబడిన ఆత్మీయ వరం. (1 కొరింథి 14:15).

8) భాషల్లో మాట్లాడటం అనేది దేవుని వాక్యం ప్రకటించబడినపుడు దాన్ని నిర్ధారించి నిశ్చయపరుస్తుంది. (మార్కు 16:17) (మార్కు 16:20) (1 కొరింథి 14:22).

9) భాషల్లో మాట్లాడటం అంటే ఆత్మీయంగా ఆనందించడం అని అర్థం (1 కొరింథి 14:15) (ఎఫెసీ 5:18-19)

10) అపోస్థులుడైన పౌలు యెషయా ప్రవక్త ద్వారా ప్రవచించబడిన విషయాలను ముందుంచడం మనకేం తెలియజేస్తుంది. భాషల్లో మాట్లాడటం "విశ్రాంతిని" లేక "నూతనత్వాన్ని" మన జీవితంలోనికి తీసుకువస్తుంది. (యెషయా 28:12) (1 కొరింథి 14:21).

11) భాషల్లో మాట్లాడటం అనేది సంఘం యొక్క క్షేమాభివృద్ధికి కోసము కూడా ఇవ్వబడిన ఆత్మీయవరం. అయితే దాన్ని అనువదించే వారు ఉన్నపుడు మాత్రమే. (1 కొరింథి 14:5).

**ప్రజలకు బోధించుట కోసం అన్యభాషలు :-**

ఇక 'అన్యభాషల' యొక్క రెండవ పని విషయానికి వస్తే, "ప్రజలకు భోదించుట కోసం" 1 కొరింథి 14 ప్రకారం ఆత్మ వరములు అన్ని కూడా ఒక ఖచ్చితమైన పునాది మీదే పనిచేయాలి. అదే ప్రేమ. (1 కొరింథి 14:1). బహిరంగంగా భాషల్లో మాట్లాడటం జరిగినపుడు అదే సమయంలో సంఘ ఆరాధనలో, సహవాసంలో క్రమాన్ని గౌరవిస్తూ, దాన్ని కాపాడే దిశగా ప్రయత్నం జరగాలి.

ఎలాగో గతంలో కొందరు ఈ వరాన్ని శరీర గర్వం కోసం దుర్వినియోగం చేశారు. అయితే ఈ వరాన్ని సరైన విధంగా మన ఆరాధనా కార్యక్రమాలలో వినియోగించబడినపుడు అపుడు ఇది ఒక ప్రధాన ప్రాముఖ్యమైన ఘట్టంగా మారుతుంది అనే విషయాన్ని మనం గ్రహించగలగాలి. క్రీస్తు శరీరమైన సంఘం క్షేమాభివృద్ధి పొందుతుంది (1 కొరింథి 14:12, 13).

నిజమైన ఆత్మవశుడైన విశ్వాసి కేవలం ఈ ఒక్క వరంతోనే మమేకమై ఉండిపోడు. సంఘానికి ఇవ్వబడిన 'మొత్తం' వరాలలో ఇది కూడా ఒకటి అని గుర్తించి జీవిస్తాడు.

ఆత్మీయ పరిజ్ఞానం కలిగిన విశ్వాసి ప్రజలకు బోధించుటకు అన్యభాషలను ఉపయోగించే ఈ కార్యాన్ని కొత్తనిబంధనలో ఇవ్వబడిన సూచనలకు అనుగుణంగా నడుచుకుంటాడు.

1) 'భాషల్లో మాట్లాడుట' అనువదించినపుడే బహిరంగ ఆరాధనకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆరాధించువాడు అనువాదకుని కోసం ప్రార్థించాలి. అలా లేని పక్షంలో మౌనంగా ఉండాలి. అతనికి అవసరమైన భాషలకు అర్థం చెప్పు వరం కలిగినవాడు లేచినపుడు మాత్రమే భాషలతో మాట్లాడాలి. (1 కొరింథి 14:5, 28).

2) భాషలతో మాట్లాడటం అను ఈ కార్యక్రమాన్ని ఇద్దరు లేదా ముగ్గురికి మాత్రమే పరిమితంగా ఉండాలి (1 కొరింథి 14:27). కొందరు దీన్ని వట్టి సంఖ్యకు మాత్రమే పరిమితం అనుకున్నా, కొందరు మాత్రం ఆరాధనా క్రమానికి ఇవ్వబడిన సూచన

అని గుర్తిస్తారు. నిజానికి పరిశుద్ధాత్మ కూడా ఈ పరిమితిని సహజంగా దాటడు. కొన్ని సందర్భాలలో, కొన్ని ప్రత్యేక అవసరాలు నెరవేర్చడం కోసం ఈ పరిమితిని ప్రజలకు బోధించుటకోసం మీరవచ్చు. అయినా అది కొంత సమయం కేటాయించి చేయాల్సిన పని. మొత్తం మీద ముఖ్యమైన విధి ఏమనగా 'సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగనియ్యుడి' (1 కొరింథి 14:40).

ఆత్మ యొక్క తొమ్మిది వరాలను గురించి చెప్పడానికంటే ముందు, ఆత్మ వరములను ఉపయోగించే సమయంలో మనకుండాల్సిన సరైన మనస్సు, ఉద్దేశ్యం, అందుకు గల కారణాలు ఇలాంటి వాటి గురించి తెలుసుకోవాలి. ఇప్పుడు ఆత్మ వరాలను వినియోగించుకొనేటపుడు మనం కలిగియుండాల్సిన ఐదు ముఖ్యమైన విషయాలను చూద్దాం.

**1) అన్ని వరాలను ఉపయోగించుటకు మూలం ప్రేమయే అయి ఉండాలి :**

ఆత్మ వరాలు కలిగి వాటిని ఉపయోగించే వారికి ప్రేమే నిజమైన గుర్తింపుగా ఉంటుంది గాని వారి వరం వారికి గుర్తింపు నివ్వకూడదు. బైబిల్ అంతటిలోనూ మీరు చూస్తే ఆనాటి సంఘంలో ఇతరుల పట్ల ప్రేమ, అక్కడ కల్గి నడుచుకోవడమే పరిచర్యలో ప్రధాన అంశమైంది.

యోహాను 3:16లో యేసు తానే చెప్పాడు. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను.... తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను" మరియు యోహాను 15:12-13లో "నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీరొకనినొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ".

ఇతరులకు పరిచర్య చేయుటలో బలవంతం చేసేది ప్రేమ అయి ఉండాలి. సంఘంలో ఉన్న వ్యక్తులకు క్రమశిక్షణ నేర్పే విషయంలోను, గద్దించు విషయంలోను ప్రేమే పనిచేయాలి.

**అపోస్థులుడైన పౌలు కొరింథి సంఘానికి వ్రాసిన పత్రికలో ప్రేమ యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా వ్రాశాడు:**

"మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునైయుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ, విశ్వాసము గల వాడనైనను, ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను." (1 కొరింథి 13:1-2).

"అయితే శరీరములో వివాదములేక, అవయవములు ఒకదానికొకటి యేకముగా పరామర్శించులాగును." (1 కొరింథి 12:25).

**2) అన్ని కోణాల్లోనూ గర్వాన్ని విడిచిపెట్టాలి :** (అన్ని వరాలకు కర్త మరియు పనిచేయుంచువాడు పరిశుద్ధాత్మ దేవుడే).

"అయినను వీటన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతి వానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు." (1 కొరింథి 12:11).

"మా వలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మా యంతట మేమే సమర్థులము కాదు; మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది." (2 కొరింథి 3:5) అని పౌలు వ్రాసాడు.

"ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు." (కొలస్సీ 3:23-24).

"కాబట్టి మీరు భోజనము చేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి." (1 కొరింథి 10:31).

"అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమగును గాక; దాని వలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడి యున్నాము." (గలతీ 6:14).

"కక్ష చేతనైనను వృధాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగల వారై యొకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుచు." (ఫిలిప్పీ 2:3).

"ఆయన హెచ్చవలసియున్నది, నేను తగ్గవలసియున్నది." (యోహాను 3:30) అని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పాడు.

**3) క్షేమాభివృద్ధి కొరకే ఆత్మ పనిచేస్తున్నాడు :** (మన సంఘ ఆరాధనల్లో ఆత్మ వరాలు అనేవి అల్లరిని కలిగించకూడదు, క్రమాన్ని పోగొట్టకూడదు).

పరిశుద్ధాత్ముడు క్షేమాభివృద్ధిని కలిగించుటకే పనిచేస్తాడు. (1 కొరింథి 14:26).

ఈ కారణం చేత ఎప్పుడైతే ఆత్మవరాలు సంఘంలో పనిచేస్తుంటాయో అక్కడ క్రమం అనేది ఉండాలి. అక్కడ ఉన్న ఎవరికి అది ఇబ్బందిగా, ఆటంకంగా ఉండకూడదు. (1 కొరింథి 14:40).

"క్షేమాభివృద్ధియు హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు, ప్రవచించువాడు మనుష్యులతో మాట్లాడుచున్నాడు". అని అపోస్థులుడైన పౌలు వ్రాస్తున్నాడు. (1 కొరింథి 14:3).

"మరియు ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల స్వాధీనంలో ఉన్నవి." (1 కొరింథి 14:32). ప్రవచించుట అనే దైవిక వరము ప్రవచించు వాని యొక్క స్వాధీనంలో ఉంచుకొనుట అతని భాద్యత. ఆత్మచేత నింపబడిన ప్రతి వ్యక్తి తనను తాను స్వాధీనంలో ఉంచుకోగలడు. ఈ కారణం చేత మన సంఘ ఆరాధనల్లో క్రమం మరియు మర్యాద, ఐఖ్యత ఉండుట కొరకు అయోమయాన్ని తొలగించాలి, తొలగించగలం. (1 కొరింథి 14:33).

"భాషల్లో మాట్లాడుట" అనేది ఆరాధనలో పాల్గొనే ప్రజలకు అర్థం చెప్పువారు ఉన్నపుడు అది క్షేమాభివృద్ధికి కలుగజేస్తుంది కనుక, ఆరాధికుడు భాషలకు అర్థం చెప్పు వరం కలిగిన వ్యక్తి కోసం ప్రార్థించవలెను. ఒకవేళ అర్థం చెప్పు వారు ఆలస్యం చేసినా, అర్థం చెప్పువారు అక్కడ ఆ వరంలో సిద్ధంగా ఉండేంత వరకూ భాషలు మాట్లాడువారు మౌనంగా ఉండవలెను. (1 కొరింథి 14:5) (1 కొరింథి 14:28).

**4) క్రీస్తు శరీరమైన సంఘం వృద్ధి పొంది, ప్రోత్సాహపడుటకు, దేవుని రాజ్యం విస్తరించుటకు పరిశుద్ధాత్ముడు విశ్వాసులకు ఈలాంటి వరాలను వినియోగించుట ఇస్తున్నాడు** : (సేవ చేసే హృదయాన్ని కల్గియుండుటను గురించి యేసు ప్రభువు వారు కూడా తెలియజేశారు.)

"అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహించబడుచున్నది" (1 కొరింథి 12:7).

"మీరు ఆత్మసంబంధమైన వరముల విషయమై ఆసక్తి గల వారు గనుక సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగు నిమిత్తము అవి మీరు విస్తరించునట్లు ప్రయత్నము చేయుడి." (1 కొరింథి 14:12).

మన వ్యక్తిగతమైన క్షేమాభివృద్ధి కోసం మరియు మన సొంత విశ్వాస జీవితాన్ని కట్టుకోవడం కోసం మనం అన్యభాషల్లో మాట్లాడుతుంటాం, (యూదా 20) అంతమాత్రమే కాకుండా పరిశుద్ధాత్మ యిచ్చే ఆత్మ వరాలు ఇతరుల జీవితాన్ని కట్టడానికి మరియు ఇతరుల క్షేమాభివృద్ధి కోసం కూడా ఉపయోగించబడాలి. అయితే ఈ వరంలో మనం పని చేస్తున్నపుడు గర్వం ఉప్పొంగడానికి, ప్రయత్నించవచ్చు అందుకే సేవకుని హృదయాన్ని కలిగి మనల్ని మనం సంరక్షించుకోవాలి.

యేసే చెప్పిన మాట. మీలో ఆలాగుండ కూడదు; మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వారు మీ పరిచారకుడై యుండవలెను, మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకు అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను (మత్తయి 20:26-28).

**5) నీ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత :**

క్రైస్తవులంగా మన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడాన్ని గురించి, క్రీస్తు యేసును ప్రతిబింబించే జీవితాన్ని కల్గి జీవించడం గురించి బైబిల్ చాలా బోధిస్తుంది. (రోమా 8:29). **అపోస్థులుడైన పౌలు** : "అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తయినను లేక, కామ విలాసములైనను, పోకిరి చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము." (రోమా 13:13-14)లో వ్రాశాడు.

**యేసు చెప్పాడు** : "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి." (మత్తయి 5:16).

క్రైస్తవులుగా మనం ప్రసంగించునది మన జీవితాలలో ప్రతిబింబించినట్లు ఉండటం అనునది చాలా ప్రాముఖ్యం. (కొలస్సీ 3:12-16) అనేకులు చదివే నిజమైన బైబిల్ గ్రంథం మన జీవితమే. విశ్వాసులమైన మనం ఆత్మను కలిగి జీవించడం గురించి చాలా మాట్లాడుతుంది బైబిల్ గ్రంథం. (రోమా 8:14) (గలతీ 5:16) (గలతీ 5:25-26). ఆత్మను కలిగి మనం జీవించడం నేర్చుకొన్నపుడు క్రీస్తు యొక్క వ్యక్తిత్వాలు మన ద్వారా అధికంగా

ప్రతిబింబిస్తాయి. "అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషం, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము." (గలతీ 5:22-23).

ఆత్మ సంబంధమైన వరములను ఎందుకు ఆశక్తితో ఆపేక్షించాలి. (1 కొరింథీ 14:1). ఎందుకంటే దేవుని యొక్క అసాధారణమైన కార్యాలతో మన సాక్ష్యం కూడా తోడై మన జీవితాల ద్వారా దేవునికి మహిమ రావాలి. అందుకే మనం ఈ విషయంలో సరాసరిగా ఉండాలి. బైబిల్ చెప్తుంది. మనల్ని మనం దేవుని యెదుట తగ్గించుకున్నపుడు మన పరిచర్య ఇంకా గొప్ప స్థాయిల్లోనికి ఆయన నడిపిస్తాడు. "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి అప్పుడాయన మిమ్మును హెచ్చించును (యాకోబు 4:10). యేసు కూడా చెప్పాడు." నేను తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 14:12).

ప్రస్తుత కాలములో ఉన్న ప్రజలు దేవుని యొక్క శక్తిని మన మూలంగా మన ద్వారా చూడడం మరియు క్రీస్తు యొక్క వ్యక్తిత్వాన్ని మన జీవితాల్లో ప్రతిబించడం చూడాల్సిన ఎంత ఉందో ఆలోచించగల్గుతున్నారా. ఆత్మను కలిగి నడవడం నేర్చుకున్నపుడే అది జరుగుతుంది. ఈ బోధను కొనసాగించుట కోసం, తొమ్మిది వరాలను వాటి నిర్వచనాలను ఈ క్రింద పేర్కొంటున్నాము.

**ఆత్మ యొక్క తొమ్మిది వరాలు :**

**1. బుద్ధి వాక్యము :** సమయానుకూలంగా దేవుని ఆత్మ ఇచ్చే ఆత్మీయ వాక్యము. అసాధారణమైన రీతిలో దేవుని మనస్సును, ఉద్దేశ్యమును, స్వీయచిత్తమును ఆ సమయానికి అనుకూలంగా గ్రహించుట.

**2. జ్ఞాన వాక్యము :** ఒక వ్యక్తిని గురించి లేక, సందర్భానికి గురించి అసాధారణమైన ప్రత్యక్షత. సహజంగా అప్పటికప్పుడు ఒక ఉద్దేశ్యం కోసం ఈ వరం ఇవ్వబడుతుంది.

**3. ఆత్మ వలన విశ్వాసం :** సహజమైన విశ్వాసానికి, రక్షించే విశ్వాసానికి భిన్నమైన విధంగా పనిచేసే ఒక విశిష్ఠమైన విశ్వాసం ఇది. అసాధారణమైన రీతిలో నమ్మడం ఉన్నట్టి విషయం గురించి ఏ మాత్రం సందేహించకపోవడం.

**4. స్వస్థపరచు వరములు :** అసాధారణమైన రీతిలో దేవుడు ఆత్మ ద్వారా స్వస్థపరచుట. ఇక్కడ బహువచనంలో ఆ మాట ఉంది అంటే అనేక రకాల వ్యాధులు, రోగాలు ఉండుట వలన బహువిధములైన రోగాలను బాగుచేయుటకు సూచిస్తుంది.

**5. అద్భుత కార్యములు చేయుశక్తి :** ఈ ప్రకృతి నియమాలకు బాహ్యామైన రీతిలో శక్తి బయలుపడుట. సహజంగా జరగని ఒక కార్యాన్ని చేయడానికి దైవిక సామర్థ్యంతో చేయుట.

**6. ప్రవచన వరం :** ఆత్మ యొక్క దైవిక ప్రత్యక్షత. ఆ సమయానికి బలపరచుటకు గాను ఇవ్వబడే ఆత్మ యొక్క ప్రత్యక్షత. భోదించుటకు లేక ఆదరించుటకు అకస్మాత్తుగా ఆత్మ యొక్క ప్రత్యక్షత.

**7. ఆత్మల వివేచన :** ఆత్మ మండలంలోని విషయాలను వివేచించ గల సామర్థ్యం మరియు కొన్ని పరిస్థితుల వెనుకాల ఉన్న నిజమైన కారణాలను, ప్రజల యొక్క నిజమైన ఉద్దేశ్యాలను గ్రహించగలగడం.

**8. నానావిధ భాషలు :** అసాధారణమైన రీతిలో తనకు తెలియని భాషల్లో మాట్లాడుట. అ.కా.2:4-6లో చెప్పబడిన ప్రకారం ఇతరులకు అర్థమయ్యే భాషలు కూడా ఇందులో ఉండవచ్చు. అందుకే నానావిధ భాషలు అనే పదం ఉపయోగించబడింది. కొరింథులోను ఈ అనుభవాన్ని చూడగలం. ఇదంతా వ్యక్తిగతంగా పాడుటకు, ప్రార్థించుటకు ఆత్మయందు ఆరాధించుటకు ఇవ్వబడింది.

**9. భాషలుకు అర్థం చెప్పుట :** ఈ వరం ఆత్మ అనుగ్రహించు వర్తమానమును ప్రజలకు అర్థమవ్వడం కోసం (తర్జుమా) బహిరంగంగా ఉపయోగించునది అంటే ఇది విదేశాల భాషాలను అనువదించుట లాంటిది కాదు.

**సంఘనాయకులందరికి ఉండవలసిన ముఖ్యమైన విషయాల గురించిన విశ్లేషణ :**

**1. నశించిపోతున్న వారిని రక్షించాలనే దర్శనం :** యేసు "ఇంక నాలుగు నెలలైన తర్వాత కోత కాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి; అవి ఇప్పుడే తెల్లవారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను. విత్తువాడును కోయువాడును కూడా సంతోషించునట్లు, కోయువాడు జీతము పుచ్చుకుని జీవార్థమైన ఫలము సమకూర్చుకొనుచున్నాడు. విత్తునాడొకడు కోయువాడొకడను మాట ఈ విషయములో సత్యమే" (యోహాను 4:35-37) అని చెప్పెను.

నశించిపోతున్న ఆత్మ సంపాదనలో మనందరము మనవంతు పాత్రను పోషించవలసియున్నది. ప్రతి ఆత్మ దేవునికి అమూల్యమైనది. ప్రతి సంఘం నశించిపోతున్న వారి కోసం స్పష్టమైన దర్శనాన్ని కలిగియుండాలి.

ప్రవక్తయైన హబక్కూకుకు యెహోవా యీలాగు చెప్పాడు. "చదువువాడు పరుగెత్తుతు చదువ వేలగునట్లు నీవు నీ దర్శనమును పలక మీద స్పష్టముగా వ్రాయుము." (హబక్కూకు 2:2).

**2. నాయకులను తయారుచేయాలనే దర్శనాన్ని కలిగియుండాలి :** (దేవుని రాజ్యాన్ని కట్టాలనే దృక్పదం కోసం) ప్రతి నాయకుడు తన తరువాత నాయకుల గుంపును తయారు చేయుటలో, వృద్ధి చేయుటలో ఖచ్చితంగా సమయాన్ని గడపాలి. భవిష్యత్ నాయకులకు భోదించుట, శిక్షణనిచ్చుట ద్వారా దేవుని రాజ్యము వ్యాప్తిని మనం బూడీ పరుస్తున్నాము.

యవ్వనస్తుడైన సేవకుడు తిమోతీకి అపోస్థలుడైన పౌలు యిలా వ్రాశాడు. "నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము, నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు భోదించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము." (2 తిమోతి 2:1-2).

**3. క్రైస్తవులందరిని వారి పరిచర్య వరాలను వినియోగించుకునేలా చేయాలి :** ప్రతి విశ్వాసికి ఒక సేవ ఉంది మరియు సేవా స్థలమూ ఉంది. (ఎఫెసీ 2:10).

'ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికి ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములైయున్నాము. మనకనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమైయున్నాము గనుక, ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోనూ, భోదించుటయైతే భోదించుటలోనూ, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోనూ, పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోనూ, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోనూ, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.'' రోమా (12:4-8).

"కృపావరములు నానా విధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే మరియు పరిచర్యలు నానా విధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానా విధములైన కార్యములు కలువుగాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహించబడుచున్నది.'' (1 కొరింధి 12:4-7).

**సామెతల గ్రంథం చెపుతుంది :** "జ్ఞానము గల వారు ఇతరులను రక్షించుదురు.'' (సామెతలు 11:30).

క్రైస్తవ విశ్వాసులందరూ వారు పరిచర్య వరాలను ఉపయోగించుకొని అవిశ్వాసులైన వారికి శక్తివంతంగా వారి విశ్వాసాన్ని పంచుకొనుటకు గాను వారిని తయారు చేయుట మరియు ప్రోత్సహించుట చాలా ముఖ్యమైయున్నది.

**అపోస్థలుడైన పౌలు ఇలా వ్రాశాడు :** "మనమందరము విశ్వాస విషయములోనూ దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోనూ ఏకత్వము పొంది సంపూర్ణ పరుషులగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్థులులను గాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను.'' (ఎఫెసీ 4:11-13)

4. మన యొద్ద ఉన్న దానితో మొదట మనం ప్రారంభించాలి. కార్యములు అల్పములైయున్న కాలమున తృణీకరించిన వాడెవడు (జెకర్యా 4:10). మన కొంచెంలో నమ్మకంగా ఉంటే గొప్ప అవకాశాలను, వనరులను మనకు అప్పజెప్పగలరు.

"మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును; మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును.'' (లూకా 16:10). (మత్తయి 25:14-29) లోనూ చూడండి.

**5.** సువార్త ఒక వ్యక్తిని రక్షించగలదని మరియు అతన్ని మార్చగల శక్తిని కలిగియున్నదని సంపూర్ణమైన విశ్వాసం కలిగియుండాలి.

అపోస్థలుడైన పౌలు ఇలా వ్రాశాడు. "సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది.'' (రోమా 1:16).

"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు, సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు. కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు. పక్షిరాజు యవ్వనమువలె నీ యవ్వనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు.'' (కీర్తనలు 103:2-5). అ.కా. 8:4-8లో కూడా చూడండి.

**6. ఓర్పు యొక్క ప్రాధాన్యత :** దేవుడు ప్రవక్తయైన హబక్కూకుతో చెప్పిన మాట. "ఆ దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును, సమాప్తమగుటకై ఆతురపడుచున్నది, అది తప్పక నెరవేరును, అది ఆలస్యముగా వచ్చినను దాని కొరకు కనిపెట్టుము, అది తప్పక జరుగును, జాగు చేయక వచ్చును.'' (హబక్కూకు 2:3).

దేవుడిచ్చిన ఏ దర్శనమైన మనము మేలు చేయుటయందు విసుకగయున్నపుడు, అలయక మేలు చేసినపుడు తప్పక నెరవేర్పులోనికి వస్తాయి. (గలతి 6:9) (ఫిలిప్పీ 1:6).

**7. శిష్యులను తయారు చేయుట యొక్క ప్రాధాన్యత :** (మందను మేపుట).

సేవకులందరు వారికి పరిశుద్ధాత్మ అప్పజెప్పిన వారి విషయంలో భాద్యతగా వ్యవహరించాలి. (అ.కా. 20:28).

ఈ బాధ్యతలో భాగంగా, సేవకులు వారికివ్వబడిన మందను కాపరిగా సభ్యులందరూ బలమైన విశ్వాసంలో అభివృద్ధి పొందుటకు వాక్యమును భోదించవలసిన అవశ్యకత ఉన్నది.

ప్రతి సేవకుడు తన జీవితం తనకు అప్పగించబడిన వారికి మాదిరిగా ఉండే విషయంలో జాగ్రత్త వహించాలి.

అపోస్థలుడైన పేతురు ఇలా వ్రాశాడు. "బలిమిచేత కాక దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనుస్సుతోనూ, మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచూ దానిని కాయుడి.'' మీకు అప్పగింపబడినవారిపైన ప్రభువులైనట్టుండగ మందకు మాదిరులుగా ఉండుడి, ప్రధాన కాపరి ప్రత్యక్షమైనపుడు మీరు వాడచారని మహిమ కిరీటము పొందుదురు. చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.'' (1 పేతురు 5:2-5).

**యేసు ఇలా చెప్పాడు** : "కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:19-20).

పేతురును యేసు మళ్లీ సమకూర్చుకున్నపుడు యేసు ప్రభు వారు అపోస్థలుడైన పేతురుకు మూడు రకాలైన పనులు తన మందను గురించి అప్పజెప్పాడు.

"నా గొఱ్ఱెలను మేపుము"

"నా గొఱ్ఱెలను కాయుము" మరియు

"నా గొఱ్ఱెలను మేపుము" అని యేసు చెప్పాడు. (యోహాను 21:15-17).

**8. నశించిపోతున్న ఆత్మలపట్ల మనకు దేవుని యొక్క హృదయం కావాలి** : (యేసు కనికరం)

ఒక క్రైస్తవులంగా యేసు ఈ భూమి మీద ఉన్నపుడు నశించిపోతున్న వారి పట్ల ఎలాంటి కనికరాన్ని కలిగియున్నాడో మనం కూడా అలాంటి కనికరాన్నే కలిగియుండటం చాలా ముఖ్యం. మనలో ఉండే ఆ కనికరమే నశించిపోతున్న వారికి సువార్త మరియు మన సాక్ష్యాన్ని పంచుకోవడానికి మనలో ఆ ఆసక్తిని యిస్తుంది మనం సువార్త గ్రంథాలను చదివినపుడు నలిగిన వారి పట్ల, నశించిపోయిన వారిపట్ల యేసు కనబరచిన గొప్ప ప్రేమను మనం చూడగలం.

"యేసు వారి సమాజ మందిరాలలో బోధించుచు రాజ్యసువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణముల యందును గ్రామములయందును సంచారము చేసెను. ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను." (మత్తయి 9:35-38)

**ఎఫెసులో ఉన్న సంఘంలో ప్రేమ లేకపోవడాన్ని యేసు ఖండించాడు.**

**వారి మంచి పనులన్నిటిని మించి యేసు చెప్పిన మాట** : "అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది." (ప్రకటన 2:4).

నశించిన వారి పట్ల యేసుకు ఉన్నట్టి కనికరమును మనము కలిగియుండాలంటే మనము నిత్యము ఆయన సన్నిధిని నిలిచియుండే వారమైయుండాలి. యేసు పట్ల మనం కలిగియున్న ఆ మొదటి ప్రేమను మనమెన్నడూ పోగొట్టుకోకూడదు. మన పరిచర్య అంతటిలో యేసు యొక్క ప్రేమ మన సహవాసం ద్వారా పొంగిపొర్లాలి. ఆయనకు వేరైయుండి మనమేమి చేయలేమని యేసు చెప్పాడు.

"నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనేగాని, తనంతటతానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు

నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.'' (యోహాను 15:14-15).

9. మన పట్ల దేవుని ప్రణాళిక మనం ఊహించిన దానికంటే గొప్పది అనే జ్ఞానాన్ని మనం కలిగియుండాలి.

ప్రవక్తయైన యిర్మీయా జైల్లో ఉన్నపుడే దేవుడు అతనితో ఇలా చెప్పాడు. "నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును.'' (యిర్మీయా 33:3).

**మన మార్గముల కంటె ఎప్పుడూ దేవుని మార్గములు ఉన్నతమైనవి :**

**యెషయా ప్రవక్త ద్వారా ఇశ్రాయేలు ప్రజలలో దేవుడు మాట్లాడాడు :**

"నా తలంపులు మీ తలంపుల వంటివి కావు మీ త్రోవలు నా త్రోవల వంటివి కావు ఇదే యెహోవా వాక్కు, ఆకాశములు భూమికిపైన ఎంత ఎత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటే నా మార్గములు మీ తలంపుల కంటే నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.'' (యెషయా 55:8-9).

ఎఫెసీ సంఘమునకు తను వ్రాసిన పత్రికలో అపోస్తలుడైన పౌలు ఇలా వ్రాశాడు.
"మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటి కంటెను, ఊహించు వాటన్నింటి కంటెను అత్యధికముగా చేయు శక్తిగల దేవునికి.'' (ఎఫెసీ 3:20).

- మన గతం లేక ప్రస్తుత సుఖాలు దేవుడు మన కొరకు సిద్దపరచిన కొత్త విషయాలలోనికి వెళ్లనీయకుండా అడ్డుపడనీయకూడదు.

- పడవలోనుండి కాలు బయటకు వేసి నీటి మీద నడిచే శిష్యునిగా ఉండనివ్వకుండా ఆటంకపరిచే భయాన్ని మన దగ్గరకు రానివ్వకూడదు.

- దేవుని వాక్యమునకు (బ్లూ ప్రింట్) విధేయత చూపించి నడవడం నేర్చుకోవాలి. పరిశుద్ధాత్మ మన జీవితాలను అందులోనికి నడిపించుటకు మనం అనుమతించాలి.

- దేవుని విశ్వాస్యతను మనం ఒక చిన్న పిల్లల్లా విశ్వసించాలి.
దేవునికి సమస్తమూ సాధ్యమే అని నమ్మికయుంచాలి.

**10. విశ్వాస మండలంలో నిత్యము నిలిచి జీవించాలి మరియు నిత్యమూ పరిశుద్ధాత్మ చేత నడిపించబడాలి :**

హెబ్రూ గ్రంథంలో మనం చదివితే : "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువైయున్నది.'' (హెబ్రీ 11:1). "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయజేయువాడనియు నమ్మవలెను గదా.'' (హెబ్రీ 11:6).

**పాతనిబంధన అంతా కూడా దేవుడు నమ్మదగినవాడు అని వివరించే సందర్భాలే :** విశ్వాసం

ద్వారా యెహోషువ మరియు అతని సైన్యం మరియు ఏడుగురు యాజకులు యెరికో గోడలను చుట్టుముట్టి ఆరు రోజులు ప్రతిరోజు ఒకసారి, ఏడోరోజు ఏడుసార్లు ప్రదక్షిణాలు చేశారు. ఏడోరోజు ఏడు సార్లు తిరిగిన తర్వాత యాజకులు పొట్టేలు కొమ్ము బూరలు ఊదుతుండగా ప్రజలు కేకలు వేయుచుండగా యెరికో గోడలు కుప్పకూలిపోయాయి (యెహోషువ 6:1-20).

విశ్వాసం ద్వారా మోషే ఇశ్రాయేలు ప్రజలను ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించి ఎర్ర సముద్రంలో ఆరిన నేలపై వారిని నడిపించాడు. ఐగుప్తీయులు ఆలాగు చేయ ప్రయత్నించి దానిలో మునిగిపోయారు. (నిర్గమ 2:15; నిర్గమ 14:19-30).

విశ్వాసంతో జీవించడం గురించి యేసు చాలా విషయాలు చెప్పాడు. దేవుని మీద ఆధారపడి ప్రార్థనలకు జవాబులు పొందడం, మన జీవితాల ద్వారా ఎలా గొప్పకార్యాలు సాధించగలమో చెప్పాడు. "నేను తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాస ముంచువాడును చేయును, వాటికంటే మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమపరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." (యోహాను 14:12-14).

"అందుకాయన మీ అల్పవిశ్వాసము చేతనే; మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను." (మత్తయి 17:20, 21).

ఇతర విశ్వాస వాఖ్యములు (మత్తయి 6:33) (మార్కు 11:22-24).

11. నాయకులు సేవకుని హృదయాన్ని కల్గియుండాల్సిన ఆవశ్యకత. (మాదిరిగా ఉండి నడిపించుట మరియు ఇంకొంత దూరం వెళ్లడానికైనా సిద్ధంగా ఉండుట). (మత్తయి 20:25-28 మరియు 1 తిమోతి 4:12).

- ఇతరుల కొరకు జీవించుట.

యేసు - "గోధుమ గింజ భూమిలోపడి చావకుండిన యెడల అది ఒంటరిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును" చెప్పెను (యోహాను 12:24).

- ఇతరులు వారి దైవిక లక్ష్యాన్ని చేరుకోవడానికి సహకరించుట. ఇతరుల విశ్వాసమునకు మీరు తండ్రిగా యుండుట, (2 తిమోతి 2:2) (1 కొరింథి 4:15-16) (1 కొరింథి 14:12).

"మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకున వచ్చెననెను." (మార్కు 10:45).

12. సంఘంలో ఐఖ్యతను కలిగినడుచుకోవడం ప్రప్రథమైన ముఖ్యాంశం : (కలిసి ఐఖ్యంగా దేవుని రాజ్యాన్ని కట్టుట).

- ఇది దేవుని ఆశీర్వాదాలు అనుభవించుటకు తాళపు చెవిలాంటిది. (కీర్తనలు 133:1-3).
- బలమైన సంఘంగా కట్టబడుటకు దోహదపడుతుంది. (అ.కా. 2:46-47).
- దేవుని శక్తిని అనుభవించుటకు ఇది ఒక తాళపు చెవిలాంటిది. (అ.కా. 4:24-31).
- మన ఆరాధనల్లో దేవుని సన్నిధిని మన మధ్యలోనికి తెస్తుంది. (అ.కా. 1:14) మరియు
- సంఘంలో ప్రేమ వాతావరణం నెలకొనడానికి ప్రజలు రక్షణ, స్వస్థత, ప్రోత్సాహం పొందడానికి క్రైస్తవ నడకలో ఎదగడానికి ఈ ఐఖ్యత దోహదపడుతుంది.

13. ప్రార్థన యొక్క ప్రాముఖ్యత (ప్రార్థన జీవితాన్ని కలిగియుండుట) : జవాబు పొందే ప్రార్థనా వాగ్దానాలు బైబిల్ గ్రంథంలో అనేకం ఉన్నాయి. (1 యోహాను 5:14-15) (మార్కు 11:24) (యాకోబు 5:14-18) (యోహాను 16:23-24).

సేవకులంగా మరియు నాయకులంగా ఉన్న మనము మన జీవితంలోను మరియు సంఘంలో దేవుని జ్ఞానం కోసం మరియు ఆయన నడిపింపు కోసం ప్రార్థనా జీవితం అనేది మన జీవనశైలిగా ఉండాలి. నిత్యము ప్రభువును వెదకే వారంగా ఉండాలి. ప్రభువు యిల్లు కట్టింపని యెడల దానికట్టు వాని ప్రయాసము వ్యర్థమే. (కీర్తనలు 127:1).

మన ప్రార్థనలకు జవాబులునిచ్చుటలో దేవుడు ఎంత నమ్మదగిన వాడు అనే సత్యాన్ని అపోస్థలుడైన యోహాను తన పత్రికలో వ్రాస్తున్నాడు. 1 యోహాను. "మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మన మెరిగిన యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదము." "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే." (1 యోహాను 5:14, 13).

యేసు చాలా స్పష్ఠంగా చెప్పునదేమనగా, మనం ఆయన యందు జీవించుచు ఉన్నట్లయితే, మనకున్న అవసరం ఏదైనా, తండ్రిని ఆయన నామమందు అడిగినట్లయితే ఆయన చేస్తాడు అనే నిశ్చయత కల్గియుండవచ్చు. ఆయన నిత్య జీవం కొరకు అధిక ఫలాలు మనం ఫలించుట కొరకు సహాయం చేసే వాడైయున్నాడు.

"మీరు నన్ను ఏర్పరచుకొనలేదు, మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని." అని యేసు చెప్పాడు. (యోహాను 15:16).

14. యేసుతో సన్నిహితమైన ఆరాధన చేసే మనస్సును ఎప్పుడు కలిగియుండుటకు జాగ్రత్తపడవలెను. యేసు మాత్రమే ఎల్లపుడు మన మొదటి ప్రేమను గైకొనే వ్యక్తి ఉండాలి. (ప్రకటన 2:1-5) నిత్యమూ ఆరాధించే హృదయాన్ని కల్గియున్నపుడు దేవుని హృదయాన్ని ఆయన చిత్తాన్ని తెలుసుకోవడానికి అది మనకు దోహదపడుతుంది. (కీర్తనలు 37:4).

"అయితే యదార్థముగా ఆరాధించువాడు ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు; దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు

ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెననెను.'' అని యేసు చెప్పాడు. (యోహాను 4:23-24). అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు భోధించుచు, బుద్ధిచెప్పుచు, కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతోను క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.'' (కొలస్సీ 3:16).

15. గొప్ప నాయకులందరూ సిలువ వేయబడిన జీవితాన్నే జీవించారు.

- దేవుని ప్రణాళికకు విధేయతా జీవితాన్ని కల్గి జీవించారు. (లూకా 14:26-27, 33).
- అనేక మంది క్రైస్తవులు జీవితంలో దారి తప్పిపోకుండా దేవుని శ్రేష్టమైన యీవుల ననుభవించడానికి, శ్రేష్టత్వాన్ని పోగొట్టుకోకుండా ఉండడానికి ఇది ఒక తాళపుచెవి లాంటిది.
- విశ్వాసులు సమృద్ధి జీవాన్ని అనుభవించాలి అంటే వారిని వారు తగ్గించుకొని యేసు ప్రణాళికను వారి జీవితంలో అనుసరించుటకు సిద్దపడాలి. (మత్తయి 16:24-27).

**యేసు చెప్పిన మాట :** "అంతట ఆయన తన శిష్యులను జన సమూహమును తన యొద్దకు పిలిచి నన్ను వెంబడింపగోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువయెత్తికొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దాని పోగొట్టుకొనును; నా నిమిత్తమును సువార్త నిమిత్తమును తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దాని రక్షించుకొనును. ఒక సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము. మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి యియ్యగలుగును? వ్యభిచారమును పాపమును చేయు ఈ తరము వారిలో నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడువాడెవడో, వానిని గూర్చి మనుష్యకుమారుడు తన తండ్రి మహిమగలవాడై పరిశుద్ధ దూతలతో కూడా వచ్చునప్పుడు సిగ్గుపడునని చెప్పెను.'' (మార్కు 8:34-38).

**అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ :** "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను, ఇకను జీవించువాడను నేను కాదు, క్రీస్తే నా యందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి,  నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.'' (గలతీ 2:20).

16. పరిచర్య కొరకు పరిశుద్ధాత్ముడు మనకు శక్తినివ్వడం కొరకు మన ఆయన మీద ఆదారపడాలి.

**- ఆత్మయందు ప్రార్థించుట యొక్క ప్రాధాన్యత :**

"ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైన దాని మీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుచు.'' (యూదా 20).

**- పరిశుద్ధాత్మ శక్తితో ప్రసంగించుట మరియు సాక్ష్యమిచ్చుట :**

**అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ :** "నేను, యేసుక్రీస్తును అనగా, సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరిదేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని మరియు బలహీనతతోను

భయముతోను ఎంతో వణకుతోను మీ యొద్దనుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారమూ చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొనియుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని.'' (1 కొరింథి 2:2-5) మరియు "ఏలయనగా దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడిన సంగతి, అనగా మా సువార్త, మాటతో మాత్రముగాక శక్తితోను, పరిశు ద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మీకు తెలియును, మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టివారమైయుంటిమో మీరెరుగుదురు.'' (1 థెస్సలొనికయ 1:4,5).

**యేసు పరలోకమునకు ఆరోహణమైనపుడు ముందు శిష్యులతో చెప్పిన మాట :** "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.'' (అ.కా.1:8).

**- పరిశుద్ధాత్ముడు మన ప్రార్థనలను శక్తివంతంగా చేస్తాడు :**

అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ : "అటువలెను ఆత్మయు మన బలహీనతలను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాము.'' (రోమా 8:26).

**- మనం నిత్యము పరిశుద్ధాత్మ చేత నింపబడిన వారమైయుండాలి :**

అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ : "ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మ పూర్ణులైయుండుడి.'' (ఎఫెసీ 5:17-18).

**- యేసుక్రీస్తు వారు కూడా పరిశుద్ధాత్మ శక్తితో పరిచర్య చేశాడు :**

"అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను.'' (అ.కా. 10:38).

యేసు అంతట సంచరించుచు దేవుని రాజ్య సువార్తను ప్రకటిస్తూ అన్ని రకాల వ్యాధిగ్రస్తులను మరియు ప్రజలలోని అన్ని రకాల రోగులను బాగుచేసెను. నానా విధములైన రోగముల చేతను వేదనలతోను పీడింపబడిన వ్యాధిగ్రస్తులందరిని, దయ్యము పట్టిన వారిని, చాంద్రరోగులను, పక్షవాయువు గలవారిని వారు ఆయన యొద్దకు తీసుకొనిరాగా ఆయన వారిని స్వస్థపరచెను.(మత్తయి 4:23-24).

మనం పరిశుద్ధాత్మ శక్తితో పరిచర్య చేయుచున్నపుడు దేవుడు తన మహిమ కొరకు బలమైన అద్భుతాలను జరిగించడం మనం చూడగలం.

**యేసు తన శిష్యులతో చెప్పిన మాట** : "నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును." (యోహాను 14:12-14).

మనం ఇతరులకు పరిచర్య చేయునపుడు పరిశుద్ధాత్మ శక్తిమీద ఆధారపడాలి.

జెకర్యా గ్రంథంలో మనం చదివినట్లయితే.

"జెరుబ్బాబేలునకు ప్రత్యక్షమగు యెహోవా వాక్కు ఇదే"

"శక్తి చేత నైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." (జెకర్యా 4:6).

17. ఇతర పరిపక్వత కలిగిన క్రైస్తవులలో మరియు నాయకులతో సంబంధం కలిగియుండుట మరియు భాధ్యతాయుతంగా వ్యవహరించుట యొక్క ఆవశ్యకత.

"నాయకులు లేని జనులు చెడిపోవుదురు ఆలోచన కర్తలు అనేకులుండుట రక్షణకరము" (సామెతలు 11:14). మనం మిగితా విశ్వాసులతో నిత్యము సహవాసము కలిగియుండాలి. (హెబ్రీ 10:23-25). దైవికమైన ఆలోచన యిచ్చే వారు మన జీవితంలో ఉండుట ఎంతో మంచిది. (సామె. 22:17) (సామె. 19:20).

## చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు
## ప్రార్థనా జీవితం యొక్క ప్రాధాన్యత

**కోర్సు యొక్క పరిచయం :-**

ఈ మొదటి వారం రోజుల పాఠ్యాంశాన్ని మా వెబ్‌సైట్ **www.coh.org.au** లో కూడా సువార్త మరియు పరిచర్య కోర్సును పొందవచ్చు. ఈ కోర్సును నేను నడిపిస్తున్నపుడు బహుగా నేను దేవుని ఆత్మ చేత నడిపించబడ్డాను. ఈ మొదటి వారంలో మనం చదవబోయే అంశం 'ప్రార్థనా జీవితం యొక్క ప్రాధాన్యత', మా వెబ్‌సైట్‌లో ఇప్పుడు బోధిస్తున్నది ఒక భాగం మాత్రమే. ప్రతివారం ఈ ఆన్‌లైన్ తర్ఫీదు కోసం అనగా 'సువార్త మరియు పరిచర్య' అనే ఈ కోర్సు కోసం నేను ప్రభుని ప్రార్థనా పూర్వకంగా వెదకుచున్నాను. ప్రింటింగ్ ఖర్చు తక్కువ చేయడానికి వీలైనన్ని తక్కువ పేపర్లలో ఈ పాఠాన్ని కుదిస్తున్నాను.

ఆత్మల రక్షణయను ప్రాధాన్యత ఉన్నది కనుక ఈ కోర్సులో త్వరలోనే క్రైస్తవులను ఆత్మలను రక్షించేవారుగా తయారు చేయుటను గూర్చి కూడా పొందుపరుస్తాము.

ఈ కోర్సును ఒక వాక్యపఠనతో ప్రారంభిస్తాను. అపోస్థలుడైన పౌలు "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువ బెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము. అందు నిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధి కలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచూ ప్రయాసపడుచున్నాను.'' (కొలస్సీ 1:28,29) అని వ్రాశాడు.

ఈ లేఖన భాగంలో అపోస్థలుడైన పౌలు సువార్తను ప్రకటించుట యొక్క ప్రాముఖ్యతను మరియు క్రైస్తవులు విశ్వాసంలో పరిపక్వత చెందునట్లు దృష్టివహించుట అనే వాటి మీద ఆసక్తిని గనుబడుస్తున్నాడు. క్రైస్తవులందరూ విశ్వాసంలో బలపడుతూ ఆత్మలను రక్షించేవారు కావాలనే ప్రధానమైన ఉద్దేశ్యంతో మిమ్ముని బలపరచుటకు, ప్రోత్సహించుటకు ఈ కోర్సు అందించబడుతుంది. ఈ కారణం చేత మీరు దృష్టి వహించాల్సిన కొన్ని ముఖ్య విభాగాలు మరియు కొన్ని విషయాలు దానికి సంబంధించిన ధ్యానం కోసం లేఖన భాగాలు మీకివ్వబడుతున్నాయి. దేవుని వాక్యాన్ని పఠించడం అనేది మన విశ్వాసనడకలో బలవంతులం అవ్వడానికి మూలం. (2 తిమోతీ 3:16-17) (యోహాను 8:31, 32) (యెహోషువ 1:8).

ఈ పాఠాన్ని నేను The overview in the Pastors workshop Guidelines and Teaching Manual లో నుండి దేవుని వాక్యం ద్వారా మన జీవితాలను, ప్రార్థనా జీవితాన్ని కట్టుకొనుట అనే అంశంలో నుండి సేకరించి వ్రాస్తున్నాను. **www.coh.org.au** లో దీన్ని మీరు పొందవచ్చు. విశ్వాసులందరూ కూడా వారి జీవితాన్ని వాక్యం ద్వారాను మరియు ప్రార్థన ద్వారాను నిర్మించుకోవాలి. మన పట్ల, సంఘం పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళిక ఉద్దేశాలను ప్రార్థన ద్వారానే చూడగలం. యేసు మాటి మాటికి తన తండ్రితో ప్రార్థనలో సమయం గడపడానికి ఒంటరిగా వెళ్లాడు (లూకా 5:16). మనం నిత్యము ప్రార్థిస్తూ (1 థెస్సలోనికయ 5:17) మరియు దేవుని నడిపింపును పొందుచూ (సామెతలు 3:5-6) మన అవసరాలు ఆయనకు తెలియపరచాలి. ప్రార్థన అంటే దేవునితో సహవాసమే. మనం ఒక ప్రార్థనా జీవితాన్ని కల్గి జీవిస్తున్నపుడు చింత మనలను జయించదు. (ఫిలిప్పీ 4:6-7) అనేక అవసరాలు, సవాళ్లు ఎదురైనపుడు మన చింతలను ప్రభుపై వేస్తాము.

ఆయన చిత్తానికి అనుకూలమైన ప్రతి ప్రార్థనకు జవాబునిస్తానని దేవుడు ఆయన వాక్యంలో వాగ్దానం చేశాడు. (1 యెహాను 5:14-15) (మార్కు 11:22-24) (యెహాను 14:12-14) (యెహాను 16:23-24) కొన్ని సార్లు విశ్వాసులను వారి జీవితాల్లో కొన్ని కొత్త సందర్భాల కోసం సిద్ధపరచుట కోసం దేవుడు వారిని ఉపవాస ప్రార్థన ద్వారా నడిపిస్తాడు. ఉపవాసం అనేది దేవుని యెదుట మనల్ని మనం తగ్గించుకోవడం కోసం (ఎజ్రా 8:21) మరియు దేవుని దగ్గరకు చేరుటకు సహకరిస్తుంది. అందుకనే యేసు తన శిష్యులతో ఒక కాలము వస్తుంది అప్పుడు తను శారీరకంగా వారితో ఉండనని అప్పుడు వారు ఉపవాసం ఉండవలెనని చెప్పాడు. (లూకా 5:35), అలాంటి సమయంలో భవిష్యత్ కార్యాచరణ గురించి దేవుడు మనతో చాలా స్పష్టంగా మాట్లాడతాడు మరియు ఆత్మీయ విషయాల పట్ల మనలో ఆసక్తి అధికమౌతుంది. ఉపవాస సమయంలో దేవుని యొక్క స్వరాన్ని చాలా స్పష్టంగా వినగలుగుతాము. ఆ సమయంలోనే అత్యధికమైన దేవుని శక్తిని మనం అనుభవించగలం మరియు మన బలహీనతలలో ఆయన బలం పరిపూర్ణం చేస్తుంది. (2 కొరింథి 12:9). యేసు ఆయన పరిచర్య ప్రారంభించుటకు ముందు 40 రోజులు ఉపవాసం ఉన్నాడు. (లూకా 4:1-2) (మార్కు 1:13-15). ఆది సంఘంలోని వారు కూడా ఉపవాసం మానక చేయుచుండిరి (అ.కా. 13:2-3). ఉపవాసం మరియు ప్రార్థన ద్వారా వ్యసనాలలో నుండి సాతాను యొక్క బలమైన బందకాలలో నుండి ప్రజలు విడుదల పొందగలరు. (మత్తయి 17:18-21).

**ప్రార్థన జీవితానికి సంబంధించి పఠన కోసం అవసరమయ్యే కొన్ని లేఖనాలు మరియు 14 భాగాలు :**

1. ప్రార్థన ద్వారా మన హృదయాన్ని పరిశీలించుకుని, తప్పుడు స్వభావాలను వెంటనే పరిష్కరించుకోవచ్చు. మన హృదయాన్ని మృదువుగాను మరియు స్వచ్ఛంగాను ఉంచుకోవడం చాలా అవసరం. (సామెతలు 4:23) (లూకా 6:45) మనం దేవుని ఎదుట తెరువబడినట్లు ఉండాలి. ప్రతి బాధను మరియు గాయాన్ని మరియు తప్పుడు స్వభావాలను దేవుని యెదుటకు తెచ్చి ఆయనకు అప్పజెప్పాలి. (కీర్తనలు 51:1-10).
2. మనం ప్రార్థించునపుడు దేవుని స్వరాన్ని వినవలసిన ఆవశ్యకత (యిర్మియా 23:18) ప్రార్థన అనేది ఇరువైపుల సంభాషణ జరుగుట (యిర్మియా 33:3) మనం ప్రార్థనలో మౌనంగా ఉన్నపుడు పరిశుద్ధాత్మ దేవుడు మనలో స్పష్టంగా మాట్లాడతాడు. (యెహాను 16:13).
3. దేవునితో ప్రార్థించుటకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించాల్సిన ఆవశ్యకత. (కీర్తనలు 34:4-6) (కీర్తనలు 63:1) ప్రార్థన చేయలేనంత బిజీగా మారిపోకూడదు. ప్రార్థన చేయలేని వారు శక్తిహీనులుగా ఉంటారు. మన ప్రార్థనలు ఆటంకాలను మరియు కొండలను మన జీవితంలో నుండి తొలగిస్తాయి. (మార్కు 11:22-24).
4. ప్రార్థనలో మన అనుదిన మరియు ఆ వారం యొక్క ప్రణాళికలను దేవునికి సమర్పించవలెను. (సామెతలు 16:3) అప్పుడే మనం మన జీవితం సంపూర్ణంగా దేవుని చిత్తంలో నిలుస్తుంది. ప్రార్థన పూర్వకంగా మన ప్రణాళికల్లో దేవున్ని చేర్చడం మనం ఫలించుటకు దోహదపడుతుంది. దేవుని ఉద్దేశ్యాలు మన పట్ల ఒక్కొటి బయలుపరచబడతాయి. (కీర్తనలు 37:23).

5. మన ప్రతి పనిలోనికి దేవున్ని ఆహ్వానించుట యొక్క ఆవశ్యకత (ప్రార్థనా జీవితాన్ని కలిగియుండుట). (సామెతలు 3:5-6) (1 థెస్సలోనికయ 5:17). దేవుని మార్గములు మన కంటె ఎంతో ఉన్నతమైనవి. (యెషయా 55:8-9) నిరంతరం మన జీవితంలోను మన పనుల్లోను ఆయన జ్ఞానం మరియు ఆయన యొక్క నడిపింపు అవసరం. మనం అడిగినపుడు జ్ఞానాన్ని ఇస్తానని ఆయన వాగ్దానం చేశాడు. (యాకోబు 1:5) జీవితంలో అనేక నిర్ణయాలు చేస్తుంటాం. తప్పుడు నిర్ణయాలు జీవితాంతం భాదిస్తాయి.

6. బైబిల్ తెరచియుంచి ప్రార్థన చేయవలసిన ఆవశ్యకత.. మన అవసరాలను దేవునికి సమర్పించి ఆయన జ్ఞానం కోసం మరియు నడిపింపు కోసం ఆయన్ను వెదకినపుడు మనకు స్పష్టమైన దిశను తెలియజేయుటకు దేవుడు ఆయన వాక్యం ద్వారా మనతో మాట్లాడతాడు. (కీర్తనలు 119:105) (కీర్తన 119:133). సమస్యలు సవాళ్లు ఎదురైనపుడు సహాయం కోసం మనం ఆయన్ను సమీపించినపుడు ఆయన తన 'రేమా' అనబడిన వాక్యం చేత మనల్ని ప్రోత్సాహపరుస్తాడు.

7. ప్రార్థనలో పరిశుద్ధాత్మ శక్తి చేత నింపబడి నడిపించబడుట యొక్క ఆవశ్యకత : దేవుని వాక్యానుసారముగా మరియు దేవుని చిత్తానుసారముగా ప్రార్థించుటకు చాలా అవసరమైన మార్గం ఇది. (రోమా 8:26-27) (1 యోహాను 5:14-15).

8. యెడతెగక ప్రార్థించుట యొక్క ప్రాముఖ్యత : అద్భుతం జరుగు వరకు ప్రార్థించాలి. తాత్కాలికమైన సమస్యలు మన యెడతెగని ప్రార్థనను ఆటంకపరచకుండా చూసుకోవాలి. (లూకా 18:1-8) (యాకోబు 5:16-18).

9. మనం ప్రార్థించునపుడే మన ప్రార్థనకు జవాబు పొందుతామనే విశ్వాసం కలిగియుండాలి. ఎల్లపుడు మనం విశ్వాసంతోనే ప్రార్థించాలి. (మార్కు 11:24) (హెబ్రీ 11:6).

10. మన హృదయం నెమ్మది కలిగి దేవుని స్వరాన్ని మనం వినుటకు మన అక్కరలన్నీ మన ప్రార్థన ద్వారా నిత్యము దేవునికి సమర్పించే వారమైయుండాలి. మనం మన సమస్యలను గురించి నిత్యం మాట్లాడకూడ బదులుగా ప్రార్థన ద్వారా వాటిని యేసు యొద్దకు తేవాలి. (ఫిలిప్పీ 4:6-7) (1 పేతురు 5:7). దేవుడు మన ప్రార్థనలు వినుట మరియు జవాబునిచ్చుట రెండు చేస్తాడు.

11. రహస్యంగా (ఒంటరిగా) ఒక స్థలంలో ప్రార్థించుట ద్వారా దేవునితో సాన్నిహిత్యం పొందుతాం మరియు దేవుని దగ్గర నుండి ప్రత్యక్షతా జ్ఞానాన్ని పొందగలుగుతాం. ఎప్పటికప్పుడు ఒంటరిగా దేవునిలో సమయాన్ని గడుపుటకు సమయాన్ని కేటాయించాలి (లూకా 5:16) (మత్తయి 6:6) దేవుని కొరకు ఎదురుచూచువారు నూతన బలము మరియు ఆయన సన్నిధిలోని సంపూర్ణ సంతోషాన్ని అనుభవిస్తారు.

12. మన ప్రార్థనలో మనం స్పష్టత కలిగియుండుటను నేర్చుకోవాలి. "దేవునికి అసాధ్యమైనది ఏదియు లేదు" అది ఎప్పుడు మరచిపోకూడదు. (లూకా 1:37). ఏకీభవించి ప్రార్థించుటలో చాలా శక్తియుంటుంది. (మత్తయి 18:19 ను చూడండి).

13. ఆరాధన మరియు ప్రార్థన రెండూ కలిసి సాగుతాయి. మనం ఆరాధన చేసినపుడు ప్రజలపట్ల దేవుడు కలిగియున్న హృదయాన్ని తెలుసుకోగలుగుతాము మరియు ఏ

విషయం గురించి ప్రార్థిస్తున్నామో ఆ విషయంలో అత్యంత ఆసక్తితో ప్రార్థించగలం (కీర్తనలు 37:4) ఆరాధన ద్వారా మన పరిస్థితుల్లోనికి దేవుని సన్నిధిని మనం ఆహ్వానించవచ్చు. (కీర్తనలు 22:3). పౌలు మరియు సీలయు బహుగా కొట్టబడి చెరసాలలో ఖైదు చేయబడినపుడు పాటల ద్వారా దేవున్ని ఆరాధిస్తూ ప్రార్థిస్తూ ఉన్నపుడు వారి సంకెళ్లు తెంచివేయబడినవి. (అ.కా. 16:25-26).

14. సేవకుల కోసం ఒక విషయాన్ని స్థిరపాలనుకుంటున్నాను. మన కార్యక్రమాలు ఆత్మచేత నింపబడి నడిపించబడాలంటే ఒక దర్శనంతో సాగాలంటే మన సంఘం కొరకు ప్రార్థించాలి. మనం మన సంఘాలలో ఉండే విశ్వాసులను మన సమాజం కొరకు మరియు దేశం కొరకు ప్రార్థించే వారి లాగున, వ్యక్తిగత ప్రార్థనా జీవితాన్ని కలిగి జీవించుటను ప్రోత్సాహపరచాలి.

**జవాబు పొందే ప్రార్థనలకు కొన్ని బైబిల్ ఉదాహరణలు (యాకోబు 5:17-18) (అ.కా. 12:5-12) (అ.కా. 3:1-10).**

**ఈ పాఠ్యాంశంలోనుండి కొన్ని ప్రశ్నలు : ప్రార్థన గురించి విశదపరచుటకు.**

1. శక్తివంతమైన ప్రార్థనా జీవితాన్ని కలిగియుండకుండా, దేవున్ని మన పరిస్థితుల్లోనికి ఆహ్వానించుకుండా ఆటంకపరచేదేమిటి?
2. మనం ప్రార్థించినపుడు జవాబు పొందుతాము అనే బలమైన విశ్వాసాన్ని కలిగి ఎప్పుడు జీవించగలము?
3. ఒక సేవకునిగా నా సంఘస్థులను ప్రార్థన జీవితం విషయంలోనూ దేవునిపై ఆధారపడి జీవించుటకు ప్రోత్సాహపరుస్తున్నానా?
4. నా సంఘంలోను మరియు నా వ్యక్తిగత జీవితంలోను ప్రార్థన అనేది ముఖ్యమైన అంశంగా ఉంది?
5. మన ప్రార్థనకు జవాబు రాకుండా అభ్యంతర పరచే విషయాలు ఏమిటి?

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : రెండవ వారం.**
**దేవుని వాక్యముపై మన జీవితాన్ని కట్టుట యొక్క ప్రాముఖ్యత**
**రెండవ వారం యొక్క పరిచయం :-**

ఈ రెండవ వారం యొక్క పాఠ్యాంశం సువార్త మరియు పరిచర్య తర్ఫీదు లోని కోర్సులను మా వెబ్‌సైట్ **www.coh.org.au** నుండి పొందవచ్చు. పాస్టర్స్ వర్క్‌షాపు గైడ్‌లైన్స్ అండ్ టీచింగ్స్ మ్యాన్యువల్ అనే పాఠంలో నుండి (మా వెబ్‌సైట్‌లో దీన్ని పొందవచ్చు) సేకరించి ఈ "దేవుని వ్యాకముపై మన జీవితాన్ని కట్టుట యొక్క ప్రాముఖ్యత" అనే అంశం తయారు చేయబడింది.

ఈ పాఠ్యాంశాన్ని రూపొందించుటకు నేను సిద్ధపడుచున్నపుడు క్రైస్తవులందరూ దేవుని వాక్యంతో తమ్మును తాము ఆత్మీయంగా అనుదినం పోషించుకోవాలనే ఆవశ్యకతను దేవుడు నా

హృదయంలో పెట్టాడు. ఇతర విశ్వాసులను పోషించుట మరియు సిద్ధపరచుట అనే అద్భుతమైన బాధ్యతను పొందుకున్న సేవకులు మరియు నాయకులు (అ.కా. 20:28) (ఎఫెసీ 4:11-16) వారికి అప్పగించబడిన వారిని నమ్మకంగా దేవుని వాక్యముతో పోషించాలంటే ఆ దేవుని వాక్యమును ఆశక్తితో పఠనం చేయుట చాలా ప్రాముఖ్యమైయున్నది. ప్రభువు పేతురుకు ఆజ్ఞయిచ్చినపుడు "నా గొఱ్ఱెపిల్లలను మేపుము" (యోహాను 21:15), "నా గొఱ్ఱెలను కాయుము" (యోహాను 21:16) మరియు "నా గొఱ్ఱెలను మేపుము" (యోహాను 21:17) అని చెప్పాడు. ప్రభువుతోను ఆయన వాక్యముతో ఆ సేవకుడు ఎక్కువ సమయాన్ని గడిపినపుడు అతడు ఇంకా బలమైన విధంగా వాక్యమును ప్రసంగించుటకు శక్తివంతుడౌతాడు.

ప్రతి విశ్వాసికి ఒక దైవికమైన పని ఉన్నది మరియు మనమందరము ఒకరికొకరము అవసరము. అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ, "వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము." (ఎఫెసీ 2:10) అన్నాడు. అనేక సంవత్సరాలు దేవుడు నాకిచ్చిన సువార్తికుడు అనే వరాన్ని ఒక సేల్స్‌మెన్ గానే ఉద్యోగంలోనే నా సేవ సాగింది. విశ్వాసులు ఈ లోకంలో సేవ చేయాలంటే (అనేకులు దైవభక్తిలేని వారి ప్రభావం కల్గిన లోకంలో) నిత్యం సంఘంలోను, ఇంటిలోనూ దేవుని వాక్యం చేత పోషింపబడటం చాలా ముఖ్యం. అప్పుడే ఈ లోకంలో నిజమైన వెలుగువలె ఉండగలరు. (మత్తయి 5:16) సేవకులుగా మన కార్యక్రమాల్లో పాల్గొనే విశ్వాసులు దేవుని వాక్యం అనే స్థిరమైన పునాది మీద వారి జీవితాలు కట్టబడేటట్లుగా వారిని ప్రోత్సాహపరచాలి (మత్తయి 7:24-27) అప్పుడే వారు ప్రభువుతో కలిసి నడవడంలో బలంగా ఉంటారు మరియు అభివృద్ధి చెందుతూ మంచి విజయాన్ని సాధించగలరు. (యెహోషువ 1:8).

అపోస్థలుడైన పౌలు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది." (2 తిమోతీ 3:16-17) అని వ్రాశాడు.

సేవకులుగా మరియు నాయకులుగా ఉన్నవారు అనేక మంది విశ్వాసుల ఆత్మీయ నడతను గమనించాల్సిన బాధ్యత (యాకోబు 3:1) కలిగియున్నారు కనుక ఈ క్రమంలో అనేకసార్లు మిగతా క్రైస్తవులకంటే ఎక్కువగా అపవాది చేత బాధించబడుతుంటారు. ఎందుకంటే సాతానుకు తెలుసు కాపరిని మొత్తితే గొఱ్ఱెలు బెదరిపోతాయని. కొలస్సీ 3:16 చదువుతున్నపుడు దేవుని వాక్యాన్ని ఆహారంగా బుజించుట యొక్క ఆవశ్యకతను ఈ సంవత్సర ఆరంభంలోనే దేవుడు బలంగా నా హృదయంలో ఉంచాడు.

పౌలు "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి." (కొలస్సీ 3:16)లో వ్రాశాడు. కీర్తనలు 119లో దేవుని వాక్యమును ధ్యానించుట యొక్క విశిష్ఠతను గూర్చి వ్రాయబడింది.

సేవకులంగా మరియు నాయకులముగా దేవుని వాక్యము మనల్ని మార్చుటకు మనం అవకాశమియ్యవలెను. అప్పుడు మనం క్రీస్తు శిష్యులముగా మాదిరిగా ఉండగలము. (1 పేతురు 5:1-4). "శిష్యుడు బోధకునికంటె అధికుడు కాడు; దాసుడు యజమానుని కంటె అధికుడు కాడు" (మత్తయి 10:24)లో యేసు చెప్పాడు. కొందరికి మన వారికి చదివే బైబిల్ కావొచ్చు. అపోస్థలుడైన పౌలు యౌవన సేవకుడైన తిమోతీకి వ్రాస్తూ "నీ యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము. నేను వచ్చు వరకు చదువుట యందును, హెచ్చరించుట యందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము. పెద్దలు హస్తనిక్షేపణము చేయగా ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము. నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటి యందే సాధకము చేసికొనుము. నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగు చేసి నిన్ను నీ బోధ వినువారిని రక్షించుకొందువు." (1 తిమోతి 4:12-16). కాబట్టి ఈ పాఠ్యాంశం ద్వారా మనం దేవుని వాక్యంపై మన జీవితం కట్టబడాలి అని ప్రోత్సాహ పరచాలను కుంటున్నాను. ఫలితంగా :

1) దేవుడు మనల్ని పిలిచిన పిలుపులో, అది ఐదు రకాల సేవా కార్యక్రమాల్లో కావొచ్చు లేదా ఈ లోకుల మధ్యలోనూ కావచ్చు శక్తివంతంగా జీవించడానికి.

2) విశ్వాసులంగా ప్రకాశవంతంగాను మరియు ఈలోకానికి ఉప్పుగాను, వెలుగుగాను ఉండటకు (మత్తయి 5:13-16)

3) మన విశ్వాస నడకలో బలంగా కొనసాగుటకు (మత్తయి 24:12-13). అపోస్థలుడైన పౌలు చెప్పినట్లుగా ప్రభువు కొరకు విశ్వాసయాత్రను విజయవంతంగా ముగించుట కొరకు (2 తిమోతీ 4:7).

దేవుని వాక్యముపై మన జీవితాలు కట్టబడినపుడే మనం ప్రభుతో నడవడంలో ఫలభరితంగా ఉండగల్గుతాము. అపోస్థలుడైన పౌలు "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము." (2 తిమోతి 2:15)లో వ్రాశాడు.

దేవుని వాక్యాన్ని పఠించడమే ఈ కోర్సులోని ప్రతి విభాగంలో ముఖ్య ఉద్దేశ్యం. విశ్వాసం యొక్క పునాది అనే విషయాన్ని గురించి చదివేటపుడు మనం బైబిల్‌లోని అనేక విషయాలను క్షుణ్ణంగా చదువబోవుచున్నాం. ఇప్పుడు దేవుని వాక్యంపై మన జీవితాన్ని కట్టుకొనుటలో కొన్ని విషయాలను పరిశీలన కోసం అధ్యయనం చేద్దాం.

1. దేవుని వాక్యంతో గడపడానికి సమయాన్ని ప్రత్యేకించవలసిన ఆవశ్యకత : (యెహోషువ 1:8). వాక్యంలో జీవం ఉంది (హెబ్రీ 4:12). దేవుని వాక్యంలోని ప్రత్యక్షతలు ఒంటరి సమయంలో పొందగలం. దేవుని వాక్యంతో సమయాన్ని గడపలేనంతగా సాతాను మనల్ని బిజీ చేసేస్తాడు. బైబిల్ దేవుని ప్రేమ లేఖ.

2. ఎడతెగకుండా దేవుని వాక్యాన్ని చదువుట యొక్క ఆవశ్యకత : దేవుని వాక్యాన్ని వారంలో ఒక రోజు ఒక రెండు గంటలు చదువుటకంటే అనుదినము ఏదో ఒక విషయాన్ని వాక్యంలోంచి చదువుటయే ఉత్తమం. అనుదినము దేవుడు ఆయన వాక్యంలోనుండి నడిపింపును, ప్రోత్సాహాన్ని యిస్తాడు. (కీర్తనలు 119:105). వారానికి ఒకపూట ఆహారం మన శరీరానికి ఎలా సరిపోం (అనుదినం ఏదో ఒకటి అవసరం). అలాగే మన ఆత్మబలపడడానికి అనుదినము దేవుని వాక్యాన్ని ధ్యానించుట అవసరం. ఎంత బిజీ అయినా కొన్ని వాక్యాలైనా ధ్యానించాలి (కీర్తనలు 1:1-3).
3. ఏ వాక్యాన్ని చదవాలో నడిపింపు కొరకు దేవున్ని ప్రార్థించాలి. (మనం బైబిల్ తెరిచిన ప్రతిసారి దేవుడు మనతో మాట్లాడతాడు అనే ఎదురుచూపు కావాలి). అనేక సందర్భాల్లో దేవుడు ఆయన వాక్యంలోంచి ప్రోత్సాహపరిచే వాక్యాలను యిస్తూ ఉంటాడు. అదే కాలానుగుణమైన రేమా వాక్యం. (సామెతలు 15:23).
4. వాక్యమును వినుట మరియు వాక్యము చొప్పున ప్రవర్తించుట యొక్క ఆవశ్యకత : బైబిల్ గ్రంథం జ్ఞానంతో నిండి ఉంది. మార్పులేని ఆ దేవుని వాక్యంపై మన జీవితాలు నిర్మించబడవచ్చు (కీర్తన 119:39). దేవుని వాక్యము చొప్పున ప్రవర్తించు వారమైతే కష్ట సమయంలో స్థిరంగా ఉండుటకు మరియు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకొనుటకు సిద్ధంగా ఉండగలం. దేవుని వాక్యానికి విధేయత చూపేవారమైతే మనము దేవుని ఆశీర్వాదాలు పొందగలం (లూకా 11:28).
5. చెప్పబడిన మాటలో శక్తియున్నది. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును." (రోమా 10:17) చెప్పాడు. మన సంఘాలలో, మన కుటుంబాల్లో, మనం పనిచేసే చోట్ల విశ్వాసపు వాతావరణం ఇప్పుడు మరియు భవిష్యత్‌కు కలగాలంటే దేవుని వాక్యాన్ని మన జీవితాల్లో ఉచ్చరించాలి. ప్రార్థిస్తున్నపుడు మన ప్రార్థనలో దేవుని జవాబులు పొందాలంటే దేవుని వాగ్దాన లేఖనాలను ప్రార్థనకు జోడించుట ద్వారా జవాబు పొందుతాం. (మార్కు 11:24). అపోస్థలుడైన పౌలు. "దేవుని వాగ్దానములు ఎన్ని అయినను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములైయున్నవి." (2 కొరింథి 1:20) అని వ్రాశాడు.
6. కొన్ని ప్రత్యేక లేఖనాలను అలాగే చదివి నిర్వచించకూడదు దానికి బదులుగా ఆ లేఖన భాగం యొక్క సందర్భాన్ని బైబిల్ బోధిస్తున్న మొత్తం సారాంశాన్ని పరిగణించి చదవవలసిన ఆవశ్యకత : ఉదాహరణకు యాకోబు పత్రికలో "వ్యర్థుడా క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలుసుకొన కోరుచున్నావా"? (యాకోబు 2:20) ఈ వాక్యాన్ని చదువుతున్నపుడు బైబిల్ బోధిస్తున్న ఇతర విషయాలను దృష్టిలో పెట్టుకొని చదవాలి. అంటే (ఎఫెసి 2:8-10) (యోహాను 3:16) (ఫిలిప్పి 3:9) మరియు (యాకోబు 2:14-22) ఈ వాక్యాలన్నిటిని మనం కలిపి చదివిన్నపుడు మనం మన క్రియల ద్వారా రక్షణ పొందం కాని కృప ద్వారా విశ్వాసం మూలంగా రక్షణ పొందుచున్నాం. ఇది మన వలన కలుగలేదు ఇది దేవుని బహుమానమే. అయితే మనం చేసే మంచి పనులు మనం చెప్పుకుంటున్న విశ్వాసం యొక్క యదార్థతను చూపిస్తున్నాయి. అంటే మన విశ్వాసం సజీవమైనది నిజమైనది.
7. మన ప్రసంగాలలో మరియు సందేశాలలో దేవుని వాక్యాన్నే ప్రసంగించాల్సిన ఆవశ్యకత (2వ తిమోతి 4:2బ్యూ (యెషయా 55:11).

8. పరిశుద్ధాత్మ మాట్లాడుతున్నాడని మనం చెప్పే ఏ విషయము దేవుని వాక్యాన్ని మీరదు. దేవుని జ్ఞానం కొరకు నడిపింపు కొరకు మనం ప్రార్థించినపుడు సరిచూసుకొనుటకు, సరైనది తెలుసుకొనుటకు దేవుని వాక్యమే సరైన కొలబద్ద (యాకోబు 1:5).
9. దేవుని వాక్యాన్ని ఎల్లపుడు సత్యంతోను, ప్రేమతోను, పరిశుద్ధాత్మ శక్తితోను పరిచర్య చేయాలి (ఎఫెసీ 4:15).
10. మనం ఏఏ విషయాల్లో వృద్ధి చెందాల్సిన అవసరత ఉందో ఆ విషయాల గురించి దేవుని వాక్యంతో సంబంధం ఉన్న భాగాలతో సమయాన్ని గడపాలి. దేవుని వాక్యం ద్వారా మన మనస్సు నూతనపరచబడితే దేవుని రాజ్య స్వభావం మనలో వృద్ధి చెందుతుంది (రోమా 12:2) మరియు క్రీస్తు స్వభావంలో మనం వృద్ధి చెందుతాం. మన జీవితంలోని అన్ని విభాగాలలో విజయాన్ని సాధించడానికి సహకరించే లేఖనాలు దేవుని వాక్యంలో వున్నాయి.
11. మన భవిష్యత్తు గురించి దేవుడు ఆయన వాక్యంలో ఏం చెప్తున్నాడో దాని ఆధారంగానే మన జీవితం నిర్మించబడాలి (ఎఫెసి 3:20).

దేవుని వాక్యాన్ని చదవడం, ధ్యానించడం ద్వారా మనలో వున్న పూర్తి శక్తి సామర్థ్యాలను మనం గుర్తించగల్గుతాం. గతంలో దేవుని యొక్క నమ్మకత్వాన్ని మనం చూసినట్లయితే ఇశ్రాయేలు ప్రజలు ఎఱ్ఱ సముద్రాన్ని దాటి తప్పించుకోవడం, యోసేపు చెర నుండి ఒక్క రోజులోనే పదోన్నతి పొందడం, దానియేలు సింహాల బోనులో కాపాడబడడం ఇలాంటి అనేక విషయాలు కనబడతాయి. విశ్వాసులందరికి దేవుడిచ్చిన అనేక వాగ్దానాలను మనం చూచినట్లయితే మనం ధైర్యంగా, విశ్వాసంతో అడుగు ముందుకు వేయొచ్చు. దేవుడు మన కొరకు కల్గివున్న ప్రణాళికలను దేవుని వాక్యం యొక్క ఆధారంతో గ్రహించి భవిష్యత్తులోనికి అడుగుపెట్టవచ్చు. (హెబ్రి 13:8)
12. మంచి స్టడీ బైబిల్ లేదా బైబిల్ వ్యాఖ్యానం కల్గియుండడం దేవుని వాక్యాన్ని ఇంకా బాగా అర్థం చేసుకోగలం. బైబిల్ చదవడానికి ఒక మంచి ప్రణాళిక లేదా ఒక పద్ధతిని పాటించడం ద్వారా ఇంకా క్రమశిక్షణ దేవుని వాక్యాన్ని చదువగల్గుతాం.

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : మూడవ వారం.**
**ప్రేమయే శ్రేష్ఠమైనది**
**మూడవ వారం యొక్క పరిచయం :-**

అపోస్తలుడైన పౌలు 1 కొరింథి 13:1-3లో వ్రాసిన మాటలను చూస్తూ ఈ వారం పాఠాన్ని ప్రారంభిస్తాను. "మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాట్లాడినను ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళములైయుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగిన వాడనైనను కొండలను పెకిలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను. బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను ప్రేమలేని వాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు.'' (1 కొరింథి 13:1-3) ఈ లేఖన భాగాల్లో దేవుని కొరకు మనం ఏది చేసినప్పటికి అది ప్రేమ చేత చేయబడక పోతే ప్రభువుతో మన నడకలో ప్రయోజనమేమి లేదు

మరియు ఇతరుల జీవితాన్ని ప్రభావితం చేయలేము అని అపోస్థలుడైన పౌలు చెప్పుచున్నాడు. (మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునైయుందుము) ప్రస్తుతం మనం జీవిస్తున్న లోకం యదార్థమైన ప్రేమ కోసం రోధిస్తుంది. ఇక్కడ ఆస్ట్రేలియాలో కూడా ప్రస్తుతం తీవ్ర వాదం పెరుగుతుంది. ప్రేమను బంధాలను వృద్ధిపొందించకుండా వస్తువులను సంపాదించడం, ఆస్తులను సంపాదించడం లాంటి విషయాలలోనే ప్రజలు తలమునకలవుతున్నారు. ఎవరో ఇలా అన్నారు "ప్రజలు డబ్బును ప్రేమిస్తారు మనుష్యులను వాడుకుంటారు అని" అయితే క్రైస్తవులంగా మనం "డబ్బును వాడుకుంటాం మనుష్యులను ప్రేమిస్తాం." ప్రస్తుతం మనం జీవిస్తున్న లోకంలో విశ్వాసులు సమూహంగా (సంఘం వ్యక్తిగతంగా నిత్యత్వం కొరకైన గొప్ప ప్రభావాన్ని చూపించవచ్చు. యేసు "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5816). ఈ వారాంతంలో నేను రెండు సంఘాల్లో మన జీవితాల్లో ప్రేమను కలిగి నడుచుకోవడం యొక్క ఆవశ్యకతను గురించి మాట్లాడాను. నా ప్రసంగ నోట్సులో నేనుపయోగించిన విషయాలనే ఇందులో పొందుపరిచాను.

ఈ అంశం నా హృదయంలో మండుచున్నది. నేను నమ్ముతున్నాను రాబోయే ఉజ్జీవాలలో ఒకటి ఏదనగా మన జీవితాల్లో సంఘాల్లో దేవుని ప్రేమ మరియు దేవుని సన్నిధి ప్రత్యక్షమవ్వడాన్ని అనేకులు చూచి నిరీక్షణకు ఆస్పదమైన క్రీస్తు వైపుకు అనేకులు ఆకర్షించబడతారు. (కొలస్సి 1:27) సమాజంలో వున్న మరొక నానుడి "మనకెంత తెలుసు అనేది ఎవరూ పట్టించుకోరు కాని మనమెంత పట్టించుకుంటున్నాము అనేదే తెలుసుకోవాలనుకుంటున్నారు." "సమయోచితమైన మాట ఎంత మనోహరము" (సామెతలు 15:23).

విశ్వాసులముగా క్రీస్తు యొక్క కనికరాన్ని మన హృదయంలో కలిగివున్నట్లయితే ఇతరులను దేవుని రాజ్యములోనికి చేర్చడానికి అదే కనికరంతో ప్రేమిస్తాం. దేవుని హృదయాన్ని నిజంగా మనం తాకినట్లయితే మన జీవితాలు మార్చబడతాయి, మన వ్యక్తిత్వం సరిచేయబడుతుంది. అప్పుడు 1) ఇతరుల కొరకు ప్రార్థనా భారం ఏర్పడుతుంది. 2) దేవుడు అవకాశం ఇచ్చినప్పుడల్లా సువార్తను ప్రకటిస్తాము. 3) మనం జీవించే జీవిత విధానం మారుతుంది. ఇతరుల మీద దృష్టి పెట్టి ధారాళంగా ఇచ్చుటలోనూ ఇతరుల కొరకు త్యాగం చేయుటకు సిద్ధంగా ఉంటాం. 4) నిత్యత్వాన్ని మన మనస్సులో ఉంచుకొని జీవిస్తాం. (అనగా పరలోకంలో ధనము కూర్చుకొనుటకు - అమూల్యమైన ఆత్మలు క్రీస్తును తెలుసుకొనుటకు దేవుని ఉద్దేశాలు వారి జీవితంలో నెరవేరుటకు సహకరిస్తాం). ఈ లోకాన్ని వెంబడించడం మానేస్తాం. (మత్తయి 6:19-21) (మత్తయి 6:24) విత్తువాని ఉపమానం (మార్కు4:19 మరియు మార్కు 4:13-20) (కొలస్సీ 3:2).

నా క్రైస్తవ నడకలో ప్రారంభంలో అనేక సంవత్సరాలు తెలివితో క్రీస్తు కొరకు జీవించడం ఎలాగో ప్రయత్నించేవాన్ని అయితే ఒకరోజు ప్రభువు నాతో నెమ్మదిగా మాట్లాడాడు. "నన్ను ప్రేమించు మరియు ఇతరులను ప్రేమించు". అది ఒక రూపాయ క్రిందపడ్డట్లుగా నా క్రైస్తవ జీవితాన్ని ఎలా జీవించాలి అనే బందకంలో నుండి నన్ను నడిపింది. అప్పటి నుండి ఆయన ప్రేమతోనే ప్రభుని ప్రేమించడం ఇతరులను ప్రేమించే సామర్థ్యాన్ని పొందాను. మార్కు వ్రాసిన

సువార్తలో యేసు ఇలా చెప్పాడు. "నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ, రెండవది, నీవు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ; వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను." (మార్కు 12:30-31).
క్రీస్తులో జీవించుట అను ఆ మొదటి ఆజ్ఞను గైకొనుట వలన ఇతరులను ప్రేమించుట అనే రెండవ ఆజ్ఞను నిర్వర్తించుటకు సామర్థ్యాన్ని పొందగలుగుతాము. (యోహాను 15:4-5). క్రీస్తుతో మనకు కలిగియుండే అనుబంధమే ఇతరుల పట్ల ఆ ప్రేమను కలిగి నడుచుకొనుటకు మనకు శక్తినిస్తుంది. అపోస్థలుడైన పౌలు. "ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు, మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయాలలో కుమ్మరింపబడియున్నది." (రోమా 5:5) వ్రాశాడు. సంఘంగా ఇతరులను పరామర్శించుట యొక్క ఆవశ్యకతను కూడా కలిగియున్నాము.
దేవున్ని మరియు ఇతరులను ప్రేమించుట ద్వారా మరియు మన సంఘాలు అలా చేయుట ద్వారా మన సమాజాన్ని క్రీస్తువైపుకు నడిపించుటను గూర్చి మరికొన్ని విషయాలు గమనిద్దాం :
1. విశ్వాసులంగా దేవుని కొరకు జీవించుటకు, దేవున్ని ప్రేమించుటకు యేసే మనకు మాదిరియై ఉన్నాడు.
- యేసు ప్రజలకు మేలు చేయుటకు బయట సంచరించాడు (యోహాను 4:1-42) - సమరయ స్త్రీ.
- మనిషిని దేవునితో సమాధానపరచుటకు పరలోకములో ఆయన తన మహిమను విడిచి ఈ భూమికి వచ్చాడు. ఆయనే మొదట మన యొద్దకు వచ్చాడు. ఆయన దారిద్ర్యము వలన మనము ఐశ్వర్యవంతులము అవుటకు ఆయన దరిద్రునిగా మారాడు (2 కొరింథి 8:9).
- సేవ చేయుటకు అనేకుల కొరకు తన ప్రాణమును క్రయధనముగా చెల్లించుటకు వచ్చాడు (మత్తయి 20:28).
- ప్రజలు దేవుని రాజ్యములో ప్రవేశించుట కొరకు త్యాగాన్ని చేయుటకు సిద్దపడ్డాడు (లూకా 9:57-58).
- ప్రజల యొక్క నిత్య అవసరాలు గురించి కూడా ఆయన అక్కర చూపించాడు (మత్తయి 15:32).
- ప్రజల విషయంలో ఎన్నడూ వదులుకోలేదు. పేతురు యేసును ఎరుగనన్నప్పటికి, యేసు అతన్ని వదులుకోలేదు.
- ఇతరుల పట్ల అత్యంత ప్రేమను మరియు కనికరాన్ని కల్గియున్నాడు, ఆయన్ను హింసించిన వారిని ఆయన క్షమించాడు. (లూకా 23:33-35)
- ఆయన యొద్దకు వచ్చిన ఎవరిని ఆయన త్రోసివేయలేదు. (నశించిన వారిపట్ల గొప్ప ప్రేమను కలిగియున్నాడు ప్రతి వ్యక్తి దేవునికి ముఖ్యమే) (లూకా 15:4-7) అయితే ఈ లోకంలో బాదించే వారు అధికులున్నారు.
- తన శిష్యులు మరియు ఆయన యందు నమ్మికయుంచిన వారందరి యొక్క క్షేమం కొరకు మరియు వారి ఐఖ్యత కొరకు ఆయన ప్రార్థించాడు. (యోహాను 17:6-26).

2. ప్రేమ కల్గి స్థానిక సంఘం నడిచినపుడు సమాజాన్ని ఎంతో అద్భుతంగా మార్చగలిగే శక్తి దానికుంటుంది.

- సంఘంగా కొత్తవారిని ప్రేమతో హత్తుకొని ఆహ్వానించాలి (యాకోబు 2:1-5). సంఘాన్ని మరియు కుటుంబాన్ని నిర్మించుట.

- ఆ సంబంధాలు ఏర్పరచడం ద్వారా ప్రజలు కార్యక్రమాలలో, పద్ధతుల్లోను విధులు నిర్వర్తిస్తారు.

- క్రీస్తు ప్రేమతో సమాజంలోని వెళ్లగలగాలి. అన్నం లేని వారికి అన్నం, వస్త్రములు లేని దిగంబరులకు వస్త్రములు, పేదవారిని ఆదుకొనుట. (యెషయా 58:6-7) (యాకోబు 1:27).

- దేవుడు వారికి ఇచ్చిన వరములను వారు వినియోగించునట్లు ప్రోత్సాహపరచాలి.

- మన కార్యక్రమాలన్నింటిలో ప్రేమ మరియు అంగీకార భావనను కల్గించుటకు ప్రయత్నించాలి.

- మన కార్యక్రమాల్లో ఆరాధన జరిగినపుడు దేవుని సన్నిధిపై దాహాన్ని తీసుకురావాలి.

- సేవకులంగా ప్రజలు క్రీస్తు పోలికలోనికి రావడానికి దేవుని వాక్యాన్ని భోదించే వారమైయుండాలి.

- విశ్వాసులందరూ చిన్న గుంపులుగా కూడుకొనుట ద్వారా సేవకునితో వారికుండే అనుబంధం వృద్ధి చెందుతుంది. ఇలాంటి చిన్న గుంపుల ద్వారా క్రైస్తవులు ఒకరిపట్ల ఒకరికి ప్రేమ, ప్రోత్సాహం పొంది, ప్రభుతో వారి నడకలో వృద్ధి చెందగలరు. ఇతరులను ప్రేమించుటలోను వారు వృద్ధి నొందుదురు. చిన్న కూడికల ద్వారా సంఘ వాతావరణం అలవాటౌతుంది, సంఘంతో అనుబంధం పెరుగుతుంది (మత్తయి 20:19-20) (హెబ్రీ 10:23-25)

- పరిపక్వత కలిగి ప్రేమించే శిష్యులను తయారు చేయుట వలన ఆరోగ్యకరమైన సంఘం ఏర్పడుతుంది.

3. సేవకులంగా (క్రైస్తవులందరూ భూమి మీద క్రీస్తులో ఏలుటకు నియమించబడ్డారు) - ప్రకటన 5:10. మనం క్రైస్తవ జీవితాన్ని ఎలా జీవించాలో వారికి మాదిరిగా ఉండాలి. నాయకునిగా

- క్రీస్తును లోతుగా తెలుసుకొనుటకు వ్యక్తిగతంగా మనం దాన్నే ప్రధానమైన పనిగా భావించి దానిపై దృష్టిపెట్టాలి.

- మనం దేవునితో అధిక సమయాన్ని గడిపే వారమైయుండాలి ఫలితంగా వాక్యాన్ని ప్రసంగించే వారుగా మాత్రమే కాక ఇతరులను ప్రేమించుటలోను, ఇతరులతో కలిసి జీవించుటలోనూ ఆ వాక్యాన్ని కలిగి ప్రవర్తించగలుగుతాం. దేవునితో సమయాన్ని గడపలేనంతగా బిజీ కాకూడదు. మన పరామర్శ క్రిందికి అప్పగింపబడిన వారి విషయంలో మనం మాదిరిగా ఉండాలి. (1 పేతురు 5:1-4)

- తల్లిదండ్రులుగా మనం చెప్పే మాట కంటే మన పిల్లల ఎదుట ఎలా జీవిస్తున్నామన్నది ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. మన పిల్లలు ప్రభువు యొక్క ప్రేమలో ఎదగాలంటే ముందు మనం ఆ ప్రేమలో నిలిచియుండాలి.

- సేవకులంగా, నాయకులంగా మన దగ్గర ఉన్నటువంటి ముఖ్యనాయకులను తర్ఫీదు నిచ్చుటలో మనం మన జీవితాలను అర్పించాలి అప్పుడే వారు ఇతరులను తయారు చేయుటలో సరైన హృదయాన్ని కల్గియుంటారు. (2 తిమోతి 2:1-2) ముఖ్య నాయకుల హృదయాల్లో ఏమి ఉన్నదనేది సంఘంలో ఉన్నవారి మీద ప్రభావాన్ని చూపిస్తుంది. సంఘ వాతావరణం పద్ధతుల మీద ప్రభావాన్ని చూపిస్తుంది. ఆరోగ్యకరమైన సంఘంగా సంఘం ఎదగడానికి ఇతరులకు తర్ఫీదు

నివ్వడం చాలా ముఖ్యమైన విషయం.

4. యేసు పట్ల మరియు ఇతరుల పట్ల మనం బలమైన ప్రేమను కలిగియుండుటకు కొన్ని దైవగ్రంథ విషయాలు.

- యేసుతో మనకుండే అనుబంధానికి అత్యధిక ప్రాముఖ్యతను మన జీవితంలో ఇవ్వాలి. (కీర్తన 63:1-5).
- దేవుని వాక్యంతో నిత్యము మన మనస్సును నూతన పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. (రోమా 12:2) (యెహోషువ 1:8)
- నిత్యమూ ఇతరులను క్షమించాల్సిన అత్యధికమైన ప్రాముఖ్యత ఉంది. (మార్కు 11:25).
- ఇతరులను ప్రేమించకుండా నేను దేవున్ని ప్రేమిస్తున్నాను. ఆయన నాకు తెలుసు అనవద్దు. (1 యోహాను 4:7-8) (1 యోహాను 3:14-15).
- ప్రేమ అనేది అవలంభించదగినది (అ.కా. 4:32-35) (1 యోహాను 3:16-19) మరియు ఇతరులు గమనించదగినది. (ఫిలిప్పీ 2:3-4).
- ప్రేమిస్తున్నాము అంటే అననుకూలతలకైనా సిద్దమే అని అంటున్నాం. (మార్కు 6:30-34).
- హద్దులు లేకుండా ప్రేమించగలగాలి - మనం ప్రేమించినపుడు బావోద్వేగాలు కూడా పనిచేస్తాయి.
- ఇతర విశ్వాసులను మనం ప్రేమించగలిగినపుడే మనం క్రీస్తు శిష్యులమని ఈ ప్రపంచం తెలుసుకుంటుంది.
- ఎల్లప్పుడు ప్రభువునకే అన్నట్లుగా ఇతరులకు మనం చేసినపుడు ఇతరులు దాన్ని గుర్తించకుండా నిరుత్సాహపరిచినా మనం బాధపడము. (కొలస్సీ 3:17) (కొలస్సీ 3:23-24)

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : నాల్గవ వారం.**

**స్పష్టమైన దైవిక దర్శనాన్ని కలిగి నిత్యమూ పరిశుద్దాత్మతో నింపబడుట**

**నాల్గవ వారం యొక్క పరిచయం :-**

గడచిన మూడు వారాల్లో మొదటి వారం ప్రార్థనా జీవితం యొక్క ప్రాముఖ్యతను గూర్చి మరియు రెండవ వారం - దేవుని వాక్యంపై మన జీవితాన్ని నిర్మించుకొనుట, మూడవ వారంలో - మనం చేసే పనులన్నిటిలో అనగా పరిచర్యలోనూ, జీవితంలోనూ ప్రేమ అనేది మూలమైయుండాలి అని చూశాం. ఈ వారంలో - ప్రస్తుతం జీవిస్తున్న కాలంలో వ్యక్తిగతంగాను పరిచర్యలోనూ ఫలభరితంగా ఉండటానికి అవసరమైన రెండు విషయాలపై దృష్టిపెట్టబోవుచున్నాము. (2 తిమోతి 3:1-5). ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈ కాలంలో విశ్వాసులందరూ ప్రభువుతో వారి నడకలో బలమైన వారుగా ఉంటూ ఇతరులను ప్రభువు వైపునకు నడిపించుటకు మిగతా విశ్వాసులను కూడా ప్రోత్సాహపరచవలసిన అవసరత చాలా ఉంది. సువార్త సందేశం అనేది శుభవార్త కనుక ఎంతో మంది ఈ సువార్త సందేశంతో సందించబడవలసిన అవసరత ఉన్నది. ఈ పాఠ్యాంశంలో నేను చెప్పబోయే విషయాలు ప్రభువుతో మన నడకలో గురి కలిగి మరియు శక్తి కలిగి ముందుకు సాగుటకు దోహదపడతాయి. ఈ వారం పాఠ్యాంశాన్ని ఇంకా అధికంగా చదవడానికి కొన్ని ముఖ్యమైన అంశాలు మరియు లేఖన భాగాలు మా వెబ్సైట్ **www.coh.org.au** వాని పాస్టర్స్ వర్క్షాపు గైడ్లైన్స్ అండ్ టీచింగ్స్ మ్యాన్యువల్లో నుండి

మీరు పొందవచ్చు. ఈ అంశాన్ని ఎందుకు స్పష్టమైన దర్శనాన్ని పరిచర్య పట్ల కలిగియుండాలి అనే ప్రశ్నతో ప్రారంభిస్తాను. అదేవిధంగా మనపట్ల దేవుని ప్రణాళిక మరియు చిత్తమును తెలుసుకొని దాని నెరవేర్పు మన జీవితాల్లోను సంఘాల్లోను చూడడం కూడా మనం పరిశీలించబోతున్నాం.

1. మనపట్ల దేవుని స్పష్టమైన దైవిక దర్శనాన్ని మనం కలిగియుండుట వలన క్రీస్తుతో మన నడకలో సరైన గురితో నిలువగలుగుతాము. మన జీవితంలో దేవుని ప్రణాళికను మనం అనుసరించకుండా మనలను దారి మళ్లించి మరియు కృంగదీయుటకు నిత్యమూ అపవాది ప్రయత్నం చేయుచూనే ఉంటాడు. జీవితంలో తుఫానులు ఎదురైనపుడు స్పష్టమైన దైవిక దర్శనాన్ని కలిగియుండుట చాలా ముఖ్యం. మనపట్ల మరియు సంఘం పట్ల స్పష్టమైన దర్శనాన్ని కలిగియున్నపుడు ప్రతిరోజు ఉదయాన్నే లేచినపుడు ఒక ఖచ్చితమైన గురితో మరియు ఉద్దేశ్యంతో లేస్తాము. స్పష్టమైన దేవుడు యిచ్చిన దర్శన లేనపుడు ప్రజలు వారి జీవితాల్లో తప్పుడు నిర్ణయాలు తీసుకొని క్రమశిక్షణ లేని జీవితాన్ని జీవిస్తారు. (సామెతలు 29:18). ఒకరోజు దారివెళ్లింది అంటే మళ్లీ అది తిరిగిరాదు.

2. మనం మన సంఘంపట్ల కలిగియున్న దర్శనాన్ని సంఘంలోని వారు చదవగలిగి మరియు దాని కొరకు పని చేయగలిగినంత స్పష్టంగా ఆదర్శనం ఉండాలి. మన సమాజాన్ని ఎలా సువార్తతో సందించాలో దానికి గల దేవుని విధివిధానం ఏంటో తెలుసుకొనుటకు నాయకులుగా దేవునితో సమయాన్ని గడపాలి. దర్శనాన్ని స్పష్టంగా వ్రాసియుంచినపుడు సంఘంలోని వారు ఆ సంఘం యొక్క దర్శనానికి ఆకర్షించబడి వారు కూడా పనిచేస్తారు. విజయవంతమైన నాయకులు మరియు సంఘాలు వారి దర్శనాన్ని వారి సంఘంలోని మిగతా వారితో స్పష్టంగా పంచుకోగలరు మరియు సంఘ జీవితంలో అనుభవం కలిగి యుండుటకు వారిని ప్రోత్సాహపరచగలరు. దేవుడు ఒక నాయకునిలో దర్శనాన్ని ఉంచినట్లయితే అతడు దాన్ని సులభంగా ఇతరులతో పంచుకోగలడు. దేవుని పని ఆయన పద్ధతిలో జరిగినపుడు అది చాలా ఫలభరితముగా ఉంటుంది. ఆ కారణం చేత దేవుని యొద్ద ఆయన దర్శనాన్ని మరియు నడిపింపును వెదకడం చాలా ముఖ్యం. “యెహోవా ఇల్లు కట్టని యెడల దాని కట్టించు వాని ప్రయానము వ్యర్థమే” (కీర్తన 127:1). దేవుడు ప్రవక్తయైన హబక్కూకుతో. “యెహోవా నాకీలాగు సెలవిచ్చెను చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు నీవు ఆ దర్శన విషయమును పలక మీద స్పష్టముగా వ్రాయుము. ఆ దర్శన విషయము నిర్ణయ కాలమున జరుగును, సమప్తమగుటకై ఆతురపడుచున్నది, అది తప్పక నెరవేరును, అది ఆలస్యముగా వచ్చినను దాని కొరకు కనిపెట్టుము, అది తప్పక జరుగును, జాగుచేయక వచ్చును” (హబక్కూకు 2:2-3).

3. సంఘముగా మన సమాజంలో నశించిపోతున్న వారిని రక్షణలోనికి నడిపించాలనే స్పష్టమైన దర్శనాన్ని మనం కలిగియుండాలి. (మార్కు 16:15). పరిపక్వత గల శిష్యులను తయారు చేయాలి అనే దర్శనం (మత్తయి 28:19-20), ఇతరులకు భోదించగల విధంగా నాయకులను లేపి తర్ఫీదునివ్వాలి. (2 తిమోతి 2:2) మిగతా క్రైస్తవులందరూ దేవుడు వారికిచ్చిన పరిచర్య వరాలను మరియు పిలుపును ఉపయోగించుకొనేటట్లుగా ప్రోత్సాహపరచాలి (ఎఫెసీ 4:11-16). దేవుడిచ్చిన ఐదు రకాల పరిచర్యలు - ఈ భూమ్మీద దేవుని రాజ్యం విస్తరించుటకు మరియు సంఘంలోని

ప్రతి విశ్వాసి క్షేమాభివృదిఅధ చెందుతూ ప్రభువుతో వారినడకలో ఫలభరితంగా ఉంటూ వారికి దేవుడిచ్చిన వరాలను కలిగి జీవించుట కొరకు ఇవ్వబడ్డాయి. ప్రతి విశ్వాసికి ఒక ప్రత్యేక పరిచర్య ఉంది. (ఎఫెసీ 2:10). సంఘ పరిచర్య గురించి చెప్పబడిన పై స్పష్టమైన దర్శనాలు మనం కలిగియున్నపుడు. ఎ) కాలానుగుణమైన సందేశాలు ప్రసంగించగలుగుతాం. బి) నాయకులను వృద్ధి చెందించుటకు చిన్న చిన్న కూడికలను ఏర్పాటు చేస్తాం మరియు కాపరి యొక్క అవసరత సంఘానికి నెరవేర్చగలుగుతాం. మన సమాజాన్ని సంపాదించుటకు పరిచర్య కార్యక్రమాలు చేపడతాం మరియు చిన్న పిల్లలు, యౌవనస్థులను వారి సంఘ అవసరాలు తీర్చబడతాయి. (సామెతలు 22:6).

4. దర్శనం నెరవేర్పులోనికి రావడానికి ప్రార్థనాపూర్వకంగా ప్రణాళికలు రూపొందించాలి (సామెతలు, 16:3) (సామెతలు 3:5-6). ప్రణాళికలు రూపొందించుట మరియు లక్ష్యాలను ఏర్పరచుకొనుట వలన దర్శనం దేవుని మయంలో నెరవేర్చబడుతుంది.

ప్రణాళికలను, లక్ష్యాలను ఏర్పరచుకొనుట ద్వారా ప్రతిరోజూ ఫలబరితంగా మన జీవితంలో ముందుకు సాగుతాం. ప్రణాళికలు, లక్ష్యాలు కల్గియుండుట వలన దేవుని వుద్దేశ్యాలు బయలుపరచబడి అవి నెరవేర్పులోనికి రావడం చూస్తాం. సామెతల గ్రంథంలో చూస్తే "శ్రద్ధగల వారి యోచనలు లాభకరములు తాలిమిలేక పనిచేయువానికి నష్టమే ప్రాప్తించును." (సామెతలు 21:5).

5. ప్రతి విషయంలోను మన జీవితంలోని ప్రతి సందర్భంలోనూ దేవుని చిత్తాన్ని స్పష్టంగా గ్రహించాల్సిన ఆవశ్యకత ఉంది. దేవున్ని చిత్తాన్ని మన జీవితంలో తెలుసుకొనుటకు అది మన జీవితంలో నెరవేర్చబడుటకు గాను ప్రభువుతో సన్నిహితమైన నడకను కొనసాగించాలి. రాజైన దావీదు - "ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును" (కీర్తన 37:23) వ్రాశాడు. అపోస్థలుడైన పౌలు. "దినములు చెడ్డవి గనుక మీరు సమయమును పోనీయక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తము ఏమిటో గ్రహించుకొనుడి." (ఎఫెసీ 5:15-17).

దేవుని చిత్తమును తెలుసుకొనుట ఈ క్రింది కారణములచేత చాలా ముఖ్యమైన విషయం :

ఎ) మన మార్గముల కంటే దేవుని మార్గములు ఎంతో ఎత్తైనవి.

బి) మన జీవితాల్లో దేవుని చిత్తాన్ని అనుసరించుట వలన ఫలభరితంగా ఉంటాము. (మన జీవితాల్లోనూ పరిచర్యలోను అనేలు కాలాలు ఉంటాయి).

సి) నిరుపయోజన పనులు చేసి మన సమయాన్ని వృద్ధా చేయకుండా, ఇతరులకు వారి బాధ్యతలు నియమించగలుగుతాము.

డి) ఎవరూ మూయలేని విధంగా దేవుడు ద్వారాలు తెరుస్తాడు, ఇబ్బంది లేకుండా పరిచర్య సాగుతుంది.

ఇ) మనం మన జీవితాన్ని దేవుని యొక్క చిత్తం చొప్పున జీవించినపుడు. దేవుని దయ, దేవుని పోషణ మనల్ని వెంబడిస్తుంది. చిత్తం దేవునిదైనపుడు బిల్లు ఆయనే చెల్లిస్తాడు.

ఎఫ్) క్రీస్తు శరీరంలో మనల్ని దేవుడు ఎక్కడ ఉంచాడో అక్కడ నిలిచి సార్వత్రిక సంఘానికి

మనం ఆశీర్వాదకరంగా ఉంటాము. (మనందరం ఒకరికి ఒకరం అవసరం మరియు దేవుని ఉద్దేశ్యాలు మనం ఇతరులతో కలిసి పనిచేసే సంబంధాలు కలిగి జీవించినపుడే నెరవేర్చబడతాయి).
జి) అంతిమంగా దేవుడు మనకు అప్పగించిన దానిలో ఎంత నమ్మకంగా ఆయన పిలుపును కలిగి పనిచేశామో దానికి తగినట్లుగానే బహుమానాన్ని పొందుతాం. (యెషయా 55:8-9) (యోహాను 15:16; యెషయా 1:19) (రోమా 12:4-8) (1 పేతురు 4:11) (మత్తయి 16:27) (1 కొరింథి 3:13-15).
6. మనతో దేవుడు మాట్లాడినపుడు దాన్ని వ్రాసియుంచుట యొక్క ఆవశ్యకత : దేవుని దర్శనం మరియు ఉద్దేశ్యాలు మన జీవితంలోనూ మరియు సంఘంలోనూ నెరవేరడం మనం చూడాలి అంటే నిత్యం ఆయన యొక్క ఆలోచనలు మరియు నడిపింపు కొరకై ఆయన్ను వెదకాలి. (యిర్మీయా 23:18) అప్పుడే దైవ దర్శనం నిజమవ్వడానికి కావలసిన జ్ఞానాన్ని (యాకోబు 1:5), విధి విధానాలను పొందగలం. దేవుడు మనతో మాట్లాడినపుడు దాన్ని వ్రాసియుంచుట చాలా ముఖ్యం అప్పుడే ఆయన ఏం మాట్లాడాడు అనేదాన్ని మరిచిపోము. మనం వ్రాసియుంచినపుడు మళ్లీ మళ్లీ దేవుడు మనతో చేసిన వాగ్దానమును జ్ఞాపకం చేసుకోగలం ముఖ్యంగా జీవితంలో సవాళ్లు ఎదురైనపుడు.
7. సంఘంలోని విశ్వాసులందరూ వారిపట్ల దేవుని ఉద్దేశాలను మరియు ప్రణాళికలను తెలుసుకొని నిత్యత్వాన్ని మనస్సులో ఉంచుకొని ఈలోకంలో జీవించునట్లుగా వారిని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఒక విశ్వాసి తనపట్ల దేవుని ఉద్దేశ్యమేంటో తెలుసుకొని ప్రభువుతో సన్నిహితమైన సంబంధాన్ని కలిగి జీవించగలిగినపుడే నిజమైన ఆనందమును అనుభవించగలడు. (యోహాను 10:10) (మత్తయి 25:14-23) సంఘాలుగా మనమే మన సమాజంలో గొప్ప ప్రభావాన్ని చూపించగలము. ప్రతి విశ్వాసి వారి వరాలను దేవునికై వినియోగించినపుడు క్రీస్తు శరీరం వృద్ధినొందుతుంది (ఎఫెసీ 4:16) విశ్వాసులు క్రీస్తు ప్రేమను కలిగి ఒకరితో ఒకరు కలిసి సమాజంలో సేవచేస్తున్నపుడు ఈ సమాజం మారడం మనం చూడగలం.
8. దేవుడు ఇచ్చిన దర్శనం ద్వారా మన జీవితంతో మరియు సంఘంలో ఈ ప్రపంచంలో గొప్ప మార్పులు తీసుకురావచ్చు.
మనపట్ల మరియు సంఘం పట్ల దేవుని యొక్క దర్శనాన్ని మరియు ప్రణాళికను మనం వెంబడించినపుడు దేవుడు మన ద్వారా సంఘం ద్వారా అసాధారణమైన కార్యాలు చేయడం జరుగుతుంది. దేవుడు యిచ్చే ప్రతి ఆలోచన మరియు ప్రణాళిక అనేకులను మార్చగల సామర్థ్యాన్ని కలిగియుంటుంది. దేవుడు మన ద్వారా సంఘం ద్వారా చేయదలచిన దానిని మనం హద్దులు గీసి ఆపకూడదు. అపోస్థలుడైన పౌలు "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తి గల దేవునికి "(ఎఫెసీ 3:20)లో వ్రాశాడు. యిర్మీయా ప్రవక్త చెరలో ఉన్నపుడు దేవుడు అతనితో" నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును.'' (యిర్మీయా 33:3) అని చెప్పాడు.
ఈ పాఠంలో ఇంకా మూడు అంశాలు దీనితో కలిపి ఈ వారం పాఠ్యాంశంలో జతపరచబడ్డాయి :

1) ప్రతి గొప్ప క్రైస్తవ నాయకునికి తన గురించి సంఘం గురించి స్పష్టమైన దర్శనాన్ని కల్గియున్నారు.
2) సంఘ నాయకులందరికి అవసరమైన ముఖ్యాంశాలు.
3) లక్ష్యాన్ని ఏర్పరచుకొనుట యొక్క ఆవశ్యకత.

నిరంతరం పరిశుద్ధాత్మతో నింపబడుట అనే విషయాన్ని చెప్పి ఈ వారం పాఠాన్ని నేను ముగించాలనుకుంటున్నాను. మనము ఇతరులకు పంచేవారము కనుక నిత్యము పరిశుద్ధాత్మతో మనమూ నింపబడేవారమైయుండాలి. అపోస్థలుడైన పౌలు వ్రాసినట్లుగా "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మపూర్ణులైయుండుడి." (ఎఫెసీ 5:18). యూదా పత్రికలో చూస్తే "ప్రియులారా మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైన దాని మీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయుచు." (యూదా 20)లో వ్రాయబడింది. శిష్యులు పెంతికోస్తునాడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందారు. (అ.కా. 2:1-4).

అయితే హింస తర్వాత (అ.కా. 4:14-21) కుంటివాడు స్వస్థత పొందుట తర్వాత (అ.కా. 3) వారందరూ ధైర్యం కోసం ప్రార్థించారు మరియు మళ్లీ పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. (అ.కా. 4:29-31).

అపోస్థలుడైన పౌలు ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తితో నింపబడవలెనని ప్రార్థించాడు. (ఎఫెసీ 3:14-21).

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : ఐదవ వారం.**
**ప్రభువుతో సన్నిహితమైన సంబంధం కలిగి నశించిపోతున్న వారి విషయంలో దేవుని హృదయాన్ని కలిగియుండుట యొక్క ఆవశ్యకత.**
**ఐదవ వారం యొక్క పరిచయం :-**

ఈ వారం మన పఠనలో దేవుడు రెండు విషయాలు నా హృదయంలో ఉంచాడు. 1) దేవునితో సన్నిహితమైన సంబంధం కల్గినడచుట 2) నశించిపోతున్న వారి పట్ల దేవుని హృదయాన్ని కలిగి నడుచుట. ఈ రెండు విషయాలు ఒకదానికొకటి కలసి పనిచేస్తాయి. ఎందుకంటే దేవునితో సన్నిహితమైన సంబంధాన్ని మనం కలిగియున్నపుడే నశియించిపోతున్న వారి విషయంలో దేవుని హృదయాన్ని కల్గియుండగలం. ప్రస్తుతం మనం జీవిస్తున్న సమయం అనేక మంది ప్రజలు సమూహాలుగా యేసువైపు తిరిగే నిర్ణయాన్ని తీసుకోవలసిన సమయం (యోవేలు 3:14). ఎలా మన పట్టణాలు, దేశాలు సమూహాలుగా యేసువైపుకు తిరిగేలా ఉజ్జీవాన్ని మన జీవితాల్లో సంఘంలో తీసుకురాగలం! సొలోమోనుతో దేవుడు 2 దినవృత్యాంతాల్లో మాట్లాడిన విషయంతో నేను ప్రారంభిస్తాను. "నాపేరు పెట్టబడిన నా జనులు తమను తాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును." (2 దినవృత్తాంతములు 7:14) అంత్య దినములలో అపాయకరమైన కాలములో ఉన్న మనము (2 తిమోతి 3:1-5) ప్రభువుతో అత్యంత సన్నిహితంగా నడవడం ఆయన సన్నిధిలో గడుపుతూ ఆనందించడం ఎంత ముఖ్యమైనది. ఆయన రాకడకంటే ముందుగా జరగబోయే విషయాలను గురించి యేసు చెప్పాడు. " అనేకులు అభ్యంతరపడి, యొకనినొకడు అప్పగించి యొకనినొకడు ద్వేషింతురు. అనేకులైన అబద్ధప్రవక్తలు

వచ్చి పలువురిని మోసపరచెదరు; అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును. అంతవరకు సహించువాడెవడో వాడే రక్షింపబడును.'' (మత్తయి 24:10-13) మరియు ఓర్పుతో ఎదురుచూచిన విధవరాలి ఉపమానం గురించి చెప్తూ మరియు ప్రభువు యిట్లనెను అన్యాయస్థుడైన ఆ న్యాయాధిపతి చెప్పిన మాట వినుడి. దేవుడు తాను ఏర్పరచుకొనిన వారు దివారాత్రులు తన్ను గూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా? ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును; వారి విషయమే గదా ఆయన దీర్ఘశాంతము చూపుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అయినను మనుష్యకుమారుడు వచ్చునపుడు ఆయన భూమిమీద విశ్వాసమును కనుగొనునా? (లూకా 18:6-8). ప్రభువుతో సాన్నిహిత్యము ఆయన వాక్యంపట్ల దాహము అనేది మన హృదయాల్లో ఉజ్జీవాన్ని తీసుకువస్తాయి. (కీర్తనలు 119:36-40). రాజైన దావీదు తను చేసిన పశ్చాత్తాప ప్రార్థనలో "దేవా, నాయందు శుద్ధ హృదయమును కలుగజేయుము నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము. నీ సన్నిధిలో నుండి నన్ను త్రోసివేయకుము నీ పరిశుద్ధాత్మను నా యొద్ద నుండి తీసివేయకుము. నీ రక్షణానందమును నాకు మరల పుట్టించుము సమ్మతి గల మనస్సు కలుగజేసి నన్ను దృఢపరచుము.'' (కీర్తనలు 51:10-12).

మనకుండే సంఘ పరిచర్య, కార్యక్రమాలు, పనులు వీటన్నిటి వలన దేవునితో సన్నిహిత సమయాన్ని గడపాలనే ఆశ మనలోనుండి తొలగిపోకుండా చూసుకోవాలి. ఎవరిగురించైనా మనం తెలుసుకోవాలంటే వారితో మనం సమయం గడపాలి. అపోస్థలుడైన పౌలు. "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా జీవించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెయునని ప్రార్థించుచున్నాను.'' (ఎఫెసీ 3:17-19).

ఎఫెసు సంఘాన్ని యేసు గద్దించాడు, వారు ఎన్నో మంచి పనులు చేసే వారైనప్పటికి వారిలో దుష్టులైన వారిని సహింపలేక పోయారు. కారణం వారు వారి మొదటి ప్రేమను విడిచిపెట్టారు. (ప్రకటన 2:1-4). యేసు "నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసుకొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియను చేయుము అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితే సరి; లేని యెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోట నుండి తీసివేతును.'' (ప్రకటన 2:5). ఒక సంఘం చీకటిలో వెలుగుగా పనిచేయకుండానే కొనసాగగలదు. కాబట్టి సంఘంగా ఈ లోకానికి ఉప్పుగా మరియు వెలుగుగా ఉండుటకు ఎంతగా మనం మన కార్యక్రమాల్లో దేవుని సన్నిధిని వెదకే వారమైయుండాలి! (మత్తయి 5:13-16). ప్రభును ఆరాధనలో వాంఛతో ఆరాధించే విశ్వాసులు ఉండే సంఘం ఈ సమాజంలో క్రీస్తు కొరకు చాలా గొప్ప ప్రభావాన్ని చూపవచ్చు. కాబట్టి నాయకులముగా మనమే ప్రభువుతో సన్నిహితమైన సంబంధం కొరకు ఆయన సన్నిధిని వాంఛతో వెదకే వారంగా ఉంటూ సంఘానికి మాదిరిగా ఉండాలి. అపోస్థలుడైన పౌలు వలె మనం దేవున్ని ప్రేమించే వారమైయుండాలి. దేవున్ని వాడుకొనేవారంగా కాదు. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో

పౌలు వ్రాస్తూ "అయినను ఏవేవి నాకు లాభకరమైనవై యుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని. నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను.'' (ఫిలిప్పీ 3:7-8)లో వ్రాస్తున్నాడు. ఇప్పుడు ఈ అంశానికి సంబంధించి దేవునితో ఎల్లప్పుడు సన్నిహితమైన సంబంధంలో ఉండడాన్ని గూర్చి మరియు నశించిపోతున్న వారి విషయమై దేవుని హృదయాన్ని కల్గి సువార్తీకరణ చేయుటను గురించిన క్లుప్తమైన కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాను.

1. ప్రభువుతో సన్నిహిత సంబంధం కలిగియుండుట ద్వారా ఈ లోక ఆత్మచేత బాధించబడము. ప్రభువైపు నుండి దృష్టి మళ్లించినపుడు ఈ లోక విషయాలు పెరిగి దేవుని వెలుగు క్షీణించి ఆయన మహిమను మరియు కృపను కోల్పోతాం. (కీర్తనలు 37:4) (కొలస్సీ 3:1-4) (మత్తయి 6:19-21) (యాకోబు 4:1-10) (1 యోహాను 2:15-17).

2. ప్రభువుతో గడపడానికి సమయాన్ని కేటాయించాల్సిన ఆవశ్యకత : (కీర్తనలు 63:1-5) (కీర్తన 37:7) (యూదా 21) (కీర్తన 27:8)

3. దేవున్ని మాత్రమే కలుసుకొన గలిగే స్థలాన్ని కలిగియుండుట : (మత్తయి 6:6), దేవునితో ఒంటరిగా సమయాన్ని గడిపినపుడే ప్రత్యక్షలు పొందుతాం. (యిర్మియా 23:18-22) దేవుని యెదుట మౌనంగా మనం సమయాన్ని గడపకుండా అపవాది నిరంతరం ఆటంకాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాడు. (కీర్తనలు 46:10).

4. మన జీవితంలో చేసే ప్రతి పనిలో దేవున్ని మనం ఆహ్వానించాల్సిన ఆవశ్యకత. (సామెతలు 3:5-6) (కీర్తనలు 37:3-5). మన మార్గములకంటే దేవుని మార్గములు ఉన్నతమైనవి. (యెషయా 55:8-9) (యిర్మియా 33:3) (ఎఫెసీ 3:20) మన పట్ల మన సంఘం పట్ల దేవుని ఉద్దేశ్యాలు కాలానుగుణంగా క్రమక్రమంగా బయలుపరచబడతాయి. (కీర్తనలు 37:33). దేవునికి దగ్గరగా హత్తుకొనియుండుట వలన దేవుడు మనపట్ల కలిగియున్న ఇరుకైన ఉద్దేశ్యాల్లో నిలిచియుండగలం. "మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్‌క్రియలు చేయుటకై...'' (ఎఫెసీ 2:10). దేవుని యొక్క చిత్తానికి మనం మన సంఘాలు కేంద్రంలో నిలిచియుండగలం. అపోస్థలుడైన పౌలు. "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసుకొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి.'' (ఎఫెసీ 5:15-17)లో వ్రాశాడు. దేవుని చిత్తాన్ని మన జీవితంలోను పరిచర్యలోను కేంద్రంగా ఉంచి జీవించుట వలన మనం అధికంగా ఫలించగలం. (యోహాను 15:16) మనకు మన సంఘాలకు దేవుని విధివిధాలు కావాలి. ఆమెన్.

5. యేసు మనకు పరిచర్య చేయుటయే మన ప్రధాన ప్రాముఖ్యత : (లూకా 10:38-42). దేవుని వాక్యంతోను మరియు దేవుని సన్నిధిలోను సమయాన్ని గడుపుతూ ఆయన ఆత్మచేత నిత్యమూ నడిపించబడినపుడు (యోహాను 16:13) దేవునితో కలిసి నడుచుటలో గురి కలిసి బలంగా ఉండగలము. యెషయా గ్రంథంలో చూస్తే "సొమ్మసిల్లిన వారికి బలమిచ్చువాడు ఆయనే శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయన బాలురు సొమ్మసిల్లుదురు అలయుదురు యౌవనస్థులు తప్పక తొట్రిల్లుదురు. యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు

వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తెదరు సొమ్మసిల్లక నడిచిపోవుదురు." (యెషయా 40:29-31)

6. దేవుని సన్నిధిలో సమయాన్ని గడుపుట ద్వారా పరిశుద్ధాత్మ నడిపింపును గ్రహించుటలోను మరియు దేవుని స్వరాన్ని వినుటలోనూ ఏకాగ్రతను పొందగలము. అప్పుడే మన జీవితంలో దేవుని ఆశీర్వాదాలు అనుభవింపగలము. (ద్వితియోపదేశఖాండం 28:2-8) పరిశుద్ధాత్మ నడిపింపును గ్రహించే సున్నితత్వం ఉన్నపుడు దేవుని చిత్తానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోగలుగుతాము అనవసరమైన బాధలను తప్పించుకోగలము (యెహాను 14:26). అపోస్థలుల కార్యములు 27వ అధ్యాయంలో పౌలు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడి ఓడను అలాగే ముందుకు నడిపిస్తే కలుగబోయే ప్రమాదాన్ని గూర్చి హెచ్చరించినా వారు పరిశుద్ధాత్మ హెచ్చరికను పెడచెవిని పెట్టుట వలన కలిగిన సంఘమున మనకు కనబడుతుంది (అ.కా. 27:10). ఇది వారు ప్రయాణం కొనసాగించాలి అనుకున్న కొద్ది సమయానికి జరిగింది (అ.కా. 27:41). ఇక్కడ మనం చూడగలం అనేకులు చెప్పినంత మాత్రాన అది ఒకోసారి తప్పు అవ్వచ్చు (అ.కా. 27:12). ఒకోసారి పరిస్థితులు మనం వెళ్తున్న మార్గం సరియైనదే అన్నట్లుగా కూడా అనిపించవచ్చు (అ.కా. 27:13). అయితే ఎప్పుడైతే పరిశుద్ధాత్మ హెచ్చరింపులను అధిగమించి ముందుకు వెళ్లినపుడు అక్కడ హింస ఎదురౌతుంది.

7. దేవుని మీద ఆధారపడుట అనేది ఒక సేవకుడు ప్రేమించే విషయం కావాలి. మనం నిజమైన ఆత్మీయ పోరాటంలో ఉన్నాం. (యెహాను 10:10) (2 తిమోతి 3:12) (1 పేతురు 5:8-9) (యెహాను 16:33) ఒక్కోసారి కొత్త ప్రయాణంలోకి వెళ్తున్నా లేక హింసను ఎదుర్కొంటున్నా, విశ్వాస పరీక్షల గుండా వెళ్లాల్సి వచ్చినా ఒంటరిగానే నిలబడాల్సి ఉంటుంది. అపవాది మందను చెదరగొట్టడం కొరకు నిత్యం కాపరిని బాధించుటకు ప్రయత్నిస్తుంటాడు. అయితే నాయకునిగా మనం "ప్రభువు మహాశక్తిని బట్టి ఆయనలో బలంగా ఉండాలి." (ఎఫెసీ 6:10). దావీదు సిక్లగులో ఉన్నపుడు అమాలేకీయులు దాడిచేసి తమ కుటుంబ సభ్యులనందరిని బంధించి కొనిపోయినపుడు ప్రజలందరూ దావీదును రాళ్లతో కొట్టవలెనని మాట్లాడారు. అప్పుడు దావీదు ప్రభువునందు తనను తాను బలపరచుకున్నాడు (1 సమూయేలు 30:6). ఈ శ్రమ నుండి బయటికి వచ్చిన కొద్ది కాలానికే దావీదు యూదా రాజ్యానికి రాజుగా నియమించబడ్డాడు (2 సమూయేలు 2:4). ఆ తర్వాత ఇశ్రాయేలు రాజ్యమంతటికి రాజుగా నియమించబడ్డాడు (2 సమూయేలు 5:1-3).

8. ప్రభువుతో మన సాన్నిహిత్యాన్ని పాడు చేసే గర్వం, తప్పుడు విమర్శనాత్మక స్వభావం, క్షమించలేని తత్వం లాంటి వాటిని మన దగ్గరకు రానియ్యకూడదు. తప్పుడు స్వభావాలను, కీడులను వెంటనే పరిష్కరించుకునేంత వేగంగా మనం ఉండాలి. (1 యెహాను 1:9) (మార్కు 11:25) (యాకోబు 4:6).

9. ప్రభువుతో సన్నిహితంగా ఉండుట వలన :

ఎ) ఇతరులకు సేవ చేసేటపుడు దేవుని ప్రేమ మనలోనుండి ప్రవహిస్తుంది. (రోమా 5:5) (2 తిమోతి 1:7) (1 యెహాను 4:18).

బి) మన ఆనందం నిలిచియుంటుంది. (కీర్తనలు 16:11) యెహోవానందు ఆనందించుట వలన నూతన బలము కల్గును. (నెహెమ్యా 8:10).

సి) మన హృదయంలోనూ జీవితంలోనూ దైవిక సమాధానం ఉంటుంది (యెషయా 26:3-4) (ఫిలిప్పీ 4:6-7)
డి) పరిశుద్ధాత్మతో పరిచర్య చేయుట చేత అతిశయించుటను విడిచిపెడతాం (1 కొరింథి 2:3-5) (1 పేతురు 4:11)
ఇ) మనం ప్రకటించు వారికి తగిన విధంగా ప్రసంగించగలము (సామెతలు 15:23).
ఎఫ్) ఉజ్జీవం కొరకు విశ్వసించగలము (లూకా 1:37).
జి) ఇతరులకు సువార్త ప్రకటించే విషయంలో ధైర్యంగా ఉంటాం (అ.కా. 4:13).
హెచ్) మంచి హృదయం కల్గియుంటాము (సామెతలు 4:23).
10. దేవునితో సాన్నిహిత్యానికి ఆరాధన అనేది ఒక ముఖ్యమైన విషయం : ఈ ఘడియలోనే దేవుడు ఆత్మతోనూ సత్యములోనూ దేవున్ని ఆరాధించాలి అనే వాంఛ గల ఆరాధికులను లేపుచున్నాడు. (యోహాను 4:23-24). హృదయాన్ని తాకే ఆరాధన మన దేశంలోను, పట్టణాల్లోనూ, సంఘాల్లోను గొప్ప ఉజ్జీవాన్ని తీసుకువస్తుంది. (కీర్తనలు 22:3). గడచిన 12 నెలల నుండి దేవున్ని నూతన వాంఛతో ఆరాధించాలనే కోరికను నాలో పెట్టాడు. ఆరాధన దేవుని కనికరము కలిగిన హృదయానికి మన హృదయాన్ని కలుపుతుంది. దేవుడు సంచరించగలిగే విధంగా ఒక వాతావరణం సృష్టించబడుతుంది. ప్రజలు వారి హృదయాన్ని తెరచి సువార్తను అంగీకరించుటకు ఆరాధన సహకరిస్తుంది. ఆరాధన ద్వారా నశించిపోతున్న వారి రక్షణకై దేవుడు కలిగియున్న హృదయానికి ఇవ్వాలనిపిస్తుంది.
నశియించిపోతున్న వారి పట్ల దేవుని హృదయం (యోహాను 3:16). సువార్తీకరణ యొక్క ప్రాముఖ్యత ఆత్మల యొక్క విలువ (లూకా 15:1-7). సువార్తీకరణ అనునది భోదించుటలో కాను పట్టుకొనుట. నశించుచున్న వారి పట్ల దేవుని హృదయమేమిటో సంఘ నాయకులు గ్రహించాలి. (మత్తయి 9:35-38). ఐదు రకాల పరిచర్యలను దేవుని సేవ కొరకు పరిశుద్ధులను తయారు చేయుట (ఎఫెసీ 4:11-12). ప్రతి విశ్వాసి ఆత్మలను రక్షించేవాడుగా తయారవుటకు ప్రోత్సాహపరిచి తర్ఫీదునిచ్చుట : కోతకాలము ఇప్పుడే వచ్చియున్నది (యోహాను 4:35).

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : ఆరు, ఏడవ వారాలు. సువార్తీకరణ యొక్క అవసరత మరియు సువార్తీకరణ కొరకు దేవుని హృదయం**
**ఆరు, ఏడు వారాల కొరకైన పరిచయం :-**

రాబోయే రెండు వారాల్లో ముఖ్యమైన అంశమైన సువార్తీకరణ మరియు ఇప్పుడు నశించిపోతున్న వారిని సంధించుటను గూర్చి మనం చూడబోతున్నాం. ఈ ఆరో అంశాన్ని రెండు వారాలకు సరిపడే విధంగా రూపొందించాం. యేసు ప్రభువారు నశించిపోతున్న వారికి సువార్త సందేశాన్ని తెలియజేయుట యొక్క అవసరాన్ని గురించి మాట్లాడారు. “ఇంక నాలుగు నెలలైన తరువాత కోతకాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి, అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నావని మీతో చెప్పుచున్నాను.'' (యోహాను 4:35). “మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి.'' (మార్కు 16:15). “వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి,

వెనువెంట జరుగువచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్." (మార్కు 16:20).

ఈస్టర్ ఉపవాస విధానంలో, మన సమాజంలో అనేక మంది రక్షణపొందని వ్యక్తులతో ఈస్టర్ వెనుకాల ఉన్నటువంటి సందేశాన్ని పంచుకోవడానికి ఒక గొప్ప అవకాశం మనకుంది. (సువార్త యొక్క మహిమాయుక్త సందేశం). అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను, దానిని మీరు అంగీకరించితిరి, దానియందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొనియున్న యెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారైయుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను." (1 కొరింథి 15:1-4) అని వ్రాశాడు.

ఈ లేఖన భాగంలో మనం ఇతరులలో సువార్త ప్రకటిస్తున్నపుడు పంచుకోవలసిన నాలుగు విషయాలు ఉన్నాయి.

1) మన పాపములకై మరణ శిక్షను అనుభవించుటకు తండ్రియైన దేవుడు యేసును అప్పగించాడు.

2) యేసు సమాధి చేయబడ్డాడు.

3) మూడవ దినాన దేవుడు ఆయనను మృతుల్లో నుండి లేపెను.

4) ఈ సత్యాలను విశ్వసించుట ద్వారా నీతిని దేవుని యొద్ద నుండి పొందుతాము.

ఈ విధంగా మనం సువార్తను ప్రకటించినపుడు, (యేసుక్రీస్తు యొక్క మరణం, సమాధి చేయబడుట మరియు పునరుత్థానము), పరిశుద్ధాత్మ దేవుడు ప్రజల హృదయాలను కదిలించి వారికి యేసుక్రీస్తు యొక్క అవసరతను గూర్చి ఒప్పింపజేస్తాడు. (దేవుని కృప రక్షిస్తుంది). ఫలితంగా వారు క్రీస్తును సొంత రక్షకునిగాను ప్రభువుగాను అంగీకరిస్తారు (రోమా 1:16). ఈ క్రింద సువార్తను ప్రకటించాల్సిన విధానం ఇవ్వబడింది.

"మన పాపములకు శిక్షగా యేసుక్రీస్తు వారు రక్తాన్ని చిందించి సిలువలో క్రయాన్ని చెల్లించి మరణించాడు. అయితే మరణం ఆయన్ను బంధించి యుంచలేదు. మూడు రోజుల తర్వాత సమాధిలో నుండి విజయవంతంగా లేచి ఇప్పుడు పరలోకంలో ఉన్నాడు. మనం నిత్యమూ జీవించునట్లుగా ఆయన మరణించాడు. ఆయన సజీవుడైయున్నాడు కనుక మన భవిష్యత్ గురించి నిరీక్షణ కలిగియున్నాము. ఆయన సమాధిని జయించాడు కనుక మనము మరి నిశ్చయముగా స్వతంత్రులమయ్యాము. మన జీవితాన్ని సంపూర్ణ ఉద్దేశ్యముతో జీవించవచ్చు. అర్థవంతంగా జీవించవచ్చు. నిత్యజీవాన్ని పొందవచ్చు. దేవుడు నీపట్ల గొప్ప ప్రేమను కలిగియున్నాడు. నీవు దేవునికి చాలా ముఖ్యం. ఈ రోజు యేసు నీ హృదయ ద్వారము ఎదుట నిలిచి తలుపు తడుతూ ఉన్నాడు. ఈ రోజు నీ హృదయ ద్వారాన్ని తెరచి ఆయన్ను ఆహ్వానించి ఆయన యిచ్చే నిత్యజీవమనే ఉచిత బహుమానాన్ని పొందవచ్చు" (ప్రార్థన). ఈ సమయానికి అనేకమంది నశియించిపోతున్న ఆత్మలను దేవుని రాజ్యములోనికి ఒక పంటలా తీసుకురావాల్సిన అవసరత ఉంది. అందుకోసం విశ్వాసులందరిని ఆత్మలను రక్షించుట కోసం సువార్త ప్రకటించే వారుగా

శిక్షణనిచ్చుటకు ఎంతో అవసరత ఉన్నది. సువార్త పత్రికలు అనేవి అవిశ్వాసులలో సువార్తను పంచుకొనుటకు విశ్వాసులకు ఒక మంచి సాధనాలుగా ఉపయోగపడతాయి.

సామెతల గ్రంథం చదివితే “నీతిమంతులు ఇచ్చు ఫలము జీవవృక్షము. జ్ఞానము గలవారు ఇతరులను రక్షించుదురు'' (సామెతలు 11:30).

ఐదు పరిచర్య వరాలు పరిశుద్ధులను పరిచర్య పని కొరకు శిక్షణనిచ్చుటకు, క్రీస్తు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయుటకు ఇవ్వబడ్డాయి. (ఎఫెసీ 4:11-12)

మనం ఈస్టర్‌కు చాలా దగ్గరలో ఉన్నాము కనుక ఈ సమయంలో అనేక మంది క్రైస్తవులను ఇతరులకు సువార్త ప్రకటించే వారుగా తయారు చేయడం, వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడానికి ఇదొక మంచి సమయం. ఈ పాఠ్యాంశ కోర్సును మీరు చిన్న చిన్న గుంపులుగా కూడుకొని బైబిల్ క్లాస్‌లుగా ఏర్పడి చదవడానికి ఉపయోగపడే విధంగా రూపొందించబడింది.

ఈ ఆరవ పాఠ్యాంశం చదువుచున్నపుడు దీనికి సంబంధించిన ఇతర లేఖన భాగాలను కూడా జతపరచడం జరిగింది. ఆయా పాఠాలను గురించి చర్చించుటకు అవసరమైన కొన్ని ముఖ్యాంశాలు కూడా జతచేయుట జరిగింది.

నశించిపోతున్న ఆత్మల యొక్క పంటను తీసుకురావల్సిన సమయమిదే : ప్రభువు యొక్క రాకడ సిద్ధంగా ఉంది. దేవుడు మనకిచ్చే ప్రతి సమయాన్ని నశించిపోతున్న వారికి సువార్త సందేశాన్ని పంచుకోవడానికి అధికంగా ఉపయోగించాలి. ఈ పాఠ్యాంశాన్ని “విశ్వాసమునకు రెండు పునాదులు'' (నిర్జీవ క్రియలను విడిచిపెట్టుట దేవుని యందు విశ్వాసముంచుట హెబ్రీ 6:1) అనే అంశంలో నుండి తీసుకొనబడింది. యేసు కూడా మారు మనస్సు మరియు విశ్వాసం గురించి ప్రకటించాడు. నిజమైన మారు మనస్సు లేకుండా నిజమైన విశ్వాసం లేదు. యేసు లూకా 13:1-5లో స్పష్టంగా తెలియజేసాడు. లూకా 13:5 చదివినట్లయితే అక్కడ యేసు “మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు.'' మార్కు సువార్తలో మనం చదివితే “యోహాను చెరసాలలో వేయబడిన తరువాత యేసు గలిలయకు వచ్చి దేవుని రాజ్య సువార్త ప్రకటించుచు సమయమెచ్చియున్నది దేవుని రాజ్యము సమీపించియున్నది మారు మనస్సు పొంది సువార్తను నమ్ముడి. నిజమైన మారుమనస్సులో రెండు తప్పనిసరి విషయాలున్నాయి. మొదటిది మన పాపాలను గుర్తించడం (ఒప్పుకోవడం) మరియు రెండవది మన పాపాల వైపు నుండి తిరిగి దేవుని కొరకు జీవించడం. (అంటే నిర్జీవ క్రియలను విడుచుటయే పాపము నుండి తిరుగుట దేవుని వైపుకు తిరుగుట అనగా ఆయన్ను సేవించడం మరియు ఆయన ఆజ్ఞలకు విధేయత చూపించడం). ఇప్పుడు మన ఆరవ పాఠ్యాంశమైన “సువార్తీకరణ యొక్క ఆవశ్యకత మరియు సువార్తీకరణ పట్ల దేవుని హృదయం''లోనికి వెళ్దాం.

చర్చించవలసిన అంశములు (మరియు పాఠములు) సువార్తీకరణ యొక్క అవసరత మరియు సువార్తీకరణ పట్ల దేవుని హృదయం :

1) స్వచ్ఛమైన సువార్తను ప్రకటించే విషయంలో వెనక్కి తగ్గవద్దు (1 కొరింథి 15:1-4) (రోమా 1:16-17).

- మనం ప్రకటించుటకు ఒకే ఒక్క సువార్త ఉన్నది. (గలతి 1:6-9).
- మారు మనస్సు ద్వారా యేసుక్రీస్తు నందు విశ్వాసం ద్వారా మాత్రమే ఒక వ్యక్తి రక్షణ పొందగలడు. (అపో.కా.20:21) (అపో.కా. 3:19).

- యేసుక్రీస్తు మాత్రమే పాపాలను తొలగించి మనలను రక్షించగలడు. (యోహాను 1:29) (యెషయా 43:25) (అపో.కా.4:12) (యోహాను 10:9) (యోహాను 3:16)
- మనం యేసు యొద్దకు మారు మనస్సుతోను విశ్వాసంతోను వచ్చినపుడు యేసు రక్తం చేత మన పాపాలు అన్ని కడగబడతాయి. (1 కొరింథి 6:11) (ఎఫెసి 1:7) (యెషయా 1:18) మరియు నిత్యజీవము అనే బహుమానాన్ని పొందుతాం (యోహాను 3:15).
- ఒక వ్యక్తి యేసు క్రీస్తుతో వ్యక్తిగతమైన సంబంధంలోనికి వచ్చినపుడే అతని పాపాలు క్షమించబడి పరలోకానికి వెళ్తాడు. దేవునితో సమాధాన పడడానికి ఒకే ఒక మార్గం యేసుక్రీస్తు. (1 తిమోతి 2:5-6) (యోహాను 14:6)
- ఒక వ్యక్తి తిరిగి జన్మించవలెనని యేసు స్పష్టంగా తెలియజేసాడు. (ఆతీయ జననం) దేవుని రాజ్యంలో ప్రవేశింపవలెనంటే (యోహాను 3:3-7) నిత్యజీవం అనే బహుమానాన్ని పొందాలి. (ఎఫెసి 2:8-9).
- ప్రజలందరు సువార్త సందేశమునకు వ్యక్తిగతంగా స్పందించినపుడే రక్షణ పొందుతారు. (యోహాను 1:12)
- యేసు క్రీస్తుతో వ్యక్తిగతమైన సంబంధంలోనికి వచ్చినపుడు మనం నీతిమంతులుగా తీర్చబడి దేవుని దృష్టిలో నీతిమంతులుగా ప్రకటించబడతాం. (రోమా 3:24) (రోమా 3:28). మనం "పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను'' దేవుని యెదుట ఉన్నాం (కొలస్సి 1:22).
- మన విశ్వాసంను గురించి సాక్ష్యమిచ్చునపుడు సత్య సువార్త నుండి వైదొలగకూడదు.
- అందరూ రక్షణ పొందవలెననునది దేవుని కోరిక. (2 పేతురు 3:9).
- కుమారుడు ఎవరిని విడిపించునో అతడు నిజముగా విడుదల పొందియున్నాడు. (యోహాను 8:36). సువార్తలో ప్రజలను విడిపించే శక్తి ఉన్నది. పాడైపోయిన జీవితాలను దేవుడు తిరిగి లేపగలిగినవాడు (కీర్తనలు 103:2-5).

2. స్వచ్ఛమైన సువార్త సందేశాన్ని మనం స్పష్టంగా అర్థం చేసుకోవాలి. అప్పుడే ఆ సందేశాన్ని ఆయా విదార్హత స్థాయిల్లో ఉన్న వారికి కూడా స్పష్టంగా అర్థమయ్యేటట్లుగా సంభాషించగలం. సేవకులుగా నాయకులుగా క్రైస్తవులైన వారికి సువార్త సందేశమును స్పష్టముగా గ్రహించి వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనేటప్పుడు సులభశైలిలో పంచుకోవడానికి వారికి నేర్పించాలి. సమయమందును అసమయమందును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉండాలి. అంటే మన విశ్వాసమును ఇతరులతో పంచుకోవడానికి ఆయత్తముగా ఉండాలి (1 పేతురు 3:15) (2 తిమోతి 4:1-5)

3. సేవకులము, నాయకులము అయినటువంటి మనము క్రైస్తవులు అందరూ వారి విశ్వాసాన్ని గురించి సాక్ష్యమిచ్చునట్లుగా వారిని ప్రోత్సాహపరిచి, తర్ఫీదునిచ్చి పంపించాలి. (ఎఫెసీ 4:11-12). కొంతమందికి సువార్తీకరణ అనేది కొంచెం బీతిని కలిగిస్తుంది. అలాంటి వారికి అనేక విధాలుగా సువార్తీకరణ గురించి వారి మనస్థితిని మార్చుకోవడానికి సహకరించాలి. "కొత్త స్నేహితులతో శుభవార్తను (సువార్త) చెప్పడమే'' అని ప్రోత్సాహపరచాలి.

4. ఇతరులకు సాక్షమిచ్చుటకు ఇంకా శక్తివంతంగా ఉండుటకు అవసరమైన కొన్ని సూత్రాలను మనం నేర్చుకోవాల్సిన ఆవశ్యకత. మన విశ్వాసాన్ని ఇతరులతో సులభంగాను మరియు

శక్తివంతంగాను పంచుకోవడానికి అనేకమైన పద్ధతులున్నాయి. క్రైస్తవులంగా మన విశ్వాసాన్ని ఇతరులతో పంచుకుని, క్రీస్తులోనికి నడుపుటకు మనం ఎంత సిద్ధంగా ఉంటామో అంతగా నరకాన్ని ఖాళీ చేయించి పరలోకాన్ని ప్రజలచేత నింపవచ్చు. ప్రతి వ్యక్తి దేవునికి అమూల్యమైన వాడు కనుక మన విశ్వాసాన్ని మంచితనంగా పంచుకోవడం మీద దృష్టి నుంచి అది మన జీవితంలో ఒక ముఖ్యమైన విషయం అవ్వాలి. (సామెతలు 11:30) (2 తిమోతి 2:15). "Some keys to being effective in witnessing to and Preaching to others" అనే అటాచ్‌మెంట్‌లో క్రైస్తవులు శక్తివంతంగాను మరియు ధైర్యంగాను ఇతరులతో సాక్ష్యమిచ్చునట్లు ఉపయోగపడే అంశాలు పొందుపరచబడ్డాయి.

ఎ) ప్రార్థన యొక్క అత్యధిక ప్రాధాన్యత.

బి) ప్రజలను సమీపించినపుడు కొన్ని గమనించవలసిన విషయాలు.

సి) భయాన్ని జయించుటకు సూత్రాలు.

డి) అందరూ రక్షణ పొందాలనే దేవుని కోరిక.

ఇ) మన విశ్వాసాన్ని శక్తివంతంగా పంచుకొనుటకు మరికొన్ని గమనించాల్సిన విషయాలు.

ఈ పాఠ్యాంశంతో పాటు తప్పనిసరిగా చదవాల్సిన విషయాలు అందులో ఉన్నాయి. అందుకనే ఉపోద్ఘాతంగా పైవి వ్రాయబడ్డాయి.

ఇతరులను క్రీస్తులోనికి నడిపించుటకు అవసరమయ్యే మరికొన్ని క్లుప్తమైన చర్చాంశాలు :

5. మనంచేసే ప్రతీది ప్రేమ చేత నడిపింపబడాలి. (1 కొరింథి 13:1-3), మనం ఎవరితోనైతే మన విశ్వాసాన్ని పంచుకుంటున్నామో వారి పట్ల వారి జీవితంపట్ల యదార్థమైన ప్రేమ ఉండాలి.

6. మనంచేసే ప్రతీది పరిశుద్ధాత్మ చేత నడిపించబడి చేయాలి. (యోహాను 16:13) దేవుడు మనకు దైవిక ఏర్పాటులో ఉన్నవారితో, సువార్త సందేశాన్ని అంగీకరించే మనస్సుగలవారితో కలుపుతూ ఉంటాడు.

7. మనం ఎలా మన జీవితాన్ని జీవిస్తున్నామన్నది ముఖ్యం (మత్తయి 5:13-16). మనం జీవిస్తున్న జీవితం మన సాక్ష్యాన్ని అనర్హతకు గురిచేయకూడదు. మనం పరిపూర్ణులము కాకపోవచ్చు అయినప్పటికి మనల్ని మార్చడానికి ప్రభువుకు మనం అవకాశానిస్తే మనం ప్రకాశవంతంగా మారగలం. అనేకమందికి మనమే వారు చదివే పరిశుద్ధ గ్రంథం అవ్వొచ్చు. మన చుట్టూ ఉన్నవారిలో క్రైస్తవులముగా పరిశుద్ధాత్మ శక్తితో గొప్ప వ్యత్యాసాన్ని మనం తీసుకురావచ్చు. మన జీవితం మనం ప్రకటిస్తున్న దానిలో సరితూగినట్లయితే అప్పుడు మన సాక్ష్యం చాలా శక్తివంతంగా ఉంటుంది.

8. ప్రజలను రక్షించే పద్ధతుల కోసం మన సంఘం దేవున్ని వెదకాల్సిన ఆవశ్యకత : ఆయన మార్గములు మన మార్గములకంటే ఎంతో ఎత్తైనవి (యెషయా 55:8-9). ఆయన మార్గాలకు విధేయత చూపడమే విజయవంతంగా ప్రజలను రక్షణలోని నడపడానికి మార్గం.

9. ప్రణాళిక ద్వారా పనులు జరుగుతాయి. సంఘంగా మన సమాజంలోనికి నిత్యము వెళ్లడానికి ఉద్దేశ్యపూర్వకమైన ప్రణాళికలు రూపొందించాలి (సామెతలు 21:5). విశ్వాసులను ఆత్మలను రక్షించే వారుగా తయారు చేయుటకు తర్ఫీదు తరగతులను నిర్వహించుటకు సమయాన్ని కేటాయించాలి. మేము నెలకోసారి మా బ్లాక్‌టౌన్‌లో సువార్తీకరణ తరగతులను నిర్వహించి క్రైస్తవులైన వారు వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడానికి వారి తయారు చేస్తున్నాము.

10. అంకితభావం మరియు ఏకరీతిగా ఉండాల్సిన ఆవశ్యకత : సువార్త సందేశంతో నిత్యమూ మన సమాజంలోనికి వెళ్తున్నపుడు, మెల్ల మెల్లగా ఆత్మలపంటను చూస్తాం (గలతీ 6:9). ఆలయక సువార్త పని చేయుట ద్వారా మన సమాజంలో సంఘం ద్వారా వ్యత్యాసాన్ని తీసుకురాగలం. ప్రతి గురువారం రాత్రి మరియు శనివారం మధ్యాహ్నం మా సంఘం వీధుల్లోనికి వస్తుంది. ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొనేవారు క్రమక్రమంగా విశ్వాసంలోనికి వస్తుంటారు.
11. దేవుని వాక్యాన్ని ప్రసంగించాల్సిన ఆవశ్యకత : లేఖనాలను కంఠస్థం చేయడం ద్వారా సమయమందును అసమయమందు వాఖ్యాన్ని పంచుకోవడానికి ఉపయోగపడుతుంది (2 తిమోతి 4:2). "వినుట ద్వారా విశ్వాసం కలుగును, వినుట దేవుని మాట వలన కలుగును. (రోమా 10:17) (హెబీ 4:12) మరియు యెషయా 55:11 కూడా చూడండి.
12. పరలోకం అంటే లాభం నరకం అంటే పోగొట్టుకోవడం అనే విషయాన్ని ఎప్పుడూ మనం మరచిపోకూడదు. ప్రజలందరూ ఈ రెండు చోట్లలో ఏదో ఒక చోట నిత్యనిత్యము జీవించాలి. ప్రతి వ్యక్తి దేవునికి ముఖ్యం (లూకా 15:3-7), క్రైస్తవులుగా నిత్యత్వాన్ని మనస్సులో కలిగి జీవించాలి (సామెతలు 24:11).
13. నిత్యము పరిశుద్ధాత్మతో నింపబడవలసిన ఆవశ్యకత : పరిశుద్ధాత్మ బాప్తిష్మము పొందడం అనేది ఇతరులకు  సాక్ష్యమిచ్చుటకు మూలమై ఉంది. పరిశుద్ధాత్మ మన ద్వారా పనిచేయుటకు మనం అవకాశం యిచ్చినపుడు ప్రజలు వారి పాపాలను ఒప్పుకొని క్రీస్తు చెంతకు చేరతారు. దేవుని వాక్యాన్ని మనం పరిశుద్ధాత్మ శక్తితో ప్రకటించాలి. (1 కొరింథి 2:4-5) (1 పేతురు 4:11)
14. ఆరాధన మరియు సువార్తీకరణ రెండు కలిసి పనిచేస్తాయి. తన ప్రజల స్తుతులపై ఆయన ఆసీనుడౌతాడు (కీర్తనలు 22:3). ఆరాధన ప్రజలు సువార్త సందేశాన్ని స్వీకరించుటకు వారిని తెరస్తుంది అద్భుతాలు అనుభవించుటకు దేవుని సన్నిధికి చాలా దగ్గరగా తీసుకొని వస్తుంది (లూకా 5:17).
15. ఆరాధన ద్వారా నశించిపోతున్న వారి విషయంలో దేవుని హృదయాన్ని తాకగలుగుతాము. సంఘంగా మన కార్యక్రమాల్లో ఆరాధన ద్వారా స్తుతి వాతావరణాన్ని తీసుకురావలసిన ఆవశ్యకత ఉంది. పూర్తిగా ఆరాధించే క్రైస్తవులుగా ఉన్నట్టి సంఘం వారి సమాజంలో గొప్ప ప్రభావాన్ని చూపిస్తుంది. ఆరాధన ద్వారా దేవుని హృదయంలో ఉన్న కనికరాన్ని మన హృదయంలో పొందగలం. (కీర్తనలు 37:4) (లూకా 4:18).
16. 24/7 క్రైస్తవునిగా ఉండవలసిన ఆవశ్యకత : మన విశ్వాసాన్ని అనేకసార్లు పంచుకొనే అవకాశాన్ని దేవుడు యిస్తూ ఉంటాడు. ఒక్కోసారి అననుకూల సందర్భంలో కూడా అవకాశమియ్యవచ్చు. ప్రజలు క్రీస్తు యొద్దకు రావడానికి మనము ఎల్లప్పుడు సిద్ధమనస్సు కలిగి ఆయత్తంగా ఉండాలి. మనకు అనుకూలించినప్పుడే కాదు. నేను కొంతమంది ప్రాణాలు తీసేసుకోవాలన్ను సందర్భాల్లో కూడా కలిశాను.
17. సేవకులముగా మరియు నాయకులముగా మాదిరి కలిగి జీవించాలి (1 తిమోతి 4:12). సేవకులముగా ఎల్లప్పుడు సువార్తికుని మనస్సు కలిగియుండాలి. సువార్తికునిగా మనము ఒక కాపరి హృదయాన్ని కూడా కలిగియుండాలి. ఒక వ్యక్తి క్రీస్తులోనికి వచ్చినపుడు అతనిపట్ల దేవుడు ఏమి చేయాలనుకుంటున్నాడో తెలుసుకోవాలి (రక్షణ ఉద్దేశం). క్రీస్తుపట్ల ఒక వ్యక్తి కలిగియున్న

సమర్పణను ఎన్నడు మన సువార్తీకరణలో ఒక చిన్న భాగం అనుకొనకూడదు. మెల్‌బోర్న్‌లో సేవచేస్తున్న ఒక పాస్టర్ సువార్తీకరణ పట్ల గొప్ప దృష్టితో జీవించుటకు ప్రభువు అతన్ని రక్షించాడు. ఫలితంగా ఆత్మల రక్షణ గురించి ఎంతో వాంఛతో వ్యక్తిగతంగా పంచుకోవడం ప్రారంభించాడు. ఈరోజు అతని సంఘం బహువేగంగా వృద్ధిచెందింది. అతనికున్న ఆ సువార్తీకరణ హృదయం అతని సంఘంలోని వారు గ్రహించారు. సువార్తీకరణ అంటే భోదించేది కాదు పట్టుకొనేది.

18. దేవునితో మన నడకలో అనునిత్యం వృద్ధిచెందాలి మరియు విలువైన సమయాన్ని దేవునితో గడపాల్సిన ఆవశ్యకత. ఆత్మల రక్షణలో ముందుండి వెళ్లే కొద్ది ఆత్మీయ పోరాటాలను కూడా అధికంగానే ఎదుర్కోవాలి. (2 తిమోతి 3:12). మనపరుగు ముగించాలి అంటే ప్రభువుతో మన నడకలో బలంగా ఉండాలి. (1 కొరింథి 9:27) (ఎఫెసీ 6:10) (2 తిమోతి 4:7-8).

19. మన జీవితంలో యేసు ఎంత నిజంగా ఉంటాడో అంత సులభంగా వెనువెంటనే మన విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోగలము. ప్రభువు పట్ల మనకుంటే ప్రేమ మరియు వాంఛ ఇతరులకు సువార్త ప్రకటించుట సులభంగా మారుస్తుంది. మన హృదయం నిండా దేవుని ప్రేమ నిండియున్నపుడు ఇతరులతో మన విశ్వాసాన్ని పంచుకొనుటలో అతి ప్రతిబింబిస్తుంది.

20. మనం సువార్త చేయుటకు బయటికి వెళ్లినపుడు అద్భుత స్వస్థతలు జరుగునట్లుగా ప్రార్థించి విశ్వసించాలి. (మార్కు 16:15-18). ప్రజలను క్రీస్తువైపుకు నడిపించుటకు అద్భుతాలు సహకరిస్తాయి.

21. క్రీస్తులో నిత్యమూ నిలిచియుండే సంబంధాన్ని (సన్నిహితం) కలిగియుండుట వలన ప్రజల మీద గొప్ప ప్రేమ కల్గుతుంది. మన విశ్వాసమును ఇతరులతో పంచుకోవడానికి ఉన్నటువంటి ఎలాంటి భయాన్నుంచియైన ఇది పరిష్కారం. (2 తిమోతి 1:7) (1 యోహాను 4:18).

22. వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడానికి మొహమాటపడే వారికి వారిని ప్రోత్సాహపరిచి వారికి ప్రోద్భలాన్ని ఇవ్వగలిగే విధంగా సువార్త బృందాలను ఏర్పాటు చేయుట అవసరం. సువార్త బృందాలు శక్తివంతంగా పనిచేయుటకు వారి మధ్యలో ఐఖ్యతను నెలకొల్పుట అవసరం. (కీర్తనలు 133) (యోహాను 13:34-35) సువార్తకు వెళ్లడానికి ముందు బృందం అంతా కలిసి ఏకంగా ప్రార్థించి ఆరాధించుట ద్వారా వారందరి మధ్యలో ఐఖ్యతను ఏర్పరచవచ్చు. బృందంగా చాలా సాధించవచ్చు.

23. సువార్త పరిచర్య ఇంకా శక్తివంతంగా చేయుటకు కొన్ని సేవా కార్యక్రమాలు ఉపయోగపడతాయి. టీ మరియు కాఫీ లాంటి సాధారణమైన ప్రజల అవసరాలు తీర్చుట ద్వారా వారిని సంధించవచ్చు.

24. కేవలం మార్పుచెందిన వారిగానే కాకుండా శిష్యులనుగా వారిని తయారు చేయాల్సిన ఆవశ్యకత. (మత్తయి 28:19-20). ప్రజలు ఒక ఉద్దేశ్యంతో రక్షణ పొందుతున్నారు (ఎఫెసీ 2:10). ఒక వ్యక్తి యేసు యొద్దకు వచ్చినపుడు అది దేవునితో వారి నడకలో ప్రారంభం మాత్రమే. సేవకులుగా వారు విశ్వాసంలో ఇంకా వృద్ధి చెందునట్లుగా సహకరించాలి.

25. ప్రభువుకు సమర్పించబడిన వ్యక్తులుగా జీవించుట (యోహాను 12:24) (లూకా 9:23-24). క్రీస్తు కొరకు జీవించుటకు మరియు శక్తివంతమైన ఆత్మలను రక్షించేవారుగా ఉండుటకు ఇదే కారణమౌతుంది (సువార్తికుడు). యెషయా వలె "ఇదిగో నేను ఉన్నాను; నన్ను పంపుము." అని అనగలగాలి. (his heart for the lost) అనే John Harper వ్రాసిన దాంట్లో చూడండి.

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : ఎనిమిదవ వారం.**
**శిష్యులను తయారు చేయుట యొక్క ఆవశ్యకత (పరిచయం)**
**ఎనిమిదవ వారానికి పరిచయం :-**

ఈ వారం పాఠంలో శిష్యులను చేయుట యొక్క ప్రాముఖ్యతను చూపించబోతున్నాను. ప్రతి విశ్వాసి దేవుని యొక్క ఉద్దేశ్యం కొరకు లక్ష్యం కొరకు రక్షించబడ్డాడు. అపోస్థలుడైన పౌలు "మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్దపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తుయేసు నందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము." అని చెప్పాడు (ఎఫెసీ 2:10).

ఈ కారణం చేత నూతన విశ్వాసులందరూ బైబిల్‌ను సక్రమంగా భోదించే సంఘంలోనికి చేరడానికి సహకరించాల్సిన ఆవశ్యకత ఉంది (కీర్తనలు 92:13-15). అప్పుడే వారు దేవుడు కలిగియున్న లక్ష్యాలను వారు నేరవేర్చుటకు అక్కడ ప్రోత్సాహపరచబడతారు. దేవునిలో ఎదుగుతారు (హెబ్రీ 10:23-25).

ఒక విశ్వాసి క్రీస్తు యొద్దకు వచ్చినపుడు ప్రభువుతో అతని నడక ప్రారంభమవుతుంది. యేసు కూడా చెప్తూ కేవలం మార్చబడే వారుగా కాకుండా శిష్యులుగా చేయుటను గురించిన ఆవశ్యకతను చెప్పాడు. "కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదా కాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:19-20).

ఒక కాపరిగా ప్రజలు ప్రభువు దగ్గరకు రావడం మాత్రమే కాదు, దేవుని ఉద్దేశ్యాలు మరియు ప్రణాళికలు వారి జీవితాల్లో నెరవేర్చబడుతూ విజయపథంలో నడవడం చూడాలనుకుంటున్నాను. ఈ కారణం చేత ఇక్కడ మా సంఘం బ్లాక్‌టౌన్‌లో శిష్యులనుగా చేయుట అనేది మా దర్శనంలో ముఖ్యవిభాగంగా ఉంది. క్రైస్తవులందరూ పరిచర్యలో పాలి బాగస్థులై క్రీస్తు సంఘమును నిర్మించే వారుగాను క్షేమాభివృద్ధి కలుగజేయువారు మిగతా క్రైస్తవులందరూ విజయంలోనూ ఫలభరితంగానూ జీవించునట్లు పనిచేయుటకు ఐదు రకాలైన పరిచర్య వరాలు ఇవ్వబడ్డాయి. అపోస్తలుడైన పౌలు. "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాని, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులును గాను, ఉపదేశకులను గాను నియమించెను. అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలల చేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక, ప్రేమగలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదుము." (ఎఫెసీ 4:12-15).

క్రైస్తవులందరూ ఒకరిపట్ల ఒకరు ఐఖ్యత కలిగి వారిని దేవుడు పిలిచిన పిలుపులో వారికివ్వబడిన వరములను కలిగి నడుచుకుంటున్నపుడు మన సంఘాలు మన సమాజంలో గొప్ప మార్పును

తీసుకువస్తాయి. మరియు దేవుని రాజ్యం ఈ భూమ్మీద విస్తరిస్తుంది (రోమా 12:3-8) (1 కొరింథి 12:4-11). అపోస్తలుడైన పౌలు ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన కలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.'' (ఎఫెసీ 4:16)

ప్రతి క్రైస్తవునికి నిరంతరం ఆత్మీయ పోరాటము ఉన్నప్పటికి, విశ్వాసులందరిని శిష్యులనుగా చేయుట ప్రాముఖ్యమైన విషయం. విత్తువాని ఉపమానం గురించి యేసు మాట్లాడుతున్నపుడు. "రాతినేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు. అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంతకాలము నిలుచునుగాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతరపడును. ముండ్ల పొదలలో విత్తబడినవాడు వాక్యము వినువాడే గాని ఐహిక విచారమును ధనమోహమును ఆ వాక్యమును అణచివేయును గనుక వాడు నిష్ఫలుడవును. మంచినేలను విత్తబడినవాడు వాక్యము విని గ్రహించువాడు; అట్టి వారు సఫలులై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను ఒకడు ముప్పదంతలుగాను ఫలించుననెను.'' (మత్తయి 13:20-23).

ఈ లేఖన భాగంలో కొత్త విశ్వాసులు వారి విశ్వాసంలో స్థిరపరచబడకపోతే, ఆ వాక్యము నిమిత్తము హింసగాని లేక శ్రమగాని ఎదురైతే వెంటనే అభ్యంతరపడి పడిపోతారు అని యేసు చెప్తున్నాడు. అంతేకాదు ఈ లేఖన భాగంలో కొందరు విశ్వాసులు అధికంగా ఫలించకపోవడానికి కారణం ఐహిక విచారములు, ధనమోసము హృదయంలో చొచ్చి వాక్యమును ఎదగకుండా చేస్తున్నాయి యేసు చెప్తున్నాడు. సేవకులముగా, నాయకులముగా శిష్యులు బహుగా ఫలించులాగున వారి విషయంలో సమర్పణ కల్గియుండాలి.

అపోస్తలుడైన పౌలు వ్రాసినట్లుగా (2 తిమోతి 3:1-5) అంత్యకాలముల్లో, అపాయకరమైన దినముల్లోనూ ఉన్నామనే విషయాన్ని యేసు చెప్పాడు.

యేసు తన రాకడకు ముందుగా జరుగబోయే విషయాలను గూర్చి చెప్తూ "అనేకులు అభ్యంతరపడి, యొకనినొకడు అప్పగించి యొకనినొకడు ద్వేషింతురు. అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు; అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును. అంతము వరకు సహించినవాడెవడో వాడే రక్షింపబడును.'' (మత్తయి 24:10-13).

విశ్వాసుల జీవితాన్ని వారి విశ్వాసాన్ని నాశనం చేయుటకు సాతాను ఎంతగా నిరంతరం కోరిక కలిగియున్నాడో అపోస్తలుడైన పేతురు వ్రాస్తున్నాడు. "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు'' (1 పేతురు 5:8-9). "లోకమందున్న మీ సహోదరుల యందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి, విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి.''

అపోస్తలుల కార్యముల్లో చూస్తే సంఘం ఎంతగా దేవునితో కలిసి నడిచిందో ఫలితంగా అది సమాజాన్ని ఎంతగా ప్రభావితం చేసిందో తెలియజేసే కొన్ని గొప్ప విషయాలు మనకు కనబడతాయి. ముఖ్యంగా రెండవ అధ్యాయంలో సంఘం చాలా వృద్ధి చెందడం చూస్తాం.

“వీరు అపోస్థలుల బోధయందును సహవాసమందును, రొట్టెవిరుచుటయందును ప్రార్థన చేయుట యందును ఎడతెగకయుండిరి. అప్పుడు ప్రతివానికిని భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపోస్తులుల ద్వారా జరిగెను. విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్ఠిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులును అమ్మి, అందరికి వారి వారి అక్కర కొలది పంచిపెట్టిరి. మరియు వారేకమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టెవిరచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను.” (అ.కా. 2:42-47).

ఇక్కడ ఆది సంఘం విజయవంతంగా ముందుకు వెళ్తూ అనుదినము సంఘంలోనికి విశ్వాసులు చేర్చబడుతూ ఉండడానికి గల కొన్ని గొప్ప సూత్రాలు మనకు కనబడుతున్నాయి. ఇక్కడ మనం చూస్తే

- దేవుని వాక్య పరిచర్యకు (అపోస్తులుల భోద) అత్యంత ప్రాధాన్యత ఇవ్వబడింది.
- ఇతర విశ్వాసులతో అనుదినము సహవాసం కలిగియుండుట సహజంగా ఉంది.
- అన్ని కూడికల్లోనూ ప్రార్థనకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది.
- కలువరి సిల్వలో ప్రభువు చేసిన దానికి గుర్తు అనుదినము వారు ప్రభువు బల్లలో పాలుపొందుతున్నారు.
- కొత్త విశ్వాసులు అనుదినము సంఘంలో చేర్చబడేటట్లుగా అక్కడ యదార్థమైన ప్రేమగలిగిన క్రైస్తవ సమాజం ఉంది.
- విశ్వాసులకు ప్రభువును ఆరాధించాలి అనే గొప్ప వాంఛను కల్గియున్నారు. (ప్రభువు పట్ల యథార్థమైన ప్రేమను కల్గియున్నారు.)
- మందిరంలో జరిగే ఆరాధనలే కాక గృహ కూడికలకు కూడా ఆది సంఘంలో అధిక ప్రాధాన్యతను కల్గివుంది.
- అనుదినము వారు మందిరంలో కలుసుకున్నపుడు అక్కడ గొప్ప ఆత్మీయ ఐఖ్యత ఉంది.

అపోస్తలుడైన పౌలు యౌవన సేవకుడైన తిమోతికి వ్రాస్తూ శిష్యులను తయారు చేయుటను గూర్చి స్పష్ఠంగా తెలియబరచాడు. “నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము.” (2 తిమోతి 2:2).

క్రైస్తవుల జీవితాలు రూపాంతరం చెంది ప్రజల విశ్వాసంలో రావడానికి దేవుని వాక్యమే మూలం. “కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా” (యోహాను 8:31-32).

అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ “మీరు ఈలోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.” (రోమా 12:2).

పూర్తిగా భక్తిహీన ప్రభావము కలిగిన ఈ లోకంలో, దేవుని వాక్యాన్ని నిత్యము ధ్యానించుట (యెహోషువ 1:8) వలన దైవిక ఆలోచనల్లోనికి మన మనస్సు నూతనపరచబడి జీవించుట చాలా ఆవశ్యమైయున్నది. అప్పుడు దేవుడు మన కొరకు ఉద్దేశించిన సమస్తమును స్వాధీనపరచుకొనగలము. ధ్యానించుట మరియు దేవుని వాక్యములోని వాగ్దానాలను బయటికి చెప్పుట వలన మనం విశ్వాసంలో నిర్మించబడతాం.

అపోస్తలుడైన పౌలు "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కల్గును" (రోమా 10:17) చెప్పాడు.

హెబ్రీ పత్రికలో చదివితే "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమైనదై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది." (హెబ్రీ 4:12).

దేవుని వాక్యం ప్రజల జీవితాలను మార్చగల శక్తి కల్గినది అని మరికొన్ని విషయాలు శిష్యులను చేయుటను గూర్చి క్రింద ఇవ్వబడ్డాయి.

- అందరు విశ్వాసులు తమకు తామే దేవుని వాక్యాన్ని చదివి ధ్యానించేటట్లు వారిని ప్రోత్సాహపరచాలి. (2 తిమోతి 3:16-17).
- క్రైస్తవులందరికి వారం మధ్యలో జరిగే గ్రూప్ బైబిల్ స్టడీలో ఒక భాగంగా ఉండేటట్లు అవకాశాన్ని కల్పించాలి.
- అన్ని ప్రసంగాలలో సేవకుడు దేవుని వాక్యాన్ని ప్రసంగించడం మరియు భోదించడం చాలా ముఖ్యం (2 తిమోతి 4:1-2).

పరిపక్వత కలిగిన శిష్యులను తయారు చేయుటకు సంబంధించి మరికొన్ని విషయాలు మీకు చూపిస్తాను.

1. శిష్యులను తయారుచేసే క్రమంలో ప్రేమ మరియు ప్రోత్సాహం ఉండాల్సిన ఆవశ్యకత : (1 థెస్సలో 2:5-8). మనం ఎవరికైతే నేర్పిస్తున్నామో వారి విషయంలో యదార్థమైన ప్రేమను కలిగి నడుచుకోవడం చాలా అవసరం. ప్రభువుతో నడుచుటలో మనందరికి ప్రోత్సాహం అవసరం. ప్రోత్సహించుట ద్వారా పరీక్ష సమయంలో శ్రమకాలంలో వారు సులభంగా బయటికి రాగలరు. ప్రభువు కొరకు జీవించే ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయంలో వారి విశ్వాసమును బట్టి హింసను, వ్యతిరేకతను ఎదుర్కొంటారు. (యోహాను 16:33) (యోహాను 15:19-20) (2 తిమోతి 3:12). మనం నేర్పిస్తున్న వారికి శ్రమయెదురైనపుడు గుర్తొచ్చేది మనమందించిన ప్రోత్సాహం మరియు అండ మాత్రమే. అవే తర్వాత కొనియాడబడతాయి. (ఆ సమయంలో వారితో ఉండాలి).

2. శిష్యులను తయారు చేయుట దీర్ఘకాలిక సమర్పణ : యేసు కూడా పన్నెండు మందిని తయారు చేయుటకు మూడు సంవత్సరాల సమయాన్ని తీసుకున్నాడు. మనం శిష్యులుగా తయారు చేస్తున్న వారితో ఎల్లపుడు సమర్పణ కలిగి కొనసాగాలి. అంత సులువుగా ప్రజలతో వదిలించుకోకూడదు.

3. దేవుని వాక్యము విశ్వాసులందరిలో శరీర దారి అవ్వడం యొక్క ఆవశ్యకత (గలతీ 4:19). దేవుని వాక్యము చేత పోషించడం విశ్వాసులను క్రీస్తుపోలికలోనికి వృద్ధి చెందించడానికి

మూలమౌతుంది. (రోమా 8:28-29). జీవితాలను మార్చడానికి రూపాంతరం చేయుటకు దేవుని వాక్యములో శక్తి ఉన్నది. దేవుని వాక్యాన్ని ధ్యానించుట ద్వారా విశ్వాసంలో బలవంతులముగా వృద్ధి చెందుతాము (యెహోషువ 1:8).

4. దేవుని సన్నిధిపట్ల ప్రేమను పెంపొందించుట వలన క్రైస్తవులు పరిపక్వత గల శిష్యులుగా మారుటకు అవకాశం ఉంది. ఆయన సన్నిధిలో సంపూర్ణ సంతోషం కలదు (కీర్తనలు 16:11). ఆరాధన ద్వారా ప్రజలు దేవునితో సన్నిహితమైన సంబంధంలో ఎదుగుతారు మరియు వారిపట్ల దేవుని చిత్తమేమిటో తెలుసుకోగలరు (కీర్తన 37:4). రాజైన దావీదు మంచి ఆరాధకుడు మరియు దేవుని హృదయాన్ని ఎరిగినవాడు (అ.కా. 13:22). ఎఫెసీ సంఘం తన మొదటి ప్రేమను విడిచిపెట్టుటను బట్టి యేసు ఆ సంఘాన్ని గద్దించాడు (ప్రకటన 2:1-5). అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను." (ఎఫెసీ 3:17-19). దేవున్ని ప్రేమించువారు సహజంగా ఆయన వాక్యమునకు లోబడతారు. (యోహాను 14:23). ప్రభువుతో నడచుటలో ప్రజలు మతస్థులుగా కాకుండా బంధమును కల్గిన వారు అవ్వాలని మేము ప్రోత్సహిస్తున్నాము. ప్రభువును ప్రేమించాలి మరియు ఇతరులను ప్రేమించాలి (మార్కు 12:30-31).

5. క్రైస్తవులు చిన్న కూడికలు ఏర్పరచుకోవాల్సిన అవసరత : ముఖ్యంగా పెద్ద సంఘాలు చిన్నకూడికలు ఏర్పరచుకొనుట ద్వారా అక్కడ వారికి పాస్టర్‌తో అవసరాలు ఉంటే తీర్చబడతాయి. ఈ చిన్న చిన్న కూడికల ద్వారా విశ్వాసులు ఒకరిపట్ల ఒకరు భాద్యత కలిగియుంటారు ఫలితంగా అందరూ ఆత్మీయంగా బలంగా జీవించగలరు. (హెబ్రీ 3:12-14).

6. నాయకులకు తర్ఫీదు నిచ్చుట : (2 తిమోతి 2:2). మన సంఘం సమాజంలో గొప్ప ప్రభావాన్ని తీసుకురావాలి అంటే నాయకులు చిన్న చిన్న కూడికల్లో పరిచర్య చేయగలిగే విధంగా వారికి తర్ఫీదును ఇవ్వడం చాలా అవసరం. ఇప్పటి నుండి తరువాతి తరం నాయకులను మరియు క్రైస్తవులను తయారు చేయుట ద్వారా మన విశ్వాసాన్ని తరువాతి తరాలకు అందించిన వారమౌతాము.

7. విశ్వాసులందరికి భోదించవలసిన అవసరత : విశ్వాసులందరూ ప్రభువులో ప్రోత్సాహబడాలి. బోధించుట అంటే అంతగా పరిపక్వత చెందని విశ్వాసులు ప్రభువులో స్థిరపరచబడి, విశ్వాసంలో వృద్ధి పొందుట కొరకు వారితో విలువైన సమయాన్ని కేటాయించడమే. సేవకులందరూ తరువాత తరం నాయకులను తయారు చేయుట కోసం వారి జీవితాలను అంకితం చేయుట చాలా గొప్ప విషయం (అ.కా. 16:1-5). అప్పుడే ఆరోగ్యకరమైన సంఘాలు వృద్ధి చెందుతాయి.

8. ఇతరులకు నడిపింపును ఇవ్వాల్సిన ఆవశ్యకత : అయితే వారి జీవితాల్లో మార్పుకు ప్రభువుకు చోటివ్వాలి.

9. మన సంఘ పరిచర్యల్లో చిన్న పిల్లల కోసం సండే స్కూలు మరియు యౌవనస్థుల కొరకు ప్రత్యేక కూడికలు కలిగియుండుట అవసరం పిల్లలకు చిన్నవారుగా ఉన్నపుడే వారికి

అర్థమయ్యేరీతిలో దేవుని వాక్యాన్ని నేర్పించినట్లయితే, వారు పెద్దవారైనపుడు దేవుని మార్గాల్లో నుండి తొలగిపోకుండా ఉంటారు (సామెతలు 22:6).

10. క్రైస్తవులందరూ వారి వ్యక్తిగతమైన జీవితంలో ప్రభువుతో నడుచుటలో వృద్ధి పొందునట్లు ప్రోత్సహించాలి. సేవకులముగా విశ్వాసులందరూ బలమైన విశ్వాస జీవితంలోనికి వచ్చునట్లుగా క్రమక్రమంగా సహకరించాలి. నిత్యము దేవునితో ప్రార్థనా జీవితాన్ని కల్గియుండేటట్లుగా (1 థెస్సలోనికయ 5:17) (ఫిలిప్పీ 4:6-7). వారి విశ్వాసమును కట్టుకొనుటకును దేవుని జ్ఞానం కొరకును వారమంతటిలో దేవుని వాక్యంలో సమయాన్ని గడుపునట్లుగా ప్రోత్సాహపరచాలి (యెహోషువ 1:8). విశ్వాసులు వారి జీవితమంతటిలో సరైన నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్లుట కొరకు నిత్యము వారి పరిశుద్ధాత్మ చేత నడిపింపబడునట్లుగా వారిని ప్రోత్సాహపరచాలి. (యోహాను 14:26) (16:13). ప్రజలు దేవుని మీద ఆధారపడుటను స్పష్టత చేయాలి.

11. నాయకులముగా మరియు నేర్పించేవారముగా క్రైస్తవ జీవితాన్ని జీవించుటలో మాదిరి కలిగియుండాలి. (1 పేతురు 5:1-4) (1 తిమోతి 4:12). నాయకులముగా మనం ఎవరికైతే నేర్పిస్తున్నామో వారితో విలువైన సమయాన్ని గడిపేటట్లుగా చూసుకోవాలి. దేవున్ని మహిమపరిచే జీవితమంటే ఏమిటో యేసు తన శిష్యులకు జీవించి చూపాడు. (మార్కు 1:38-42). విశ్వాసంలో అనేక మంది పితరులు కావలెనన్నట్లు అపోస్థలుడైన పౌలు గుర్తుచేస్తున్నాడు (1 కొరింథి 4:15-16).

12. మన సంఘ కార్యక్రమాల్లో ఆరోగ్యకరమైన క్రైస్తవ సమాజం కనబడేటట్లు చూడాలి. అక్కడ క్రైస్తవులందరూ ప్రేమించబడి మరియు ప్రోత్సాహపరచబడి దేవుని ఉద్దేశ్యాలు వారి జీవితంలో జరిగేటట్లు ఉండాలి (అ.కా. 4:32-35) (హెబ్రీ 10:23-25).

13. ప్రతి నూతన విశ్వాసి విశ్వాసానికి గల పునాదులను స్పష్టంగా గ్రహించేటట్లు చూడాలి. నెలకోసారి నూతన విశ్వాసుల కొరకు తరగతులు నిర్వహించుట ద్వారా ప్రభువులో వారికి మంచి ప్రారంభానికి దారితీస్తుంది. ఒకసారి వారి జీవితాన్ని ప్రభువుకిచ్చిన తర్వాత వారి పాపాలు పూర్తిగా క్షమించబడ్డాయని మరియు నీతిమంతులుగా తీర్చబడ్డారని ఇప్పుడు దేవుని దృష్టిలో వారు నీతిమంతులు అని కొత్తగా చేరిన వారికి అర్థమయ్యేటట్లుగా స్పష్టపరచడం చాలా ముఖ్యం (ఎఫెసీ 2:8-9) (ఫిలిప్పి 3:9) (2 కొరింథి 5:21) (రోమా 3:20-28).

మా చర్చ్ ఆఫ్ హోప్ వెబ్‌సైట్ **www.coh.org.au** లోని డౌన్‌లోడ్ పేజీల్లో కొత్త విశ్వాసులను ప్రభువులో జీవించునట్లు ప్రోత్సాహపరిచే 6 పేజీల గైడ్ మీరు పొందవచ్చు మరియు 86 పేజీల శిక్షణా పాఠ్యాంశాలు కొత్త విశ్వాసుల గురించి లభిస్తాయి. 28 బైబిల్ పరమైన పాఠాలు మన క్రైస్తవ జీవితవృద్ధిని గూర్చి, విశ్వాసంలో స్థిరపరచబడుట గురించి మా వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

14. క్రైస్తవులందరూ ఎఫెసీ 2:10లో ఉన్న ప్రణాళికను అనుసరించునట్లు ప్రోత్సాహపరచాలి. మనమందరము ఉద్దేశ్యంతో రక్షింపబడ్డాము. యేసు చెప్పిన సమృద్ధి జీవాన్ని కల్గి, మనం జీవించాలంటే మనపట్ల దేవుని ప్రణాళికను మనం అనుసరించాలి. (యోహాను 10:10). పూర్ణ హృదయంతో ప్రభువును వెంబడించినపుడే ఆనందం మనల్ని వెంబడిస్తుంది. (మత్తయి 25:14-23).

15. కాపరులముగా ఉన్న మనము మన కొరకు మనం వాక్యాన్ని భుజించవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మన సంఘానికి ప్రతివారం సమయానుగుణంగా ప్రసంగించగలం. కాపరులంగా విశ్వాస వాక్యములోను మంచి ఉపదేశములోను మన ఆత్మను పోషించుకొనుట చాలా అవసరం

(1 తిమోతి 4:13-16). అప్పుడు ప్రజలకు విశ్వాస సూత్రాలను భోదించుడి. మనం ఎంత అధికంగా మన కొరకు వాక్యాన్ని పటిస్తామో అంతగా ఇతరుల జీవితంలోనికి ఆ వాక్యాన్ని పంపించగలం. “శిష్యుడు బోధుని కంటె అధికుడు కాడు, దాసుడు యజమానునికంటె అధికుడు కాడు.” (మత్తయి 10:24).

16. మన సంఘంపట్ల దేవుని యొక్క శిష్యత్వ పద్ధతులను మనం ప్రార్థనా పూర్వకంగా వెదకాలి. “యెహోవా యిల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే.” (కీర్తనలు 127:1). ప్రతి సమాజము మరియు ప్రతి సంఘం వ్యత్యాసంగా ఉంటాయి. కాబట్టి మన సమాజాన్ని క్రీస్తు సువార్తతో ఎలా సంధించాలో మన సంఘంలో వారిని శిష్యులుగా ఎలా తయారు చేయాలో తెలుసుకొనుటకు దేవున్ని వెదకే వారమైయుండాలి. మన మార్గములకంటె దేవుని మార్గములు ఎంతో ఎత్తైనవి. (యెషయా 55:8-9).

17. క్రైస్తవులందరూ వారి వారి ఆత్మీయ వరాలను తెలుసుకొనునట్లు వారికి సహకరించాలి. ఒక సంఘంలో ఉండే విశ్వాసులందరూ దేవుడు వారికిచ్చిన వరాల్లో మరియు పిలుపులో నిలిచి జీవించినపుడు వారి సమాజం మీద వారు గొప్ప వ్యత్యాసాన్ని తీసుకురాగలరు. కాపరులముగా విశ్వాసులందరూ వారి విశిష్ఠమైన వరాన్ని గుర్తించి, వారి పిలుపును తెలుసుకుని దేవుని రాజ్య వ్యాప్తికి వారు దోహదపడునట్లు వారిని ప్రోత్సాహపరచాలి. ఆత్మీయ వరముల కార్యక్రమములు ఏర్పరచుట ద్వారా వారి ఆత్మీయ వరము లేంటో గుర్తించగలరు. ఆత్మీయ వరాల మీద ప్రశ్నలు ఏర్పరచడం ద్వారా విశ్వాసులు వారి ఆత్మీయ వరములేమిటో గుర్తించగలరు.

18. ప్రతి విశ్వాసి వారితో ఉన్న కొత్త విశ్వాసికి నేర్పించునట్లు బాధ్యత తీసుకోవల్సిన విధంగా ప్రోత్సాహపరచాలి. ప్రతి క్రైస్తవుడు వారికంటె విశ్వాసంలో కొత్తగా ఉన్న వారికి విశ్వాసంలో వృద్ధి పొందునట్లు ప్రోత్సహించుట ద్వారా మన సంఘాలు ఆరోగ్యకరమైన సంఘాలుగా వృద్ధిపొందుట మనం చూడగలం. మనం ఇతరులకు నేర్పిస్తున్నపుడు మనం కూడా విశ్వాసంలో ఎదుగగలం.

19. కాపరులముగా మనకు అప్పగించబడిన వారి విషయమై ప్రార్థించవలసిన ఆవశ్యకత. (అపో.కా. 20:28) అపోస్తులుడైన పౌలు మిగతా విశ్వాసుల గురించి వారు విశ్వాసంలో ప్రభువుతో ఎదగాలని బహుగా ప్రార్థించాడు. సంఘముగా మరియు కాపరిగా మన సంఘంలో ఉండేవారు ప్రభువుతో విశ్వాసంతో బహుగా ఎదగాలని ప్రార్థించాల్సిన అవసరత ఉంది. ప్రార్థన ద్వారా దేవుని హస్తం ప్రజల జీవిత పరిస్థితులను మారుస్తుంది. దేవుని యొక్క శక్తి ద్వారా మరియు ప్రేమ ద్వారా జీవితాలు మార్చబడతాయి. “దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు.” (లూకా 1:37). పత్రికల్లో మనం చదివితే సంఘముకు కొరకు ఎలా ప్రార్థించాలో అనేక విషయాలు వ్రాయబడ్డాయి. (కొలస్సి 1:9-11) (ఎఫెసి 1:15-23) (ఎఫెసి 3:14:19)

20. ఇతరులకు సువార్త ప్రకటించడానికి మరియు పరిచర్య పిలుపులో వారి పనిని పరిశుద్ధాత్మ శక్తితో నిర్వర్తించుటకు విశ్వాసులందరు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందవలసిన ఆవశ్యకత. (అ.కా. 1:8) (1 థెస్సలోనికయ 1:5).

21. మనం ప్రభువుతో ఉండడానికి ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్ళినపుడు మనం వదిలి వెళ్ళాల్సిన శాసనం ఏమనగా క్రైస్తవులందరు పరిచర్యలన్నియు ఇతరులను శిష్యులనుగా చేయుట అనునదియే. శిష్యులను తయారు చేయుటయే ఆరోగ్యకరమైన సంఘాభివృద్ధికి మూలం.

22. నూతన విశ్వాసులను వెన్ను తట్టడం సహవాసంలో నుంచి తొలగిపోతున్న వారిని తిరిగి చేర్చడం యొక్క ఆవశ్యకత. సంఘాన్ని ప్రేమించడంలో భాగంగా సహవాసంలో నుండి తొలగిపోతున్న వారు వారికుండే అంతర్గత సమస్యల వల్ల దూరమౌతున్న వారిని బలపరచాలి. అలాంటి వారిని సందర్శించి వారిని తిరిగి తీసుకురావడం కొరకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇది కూడా సంఘాన్ని ఒక కుటుంబంగా పరామర్శించుటలో భాగమే. ఒక చిన్న ఎస్.ఎం.ఎస్. కూడా సమస్యలగుండా వెళ్తున్న వారికి మనం వారి గురించి ఆలోచిస్తున్నామనే గొప్ప ఆదరణను కలిగిస్తుంది. ఇలా మనం చేయడం ద్వారా ప్రజలు ప్రోత్సాహపరచబడి తిరిగి ఇతర విశ్వాసులతో సహవాసంలోనికి వస్తారు. నూతన విశ్వాసులను మళ్ళీ మళ్ళీ కలవడం ద్వారా వారు సంఘ జీవితంలోనికి చేర్చబడతారు.

23. కుటుంబంలో కూడా మన పరిచర్యను నిర్లక్ష్యం చేయకూడదు. మన కుటుంబము మనకు అతి ముఖ్యమైన పరిచర్య స్థలంగా ఉండాలి. ప్రతిరోజు తల్లిదండ్రులముగా మన పిల్లలకు క్రైస్తవుడంటే ఏమిటి అనే విషయాన్ని జీవించి చూపించి వారికి నేర్పించే సామర్థ్యం మనకుంది. పరిచర్య పనుల్లో ఎంత బిజీగా ఉన్న ఈ బాధ్యతల విషయంలో మనం నిర్లక్ష్యం వహించకూడదు.

24. మన కుటుంబ ఆరాధనల్లోనూ బైబిల్ స్టడీ కూడికల్లోనూ పరిశుద్ధాత్మ చేత నడిపింపబడి పరిశుద్ధాత్మ శక్తి చేత పరిచర్య చేయవలసిన ఆవశ్యకత. చిన్న చిన్న కూడికల్లో కూడా ఆరాధన మీద దృష్టి పెట్టి ఆత్మ చేత నింపబడిన నడిపింపబడిన విషయాలు బోధించినట్లయితే వచ్చిన వారిని జీవింపజేయగలవు మరియు ప్రోత్సాహపరచగలవు. ఈ కారణం చేత చిన్న చిన్న కూడికలను నిర్వహించుటకు నాయకులను లేపి తర్ఫీదునిచ్చుట చాలా ముఖ్యమైయున్నది. అపోస్తులుడైన పేతురు వ్రాస్తూ "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెను. ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడను గ్రహించు సామర్థ్యము నొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమ పరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయన కుండును గాకా ఆమెన్." (1 పేతురు 4:11).

అపోస్తులుడైన పౌలు వ్రాస్తు "మీ విశ్వాసము మనష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని నేను మాటలాడినను సువార్త ప్రకటించినను జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరుచు దృష్టాంతములనే వినియోగించితిని." (1 కొరింథి 2:4-5).

ప్రస్తుత కాలములో ప్రతి దేశంలోనూ చిన్న చిన్న కూడికలు అధికంగా ఏర్పడి అదొక ఉద్యమంగా మారింది. ఇందులో వారిని వారు రూపొందించుకొంటూ వారు ఇతర బృందాలుగా ఏర్పడి కూడికలు నిర్వహించుకొనేటట్లుగా సిద్ధపడుతున్నారు. ఈ చిన్న కూడికల ద్వారా కొత్త విశ్వాసులు సంఘానికి అనుసంధానం చెంది వారికి కాపరితో ఉండే వ్యక్తిగతమైన అవసరాలు కూడా తీర్చబడడానికి సేవకుని పరామర్శను పొందడానికి మంచి సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి.

25. ముగింపుగా మరోసారి మనం పరిచర్యలో చేసే ప్రతి పని మరియు ఇతరులకు నేర్పించుటలోను మరియు శిష్యులనుగా చేయుటలోను కావాల్సిన ప్రధానమైన విషయం ప్రేమ. అనే విషయాన్ని గుర్తు చేయాలనుకుంటున్నాను. నిరంతరం మనం సేవ చేస్తున్న వారిని ప్రేమించుట మరియు శిష్యులుగా ఉన్న వారిని ప్రోత్సాహపరచుట క్రైస్తవులందరిని ప్రభువుతో వారి నడకలో వృద్ధి

చెందుటకు దోహదపడుతుంది. పోషించబడుతున్న వారు ప్రభువుతో బలంగా నడవగలరు. అపోస్తలుడైన పేతురు వ్రాస్తూ, "అయితే అన్నిటి అంతము సమీపమైయున్నది. కాగా మీరు స్వస్థబుద్ధిగలవారై ప్రార్థనలు చేయుటకు మెలకువగా ఉండుడి. ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె - ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి. సణుగుకొనకుండ ఒకనికి ఒకడు ఆతిథ్యము చేయుడి." (1 పేతురు 4:7-9).

మా వెబ్‌సైట్ **www.coh.org.au** లో **Pastors workshop Guidlines and Teachings Manual** అనేటటువంటి గైడ్‌లో **"A good leader mentors others"** అనే పాఠ్యాంశంలో ఈ అంశానికి సంబంధించిన మిగతా విషయాలు పొందుపర్చబడ్డాయి. అంతేకాక మిగతా క్రైస్తవులు వారికున్న ఆత్మీయ వరాలను గుర్తించుటకు ప్రశ్నాపత్రాలు కూడా అందులో ఇవ్వబడ్డాయి.

వ్యక్తిగత పరిశీలన కొరకు కొన్ని ప్రశ్నలు :

1. మన సంఘంలో ఉన్న దాదాపు అధిక శాతం మంది అనుదినం ప్రార్థనా, వాక్యధ్యానాన్ని కల్గియున్నారా?
2. విశ్వాసులను వారం మధ్యలో జరిగే చిన్న చిన్న కూడికలకు పాల్గొనేటట్లు బలమైన దృష్టి పెట్టుతున్నారా?
3. సంఘంలోని వారు వారి ఆత్మీయ వరాలను కల్గివారి దైవిక ప్రణాళికలో నడిచేటట్లు ప్రోత్సహిస్తున్నారా?
4. నూతనంగా మన సంఘంలో అడుగుపెడుతున్న వారు సంఘంచేత ఆహ్వానించబడి, అంగీకరించబడుతున్నారా?
5. మన సంఘ కార్యక్రమాల్లో పిల్లలకు, యువతకు పరామర్శ జరుగుతుందా?
6. ఒక కాపరిగా నేను రాబోయే తరానికి నాయకులను అందించుట కొరకు తర్ఫీదును యిస్తూ నేర్పిస్తున్నానా?
7. నన్ను నేను తగిన సమయం దేవుని వాక్యంతో పోషించుకుంటున్నానా, నా సందేశాలలో తగినంత లేఖనాలు ఉంటున్నాయా?

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : తొమ్మిదవ వారం. ప్రభావవంతమైన నాయకునిగా ఎదుగుట.**

**తొమ్మిదో వారానికి పరిచయం :-**

ఈ వారం సువార్తీకరణ మరియు పరిచర్య కొరకైన తర్ఫీదు కోర్సులో పరిపక్వత గల శిష్యులను తయారు చేయుట అనే అంశాన్ని చదువుతూనే "ప్రభావవంతమైన నాయకునిగా ఎదుగుట" అనే అంశాన్ని కూడా చూడబోతున్నాము. ప్రతి విశ్వాసి క్రీస్తుతో కూడా పరిపాలించుటకు ఈ భూమ్మీద నిత్యత్వం యొక్క వ్యత్యాసాన్ని తీసుకురావడం కొరకు పిలువబడ్డాడు. ఈ లోకంలో వెలుగువలె మరియు ఉప్పువలె ఉన్నాడు. విశ్వాసులంగా ప్రభువు కొరకు మనం జీవిస్తున్నపుడు మనం పనిచేసే చోట, పాఠశాలల్లో, సమాజంలోనూ దైవికమైన మార్పును తీసుకువచ్చె సామర్థ్యం గల వారమౌతాం. (మత్తయి 5:13-16). ప్రకటన గ్రంథంలో మనం చదివితే.

“ఆ పెద్దలు ఆ గ్రంథమును తీసుకొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులను గాను చేసితివి, గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు.” (ప్రకటన 5:9-10). తల్లిదండ్రులుగా మన పిల్లలను ప్రభువు మార్గాల్లో పెంచవలసిన బాధ్యతను మనం కల్గియున్నాము. (మాదిరిగా జీవించుట ద్వారా). మనం విశ్వాసులముగా దేవుడు మన ద్వారా సాధ్యమైనది చేయుటకు శక్తివంతమైన నాయకులుగా ఎదుగుటకు నేర్చుకోవల్సిన అనేక పద్ధతులు ఉన్నవి.

క్రీస్తు శరీరంలో, పరిచర్యలో పని చేయుటకు విశ్వాసులలో నుండి కొందరిని దేవుడు ఐదు, పరిచర్య వరాలలోనికి కూడా పిలువవచ్చు. అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ “మనమందరము విశ్వాస విషయంలోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపోస్తలులుగాను, కొందరిని ప్రవక్తలునుగాను, కొందరిని సువార్తికులనుగాని, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులును గాను నియమించెను.” (ఎఫెసి 4:11-13).

ఈ ఐదు పరిచర్య ధర్మాల్లో ఉన్న సేవకులు మరియు నాయకులమైన మనము, దేవుని మహిమపరిచే వారుగా మాదిరికలిగి నడుచుకొనుట మరియు ప్రభావం కలిగిన నాయకునిగా జీవించి చూపించాలి. (1 తిమోతి 4:12). క్రైస్తవులందరిని శ్రేష్ఠమైన నాయకులనుగా, ఐదు-పరిచర్య ధర్మాల్లో ఉన్న వారు వారి సంఘాల్లోను మరియు పరిచర్య సభ్యుల మధ్యలోను శక్తివంతమైన వ్యక్తులను ఉండునట్లు సహకరించుటకే ఈ పాఠ్యాంశం.

నాయకులముగా అనేక మంది విశ్వాసులు వారి దైవిక లక్ష్యాన్ని నెరవేర్చుటకు సహకరించే సామర్థ్యాన్ని కల్గియున్నాము. అలాగే మనము సరైన గుణం కలిగిలేకపోవుట, అసమర్థమైన నాయకత్వాన్ని కలిగియుండుట వలన అది కూడా ప్రజల మీద ప్రభావాన్ని చూపిస్తుంది. నాయకులముగా దేవుని న్యాయసింహాసనం ఎదుట నిలుచున్నపుడు మరింత ఖచ్చితమైన తీర్పు పొందుదుమని గుర్తించాలి. ఈ కారణం చేత దేవుడు మనకప్పజెప్పిన వారికి శ్రేష్ఠమైన నాయకునిగా ఉండుటకు ఎప్పటికప్పుడు మనం నేర్చుకొనే వారమై, బోధ వినుటకు సిద్ధమనస్సు కల్గియుండాలి. యాకోబు పత్రికలో చూస్తే “నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలుసుకొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి.” (యాకోబు 3:1).

శిష్యులకు తర్ఫీదునిచ్చిన గొప్ప నాయకుడు యేసుక్రీస్తు. వారు సంఘం స్థిరపరచబడి ప్రస్తుతం రెండు వందల కోట్ల మంది విశ్వాసులుగా వృద్ధి చెందుటకు సహకరించినవారు. ఆయన భూమ్మీద చేసిన సేవ ద్వారా మనం ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. యేసుక్రీస్తు జీవితాన్ని మనం చూసినపుడు, 1) తండ్రి తనతో చేయమని చెప్పిన పనినే ఆయన చేశాడు. (యోహాను 4:34) (యోహాను 17:1-4), 2) దేవుని రాజ్యం ఈ భూమ్మీద స్థాపించబడుటకు దృష్టించియున్నాడు (మార్కు 1:14-15), 3) ప్రజల పట్ల గొప్ప ప్రేమ మరియు కనికరాన్ని కలిగియున్నాడు (మత్తయి 9:36), 4) ఇతరులకు

సేవ చేయుటకు ఆయన జీవించాడు (మత్తయి 20:28), 5) ప్రార్థనలో అధిక సమయం గడిపాడు (లూకా 5:16). 6) పరిశుద్ధాత్మ శక్తితో ఆయన పరిచర్య చేశాడు. (లూకా 4:14-19) (అ.కా. 10:38), 7) "వారి సమాజ మందిరాల్లో బోధించుచు, దేవుని రాజ్య సువార్తను ప్రకటించుచు." నిరంతరం దేవుని వాక్య పరిచర్య చేశాడు. (మత్తయి 9:35), 8) మహిమ గల దైవిక జీవితంను జీవించుటలో మాదిరిగా ఉన్నాడు. (మార్కు 1:38-41), 9) ఇతరుల కోసం త్యాగం చేయుటకు సిద్ధపడ్డాడు. (లూకా 9:58) (హెబ్రీ 12:2), 10) శిష్యులను (నాయకులను) తయారు చేయుట ద్వారా వారు ఇతర విశ్వాసులను కూడా సువార్త ప్రకటించే వారుగా తర్ఫీదు నిచ్చుట కోసం యేసు దృష్టి పెట్టాడు. (మత్తయి 28:16-20).

ఒక గొప్ప నాయకునికి వ్యక్తిగతమైన నాయకత్వం కూడా చాలా ముఖ్యం. మనకు దేవుడిచ్చిన వరాలను మరియు తలాంతును దేవుని వాక్యం చదువుట ద్వారా, నాయకత్వాన్ని గురించి బైబిల్ పరమైన మంచి పుస్తకాలు చదువుట ద్వారా మరియు దైవికమైన క్రైస్తవులు మన జీవితంలోనికి మాట్లాడి, నేర్పించునట్లు అనుమతించుట వంటి పనులు చేయుట ద్వారా మనం వృద్ధి చెందుతాం. "నాయకులు బహు చదువరులు" అనే నానుడి కూడా ఉంది. స్వీయ నాయకత్వం అనేది క్రమశిక్షణతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేవుని చిత్తాన్ని మన జీవితంలో ఆపాదించుకొనుట కూడా భాగమే.

బైబిల్‌లో ఉన్న గొప్ప నాయకుల యొద్ద నుండి కూడా మనం అనేక విషయాలు నేర్చుకోవచ్చు. ముందుగా మనం చూడబోయే నలుగురు గొప్ప నాయకుల యొక్క గురుతులను చూసి ఆ తర్వాత ప్రభావవంతమైన నాయకునిగా ఎదుగుటకు కావలసిన సూత్రాలు మరియు గొప్ప నాయకుల యొక్క గుణాతిశయములను చూద్దాం.

అపోస్తలుడైన పౌలు :

- అన్ని సంఘముల పట్ల గొప్ప ప్రేమను కలిగి పరిపక్వత కల్గిన శిష్యులను తయారు చేయాలనే హృదయాన్ని కల్గియున్నాడు (గలతీ 4:19) (1 థెస్సలోనికయ 2:7-8) (2 కొరింథి 11:28) (అ.కా. 19:1-10).
- నశించిపోతున్న వారి పట్ల గొప్ప ప్రేమ కలిగి వారు విశ్వాసంలోనికి రావడం పట్ల గొప్ప వాంచకల్గియున్నాడు. (1 కొరింథి 9:19-23).
- శ్రమలు గాని, చెరసాలలు గాని దేవుని ఉద్దేశ్యాన్ని జరుగనీయకుండా అనుమతించలేదు. (అ.కా. 20:23, 24).
- తనకున్న శ్రమలన్నిటిలో నుండి దేవుడు విడిపిస్తాడని గొప్ప విశ్వాసాన్ని దేవుని విశ్వాస్యత పట్ల మరియు సామర్థ్యం పట్ల కలిగియున్నాడు. (2 కొరింథి 1:9-10).
- ప్రభువుకు సమర్పణ కలిగిన వ్యక్తిగా జీవించాడు మరియు ప్రార్థనాపరుడు. (ఫిలిప్పీ 3:8) (అ.కా. 16:25-26).
- విశ్వాసంలో తండ్రిగా ఉన్నాడు (1 కొరింథి 4:15-16) తిమోతి లాంటి అనేక మంది శిష్యులను తయారు చేశాడు. (అ.కా. 16:1-5).
- అతడు జీవించిన జీవితం ఇతరులకు మాదిరిగా ఉంది. (1 థెస్సలోనికయ 2:4-10).
- దేవుని రాజ్యం కొరకు తన సమయాన్ని జ్ఞానంగా ఉపయోగించుకున్నాడు. అపోస్తలుడైన పౌలు

ఈ భూమ్మీద చాలా సాధించాడు. కొత్త నిబంధనలో పదమూడు పత్రికలు వ్రాశాడు. అనేక సంఘాలు స్థాపించి మూడుసార్లు పరిచర్య ప్రయాణాలను చేశాడు. (అ.కా. 12:25-14:28) (అ.కా. 15:36-18:22) (అ.కా. 18:23-21:14). రోమాకు ప్రయాణం అవ్వడానికంటే ముందు యెరుషలేములో రెండోసారి పరిచర్య చేసిన తర్వాత (అ.కా. 21:15-23:35) (అ.కా. 27:1-28:31). అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగం చేసుకొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు, జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి."(ఎఫెసి 5:15-17).

రాజైన దావీదు :

- దేవున్ని హృదయాన్ని ఎరిగినవాడు మరియు ఆరాధికుడు (అ.కా. 13:22) (కీర్తనలు 63:1-5).
- దేవుని చిత్తాన్ని చేయాలనే బలమైన కోరిక కల్గినవాడు. (కీర్తనలు 143:9).
- సమస్యల గుండా వెళ్తున్నపుడు దేవునిలో తనను తాను బలపరచుకొనుటను నేర్చుకొన్నాడు. (1 సమూ-30:6).
- రాజైన దావీదు గొప్ప ధైర్యము కలిగిన వ్యక్తి ఇశ్రాయేలు ప్రజలకు వారి శత్రుసైన్యాల నుండి అనేక విజయములను అందించినవాడు.
- దేవుడు తన శత్రువుల చేతిలో నుండి తనను విడిపించగల సామర్థ్యం గలవాడని దావీదు గొప్ప విశ్వాసాన్ని కలిగియున్నాడు. దేవుడు తనపక్షముగా ఉన్నపుడు అసాధ్యమైనది ఏదీ ఉండదని అతనికి బాగా తెలుసు. (1 సమూయేలు 17:1-11) (1 సమూయేలు 17:32-51).
- అనేకులకు గొప్ప మాదిరిగాను ప్రేరేపణగాను ఉన్నాడు. రాజైన దావీదు బలమైన సైన్యం మొదట్లో ఇబ్బందులు గల్గినవారు, అప్పులు చేసికొన్నవారు, అసమాధానంగా ఉన్నవారు. (1 సమూ 22:1-2) దావీదు యొక్క ప్రభావం వలన వారు గొప్ప యోధులు గారు శూర కార్యములు చేయువారు గాను మారారు. (2 సమూయేలు 23:8-39).

నెహెమ్యా :

- తన ప్రజల కొరకు గొప్ప హృదయాన్ని కలిగియున్నాడు, కనికరంతో కదిరించబడ్డాడు. (నెహెమ్యా 1:2-4).
- రాజమందిరంలో సుఖవంతమైన జీవితాన్ని యెరూషలేము గోడలు తిర్మించాలనే దేవుడిచ్చిన వాంఛకొరకై త్యాగం చేయడానికి సిద్ధపడ్డాడు.
- ప్రార్థనా పరుడు మరియు విజ్ఞాపన చేసేవాడు. (నెహెమ్యా 1:4-11).
- దర్శనం కలిగిన నాయకుడు - యెరుషలేము గోడలు తిరిగి నిర్మించబడాలనే దర్శనాన్ని దేవుడు అతని హృదయంలో ఉంచాడు. ( నెహెమ్యా 2:12).
- దర్శనం నెరవేర్చుటకు గాను ప్రజలను ఐక్యతగా పనిచేయుట ఆకర్షించేవాడు. (నెహెమ్యా 2:17-18).
- దేవుని నమ్మకత్వాన్ని పూర్తిగా విశ్వసించాడు. (నెహెమ్యా 4:7-9) (నెహెమ్యా 4:14).
- తన యొక్క అధికారాన్ని బట్టి దేవుడిచ్చిన పనిలో నుండి వైదొలగలేదు. దృష్టినిలిపాడు. (నెహెమ్యా 6:1-4).

యోసేపు :
- తన జీవితం గురించి స్పష్టమైన దర్శనాన్ని కల్గియున్నాడు. (ఆదికాండం 37:5-11).
- దైవికమైన గుణాన్ని కల్గినవాడు పాపంచేత శోధించబడినపుడు తలవంచలేదు (ఆది 39:7-12).
- అనేక సంవత్సరాల్లో ఎన్నో శ్రమలు, అన్యాయం, అమ్మివేయుట జరిగినప్పటికి వాటి ద్వారా అతడు శ్రేష్ఠత్వంలోనికి వెళ్లాడు గాని చేదైన వ్యక్తిగా మారలేదు.
- తను ఎక్కడికి వెళ్లినా అక్కడ దయను పొందాడు. (ఆది 39:23).
- దేవుడు సార్వభౌమాధికారం కలిగినవాడని దేవుని ఉద్దేశ్యం తన జీవితంలో నెరవేర్చబడుటకు తనను సమర్పించుకున్నాడు.
- సాత్వికమును మరియు కనికరమును కల్గిన వ్యక్తిత్వం వలన అతని శ్రమలన్నిటిని దాటాడు. (ఆది 45:1-11). దేవుని రాజ్యంలో శ్రమలను జయించుట అనేది ముఖ్య విషయం.
ప్రభావం కలిగిన నాయకుడుగా ఎదుగుటకు గమనించవలసిన కొన్ని ముఖ్య విషయాలు :
1) అందరు గొప్ప క్రైస్తవ నాయకులు దేవుని కొరకు మరియు ప్రజల కొరకు అన్నట్లుగా ప్రత్యేకించబడినట్లు జీవించారు. ఇతరుల కొరకు జీవించుటలో యేసు మనకు ఉదాహరణ. (మత్తయి 20:28). "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తేనాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను." (గలతి 2:20). ఈ ప్రపంచంలో దేవుని రాజ్యం కొరకు గొప్ప వ్యక్తిత్వాన్ని తీసుకువచ్చిన వారు అనగా మదర్‌థెరిస్సా, విలియం కేరి, సాల్వేషన్ ఆర్మీని ప్రారంభించిన విలియం మరియు క్యాథరిన్, విలియం టిండేల్ రేన్‌హడ్ బోంకే లాంటి వారందరూ క్రీస్తు అసాధారణమైన త్యాగాలు చేసిన వారే. విలియం కేరి చెప్పిన మాట. "ఒక మనిషి శక్తిలోని గొప్పతనం అతడు ఎంత లోబడతాడు అనేదానిలో ఉంది."
యేసు చెప్పు, "గోదుమగింజ భూమిలోపడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును, ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడింపవలెను, అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును, ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును." (యోహాను 12:24-26).
2) ప్రభువు మనలను క్రీస్తు యొక్క స్వభావములోనికి మార్చుటకు అవకాశమివ్వవలసిన ఆవశ్యకత : (రోమా 8:28-29) మనం క్రీస్తు స్వభావంలోనికి క్రమక్రమంగా మారుట కోసం మన జీవితంలో పరిశుద్ధాత్మ యొక్క కార్యానికి లోబడాలి. నాయకులంగా అనేకులను ప్రభావితం చేసే మనం, దైవికమైన గుణంలోను ఆత్మ యొక్క ఫలాలలోను ఎదుగుటకు సేవకులముగా, నాయకులముగా ఆసక్తి గల వారైయుండాలి. (గలతి 5:22-23). అప్పుడే మన జీవితాలు ఇతరులకు గొప్ప మార్గదర్శకమౌతుంది. (1 తిమోతి 4:12). ప్రభువుతో అత్యంత సన్నిహితమైన సంబంధాన్ని కలిగియుండుట క్రీస్తు యొక్క స్వభావంలోనికి రావడానికి మూలమైయున్నది. (యోహాను 15:4-5) (కీర్తనలు 63:1-5) (కీర్తనలు 37:4).

3) దర్శనం కలిగిన నాయకునిగా ఉండవలసిన ఆవశ్యకత. (అనగా తన జీవితం పట్ల మరియు సంఘం లేదా పరిచర్య పట్ల దైవ దర్శనం ఏంటో తెలుసుకొనుటకు దేవున్ని వెదకువాడు) ఇతరులతో ఆదర్శనాన్ని స్పష్టంగా పంచుకునే వాడైయుండాలి. (హబక్కూకు 2:1-3) ("Being a leader of vision" అనే పాఠ్యాంశాన్ని చూడండి.) వ్రాసియుంచిన స్పష్టమైన దర్శనాన్ని కలిగియుండుట వలన ప్రజలు సంఘ దర్శనంతో ఆకర్షించబడియుంటారు. నిరంతరం ఆ దర్శనాన్ని గురించి సంఘంతో మాట్లాడుట వలన సంఘం ఆసక్తిగాను మరియు వృద్ధిపొందుతూనే ఉంటుంది. ప్రేమించుట ద్వారా సువార్త పరిచర్య చేసే స్థానిక సంఘాలు వారి సమాజాన్ని క్రీస్తు యొక్క ప్రేమతో రూపాంతరం చేయగలుగుతారు.

4) దైవిక జ్ఞానాన్ని వెదకుట యొక్క ఆవశ్యకత. (జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి మనకు ఎల్లపుడు దైవిక జ్ఞానం కావాలి.) రాజైన సొలోమోనుతో దేవుడు దర్శనంలో ఏమి కావాలని అడిగినపుడు ఇశ్రాయేలు ప్రజలను నడిపించే జ్ఞానం కావాలని అడిగాడు. (1 రాజులు 3:5-13), దైవిక జ్ఞానాన్ని సంపాదించుటను గురించి సామెతల గ్రంథంలో అనేక లేఖన భాగాలున్నాయి. (సామెతలో 3:13) (సామెతలు 16:21) (సామెతలు 19:8). దైవికమైన బోధకులను కలిగియుండుట కూడా మన జీవితంలో జ్ఞానం కలిగి సరైన నిర్ణయాలు తీసుకొనుటకు మూలము. ఇతర పరిపక్వత కల్గిన విశ్వాసుల విషయంలో లెక్క అప్పజెప్పేవారంగా ఉన్నపుడు తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా ఉండడానికి దోహదపడుతుంది. (సామెతలు 11:14) (సామెతలు 15:22).

5) నాయకత్వానికి ముఖ్యమైన మూడు విషయాలు.

- ఏ సమయంలోనైనా ఏది చేయుటకైనా కావలసిన దైవిక జ్ఞానం.
- పరిణామాలు ఎలా ఉన్నా సరైనదే చేయుటకు కావలసిన ధైర్యం.
- పనిని చేయుటకు నిజంగా కావలసిన బలం, అయ్యేంత వరకు అంటుకొని యుండుట.

6) మంచి నాయకులు వారి తరువాత కొనసాగుటకు నాయకులను లేపి వారిని శిష్యులను చేస్తారు. అపోస్తలుడైన పౌలు యౌవన సేవకుడైన తిమోతీకి వ్రాస్తూ, "నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము.'' (2 తిమోతి 2:2).

7. మన జీవితంలోని అన్ని భాగాలలో మనం బలంగా ఉండాలి. మనకు దగ్గరగా ఉన్న లోకప్పు మీదకే మనం తాకగలము. మనం తాకగలిగే లోకప్పులు.

- శారీరకంగా (ఆహారం, విశ్రాంతి, నిద్ర, వ్యాయామం, ఆరోగ్యం).
- ఉద్రేకంగా (మంచి సంబంధాలు, విరుద్ధమైన బావోద్వేగాలను ఎదుర్కొనుట, స్థిరత్వం).
- మానసికంగా (ఒత్తిడిని పరిష్కరించుట, దేవున్ని నమ్ముట, ప్రాధాన్యతలు, రాయబారం).
- ఆత్మీయంగా (ప్రార్థనా జీవితం, ఆరాధన జీవితం, దేవుని వాక్యజ్ఞానం, విశ్వాసం/దేవునిపై ఆధారపడుట)

గొప్ప నాయకుల యొక్క మూడు లక్షణాలు :

- అణుకువ :

ఐగుప్తు బానిసత్వంలో నుండి ఇశ్రాయేలు ప్రజలను బయటికి నడిపించుటకు దేవునిచేత పెంచబడిన మోషే ఈ భూమ్మీద ఉండే మనుష్యులందరికంటే సాత్వికుడు అని పేరు పొందాడు.

(సంఖ్యా 12:3). దేవుని రాజ్యంలో తగ్గించుకున్నవారే గొప్పవారు. మనం ఎంతగా దేవుని యెదుట తగ్గించుకొంటామో అంతగా దేవుడు మనల్ని తన రాజ్యం కొరకు హెచ్చిస్తాడు (యాకోబు 4:10). గర్వం అనేది పడిపోవుటకు దారితీస్తుందని బైబిల్ చాలా స్పష్టంగా చెప్తుంది (సామెతలు 16:18). దేవుడు తన మహిమను ఎవరికి పోనివ్వడు (1 కొరింథి 1:26-31) (1 కొరింథి 10:31). గొప్ప నాయకులు వారు దేవునిపై అణుకువతో ఆధారపడుటను అంగీకరిస్తారు. అయితే అదే సమయంలో తమ్ముబలపరచు క్రీస్తునందు సమస్తము చేయగలమని కూడా వారికి తెలుసు (ఫిలెప్పి 4:13). అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ. "క్రీస్తు యేసునకు కల్గిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను, మరియు ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్న వారిలో గాని, భూమిక్రింద ఉన్నవారిలో గాని, ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను." (ఫిలిప్పీ 2:5-11).

- సేవకుని హృదయాన్ని కలిగియుండుట :

రాజుగా సేవకునిగా యేసు చూపించబడ్డాడు. సేవచేసే సంఘంగా మన సంఘాలు వృద్ధి చెందాలంటే నాయకులంగా మనము ఇతరులకు సేవ చేయుటలో యేసు యొక్క మాదిరిని అనసరించాలి. దేవుని రాజ్యములో ఇతరులకు సేవ చేయువారే గొప్పవారు. (మత్తయి 20:20-28). బైబిల్‌లో ఉన్న గొప్ప నాయకులందరూ నాయకులు అవ్వడానికి ముందు ఇతరులకు సేవచేసిన వారే. రాజైన దావీదు పౌలు రాజుకు సేవచేశాడు (1 సమూ. 13:5). మోషే తన మామ అయిన యిత్రోకు సేవచేశాడు (నిర్గమ 3:1). యెహోషువ ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన దేశంలోనికి తీసుకుపోవడానికి దేవుడు అతన్ని నాయకునిగా చేయుటకు ముందు అతడు మోషేకు నమ్మకమైన సేవకుడు. (యెహోషువ 1:1-9). యేసు చెప్తూ. "మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండని యెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును." (లూకా 16:12). గొప్ప నాయకులు సేవా హృదయాన్ని కలిగి ఇతరుల కోసం బ్రతికారు.

- బోధించబడగలిగే ఆత్మను కలిగియుండుట :

దేవుడు మనపట్ల కలిగియున్న ఉద్దేశ్యమంతా మన జీవితంలో నెరవేర్చబడాలి అంటే మనం బోధించబడగలిగే ఆత్మను కలిగియుండాలి. మనం ఈ భూమ్మీదకు అన్నీ తెలుసుకుని పుట్టలేదు. మనం బోధించబడే ఆత్మను కలిగి ఎంతగా నేర్చుకుంటామో అంతగా మనం ప్రభువుతో నడవగల్గుతాం. కొన్ని తప్పులే చేసే అవకాశం ఉంటుంది. ఫలభరితంగాను మరియు విజయంలోను నడుచుటకు బోధించబడే ఆత్మను కల్గియుండుట యొక్క ఆవశ్యకతను సామెతల గ్రంథం స్పష్టం చేస్తుంది (సామెతలు 9:9) (సామెతలు 12:1) (సామెతలు 19:20). హోషేయ గ్రంథంలో చదివితే "నా జనులు జ్ఞానం లేక నశించిపోతున్నారు" (హోషేయ 4:6) అని చెప్పబడింది. మూడు

రకాలైన మనుష్యులు ఉంటారు. కొందరు ఇతరుల తప్పులలో నుండి చూసి నేర్చుకొంటారు (వారు బోధించబడే ఆత్మ కల్గినవారు) వారు ఇతర దైవిక సలహాలు వింటారు. కొందరు వారి సొంత తప్పుల వల్లనే నేర్చుకుంటుంటారు (వీరు బోధించబడడానికి కష్టతరమైన వారు). మరికొందరు అసలు నేర్చుకోనే నేర్చుకోరు (బోధింపబడని వారు). గొప్ప వ్యక్తులు ఎల్లప్పుడూ నేర్చుకొనే ఆత్మను కల్గి ప్రేమగా ఇతరుల సవరణలను అంగీకరించి ఇతరులు వారికి చెప్పగలిగే విధంగా తెరువబడియుంటారు. దేవుడిచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చుటకు బోధించబడే ఆత్మను కలిగియుండుటే మూలం.

మనం నాయకులను నియమిస్తున్నపుడు నాయకత్వపు పనిలో నేర్చుకొనే ఆత్మను కల్గియున్నారా అనేది గమనించాల్సిన ఆవశ్యకత ఉంది. సహజంగా వ్యతిరేఖతను అనుభవిస్తున్నవారు మనం ఏదైనా సరిచేయడానికి ప్రయత్నించినపుడు సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ కారణం చేత నూతన విశ్వాసులను నాయకత్వ బాధ్యతల్లోనికి తీసుకురావడం మంచిది కాదు. (1 తిమోతి 5:22) (1 తిమోతి 3:6-7).

సేవకులముగా విశ్వాసులందరిని వారు నాయకత్వపు బాధ్యతలు చేపట్టడానికంటే ముందుగా వారు ప్రభువుతో కలిసి నడచుటలో మరియు ఆయనలో భద్రముగా ఉండుటలో నిరంతరం ప్రోత్సాహపరచాలి. (గుణం మొదటిది) బాధ్యతలు అధికమయ్యే కొద్ది పోరాటము మరియు శోధనలు అధికంగానే ఎదుర్కోవలసియుంటుంది. (1 పేతురు 5:8-9). ప్రతి విశ్వాసి విశ్వాసంలో బలవంతులు అవుతూ క్రీస్తులో పరిపూర్ణులు అయ్యి ఆత్మలో జీవించుటను నేర్చుకొనుచు ఇతరులను మొదట ప్రేమించువారై యుండునట్లు ప్రోత్సహించబడాలి. ఈ కారణం చేత ప్రభువు మనలను నడిపించిన వారినే నాయకత్వపు బాధ్యతల్లోనికి నాయకులునుగా చేర్చాలి. (అ.కా. 13:2).

గొప్ప నాయకుల యొక్క ఇతర లక్షణములు : (లేఖన భాగములతో)

1) వారి జీవితంపట్ల దేవుడు కల్గియున్న ఉద్దేశ్యాన్ని తెలుసుకొనగలిగినంత సన్నిహితమైన సంబంధాన్ని వారు దేవునితో కల్గియుంటారు. (కీర్తనలు 37:4) (యిర్మియా 23:10) (యిర్మియా 23:22) (యెషయా 28:29) (సామెతలు 3:5-6) అవేవనగా :

ఎ) ఆరాధించువారు (యోహాను 4:23-24).

బి) ప్రార్థనా వీరులు (2 దినవృత్తాంతములు 7:14) (యెహెజ్కేలు 22:30) ప్రార్థనా జీవితాన్ని కలిగిన వారు (ఫిలిప్పీ 4:6-7) (1 థెస్సలొనికయ 5:17).

సి) నిరంతరం దేవుని వాక్యాన్ని ధ్యానించువారు (యెహోషువ 1:8) (యోహాను 8:31-32) (కీర్తనలు 119:105).

డి) నశించిపోతున్న వారిపట్ల దైవిక హృదయాన్ని కనికరమును కలిగినవారు. (మత్తయి 9:36).

ఇ) పరిశుద్ధాత్మ చేత బాప్తిస్మము పొందినవారు. (ఆత్మ వరాలు, బుద్ధి వాక్యము, జ్ఞాన వాక్యము, విశ్వాస వరము, ఆత్మల వివేచన) (1 కొరింథి 12:7-10).

అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు

పొడవు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను." (ఎఫెసీ 3:16-19).

2. గొప్ప నాయకులు వారి జీవితాన్ని గురించి మరియు సంఘాన్ని గురించి స్పష్టమైన దర్శనాన్ని కలిగి ఇతరులతో ఆదర్శనాన్ని శక్తివంతంగా పంచుకోగలవారైయుండాలి. (హహక్కూకు 2:2-3).

3. వారు బలమైన వారు మరియు ధైర్యంగల వారు. వారి పట్ల దేవుడు కల్గియున్న ప్రణాళికను వదులుకోరు (యెహోషువ 1:6-9).

4. వారు నడిపిస్తున్న వారిని, కాపరిగా ఉన్నవారిని గొప్ప ప్రేమ కలిగి మరియు వారి విషయంలో సమర్పణ కలిగియుంటారు. (యోహాను 21:15-17).

5. వారు పూర్తిగా దేవుని మీద ఆధారపడేవారు మరియు విధేయతతో జీవించేవారు. (సామెతలు 3:5-6) (యిర్మియా 17:7-8) (కీర్తనలు 37:3-5) వారు గొప్ప విశ్వాసము కలిగినవారు (హెబ్రీ 11:1), (హెబ్రీ 11:6-12) దేవునికి అసాధ్యమైనదేదీ లేదని నమ్మేవారు. (లూకా 1:37) మా పట్టణాన్ని దేవుడు త్రిప్ప గల సమర్థుడని మరియు మా సమాజంలోనికి దేవుడు స్వస్థతను మరియు విడుదలను మరియు రక్షణను తీసుకురాగలడని నమ్మేవారు. (అ.కా. 8:4-8).

6. వారు గొప్ప ప్రోత్సాహకులు (అ.కా. 11:22-24) (హెబ్రీ 10:24-25).

7. గొప్ప నాయకులు ఇతరులకు బాధ్యతలు అప్పజెప్పుటకు ఇష్టపడేవారు. వారి నాయకత్వం విషయంలో కదలని వారుగాను క్రీస్తులో వారి స్థానాన్ని ఎరిగిన వారునైయుంటారు. ఇతరులకు కొన్ని బాధ్యతలు అప్పగించడం ద్వారా ఇతరులు చేయలేని మిగతా వాటిని వారు నిర్వర్తిస్తుంటారు. (నిర్గమ 18:14-24) (అ.కా. 6:1-7).

8. వారు పనిని ముగించేవారు. (దేవుడు వారిని పిలిచిన పిలుపును ముగించుటకు అంకితభావం కలవారు). మోషే అంతం వరకూ నమ్మకంగా ఉన్నాడు. యేసు తండ్రి ఏదైతే పనిని ఈ భూమ్మీద అప్పగించాడో దాన్ని ఆయన నెరవేర్చాడు. (యోహాను 4:34) (యోహాను 17:4) (గలతీ 6:9) (హెబ్రీ 10:35-36).

9. వారు చేయుపనియంతటిలోను నిజాయితీగాను మరియు యదార్థముగాను ఉంటారు. వారు మంచి స్వభావం కల్గినవారు. (తీతు 1:5-9).

10. వారు మాదిరిగా ఉంటూ దేవున్ని మహిమపరచే జీవితం అంటే ఏమిటో ఇతరులకు జీవించి చూపుతారు. (1 పేతురు 5:1-4).

11. వారి సమయాన్ని సక్రమంగా వినియోగిస్తారు. పద్ధతిగా పనులు నిర్వహించుటకు తగిన ప్రణాళికలు రూపొందిస్తారు. (సామెతలు 21:5).

12. తరువాత తరం నాయకులను అందించుట కొరకు బోధించుటలో సమర్పణ కల్గియుంటారు. (2 తిమోతి 2:2).

13. ఇతరులలోని సామర్థ్యాన్ని గుర్తిస్తారు. ప్రజల విషయంలో సహనాన్ని కోల్పోరు. ప్రజలకు ఎల్లపుడు లక్ష్యాన్ని, దర్శనాలను కల్గియుండాలని మాట్లాడుతుంటారు. (యిర్మియా 29:11) (సామెతలు 15:23).

14. సమస్త జ్ఞానమునకు మూలమైన దేవుని భయమునందు గౌరవ ప్రధంగా ఉంటారు. (సామెతలు 1:7).

15. జరగవలసిన పనిని పూర్తి చేయుటకు సభ్యుల బృందంతో కలిసి ఆ పనిని పూర్తి చేయువారు.
16. వారి క్రియల విషయంలో బాధ్యతవహిస్తారు. ఒకవేళ తప్పు చేసినప్పుడు దాన్ని వారు గుర్తిస్తారు. (1 యోహాను 1:9).
17. సమీపించగలిగిన వారుగా, పారదర్శకంగా వ్యవహరిస్తారు. వారితో గడిపే వారికి స్వతంత్రంగా ఉంటుంది.
18. ఇతరులపట్ల వారు ధారాళమైన ప్రేమను మరియు కనికరాన్ని కల్గియుంటారు. (యోహాను 13:34-35). పరిచర్య అంటేనే ప్రజలు. ప్రజలను దారాళంగా ప్రేమించుట వల్ల వారు దేవుని దగ్గరకు వచ్చి వారిపట్ల దేవుడు కల్గియున్న ఉద్దేశ్యాలు నెరవేర్చుకోగల్గుతారు. మన జీవితంలోను మరియు పరిచర్యలోను చేసే ప్రతి పనిలో ప్రేమ మూలమైయుండాలి.
19. క్రీస్తు ఉద్దేశ్యం కొరకు వారి జీవితాలను సంపూర్ణంగా సమర్పణతో జీవిస్తారు. (లూకా 9:23-24) (యోహాను 12:24-26) (యెషయా 6:8). వారు అద్భుతమైన ఆత్మ కలిగి క్రీస్తు కొరకు వారికున్న శ్రేష్ఠమైన వాటిని అర్పించే వారైయుంటారు. (దానియేలు 6:3).

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : పది, పదకొండు వారాలు క్రైస్తవ విశ్వాసం యొక్క ఉపదేశాలు మరియు దేవునితో కలిసి నడుచుటలో పరిపక్వత కలిగి ఎదుగుట**

**పది మరియు పదకొండో వారాలకు పరిచయం :-**

విశ్వాసులందరు వారి విశ్వాసంలో బలమైన వారుగా ఎదుగుట చాలా ఆవశ్యకము మరియు క్రైస్తవ విశ్వాసం యొక్క ఉపదేశములను గూర్చి స్పష్టమైన అవగాహన కలిగియుండుట చాలా ముఖ్యం కనుక ఈ తొమ్మిదవ పాఠ్యాంశం చాలా ముఖ్యమైనది. ఈ కారణం చేత ఈ పాఠ్యాంశంను రెండు వారాలు మనం చూడబోవుచున్నాం. ఇందులో భాగంగా శిష్యులను తయారు చేయుట యొక్క ప్రాముఖ్యతను కూడా ఇందులో చూడబోవుచున్నాం.

ఈ పాఠ్యాంశంలో : 1) క్రైస్తవ సంఘంగా మనం నమ్మే ఉపదేశాలను బైబిల్‌లోని సంబంధిత లేఖన భాగాలలో నుండి వాక్య భాగాలు చూడబోవుచున్నాం. 2) క్రైస్తవులు ప్రభువుతో నడుచుటలో పరిపక్వత చెందుటకు కొన్ని మూలాలు మరియు లేఖన భాగాలను చూసి ఈ అంశాన్ని ముగిస్తాము. ఈ అంశానికి సంబంధించి మన విశ్వాసమునకు ఆరు పునాదులు అనే మరో ముఖ్యమైన పాఠ్యాంశాన్ని మీరు హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో ఆరవ అధ్యాయంలో చూడొచ్చు. ఇదే ఈ పాఠ్యాంశంలో ప్రధానమైన బోధనగా ఉండబోతుంది.

హెబ్రీ పత్రికలో మనం చదివితే

“కాబట్టి నిర్జీవ క్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవుని యందలి విశ్వాసమును బాప్తిస్మములను గూర్చిన బోధయు, హస్తనిక్షేపణయును, మృతుల, పునరుత్థానమును, నిత్యమైన తీర్పును అను పునాది మరల వేయక క్రీస్తును గూర్చిన మూలోపదేశమును మాని, సంపూర్ణుల మగుటకు సాగిపోదము.” (హెబ్రీ-6:1-2).

పై లేఖన భాగంలో మన విశ్వాసానికి ఆరు పునాదులను చూస్తాం. 1) నిర్జీవ క్రియలను విడచుట, 2) దేవుని యందలి విశ్వాసం, 3) బాప్తిస్మముల ఉపదేశము (రెండు క్రైస్తవ బాప్తిస్మములున్నాయి ఒకటి నీటి బాప్తిస్మము మరియు రెండోది యేసు ఇచ్చే పరిశుద్ధాత్మ బాప్తిస్మము), 4) హస్తనిక్షేపణ, 5) మృతుల పునరుత్థానము, 6) నిత్యమైన తీర్పు.

ఆరు విశ్వాస పునాదుల ఆటాచ్‌మెంట్‌లో ఈ పునాదులకు సంబంధించి పూర్తిగా వివరింపబడింది. హెబ్రీ 6:1లో మనం చూస్తే క్రైస్తవులు విశ్వాసంలో వృద్ధి చెందుటను గూర్చి ప్రభువులోనికి వచ్చిన తర్వాత పరిపక్వత చెందుటను గూర్చి వ్రాయబడింది. "... సంపూర్ణులమగుటకు సాగిపోదుము." ఈ పాఠంలో ఆఖరిలో క్రైస్తవులు విశ్వాసంలో వృద్ధి చెందుటకు అవసరమైన బైబిల్‌పరమైన మూలాలు మనం చూడబోతున్నాం.

ఈ సమయంలో మన విశ్వాసమునకు ఆరు పునాది సత్యాలను గురించిన బోధలు మీరు మా అటాచ్‌మెంట్‌లో చదువవచ్చు.

నిజమైన వృద్ధి (ఆత్మీయ)కి దేవుని వాక్యాన్ని పఠిస్తూ ధ్యానించుట అవసరమైయున్నది. (యెహోషువ 1:8) (2 తిమోతి 2:15), 1 కొరింథి 2:9-11 లో అపోస్థలుడైన పౌలు పరిశుద్ధాత్మ యిచ్చే జ్ఞానం మరియు ప్రత్యక్షతలను గురించి మాట్లాడుతున్నాడు.

"దేవుడు తన్ను ప్రేమించువారికి ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు."

మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు. ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ శోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవరికి తెలియును?, అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు.

1 కొరింథి 2:13లో అపోస్తలుడైన పౌలు పరిశుద్ధాత్మ బోధించిన విషయాలు మాట్లాడవలసిన ఆవశ్యకతను గూర్చి చెప్తున్నాడు. "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" (1 కొరింథి 2:13).

2 తిమోతి 3:16. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "ప్రతి లేఖనము దైవావేశము వలన కల్గినది" అని చెప్పాడు. ఇక్కడ అపోస్థలుడైన పౌలు పరిశుద్ధ లేఖనాలు ఉత్పన్నమగుటలో వాటి యొక్క గ్రంథకర్తను గూర్చి చెప్తూ పరిశుద్ధాత్మ చేత "కదిలించబడి లేక ప్రేరేపించబడి" వ్రాయబడినవి అంటున్నాడు. కాబట్టి ఆత్మీయ జ్ఞానంలోను మరియు పరిపక్వతలోనూ వృద్ధి చెందుట అనేది దేవుని వాక్య జ్ఞానంలో వృద్ధి చెందుటకు సంబంధించి వుంది. ఆత్మీయ అభివృద్ధి నిజంగా అనుభవించాలి అంటే దేవుని వాక్యంతో సమయాన్ని గడపాలి మరియు ప్రేమ లేకపోవడం, పోటీపడేతత్వం, గొడవపడడం లాంటి అడ్డంకుల నుండి వేరైయుండాలి. కొరింథిలో ఉన్న శారీరక విషయాలను ఎదుర్కొంటూ పౌలు వారు దేవుని వాక్యాన్ని గ్రహించుటలో ఉన్న లోపాన్ని ఎత్తిచూపుతున్నాడు. (బలమైన ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు.) (1 కొరింథి 3:1-3లో చూడండి). అపోస్థలుడైన పౌలు వ్రాస్తున్నపుడు దేవుని వాక్యం చేత పోషించబడుట గురించి ప్రాముఖ్యతనిస్తున్నాడు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది." (2 తిమోతి 3:16-17).

మన క్రైస్తవ విశ్వాసము యొక్క ఉపదేశములను (మనము నమ్మినవి) గూర్చి బోధించుటకు ముందు మన సంఘములలో అనుసరించవలసిన సరైన ఉపదేశములను లేఖనముల సహాయంతో తెలుసుకుంటూ క్రైస్తవునిగా వాటిని సరిచేయాలి. ఖచ్చితంగా సేవకులము మరియు నాయకులము అయినటువంటి మనము బోధించే ప్రతి సందేశం ఉపదేశానుసారం సరైనదేనా కాదా అని అధిక బాధ్యతతో పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

సేవకులముగా లేదా నాయకులముగా మనం బోధిస్తున్న వారిపట్ల స్వచ్ఛమైన ప్రేమను కల్గియుండాలి. మనం బోధించు విషయాలు అనేకులను నిత్యత్వానికి పరిపరి విధములుగా ప్రభావితం చేస్తుంది. సేవకులముగా నాయకులముగా అనేకుల యొక్క ఆత్మీయ మేలులకు మన బాధ్యత కలిగియున్నాము. చెడు దినాల్లో మనం జీవిస్తున్నాము కనుక ఈ లోకంలో ఉంటే ప్రభావాలు మరియు ఇతర ప్రజల యొక్క తప్పుడు సిద్ధాంతాలు దేవుని వాక్యంలో పొందుపరచబడిన పునాది సత్యాలలో నుండి మనల్ని వైదొలగించకుండా జాగ్రత్తపడాలి. దేవుని యొక్క సంకల్పమంతటిని నిరంతరం ప్రకటన చేయాలి. (అ.కా. 20:27). నాయకులముగా మనము మరింత అధిక తీర్పును పొందుదుము. (యాకోబు 3:1). ఈ కారణం చేత సామెతల గ్రంథంలోని జ్ఞానాన్ని సంపాదించుట చాలా ముఖ్యం. "నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము.'' (సామె 4:23). 2 పేతురు 2:1-3లో పేతురు తప్పుడు బోధకులను హెచ్చరిస్తున్నాడు. వారు వారి స్వార్థ ఆపేక్షల కోసం అనైతికమైన మరియు పేరాశ కలిగిన ప్రజల యొద్దకు వెళ్తారు.

"మరియు అబద్ద ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు, మీరు తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు. మరియు అనేకులు వారి పోకిరి చేష్టలను అనుసరించి నడుతురు. వీరిని బట్టి సత్యమార్గము దూషింపబడును. వారు అధిక లోభులై కల్పనా వాక్యములు చెప్పుచు, మీ వలన లాభము సంపాదించుకొందురు. వారికి పూర్వము నుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయదు, వారి నాశనము కునికి నిద్రపోదు.'' (2 పేతురు 2:1-3). మోసపరచే బోధకులు సంఘం ఎలా ఉండాలో నిర్ణయిస్తూ "కడవరి దినములలో'' వారి క్రియలు అధికమౌతాయి అని కొత్త నిబంధన తెలియజేస్తుంది. (1 తిమోతి 4:1) (మత్తయి 24:11).

ఇప్పుడు సరైన ఉపదేశము గూర్చి కొన్ని విషయాలు నేను మీకు చూపిస్తాను.

1. మనం ఎల్లపుడు ఒకే సత్య సువార్తను ప్రకటించాలి. (గలతీ 1:6-9) (1 కొరింథి 15:1-4). ఎప్పుడూ దానికి వేరే సువార్తను జతపరచకూడదు మరియు ప్రకటించకూడదు. మనం విశ్వాసం ద్వారానే నీతిమంతులమవుతున్నాం. అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ, "ధర్మశాస్త్రము చేత ఎవడును దేవుని యెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా నీతిమంతులు విశ్వాసమూలముగా జీవించును (గలతీ 3:11)లో చెప్పాడు.

"... మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల

మూలమునగాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచియున్నాము. ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏ శరీరము నీతిమంతుడని తీర్చబడడు గదా.'' (గలతి 2:16).

2. క్రీస్తులో మనం ఉండుటయే కావలసినదంతా. (కొలస్సీ 1:28) (మత్తయి 6:25) (మత్తయి 6:31-33) అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ. "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను. తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయ చేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణత యందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తుప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను. (ఎఫెసీ 3:17-19). అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ.'' మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.'' (ఎఫెసీ 1:3). క్రీస్తునందు మనం ఏర్పరచబడ్డాం, నిందారహితులము, దేవుని కుటుంబములో కుమారులము దత్తత పొందుటకు ముందే నిర్ణయించబడ్డాం. (దేవుని పిల్లలం - యోహాను 1:12), మనం అంగీకరించబడ్డాం, మనం క్షమించబడ్డాం మరియు పరిశుద్ధాత్మ చేత ముద్రించబడిన వాగ్దానమును పొందాలి. (ఇదే మన నిత్యం ఉండేవారము అనుటకు మొదటి చెల్లుచీటి.) (ఎఫెసీ 1:4-14).

కొలస్సీ సంఘంలో ఉన్న తప్పుడు బోధకులను బట్టి క్రైస్తవ ప్రధాన ఉపదేశాలను తెలియజేస్తూ పౌలు క్రీస్తు యొక్క ప్రభుత్వాన్ని గురించి ఆయన సంపూర్ణత్వాన్ని గురించి దైవత్వాన్ని గురించి నొక్కి వక్కానిస్తున్నాడు.

- తత్వం కాదు క్రీస్తే కావాలి (కొలస్సి 2:1-10) - ఆచారాలు కాదు క్రీస్తే కావాలి (కొలస్సీ 2:11-23). - శరీర క్రియలు కాదు క్రీస్తే కావాలి (కొలస్సి 3:1-11) - అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ. "వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసుక్రీస్తే.'' (1 కొరింథి 3:11) (1 పేతురు 2:4-9).

3) క్రీస్తే సంఘానికి శిరస్సయి ఉన్నాడు, ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయైయున్నది. (ఎఫెసీ 1:22-23) సంఘం (చర్చ్), అనగా నూతనముగా తిరిగి జన్మించిన వారి సమూహము. ఇప్పుడు ఇదే క్రీస్తు సన్నిధిని తెలియజేస్తుంది. సంఘంను (క్రీస్తు శరీరం) పరిశుద్ధాత్మచేత ఆయన నింపియున్నాడు.

విశ్వాసములముగా మనము సజీవమైన రాళ్లవలెయున్నాము (1 పేతురు 2:5), పరిశుద్ధాకు ఆలయమైయున్నాము (1 కొరింథి 6:19) అందరము కలిసి దేవుని సంఘముగా ఏర్పడుచున్నాము. యేసుక్రీస్తు మనకు ప్రధానమైన మూల రాయిగా ఉన్నాడు. (1 పేతురు 2:6-7). సంఘం ఆత్మీయంగా నూతన ఇశ్రాయేలు (1 పేతురు 2:9-10). క్రీస్తు శరీరములో మనం అందరము అవయవములైయున్నాము కనుక మనం ఒకరికొకరము అవసరం. (1 కొరింథి 12:12-28). ప్రతి విశ్వాసి క్రీస్తు శరీరంలో పనిచేయుటకు ఒక పాత్రను కలిగియున్నారు. క్రైస్తవులముగా మనమందరము మన సమాజంలో క్రీస్తు జీవాన్ని, ప్రేమను మరియు ఆయన శక్తిని ప్రతిబింబిస్తూ పరిచర్య చేయవలసిన వారమైయున్నాము. మన సంఘ ఆరాధనల్లో పరిశుద్ధాత్మ నడిపింపును

అనుమతించినపుడు అపుడు ప్రజలు అతి దగ్గరగా క్రీస్తు ప్రేమను మన ఆరాధనలో అనుభవించుట మనం చూడగలం.

4. ఆది సంఘంలో వారందరూ అపోస్థలుల బోధయందు (దేవుని వాక్యం) ఎడతెగకయున్నారు. (అ.కా. 2:38). అనుదినము రక్షణ పొందుచున్న వారిని ప్రభువు సంఘంలో చేర్చుచుండెను. (అ.కా. 2:47). స్వస్థబుద్దిగల ఉపదేశములను బోధించుట అనేది అది సంఘం బహుగా వృద్ధి చెందుటకు మూలమైయున్నది.

5. స్వస్థబుద్ది గల ఉపదేశములు మరియు అన్ని సందేశములు ప్రభువైన యేసుక్రీస్తు మాటలతో అనుకూలించేదిగా ఉండాలని అపోస్థలుడైన పౌలు వ్యక్తీకరిస్తున్నాడు.'' "ఎవడైనను మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క హితవాక్యములను దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక, భిన్నమైన బోధనుపదేశించిన యెడల వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును. వీటి మూలముగా అసూయ, కలహము, దూషణలు, దురనుమానములను.'' (1 తిమోతి 6:3-4).

6. అందరు సేవకులు మరియు నాయకులు చదువుట యందును, అర్థం చెప్పుట యందును లేఖనమును ముఖ్యముగా తమ సొంత జీవితానికి ఆపాదించుకొనువారునైయుండవలెను. అపోస్థలుడైన పౌలు యవ్వన సేవకుడైన తిమోతికి వ్రాస్తూ. "నీ యవ్వనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము. నేను వచ్చు వరకు చదువుటయందును, హెచ్చరించుట యందును, బోధించుట యందును జాగ్రత్తగా ఉండుము. పెద్దలు హస్తనిక్షేపణము చేయగా ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము. నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము, వీటియందే సాధకము చేసికొనుము. నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము. వీటిలో నిలుకడగా ఉండుము, నీవీలాగున చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు.'' (1 తిమోతి 4:12-16).

ఇప్పుడు మా యొక్క సంఘం (అసెంబ్లీస్ ఆఫ్ గాడ్) ఉపదేశములను లేఖన భాగములతో సహా చూపించాలనుకుంటున్నాను. ఈ విషయాలను చిన్న గుంపులుగా కూడి ఎవరో ఒకరు వాక్యభాగాలు చదువుతుండగా నాయకుడు ఈ ఉపదేశాలను వివరించవచ్చు. ఈ ఉపదేశములు మా వెబ్‌సైట్ **www.coh.org.au** లోని పాస్టర్స్ వర్క్‌షాప్ మ్యానివల్ అనే పేజీలో నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

- బైబిల్ :- మేము బైబిల్ గ్రంథాన్ని పరిశుద్ధ గ్రంథంగా నమ్ముతాము. బైబిల్ గ్రంథం 100% దేవుని వాక్యం అని, అన్ని ఉపదేశ సత్యాలను నిర్ణయించే అంతిమ అధికారం ఈ గ్రంథమునకే ఉన్నది అని నమ్ముతాం. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది.'' (2 తిమోతి 3:16-17) (సామెతలు 30:5) (కీర్తనలు 1) (కీర్తనలు 119:105).

- త్రిత్వం (నిత్యదేవుడు) : నిత్యుడగు దైవత్వం యొక్క ఐఖ్యతను సత్యాన్ని మేము నమ్ముతాము. తనంతట తానే ఉన్నవాడు, ఒక్కరే ముగ్గురు వ్యక్తులుగా తన్నుతాను బయలుపరచుకున్నవాడు.

తండ్రి కుమారుడు (యేసు) మరియు పరిశుద్ధాత్మ, కనిపించిన, కనిపించని వాటినన్నింటిని సృజించిన సృష్టికర్త. (ద్వితియో 6:4) (మార్కు 12:29) (మత్తయి 28:19) (ఆది 1:1) (కీర్తనలు 86:9-10) (యెషయా 43:10-11) (యోహాను 1:1-3).

- ప్రభువైన యేసుక్రీస్తు : ప్రభువైన యేసుక్రీస్తును మేము నమ్ముతాం, త్రిత్వంలో రెండో వ్యక్తి (త్రిత్వమైయున్నవాడు) నిత్యనిత్యము దేవుని కుమారుడైయున్నవాడు. పరిశుద్ధాత్మ ద్వారా శరీరదారియై కన్యక మరియ గర్భాన జన్మించాడు. (ఆయన మరియ గర్భంలో పరిశుద్ధాత్మ ద్వారా ప్రవేశించాడు). ఈ భూమ్మీద ఆయన 100% మనిషిగాను 100% దేవునిగాను ఉన్నాడు. (యెషయా 7:14) (మత్తయి 1:23) ఆయన పాపం లేనివాడు అని నమ్ముతాం. (పాపం లేని వాడు ఆయన ఒక్కడే మనుష్యుడు) (హెబ్రీ 7:26, 1 పేతురు 2:22, 2 కొరింథి 5:21), అద్భుతమైన సేవ (అ.కా. 2:22, అ.కా. 10:38) బదులుగా మరణాన్ని అనుభవించుట (హెబ్రీ 9:12), శరీర పునరుత్థానము (లూకా 24:39, 1-కొరింథి 15:4), మహిమ గల ఆరోహణము (అ.కా. 1:9), విజ్ఞాపన చేయుచున్నవాడు (హెబ్రీ 7:25).

- పరిశుద్ధాత్మ : మేము పరిశుద్ధాత్మను నమ్ముతాము. త్రిత్వంలో మూడోవ్యక్తి (త్రిత్వమైయున్నవాడు), తండ్రి యొద్ద నుండి మరియు కుమారుని యొద్ద నుండియు బయలుదేరువాడు, ఒప్పింపజేయుట అనే పనిలో ఎల్లపుడు సంసిద్ధుడైయున్నాడు. (యోహాను 16:7-11), పాపిని నూతన పరచువాడు, పరిశుద్ధ పరచువాడు, మరియు నడిపించువాడు (రోమా 3:14) సర్వసత్యంలోనికి విశ్వాసిని నడిపించువాడు (యోహాను 14:26, యోహాను 16:13). (పరిశుద్ధ పరచుట అనే వెంటనే జరుగునది కాదు క్రీస్తు పోలికలోనికి కొంచెం కొంచెం మారుటకు దేవునికి లోబడుట ద్వారా జరుగుతుంది). (రోమా 12:1-2, 2 కొరింథి 3:18, 1 థెస్సలో 4:3, రోమా 8:29, 1 థెస్సలో 5:23).

- ప్రాయశ్చిత్తం : మానవుని పాప స్థితిలో నుండి జవాబు తన కుమారుని మరణం ద్వారా కలుగుతుందని మేము నమ్ముచున్నాము. ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో శ్రమలు పొంది రక్తమును కార్చి ఈలోక పాపమంతటికి అనగా చేసినవి, ఉన్నవి అన్నిటికి ప్రాయశ్చిత్తం చేశాడు. రక్షణకు మరే మార్గం లేదు.

(2 కొరింథి 5:18-21, గలతీ 1:4, కొలస్సీ 1:20, రోమా 5:9, ఎఫెసీ 1:7, కొలస్సీ 1:14, హెబ్రీ 9:25-28, 1 పేతురు 1:18-20, 1 యోహాను 1:7).

యేసుక్రీస్తు వారు సిలువలో చిందిన రక్తం పాపం లేనిది అది 100% మానవుని పాపమంతటిని క్షమించుటకు సరిపోయినది. మనం చేసిన పాపమునకు యేసు శిక్ష అనుభవించుటకు తనకు తానే అనుమతించాడు, ఫలితంగా పాపపు శిక్ష నుండి విడుదల పొందుటకు ప్రతి మనిషికి ఆయన అవకాశమిస్తున్నాడు. (మరణం నుండి విడుదల). ప్రతి మనిషి ఆలోచించే వయస్సుకు వచ్చిన తర్వాత దేవుని యెదుట పశ్చాత్తపపడి యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి దేవుడిచ్చే క్షమాపణను మరియు నిత్యజీవము అనే వరమును పొందుకొనుటకు ఒక నిర్ణయానికి రావాలి. (యోహాను 1:29, ప్రకటన 1:5 & 5:9).

- మానవుని రక్షణ :- దేవుని యెదుట పశ్చాత్తాపపడి ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసం ఉంచుట ద్వారా ఒక వ్యక్తి రక్షణ పొందుతాడని మేము నమ్ముచున్నాం. ఈ అనుభవాన్ని నూతన

జన్మ (తిరిగ జన్మించుట) అని కూడా అంటారు. (యెహాను 3:3) ఇదంతా పరిశుద్ధాత్మ అప్పటికప్పుడు చేసే పని. ఇందులో నమ్మే పాపి నూతనపరచబడుట, నీతిమంతుడుగా తీర్చబడుట, దేవుని కుటుంబంలోనికి దత్తత చేయబడుట, క్రీస్తు యేసులో నూతన సృష్టిగా మారుట. (2 కొరింథి 5:17) మరియు నిత్యజీవనానికి వారసులగుట. (తీతు 2:11, తీతు 3:5-7, 1 పేతురు 11:23).

- పశ్చాత్తాపము : పశ్చాత్తాపము అంటే మన జీవితంలో ఉన్న అన్ని భాగాల్లో నుండి పాపం నుండి తిరిగి యేసును వెంబడిస్తాను అనే ఒప్పందం. (అ.కా. 2:38, అ.కా. 3:19).

- రక్షణ : రక్షణ అంటే దేవుడిచ్చే బహుమానము మనం సంపాదిస్తే వచ్చేది కాదు. మన మంచి పనుల ద్వారా మానవ ప్రయాస ద్వారా సంపాదించలేనిది. "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయబడ వీలులేదు.'' (ఎఫెసీ 2:8-9).

- సాతాను : సాతాను అనే వ్యక్తి ఉన్నాడని మేము నమ్ముతాము. ఇతని ద్వారానే మానవుడు ప్రభావితం చెంది పడిపోయాడని, ఇప్పుడు ప్రతి విశ్వాసి ప్రభువైన యేసుక్రీస్తుపై కలిగియున్న విశ్వాసమును నాశనం చేయుటకు ప్రయత్నిస్తున్నాడని యెరిగియున్నాము. (ఆది 3:1-15, మత్తయి 4:1-11, లూకా 4:1-13, యాకోబు 4:7, యెహాను 13:2, 1 పేతురు 5:8).

- మానవుడు పడిపోవుట : మానవుడు దేవుని పోలికలోను, రూపంలోను ప్రత్యేకమైన విధంగా దేవుని చేత సృజించబడ్డాడని అయితే తన సొంత తప్పిదం వలన పడిపోయాడని మేము నమ్ముతాం. ఫలితంగా మానవులందరూ నిజమైన నీతి నుండి దూరమై ఆత్మీయ జీవం లేక భ్రష్టులైపోయారు. (ఆది 1:26-28, ఆది 3:1-7, రోమా 15:12-21).

- సంఘం : సంఘం క్రీస్తు యొక్క శరీరం, దేవుని నివాస స్థలం, పరిశుద్ధాత్మ నిలయం, దీని ద్వారా దేవుని సువార్త ఆజ్ఞ నెరవేర్చుటకు నియమించబడింది. ప్రతి విశ్వాసి ఆత్మద్వారానే జన్మించాడు, ప్రజలందరూ కూడుకునే ఒక ముఖ్యమైన విభాగం మరియు మొదట పుట్టినవారు, పరలోకములో లిఖించబడినావుర. (ఎఫెసీ 1:22-23, ఎఫెసీ 2:19-22, హెబ్రీ 12:23).

- నీటి బాప్తిస్మము : తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములో ఒకేసారి నీటిలో మునిగేటటువంటి బాప్తిస్మమును మేము నమ్ముతాం. పశ్చాత్తాపము పొంది క్రీస్తును సొంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించిన ప్రతి వ్యక్తి బాప్తిస్మము పొందవలెను. ఇది యేసు యొక్క మరణములోను, సమాధి చేయబడుటలోను మరియు పునరుద్ధానములోను సాదృశ్యమైయున్నది. ప్రభువైన యేసుక్రీస్తును నమ్మి వెంబడించే కొత్త వ్యక్తి నీట మునిగే బాప్తిస్మమును తీసుకోవలసినది దేవుని వాక్యం ఆజ్ఞాపిస్తుంది. ఒక క్రైస్తవుడు నీటి బాప్తిస్మం తీసుకోవడం అనేది అతని హృదయంలో పొందిన నీతిని మరియు అనుభవిస్తున్న సంతోషాన్ని క్రీస్తు తన కొరకు మరణ పునరుత్థానాల ద్వారా ప్రాయశ్చితమును చేశాడని, ఇప్పుడు బహిరంగంగా నేను క్రీస్తువాడనని నమ్మి ఒప్పుకొని రూఢీ పరచడమే. (మత్తయి 28:19-20, అ.కా. 10:47-48, అ.కా. 2:38-39, రోమా 6:4-5, కొలస్సీ 2:12, మార్కు 16:16).

- ప్రభు భోజనం : రొట్టె మరియు పండ్లతో చేసిన ద్రాక్ష రసంతో కూడిన ప్రభు భోజనాన్ని మేము నమ్ముతాము. ఇది ప్రభువైన యేసుక్రీస్తులో ఆయన స్వభావంలో పాలుపొందుతున్నామనే గురుతును సూచిస్తుంది. (2 పేతురు 1:4), ఆయన పొందిన శ్రమలకు మరియు మరణానికి (1 కొరింథి 11:26) మరియు "ఆయన వచ్చు వరకు" ఆయనను గుర్తు చేసేది. (లూకా 22:14-20, అ.కా. 20:7, మత్తయి 26:26-28) ప్రభు భోజనం రొట్టె ద్రాక్ష రసంతో ఏర్పరచబడినపుడు అది యేసు సిలువలో చేసిన అర్పణను గుర్తు చేస్తుంది. కనుక ఆరాధనలో అది ప్రత్యేకమైనదిగా ఉంటుంది. (1 కొరింథి 11:23-25) (ఇది ప్రభువైన యేసు యొక్క విరువబడిన శరీరానికి మరియు రక్తానికి సాదృశ్యంగా ఉంటుంది.)

- పరిశుద్ధ పరచబడుట : చెడు నుండి ప్రత్యేక పరచబడి దేవుని కొరకు సమర్పించబడుట. ఇది క్రీస్తులో ఉన్న ప్రతి విశ్వాసికి మహిమ కలిగిన సమకూర్పు. పరిశుద్ధాత్మ యొక్క పని ద్వారా యేసు యొక్క రక్తం మరియు దేవుని వాక్యం ద్వారా శుద్ధ హృదయము మరియు పరిశుద్ధత కలుగుచున్నవి. (1 థెస్సలోనికయ 5:23-24). (యోహాను 17:15-19, అ.కా. 15:8-9, 1 థెస్సలో 4:3-5, హెబ్రీ 2:11, హెబ్రీ 10:16-19, రోమా 12:1-2).

- పరిశుద్ధాత్మలో బాప్తిష్మము : పరిశుద్ధాత్మ బాప్తిష్మము అనేది ఒక విశ్వాసి క్రీస్తు కొరకు బలమైన సాక్షిగా ఉండుటకు అతనిపైకి ఇవ్వబడే శక్తినే పరిశుద్ధాత్మ బాప్తిష్మము అని మేము నమ్ముతాము. ఈ అనుభవం అనేది నూతన జన్మకు ప్రత్యేకమైనది మరియు కొంచెం దగ్గరగా ఉండేది. విశ్వాసం ద్వారానే పొందాలి. ఆత్మ యిచ్చు శక్తి కొలది అన్యభాషల్లో మాట్లాడుట ద్వారా ఇది గుర్తించవచ్చు. ఇదే మొదట్లో కనబడే గురుతు. (లూకా 24:49, అ.కా. 1:4-5, అ.కా. 1:8, యోవేలు 2:28-29, అ.కా. 2:1-4, అ.కా. 2:17-18, మార్కు 16:17, అ.కా. 8:15-19, అ.కా. 11:14-17, అ.కా. 19:1-7, మత్తయి 3:11).

పెంతుకోస్తునాడు ఇవ్వబడింది, తండ్రి చేత వాగ్దానం చేయబడింది, యేసు ఆరోహణము తర్వాత పంపబడింది. సర్వలోకంలో సువార్త ప్రకటించుటకు సంఘమునకు శక్తి యివ్వబడింది. విశ్వాసుల క్షేమాభివృద్ధి కోసం (1 కొరింథి 14:4), విశ్వాసుల యొక్క ప్రార్థనా జీవితాన్ని ప్రోత్సాహపరచుటకును మరియు అవిశ్వాసులకు ఒక సూచనగాను ఇవ్వబడింది. (1 కొరింథి 14:22).

- వరములు : 1 కొరింథి 12:7-11లో ఉన్న పరిశుద్ధాత్మ యిచ్చు తొమ్మిది అసాధారణమైన వరములను ప్రస్తుత కాలంలో మేము నమ్ముతాము. (బుద్ధివాక్యము, జ్ఞాన వాక్యము, విశ్వాసవరం, స్వస్థపరచు వరం, అద్భుతములు చేయుట, ప్రవచన వరం, ఆత్మల వివేచన, నానా విధ భాషలు, భాషలకు అర్థం చెప్పుట). అలాగే క్రీస్తు పరిచర్య కొరకు ఇచ్చే 5 వరాలను కూడా మేము నమ్ముతాము. ఎఫెసీ 4:11-13, (అపోస్తులులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు మరియు బోధకులు).

అలాగే తండ్రి ఇచ్చే మరికొన్ని వరములు కూడా ఇందులో ఉన్నవి, ప్రవచించుట, హెచ్చరించుట, ఇచ్చుట, నాయకత్వం, కృపచూపుట, పరిచర్య మరియు బోధించేవరం. (రోమా 12:3-8) సహకరించుట మరియు నిర్వహణ అనే వరాలు కూడా ఉన్నాయి. (1 కొరింథి 12:28) మనం ఎన్నడూ మరచిపోకూడని విషయం మనం జీవితంలో ఏది చేసినా అది ప్రేమతోనే చెయ్యాలి. (అపోస్తులుడైన పౌలు 13వ అధ్యాయం 1 కొరింథిలో దీన్ని గూర్చి చెప్పాడు.) (రోమా 12:9-2)లో చూడండి.

- దైవిక స్వస్థత : లేఖనాలు బోధిస్తున్న వాటికి అనుగుణంగానే, మన శరీరాలు కాపాడబడాలని అనారోగ్యం నుండి, రోగాల నుండి స్వస్థత పొందాలని మన పరలోకపు తండ్రిని మేము విశ్వసిస్తాము. (యెషయా 53:5), ప్రభువైన యేసుక్రీస్తు ప్రాయశ్చిత మరణం మరియు విజయవంతమైన పునరుత్థానం ద్వారా సంపాదించిన విమోచనా ఆశీర్వాదాల్లో శరీర స్వస్థత కూడా ఒక భాగమని మేము నమ్ముతాం. ఇది విశ్వాసుల ధన్యత మరియు మన పరలోకపు తండ్రి చేసిన సమసిపోని వాగ్దానం కనుక విశ్వాసంతో దీని కొరకు సమీపిస్తాం. (నిర్గమ 15:26, కీర్తనలు 103:3, మత్తయి 8:16-17, 1 పేతురు 2:24, యాకోబు 5:14-15, మార్కు 16:17-18, యోహాను 14:12-14).
- క్రీస్తు రెండవ రాకడ : వెయ్యేండ్ల పరిపాలనకు ముందే ప్రభువైన యేసుక్రీస్తు సాక్షాత్తు ఆయనే వ్యక్తిగతంగా తన ప్రజలను తన కొరకు సమకూర్చుకొనుట వస్తాడు అని మేము నమ్ముతున్నాం. ఈ శుభప్రదమైన నిరీక్షణ కలిగి అత్యంతో ఆశక్తికి ఎదురుచూస్తూ ఆయన పరిశుద్ధుడు కనుక ఆయన వచ్చినపుడు ఆయనను ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండవలెనని మేమును పరిశుద్ధతను కలిగియుంటున్నాము. (1 థెస్సలోనికయ 4:15-18).
యేసుక్రీస్తు శారీరకంగా, దృష్యమైన విధంగా ఈ భూమ్మీదకు ఆయన రాజ్యస్థాపనకై మళ్లీ వస్తాడు. ఇది లేఖనాలలో చెప్పబడని సమయంలో జరుగుతుంది. (మత్తయి 24:36).
- ఎత్తుబడుట (ప్రవచనం) : నిజ విశ్వాసులు ఎత్తబడుటను గూర్చి రకరకాలైన వేదాంత వివరణలు ఉన్నాయి.
- శ్రమ కాలానికి మధ్యలో వెయ్యేండ్ల పరిపాలనకు ముందు : ఏడేండ్ల గొప్ప శ్రమ కాలంలో 42 నెలల తర్వాత (1,260 రోజులు) విశ్వాసులు ఎత్తబడతారు అని ఒక వాదన. ఇందులో ఎత్తబడుట మరియు రెండవ రాకడను వేరు వేరుగా వివరిస్తారు.
- శ్రమ కాలానికి ముందు వెయ్యేండ్ల పరిపాలనకు ముందు : మహా శ్రమ కాలానికి ముందే విశ్వాసులు ఎత్తబడతారు "మహా ఉగ్రత దినమునకు ముందే" (ప్రకటన 6:17), ఎత్తబడుట మరియు రెండవ రాకడ రెండూ వేర్వేరు సంభవాలు అని వీరు చెప్తారు. ఇందులో విశ్వాసులు మహా ఉగ్రతను అనుభవించాల్సిన వారు కాదు గనుక దానికంటే ముందే విశ్వాసులు ఎత్తబడతారు అంటారు.
ప్రభువైన యేసుక్రీస్తు యొక్క రక్షణను స్వతంత్రించుకొంటారు. (1 థెస్సలోనికయ 5:9). మత్తయి 24 ను ప్రకటన గ్రంథంలోని 6వ అధ్యాయం యొక్క వెలుగులో చదివితే ఎత్తబడుట అనేది శ్రమకాలానికి మధ్యలో జరుగుతున్నట్లు అర్థమౌతుంది. (మత్తయి 24:31). ప్రకటన 6:12లోను మరియు మత్తయి 24:29లో చెప్పిబడిన సృష్టి విపత్తుల తర్వాత, మహా ఉగ్రత దినముకంటె కొంచెం ముందుగా ఇది జరిగేటట్లు తెలుస్తుంది. (ప్రకటన 6:17).
శ్రమకాలానికి ముందే (వివరణ), ప్రకారం విశ్వాసులందరూ అబద్ధపు క్రీస్తు అధికారంలోనికి రావడానికి ముందే ఎత్తబడుట జరుగుతుంది. (ప్రకటన 4:1). ఎందుకంటే మొదటి ముద్రను జయించువానిగా మరియు మొదటి ముద్రతో మహా శ్రమకాలాన్ని ఆరంభించువానిగా వారు అతన్ని చూస్తున్నారు. (ప్రకటన 6:1)
వెయ్యేండ్లకు ముందు శ్రమకాలానికి ముందు కొందరు ఎత్తబడుట : వీరి అభిప్రాయం ప్రకారం మహాశ్రమకాలానికి ముందు కొందరు విశ్వాసులు ఎత్తబడతారు. సిద్ధంగా లేనివారు హతసాక్షులుగా

మారి వారి విశ్వాసాన్ని నిరూపించుకోవాలి. ఇందులో ఎత్తబడుట మరియు రెండవ రాకడ రెండూ కూడా వేర్వేరు విషయాలు.
వెయ్యేండ్లకు ముందు శ్రమకాలం తర్వాత : వీరి అభిప్రాయం ప్రకారం విశ్వాసులు అందరూ మహాశ్రమకాలం తర్వాత ఎత్తబడతారు. ఇందులో ఎత్తబడుట మరియు రెండవ రాకడ రెండూ ఒకటే. విశ్వాసులు రక్షింపబడుటకే గాని, శ్రమలు అనుభవించుటకు కాదు గనుక ఈ అభిప్రాయం అంతగా అంగీకరించబడుట లేదు.
'ఆఖరి సంఘటనలు' అనే విషయానికి సంబంధించి ఎత్తబడుటను గూర్చిన సమయం ఎప్పుడో తెలియజేసే మరికొన్ని వేదాంత వాదనలు కూడా ఉన్నాయి.
- వెయ్యేండ్ల పరిపాలన : యేసు ప్రభువు వారు రెండవ రాకడలో వచ్చినపుడు వెయ్యేండ్లు ఈ భూమి మీద పరిపాలిస్తాడని మేము నమ్ముచున్నాం. (జెకర్యా 14:5, దానియేలు 7:22, ప్రకటన 5:9-10, కీర్తనలు 96:10-13, ప్రకటన 20:1-10).
- దుష్టులకు శిక్ష విధించుట : దుష్టులు నిత్య నిత్యము శిక్షించబడుట (అంటే శాశ్వతమైన హింస అని మేము నమ్ముతున్నాం). వారు దేవుని ప్రేమను హేళన చేసి కావాలని వ్యతిరేఖించారు. వారి రక్షణ కోసం శిలువలో ఆయన కుమారుని గొప్ప త్యాగమును వ్యతిరేఖించారు. (రోమా 6:23, మత్తయి 25:46, మత్తయి 13:49-50, లూకా 12:47-48, 2 థెస్సలోనికయ 1:8-9 ప్రకటన 20:11-15). సాతాను మరియు వాని దూతలు ఇంకా ఎవరి పేర్లైతే జీవ గ్రంథంలో వ్రాయబడియుండ లేదో వారందరు మండుచున్న అగ్ని గుండంలో పడవేయబడుదురు. ఇది రెండవ మరణం. అని మేము నమ్ముతున్నాం. (ప్రకటన 19:20, ప్రకటన 20:10-15).
- క్రొత్త భూమి క్రొత్త ఆకాశం : "మనయాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాం. వాటియందు నీతి నివసించును. (2 పేతురు 3:13, ప్రకటన 21, 22 అధ్యాయాలు).
- పునరుత్థానం : యేసుక్రీస్తు వారు సిలువలో చనిపోయిన 3 రోజుల తరువాత మహిమ గలిగిన శరీరంతో మృతులలోనుండి శారీరకంగానే పునరుత్థానుడయ్యాడని మేము నమ్ముచున్నాం. ఒక రోజున విశ్వాసులమైన మనం క్రీస్తు నందు నిద్రించినపుడు మహిమా శరీరం గలవారమై శారీరకంగా పునరుత్థానమును పొంది పరలోక రాజ్యంలో సిద్ధపరచిన తీర్పును, బహుమానములను పొంది అక్కడే దేవునితో నిరంతరము జీవిస్తాము. (లూకా 24:36-40, మొదటి కొరింథి 15:42-44, యోహాను 20:26-28, యోహాను 21:4, లూకా 24:15).

ఆఖరి పునరుత్థానము వెయ్యేండ్ల పరిపాలన తర్వాత యేసును వ్యతిరేఖించినవారు పొందునది. వారు వారి శరీరముతో ఉన్నపుడు చేసినదానికి తీర్పు పొందెదరు. ఈ తీర్పు తరువాత క్రీస్తును వ్యతిరేఖించిన వారు (ప్రాణాత్మ శరీరములతో సహా) అగ్ని గుండంలో పడద్రోయబడుదురు. (ప్రకటన 20:13-14).

ఆఖరి పునరుత్థానములో రెండు రకాలైన ప్రజలు శిక్ష పొందుటకు కాక జీవపునరుత్థానంలోనికి వచ్చెదరు. వారెవరనగా యేసు చెప్పిన దక్షిణ దేశపు రాణి మరియు నినెవె ప్రజలు. వీరికి యేసు చేసిన ప్రాయశ్చిత్త బలియర్పణ గురించి ప్రత్యక్షత లేదు కనుక రక్షణ కొరకు దేవున్ని విశ్వసించలేదు. మరియు రెండవ వారు ఎవరనగా క్రీస్తు ఈ భూమ్మీద

వెయ్యేండ్లు పరిపాలిస్తున్నపుడు చనిపోయిన నీతిమంతులు (యేసు ప్రభువు రాకడకు ఇశ్రాయేలు దేశం యొక్క రక్షణ కూడా ఒక కారణమే). (లూకా 11:31-32).

- సృష్టి :- భూమి ఆకాశములు మరియు జీవము కలిగిన ప్రతిది మానవునితో సహా ఆది కాండంలో చెప్పబడినట్లు దేవుని యొక్క ప్రత్యేకమైన సృజనాత్మకమైన కార్యములు మరియు సృష్టి ఆరంభం మొదలుకొని వచ్చిన భౌగోళిక మార్పులన్ని వాటి వాటి జాతులలో వచ్చిన మార్పులను బట్టి జరిగినవి.

ఇప్పుడు మనం ఈ తొమ్మిదోవ పాఠ్యాంశాన్ని క్రైస్తవులందరు ప్రభువుతో నడుచుటలో వృద్ధి చెందుటకు ముఖ్యాంశాలను మరియు క్రమశిక్షణలను చూసి ముగించుకుందాం. “సంపూర్ణులమగుటకు సాగిపోదము...'' (హెబ్రి 6:1).

1. నూతన క్రైస్తవులందరు వారు క్రీస్తులోనికి వచ్చిన తరువాత దేవునితో సరైన విధంగా నిలుచుటకు ఆదారమేమిటో స్పష్టంగా గ్రహించునట్లు వెంటనే చర్య తీసుకోవడం చాలా ముఖ్యం.

వారు తెలుసుకోవలసినవేవనగా.

ఎ) విశ్వాసము ద్వారా వారు నీతిమంతులయ్యారని వారు ఇప్పుడు దేవునితో సమాధానపడ్డారని తెలుసుకోవాలి. (రోమా 5:1-2).

బి) వారు యేసుక్రీస్తు నందలి విశ్వాసం ద్వారా కృప మూలంగా రక్షణ పొందారని వారు సంపాదించినది కాదని తెలుసుకోవాలి.

సి) నిత్య జీవమనేది వారు పశ్చాత్తాపపడి యేసును వారి హృదయాల్లోనికి జీవితాల్లోనికి ప్రభువుగా రక్షకునిగా అంగీకరించినపుడు. దేవుడు వారికిచ్చే ఉచిత వరమే. (ఎఫెసీ 2:8-9, రోమా 6:23, యోహాను 1:12, రోమా 3:21-28).

డి) ఎప్పుడైతే యేసుక్రీస్తునందు విశ్వాసముంచారో అప్పుడే వారు దేవుని దృష్టిలో నీతిమంతులుగా ప్రకటించబడ్డారు. ఆయన నీతి వారికి ఆపాదించబడింది. (2 కొరింథి 5:21).

విశ్వాసులమైన మనం మరెప్పుడూ కూడా మన సొంత నీతిక్రియల ద్వారా దేవుని ప్రేమనూ మరియు అంగీకారాన్ని మరియు నీతిని సంపాదించడానికి ప్రయత్నించకూడదు. (యెషయా 64:6, గలతి 3:1-3, గలతి 5:4). క్రీస్తు మన జీవితాలను మార్చడానికి ఆయన పనికి ఎల్లప్పుడు మనం అనుమతించాలి. పరిశుద్ధాత్మ యొక్క ప్రభావం క్రింద వుంటూ శరీర క్రియలను వ్యతిరేఖించే వారమై యుండాలి. జయ జీవితాన్ని జీవించుటకు పరిశుద్ధాత్మ శక్తితో నింపి మనకు సహకరిస్తాడు. కాబట్టి క్రైస్తవులంగా దేవునితో మనకున్న సంబంధంలో భద్రత కలిగి నేరారోపణ లేని జీవితాన్ని జీవించగలం (రోమా 8:1). హెబ్రియులకు రాసిన పత్రికలో దేవుడు విశ్వాసులకిచ్చిన ఒక గొప్ప వాగ్దానమున్నది. “నిన్ను ఏ మాత్రమును విడువను నిన్ను ఎన్నడును యెడబాయను అని ఆయనే చెప్పెను గదా కాబట్టి ప్రభువు నాకు సహాయకుడు నేను భయపడను నరమాత్రుడు నాకేమి చేయగలడు. అని మంచి ధైర్యముతో చెప్పగలవారమైయున్నాం.'' (హెబ్రి 13:5-6).

2. నిరంతరము దేవుని వాక్యంతో మన మనస్సును నూతనపరచుకొనుట (రోమా 12:2) : దేవుని వాక్యాన్ని నిరంతరము ధ్యానిస్తు మన జీవితాలకు ఆపాదించుకోవల్సిన ఆవశ్యకత (యెహోషువ 1:8, కీర్తనలు 1:1-3) పూర్తిగా భక్తిహీనత కలిగిన లోకంలో చెడువిషయాలు బహిర్గతమైన లోకంలో దేవుని వాక్యంలోని వాగ్దానాలను మరియు సత్యములను ఇంతకు ముందు ఎన్నడూలేని

విధంగా నిరంతరము ధ్యానించడం చాలా ముఖ్యం. వినువారు మరియు ఆ చొప్పున చేయువారు రెండూ ముఖ్యమని యేసు ప్రభువు వారే చెప్పారు. (మత్తయి 7:24-27). దేవుని వాక్యమును బయటకి చెప్పుట విశ్వాసంలో అధికంగా ఎదుగుటకు ముఖ్యమైయున్నది. (రోమా 10:17).

3. ఆత్మ యందు నడవడం నేర్చుకొనుట :- క్రీస్తు వంటి స్వభావంలో ఎదుగుటకు ఆత్మ యందు నడుచుకొనుట నేర్చుకోవడం చాలా ముఖ్యమైనది. మన పాత స్వభావము పని చేయకుండా ఉండునట్లు చూసుకోవాలి. (శరీర క్రియలు) క్రీస్తులో మనకు ఇవ్వబడిన నూతన జీవాన్ని కలిగి నడువాలి. అనగా నవీన పురుషున్ని ధరించుకోవాలి. (కొలస్సి 3:12-14) విశ్వాసులముగా ఇతరులతో ప్రేమగా నడుచుకొనే సామర్థ్యం మనకుంది. "మనకను గ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో క్రుమ్మరింపబడియున్నది." (రోమా 5:5) అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "సహోదరులారా మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి అయితే ఒక మాట స్వాతంత్ర్యమును శరీర క్రియలకు హేతవు చేసుకొనక ప్రేమ గల్గిన వారై ఒకనికొకడు దాసులైయుండుడి. ధర్మశాస్త్రమంతయు నిన్నువలే నీ పొరుగు వానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది. అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి. నేను చెప్పునదేమనగా ఆత్మానుసారంగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్చను నెరవేర్చరు. శరీరం ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధంగా ఆపేక్షించుచును. ఇవి ఒకదానికొకటి వ్యతిరేఖముగా ఉన్నవి కనుక మీరేమి చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మ చేత నడిపింపబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారు కారు. (గలతి 5:13-18).

4. నిరంతరం దేవున్ని మన జీవితాల్లో ముందుంచుట : విధేయతను వ్యక్తిత్వముగా ఎన్నుకొని జీవించుట (యేసు చెప్పింది అలాగే చేయుట) మనకు ఏది అవసరమో అది దేవునికి బాగా తెలుసు. ఆయన మార్గములు మన మార్గములకంటే ఎంతో ఎత్తైనవి (యెషయా 55:8-9). ప్రభువును మన జీవితంలో మొదటిస్థానంలో ఉంచినపుడు మన ప్రతి అవసరము తీరుస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. (మత్తయి 6:31-33) విధేయత కలిగిన వ్యక్తిత్వం అనేది విశ్వాసులముగా దేవుని ఆశీర్వాదాలు జీవితంలో చూచుటకు మూలం. (యెషయా 1:19).

5. చిన్న పిల్లల వంటి విశ్వాసంతో ప్రభువును నమ్ముట నేర్చుకోవాలి : నిరంతరం మన జీవితంలో శాంతిని కల్గియుండుటకు మూలం ఇది. (యెషయా 26:3-4). మరియు దేవుని ప్రణాళిక ఉద్దేశ్యములు నెరవేర్పులోనికి రావడం చూడగలం. (కీర్తనలు 37:3-5) (సామెతలు 3:5-6). నిరంతరము ప్రభువును నమ్మి మన పట్ల ఆయన కలిగియున్న ప్రణాళికను వెంబడించుటకు సమర్పణ కలిగియున్నపుడు మనము అధికముగా ఫలిస్తాము. (యిర్మియా 17:7-8). విశ్వాసపు అడుగులు వేసినపుడు (హెబ్రీ 11:1), సహజంగా అసాధారణంగా ఉన్న వాటిని దేవుడు మనకు సాధ్యపరచుటను మనం చూడగలం. "దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు." (లూకా 1:37).

6. ఆరాధన ద్వారా దేవుని హృదయాన్ని మరియు దైవిక కోరికలు తెలుసుకోగలము : (కీర్తనలు 37:4) దావీదు రాజు అనేక కీర్తనలు రచించిన ఆరాధికుడు (కీర్తనలు 63:1-5) అతను ఒక్కడే దైవగ్రంథంలో దేవుని హృదయానుసారుడు అని పిలువబడ్డాడు. (అ.కా. 13:22) ఆరాధన దేవుని హృదయానికి మనల్ని కలిపి మన పరిస్థితుల్లోనికి దేవుని సన్నిధిని ఆహ్వానిస్తుంది. (కీర్తనలు 22:3). హృదయాన్ని కదిలించే ఆరాధన యొక్క ప్రాముఖ్యతను మరియు ఆత్మలోను

సత్యముతోను దేవున్ని ఆరాధించుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి యేసు చెప్పాడు. (యోహాను 4:23-24). ఆరాధన ద్వారా ఇతరుల పట్ల క్రీస్తు కలిగియున్న కనికరాన్ని మనం పొందగలం. ఆరాధన మరియు ప్రార్థన ద్వారా దేవుని ఔన్నత్యంపై దృష్టిపెట్టుట ద్వారా మన పరిస్థితుల్లో గొప్ప అద్భుతాలను మనం చూడగలం. (అ.కా. 16:25-26).

7. మనము చేయునదంతటిలో దేవున్ని కలుపుకొనుట (ప్రార్థనా జీవితాన్ని కల్గియుండుట) (1 థెస్సలో 5:17) మనం చేయు ప్రతీ దానిలోనూ మన ప్రార్థన ద్వారా దేవున్ని కలుపుకుపోయినపుడు మనం సరైన నిర్ణయాలు తీసుకోగలము మరియు చింత లేకుండా జీవించగలం. (ఫిలిప్పీ 4:6-7). ప్రార్థనలో ఎడతెగకుండా ఉండుట మన జీవితాల్లో అద్భుతాలు చూడటానికి మూలం. (లూకా 18:1-8). మన ప్రార్థనలు మనకు దేవుని చిత్తమైనపుడు వాటన్నిటికి ఆయన జవాబులు ఇవ్వడానికి ఆయత్తంగాను మరియు సామర్థ్యం కలిగినవాడునైయున్నాడు. (1 యోహాను 5:14-15) (మార్కు 11:22-24).

8. ప్రభువును నిజముగాను వ్యక్తిగతంగాను తెలుసుకొనుటకు నిత్యము సమయాన్ని కేటాయించాల్సిన ఆవశ్యకత : (2 పేతురు 3:17-18). నిత్యమూ ఆయన సన్నిధిలో ఒంటరిగా సమయాన్ని గడుపుటకు సమయాన్ని కేటాయించుట ద్వారా ఆయనను అధికంగా తెలుసుకోగలుగుతాము (కీర్తనలు 46:11). (యోహాను 15:4-5). యేసును అధికముగా తెలుసుకుంటూ ఆయన ప్రేమను అత్యంత దగ్గరగా అనుభవించుటయే విశ్వాసులముగా మన యొక్క ప్రధానమైన బాధ్యతయై ఉన్నది. ప్రభువుతో విలువైన సమయాన్ని గడిపినపుడు చిన్న చిన్న సమస్యలకు కదలించబడని కారణంగా ఉంటాము. (లూకా 10:38-42). అపోస్థలుడైన పౌలు వ్రాసూ. "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణత యందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారిస్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను." (ఎఫెసీ 3:17-19).

9. ప్రేమ గల స్థానిక సంఘంలో నాటబడవలసిన ఆవశ్యకత : మనం విశ్వాసంలో బలపడాలి అంటే ఇతర విశ్వాసులతో సహవాసాన్ని కలిగియుండుట చాలా ముఖ్యం. మనం జీవితంలో బహుగా ఫలించాలి అంటే ఆరోగ్యకరమైన వాక్యానుసారమైన సంఘంలో నాటబడి అనుసంధానం చేయబడుట చాలా ముఖ్యం. (కీర్తనలు 92:13-14) సాతాను నిరంతరం విశ్వాసుల యొక్క విశ్వాసాన్ని నాశనం చేయుటకు మరియు క్రుంగదీయుటకు ప్రయత్నిస్తుంటారు, (1 పేతురు 5:8-9) కనుక ప్రభువుతో వారి నడకలో వారిని ధైర్యపరచగల మిగతా క్రైస్తవులతో సహవాసం కలిగియుండుట చాలా ముఖ్యం. ముఖ్యంగా విశ్వాసులు గొప్ప శ్రమల గుండా వెళ్తున్నపుడు ఇది అవసరం. (హెబ్రీ 10:23-25). దేవుడు మనకిచ్చిన లక్ష్యాన్ని ఇతర విశ్వాసులతో మరి కలిసి ఉన్నపుడే నెరవేర్చగలం. ఇతర పరిపక్వత కలిగిన విశ్వాసులతో మనం సహవాసం చేసినపుడు మంచి నిర్ణయాలు తీసుకోవడానికి దైవికలైన సలహాలు పొందవచ్చు. (సామెతలు 11:14). ఇతర విశ్వాసులతో మనం సంబంధం కలిగియున్నపుడు ఈ దినాల్లో లెక్క అప్పజెప్పుటకు దోహదపడుతుంది. ఎందుకంటె మనం చెడుదినాల్లో నివసిస్తున్నాం (2 తిమోతి 3:1-5).

10. దైవికమైన స్నేహితులను కలిగియుండుట ఆవశ్యకము :- అవిశ్వాసులతో అసమానముగా ఉండుట కంటె దేవుని ఉద్దేశ్యాలు మన జీవితంలో నెరవేర్చబడుటకు ప్రభువుతో మన నడకలో మనల్ని ప్రోత్సాహపరిచే మంచి స్నేహితులను కలిగియుండుట చాలా ముఖ్యం. మంచి వ్యక్తులతో సహవాసం చేయుటను గూర్చి చెడు వ్యక్తులతో సహవాసం మంచి నడతను చెడగొట్టుటను గూర్చి బైబిల్ చాలా విషయాలు మాట్లాడుతుంది. (సామె 12:26) (సామె 13:20) (1 కొరింథి 15:33) (2 కొరింథి 6:14-16). మనం పక్షిరాజుల వలె పైకి ఎగురవలెనంటె దర్శనం మరియు లక్ష్యమును కల్గిన మంచి దైవిక స్నేహితులు అవసరం.

11. ఈ భూమ్మీద మన జీవితం ఒక యాత్రవంటిది అని ఎరిగి నిత్యత్వాన్ని మనస్సులో ఉంచుకొని ఎల్లప్పుడూ జీవించాలి : నిత్యత్వాన్ని మనస్సులో ఉంచుకొని మన జీవితాన్ని జీవించుట చాలా ముఖ్యం పరలోకములో సంపదను కూర్చుకొనుటకు మనకు ఒకే ఒక్క జీవితం ఉన్నది (మత్తయి 6:19-21). మన పట్ల దేవుని చిత్తమేదో ఎరిగి ఈ భూమ్మీద మన సమయాన్ని సరైన విధంగా ఉపయోగించడం నేర్చుకోవాలి.

అపోస్తలుడైన పోలు వ్రాస్తూ, 4 దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనండి. ఇందు నిమిత్తము మీరు అవివేకులో కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి." (ఎఫెసీ 5:15-17). ఈలోక ఆశలు మరియు ఐహిక విచారములు దేవుడు మనల్ని ఎందుకొరకు పిలిచాడో ఆ పని నుండి బయటకు లాగే విధంగా మన హృదయంలో చొరబడనియ్యకుండా జాగ్రత్త తీసుకోవాలి. సాతాను ఎల్లప్పుడు తాత్కాలికమైన వాటి మీదకు మన దృష్టిని మళ్లించి మనం ఆత్మీయ ఫలాలు ఫలించకుండా చేయ ప్రయత్నిస్తాడు. (మార్కు 4:18-19). క్రీస్తు కొరకు అంకితభావం కలిగిన సమర్పణ కలిగిన జీవితం వలన మన జీవితాల్లో బహుగా ఫలించుట మనం చూడగలం. (యోహాను 15:16) (యోహాను 12:24-26) (లూకా 9:23-25) (గలతీ 2:20). మనందరికి ఒకే జీవితం బహుమానంగా ఇవ్వబడింది దానితోనే ఈ భూమ్మీద నిత్యత్వ మార్పులు తీసుకురావాలి. ఒకరోజు దాటిపోయింది అంటే మళ్లీ తిరిగిరాదు. నిత్యత్వాన్ని మనస్సులో కలిగి మనం జీవించినపుడు మన సమయాన్ని, తలాంతులను మరియు మన అవకాశాలను ఉపయోగించుకొనుటలో, మనం జీవించే జీవిత విధానంలో ప్రభావాన్ని చూపిస్తుంది. అంతేకాక నశించిపోతున్న వారి విషయంలో దృష్టి కలిగి నరకానికి వెళ్లకుండా దేవుని రాజ్యాన్ని స్వతంత్ర్యంచుకునేటట్లు సువార్త ప్రకటించాల్సిన ఆవశ్యకతను గుర్తిస్తాం (సామెతలు 11:30).

12. దేవుడు పిలిచిన పిలుపును నెరవేర్చుటకు శక్తినిస్తాడని ఆయనపై ఆధారపడాలి. (2 కొరింథి 3:5) : ఏది చేయుటకు దేవుడు మనల్ని పిలిచాడో అది నెరవేర్చుటకు దేవుడు శక్తినిస్తాడు. మనకున్న సహజ సిద్ధమైన సామర్థ్యాన్ని, అవకాశాలను చూసుకొని దేవుడు మన ద్వారా, మన మూలముగా చేయాలనుకుంటున్న కార్యాలను మనం హద్దులు ఏర్పరచవద్దు. దేవుడు మనకప్పజెప్పిన పనిని చేయుటకు మనం పరిశుద్ధాత్మ శక్తిపై ఆధారపడాలి. యేసు కూడా ఈ భూమ్మీద తాను చేయవలసిన పరిచర్య కొరకు పరిశుద్ధాత్మ శక్తిపై ఆధారపడ్డాడు. (అ.కా. 10:38). మన బలహీనతలో ఆయన శక్తి పరిపూర్ణం చేస్తుంది (2 కొరింథి 12:7-10). మనం

చేయుపనులన్నిటిలోను దేవుని శక్తిపై ఆధారపడుట చాలా ముఖ్యమైన విషయం. ఈ విధంగా ఆయన బలముతో మరియు శక్తితో అధిక శ్రమ లేకుండానే మన పనిని సులువుగా ముగించగలం. (1 కొరింథి 2:2-5) (జెకర్యా 4:6) (1 పేతురు 4:11).

13. క్రీస్తువంటి స్వభావంలో వృద్ధి చెందుటకు మనలో పరిశుద్ధాత్మ జరిపే కార్యానికి లోబడియుండాలి. (ఆత్మ ఫలం). అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను.'' (రోమా 8:21-29). క్రైస్తవ నడక అంతయూ క్రీస్తు స్వరూపములోనికి క్రమక్రమముగా ఎదుగుటయే ఫలితంగా ఈ లోకంలో ఉప్పువలెను మరియు వెలుగువలెను ఉండాలి. యేసు చెప్పినట్లు - "మీరు లోకమునకు ఉప్పయియున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేని వలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యుల చేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు.'' (మత్తయి 5:13).

"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి.'' (మత్తయి 5:16).

మన జీవితాన్ని మనం జీవించే విధానము అనేకుల మీద గొప్ప ప్రభావాన్ని ముద్రిస్తుంది. అనేక మందికి మన జీవితమే వారు చదివే నిజమైన బైబిల్. క్రీస్తు సారూప్యతలో వృద్ధి పొందుతూ మన చుట్టూ ఉన్న వారిపై ప్రభావాన్ని తీసుకురావాలంటే ప్రభువు మన జీవితాల్లో క్రమక్రమంగా మార్పు తెచ్చుటకు మనం అనుమతించుట వలన జరుగుతుంది.

పరిశుద్ధాత్మ మనలను ఒప్పింపజేసినపుడు వెంటనే స్పందించి పశ్చాత్తాపపడుట ద్వారా మనము క్రీస్తు సారూప్యతలోనికి మారి వృద్ధి చెందగలం. (1 యోహాను 1:9). పరిశుద్ధాత్మ యొక్క నడిపింపుకు మరియు మార్గనిర్దేశానికి మనం నిత్యం స్పదించుట వలన ప్రభువుతో పరిపక్వత కలిగి ముందుకు సాగగలం. (యోహాను 14:26) (యోహాను 16:13).

14. పశ్చాత్తాప హృదయాన్ని కలిగియుండుట (ఇతరులతోను మరియు దేవునితోను చిన్నపాటి లెక్క కలిగి యుండాలి.) పశ్చాత్తాప హృదయాన్ని కలిగియుండుట ద్వారా దేవునితో మన సహవాసపు మార్గం స్పష్టంగా ఉంటుంది. పశ్చాత్తాప పడని పాపములు ప్రార్థనకు జవాబురాకుండా ఆటంకపరుస్తాయి. (కీర్తనలు 66:18-19). మనల్ని బాధించిన వారిని కూడా క్షమించవలసిన ఆవశ్యకతను గూర్చి యేసు కూడా చెప్పాడు. (మార్కు 11:25). అప్పుడే పరలోకమందున్న మన తండ్రి మన అపరాధములను క్షమిస్తాడు. మన విషయములో దోషులైన వారిని మనం క్షమించడానికి మనం సిద్ధంగా లేనపుడు పరలోకపు తండ్రి కూడా మన అపరాధములను క్షమించడు. (మార్కు 11:26). దేవునిలోను మరియు ఇతరులతోను చిన్న చిన్న లెక్కలు కల్గియుండుట వలన మనం సమృద్ధి జీవాన్ని అనుభవించగలము దేవునితో సన్నిహిత సంబంధాన్ని కలిగియుండగలం. (ఆయన సన్నిధిలో సంపూర్ణ సంతోషం కలదు) మరియు ఇతరులతో ఆరోగ్యకరమైన సంబంధాలు కల్గియుండగలం.

15. దేవుడు మనలను పిలిచిన పనిలో మన వరములను మరియు తలాంతులతో ఆయన్ను సేవించుట : ప్రతి విశ్వాసికి ఒక ప్రత్యేక పరిచర్య ఉంది. “మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలను చేయుటకై.” (ఎఫెసీ 2:10) ఇతరులకు మరియు క్రీస్తు శరీరానికి ఆశీర్వాదకరముగా ఉండుటకై దేవుడు ప్రతి విశ్వాసికి విశిష్టమైన వరములను మరియు తలాంతును ఇచ్చియున్నాడు. మిగతా విశ్వాసులతో మనం కలిసి పనిచేసినపుడు (జత చేయబడి) ఈ లోకంలో సంఘం ప్రభావాన్ని చూపిస్తుంది. దేవుని రాజ్యం వృద్ధి చెందడం కూడా మనం చూడగలం. (ఎఫెసీ 4:16) క్రీస్తు శరీరానికి మనమందరము అవసరము కనుక మనమందరము నమ్మకముగా మన వరములను మరియు తలాంతులను ఉపయోగించి ఆయన ఉద్దేశ్యములు మరియు ప్రణాళికలు అనుసరించాలి. (మత్తయి 25:14-23) అపోస్థలుడైన పౌలు వ్రాసన్తూ, “ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములపై యున్నాము. మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమైయున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము, పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగియుందుము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.” (రోమా 12:4-8).

16. ఇతరులను ప్రేమిస్తూ మరియు క్షమిస్తూ నిరంతరం జీవించునట్లు ఎన్నుకొనుట : (శ్రేష్ఠమైనది ప్రేమయే) క్రైస్తవులముగా ప్రజలను అగాపే అనే హద్దులు లేని ప్రేమతో ప్రేమించగలిగే సామర్థ్యాన్ని కలిగియున్నాము. “పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.” (రోమా 5:5). పొరపాడుటలను వెంటనే పరిష్కరించుకొనుట వలన ఇతరుల పట్ల మృదువైన మరియు ప్రేమ గలిగిన హృదయాన్ని కలిగియుండుటకు దోహదపడుతుంది. అంత్య దినములలో ఆయన రాకడకు ముందు అనేకులు అభ్యంతపడి, ఒకరినొకరు అప్పగించుకొనుచు మరియు ఒకరినొకరు ద్వేషించుకొందురు అని యేసు చెప్పాడు. (మత్తయి 24:10). మనం ఎల్లపుడు ఇతరులను క్షమించుటకు ఆయత్తంగా ఉండాలి మరియు మన కోపం సూర్యుడస్తమించుటకు ముందే సమాధానపడాలి. (ఎఫెసీ 4:26), “అపవాదికి చోటిచ్చుటలో” మనం వ్యతిరేఖించాలి. (ఎఫెసీ 4:27). పొరపాటులను మన హృదయంలో అలాగే ఉంచుకొని పరిష్కరించబడని కోపంతో అలాగా పడుకోకూడదు. ఇతరులను క్షమించుటను గూర్చి, మన శత్రువులను మరియు మనం స్వార్థం కొరకు వాడుకున్న వారిని కూడా క్షమించమని యేసు ప్రాముఖ్యంగా మాట్లాడాడు. అప్పుడే ఈలోకంలో ఉన్నవారికి మనం మాదిరిగా ఉండగలము. (లూకా 6:27-28) (మత్తయి 5:43-45). యేసు చెప్తూ, “మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను.” (యోహాను 13:34-35). మనం ఇతరులకు చేయు ప్రతీది ప్రేమ చేత నడిపింపబడవలెనని అపోస్థలుడైన పౌలు కూడా తెలియజేశాడు. (1 కొరింథి 13:1-8).

17. మనం గతం యొక్క ఓటములను, అన్యాయాలను మరియు బాధాకరమైన వాటిని గుర్తు చేసుకుంటూ వాటిలోనే ఉండడాన్ని వ్యతిరేఖించాలి అప్పుడే దేవుడు భవిష్యత్‌లో మనపట్ల కలిగియున్న ప్రణాళికలను సులభంగా హత్తుకోగలం. జీవం మరియు సమృద్ధి జీవం.
గతం యొక్క నిరుత్సాహాలు, ఓటములు దేవుడు మనపట్ల కల్గియున్న భవిష్యత్ ప్రణాళికల్లోనికి మనల్ని వెళ్లనీయకుండా ఆపటాన్ని మనం అనుమతించకుండా వ్యతిరేఖించాలి. మన గతం యొక్క ఓటములను గూర్చి ఆలోచించుట వలన ప్రస్తుతాన్ని మనం మార్చలేము. అంతేకాకుండా గత అనుభవాల్లోనే జీవిస్తూ ఉంటే దేవుడు మన కొరకు సిద్ధం చేసిన భవిష్యత్ ప్రణాళికల్లోనికి ప్రవేశించలేము. అపోస్థలుడైన పౌలు క్రీస్తులోనికి రాకముందు ఎన్నో పొరపాట్లు చేశాడు. అయితే పౌలు వ్రాస్తూ, "పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునైయున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను. (1 తిమోతి 1:12-15).
పశ్చాత్తాపముతోనే బ్రతుకకూడదు అని అపోస్థలుడైన పౌలుకు తెలుసు. తనపట్ల దేవుని ప్రణాళికలు నెరవేర్చాలని, తన గతాన్ని వెనుకకు పెట్టి దేవుడు తన కొరకు సిద్ధపరచిన భవిష్యత్ ప్రణాళికలన్నిటిని సొంతం చేసుకోవాలని తనకు తెలుసు. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "ఇది వరకే నేను గెలిచితిననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుట లేదు గాని, నేను దేని నిమిత్తము క్రీస్తు యేసుచేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను. సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను, అయితే ఒకటి చేయుచున్నాను, వెనుక ఉన్నవి మరచి (లక్ష్యపెట్టక) ముందున్న వాటి కొరకై వేగిర పడుచు క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను." (ఫిలిప్పీ 3:12-14).
మనం మన గత చేదు అనుభవాలను ఓటములను విడిచిపెట్ట దానికి సిద్ధమయితే దేవుడు మన గతాన్ని ఒక సందేశంగా చేస్తూ మన జీవితాన్ని మార్చివేయగలడు. రాజైన దావీదు వ్రాస్తూ "నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు. సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచన్నాడు కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు. పక్షిరాజు యౌవనమువలె నీ యౌవనము క్రొత్తదగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు." (కీర్తనలు 103:2-5).
18. సరైన ఆత్మతో, పరిశుద్ధాత్మతో ఎల్లప్పుడు నింపబడియుండుట : మనం ఎల్లప్పుడు పరిశుద్ధాత్మతో నింపబడుట చాలా ఆవశ్యకము, అప్పుడే ఇతరులకు పరిచర్య చేయుటలోను మరియు సాక్ష్యమిచ్చుటలోను శక్తిని కలిగియుందుము. మనం నిత్యం మనలో నుండి యిస్తుంటాము కనుక మళ్లీ మనము పరిశుద్ధాత్మతో నింపబడుచుండాలి. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "మరియు మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు, అయితే ఆత్మపూర్ణులైయుండుడి." (ఎఫెసీ 5:18).
19. బోధింపబడగలిగే ఆత్మను కలిగియుండుట. (ఇతరులు మన జీవితంలోనికి మాట్లాడేటట్లు అనుమతించుట). బోధింపబడగలిగే ఆత్మను కలిగియున్నపుడు ప్రభువుతో నడుచుటలో వేగంగా

వృద్ధి చెందగలం. మరియు తప్పుడు నిర్ణయాలు కూడా తక్కువగా తీసుకుంటాం. ఇతరులు మన జీవితంలోనికి మాట్లాడుటకు మనం అనుమతించగలిగితే అప్పుడు మనం నిర్ణయాలు తీసుకునేటపుడు శ్రేష్ఠమైన నిర్ణయాలు తీసుకోగలము. ఇతరుల ఆలోచనలను స్వీకరించుటకు, బోధను వినుటకు సిద్దమనస్సు కలిగియుండుట యొక్క ఆవశ్యకతను గురించి సామెతల గ్రంథం స్పష్ఠంగా మాట్లాడుతుంది. (సామెతలు 11:14) (సామెతలు 15:22) (సామెతలు 19:20) (సామెతలు 23:12). పరిపక్వత గల బోధకులు మనకు నేర్పించేవారుగా ఉన్నపుడు ప్రభువుతో నడుచుటలో వేగంగా వృద్ధిపొందగలం. అనేక సంవత్సరాలుగా ప్రభువుతో నడుచుట ద్వారా వారు వారి అనుభవాల ద్వారా నేర్చుకున్న విషయాలు మనం నేర్చుకొనవచ్చు. (2 తిమోతి 2:2).

20. ఆఖరిగా, క్రైస్తవ జీవితం అంటే ఒక్కమాటలో ప్రభువుతో సహవాసం చేయుటయే. యేసుపట్ల మన ప్రేమ ప్రధానమైన విషయం అయినపుడు ఇతరుల పట్ల కూడా గొప్ప ప్రేమ కలిగియుండగలం. ప్రభువుతో మనకుండే సంబంధం ద్వారానే దేవుని ఉద్దేశ్యాలు, ప్రణాళికలు బయలుపరచబడతాయి. (సామెతలు 3:5-6), (కీర్తనలు 37:23). ప్రభువుతో నడుచుటలో మనం మతస్థులము మారిపోకుండా జాగ్రత్తపడాలి. తప్పక ఆచారాన్ని బట్టి కట్టుబడి ఉండుట మానివేయాలి. మనం చేసే ప్రతి మంచి పని క్రీస్తులో సన్నిహిత సంబంధం ద్వారా కలిగే కనికరం, ఆయన్ను ఆరాధించుటలో నుండి బయటకు వచ్చేవైయుండాలి. కట్టుబాట్లను బట్టి మనం ఇతరులకు చేసినపుడు దేవుడు విశ్వాసులపట్ల కల్గియున్న సంపూర్ణ సంతోషాన్ని అనుభవించలేము. (యోహాను 10:10). దేవుని ప్రేమతోను మరియు సంపూర్ణ సంతోషముతోను మనము నింపబడినపుడు (ఆయన సన్నిధిలో) ఇతరులకు సహకరించుటకు, సేవచేయుటకు గొప్ప సంతోషముగా బావిస్తాము. (మత్తయి 20:28).

ప్రభువుతో నడవడం అంటే ఏమిటో యేసు ఒక్కమాటలో సులభంగా చెప్పాడు.

"నీవు నీ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ," (మార్కు 12:30).

"రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ, వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను." (మార్కు 12:31).

పరిపక్వతలో వృద్ధి చెందుటను గూర్చి అపోస్థలుడైన పేతురు వ్రాసిన ముఖ్య విషయాన్ని చూపించి నేను ముగిస్తాను. (ఆత్మ ఫలం విషయంలో - గలతీ 5:22-23). విశ్వాసిగా జ్ఞానంలో, "ఆ హేతువు చేతనే మీ మట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు, సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానము నందు ఆశానిగ్రహమును, ఆశా నిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి, ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవ జ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండా చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి, గ్రుడ్డివాడును దూరదృష్టిలేనివాడునగును. అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు." (2 పేతురు 1:5-10).

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : పన్నెండవ వారం**
**ఆరోగ్యకరమైన సంఘం యొక్క గుణములు / మన ఆరాధనల్లో దేవుని శక్తిని అనుభవించుట**
**పన్నెండవ వారానికి పరిచయం :-**

స్థానిక సంఘ సహవాసం యొక్క ప్రాముఖ్యతను గురించిన ఒక భాగాన్ని మనం ఇప్పుడు ప్రారంభిస్తున్నాం. విశ్వాసులందరూ బైబిల్ పరమైన స్థానిక సంఘ సహవాసంలో నాటబడుట వలన ప్రభువుతో జీవించుటలో వృద్ధినొందుతూ వారికి దేవుడిచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చుటకు ప్రోత్సాహపరచబడతారు. (ఎఫెసీ 2:10) ఇతర విశ్వాసులతో సంబంధం కల్గియుండుట చాలా ముఖ్యమైన విషయం అని బైబిల్ స్పష్టంగా తెలియజేస్తుంది. అప్పుడే ప్రభువుతో నడచుటలోనూ మరియు అధికంగా ఫలించుటలోను వృద్ధినొందగలం. (హెబ్రీ 10:23-25) (కీర్తనలు 92:13-15) (1 యోహాను 1:7).

ఈ వారం మన కోర్సులో ఆరోగ్యకరమైన సంఘం యొక్క లక్షణాలను మరియు మన సంఘ ఆరాధనల్లో దేవుని శక్తిని అనుభవించుట యొక్క ప్రాముఖ్యతను చూద్దాము. విశ్వాసులమైన మనకు యేసుక్రీస్తు నామములో గొప్ప శక్తియు మరియు అధికారము ఇవ్వబడ్డాయి. (మార్కు 16:17-18). స్థానిక సంఘాలు మన సమాజంలో మార్పును తీసుకురాగల సామర్థ్యాన్ని కలిగియున్నాయి. ప్రజల జీవితాలను రూపాంతరం చేయుటకు సువార్తలో గొప్ప శక్తియున్నది. సంఘంలో ప్రేమగల విశ్వాసులు పరిపక్వత గల శిష్యులు సువార్తను ప్రకటించాలనే దర్శనాన్ని కలిగిన వారు సమాజానికి నిరీక్షణను మరియు రూపాంతరతను తీసుకురాగలరు. ఆది సంఘంలోని విశ్వాసులు ఇతర విశ్వాసులలో సహవాసం కలిగియుండుట వలన అధికవృద్ధిని వారు చూశారు. అ.కా. 2:42లో ఆది సంఘం అంతగా వృద్ధి చెందుటకు దోహదపడిన ప్రధాన విషయాలు వ్రాయబడ్డాయి.

"వీరు అపోస్థలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుట యందును ఎడతెగకయుండిరి."

ఈ లేఖన భాగంలో ఆది సంఘం యొక్క విశ్వాసులు :-

1) అపోస్థలుల బోధయందు ఎడతెగక ఉన్నారు. (దేవుని వాక్యంలో)
2) ఇతర విశ్వాసులలో ఒకే విధమైన సహవాసాన్ని కలిగియున్నారు.
3) అందరూ కలిసి అనుదినము మిగతా విశ్వాసులతో ప్రభువు భోజనంలో పాలుపొందారు.
4) బలమైన సమర్పణతో కూడిన ప్రార్థనా జీవితాన్ని కలిగియున్నారు.

ఇక్కడ మనం చూస్తున్న ఆది సంఘపు క్రీస్తు అనుచరులు పెంతుకోస్థునాడు పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందారు. (అ.కా. 2:1-4), వీరు దేవునితో ఐక్యతలోను మరియు ఒకరితో ఒకరు సహవాసమును కలిగియున్నారు. దేవునితో సహవాసం చేయుటకు వారు "ఎడతెగక" అపోస్థలుల బోధయందును (వాక్యంలో) మరియు ప్రార్థనలో కొనసాగిరి. ఇతరులతో సహవాసం చేయుటకు ఒకరితో ఒకరు రొట్టెవిరుచుటకు సమర్పణ కలిగియున్నారు. కాబట్టి ఆది సంఘంలో ఇతరులతో సహవాసం చేయుట ముఖ్యమైన విషయంగా ఉంది. ఈ వారం పాఠ్యాంశంలో ఇతరులతో సహవాసం కలిగియుండాల్సిన ప్రాముఖ్యతను మరియు బైబిల్ పరమైన ఆరోగ్యకరమైన స్థానిక సంఘంతో అనుసంధానం కలిగియుండుటను గూర్చి చదువుబోతున్నాము. స్థానిక సంఘ కుటుంబంతో

భాగంగా ఉండుట ద్వారా ప్రేమను మరియు పోషనను పొందుటకు క్రీస్తు శరీరంలో అనుసంధానం కలిగి ప్రభువుతో నడుచుటకు ఉపయోగపడుతుంది. ఇతర విశ్వాసులతోను మరియు ఆత్మీయ అధికారంలో ఉన్న వారితో బాధ్యతాయుతంగాను మరియు లెక్క అప్పజెప్పేవారముగాను ఉండుట ద్వారా క్రైస్తవులు వారి విశ్వాసం బలంగా ఉండగలరు. (1 పేతురు 5:5) (హెబ్రీ 13:17) మనం ప్రభువుతో బలంగా నడవాలి అంటే ఇతర విశ్వాసులతో సహవాసం కలిగియుండుట చాలా ముఖ్యం. నిజమైన శత్రువు అనగా సాతాను ఒకడు ఉన్నాడని వాడు విశ్వాసుల యొక్క విశ్వాసాన్ని నాశనం చేయుటకు యత్నిస్తున్నాడని బైబిల్ స్పష్టంగా చెప్తుంది. అపోస్థలుడైన పేతురు వ్రాసూ, "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మింగుదునా అని వెదకుచు తిరుగులాడుచున్నాడు. లోకమందున్న మీ సహోదరలయందు ఈవిధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి, విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి." (1 పేతురు 5:8-9).

సంఘం అనేక విషయాల్లో మన కుటుంబాన్ని పోలియుంటుంది. తండ్రి ఒక సేవకునివలె తన భార్యతో కలిసి తమ పిల్లలకు దేవుని వాక్యాన్ని బోధిస్తూ విజయవంతమైన క్రైస్తవ జీవితాన్ని గురించి తెలియజేస్తారు. కొంతమందికి వారి సంఘమే వారికి కుటుంబంగా ఉంటుంది వేరే కుటుంబం లేకపోవడం వలన కాబట్టి ఇతర విశ్వాసులతో అనుసంధానం కలిగియుండుట వలన ప్రభువుతో మన నడకలో వృద్ధి చెందుటకు పోషించబడుటకు మరియు ప్రోత్సాహపరచబడుటకు ఉపయోగపడుతుంది. కాబట్టి విశ్వాసులందరూ క్రైస్తవులందరితోను సంబంధాన్ని కలిగియుండుట ముఖ్యం. ఇతర విశ్వాసులతో కలుసుకోవడం వలన సామూహికమైన ఆశీర్వాదాలు పొందగలరు. యేసు చెప్తూ.

"ఏలయనగా ఇద్దరు, ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను." (మత్తయి 13:20). అన్ని సంఘాలు రకరకాల సంప్రదాయాల్లో ఉన్న ప్రజలను సందించే వారైయున్నారు. సంఘం అభివృద్ధి చెందుటకు గృహకూడికలు లాంటి అనేక పద్ధతులు ఉన్నప్పటికి విశ్వాసులందరూ పరిపక్వత గల శిష్యులుగా తయారవుటకు ప్రధాన దృష్టి వహించాలి. (మత్తయి 28:19-20) (కొలస్సీ 1:28) (2 తిమోతి 2:2).

వచ్చేవారం మన పాఠ్యాంశంలో పరిపక్వత గల నాయకులను తయారు చేయుట గృహకూడికలను వృద్ధి చెందించుట గురించి చూడబోవుచున్నాము. ఎందుకనగా ప్రజలకు సువార్త ప్రకటించుటకు ఇది మంచి మార్గము. ప్రభువు మన స్థానిక సంఘాలను తనదైన శైలిలో నిర్మించునట్లు మనం అనుమతించాల్సిన ఆవశ్యకత. ఆది సంఘం గొప్ప ఐఖ్యతను (అ.కా. 2:46) మరియు వృద్ధిని (అ.కా. 5:14) ప్రభువు రక్షణ పొందిన వారిని అనుదినము సంఘంలో చేర్చుట వలన అనుభవించింది. (అ.కా. 2:47). అంతేకాదు ఆది సంఘంలో నిరంతరం జరుగుతూ వచ్చిన అద్భుతాలు కూడా ఉన్నాయి. (అ.కా. 5:16). ఆది సంఘం ఐఖ్యత, యదార్థమైన ప్రేమ, దేవుని శక్తిని అనుభవించుట అనే వాటిని గుణాలుగా కలిగియున్నది. స్థానిక సంఘము మరియు గృహ సహవాసములు ఎలా ఆరోగ్యకరమైన సంఘంగా మెలగాలో ఆది సంఘమే ఒక ప్రధానమైన మాదిరిగా నిలుస్తుంది.

నేను బోధించబోయే విషయాలు పెద్ద సంఘాలకు మరియు చిన్న గృహ సంఘాలకు కూడా

అవసరమైన విషయాలు. సంఘం యొక్క ఆకారం ఎలా ఉన్నా ప్రస్తుతం మనం దృష్టిపెట్టవలసినవి - 1) క్రీస్తు కొరకు ఆత్మల సంపాదన 2) పరిపక్వత గల శిష్యులను చేయుట, 3) ప్రజలను సిద్ధపరచి పరచర్యలోనికి పంపుట, 4) సహవాసంలో ఉండే వారందరూ భాగస్థులమని, పరామర్శించబడుతున్నామని భావించగలగాలి. తప్పిపోయిన గొఱ్ఱె ఉపమానం ద్వారా ప్రతి వ్యక్తి దేవునికి ముఖ్యమనే విషయాన్ని యేసు తెలియజేశాడు. (లూకా 15:4-7).

చిన్న గుంపులుగా కూడుకొనుట ద్వారా విశ్వాసులకుండే సేవకుని అవసరాలు తీర్చబడతాయి. సామూహికంగా జరిగే ఆరాధన (వారందరూ దేవాలయంలో ఏకంగా ఆరాధించేవారు) ఆరాధన ఆది సంఘమునకు ప్రాముఖ్యమైన విషయం అయినప్పటికి గృహ కూడికల ద్వారా ఇంటింటా రొట్టె విరుచట ద్వారా విశ్వాసులు మిగతా క్రైస్తవులతో సహవాసం చేయడానికి వీలైంది. (అ.కా. 2:46).

ఆది సంఘంలో ఉన్నవారు దేవునిలోను అలాగే ఇతరులతోను సన్నిహిత సంబంధాన్ని కలిగియుండుట ద్వారా "ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను." (అ.కా. 2:47). అపోస్తలుల గ్రంథంలో మనం చూస్తే ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము సంఘంలో చేర్చుతున్నాడు. కాబట్టి మన సంఘాలలో మనం చేసే ప్రతిదానిని ప్రభువు చేత నడిపించబడి చేయుట ఎంత ముఖ్యమో చూడండి. (సామెతలు 3:5-6) (సామెతలు 16:3) (సామెతలు 16:9) (కీర్తనలు 37:3-5) విశ్వాసులు దేవుని పట్ల ఇతర విశ్వాసుల పట్ల యదార్థమైన ప్రేమ కల్గియున్నారు కనుక ఆది సంఘంలో అంత గొప్ప ఐక్యత ఉండడం మనం చూస్తాం. (వారందరూ ఏకమనస్కులై సమిష్టిగా ఉన్నారు.) (అ.కా. 2:46) (4:32) సహోదరులు ఐఖ్యత కలిగియున్నపుడు దేవుడు ఆశీర్వాదం అక్కడ ఆజ్ఞాపిస్తాడని బైబిల్ స్పష్టంగా చెప్తుంది (కీర్తనలు 133:1-3).

ఇప్పుడు ఈ వారం మన పఠనకు పునాదిగా ఉండబోయే కొన్ని లేఖన భాగాలను చూపించబోవుచున్నాము. అపోస్తలుల కార్యాల్లో ఆది సంఘం వృద్ధి చెందుటకు కారణమైన లేఖన భాగాలు.

"పేతురు మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి మీరు మూర్ఖులగు ఈ తరము వారికై వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. వీరు అపోస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టెవిరచుట యందును ప్రార్థన చేయుట యందును ఎడతెగకయుండిరి. అప్పుడు ప్రతి వానికిని భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములను సూచక క్రియలును అపోస్తలుల ద్వారా జరిగెను. విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వీరు తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి. మరియు వారేకమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు,

దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను.'' అ.కా. 2:38-47.

"విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు, వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను. ఇదియుగాక అపోస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందును అధికముగా ఉండెను. భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెలతెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి. వారు ప్రతివానికి వానివాని అక్కరకొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపోయెను.'' (అ.కా. 4:32-35).

"అప్పుడు పండ్రెండుగురు అపోస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు. కాబట్టి సహోదరులారా, ఆత్మలోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారికి ఈ పనికి నియమింతుము. అయితే మేము ప్రార్థనయందును వాక్య పరిచర్య యందును. ఎడతెగక యుందుమని చెప్పిరి. ఈ మాట జనసమూహమంతటికి ఇష్టమైనందున .... దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను, మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి'' (అ.కా. 6:2-5&7).

"కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి. అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా, అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్దకేకలు వేసి వారిని వదిలిపోయెను, పక్షవాయువు గలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను.'' (అ.కా. 8:4-8)

పై లేఖన భాగాల ద్వారా ఆది సంఘం అతివేగంగా వృద్ధి చెందుటకు దారితీసిన కొన్ని సూత్రాలను మనము చూడొచ్చు.

ఆది సంఘము మనం చూసినపుడు ఈ లేఖన భాగాల్లో మనకు కనబడే విషయాలు :

1. నిజమైన మారుమనుస్సుకు దారి తీసిన సువార్త ప్రకటన : సంఘముగా నశించిపోతున్న వారికి సువార్త ప్రకటించుటలో ఆసక్తిగా పనిచేయుట చాలా ప్రాముఖ్యం మరియు క్రైస్తవులు ఆత్మలను సంపాదించేవారుగా వారిని తయారు చేయుట మీద దృష్టిపెట్టాలి. దేవుని రాజ్యం ఈ భూమ్మీద విస్తరించుట మనం చూడాలంటే ఎడతెగని ప్రార్థన యందు వాంఛకలిగియుండాలి, సాతాను కార్యాలను ఎదుర్కోవాలి, అద్భుతాలు జరగాలనే ఎదురుచూపు ఉండాలి. మరియు సువార్తీకరణ చేయుటపట్ల రగిలే హృదయాన్ని కల్గియుండాలి. సంఘముగా మన సమాజంలోనికి సువార్తను తీసుకువెళ్లి రక్షింపబడని వారికి సువార్త ప్రకటించే వారముగా ఉండాలి. యేసు చెప్పాడు. "సర్వలోకాని వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి.'' (మార్కు 16:15).

2. ఆది సంఘంలో నీటి బాప్తిస్మము అనేది ప్రాముఖ్యమైన పాత్రను కలిగియున్నది. విశ్వాసులు నూతనముగా కనుగొన్న విశ్వాసమునకు బహిరంగ ప్రకటనగా నీటి ద్వారా బాప్తిస్మము పొందారు. నీటి బాప్తిస్మము అనేది ఒక అవకాశం కాదు అని బైబిల్ స్పష్టంగా తెలియజేస్తుంది. యేసు తాను పాపమును గురించి మారు మనస్సు పొందవలసిన అవసరం లేకపోయిన ఆయన బాప్తిస్మం తీసుకున్నాడు. (మార్కు 1:9). నూతన విశ్వాసులకు బాప్తిస్మము ఇయ్యవలసిందిగా యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు. (మత్తయి 28:19) అందరు విశ్వాసులు నీటి బాప్తిష్మం పొందవలెను. (మార్కు 16:16). నీటి బాప్తిస్మము అనగా విశ్వాసి హృదయంలో ఇంతకు ముందే జరిగిన మార్పుకు బహిరంగ ప్రకటనయే. ప్రభువు ఆజ్ఞాపించినట్లు మనం బాప్తిస్మము పొందినపుడు మనం ఆయనతో మనల్ని గుర్తించుకుంటున్నాం. మనం నీటిలో మునుగుట అనేది క్రీస్తుతోపాటు సమాధి చేయబడుటకు 'సమాధి'కి సాదృశ్యంగా ఉంది. నీటిలో నుండి బయటకు వచ్చుట అనేది క్రీస్తులోనికి నూతన జీవానికి మరియు నూతన సృష్టికి సాదృశ్యంగా ఉంటుంది. (పునరుత్థానం). (రోమా 6:4, కొలస్సీ 2:2).

"విశ్వాసుల బాప్తిస్మము"నకు ఉన్న ప్రాముఖ్యతను బట్టి కనీసం నెలకోసారి లేదా రెండు నెలలకోసారి కొత్త విశ్వాసులు బాప్తిస్మము పొందుటకు ఒక అవకాశాన్ని కల్పించాలి. ఒక నూతన విశ్వాసి క్రీస్తును అంగీకరించే నిర్ణయం నీటి బాప్తిస్మము ద్వారా ఖరారు అవుతుంది. అనేకసార్లు నీటి బాప్తిష్మము ద్వారా ప్రజలు దేవుని సన్నిధిని అత్యంత సమీపంగా అనుభవిస్తారు మరియు వ్యసనాల నుండి అపవిత్రాత్మ యొక్క బంధకాలంలో నుండి విడుదల పొందుతుంటారు.

3. ఆది సంఘంలో దేవుని వాక్యం యొక్క పరిచర్యకు అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వబడింది. వారందరూ అపోస్థలుల బోదయందు ఎడతెగకయున్నారు. (దేవుని వాక్యం నందు).

కాపరిగా మరియు నాయకునిగా మన సంఘంలోనికి వచ్చే వారు వృద్ధి చెందుటకు గాను దేవుని వాక్యాన్ని బోధించుట చాలా ముఖ్యం. (2 తిమోతి 4:1-3). యేసు పేతురుతో తన మందను దేవుని వాక్యముతో పోషించవలెను అని మరియు నా మందను మేపుము అని చెప్పాడు. (యోహాను 21:15-17). యేసు ఈ భూమ్మీద ఉన్నపుడు జనసమూహములకు దేవుని వాక్యాన్ని బోధించుట యందు అధిక సమయాన్ని గడిపాడు. (మత్తయి 9:35). మార్కు సువార్త మనం చదివినట్లయితే. "గనుక యేసు వచ్చి ఆ గొప్ప జనమూహమును చూచి, వారు కాపరిలేని గొర్రెలవలె ఉన్నందున వారిమీద కనికరపడి, వారికి అనేక సంగతులను బోధింపసాగెను." (మార్కు 6:34).

అనేక మంది ప్రజల మనస్సులు చెడుచేత, ఓటమిచేత, చెడు ఆలోచనల చేత, అవిశ్వాసం చేత, భయం మరియు చింత చేత, నింపబడి దేవుడు వారిపట్ల కలిగియున్న ప్రణాళికలను హత్తుకోకుండా ఆటంకపరుస్తుంటాయి. పరిశుద్ధాత్మ శక్తిచేత దేవుని వాక్యాన్ని పరిచర్య చేసినపుడు ప్రజల మానసిక స్థితి మారి వారు విడుదల పొందుతారు. దేవుని వాక్యంలో జీవం ఉన్నది. (హెబ్రీ 4:12). దేవుని వాక్యాన్ని ప్రకటించుట ద్వారా బోధించుట ద్వారా ప్రజల యొక్క మనస్సు నూతన పరచబడుతుంది. ప్రజలు తప్పుడు ప్రవర్తనల నుండి మరియు స్వభావాల నుండి విడుదల పొంది వారి విశ్వాసాన్ని కట్టుకొందురు. దేవుని వాక్యం ప్రకటింపబడుట ద్వారా ప్రజలు జయజీవితానికి అవసరమైన జ్ఞానాన్ని మరియు సూచనలు పొంది విజయాన్ని సాధించి ప్రతి సత్కార్యమునకు సిద్ధపడతారు. (రోమా 12:2) (యోహాను 8:31-32) (రోమా 10:17) (2 తిమోతి 3:16-17). ప్రజలు మన

సంఘానికి రావడం ద్వారా వ్యక్తిగతమైన ఆధ్యాత్మిక జీవితాన్ని దేవుని వాక్యం ద్వారా వృద్ధిపొందించుకొనుటకు, వారి విశ్వాసంలో స్థిరపచబడి మరియు వృద్ధి పొందుతూ మంచి విజయాన్ని పొందుటకు ప్రోత్సాహపరచబడవలసిన అవసరం ఉంది. (యెహోషువ 1:8) (కీర్తన 1:1-3). వారం మధ్యలో బైబిల్ పఠనలు మరియు నూతన విశ్వాసుల కొరకు తరగతులు ఏర్పాటు చేయుట ద్వారా క్రైస్తవులు ప్రభువుతో నడచుటలో బలంగా ఉండగలరు. ప్రభువుతో నడచుటలో దేవుని వాక్యము చేతను పరిశుద్ధాత్మ చేతను నింపబడుటలో సరిసమానంగా ప్రాముఖ్యతనిచ్చుట ముఖ్యం. ఒక గొప్ప వేదాంత పండితుడు చెప్పిన మాట, "వాక్యం ఎక్కువైతే ఎండిపోతావు ఆత్మ ఎక్కువైతే పగిలిపోతావు రెండూ కలిస్తే నువ్వు ఎదుగుతావు."

బ్లాక్ టౌన్‌లోని మాచర్చ్ చర్చ్ ఆఫ్ హోప్ వారానికి రెండు రోజులు వీధుల్లో ఆరాధన జరిగిస్తాం. ఫలితంగా మా సమాజంలో మందిరానికి రానివారు దేవునివాక్యాన్ని వింటారు. ప్రజలు క్రీస్తు దగ్గరకు వచ్చి ప్రభువులో వృద్ధిపొందుతూ బైబిల్‌లోని ముఖ్య విషయాలను తెలుసుకొని జయజీవితాన్ని సాగించవలెను అనే విషయంపై ముఖ్య దృష్టినుంచాలి. ఈ వీధి సంఘ ఆరాధనల ద్వారా ప్రజలు వారం వారం జరిగే సంఘ ఆరాధనలో పాల్గొంటున్నారు. యెషయా గ్రంథం చదివితే, "ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును నిష్ఫలముగా నా యెద్దకు మరలక అది నాకు అనుకూలమైన దాని నెరవేర్చును నేను పంపిన కార్యమును సఫలము చేయును." (యెషయా 55:11).

ప్రకటించబడిన వాక్యములోను మరియు సువార్తలోను మన పట్టణాలను మార్చగల శక్తి ఉంది. (అ.కా. 8:4-8). అపోస్తలుడైన పౌలు సంఘ పెద్దలకు చెప్తూ వారు బోధించే విషయాలు ఉపదేశానుసారంగా స్వస్థబుద్ధిగలరై యుండుటకు గాను దేవుని వాక్యంలో అధిక సమయాన్ని వెచ్చించవలసిందిగా తెలియజేస్తున్నాడు.

"నీ యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనీయ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము. నేను వచ్చు వరకు చదువుటయందును, హెచ్చరించుట యందును, బోధించుట యందును జాగ్రత్తగా ఉండుము. పెద్దలు హస్తనిక్షేపణము చేయగా ప్రవచన మూలముగా నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము. నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరించుము. వీటియందే సాధకము చేసికొనుము. నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము, నీవీలాగు చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించుకొందువు." (1 తిమోతి 4:12-16).

అపోస్తలుడైన పౌలు వ్రాసిన పత్రికల్లో ప్రతి సేవకుడు చదువవలసిన రెండు పత్రికలున్నాయి. అవి 1 కొరింథి పత్రిక ఇది సంఘంలో ఉపదేశంలో మరియు ఆచరణ విషయాల్లోను ఉండే సమస్యలను పరిష్కరిస్తూ వ్రాశాడు మరియు రెండవది 1 & 2వ తిమోతి పత్రిక ఇది సంఘ కాలమంతటిలో సేవకులకు మంచి సలహాపుస్తకంగా ఉంటూ ఉంది. సేవకుడు సంఘనాయకునిగా తన బాధ్యతలు పూర్తిచేయుటకు అవసరమైన గురువువలె పనిచేస్తుంది.

**4.** ఇతర విశ్వాసులతో సహవాసం కూడా ఒక ముఖ్యమైన దృష్టికలిగియుంది. "విశ్వసించిన వారందరూ ఏకముగా కూడి" (అ.కా. 2:44). ప్రస్తుతం మనం ఉన్న దుర్దినముల్లో మరియు

భక్తిహీనుల మధ్యలో (2 తిమోతి 3:1-5) (మత్తయి 24:12-13). ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విశ్వాసులందరూ వాక్యానుసారమైన ఆరోగ్యకరమైన సంఘముతో అనుబంధం కలిగియుండుటకు ప్రోత్సాహపరచబడుట చాలా ముఖ్యమైన విషయం. ఇతర విశ్వాసులతో కలిసి ఉన్నపుడు లెక్క అప్పజెప్పుటలోను మరియు ప్రభువుతో జీవించుటలో ప్రోత్సహించబడుటకు దోహదపడుతుంది. (హెబ్రీ 10:23-25) ఇతర విస్వాసులతో కలిసి పనిచేసినపుడే మనపట్ల దేవుని ఉద్దేశ్యాలు నెరవేర్చబడతాయి. క్రీస్తు శరీరంలో మనందరము ఒకరికి ఒకరము అవసరం. (1 కొరింథి 12:12-28).

5. క్రీస్తు సిలువలో చేసిన దానికి గుర్తుగా ఎల్లప్పుడు ప్రభువు భోజనంలో పాలుపొందేవారు (రొట్టెవిరుచుట). ఎల్లపుడు ప్రభు భోజనంలో పాలుపొందుట ద్వారా కలువరి సిలువలో చేసిన కార్యము యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకోగలం. యేసుక్రీస్తుతో వ్యక్తిగత సంబంధం ద్వారా కలిగే విడుదల ఆనందాన్ని, క్షమాపణను మరియు సమృద్ధి జీవాన్ని అనుభవించగలం. నెలకోసారి ప్రభు భోజనాన్ని పాలుపొందుట వలన క్రీస్తు త్యాగశీల ప్రేమను కలువరి ద్వారా గుర్తు చేసుకోగలం. (1 కొరింథి 11:23-26).

6. ఆది సంఘములో ప్రార్థనకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. (అ.కా. 4:31). ప్రార్థన అనేది మన సమాజంలో వ్యత్యాసమును తీసుకురావడానికి మూలం. ప్రార్థనలేని ప్రజలు శక్తిలేనివారు. సంఘముగా ఎల్లపుడు మన పట్టణము కొరకు మరియు దేశము కొరకు సంఘంలోని ప్రజల కొరకు ప్రార్థించాలి. (2 కొరింథి 7:14) (1 తిమోతి 2:1-3). మన ఆరాధనల్లో ప్రార్థన అనేది చాలా ముఖ్య విభాగం. అలాగే నాయకులముగా సంఘ కాపరులముగా విశ్వాసులందరూ ప్రార్థనా జీవితాన్ని కలిగి ఉండేటట్లు ప్రోత్సాహపరచాలి. (1 థెస్సలో 5:16-18) (సామెతలు 3:5-6) (ఫిలిప్పీ 4:6-7).

7. దేవుని పరిశుద్ధతపట్ల మరియు దేవుని ఔన్నత్యంపట్ల వారికి గౌరవం ఉంది కనుక దేవునిపట్ల అక్కడున్న వారందరికి భయం కలిగి ఉంది.

అపోస్తలుల కార్యములు తొమ్మిదిలో మనం చదివితే, "కావున యూదయ గలిలయ సమరయ దేశముల యందంతట సంఘము క్షేమాభివృద్ధినొందుచు సమాధానము కలిగియుండెను. మరియు ప్రభువు నందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను." (అ.కా. 9:31). దేవునిపట్ల ఆరోగ్యకరమైన భయం ఉన్నట్లయితే మనం ప్రభువుతో సరిగ్గా జీవించగలం. మరియు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోగలం. ఫలితంగా దేవుని ప్రణాళికలు అని మన జీవితంలో నెరవేర్చబడతాయి.

సామెతల గ్రంథంలో మనం చూస్తే

"యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము మూర్ఖులు జ్ఞానమును ఉపదేశమును తిరస్కరించుదురు." (సామెతలు 1:7).

"నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు యెహోవాయందు భయభక్తులు గలిగి చెడుతనము విడిచిపెట్టుము అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యమును నీ యెముకలకు సత్తువయు కలుగును." (అ.కా. 3:7-8).

8. రోగుల కొరకు ప్రార్థించుట మరియు అద్భుతాలు అక్కడ సహజంగా జరిగాయి. స్వస్థత అద్భుతాల ద్వారా అనేకసార్లు ప్రజలు క్రీస్తు యొద్దకు వస్తుంటారు.

రోగుల కొరకు మరియు అద్భుతాల కొరకు ప్రార్థించుట మన సంఘపరిచర్యలో ముఖ్యమైన విషయం కావాలి. అద్భుతాల ద్వారా మరియు స్వస్థతల ద్వారానే ప్రజలు విశ్వాసంలోనికి వస్తుంటారు. మనం యేసుక్రీస్తు జీవితాన్ని చూస్తే, అద్భుతాలు స్వస్థతలు ఆయన పరిచర్యలు చాలా ముఖ్యమైనవి. (మత్తయి 9:35). యేసు తన పన్నెండుగురు శిష్యులను (లూకా 9:1-2) మరియు డెబ్బయి మంది ఇతరులను (లూకా 10:1 & లూకా 10:8-9) పంపినపుడు రోగులను స్వస్థపరచుట అందులో ఒక భాగంగా ఉన్నది. ప్రజలు వారి రోగాల నుండి మరియు దెబ్బల నుండి స్వస్థత పొందినపుడు వారి సాక్ష్యాలు అనేకులను ప్రభువులోనికి నడుపుటకు సహకరిస్తాయి (అ.కా. 9:32-35) (అ.కా. 9:36-42).

స్వస్థతల కొరకు, అద్భుతాల కొరకు మరియు విడుదల కొరకు ప్రార్థించుట (మార్కు 16:17-18) మన సంఘ పరిచర్యలో ప్రధానాంశం కావాలి. మన సంఘంలోని వారు కూడా అనారోగ్యంతో ఉన్న వారి కోసము మరియు అవసరాలతో ఉన్న వారి కోసం ప్రార్థించేలా వారిని ప్రోత్సాహపరచాలి. ఆది సంఘంలో జరిగినట్లుగా మన ఆరాధన కార్యక్రమాల్లోనూ అద్భుతాలు జరుగునట్లుగా ప్రార్థించి విశ్వసించాలి. (హెబ్రీ 13:8).

9. సంఘంలో గొప్ప ఐఖ్యత ఉన్నది అది నిజమైన సమాజం : మన ఆరాధనల్లో దేవుని శక్తి పనిచేయడం మనం చూడవలెనంటె అప్పుడు మన ఆరాధనల్లో ఐక్యత ఉండునట్లు చూడటం చాలా ముఖ్యం. సహోదరులు ఐఖ్యత కలిగి నివసించుచోట, దేవుని ఆశీర్వాదాలు ఆజ్ఞాపించబడతాయి. (కీర్తనలు 133:1-3). మంచి నాయకులు వారి సంఘ ఆరాధనల్లోని గొడవలను బయటికి పంపే సమయానుకూల వివేచన కలిగియుంటారు. సంఘంలో ఐక్యతను పాడుచేసే విభజించే వ్యక్తిత్వాలను వెనువెంటనే పరిష్కరించుట చాలా ముఖ్యం. (తీతు 3:9-10). ఇతరుల పట్ల ప్రేమతో నడుచుటను నేర్చుకొనగలిగే పరిపక్వత గల శిష్యులను తయారు చేయుట అనేది మన సంఘాలు ఐఖ్యతతో స్థాపింపబడుటకు మూలమౌతుంది. విశ్వాసులందరూ ఏకమైయుండాలని యేసు ప్రార్థించాడు. (అనగా క్రీస్తు శరీరం ఐక్యంగా ఉండాలని) తండ్రి తనను పంపాడని లోకము ఇందుమూలముగా తెలుసుకోవాలని ఆయన కోరాడు. (యోహాను 17:20-23).

10. ప్రజలు యదార్థమైన ప్రేమను ఒకరిపట్ల ఒకరు కలిగియున్నారు కావున ఒకరి అవసరాలు ఒకరు తీర్చారు. ఇతరులకు సేవ చేయుట మరియు ప్రేమతో ప్రజలను అంగీకరించే ఒక సంస్కృతిని సంఘంలో వృద్ధిపొందించుట ద్వారా సంఘం తన సమాజంపై గొప్ప ప్రభావాన్ని వేయగల్గుతుంది. ఈనాడు ప్రపంచం అత్యధికమైన గొడవల్లో రోజు రోజుకు నాకు సంబంధం లేదు అన్నట్లుగా మారిపోతుంది. ఇతరులను ప్రేమించాలన్న ప్రాముఖ్యతను గురించి యేసు చెప్పాడు. "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరను తెలిసికొందురనెను." (యోహాను 13:34-35). అపోస్తలుడైన యోహాను మరియు యాకోబులు ఇద్దరూ కూడా ప్రేమ మరియు విశ్వాసం అనునవి కార్యారూపం దాల్చాలని పత్రికల్లో తెలియజేశారు. (1 యోహాను 3:16-19) (యాకోబు 2:14-18). సంఘ నాయకులముగా మనం ఇతరులను ప్రేమించుటలో మాదిరిగా ఉంటూ (1 తిమోతి 4:12)

ప్రేమించుటను గూర్చి బోధించాలి. అప్పుడే మన సంఘాలలో ప్రేమించే సంస్కృతిని కలిగి అందరిని అంగీకరించే వారముగా ఉండగలం. అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ "కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరియెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారి యెడల మేలు చేయుదురు." (గలతీ 6:10).

11. ఆది సంఘం ఎదుగుటకు చిన్న కూడిక సహవాసముల పాత్ర ఎంతో ఉంది. (ఇంటింట రొట్టె విరుచట) వచ్చేవారం ఈ గృహ కూడికలు గురించి దృష్టిసారిద్దాం. చిన్న కూడికలు ప్రాముఖ్యం ఎందుకంటె విశ్వాసులందరికి వారికి సేవకునితో ఉండే అవసరాలు తీర్చబడతాయి. మరియు ప్రభువుతో నడుచుటలో వారు ప్రోత్సాహపరచబడతారు. వచ్చే వారంలో ఆరోగ్యకరమైన గృహకూడికలు ప్రతి సంఘంలో ఏర్పాటు చేయుట ద్వారా కలిగే ప్రయోజనాలను చూద్దాం. నిజానికి సంఘం ఎంత అధికంగా వృద్ధి చెందుతుందో అంత ఎక్కువగా గృహకూడికలు ఏర్పాటు చేయబడుతుంటాయి. పెద్ద సంఘాలలో ఉండే ఈ చిన్న గృహకూడికలను జీవ కూడికలు, అనుసంధాన కూడికలు అని పిలుస్తుంటారు. ఈ చిన్న కూడికల ద్వారానే ప్రజలు సంఘ జీవితానికి అనుసంధానమై దేవుడిచ్చిన వరములను వినియోగించుటకు ప్రోత్సాహపరచబడతారు. (ఎఫెసీ 5:19).

12. ఆది సంఘ విశ్వాసులు చిన్న పిల్లలవంటి విశ్వాసాన్ని కల్గియున్నారు. (సున్నితమైన హృదయం). సేవకులముగా వాక్యానుసారమైన సందేశాలు ప్రసంగించుట ద్వారా ప్రజలు ప్రభువును చిన్న పిల్లలవలె నమ్ముటలో వృద్ధి పొందునట్లు ప్రోత్సాహపరచాలి. దేవుని వాక్యాన్ని గ్రహించుటలో వృద్ధి పొందునట్లు సహకరించాలి. విశ్వాసులందరూ వారి జీవితాలను నిర్మించుకొనుటకు అవసరమైన అనేక వాగ్దానాలు దేవుని వాక్యంలో ఇవ్వబడ్డాయి. (2 కొరింథి 1:20). అపోస్థలుడైన పౌలు వ్రాసూ, "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును." (రోమా 10:17). సంఘముగా కొత్త విషయాలలోనికి ప్రభువు మనల్ని నడిపించునట్లు సిద్దమనస్సు కలిగిన వారేమైయుండాలి. విశ్వాసులందరూ విశ్వాసము మరియు దర్శనము కలిగిన వారైయుండాలని ప్రోత్సాహపరచాలి.

13. ఆరాధన మరియు దేవుని స్తుతించుట సహవాస కూడికలలో ప్రధానాంశంగా ఉన్నది. స్తుతి మరియు ఆరాధన ద్వారా క్రైస్తవులు ప్రభువు యొక్క ప్రేమలో వృద్ధి చెందగల్గుతారు. రాజైన దావీదు ఆరాధికుడు మరియు దేవుని హృదయానుసారుడు. (అ.కా. 13:22) (కీర్తనలు 63:1-3) (కీర్తనలు 138:1-2). అతివేగంగా వృద్ధి చెందుతున్న సంఘాలు ఆరాధన మరియు సువార్తీకరణ మీద ముఖ్య ప్రాధాన్యత వహించేవారే, ఆరాధన ద్వారా ఇతరుల పట్ల దేవునికున్న కనికరమును తెలుసుకొనుటకు ఆయన హృదయాన్ని సమీపించగలం. (కీర్తనలు 37:4) ఆరాధన ద్వారా మన కార్యక్రమాల్లోనికి మరియు మన పరిస్థితుల్లోనికి దేవుని సన్నిధిని ఆహ్వానించగలం. (కీర్తనలు 22:3). యేసు చెప్తూ "అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది, తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెనననెను." (యోహాను 4:23-24).

14. రక్షణ పొందిన వారిని అనుదినము ప్రభువు సంఘంలో చేర్చుచుండెను. నూతనంగా రక్షణ పొందిన వారందరు సంఘ జీవితంతో అనుసంధానంలోనికి వస్తున్నారు.
ప్రభువు నందు విశ్వాసంలోనికి చేర్చబడే ప్రజలు ఆరోగ్యకరమైన సంఘ జీవనంలోనికి అనుసంధానం చేయబడుట ప్రాముఖ్యం. నూతన విశ్వాసులు విశ్వాసంలో బలమైన వారుగా స్థిరపడకపోతే వాక్యము నిమిత్తమైన శ్రమ ఎదురైనపుడు సులభంగా పడిపోతుంటారు. (మార్కు 4:16-17).
విశ్వాసులందరు క్రీస్తు శరీరంలో నిర్వర్తించాల్సిన పనులు ఉన్నాయి కనుక నూతన విశ్వాసులందరూ వెంటనే స్థానిక సంఘ సహవాసములో నాటబడాలి. అప్పుడే ప్రభువుతో నడచుటలో ఫలభరితంగా ఉండగలరు. (కీర్తనలు 92:13-14). అంత్యదినములలో అపాయకరమైన కాలములలో ఉన్నాము. (2 తిమోతి 3:1-5) (మత్తయి 24:12-13) కనుక విశ్వాసులందరూ ముఖ్యముగా నూతన విశ్వాసులందరూ ఆత్మచేత నింపబడిన, వాక్యానుసారమైన, స్థానిక సంఘ సహవాసంలో చేర్చబడాలి. (హెబ్రీ 10:23-25).
15. విదవరాండ్రు మరియు పేదవారి యొక్క అవసరాలు తీర్చుటలో కూడా ప్రధానమైన దృష్టికల్గియున్నారు : ఆది సంఘం సహజంగానే ఆత్మీయమైనది. ఆ సంఘం గొప్ప శక్తితో మరియు అద్భుతాలతో ముందుకు సాగుతున్నప్పటికి విదవరాండ్రు మరియు దిగువ స్థితులలో ఉన్న వారి అవసరాలు తీర్చుటలోను గొప్ప ప్రాముఖ్యత కలిగియున్నారు. ఎంత తెలుసు అనేది కాదు ఎంత పట్టించుకుంటున్నాం అనేది ముఖ్యమనే నానుడి కూడా ఉంది. నిజమైన ఆత్మీయత అంటే ఎంటో యాకోబు పత్రికలో వ్రాయబడింది.
"తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తియేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయే." (యాకోబు 1:27) పేదవారు మరియు దిక్కులేని వారి యొక్క కనీస అవసరాలు తీర్చుట ద్వారా సువార్త సందేశమును ప్రజలు స్వీకరించుటకు వారి హృదయము తెరువబడుతుంది. కాబట్టి ఇది చాలా ముఖ్యమైన విషయం. యెషయా గ్రంథంలో మనం చదివితే "దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు బాధింపబడినవారిని విడిపించుటయు ప్రతికాడిని విరుగగొట్టుటయు నేనేర్పరచుకొనిన ఉపవాసము గదా? నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు నీ రక్త సంబంధికి ముఖము తప్పింపకుండుటయు దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు." (యెషయా 58:6-7).
16. అపోస్తులులు - సేవ చేసే పనిని యేడుగురు ఆత్మపూర్ణులు మరియు జ్ఞానం చేతనింపబడిన మంచి పేరు పొందిన వారికి అప్పజెప్పారు. వారు ప్రార్థన చేయుటకును వాక్యపరిచర్య యందును ఎడతెగకయున్నారు.
ఆది సంఘంలో మనం చూస్తే సంఘం వృద్ధి చెందిన కొద్ది అపోస్తులులు ప్రార్థనయందును వాక్యపరిచర్యయందును ఎడతెగకయుంటూ ఆది సంఘంలో ఉన్నవారిని ఆత్మీయంగా ఎదుగుటకు పనిచేశారు. ఎల్లప్పుడు ఆత్మీయ యుద్ధం ఉంటుంది. కనుక ఎల్లపుడు ప్రార్థన కొనసాగాలని ఆది సంఘం చాలా కొద్ది కాలంలోనే నేర్చుకొంది. సంఘం పెరుగుతూ ఉండుట వలన అపోస్తులులు వారి సమయాన్ని పరిస్థితులపై పెట్టాల్సి వచ్చింది. ఈ కారణం చేత సంఘంలో పరిచారకులుగా ఉండుటకు ఏడుగురు మనుష్యులను ఏర్పరచారు ఫలితంగా అపోస్తులులు ప్రార్థనయందును

మరియు వాక్యపరిచర్యయందును సమర్పణ కల్గియుండగలిగారు. ఏది ఏమైనా ఒక కొత్త సంఘాన్ని ప్రారంభించినపుడు అందులో ఎన్నో బాధ్యతలు మనం నిర్వహించవలసియుంటుంది. సేవకులుగా మనం ముఖ్యమైన విభాగాల్లో ప్రార్థించుట మరియు వాక్యపరిచర్య మీద దృష్టి ఉంచి మనకు దేవుడు ఇచ్చిన సహాయకులు మరియు నాయకులను సంఘంలోని ఇతర బాధ్యతల్లో నియమించాలి. ఇతరులు చేయవలసిన బాధ్యతలను మనం చేస్తూ ఉండిపోకూడదు. కాపరులముగా మరియు సేవకులుగా దేవుని వాక్యము చేత మన ఆత్మలను పోషించుకుంటూ ఇతరులకు ఆ దేవున్ని వాక్యమును బోధించుట మీద మన దృష్టిసారించాలి.

అపోస్తలులు కార్యముల్లోని లేఖన భాగాలను మనం చూసినపుడు ఆది సంఘంలో దేవుని శక్తిని అనుభవించుట మరియు అద్భుతాలు స్వస్థతలు సహజంగానే జరుగుతూ వచ్చాయి.

"ప్రజల మధ్య అనేకమైన సూచక క్రియలును మహత్కార్యములును అపోస్తలుల చేత చేయబడుచుండెను. మరియు వారందరు ఏకమనస్కులై సొలొమోను మంటపములో ఉండిరి." (అ.కా. 5:12).

"ప్రజలు వారిని ఘనపరచుచుండిరి. పురుషులును స్త్రీలును అనేకులు మరియెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి. అందుచేత పేతురు వచ్చుచుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి, వారిలో ఎవనిమీదనైనను అతని నీడయైనను పడవలెనని మంచముల మీదను పరుపుల మీదను వారిని ఉంచిరి. మరియు యెరూషలేము చుట్టు నుండు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మల చేత పీడింపబడిన వారిని మోసికొని కూడివచ్చిరి. వారందరు స్వస్థత పొందిరి." (అ.కా. 5:14-16).

పెంతుకోస్తునాడు మేడగదిలో 120 మంది పరిశుద్ధాత్మచేత బాప్తిస్మము పొందినపుడు శక్తి గల సంఘం యొక్క పుట్టుక ప్రారంభమైంది. (అ.కా. 1:13-15). ఈ సందర్భాన్ని అపోస్తలుల కార్యములు 2 లో చూస్తాం. "పెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాడలాడసాగిరి." (అ.కా. 2:1-4).

వెంటనే అపోస్థలుడైన పేతురు వాక్యము ప్రకటించాడు (అ.కా. 2:14-39) దాదాపు మూడువేల మంది ప్రజలు రక్షణ పొంది సంఘంలో చేర్చబడ్డారు. (అ.కా. 2:41).

సంఘము శక్తితో జన్మించిన తర్వాత అద్భుతాలు మరియు స్వస్థతలు సహజంగానే జరుగుచుండుట వలన ప్రజలు క్రీస్తు యొద్దకు రావడం ప్రారంభమైంది ఫలితంగా ఆదిసంఘం బహుగా వృద్ధిచెందింది. (అ.కా. 3:1-10) (అ.కా. 5:16) (అ.కా. 9:32-35) (అ.కా. 9:36-42).

ఆది సంఘంలో విశ్వాసులు అందరూ పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుటపై ప్రధాన దృష్టి సారించబడింది. అపోస్తలుల కార్యములు 8వ అధ్యాయంలో సమరయ ప్రాంతంలో ఫిలిప్పు ప్రసంగించుట ద్వారా అనేక మంది క్రీస్తు యొద్దకు రావడం మనం చూస్తాం. (అ.కా. 8:5-8). దీనికంటె ముందు ఫిలిప్పు విధవరాండ్రు ఆహారంను అందించేవాడుగా ఉన్నాడు. (అ.కా. 6:5).

కాని ఆ తర్వాత సమరయ పట్టణములో ప్రసంగించినపుడు జనసమూహములు క్రీస్తు యొద్దకు రావడానికి వాడబడ్డాడు. ఇక్కడ చిన్నవాటిలో నమ్మకంగా ఉన్నపుడు పరిచర్యలో పెద్దవాటిల్లోనికి దేవుడు నడిపిస్తాడనుటకు ఉదాహరణ కనబడుచుంది. ఫిలిప్పు అపోస్తలుడు కాదు అయినప్పటికి అద్భుతాలు చేసే పరిచర్యను అది ఆటంకపరచలేదు. అతని ప్రసంగం ద్వారా అనేకులు క్రీస్తు యొద్దకు రావడం వలన అపోస్తలులు సమరయ పట్టణానికి వచ్చి క్రీస్తులోనికి వచ్చిన వారు పరిశుద్ధాత్మను కూడా పొందవలెనని వారికొరకు ప్రార్థించారు.

“సమరయ వారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపోస్తలులు విని, పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థన చేసిరి. అంతకు ముందు వారిలో ఎవని మీదను ఆయన దిగియుండలేదు, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము మాత్రము పొందియుండిరి. అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.'' (అ.కా. 8:14-17).

మన సంఘంలోని అన్ని కార్యక్రమాల్లో విశ్వాసులందరూ పరిశుద్ధాత్మతో ఎప్పుడునూ నింపబడియుండవలెనని ప్రోత్సాహపరచవలెను. (ఎఫెసీ 5:18). మనం ప్రార్థించినపుడు స్వస్థత వారి జీవితాల్లో అవసరమైన వారికి దేవుడు అద్భుతాలు చేస్తాడని మనం ఎదురుచూపు (విశ్వాసం) కలిగియుండాలి. (హెబ్రీ 11:1). అలా చేసినపుడు ఆది సంఘంలో జరిగిన అద్భుతాలు మనము మన కార్యక్రమాల్లో నిరంతరం చూడగలం. హెబ్రీ గ్రంథంలో మనం చదివితే “యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరం ఏకరీతిగా ఉన్నాడు.'' (హెబ్రీ 13:8).

ఇప్పుడు పత్రికల్లో ఆరోగ్యకరమైన సంఘంనకు అవసరమైన మూల విషయాలను ఒక్కో దానికి లేఖన భాగాలతో క్లుప్తంగా చూద్దాం.

1) పరిపక్వత గల శిష్యులను తయారు చేయుట యొక్క అవసరత : (గొప్ప ఆజ్ఞ - మత్తయి 28:19-20) ఐదు రకాల పరిచర్య వరములు పరిశుద్ధులను పరిచర్య కొరకు తయారు చేయుట మరియు క్రీస్తు శరీరము నిర్మించబడి క్షేమాభివృద్ధి చెందుటకును ఇవ్వబడ్డాయి. ప్రతి విశ్వాసిలో వారిపట్ల దేవుడు కలిగియున్న ఉద్దేశ్యాలు నెరవేర్చబడుట (ఎఫెసీ 2:10) ద్వారా క్రీస్తు శరీరం (సంఘం) వృద్ధి చెందుట మనం చూడగలం.

అపోస్తలుడైన పౌలు వ్రాసినట్లు

“మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను. అందువలన మనమిక మీదట పసి పిల్లలమైయుండి, మనుష్యుల మాయోపాయముల చేత, వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొని పోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక, ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సైయున్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతికీలు వలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసి కొనుచున్నది.'' (ఎఫెసీ 4:11-16).

2. నాయకులను లేపి తర్ఫీదునిచ్చి నేర్పించి పరిచర్యలోనికి తీసుకురావలసిన ఆవశ్యకత : సేవకులమైన మనము తరువాత తీరం నాయకులను తయారు చేయుటకు నిరంతరం మన జీవితాల్ని వెచ్చించాలి ఫలితంగా పరిచర్యలోని ఇతర బాధ్యతల్లోను మరియు సంఘ స్థాపనల్లోను మరియు కొత్త ఆరాధనల్లోను వారు పనిచేయగలరు. సేవకులముగా అపోస్తలుడైన పౌలు వలె విశ్వాసమునకు తండ్రులము అవ్వాలి. (1 కొరింథి 4:15-16). పరిపక్వత గలిగిన నాయకులను వృద్ధి చెందించుట ద్వారా మన సమాజంలో గొప్ప ప్రభావాన్ని చూపించగలం. నాయకులముగా మరియు కాపరులముగా దేవుని రాజ్యాన్ని నిర్మించాలనే మనస్థత్వాన్ని ఎల్లపుడు కలిగియుండాలి. ఆయన రాజ్యము కట్టబడుటయే మనం చూడాలనుకోవాలి. అపోస్తలుడైన పౌలు యౌవన సేవకుడైన తిమోతికీ వ్రాస్తూ, "నీవు అనే సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము." (2 తిమోతి 2:2).

3. నాయకులను నియమిస్తున్నపుడు పరిశుద్ధాత్మ చేత నడిపింపబడి గుణంకలిగిన వారిని నియమించాల్సిన ఆవశ్యకత (అ.కా. 13:2). క్రైస్తవ నాయకులుగా, క్రైస్తవ జీవితం అంటే ఏంటో మాదిరి జీవించి చూపించాలి. ఈ కారణం చేత దైవిక గుణాన్ని కలిగిన, యదార్థత కలిగిన నాయకులను నియమించుట చాలా ముఖ్యం. సేవకులముగా త్వరపడి ఎవరిని నాయకులునుగా నియమించకూడదు. (1 తిమోతి 5:22). నాయకుల హృదయములో ఏముంటుందో అదే సంఘం యొక్క ఆత్మీయ స్థితిని నిర్ణయిస్తుంది. అపోస్థలుడైన పౌలు వ్రాసూ, "నేను నీకాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. ఎవడైనను నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, దుర్వ్యాపార విషయము నేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునైయునన యెడల అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును. ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహ నిర్వాహకునివలె నిందారహితుడై యుండవలెను. అతడు స్వేచ్ఛాపరుడును, ముక్కోపియు, మద్యపానియు, కొట్టువాడును, దుర్లాభము అపేక్షించువాడునుకాక, అతిథి ప్రియుడును, సజ్జన ప్రియుడును స్వస్థబుద్ధిగలవాడును, నీతిమంతుడును, పవిత్రుడును, ఆశానిగ్రహముగలవాడునైయుండి, తాను హితబోధవిషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడు వారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను." (తీతు 1:5-9).

ఇక్కడ నాయకుడు దైవిక గుణాన్ని కల్గియున్నపుడు అతడు నాయకత్వపు బాధ్యతల్లోనికి నియమించబడాలని అపోస్తలుడైన పౌలు మాట్లాడుచున్నాడు. (1 తిమోతి 3:1-7లో కూడా చూడండి).

4. పిల్లలకు మరియు యువత కొరకు కార్యక్రమాలు కలిగియుండాల్సిన అవశ్యకత. పిల్లలు మరియు యౌవనస్తులు అర్థం చేసుకొనే పద్ధతిలో వారికి తగినట్లుగా వారి అవసరాలు తీర్చబడాలి. పిల్లల కోసం సండే స్కూలు మరియు కిడ్స్ క్లబ్ లాంటి కార్యక్రమాలు మరియు యువత కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు కలిగియుండుట ద్వారా క్రమక్రమంగా సంఘం బలంగాను మరియు ఆరోగ్యవంతంగా వృద్ధి చెందుతుంది. పిల్లలకు బోధించుటకు అవసరమైన అనేకమైన బోధనా పద్ధతులు మరియు సాహిత్యములు ఇంటర్నెట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

సామెతల గ్రంథంలో మనం చదివితే,

“బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనపుడు దానినుండి తొలగిపోడు.” (సామెతలు 22:6).

5. “స్త్రీల కొరకు మరియు పురుషుల కొరకు ప్రత్యేకమైన సహవాస కూడికలు ఏర్పరచుకొనుట అవసరం.” స్త్రీ కొరకు మరియు పురుషుల కొరకు సహవాస కూడికలు ఏర్పాటు చేయుట ద్వారా స్త్రీ పురుషులు క్రైస్తవ కుటుంబంలో నిర్వర్తించాల్సిన పనులను గురించి ప్రత్యేకంగా తెలుసుకొనే అవకాశం ఏర్పడుతుంది. బలమైన కుటుంబాలు కలిగియుండుట వలన మన సమాజం మరియు సంఘ సహవాసాలు స్థిరంగా ఉంటాయి. ఈ కారణం చేత నెలకోసారి పురుషుల అల్పాహార కూడికలు మరియు ఎల్లపుడు స్త్రీల కూడికలు ఏర్పరచుట ద్వారా మన సహవాసంలోని వారందరూ వృద్ధి చెందుట చూడగలం. పెద్ద సంఘాలు అనేకము స్త్రీ పురుషుల యొక్క ప్రత్యేకమైన విషయాల మీద మరియు ఆత్మీయ అవసరాల మీద దృష్టిపెట్టుటకు నిరంతరం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూనే ఉంటారు. హిల్‌సాంగ్ చర్చ్ వారు ప్రతి సంవత్సరం అనేక సంవత్సరాలుగా కలర్స్ కాన్ఫరెన్స్ స్త్రీ కోసం నడిపిస్తున్నారు. మరియు సంవత్సర వారాంతములో పురుషుల కార్యక్రమము కూడా ఏర్పాటు చేస్తారు. తీతు పత్రికలో వృద్ధులైన స్త్రీలు యౌవ్వన స్త్రీలకు ఒక భార్య క్రైస్తవ జీవితాన్ని ఎలా జీవించాలో నేర్పించవలసిందిగా అపోస్తలుడైన పౌలు తెలియజేస్తున్నాడు.” ఆలాగుననే వృద్ధ స్త్రీలు కొండెకత్తెలును, మిగుల మధ్యపానాసక్తులునైయుండక, ప్రవర్తన యందు భయభక్తులుగలవారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసుకొను వారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు, మంచి ఉపదేశము చేయువారునై యుండవలెననియు బోధించుము.” (తీతుకు 2:3-5).

6. విశ్వాసులందరూ వారికివ్వబడిన ఆత్మ వరములను వినియోగించి వారి జీవితాల్లో దేవుడు కలిగియున్న ప్రణాళికలను వారు నెరవేర్చునట్లు ప్రోత్సాహపరచబడాలి : బృందంగా మనం చాలా సాధించవచ్చు. ప్రతి విశ్వాసి విశాలమైన క్రీస్తు శరీరంలో ఆశీర్వాదకరంగా ఉండుటకుగాను ప్రత్యేకమైన పిలుపును మరియు వరమును కలిగియున్నాడు. (1 కొరంథి 12:7). పీతురులు క్రీస్తులోనికి వచ్చుటకు సహకరించుటకు క్రీస్తు శరీరంలో మనందరము ఒకరికొకరము అవసరము కనుక, విశ్వాసులందరూ వారి ఆత్మీయ వరములను వినియోగించుకొనునట్లు ప్రోత్సాహపరచాలి. దేవుడు ఇచ్చిన వరములను మరియు తలాంతులను దేవుని రాజ్య విస్తరణ కోసం వినియోగించినపుడు నిజమైన సంతోషం మరియు నెరవేర్పుకలుగుతాయి. (మత్తయి 25:14-23). “మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపారములు కలిగినవారమైయున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను“ (రోమా 12:6-8).

7. మన ఆరాధనల్లో పరిశుద్ధాత్మ తనదైన శైలిలో పనిచేయునట్లు అనుమతింపవలెను. (జెకర్యా 4:6) ఆత్మను ఆర్పకూడదు. మన ఆరాధనల్లో దేవుని సన్నిధి అత్యంత సమీపంగా ఉన్నపుడు

ప్రజలు తాకబడి క్రీస్తు ప్రేమచేత రూపాంతర పరచబడతారు. పరిశుద్ధాత్మ దేవుడు ప్రజల హృదయాల్లోను, జీవితాల్లోను కార్యము చేస్తున్నపుడు మన ఆరాధనను క్లుప్తంగా ముగించకూడదు. అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ, "ఆత్మను ఆర్పకుడి." (1 థెస్సలోనికయ 5:19)
గర్వపు స్వభావం ద్వారా మరియు బయటికి కనబడాలనే తత్వం ద్వారా దేవుడు మన ఆరాధనల్లో సులభమైన విధంగా కార్యాలు చేయనీకుండా ఆత్మను ఆర్పే అవకాశం ఉంది.

8. మన ఆరాధనల్లో దైవికమైన క్రమం ఉండవల్సిన ఆవశ్యకత :- మరియు ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల స్వాధీనంలో ఉన్నవి." (1 కొరింథి 14:32) ఆరాధనలో అల్లరి లేకుండా మరియు సమతుల్యము ఉండుట కొరకు. ప్రవచనములను క్రమంలో పెట్టాల్సిన ఆవశ్యకత గురించి పౌలు మాట్లాడుతూ ప్రవచన వరమును చెప్పబడిన ప్రవచనాల అధికారంతో తీర్పు తీర్చవలెను. వారు చెప్తున్న విషయం దేవుని వాక్యంతో అనుకూలిస్తుందా? మరియు ప్రస్తుత ఆరాధనకు అది సంబంధించిన విషయమేనా అని చూడవలెను. (1 కొరింథి 14:26-32). ఆరాధన జరుగుతున్నపుడు మధ్యలో ప్రజల దృష్టి మళ్ళించే విధంగా బిగ్గరగా మాట్లాడకూడదని దాని ఆవశ్యకత గురించి అపోస్తలుడైన పౌలు వ్యాఖ్యానించాడు. ఈ విషయాన్ని ముఖ్యంగా సంఘ ఆరాధన జరుగుతున్నపుడు స్త్రీలు తమ భర్తలతో మాట్లాడకూడదనే సందర్భంలో చెప్పాడు (1 కొరింథి 14:34-35) అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ "సమస్తమును మర్యాదగాను క్రమముగాను జరుగనియ్యుడి." (1 కొరింథి 14:40) పరిశుద్ధాత్మ మన ఆరాధనలో స్వతంత్ర్యంగా పని చేస్తున్నపుడు ప్రజలు ఒకరిపట్ల ఒకరు గౌరవాన్ని కల్గిఉంటారు. మరియు ప్రవచించబడినపుడు వాటి యొక్క యదార్థత తీర్పు తీర్చబడుతుంది. మన ఆరాధనలో దేవుడు గొప్ప కార్యాలు జరిగిస్తాడని మనం ఎదురుచూడొచ్చు.

9. మన సంఘములో చేసే ప్రతిది ప్రభువు యొక్క స్వాధీనములో ఉండాల్సిన ఆవశ్యకత :- మనం చేయు ప్రతి పనిలో మన సంఘంలో ఆయన పద్ధతిని అనుసరించునట్లు ప్రభువే మనల్ని నడిపించి మార్గాన్ని నిర్దేశించునట్లు మనము నిత్యము ఆయనకు అవకాశమును ఇవ్వాలి. "యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే యెహోవా పట్టణమును కాపాడని యెడల దాని కావలి కాయువారు మేల్కొనియుండుట వ్యర్థమే (కీర్తనలు 127:1).

10. సంఘములో ఉండేటువంటి సేవకులు పరిపక్వత కల్గిన వారి ఇతర సేవకులకు లెక్క అప్పజెప్పే వారిగా ఉండాలి : సంఘాల్లో ఉండేటువంటి సేవకులు ఇతరులకు లెక్క అప్పజెప్పేవారుగా మరియు ప్రజలు వారి జీవితాల్లోకి మాట్లాడునట్లు అనుమతించే వారుగా ఉండాలి. సేవకులు పరిపక్వత కల్గిన దైవజనులకు లెక్క అప్పజెప్పే వారిగా ఉన్నపుడు సంఘము బలంగాను ఆరోగ్యవంతంగాను ఉంటుంది. సంఘములన్ని గుర్తింపు పొందిన సంస్థలతో అనగా అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ లేదా ఇతర సంఘాలతో చేర్చబడియుండుట మంచిది. సేవకులందరు ఇతర సేవకులతో సహవాసము కల్గియుండటం సలహా ఇవ్వగల్గిన విషయం. ఇనుమే ఇనుమును పదును పెడుతుంది. సేవకులు ఒంటరి వారైపోయి ఇతరులు వారితో మాట్లాడుటకు అనుమతించకపోతే వారి సంఘాల్లోనికి తప్పుడు ఉపదేశాలు పాకుతూ వచ్చే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతర సేవకులతో ఆరోగ్యకరమైన సహవాసాన్ని కల్గిఉండడం ద్వారా మన సంఘారాధనల్లో మనం చేసే ప్రతిది మరియు స్వస్థబుద్ధి కల్గిన ఉపదేశాలు కల్గిఉండుటకు గొప్ప సహాయంగా ఉంటుంది. యేసు తన రాకడ కంటే ముందు అనేకులు అభ్యంతర పడుదురని హెచ్చరించియున్నాడు. "అనేకులు

అభ్యంతరపడి యొకని నొకని అప్పగించి యొకనినొకడు ద్వేషింతురు. అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలవురినిమోసపరిచెదరు. (మత్తయి 24:10-11) సేవకులమైన మనము ఎల్లప్పుడు సున్నితమైన హృదయాన్ని కల్గి మనకు వ్యతిరేఖంగా మాట్లాడిన వారిని మనల్ని అభ్యంతర పరిచిన వారిని వెంటనే క్షమించుటకు జాగ్రత్త కల్గి ఉండాలి. క్షమించే హృదయాన్ని ఎల్లప్పుడు మనం కల్గి ఉండి ఇతరులు మన జీవితంలోనికి మాట్లాడుటకు అనుమతించవలెను. ఆలోచన కర్తలు అనేకులుండుట వలన జ్ఞానము కల్గును. (సామెతలు 11:14, సామెతలు 15:22).

సహవాసము నుండి వేరై విశాలమైన క్రీస్తు శరీరానికి దూరమవ్వడం యొక్క ప్రమాదాన్ని అనేక లేఖన భాగాలు హెచ్చరిస్తున్నాయి. అంతేకాదు అంత్యదినములలో అబద్ధ ప్రవక్తలు లేచి విశ్వాసులను త్రోవతప్పిస్తారు. అని కూడా హెచ్చరిస్తున్నాయి. (సామెతలు 14:14) (1 తిమోతి 4:1) (మత్తయి 24:4-5) (1 యోహాను 2:18-19) (2 పేతురు 2:1-3) ప్రస్తుతం మన జీవిస్తున్న రోజుల్లో ఇతర సేవకులతో సంబంధాన్ని కల్గిఉండుట గురించి సరిచూసుకోవడం మరియు సేవకులందరూ కలిసి ఉన్న బృందములో మనము గుర్తింపు పొందడం అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ వంటి ఉద్యమాల్లో పాలుపొందడం మనకెంతో అవసరం.

ఇప్పుడు మన సహవాసాలు సమాజాన్ని మార్చే ఆరోగ్యకరమైన సంఘాలుగా తయారు చేయుటకు సంబంధించిన కొన్ని క్రియాశీలక విషయాలు చూపించి ముగించబోతున్నాను :-

1. మన సంఘానికి దేవుడిచ్చిన స్పష్టమైన దర్శనాన్ని కల్గియుండుట : (హబక్కూకు 2:2-3) మన సంఘమును గురించిన దర్శనాన్ని స్పష్టంగా వ్రాసియుంచుట ద్వారా విశ్వాసులు సంఘముతో అనుబంధాన్ని కలిగి పరిచర్యలు బాధ్యతలు పనులు చేపట్టుటకు ఆకర్షించబడతారు. సంఘానికి స్పష్టమైన దర్శనం ఉన్నపుడు సువార్త సందేశముతోను క్రీస్తు ప్రేమతోను మన సమాజాన్ని సంధించుటకు దృష్టి కలిగియుండగలుగుతాం.

2. తగిన విధంగా మన సమాజముతో సంబంధాన్ని కల్గియుండాల్సిన ఆవశ్యకత :- మన సమాజముతో నిజమైన అర్థవంతరమైన సంబంధాన్ని కల్గిఉండుటకు అవకాశాల కొరకు ఎదురుచూడాలి. ప్రతి సంవత్సరం ఇక్కడ బ్లాక్ టౌన్‌లోని చర్చ్ ఆఫ్ హోప్ సంఘం కాండిల్ నైట్ కార్యక్రమాన్ని నిర్వహించి క్రిస్మస్ వెనకాల ఉన్న సందేశాన్ని మా సమాజంతో పంచుకుంటాం. మెల్‌బోర్న్‌లో ప్రతి శనివారం రాత్రి దిక్కులేని వారికి ఆహారాన్ని పంచిపెడతాం. పేదలను పోషించాలి అనే హృదయాన్ని కల్గిన ఇతర సంఘాలు మాతోపాటు చేరతారు. ప్రతీ శుక్రవారం బ్లాక్ టౌన్‌లోని రైల్వే స్టేషన్ దగ్గర ఉండే దిక్కులేని వారికి టీ మరియు కాఫీ అందజేస్తాం. ఈ విధంగా మన సమాజములో ఉండేవారితో సంబంధాలు పెంపొందించుకొని మన విశ్వాసాన్ని వారితో పంచుకోగలం. సేవకులమైన మనం విశ్వాసులు అందరు వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు అవకాశాలను వినియోగించుకొనునట్లు వారిని ప్రోత్సాహపరచాలి. (ఎఫెసి 2:10).

మన సమాజంలో ఉన్న సంఘముగా మన సంఘ నాలుగు గోడలకు బయట కూడా దృష్టి కలిగియుండి మన పట్టణములో నశించిపోతున్న వారిని మరియు వెనుకబడిన వారిని సంధించే హృదయాన్ని కల్గియుండడం చాలా ముఖ్యం. అపోస్తలులు కార్యములో మనం చూస్తే, “పౌలు ఏతెన్సులో వారి కొరకు కనిపెట్టుకొనియుండగా ఆ పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచినందున అతని ఆత్మ పరితాపము పట్టలేకపోయెను. కాబట్టి సమాజ మందిరములతో యూదులతోను భక్తిపరులైన వారితోను ప్రతి దినమున సంత వీధులలో తన్ను

కలుసుకొను వారితోను తర్కించుచు వచ్చెను. (అపోస్తలుల కార్యములు 17:16-17).

యేసు చెప్తూ "... నీవు త్వరగా పట్టణపు వీధులలోనికి సంధులలోనికి వెళ్ళి బీదలను, అంగహీనులను, కుంటివారిని, గ్రుడ్డివారిని ఇక్కడికి తోడ్కొని రమ్మని ఆదాసునితో చెప్పెను." (లూకా 14:21).

సంఘనాయకులముగా మన గ్రామాలను పట్టణాలను క్రీస్తు చెంతకు చేర్చుటకు గాను మన సమాజంతో సంబంధ పెట్టుకొనుటకు సృజనాత్మకమైన మార్గాలను ప్రభువు అనుగ్రహించునట్లుగా ఆయనను వెదుకవలెను.

3. సమాజంలో ఉండే కొన్ని అవసరాలకు స్పందించుట : ప్రజల అత్యవసరాలను తీర్చుట ద్వారా సమాజాన్ని సందించుటకు మార్గాలను ప్రభువు యొద్ద వెదకాలి. ఉదాహరణకు ఇంగ్లీష్ నేర్పించుట, స్కూల్స్ ఏర్పరచుట ద్వారా సువార్త పంచుకొనుటకు సమాజంలో ఉన్న దూరాన్ని వంతెనలుగా నిర్మించవచ్చు.

4. సంఘ జీవితంలోనికి అనేకులు అడుగుపెట్టేదాన్ని బట్టి మన సహవాసంలోని విశ్వాసులను స్కూల్స్, హాస్పిటల్స్ మరియు చెరసాల వంటి వాటిలోనికి క్రీస్తు ప్రేమను మరియు సువార్త సందేశమును తీసుకువెళ్లుటకుగాను ప్రోత్సాహపరచాలి.

5. సంఘంలో జరిగే ఆరాధన కార్యక్రమాల్లోనికి ప్రజలు వచ్చినపుడు వారు దేవుని ప్రేమను మరియు అంగీకారాన్ని పొందేటట్లుగా చూడాలి. మొదట కలిగే అనుభూతి చాలా ముఖ్యం. సంఘంలోనికి వచ్చేవారిని స్నేహంగా ఆహ్వానించే పరిచారకులు ఉండుటకు పెద్ద సంఘాల్లో ముఖ్యమైన దృష్టిపెడుతుంటారు. వచ్చే వారందరూ ఆహ్వానించబడుతున్నట్లు అనుభూతి పొందాలి. మొదట అనుభూతిని కలిగించుటకు ఒకసారి మాత్రమే అవకాశం ఉంటుంది. ఆరాధన అనంతరం టీ లేదా కాఫీ లాంటివి ఏర్పాటు చేయుట ద్వారా సంఘంలో ప్రేమ గల సమాజాన్ని నిర్మించగలం. మన ఆరాధనలన్నింటిలో ప్రేమ మరియు అంగీకార భావన ఉండేటట్లు వాతావరణాన్ని రూపొందించుట అవసరం.

6. మన ఆరాధనా స్థలం శుభ్రంగాను, అందంగాను ఉండాలి. (ఫలితంగా ఆరాధన జరుగుచున్నపుడు మరియు వాక్య పరిచర్య జరుగుచున్నపుడు ప్రజలు దృష్టి తొలగించకుండా ఉంటుంది.) మన దేవుని ఆలయాన్ని చూసుకొనుటలో మనం గర్వపడాలి.

7. సాధ్యమైతే నూతన క్రైస్తవులు కొన్ని సదుపాయాలు పొందునట్లు అనగా బోధనా ప్రతులు అందించుట ద్వారా ప్రభువుతో వారి జీవితాన్ని ప్రారంభించుటకు ఉపయోగపడుతుంది.

8. నూతన విశ్వాసులు ప్రభువుతో నడుచుటలో స్థిరపడునట్లు వారికి సహకరించాలి. ముఖ్యంగా వారు రక్షణపొంది మొదటి లేదా రెండవ నెల అయితే వారిని ప్రోత్సాహపరచి స్థిరపడేటట్లు సహకారం అందించాలి. ముఖ్యంగా వారి కుటుంబంలో వారే మొదటి క్రైస్తవులు అయితే వారు ప్రభువులో స్థిరపడునట్లు సహకరించాలి.

9. సంఘంగా దేవుని రాజ్యాన్ని నిర్మించే మనస్తత్వాన్ని కలిగియున్నాము కనుక ఒకేవిధమైన లక్ష్యాలు నెరవేర్చుట కొరకు ఇతర సంఘాల సహకారం తీసుకొనేటట్లు చూడాలి. ప్రతి సంఘం సార్వత్రిక సంఘానికి ఆశీర్వాదకరంగా ఉండుటకు ప్రత్యేకమైన పిలుపును మరియు వ్యత్యాసమైన సామర్థ్యాలు కలిగియున్నాయి. (ప్రతి పట్టణంలో నిజానికి ఒకే చర్చి ఉంటుంది సమూహములే వేరు).

10. సంఘముగా మంచి నిర్వాహణ వ్యవస్థ మరియు నమ్మకమైన ఆర్థిక వ్యవస్థ మరియు లెక్క అప్పజెప్పుట కలిగియుండాలి. ప్రభుత్వపరమైన అన్ని విషయాల్లో సక్రమంగా ఉండుట చాలా ముఖ్యం. (రోమా 13:1). వ్యాపార ప్రపంచంలో ఉన్నవారికి మనం ఒక ఉదాహరణగా ఉండాలి. మన సంఘ నిర్వహణలో మనం యదార్థముగా ఉన్నపుడు ఆయన పనిని పూర్తి చేయుటకు దేవుడు అనేక సదుపాయాలు మనకు అప్పజెప్పగలడు మరియు మన పరామర్శ క్రిందకు అనేక ఆత్మలను అప్పజెప్తాడు. (లూకా 16:10-11).

11. ప్రజలు రావడానికి మన సంఘాలు క్షేమకరమైనవైయుండాలి.

12. పైన చెప్పబడిన బాధ్యులన్నిటి కొరకు నాయకులను తర్ఫీదునిచ్చుటలో మరియు బోధించుటలో సీనియర్ పాస్టర్ ప్రధాన వ్యక్తిగా కనబడాలి. సంఘంలోని సీనియర్ పాస్టర్లందరూ వారి సంఘంలోని నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించుటకు అవసరమైన వ్యక్తులను ప్రార్థనాపూర్వకంగా ఎన్నుకొని వారికి తర్ఫీదునిచ్చి బోధించాలి.

మరోసారి విశ్వాసులందరిని ఎల్లపుడు ఆత్మచేత నింపబడవలసిందిగా ప్రోత్సాహపరచబడాలి అనే ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ముగించాలనుకుంటున్నాను. (ఎఫెసీ 5:18), మరియు స్వస్థత అద్భుతాలు వారి జీవితంలో అవసరమైన వారి కొరకు ఎడతెగక ప్రార్థించవలెను. ప్రతి విశ్వాసి అనారోగ్యంతో ఉన్న వారికి యేసు నామమున ప్రార్థన చేస్తే వారు అద్భుతాలు చూడగలరు. (మార్కు 16:17-18). మన సంఘ ఆరాధనల్లో స్వస్థత అద్భుతాలు జరగాలని విశ్వసించి ఎల్లప్పుడు ప్రార్థించాలి. ప్రస్తుత కాలంలో ఈ ప్రపంచం మరియు పాశ్చాత్య ప్రపంచం అద్భుత స్వస్థతల ద్వారా దేవుని శక్తి బయలుపరచబడుట మనం ప్రార్థించినపుడు రోగులు బాగవ్వడం ద్వారా జరగాలి. (1 థెస్సలో 1:5). ప్రతి విశ్వాసిని దేవుడు బహుబలముగా తన మహిమ కొరకు వాడుకోగలడని మనం ప్రోత్సాహపరచాలి.

ముగింపు మాట, మనపట్ల, మన సంఘాల పట్ల మరియు పరిచర్యల పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికలు దేవుడు బయలుపరచునట్లు మనం ఎల్లప్పుడు ప్రభువును అనుమతించాలి. ఎందుకంటే "యెహోవా యిల్లు కట్టింపని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే." (కీర్తనలు 127:1).

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : పదమూడు, పద్నాలుగు వారాలు**

**నాయకులకు బోధించుట మరియు సువార్త దృక్పథంతో చిన్న చిన్న కూడికలను అధికంగా ఏర్పరచుట యొక్క ప్రాముఖ్యత.**

**పదమూడు మరియు పద్నాలుగు వారాలకు పరిచయం :-**

ఈ రెండు వారాల పాఠ్యాంశంలో ఆరోగ్యకరమైన సంఘముగా మన సమాజంలోని అవిశ్వాసులను శక్తివంతంగా సంధించుటలోను మరియు సంఘంలోని వారిని పరిపక్వత గల శిష్యులను చేయుటకు అవసరమైన మూడు ముఖ్యాంశాలను మనం చూడబోతున్నాము. అవేవనగా 1) క్రైస్తవులకు (నాయకులకు) బోధించవలసిన ఆవశ్యకత, 2) చిన్న చిన్న కూడికలను వృద్ధి చేయుట, 3) విశ్వాసులందరూ వారి విశ్వాసాన్ని పంచుకొనునట్లు ప్రోత్సాహపరచాలి.

ఈ వారం యొక్క పాఠ్యాంశం గత వారం యొక్క పాఠ్యాంశంలో ఉపభాగమైయున్నది.

(పాఠ్యాంశ్యం-10). ఆరోగ్యకరమైన సంఘం యొక్క గుణాతిశయములు / మన ఆరాధనల్లో దేవుని శక్తిని అనుభవించుట. ఈ వారంలో ఇతర విశ్వాసులను బోధించుట ద్వారా నాయకులను చేయుట మరియు సువార్తీకరణ దృక్పధంతో చిన్న కూడికలను ఏర్పాటు చేయుట అనే విషయాలను చూడబోతున్నాం.

ఇక్కడ మా బ్లాక్ టౌన్‌లో అనేక మతపరమైన గుంపులు చేరి ప్రజలు వారి తత్వాలను మరియు వారి నమ్మకాలను అనుసరించేటట్లు ప్రయత్నిస్తున్నారు. మేము వీధుల్లో పరిచర్య చేస్తున్నపుడు అనేక మంది వెనుకబడిన క్రైస్తవులు ఇలాంటి మతపరమైన గుంపుల్లో చేరి వారికి ఆకర్షించబడుతున్నారు. ఈ కారణం చేత చర్చ్ ఆఫ్ హోప్ నిజమైన సమర్పణ కలిగి విశ్వాసంలో బలంగా ఉండగలిగే పరిపక్వత గల శిష్యులను తయారు చేస్తుంది. మరియు విశ్వాసులు చిన్న కూడికలను అనుసంధానం కలిగియుండుట ద్వారా సంఘజీవితంలోనికి వస్తున్నారు. ఆయన రాకడకు ముందు అనేక మంది విశ్వాసులు అభ్యంతరపడుదురు, మరియు ఒకరినొకరు అప్పగించుకొని విశ్వాస భ్రష్టులగుదురని యేసు చెప్పాడు. మత్తయి సువార్తలో చదివితే, “అనేకులు అభ్యంతరపడి, యొకనినొకడు అప్పగించి యొకని నొకడు ద్వేషింతురు. అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు అక్రమము విస్తరించుట చేత అనేకుల ప్రేమ చల్లారును. అంతము వరకు సహించిన వాడెవడో వాడే రక్షింపబడును.” (మత్తయి 24:10-13).

ఈ వార పాఠ్యాంశం కొరకు ప్రార్థించగా, ఈ క్రింది వాటిని దేవుడు నా హృదయంలో ఉంచాడు.

1. సంఘముగా సువార్త సందేశమును తీసుకొని నశించిపోతున్న వారిని సందించుటలో ఎంత చురుకుగా ఉండాలి! (యెహేజ్కేలు 33:1-11).

2. ప్రస్తుతం మనం ఉన్న కాలంలో ఇతరులతో మన విశ్వాసమును పంచుకోవాల్సిన అవసరత. “ప్రభువురాకడ సిద్ధముగా ఉన్నది.” (యాకోబు 5:8). సమయాన్ని పోనియక దేవుడిచ్చే ప్రతి అవకాశాన్ని ప్రజలను క్రీస్తులోనికి నడిపించుటకు ఉపయోగించాలి. కోతకాలము వచ్చేయున్నది. (యోహాను 4:35). అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ, “దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానుల వలె కాక, జ్ఞానుల వలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి.” (ఎఫెసీ 5:5-17).

3. చిన్న కూడికల్లో మిగతా విశ్వాసులు కూడా కలుసుకొనేటట్లు క్రైస్తవులందరూ ప్రయత్నించాలి. (హెబ్రీ 10:23-25). ఇతర విశ్వాసులతో సన్నిహిత సహవాసం కలిగియుండుట ద్వారా క్రైస్తవులు ప్రభువుతో బలంగా నడవగలరు.

4. ఇతర క్రైస్తవులకు బోధించుట మరియు భవిష్యత్ నాయకుల కోసం కాపరులు సమయాన్ని కేటాయించుట.

5. సువార్తీకరణ దృక్పథంతో చిన్న కూడికలను వృద్ధిచేయవలసిన అవసరం ఉన్నది.

6. చిన్న కూడికలు విస్తరించుట ద్వారా జనసమూహాలను సువార్తీకరణతో సంధించుటకు గొప్ప అవకాశం.

7. క్రైస్తవులందరిని పత్రికలిచ్చి ప్రోత్సహించుట ద్వారా వారు వారి స్నేహితులతో, పొరుగువారితో, తోటి పనివారితో వారి విశ్వాసాన్ని పంచుకోగలరు. (ఒకరు ఇంకొకరిని అనేక పద్ధతిలో సువార్త

చేయునట్లు క్రైస్తవులందరిని ప్రోత్సాహపరచాలి.) - ఇంకా మనకు అవకాశం ఉన్నది కనుక నశించినవారిని చురుకుగా సంధించవలసిన అవసరత ఉన్నది.

సంఘం ఆరోగ్యవంతంగాను మరియు బలంగాను వృద్ధి చెందుటకు అవసరమైన మూడు విభాగాలను ఈ పాఠ్యాంశంలో మనం చూడబోతున్నాం. (ఆత్మీయ పరిపక్వతలోను మరియు విస్తరణలోను).

1. నాయకులను లేపి వారికి బోధించుట : (చిన్న కూడికల్లో మొదట నియమించి సీనియర్ కాపరి ఆధీనంలో ఉండే చిన్న కూడికల్లో నేర్పించబడాలి). అప్పుడు ఈ నాయకులు ఇంకా ఇతర చిన్న కూడికల నాయకులను తయారు చేయగలరు. ఈ పాఠ్యాంశంలో భాగంగా మరికొన్ని విషయాలను లీడర్‌షిప్ ట్రైనింగ్ మ్యానివల్ అనే పాఠం నుండి మా వెబ్‌సైట్ **www.coh.org.au** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

2. చిన్న గ్రూపులను విస్తరించుటకు పద్ధతి మరియు ప్రయోజనాలు : సువార్తీకరణ దృక్పధంతో.

3. ఒకరు ఇంకొకరితో వారి విశ్వాసాన్ని పంచుకొనునట్లు ప్రోత్సాహపరచుట. (చిన్న కూడికల్లో సువార్తీకరణ చాలా సులభం. నాయకుడు విశ్వాసులను ప్రోత్సహించుట ద్వారా వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకుంటారు.

ఇప్పుడు ఈ మూడు విభాగాలను ఒక్కొక్కటిగా చూద్దాం :

1. నాయకులను లేపి వారికి బోధించుట (2 తిమోతి 2:2).

- పరిపక్వత గల నాయకులను కలిగిన సంఘం బలంగాను మరియు ఆరోగ్యవంతంగాను వృద్ధి చెందును.
- నాయకులు లేచినపుడు ఎక్కువ పరిచర్య చేయవచ్చు మరియు చిన్న కూడికలు విస్తరించవచ్చు.
- నాయకులు పరిపక్వత చెందినపుడు ప్రార్థనా పూర్వకంగా మరొక ఆరాధన ఏర్పాటు చెయ్యొచ్చు.
- సేవకులు ప్రార్థనా పూర్వకంగా ఎవర్ని తర్ఫీదు చెయ్యాల్లో ఎన్నుకోవాలి. బోధించేవారంగా మన జీవితాన్ని బోధింపదగిన ఆత్మ గలవారి కోసం మరియు యింటిపట్ల హృదయంగలవారి కోసం వెచ్చించాలి.
- మనం ప్రభువులో ఉండుటకు వెళ్లినపుడు, మన ద్వారా ప్రభువులోనికి వచ్చిన ప్రజలు మరియు మన ద్వారా ప్రజలు దేవుని ప్రణాళికను హత్తుకున్న విషయాలే మనం విడిచిపెట్టే జ్ఞాపకం. బలమైన నాయకులను తర్ఫీదునిచ్చి బోధించుట ద్వారా మనం వృద్ధి చెందుతాం. యేసు కూడా పన్నెండు మంది శిష్యులను తర్ఫీదునిచ్చుటలో అధిక సమయం గడిపాడు. ఫలితంగా ఇప్పుడు సంఘం మొత్తం రెండువందల కోట్లకు చేరింది. శిష్యులను పిలిచి తర్ఫీదునిచ్చి పరిపక్వత గల శిష్యులనుగా చేసి వారిని పరిచర్యలోనో ఆజ్ఞయిచ్చి యేసు పంపినట్లుగా సేవకులమైన మనము అదే మాదిరిని వెంబడించాలి.

మంచి బోధకుడుకి కొన్ని ముఖ్య విషయాలు :

1. దేవుని మహిమ పరచే జీవితాన్ని జీవించుటలో మాదిరి కలిగియుండుట. (1 తిమోతి 4:12) మాదిరిగా ఉండి నడిపించుట (యోహాను 13:14-15).

2) మనం బోధించే వారి విషయంలో ప్రార్థనా పూర్వకంగా ప్రభువుని వెదకాలి. సమయానికి తగిన వాక్యాన్ని ప్రభువు యెదుట వెదకాలి. (ప్రకటన 15:23).

3) ఎల్లప్పుడు సత్యాన్ని ప్రేమతో మాట్లాడుట అవసరం. (ఎఫెసీ 4:15).
4) మనం బోధించే వారికోసం విలువైన సమయాన్ని కేటాయించుట. జీవితాన్ని కలిసి జీవించుట. (1 థెస్స 1:7-9).
5. ప్రోత్సహించేవాడు ఉండుట మంచి బోధకునికి గొప్ప మూలం. (అ.కా. 11:22-24). మనం బోధిస్తున్న వారికి నిరంతరం వారిపట్ల దేవుని ఉద్దేశ్యాన్ని స్థిరపరస్తూ వారి ద్వారా వారి మూలంగా దేవుడు ఏమి చేయగలడో నిరంతరం వారికి జ్ఞాపకం చేస్తూ ఉండాలి. (ఎఫెసీ 3:20).
6. మనం బోధించే వారిపట్ల యదార్థమైన ప్రేమను కలిగియుండాలి. మనం విశ్వాస తండ్రిగా మరియు తల్లిగా ఉండాలి. (1 కొరింథి 4:15-16).
7. క్రైస్తవులందరు వారి జీవితంలోనికి బోధించగలిగే వారు ఉండుట ఆరోగ్యకరం. వారు వారి జీవితాలను ఇతర పరిపక్వత చెందని విశ్వాసులను బలపరచుటకు సమర్పించబడాలి. (సామె. 19:20).
8. సారాంశంగా, మనం విశ్వాసులను భవిష్యత్ నాయకులనుగా తర్ఫీదు నిస్తున్నపుడు :
- వారిని మనం ప్రోత్సాహపరచాలి...
(ప్రోత్సాహపరచుట అంటే ధైర్యం చెప్పుట, ప్రోత్సాహపరచుట ద్వారా ప్రజలు వారి ఓటముల నుండి, భయాల నుండి, అభద్రతా భావం నుండి బయటపడతారు.)
- వారిని పోషించాలి.
(పోషించబడే వారు బలంగా ఉంటారు, త్రోసివేయబడిన వారు బలహీనులై తప్పుడు మనస్థత్వాన్ని స్వీకరిస్తారు.)
- మన జ్ఞానంతో, వరాలతో, తలాంతులతో మరియు మన సామర్థ్యాలతో మరియు కొన్ని వ్రాత ప్రతులతో వారిని సంసిద్ధం చేయాలి.
- మన జీవితాలను ఇతరుల జీవితంలోనికి వెచ్చించాలి.
(ఇతరుల పట్ల యదార్థమైన సమర్పణ మరియు ప్రేమ కల్గియుండాలి).
- మనం బోధిస్తున్న వారిని మనం నడిపించాలి.
(సలహా యివ్వాలి బెదిరించకూడదు, నడిపించాలి కాని నియంత్రించకూడదు).
- మనం బోధిస్తున్న వారితోనే కలిసి ఉండాలి.
(ప్రజలతో ఎప్పుడు విసుకు చెందకూడదు, వారికి ఏమి జరిగినా సరే).
- ఈ విషయాలను గురించి తెలుసుకొనుటకు అటాచ్‌మెంట్ వన్ చూడండి.
2) చిన్న కూడికలను వృద్ధి పొందించుట స్థిరపరచుట.
ఆరోగ్యకరమైన చిన్న కూడికలు ఏర్పరచుటకు మూడు విషయాలను ఇప్పుడు నేను చూపిస్తాను.
అ) చిన్న కూడికలలో ఉండుట వలన కలిగే ప్రయోజనాలు. ఒక విశ్వాసి ప్రేమ గల వాక్యానుసారమైన చిన్న కూడికలో ఉండుట వలన అనేక ప్రయోజనాలు పొందవచ్చు. అవేవనగా.
- ప్రభువుతో నడచుటలో ప్రోత్సాహపరిచే యితర విశ్వాసులతో అనుబంధం కలిగియుండగలరు.
- దేవుని ప్రేమను గూర్చిన జ్ఞానంలో ఎదిగి దేవుని ప్రేమించుట మరియు ఇతరులను ప్రేమించుటను నేర్చుకోగలరు. (మార్కు 12:30-31).
- ఆలోచనకర్తను అనేకులున్న చోట జ్ఞానం ఉంటుంది. విశ్వాసులు వారి జీవితానికి సంబంధించిన

ప్రధానమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఇతర విశ్వాసులను ఆశ్రయించుటకు ఈ చిన్న కూడికలు ఉపయోగపడతాయి. (సామె. 15:22).

- ఈ చిన్న కూడికల ద్వారా విశ్వాసులు సేవకుని ద్వారా వారికి లభించాల్సిన ప్రార్థన ఇతర సహాయాలు పొందగలరు. ముఖ్యంగా పెద్ద సంఘాల్లో ఈ చిన్న కూడికల ద్వారానే ఎక్కువగా ప్రజలు వారి సేవకుని అవసరాలు తీర్చబడుతుంటాయి. క్రైస్తవులందరూ ఇతర విశ్వాసుల ద్వారా పోషించబడుతూ మరియు ప్రోత్సాహపరచబడవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా శోధన సమయంలో, మన అందరికి ఒకరికొకరం క్రీస్తు శరీరంలో అవసరం. ఇతర విశ్వాసులతో సహవాసం కలిగియుండుట ద్వారా మన విశ్వాస జీవితంలో బలంగా ఉండగలం. (హెబ్రీ 10:23-25).

- విశ్వాసులు దేవుని వాక్యాన్ని ధ్యానించుట ద్వారా మరియు ఇతర విశ్వాసులతో కలిసి సహవాసం మరియు ప్రార్థన సమయాన్ని కలిగియుండుట ద్వారా ప్రభువులో ఎదుగుతారు. (యోహాను 21 :15-17).

- విశ్వాసులు కలుసుకున్నపుడు అక్కడి శుద్ధీకరణ జరుగుతుంది. ఇతర క్రైస్తవులతో కలసి సహవాసం చేసినపుడు దేవునికి మరియు ఇతరులకు లెక్క అప్పజెప్పగలము. అపోస్తలుడైన యోహాను వ్రాస్తూ, “అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగుతూ నడిచినయెడల. మనము అన్యోన్య సహవాసము గలవారమైయుందుము, అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.’’ (1 యోహాను 1:7).

- విశ్వాసులు వారికున్న చిన్న కూడికల్లో సహవాసాన్ని కలిగియుండుట ద్వారా సంఘం యొక్క జీవితంలోను దర్శనంలోను వారు పాలిభాగస్తులౌతారు. (కీర్తనలు 92:13-15).

- కూడికలో ఉండే ప్రతి వ్యక్తి శక్తివంతమైన నాయకుడు అగునట్లు చిన్న కూడికలకు ఒక మాదిరిని అనుసరించుట ద్వారా సంఘంలోని నూతన విశ్వాసులు సంఘం యొక్క జీవితంలోనికి ప్రవేశించుటకు. సంఘం సామర్థ్యాన్ని పొందుతుంది. వారాంతంలో జరిగే ఆరాధనల్లో అనేకమంది ప్రజలు వస్తున్నపుడు వెంటనే చిన్న కూడికలు ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగియుండాలి. పెంతుకోస్తునాడు పరిశుద్ధాత్మ కుమ్మరింపబడినపుడు అపోస్తలుడైన పేతురు ప్రసంగానికి స్పందించి మూడు వేల మంది సంఘంలో చేర్చబడ్డారు. (అ.కా. 2:41). ఆరోగ్యకరమైన సువార్తీకరణ దృక్పదంతో ఉండే చిన్న కూడికలు విశ్వాసులందరిని భవిష్యత్‌లో చిన్న కూడికలు నడిపించే నాయకులను తయారు చేయగలవు. సంఘానికి వచ్చి నూతన విశ్వాసులందరిని నాయకులనుగా చేయగలవు.

సాధ్యమైనంత వరకూ అనేకులను చిన్న కూడికలు నడిపించే వారుగా తయారు చేయుట ద్వారా సంఘమునకు వచ్చే వారినందరిని శిష్యులను చేయగలము.

- చిన్న కూడికల మధ్యలో విశ్వాసులందరూ వారి ఆత్మీయ వరాలను ఉపయోగించుకొనుటకు ప్రోత్సాహపరచబడతారు. (రోమా 12:3-8).

- చిన్న కూడికల ద్వారా పెద్ద సంఘం కూడా చిన్న సంఘంగా మారిపోతుంది. క్రైస్తవులముగా మనందరం ఇతర విశ్వాసులలో సహవాసాన్ని కల్గియుండాలి. చిన్న కూడికల ద్వారా సంఘానికి వచ్చే నూతన విశ్వాసులు మరియు సందర్శకులు ఇతర విశ్వాసులతో సంబంధాన్ని కలిగి సంఘ జీవితంతో అనుబంధంలోనికి వస్తారు.

- ప్రస్తుతం మనం జీవిస్తున్న కాలంలో ఇతర విశ్వాసులతో సహవాసం కలిగియుండుట ప్రాముఖ్యం. చిన్న కూడికలు ఇతరులు ప్రోత్సాహపరచబడుటకు మరియు ప్రేమను అంగీకారాన్ని పొందుటకు గొప్ప సాధనాలుగా ఉపయోగపడతాయి.
- విశ్వాసులు ప్రభువుతో నడచుటలోను మరియు తెలుసుకొనుటలోను చిన్న కూడికల్లో కొన్ని కార్యక్రమాలు నిర్వహించుట ద్వారా సహకరించవచ్చు. విశ్వాసుల తరగతులు, ఆత్మీయ వరాల వర్క్‌షాప్, సువార్తీకరణ తర్ఫీదు సెమినార్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.
ఆ) ఆరోగ్యకరమైన చిన్న కూడికలు నిర్వహించుటకు ఒకే ఒక సాధ్యమైన పద్ధతి :

ఎ) ప్రారంభ ప్రార్థన. తనదైన శైలిలో పనిచేయునట్లు పరిశుద్ధాత్మను ఆహ్వానించాలి.

బి) ఆహ్వానం / (10-15 నిమిషాలు) వ్యక్తిగతంగా టీ మరియు కాఫీ అందించుట.

సి) ఆరాధనా మరియు ప్రార్థన (30-45 నిమిషాలు)

డి) వాక్యాన్ని పంచుకోవడం / బోధించుట మరియు పఠించుట (30-45 నిమిషాలు) / ప్రభుభోజనం / ముగింపు ప్రార్థన.

ఇ) భోజనం / టీ మరియు కాఫీ / సహవాసం.

ఇ) చిన్న కూడికల ద్వారా సువార్తీకరణ. చిన్న కూడికల ద్వారా ప్రజలు ప్రభువు యొద్దకు వచ్చుటకు అనేక అవకాశాలు ఉన్నాయి. మూడో విషయంలో దీన్ని స్పష్టంగా పరిశీలిద్దాం. అయితే క్లుప్తంగా చెప్పాలంటే చిన్న కూడికల ద్వారా రక్షణపొందని మన స్నేహితులు సువార్తను వినుటకుగాను ప్రేమ కలిగిన మరియు అంగీకార భావన కలిగిన వాతావరణం ఏర్పడుతుంది. రెండవదిగా, చిన్న సహవాసాలు బలంగా ఉన్నపుడు అందులోని సభ్యులందరూ నెలనెలా సువార్తీకరణ కార్యక్రమాలు మరియు హాస్పిటల్, జైలు మరియు ఇరుగుపొరుగు వీధుల్లోనికి వెళ్ళుటకు ప్రార్థన చేసి ప్రణాళికలు రూపొందించవచ్చు.

3. విశ్వాసులందరూ వారి విశ్వాసాన్ని పంచుకొనుటకు ప్రోత్సాహపరచాలి. (ప్రతి విశ్వాసి ఇతరులను క్రీస్తులోనికి నడిపించుటకు సామర్థ్యాన్ని కల్గియున్నాడు. మరియు సువార్త పత్రికలు పంచవచ్చు). “జ్ఞానులు ఇతరులను రక్షించెదరు’’ (సామెతలు 11:30).
- సేవకులముగా మాదిరిగా మనం జీవించాలి. నశించిపోతున్న వారి పట్ల దేవుని హృదయాన్ని మరియు కనికరాన్ని పొందునట్లు ప్రభువుతో మనం సమయం గడపాలి. (మత్తయి 9:36) సువార్తీకరణ అంటే నేర్పించేది కాదు పట్టుకొనేది.
- మన సంఘంలోని వారు వారి యొక్క అవిశ్వాసులైన స్నేహితులను మరియు తోటి పనివారిని, స్కూల్‌లోని జతపనివారిని రక్షించునట్లు సేవకులముగా వారిని ప్రోత్సాహపరచుటకు ఆసక్తి కలిగియుండాలి. క్రైస్తవులందరు వారి జీవితంలో ఎదుర్కొనే యుద్ధాలు మరియు నిరుత్సాహాలు ఎప్పటికప్పుడు ఉంటాయి కనుక వారు ప్రభువు కొరకు జీవించుటలో ప్రోత్సాహపరచాలి మరియు ప్రతి ఆత్మ యొక్క విలువను క్రీస్తు చెంతకు ఆత్మలు నడిపించబడవలసిన ఆవశ్యకతను గుర్తు చేస్తుండాలి. (లూకా 15:4-7).
- చిన్న కూడికల్లో సువార్తీకరణకు సంబంధించిన విషయాలు ఒక భాగంగా బోధించుట ద్వారా విశ్వాసులను సువార్తీకరణకు సిద్ధపరచవచ్చు. ఆఖరి గడియలో మనం నివసిస్తున్నాము కనుక

క్రైస్తవులందరూ ఆత్మలను రక్షించేవారుగా సన్నద్ధులగుటకు వారిని ప్రోత్సహించాలి. ఎవరైనా ఇతరులకు సువార్త పత్రికలను అందించవచ్చు.

- చిన్న కూడికలుగా నెలకోసారి రెండు వారాలకోసారి ప్రభువు నడిపించిన దాన్ని బట్టి సువార్త ద్వారా ప్రజలు క్రీస్తును సమీపించునట్లు ప్రణాళికలు చేయవచ్చు.

- చిన్న కూడికల్లో శిష్యులను చేయుట మరియు సువార్తీకరణ దృక్పథం రెండూ ఉండాలి. ఈ క్రింది వాటి ద్వారా దీన్ని సాధించవచ్చు : ఒక వారం కూడికలో శిష్యత్వం మీద దృష్టి నుంచి బైబిల్ పఠన చేయడం మరియు అవసరంలో ఉన్నవారి కొరకు ప్రార్థించడం చెయ్యెచ్చు. మరోవారం సువార్తీకరణ దృక్పథం కలిగి రక్షణ పొందని ప్రజలు చిన్న కూడికల ద్వారా సువార్తను వినుటకు మరియు ప్రేమను విశ్రాంతిని పొందేటట్లు చెయ్యొచ్చు. అలా ప్రజలు ఈ చిన్న కూడికలకు చేర్చబడే కొద్దీ మరికొన్ని చిన్న కూడికలను నియమించి అక్కడకు ప్రజలు చేరునట్లు ప్రయత్నించవచ్చు. ఒక గుంపులో దాదాపు 12 మంది ఉండుట ద్వారా ఒకరితో ఒకరు సన్నిహిత సహవాసం కలిగియుండుటకు సరిపోతుంది.

- అటాచ్‌మెంట్ త్రీ లో 9 పేజీలు అవిశ్వాసులతో క్రైస్తవులందరూ వారి విశ్వాసాన్ని పంచుకొనుట గురించి వ్రాయబడింది.

వ్యక్తిగత పరిశీలన కొరకు ప్రశ్నలు :

1) సేవకునిగా ఉన్న నేను భవిష్యత్ నాయకులను తర్ఫీదునిచ్చుటలో ముఖ్యత్వాన్ని యిస్తున్నానా?

2) సేవకునిగా చిన్న కూడికల్లో విశ్వాసులను నాయకులనుగా సిద్ధపరచి సంఘ పరిచర్యలో నియమించగలిగే నాయకత్వాన్ని కలిగియున్నానా?

3) సంఘముగా చిన్న కూడికలను ఏర్పరచే దృష్టికలిగియున్నామా?

4) మన సంఘంలోని అనేకులు వారం మధ్యలో జరిగే సహవాస కూడికలకు పాల్గొంటున్నారా?

5) క్రైస్తవులు చిన్న కూడికలను నడిపించగలిగే విధంగా వారికి తర్ఫీదునిచ్చి సిద్ధపరచే తరగతులు సంఘముగా నిర్వహిస్తున్నామా?

6) మన చిన్న కూడికల్లో దేవుని వాక్యాన్ని పఠించుట మరియు ప్రార్థించుట ప్రధాన విషయంగా ఉన్నదా? మన చిన్న కూడికల ద్వారా విశ్వాసులు ఆత్మీయంగా ఎదుగునట్లు దృష్టిపెట్టియుండాలి.

7) సేవకునిగా సంఘంలో ఉన్న వారందరూ ఆత్మలను సంపాదించేవారు అగునట్లు ప్రోత్సాహపరుస్తున్నామా?

8) మన చిన్న కూడికలోని సభ్యులందరూ చిన్న కూడిక యొక్క నాయకుని ద్వారా బోధించబడి భవిష్యత్‌లో వారే ఇతర చిన్న కూడికలను నడిపించే నాయకులు అగునట్లు మనం పనిచేస్తున్నామా?

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : పదిహేనవ వారం ఆరోగ్యకరమైన పరిచర్య బృందాలను నిర్మించుటకు ముఖ్యాంశాలు (విశ్వాసులందరు వారి ఆత్మీయ వరాలను ఉపయోగించునట్లు ప్రోత్సహించాలి).**

**పదిహేనవ వారానికి పరిచయం :-**

ఆరోగ్యకరమైన నాయకత్వ బృందాలను మరియు పరిచర్య బృందాలను నిర్మించుట ద్వారా సంఘము ఆరోగ్యకరమైన విధంగా బలంగాను ఎదుగుతూ సమాజంలో గొప్ప వ్యత్యాసాలను

తీసుకురావచ్చు. ఒక బృందముగా మనం ఉన్నపుడు ఒంటరిగా సాధించగలిగే దానికంటే అధికంగా సాధించవచ్చు. ఒకే విషయం కొరకు అందరూ ఐఖ్యంగా కలిసి పనిచేయుట చాలా ముఖ్యం. ఒక వ్యక్తి వెయ్యి మందిని తరిమితే ఇద్దరు కలిసి పది వేల మందిని తరుమగలరు.

ఈ పాఠ్యాంశంలో ఆరోగ్యకరమైన బృందాలు నిర్మించుట యొక్క ముఖ్యాంశాలను మనం చూడబోవుచున్నాము. ఈ వారం పఠనలో ఈ క్రింది విషయాలను మనం చూడబోతున్నాము. 1) శక్తివంతమైన పరిచర్య బృందాలు, 2) సాహసోపేతమైన పోరాటం మరియు 3) వివిధ రకాలైన ఆత్మ వరాలు.

ఒకే విషయం కొరకు ఒక బృందంగా పనిచేసినపుడు ఒకరి యొద్ద నుండి మరియొకరు ప్రోత్సాహాన్ని పొందవచ్చు. ఆరోగ్యకరమైన పరిచర్య బృందంలో భాగంగా ఉండి సహకరించుటకు విశ్వాసులు చేరినపుడు ప్రభువుతో నడుచుటలో ఫలభరితంగా ఉంటారు. క్రైస్తవునిగా ఉండుటకంటె పరిచర్యలో ఒక భాగంగా ఉండుట ముఖ్యమైన విషయం. ప్రస్తుత కాలంలో అనేక మంది విశ్వాసులు వారి విశ్వాసానికి వ్యతిరేకతలు ఎదుర్కొనే పరిస్థితిలో ఉన్నారు. దేవుని దయ మరియు ఆశీర్వాదాలు మన బృందంలో పని చేయడం మనం చూడాలంటే బృందం మధ్యలో ఐఖ్యత కలిగియుండటం ముఖ్యం. ముఖ్యంగా పరిచర్యలోను మరియు కుటుంబంలోను ఐఖ్యత విషయంలో ఆత్మీయ పోరాటాలు సాతాను ఏర్పరచి విడదీసి జయించాలని చూస్తున్నాడు. యేసు చెప్తూ, "తనకు తానే విరోధముగా వేరుపడిన ప్రతి రాజ్యము పాడైపోవును. తనకు తానే విరోధముగా వేరుపడిన యే పట్టణమైనను ఏ యిల్లయినను నిలువదు." (మత్తయి 12:25).

మనం ఇతర విశ్వాసులతో కలిసి పనిచేయగలగినపుడు దేవుని దయ మరియు మన ప్రయత్నాల్లో దేవుని ఆశీర్వాదాలు ఉంటాయని బైబిల్ స్పష్టంగా తెలియజేస్తుంది. కీర్తనలు 133లో చదివితే, "సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తల మీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచు వరకు దిగజారిన పరిమళ తైలమువలె నుండును. సీయోను కొండల మీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలెనుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చటనుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు." (కీర్తనలు 133:1-3).

క్రైస్తవులమైన మనము ఐఖ్యతతో కలిసి పనిచేస్తూ యదార్థమైన ప్రేమను కలిగియున్నపుడు అవిశ్వాసుల జీవితాల్లో గొప్ప ప్రభావాన్ని కలుగజేయడం మనం చూడగలం. యేసు చెప్తూ, "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్లే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను." (యోహాను 13:34-35).

సేవకులముగా మరియు నాయకులముగా దర్శనంగలవారముగా గొప్ప దృష్టికల వారిగా ఉండాలి. మన సంఘంలో ఉన్న ప్రజల యొక్క సేవకుని అవసరాలు తీర్చడం మాత్రమేకాక, మన సంఘం పెరుగుతున్నపుడు సంఘంలో వారు అందరూ వారి యొక్క సేవకుని అవసరాలు తీర్చబడుటకై సంఘంలో సేవకుని పరామర్శ బృందాలు ఏర్పరచాలి. చిన్న కూడికలు ఏర్పాటు చేయుట యొక్క ఆవశ్యకత గురించి పోయిన వారంలో ఈ విషయాన్ని స్పష్టంగా చూశాం. గొప్ప దృష్టి కలిగిన సేవకులముగా మన సంఘంలోను మరియు మన సమాజంలోను ఉండే అవసరాలను గమనిస్తూ ఆ అవసరాలు తీర్చబడుటకై తగిన కార్యక్రమాలు మరియు పరిచర్య చేయుటకై

నాయకులను ఏర్పరచాలి. సేవకునిగా సంఘంలోని వారిని వ్యక్తులుగా విడదీసి చూడకుండా, దర్శనం కలిగిన సేవకులముగా మన సంఘంలోని వారిని బృందాలుగా ఏర్పరచుట ద్వారా సంఘంలోను మరియు సమాజంలోను ఉండే అవసరాలు శక్తివంతంగా తీర్చబడతాయి. చిన్న పిల్లల పరిచర్య కొరకు బృందాలు, భోజనాన్ని సమకూర్చే బృందాలు, సంఘంలోనికి వచ్చే వారు ఆహ్వానించబడేటట్లు బృందాలు, కొత్త విశ్వాసులను సంఘ జీవితంలోనికి అనుబంధం కల్గియుండునట్లు వారిని ప్రోత్సాహపరిచే బృందాలు ఇలాంటివి సంఘం వృద్ధి చెందుతున్నపుడు ఏర్పాటు చేయవలసిన బృందాలు.

కార్ల్ జార్జ్ అనే వ్యక్తి తను వ్రాసిన "హవ్ టు బ్రేక్ గ్రోత్ బ్యారియర్స్" అనే పుస్తకంలో సేవకులు వారి సంఘం వృద్ధి చెందుతున్నపుడు కాపరిగా కావలి కాసే స్థితి నుండి పై విచారణ కర్తగా మారాలి. సిడ్నీలోని అతిపెద్ద సంఘం యొక్క సీనియర్ పాస్టర్ ఇప్పుడు దాదాపు అన్ని సంఘాలు కలిపి 38,000 మందిని కల్గియున్నాడు. అతడు నాయకులను తయారు చెయ్యాలని మరియు సంఘములను స్థాపించే బృందాలను ఏర్పరచి కొత్త పరిచర్యలు కొత్త సంఘాలు ఏర్పరచుటలో గొప్ప హృదయాన్ని కల్గియున్నాడు. ఆయన దర్శనంలో భాగంగా నాయకులకు తర్ఫీదునిచ్చుటకై బైబిల్ కళాశాల స్థాపించాడు. ఈ సీనియర్ పాస్టర్ విశ్వాసులందరూ వారి పిలుపును మరియు వారి పరిచర్య వరాలను ఉపయోగించి సేవలో పనిచేయునట్లు అనుమతిస్తున్నాడు. ఆ చర్చే హిల్‌సాంగ్ చర్చ్.

కార్ల్ జార్జ్ తన పుస్తకంలో వ్రాస్తూ సంఘం సంఖ్యలో వృద్ధి చెందుతున్నపుడు కాపరి మందను కాసే స్థితిలో నుండి మందయజమాని అనే స్థితిలోనికి మారాలి అని చెప్పాడు. సంఘమంతటిని పరామర్శించుట మాత్రమేకాక, సంఘంలోని వారందరూ సేవకుల పరామర్శ బృందానికి అనుసంధానించబడి యుండాలన్న గొప్ప దృష్టికలిగియుండాలి. మంద యజమాని గొప్ప దృష్టి కలిగి తగిన ప్రణాళికలు రూపొందించి సంఘం పరిచర్య చేయవలసిన విభాగాలను గుర్తించి ఆ విభాగాల అవసరాలు తీర్చబడుటకై బృందాలను, సమితులను ఏర్పాటు చేస్తాడు.

మంద యజమాని తానే సేవకుని బాధ్యత నిర్వహించాలి అనుకోకుండా సంఘంలోని వారందరూ సహనాయకుల ద్వారా కూడా వారి సేవకుని అవసరాలు తీర్చబడాలనే గొప్ప దృష్టికలిగియుంటాడు. ఈ విధంగా సంఘం సంఖ్యలో వృద్ధి చెందుతూ వెళ్లినా ప్రజలకు వారి సేవకుని అవసరాలు తీర్చబడతాయి. అదేవిధంగా సేవకులంగా క్రైస్తవులందరూ వారి సమాజంలోను మరియు పనిచేసే చోట ఉండేవారిని సంధించుటకు సేవచేయుటకు ఆసక్తిగా పాల్గొనునట్లు ప్రోత్సహించాలి. ప్రతీ విశ్వాసి ఈ సమాజంలో ప్రేమ ద్వారా దేవుని రాజ్యంలోనికి నడిపించుటకు వ్యత్యాసాన్ని తెచ్చుటకు శక్తి కలిగియున్నారు. హాస్పిటల్‌లో ఉన్న వారిని దర్శించుట దేవుని ప్రేమను చూపుటకు ఒక చక్కని మార్గం. ప్రేమ కలిగి నడుచుకునే క్రైస్తవ సహవాసం ఈ సమాజంలో గొప్ప వ్యత్యాసాన్ని తీసుకురాగలరు.

మంద యజమాని చేయవలసిన పనులను మరియు సంఘంలో అవసరాలను దృష్టించగా బృందం వారు పరిచర్య బృందాలు ఆ పనులను మరియు అవసరాలను తీరుస్తుంటారు. మంద యజమాని ఇతరులకు పని అప్పజెప్పే సామర్థ్యాన్ని కల్గియుండి వారి వ్యక్తిత్వాన్ని బట్టి మరియు స్వభావాన్ని బట్టి తగిన విధంగా పై విచారణ చేస్తాడు. మంద యజమాని నిరంతరం క్రైస్తవులు సన్నద్ధులై

సంఘంలోని పరిచర్యలోనికి వచ్చునట్లు ప్రయత్నించాలి. అంతేకాకుండా క్రైస్తవులు వారి ఆత్మీయ వరాలను వినియోగించునట్లు పరిచర్యలో బాధ్యతలు అవకాశాలు కల్పించుటలో మంద యజమాని ప్రయత్నిస్తాడు. ఈ విధంగా సంఘం నిరంతరం వృద్ధి చెందుతూ సమాజంలో శక్తివంతంగా ఉంటుంది. అదే సమయంలో మందను కాయువారు ఇతర ప్రజలకు బాధ్యతలు అప్పజెప్పుటలోను వారిని పరిచర్య పనుల్లో బాధ్యతల్లో నియమించుటకును నిమగ్నమైయుంటారు. మందను కాయువారు సంఘములో ఎవరైనా సహాయం కొరకు అర్జిస్తే అది వ్యక్తిగతమైన బాధ్యతగా స్వీకరించి దాని కొరకు సహకరించాలి. మందను కాయువారు వారి సమయానికి వారి శక్తికి తగినట్లుగా పనిచేస్తారు అంతకు మించి గొప్ప దర్శనాన్ని సొంతంగా కల్గియుండరు. ఈ కారణం చేత సేవకులు మందను కాయువారు కలిగియుండే మనస్థత్వాన్ని కలిగియుండుట వలన సంఘం ఎప్పటికి చిన్న సంఘంగానే ఉండిపోతుంది. సంఘ సేవకులముగా మరియు నాయకులముగా, నిరంతరం మన సంఘం పట్ల దేవుని విధానం మరియు నడిపింపును తెలుసుకొనుటకై ప్రభువుతో - గడుపుటకు మనల్ని మనం ప్రత్యకించుకోవాలి. ఇలా చేయుట ద్వారా సంఘం పెరుగుతున్నపుడు సంఘంలో ఎలాంటి పరిచర్యలు అవసరమో, ఎలాంటి ప్రజలు పై విచారణ చెయ్యాల్లో మరియు ఎలాంటి బృందాలు, వ్యక్తులు అవసరమో మనం అవగాహణ కలిగియుంటాము. సంఘముగా విశ్వాసులందరూ వారి జీవితాల్లో దేవుని ప్రణాళికను వెంబడించునట్లుగా మరియు దేవుడు వారినెక్కడ ఉంచాలనుకుంటున్నాడో అక్కడ ఉండునట్లు ప్రోత్సహించాలి. ప్రతి విశ్వాసి క్రీస్తు శరీరంలో తాను నిర్వర్తించవలసిన ఒక ముఖ్యమైన పాత్ర కల్గియున్నాడు. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్దపరచిన సత్క్రియలను చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము." (ఎఫెసీ 2:10).

"ఆయన శిరస్సయియున్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన గలిగిన బలము చేత అతుకబడి ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసి కొనుచున్నది." (ఎఫెసీ 4:16). ఐదు పరిచర్య వరములు అనేవి విశ్వాసులందరూ క్రీస్తు శరీరంలో పరిచర్య చేయునట్లు ప్రోత్సాహపరచుటకు మరియు విశ్వాసులందరూ ప్రభువులో జీవించుటలో వృద్ధి పొంది నిర్మించబడుటకును ఇవ్వబడ్డాయి. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషుల మగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తులులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులను గాను, కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను." (ఎఫెసీ 4:11-13). ఒక సంఘం బలమైన సమర్పణ కలిగిన ముఖ్య నాయకుల బృందాన్ని కలిగియున్నపుడు, పరిచర్య వరాలను కల్గియున్నపుడు అది సమాజాన్ని మార్చే స్థానిక సంఘంగా ఉండగలదు. సేవకులంగా

మన సంఘంలోని ముఖ్య నాయకుల బృందాన్ని బలపరచుటకు మన జీవితాన్ని వెచ్చించాలి. బలమైన బృందాలను ఏర్పరచుటకు సంబంధించిన కొన్ని ముఖ్య సత్యాలను ఇప్పుడు మీకు చూపిస్తాను. వ్యక్తిగతంగా వీరులైయుండుట కంటే వీరుల బృందంగా ఉండుట ఉత్తమం. కలిసి ఐఖ్యంగా, బృందంగా పనిచేయుట ద్వారా ఎక్కువ సాధించగలం. క్రింద ఇవ్వబడే విషయాలు ఆరోగ్యకరమైన బృందాలు కలిగియుండుటకు అన్ని బృందాలకు వర్తిస్తాయి ముఖ్యంగా బలమైన పరిచర్య బృందాలను స్థాపించాలనుకునే వారికి. అయితే బృందంలో ఐఖ్యత అనేది చాలా ముఖ్యం అనైఖ్యత వల్లనే అనర్థాలను యేసుక్రీస్తు స్పష్టంగా తెలియజేశాడు. (మత్తయి 12:25). ఎందుకంటే బృందంగా కలిసి మనం ఎక్కువ సాధించగలం అని సాతానుకు తెలుసు, అందుకే వాడు సభ్యుల మధ్యలో గొడవలను రేపి బృందం మధ్యలో నాశనాన్ని తెస్తాడు. వాడి తంత్రాలను ఎరిగిన వారమైయుండాలి. (1 పేతురు 5:8). ఈ ఆత్మీయ పోరాటం ద్వారా బృందంగా లేక సంఘంగా ఈ లోకంలో నిత్యత్వ ప్రభావాన్ని తీసుకురావచ్చు.

ఈక్రింద ఉన్న విషయాలను మీ బృందంలోని వారు ఎవరైనా చదవచ్చు అందరూ ఈ బృందం యొక్క దర్శనాన్ని మరియు ఉద్దేశ్యాన్ని పూర్తిగా తెలుసుకోగలుగుతారు.

1. సంఘ పరిచర్య బృందానికి దర్శనాన్ని పంచుకోవల్సిన ఆవశ్యకత :

పరిచర్య బృందానికి లేదా సంఘ నాయకత్వానికి స్పష్టమైన దర్శనం మరియు ఉద్దేశ్యం కలిగియుండుట ద్వారా సభ్యుల ద్వారా అది నెరవేర్చబడుతుంది. “దేవోక్తి లేని యెడల జనులు కట్టులేక తిరుగుదురు...” (సామెతలు 29:18). బృందానికి మరియు సభ్యులకు ప్రత్యేకమైన పని ఉన్నపుడు వారు దృష్టి కలిగి దానిలో ఫలభరితంగా ఉండగలరు. ప్రభువు హబక్కూకుతో చెప్పినదేమనగా. “చదువువాడు పరుగెత్తుచూ చదువ వీలుగునట్లు నీవు ఆ దర్శన విషయమును పలక మీద స్పష్టముగా వ్రాయుము.” (హబక్కూకు 2:2).

2. బృందంగా కలిసి ప్రార్థించవలసిన ఆవశ్యకత ఉంది. (మనం చేయు ప్రతీ దానిలో బృందంగా దేవున్ని అనుమతించాలి.)

3. నాయకులు బృందం ద్వారా లేక సంఘం ద్వారా చేయవలసిన పనుల కొరకు కావల్సిన నడిపింపును మరియు మార్గాన్ని ప్రభువుతో సమయాన్ని గడిపి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఉదాహరణకు చిన్న పిల్లల పరిచర్య వృద్ధి చెందే కొద్ది ఇంకా దానిలో వృద్ధినొంది వస్తున్న పిల్లల జీవితాల్లో బలమైన ముద్ర వేయుటకు కావలసిన జ్ఞానం మరియు నడిపింపు కొరకు నాయకులకు ప్రభువు సహాయం చేస్తాడు. (సామెతలు 16:3) (యిర్మియా 23:18) (1 థెస్సలో 5:17).

4. ప్రభువే బృందాన్ని నిర్మించునట్లు అనుమతించవలసిన ఆవశ్యకత : (బృందంలో ఉండేవారు ప్రభువుచే పిలువబడిన వారైయుండాలి) (కీర్తనలు 127:1).

5. కొత్త పరిచర్య బృందాలను ఏర్పరచుటకు ముందు ప్రార్థనా పూర్వకమైన ప్రణాళిక మరియు సిద్దపాటు అవసరం. కొత్త పరిచర్య పనులను ప్రారంభిస్తున్నపుడు తగిన సమయాన్ని తీసుకొని కొత్త పనికొరకు నాయకులను సిద్దపరచుటలో, తర్ఫీదునిచ్చుటలో గడుపుట ద్వారా మరియు రాబోయే సమస్యలు సవాళ్లు ఎదుర్కొనుటకు ఆలోచన సిద్దపాటు ఉండుట ద్వారా చాలా సమస్యలను మనం అధిగమించవచ్చు. ఇలా చేయుట ద్వారా కొత్త పరిచర్యలు మరియు సంఘ

స్థాపనలు మంచి ప్రారంభంలో ముందుకు సాగుతాయి. (సామెతలు 3:5-6).
6. ప్రతి సభ్యునికి శ్రేష్ఠమైన ఆత్మ కలిగియుండాలి (పరిపూర్ణం కాదు). లింకు బాగున్నంత వరకే చైను బలంగా ఉంటుందనే సామెత ఉంది. ప్రభువు కొరకు మన శ్రేష్ఠమైన దాన్ని యివ్వాలి. ఆయన దానికి అర్హుడు. బృందంలో ఉండే సభ్యులందరూ వారు చేస్తున్న దానిలో అత్యంత ఆశక్తిని కనబరుస్తున్నారా అనే విషయంలో మనం జాగ్రత్త వహించాలి. మన వరంలో పిలుపులో మనం జీవించినపుడే ఆనందం ఉద్దేశ్యం కలుగుతాయి. ఈ కారణం చేత సభ్యులందరూ వారి వరంలో పనిచేస్తున్నారా లేదా అనే విషయం నాయకుడు గమనిస్తూ ఉండాలి.
7. బృందాలు సాధించవలసిన స్పష్టమైన ప్రణాళికలు మరియు లక్ష్యాలు కలిగియుండాల్సిన ఆవశ్యకత : దర్శనం అనేది స్పష్టమైన ప్రణాళికలు మరియు లక్ష్యాలు ఏర్పరచుకొనుట ద్వారా నెరవేర్చబడితే గొప్ప ప్రతిఫలాలు ఉంటాయి. (సామెతలు 21:5).
8. నాయకత్వంలో ఉండేవారు బృందం యొక్క ఉద్దేశ్యం పట్ల వాంఛ మరియు ఆశక్తి ఉండాలి : దర్శనాన్ని ఇతరులతో బలంగా పంచుకొని వారు బృందం యొక్క ఉద్దేశ్యంలోను మరియు దర్శనంలోను సమర్పణ కలిగి పాల్గొనునట్లు చేయుట ముఖ్యం.
9. బృందంలో ఏర్పడే గొడవను లేదా సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా ఉండాలి : (తీతుకు 3:10-11).
10. బృందంలోని సభ్యులందరూ సరైన తర్ఫీదును కలిగియుండాల్సిన ఆవశ్యకత : ఉదాహరణకు కొత్తవారిని, సందర్శకులను ఆహ్వానించే బృందానికి దానికి సంబంధించిన నైపుణ్యాలపై అవగాహణ కల్పించడం చాలా ముఖ్యం. ఎందుకంటే మొదటిసారి కలిగే అనుభూతి ముఖ్యమైనది.
11. బృందంలోని మిగతా సభ్యులతో మంచి సమయాన్ని గడుపుట ద్వారా ఆరోగ్యకరమైన మరియు బలమైన సంబంధాన్ని కల్గియుండగలరు : ఇతరులతో ఆహ్లాదకరమైన సమయాన్ని భోజనం, టీ, కాఫీ లాంటి వాటితో గడుపుట ద్వారా ఒకరితో ఒకరు కలిసియుండుటకు అవకాశం ఉంది.
12. కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత : బృందం యొక్క విధుల కొరకు సభ్యులందరూ కలిసి పనిచేయాలి. బృందంలోని సభ్యులు వారిలో వెనుకబడిపోతున్న మిగతా సభ్యుల కోసం ఒక మైలు వెళ్లుటకు సిద్ధపడాలి. ప్రతి బృందంలోని సభ్యుడు మేము అనే మనస్తత్వం కలిగి బృందం యొక్క విజయం కొరకు కలిసి ముందుకెళ్లాలి. (రోమా 12:16) (యోహాను 17:20-23).
13. బృందంలోని మరియు సంఘంలోని నాయకులు వారి నాయకత్వంలో ఉన్నట్టి బృందానికి లేదా సంఘానికి ప్రణాళికలు రూపొందిస్తున్నపుడు వారి యొక్క సూచనలు బృందానికి ఇవ్వవలసిన ఆవశ్యకత : నాయకులముగా ఉన్న మనము మన సభ్యుల ద్వారా సూచనలు పొందుట మంచిది ఏలయనగా అనేక మంది ఆలోచన కర్తలుండుట రక్షణకరము. (సామె 11:14) (సామె 15:22). నాయకులముగా ఇతరుల సలహాలు అంగీకరించుటకు తగిన పరిపక్వత, భద్రతాభావం, అన్యాయభావం కలిగి యుండాలి. ఒకోసారి మన జ్ఞానాన్ని మించిన సలహాలు పొందగలం. ప్రజలు కూడా బృందం మరియు సంఘం యొక్క ప్రణాళికల్లో వారివంతు అవకాశాలు వినియోగించుకునే సదుపాయాలు ఉన్నపుడే వారు కూడా సంఘానికి అనుసంధానం చేయబడి సమర్పణ కలిగియుంటారు.

14. బృందంలో ఖచ్చితమైన ఐక్యతను నిర్వర్తించాల్సిన ఆవశ్యకత : బృందంలోను లేదా సంఘంలోనూ ఐక్యతను కలిగియుండుటకు అవసరమైన సూత్రాలు మరియు లక్షణాలు :-

ఎ) చేసే ప్రతి కార్యక్రమంలో ప్రజలకు ప్రాముఖ్యతనివ్వాలి. పరిచర్యలోని కార్యక్రమాలన్నీ ప్రజలు విశ్వాసంలో ఎదుగుటకు మరియు విజయవంతమైన జీవితాన్ని కల్గి ఫలభరితంగా ఉండుటకు ఏర్పరచబడాలి. పరామర్శ మరియు ప్రజలను ప్రేమించుటయే ఎల్లపుడు ప్రధానమైయుండాలి. (1 కొరింథీ 13:1-3).

బి) ఎల్లప్పుడు బృందానికి ఏది శ్రేష్ఠమైనదో ఆలోచించాల్సిన ఆవశ్యకత.

సి) ప్రతీ వ్యక్తి బృందంలోని మరో వ్యక్తికి తనకంటె అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. (ఫిలిప్పీ 2:3-4).

డి) ఇతరుల పట్ల నిరంతరం కృపను చూపాలి. మనలో ఎవరూ పరిపూర్ణులు కారు. (రోమా 12:10). ఇతరుల్లో ఉన్న శ్రేష్ఠత్వాన్నే నిరంతరం మనం చూడాలి గాని వారిలో తప్పులు వెదుకకూడదు. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటె ముఖ్యముగా ఒకని యెడల ఒకడు మిక్కటమైన ప్రేమగలవారై యుండుడి." (1 పేతురు 4:8).

ఇ) బృందంలోని వారు నిరంతరం ఒకరినొకరు ప్రోత్సాహపరచుకోవాల్సిన ఆవశ్యకత : ముఖ్యంగా నాయకునిగా ప్రజలు వారిపట్ల దేవుడు కల్గియున్న ఉద్దేశ్యాలను నెరవేర్చుకొనుటకు వారిని నిరంతరం ప్రోత్సాహపరచాలి. మరియు వారి ప్రయాసను బహిరంగంగా ప్రసంశించాలి. (హెబ్రీ 10:24-25).

ఎఫ్) ప్రతివ్యక్తి బృందం మరియు సంఘం యొక్క దర్శనంలో మరియు ఉద్దేశ్యంలో పిలుపును కల్గిన భావన కలిగియుంటారు. ఉదాహరణకు ఒకరిని ఆహ్వానించే బృందంతో ఉండి సంఘంలోనికి వచ్చే వారిని ఆహ్వానించుట ద్వారా తృప్తిని పొందుతారు. లేదా పిల్లల పరిచర్యలో ఉండి పిల్లలకు పరిచర్య చేయుటలో పిలుపును బావిస్తుంటారు. మనకు ఇవ్వబడిన వరములో మనం పనిచేస్తున్నపుడు దానిలో గొప్ప వాంఛ గలిగియుంటాము.

జి) ప్రతీ సభ్యుడు బృందం యొక్క ఉద్దేశ్యానికి దర్శనానికి సమర్పణ కలిగియుండాలి. బృందం అంతా ఐక్యతను కలిగియుండుటకు అందరూ న్యాయంగా నడుచుకొనుట ముఖ్యం.

హెచ్) బృందంలోని సభ్యులందరూ సేవకుని హృదయాన్ని కలిగియుండవలసిన ఆవశ్యకత : (మత్తయి 20:26-28)

ఐ) బృందంలోని సభ్యులందరూ క్రీస్తువంటి స్వభావంలోనికి వృద్ధి చెందుటలో యదార్థమైన కోరిక మరియు సమర్పణ కలిగియుండాలి. (2 తిమోతి 2:21) (కొలస్సీ 3:12-14) (రోమా 8:28-29).

జె) బృందంలోని సభ్యులను బోదిస్తూ ప్రోత్సాహపరిచే విధంగా నాయకులు ఉండాలి. ఫలితంగా దేవుని ఉద్దేశ్యాలు వారి జీవితంలో నెరవేర్చబడిన వారుగాను మరియు భవిష్యత్‌లో వారికి అప్పగించబడే బాధ్యతల్లో సన్నద్ధులై శక్తినొందునట్లు ప్రోత్సాహపరచబడవలెను. (2 తిమోతి 2:2).

కె) బృందంలోని సభ్యులందరూ ఇతర సభ్యులతో యదార్థమైన ప్రేమను కలిగియుండాలి. మరియు ఒకరికొకరు క్రియారూపకంగా సహకరించుకొనేవారైయుండాలి. (రోమా 12:9-10).

ఎల్) సభ్యులందరూ కలిసి బృందం యొక్క ఉద్దేశ్యాన్ని మరియు పరిచర్యను నెరవేర్చుటకు దృష్టి కేంద్రీకరించాలి.

ఎం) బృందం మధ్యలో విభజనకు మరియు గొడవలకు దారితీసే వ్యక్తిగత వ్యత్యాసాలను వెంటనే పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత. (మత్తయి 18:15-17).

15. బృందంలోని సభ్యులందరూ వారి యొక్క విశిష్ఠమైన ఆత్మ వరములలో కొనసాగునట్లు ప్రోత్సాహపరచబడాలి. (రోమా 12:6-8). సభ్యులందరూ వారికున్న వరములలో జీవించినపుడు బృందం శక్తివంతంగా పనిచేస్తుంది. "వివిధ రకాలైన ఆత్మీయ వరములు" అనే పాఠంలో చూడండి. ఆత్మవరముల విషయంలో మనం గమనించవలసిన కొన్ని విషయాలు :

ఎ) మన వరములు పరలోకమిచ్చినవి (దేవుడిచ్చినవి) - ప్రతి మంచి యీవి మరియు శ్రేష్ఠమైన బహుమానం దేవుని యొద్ద నుండి వచ్చును. కాబట్టి దేవుడిచ్చిన బహుమానములన్ని మంచివే. (యాకోబు 1:17).

బి) మనకు వరమునిచ్చుట దేవుని చిత్తం. (యాకోబు 1:17) (రోమా 12:3).

సి) వరములు మన కోసము అనుకొనకూడదు. ఇతరుల ప్రయోజనం కోసం దేవుడు మనల్ని వరములతో నింపుతాడు. (1 కొరింథి 14:12) (1 కొరింథి 12:7).

డి) దేవుడు మనల్ని విశిష్ఠమైన విధంగా చేసి మనపట్ల కల్గియున్న ఉద్దేశ్యాన్ని బట్టి వరములనిచ్చాడు. మన పిలుపుకు మరియు మన జీవిత ఉద్దేశ్యానికి సంపూర్ణమైన వరములనిచ్చియున్నాడు (ఎఫెసీ 2:10).

ఇ) ఇతరులతో ఎన్నడూ మనం పోల్చుకోకూడదు.

ఎఫ్) మన స్వాస్థ్యం (పూర్వాపరాలు) కూడా దేవుడు మనల్ని పిలిచిన పిలుపుకు ఉపయోగపడేదే.

జి) మనం అంగీకరించబడుట మరియు గౌరవాలు మన వరాన్ని బట్టి మన పిలుపును బట్టి కాకుండా క్రీస్తులో మనకున్న స్థితిని బట్టి కల్గుతుంది. (ఆయన ద్వారా ప్రేమించబడి అంగీకరించబడ్డాము) (ఎఫెసీ 1:3-14).

హెచ్) దేవుడు మనకనుగ్రహించిన వరముల విషయంలో గృహనిర్వాకులముగా ఉండాలి. ఇతరులకు ఆశీర్వాదకరముగా ఉండుటకు వాటిని వినియోగించాలి. (రోమా 12:6-8) (మత్తయి 25:14-30).

ఐ) సేవకులముగా నాయకులముగా ప్రజలు వారి వరములలో వర్థిల్లునట్లు వారిని ప్రోత్సహించి శక్తివంతులను చేయాలి. (ఎఫెసీ 4:11-12).

జె) దేవుడిచ్చిన వరములో ఆయన మనల్ని బలంగా వాడుకుంటున్నపుడు గర్వాన్ని లోపలికి రానియ్యకూడదు. గర్వం ఎల్లప్పుడు పతనానికే నాంది. (సామె. 16:18) దేవుని కృపే మన సాధ్యాలన్నిటికీ మూలం. (రోమా 12:3).

16. ఆఖరిగా బృందంలోని సభ్యులందరూ క్రీస్తు యెడల యదార్థమైన ప్రేమను కల్గియుండాలి. సభ్యులందరూ క్రీస్తుపట్ల యదార్థమైన ప్రేమను కల్గియున్నపుడు అక్కడ గొప్ప ఐఖ్యత మరియు సమాధానం ఉంటాయి. వారు క్రీస్తుపట్ల యదార్థమైన ప్రేమను కలిగియున్నపుడు :-

- వ్యతిరేఖలు ఎదురైనా క్షమించడానికి ప్రజలు సిద్ధంగా ఉంటారు. (లూకా 17:1) (మార్కు 11:25).

- బృందంలోని ప్రతివారు వారి ఆత్మీయవరాలను వారి జీవితంలో ప్రతిబింబిస్తూ ఉన్నపుడు అక్కడ ప్రేమ మరియు అంగీకారభావన సభ్యులందరి మధ్యలో పనిచేస్తుంది. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళు

త్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైన నియమమేదియు లేదు.'' (గలతీ 5:22-23).
- ప్రజలు గొప్ప ఐఖ్యతతో కలిసి పనిచేస్తారు. (కీర్తన 133:1-3).
- ఫలితంగా బృందంలో గొప్ప సేవకుని హృదయం ఏర్పడి కలిసి బృందంగా పనిచేయుటకు గొప్ప సామర్థ్యం కలవారౌతారు.
- బృందంలో ఉండేవారు అత్యంత శక్తివంతంగా పరిశుద్దాత్మ ఒక్కొక్కరిని బలపరచిన కొలది బృందం యొక్క ఉద్దేశ్యంలోను ప్రణాళికలోను తగిన విధంగా పనిచేస్తారు. ఎంతగా మనం ప్రభువుతో సన్నిహిత సంబంధాన్ని కల్గియుంటామో అంత సులువుగా పరిశుద్దాత్మ చేత మనం నడిపించబడతాం (యోహాను 16:13). మన మార్గముల కంటే దేవుని మార్గములు ఎత్తైనవి. (యెషయా 55:8-9).

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు : పదహారు, పదిహేడు వారాలు**

**లోతుకు నడిపించుట / అద్భుతాల్లో జీవించుట మరియు సమర్పణ యొక్క ప్రాముఖ్యత పదహారు మరియు పదిహేడవ వారాలకు పరిచయం :-**

ఈ పాఠంలో కోతకోసే స్థలంలోనికి వెళ్లుట యొక్క ఆవశ్యకతను గూర్చి మరియు విశ్వాసపు అడుగులు వేయుట ద్వారా మన జీవితాల పట్ల మరియు సంఘాల పట్ల కల్గియున్న దేవుని ఉద్దేశ్యాలు నెరవేర్చబడుట యొక్క ఆవశ్యకతను గూర్చి చూడబోవుతున్నాం. దేవుడు మన యొక్క సామర్థ్యాన్ని బట్టి పరిస్థితులను బట్టి అవదులు కల్గియుండడు బదులుగా మనం మన జీవితాల్లో సంఘాల్లో ఆయన కల్గియున్న ప్రణాళిక యొక్క నెరవేర్పుకు అందుబాటులో ఉండుట ద్వారా స్పందించుట ద్వారా దేవుని కార్యాలు జరుగును. ఈ పాఠ్యాంశంలో సేవకులందరు మరియు విశ్వాసులందరూ విశ్వాసపు అడుగులు వేయునట్లు ప్రోత్సాహపరచవలెనని ప్రభువు నా హృదయంలో ఉంచాడు. అప్పుడే వారి జీవితాల్లో సంఘాల్లో దేవుని ప్రణాళికలను పూర్తిగా హత్తుకోగలరు.

ఈ పాఠం యొక్క మొదటి భాగంలో (పదమూడవ అంశం) లోతుకు నడిపించుట మరియు అద్భుతాల్లో జీవించుటను దేవుని వాక్యంలో నుండి చదవబోవుచున్నాము. మన పరిస్థితులు దేవునికొరకు మనం చేయాల్సిన పనులను నిర్ణయించకూడదు. క్రైస్తవ జీవితం అంతా విశ్వాస జీవితమే. దేవుడు మనం చేయడానికి నిర్ణయించిన పనులను విశ్వాసంతో చేయడం ప్రారంభించినపుడు, దేవుడు మనం చేయడానికి నిర్ణయించిన పనులను విశ్వాసంతో చేయడం ప్రారంభించినపుడు, దేవుడు మన పక్షాన పనిచేస్తాడు. హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో మనం చదివితే. "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది''. (హెబ్రీ 11:1).

ఎవరూ నశించకూడదు అనేది దేవుని ఉద్దేశ్యం (2 పేతురు 3:9) (1 తిమోతి 2:3-4) (యెహెజ్కేలు 18:22) కాబట్టి నశించిపోతున్న వారి విషయాన్ని గూర్చి దేవుడు మన హృదయంలో ఉంచినట్లయితే, ఆ పని చేయుటకు అవసరమైన ప్రతి అవసరాన్ని మరియు ఖర్చులను దేవుడు ఖచ్చితంగా సమకూర్చుతాడని మనం నిశ్చయత కలిగియుండాలి. అద్భుతాలలో మనం జీవించాలి అంటే

దేవుని పద్ధతులలో విధేయత చూపడం ద్వారా జరుగుతుంది. దేవుని పని దేవుని పద్ధతిలో జరిగితే ఏ కొరత ఉండదు. మన మార్గాలకంటే దేవుని మార్గాలు ఎంతో ఎత్తైనవి అని బైబిల్ స్పష్టం చేస్తుంది. (యెషయా 55:8,9). ఇప్పుడే సమయం సంఘం లేచి క్రీస్తు యందు మనకు కలిగిన నిరీక్షణను ప్రజలందరిలో ప్రకటించాలి. సువార్త సందేశంలో మన పట్టణాలను రూపాంతరం చేయగలిగే శక్తియున్నది. (అ.కా. 8:4-8). నిర్ణయాల లోయల్లో జనసమూహాలే ఉన్నారు. ఆది సంఘం శక్తితోను అద్భుతాలతోను సూచక క్రియలతోను మహత్కార్యాలతోను ముందుకు కదిలింది. ఈనాడు మన జీవితాల్లో మరియు సంఘ కార్యక్రమాల్లో దేవుని శక్తి కదిలించబడవలెనని మనం ప్రార్థించాల్సిన అవసరత ఎంతో ఉన్నది. అపోస్థులుల కార్యంలో మనం చూస్తే పేతురు మరియు యోహాను వారి విశ్వాసాన్ని బట్టి బహుగా బెదిరించబడ్డారు. అయితే విశ్వాసులు దేవుని శక్తి మరియు అద్భుతాలు యేసునామములో జరుగవలెనని దేవునికి ప్రార్థించారు. "ప్రభువా, ఈ సమయమునందు వారి బెదిరింపులు చూచి రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహుధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహించుము. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్నచోటు కంపించెను, అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి." (అ.కా. 4:29-31). ప్రభువు యొక్క రాకడ అతి చేరువలో ఉన్న సమయంలో మన చుట్టూ ఉన్న ప్రపంచంలో రక్షణ పొందాల్సిన అవసరతలో అనేకున్నారు, ఈలాంటి పరిస్థితుల్లో మనం సిద్ధపడిన వారమై చరిత్రలో నిలిచిపోయేలా విశ్వాసంతో అడుగుముందుకేసి దేవుడు మనల్ని నడిపించినట్లుగా మన జీవితాల్లో మరియు సంఘాల్లో నడవడం ముఖ్యం. మనం మన సుఖవంతమైన సరిహద్దులు దాటి ప్రభువు నడిపించిన దాన్ని బట్టి లోతుకు నడుచుటకు సన్నద్ధులమైయుండాలి. లూకా సువార్తను చూస్తే, "జన సమూహము దేవుని వాక్యము వినుచు ఆయన మీద పడుచుండగా ఆయన గెన్నే సరెతు సరస్సు తీరమున నిలిచి, ఆ సరస్సు తీరమున నున్న రెండు దోనెలను చూచెను, జాలరులు వాటిలో నుండి దిగి తమ వలలు కడుగుచుండిరి. ఆయన ఆరో నెలలో సీమోనుదైన యొక దొనె యెక్కి దరినుండి కొంచెము త్రోయుమని అతని నడిగి, కూర్చుండి దోనెలో నుండి జనసమూహములకు బోధించుచుండెను. ఆయన బోధించుట చాలించిన తరువాత నీవు దోనెను లోతునకు నడిపించి, చేపలు పట్టుటకు మీ వలలు వేయుడని సీమోనుతో చెప్పగా సీమోను ఏలినవాడా, రాత్రి అంతయు మేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు, అయినను నీ మాట చొప్పున వలలు వేతునని ఆయనతో చెప్పెను. వారాలాగు చేసి విస్తారమైన చేపలు పట్టిరి, అందుచేత వారి వలలు పిగిలిపోవుచుండగా వారు వేరొక దోనెలోనున్న తమ పాలివారు వచ్చి తమకు సహాయము చేయవలెనని వారికి సంజ్ఞలు చేసిరి, వారు వచ్చి రెండు దోనెలు మునుగునట్లు నింపిరి. సీమోను పేతురు అది చూచి, యేసు మోకాళ్ల యెదుట సాగిలపడి ప్రభువా, నన్ను విడిచి పొమ్ము, నేను పాపాత్ముడనని చెప్పెను. ఏలయనగా వారు పట్టిన చేపల రాశికి అతడును అతనితో కూడనున్న వారందరును విస్మయమొందిరి. ఆలాగున సీమోనుతో కూడ పాలివారైన జెబదయి కుమారులగు యాకోబును యోహానును విస్మయమొందిరి. అందుకు యేసు భయపడకుము, ఇప్పటి నుండి నీవు మనుష్యులను పట్టువాడవై యుందువని సీమోనుతో

చెప్పెను. వారు దోనెలను దరికి చేర్చి, సమస్తమును విడిచి పెట్టి ఆయనను వెంబడించిరి.'' (లూకా 5:1-11).

ఈ లేఖన భాగము నుండి మనం అనేకం నేర్చుకోవచ్చు.

1. మన సొంత శక్తితో మనం చేయగలిగిన పనుల్లో అవదులు కలిగియుంటాము. పేతురు రాత్రింతా గడిచిపోయినా ఏమీ పట్టలేదు. విశ్వాసులముగా మన జీవితంలో మనం చేయు ప్రతి దానిలో దేవుని హస్తంతోడై యుండటం చాలా అవసరం. యేసు చెప్పు. "నా యందు నిలిచియుండుడి, మీ యందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నా యందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.'' (యోహాను 15:4-5).

2. ప్రభువు ఒకోసారి మనకు అనుకూలంగా లేని విషయాలను చేయుటకు మనకు పని అప్పజెప్పును. పేతురు రాత్రంతా ప్రయాసపడ్డాడు ప్రయత్నం చేశాడు. అయితే యేసు మీ పడవలు లోతుకు నడిపించి మీ వలలు వేయుడని చెప్పినపుడు పేతురు ఆలాగే చేశాడు. పేతురు వలె మనము కూడా ఎల్లపుడు ప్రభువు మనతో చెప్పునది చేయుటకు యిష్టపడాలి. అలా చేయడానికి అనుకూలంగా లేకపోయినా సరే. మన బలహీనతల్లో ప్రభువు బలం మనకు సరిపోతుంది. (2 కొరింథి 12:9-10). ప్రభువు కొరకు మనం గొప్ప త్యాగాలు చేయుటకు సిద్దపడినపుడు మన జీవితంలో గొప్ప ఆశీర్వాదాలు అద్భుతాలు చూస్తాం.

3. ప్రభువు యొక్క నడిపింపును అనుసరిస్తే మన జీవితంలో గొప్ప అద్భుతాలు చూడగలం. యేసు చెప్పినది చేయునపుడు విజయాన్ని, ప్రతిఫలాలను చూడగలం. మనం చేయునదంతటిలో పరిశుద్ధాత్మ యొక్క నడిపింపుపై ఆధారపడాలి. యేసు చెప్పినట్లే పేతురు చేశాడు ఫలితంగా అద్భుతమైన చేపలను పట్టాడు.

4. ఒకోసారి ప్రభువు మనతే చేయమని చెప్పే పనులు సహజ ధర్మానికి విరుద్ధంగా ఉండొచ్చు. చేపలు పట్టడానికి అనువైన సమయం రాత్రిపూట. అయితే యేసు మనతో చేయమని చెప్పినపుడు అక్కడ విజయం మరియు ప్రతిఫలం ఉంటాయి.

5. దేవుడు నడిపించిన దంతటిని మన జీవితంలో చేయాల్సిన అవసరత ఉన్నది. యేసు పేతురుతో మీ వలలు (బహువచనం) వేయబడి అని చెప్పాడు అయితే అతను ఒకటే వల వేశాడు. (పూర్తి విధేయత లేదు). పేతురు విస్తారమైన చేపలు పట్టబోతున్నాడని యేసుకు తెలుసు. అనేకసార్లు మనకు ఉండే కారణాల చేత దేవుని శక్తికి పరిమితులు ఏర్పరుస్తుంటాం. (సహజంగా ఉదయం చేపలు పట్టడం చేయాల్సిన పని కాదు.) గత అనుభవాలు కూడా (పేతురు రాత్రంతా ప్రయాసపడినా ఏమీ పట్టలేదు).

6. మనం ఎదురు చూసిన దానికంటె దేవుడు మనపట్ల అధికంగా ఉద్దేశించియున్నాడు. (ఎఫెసీ 3:20). "దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కానేరదు'' (లూకా 1:37). పేతురు అతని సహాయకులు'' పట్టిన చేపల రాశిని బట్టి వారందరు విస్మయమొందిరి. (లూకా 5:9).

7. దేవుని పద్దతిలో దేవుని సమయంలో మనం పనులు చేసినపుడు మనం అద్భుతాలు చూస్తాం. కాబట్టి మన జీవితాల్లో నిరంతరం ప్రభువు మన అడుగులు నిర్దేశించడం ఎంత ముఖ్యము. (కీర్తన 37:23).

8. పేతురు పట్టిన చేపలు దోనెలోనికి చేర్చుటకు ఇతరుల సహాయమును అడుగుట మనం చూడగలం. దోనెలు మునుగువంతగా విస్తారమైన చేపలు పడ్డాయి. కాబట్టి క్రీస్తు శరీరంలో మనం కలిసి పనిచేసి ఒకరికొకరం ప్రార్థన ద్వారా అండగా ఉండాల్సిన అవసరత ఎంత ఉంది. ప్రతి సంఘం నశించిపోతున్న ఆత్మల రక్షణలో పాలిభాగస్తులైయుండాలి. ఈనాటి పరిస్థితుల్లో మనమందరం కలిసి నశించిపోతున్న ఆత్మ పంటను ప్రభువు యొద్దకు తీసుకురావల్సిన అవసరత ఎంతో ఉంది. క్రీస్తు చెంతకు రావాల్సిన అనేక జనసమూహాలు రక్షణ పొందనివారున్నారు.

9. లోతుకు నడిపించి వలలు వేయుడని యేసు చెప్పిన మాటలకు పేతురు వెంటనే స్పందించాడు. అలాగే మనుష్యులను పట్టుజాలరిగా కూడా ఆయన్ను వెంబడించాడు. దేవుడు మనల్ని చేయమని పిలిచిన పనికి వెంటనే స్పందించుట చాలా ముఖ్యం. సమయాన్ని పోనీయక (ఎఫెసీ 5:16) దేవుడిచ్చే ప్రతీ అవకాశానికి సమయాన్ని వెచ్చించి సువార్త సందేశంలో నశించిపోతున్న వారిని సంధించాలి. నశించిపోతున్న వారిని సంధించవలసిన అవసరాన్ని గురించి యేసు చెప్తూ, "ఇంక నాలుగు నెలలైన తరువాత కోత కాలము వచ్చునని మీరు చెప్పుదురు గదా. ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి, అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని మీతో చెప్పుచున్నాను.'' (యోహాను 4:35). ప్రస్తుతం ఉన్న కాలంలో సువార్త సందేశంలో ప్రజలను సందించాల్సి ఉండగా, సేవకులమైన, నాయకులమైన మనం ప్రతి విశ్వాసి ఆత్మల సంపాదించేవారు తయారు చేయుట ఎంత అవసరము! (సామెతలు 11:30).

ఈ పాఠంలోని రెండవ విభాగం (పద్నాలగవ అంశం). సమర్పణ యొక్క ఆవశ్యకతను గూర్చి మనం చూడబోవుచున్నాం. క్రైస్తవులంగా నిరంతరం ఆత్మీయ పోరాటంలో సాతానుతో పోరాటాన్ని కల్గియున్నాం. సాతాను దేవుని ప్రణాళిక మన జీవితంలో జరుగనీయకుండా నిరంతరం త్రోవతప్పించుట మరియు నిరుత్సాహపరచుట చేస్తుంటాడు. (1 పేతురు 5:8-9), (మత్తయి 10:6) (యోహాను 10:10). దేవుడు మన జీవితాలపట్ల కల్గియున్న ప్రణాళికలో మనం సంపూర్ణ సమర్పణ కల్గియున్నట్లయితే అప్పుడు మన జీవితాల్లో మరియు సంఘాల్లో దేవుడు గొప్ప కార్యాలు చేయడం మనం చూడగలం. సమర్పణ ద్వారానే మనపట్ల సంఘంపట్ల దేవుడు కల్గియున్న ఉద్దేశ్యాలు నెరవేర్పులోనికి వస్తాయి. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ. "కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువు నందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలని వారును, ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి.'' (1 కొరింథి 15:58).

ఈ పాఠ్యాంశంలోనే అద్భుతాల్లో జీవించుట మరియు ప్రతి విశ్వాసి సమర్పణ కలిగియుండుట యొక్క ఆవశ్యకతను నేను బైబిల్‌లో నుండి చూపించబోవుచున్నానని మీకు గుర్తుచేయుచున్నాను. మనం పూర్ణ హృదయంలో మనపట్ల సంఘం పట్ల దేవుని ఉద్దేశ్యాలను వెంబడించుటకు విశ్వాస అడుగువేసినపుడు అనేక అద్భుతాలు మన జీవితాల్లో జరగడం మరియు దేవుని నిరంతర పోషణ చూడగలం. దేవుని హృదయ వాంఛయైన సువార్త సందేశాన్ని నశించిపోతున్న వారియొద్ద తీసుకువెళుటలో మనం దృష్టినుంచినపుడు. (నశించిన దానిని వెదకి రక్షించుటకు తాను వచ్చానని యేసే చెప్పాడు - లూకా 19:10) మన జీవితం యొక్క ప్రతీ అవసరాన్ని ఆయన తీర్చునట్లు ఆయన నమ్మకత్వంపై మనం ఆధారపడవచ్చు.

అద్భుతాల్లో జీవించుట (పదమూడవ అంశం).
మనం బైబిల్‌ను చూసినపుడు మనం అద్భుతాల్లో జీవించుటకు అనేక సూత్రాలు కనుగొంటాం అవి :
1. దేవుడు పిలిచిన చోట నిలిచియుండుట. దేవుడు పిలిచిన చోట మనం నిలిచియున్నపుడు ఆశీర్వాదం మరియు దయ అక్కడికే వస్తాయి. 1 రాజులు 17:1-6లో ఏలియా అనే ప్రవక్త కరువు కాలంలో ప్రభువు యొక్క ఆజ్ఞకు విధేయత చూపి కెరీతు వాగు యొద్దకు వెళ్లి నివసించినపుడు ప్రభువే అతన్ని పోషించాడు. ఉండమని దేవుడు చెప్పిన చోటులో మనం ఉన్నపుడు, చేయమని దేవుడు చెప్పిన పని చేసినపుడు ఆశీర్వాదం అక్కడ ఉంటుంది దేవుడు మనల్ని పోషించడం చూడగలం.
"అంతటి గిలాదు కాపురస్థుల సంబంధియును తిష్బీయుడునైన ఏలియా అహాబు నొద్దకు వచ్చి ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నా మాట ప్రకారము గాక, యీ సంవత్సరములలో మంచైనను వర్షమైనను పడదని ప్రకటించెను. పిమ్మట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై నీవు ఇచ్చట నుండి తూర్పు వైపునకు పోయి యొర్దానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర దాగియుండుము. ఆ వాగు నీరు నీవు త్రాగుదువు, అచ్చటికి నీకు ఆహారము తెచ్చునట్లు నేను కాకోలములకు ఆజ్ఞాపించితినని అతనికి తెలియజేయగా అతడు పోయి యెహోవా సెలవు చొప్పున యొర్దానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర నివాసము చేసెను. అక్కడ కాకోలములు ఉదయమందు రొట్టెను మాంసమును అస్తమయమందు రొట్టెను మాంసమును అతని యొద్దకు తీసుకొనివచ్చుచుండెను, అతడు వాగునీరు త్రాగుచు వచ్చెను." (1 రాజులు 17:1-6).
2. దేవుడు మన అవసరాలను అనేక విధాలుగా సమకూర్చగలడు. దేవుడిని మనం ఒక పెట్టెలో ఉంచకూడదు. దేవుడు వేరు వేరు ప్రజలను వేరు వేరు సమయాల్లో ఉపయోగించుకొని మన అవసరాలు తీరుస్తాడు. మన అవసరాలు ఎలా తీర్చాలో దేవునికి తెలుసు.
అపోస్థలుడైన పౌలు వ్రాసూ "కాగా దేవుడు తన ఐశ్వర్యం చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరముగా తీర్చును." (ఫిలిప్పీ 4:19).
1 రాజులు 17వ అధ్యాయంలో మనం చూస్తే ఆ వాగు ఎండిపోయిన తర్వాత ఏలియాను పోషించుటకు దేవుడు మరొక మార్గాన్ని ఎంచుకొని పోషించాడు.
"కొంత కాలమైన తర్వాత దేశములో వర్షములేక ఆ నీరు ఎండిపోయెను. అంతట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. నీవు సీదోను పట్టణ సంబంధమైన సారెపతు అను ఊరికి పోయి అచ్చట ఉండుము, నిన్ను పోషించుటకు అచ్చటనున్న యొక విధవరాలికి నేను సెలవిచ్చితిని." (1 రాజులు 17:7-9). (1 రాజులు 17:8-16లో ఆ విధవరాలి ద్వారా ఏలియా అసాధారణమైన రీతిలో పోషించిన విధానాన్ని మనం చూడగలం.)
3. మన ప్రణాళికలన్నిటిలో ప్రభువును నిరంతరం ముందుంచవలసిన ఆవశ్యకత : యేసు చెప్తూ "కాబట్టి ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతంచకుడి, అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకను గ్రహింపబడును." (మత్తయి 6:31-333).

4. దేవుని మార్గములో మనం పనులు చేసినపుడు మనం అసాధారణమైన అద్భుతాలు చూస్తాం. మన జీవితానికి మన సంఘానికి దేవుని ప్రణాళికను వెంబడిస్తూ ఆయన మనల్ని నడిపించునట్లు మనం అనుమతించాలి. దేవుని యొక్క నిర్ణయాన్ని జీవితంలోను సంఘంలోను అన్వయించుకొన్నపుడు దేవుని యొక్క నిరంతర ఆశీర్వాదాలు మన మీద పరిచర్య మీద ఉంటాయి మరియు అద్భుతంగా దేవుడు మనకు సమకూర్చడం చూస్తాం. యెహోషువ గ్రంథంలో ఒక గొప్ప అద్భుతం యొక్క ఉదాహరణ మనం చూడొచ్చు. యెహోషువ మరియు అతని యుద్ధవీరులు మరియు యేడుగురు యాజకులు పొట్టేలు కొమ్ముతో బూరలు ఊదగా దేవుడు వారికి యివ్వబోవుచున్న యెరికో పట్టణాన్ని స్వాధీనపరచుకొనుటకు ఆయన యిచ్చిన సూచనల సంపూర్ణంగా పాటించినపుడు యెరికో గోడలు కూలాయి. వారు పట్టణాన్ని ఎన్నిసార్లు ప్రదక్షిణలు చేయాలో ప్రభువు వారితో స్పష్టంగా సూచించాడు. (యెహోషువ 6:1-20 చదవండి).

5. పరిశుద్ధాత్మ శక్తితో పరిచర్య చేయవల్సిన ఆవశ్యకత. మన ఆరాధనా కార్యక్రమాల్లో పరిశుద్ధాత్మ వరాలు మన ద్వారా పనిచేస్తున్నపుడు ప్రజల కొరకు ప్రార్థించుట ఎల్లపుడు మంచిది. ఆరాధన అనేది ఆత్మ వర్షాల్లు నిమగ్నమౌవుటకు గొప్ప సహాయంగా ఉంటుంది.

అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "మా సువార్త మాటతో మాత్రముగాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మీకు తెలియును. మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టివారమైయుంటిమో మీరెరుగుదురు." (1 థెస్సలో 1:5).

"మరియు బలహీనతతోను భయముతోను ఎంతో వణకుతోను మీ యొద్దనుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొనియుండవలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని." (1 కొరింథి 2:3-5).

యేసు ఈ భూమ్మీద ఉన్నపుడు కూడా పరిశుద్ధాత్మపై ఆధారపడి పరిచర్య చేశాడు. అపోస్తలుల కార్యాల్లో చదివితే, "దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడు ఆయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను." (అ.కా. 10:38). మనం నిరంతరం పరిశుద్ధాత్మ చేత నింపబడి పరిశుద్ధాత్మ శక్తిచేత పరిచర్య చేయాలి. మనం పరిశుద్ధాత్మ శక్తిచేత పరిచర్య చేసినపుడు ఆత్మ యిచ్చే వరాలలో అనగా స్వస్థపరచు వరము మరియు అద్భుతాలు చేయు వరము ఆత్మ అనుగ్రహించిన కొలది పనిచేయడం జరుగుతుంది. (1 కొరింథి 12:7-11).

6. ప్రభువు మన అవసరాలు తీర్చునట్లు నిరంతరం ఆయనపై మనం నమ్మికయుంచాలి. మన అవసరాలు తీర్చునట్లు మనం దేవునివైపు కన్నులెత్తాలి. (ఫిలిప్పీ 4:6) (ఫిలిప్పీ 4:19). అప్పుడు ఆయన మన అవసరాలు తీర్చునట్లు వేరొకరి హృదయంలో ఉంచుతాడు. జార్జ్ ముల్లర్ అనే సేవకుడు సువార్తీకునిగా నిత్యం తన అవసరములకై దేవునికి మాత్రమే ప్రార్థించాడు. పరిచర్యలో తనకున్న ప్రతి అవసరమునకై సవాలుగా సంపూర్ణంగా దేవునిపై ఆధారపడ్డాడు తన అవసరాలు ఇతరులకు తెలియబడనియ్యలేదు. దేవుడిపై ఆధారపడుట అనే ఈ చిన్న నియమం ద్వారా

ఎంతో సాధించాడు. ఆయన జీవిత కాలంలో 10,024 మంది అనాథలను పరామర్శించాడు. 117 పాఠశాలలను స్థాపించాడు 1,20,000 మంది (అనేకులు అనాథలు) విద్యార్థులకు విద్యను అందించాడు.

7. దేవుని చిత్తానికి తగినట్లుగా విశ్వాసపు ప్రార్థన చేయవలసిన ఆవశ్యకత ఉంది. మన జీవితంలో దేవుని చిత్తానుసారముగా విశ్వాసముతో ప్రార్థించవలెనని బైబిల్ స్పష్టంగా చెప్తుంది. (1 యోహాను 5:14-15) మన జవాబులు పొందే విషయంలో నిశ్చింతగా ఉండవచ్చు. ప్రార్థనకు జవాబును పొందుటకు విశ్వాస ప్రార్థన చాలా అవసరం. హెబ్రీ పత్రికలో మనం చూస్తే "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము, దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదుకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా (హెబ్రీ 11:6). యేసు చెప్తూ, "అందుకు యేసు వారితో ఇట్లనెను మీరు దేవునియందు విశ్వాసముంచుడి, ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయునపుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి, అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను." (మార్కు 11:22-24).

8. దేవుని సమయము ఎల్లపుడు శ్రేష్ఠమైనది. కొన్నిసార్లు మన ప్రార్థనకు జవాబు రావడం ఆలస్యమౌతుంది. అయితే దేవుడు హృదయంలో ఎల్లప్పుడు శ్రేష్ఠమైన విషయాలనే కల్గియున్నాడు మరియు మనకేది మంచిదో ఆయనకు బాగా తెలుసు. మనం విశ్వాసంతో ప్రార్థించినపుడు దేవుని వాగ్దానాలపై మరియు దేవుని విశ్వాసతపై ఆధారపడి జవాబు చూసే వరకు మన జీవితంలో అద్భుతం జరుగువరకు నిలిచియుండాలి. కీర్తనలు 37లో చదివితే.

"యెహోవాయందు నమ్మికయుంచి మేలు చేయుము దేశమందు నివసించి సత్యము ననుసరించుము యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును. నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము ఓరవేర్చును." (కీర్తనలు 37:3-5).

మనం దేవుని వాక్యాన్ని చూసినపుడు మనం దేవుని కొరకు జీవించినపుడు మన ద్వారా మన జీవితం మూలంగా దేవుడు గొప్ప కార్యాలు చేయగలడు అని మనం ప్రోత్సాహాన్ని పొందవచ్చు. దేవుడు అసాధారణమైన రీతిలో పోషించుటను బైబిల్‌లో చూసినపుడు మరియు వాక్యంలోని వాగ్దానాలను చూసినపుడు దేవుడు మనల్ని చేయుటకు పిలిచిన పనిని చేయుటకు విశ్వాసంతో ధైర్యంగా అడుగు ముందుకు వేయవచ్చు.

ఇశ్రాయేలు ప్రజలు బయటపడుటకు దేవుడు ఎఱ్ఱసముద్రమును చీల్చుట మొదలుకొని, (నిర్గమ 14:13-31), గిద్యోను 300 మందితో 1,35,000 మందిని ఓడించిన వరకు (న్యాయాధిపతులు 6:11-8:11) (షద్రకు, మెషెకు, అబిద్నెకో) యూదుల యవ్వనస్థులను దేవుడు మండుచున్న అగ్నిగుండం నుండి కాపాడిన విధానం (దానియేలు 3) ఇలా బైబిల్ మొత్తం ఉత్తేజపరిచే సంఘటనే. గతంలో తన ప్రజల విషయంలో దేవుని యొక్క నమ్మకత్వాని చూచినపుడు ప్రభువు కొరకు మనం క్రొత్త కార్యాలకు పూనుకొనుటకు విశ్వాసపు అడుగువేయుటకు ధైర్యం ఏర్పడుతుంది.

(అ.కా. 5:12-16). పేతురు చెరసాలలో బంధింపబడియున్నపుడు ప్రభువు దూత అతని యెదుట నిలిచి చెరసాల ద్వారములు తెరచి అతన్ని విడిపించినటువంటి అద్భుతాలు మన జీవితంలోను జరుగగలవు. (అ.కా. 12:5-11).

మన విశ్వాసాన్ని నిర్మించుకొనగలిగిన అనేక వాగ్దానాలు బైబిల్ నిండా ఉన్నాయి. దేవుని వాక్యములో ఉన్న అనేకమైన అద్భుత వాగ్దానాలు నిరంతరం ధ్యానించుట ద్వారా మన విశ్వాసాన్ని బలంగాను మరియు సజీవంగాను ఉంచుకోగలం. కొన్ని ధ్యానించదగిన వాక్యాలు (మార్కు 9:23) (లూకా 1:37) (యోహాను 14:12-14) (రోమా 4:17) (ఎఫెసీ 3:20) (1 యోహాను 4:4) (ఫిలిప్పీ 4:13) (ఫిలిప్పీ 4:19) (యిర్మియా 33:3) (2 కొరింథి 9:8). ముగింపుగా మనం విశ్వాసము మరియు క్రియ కల్గియుండాలి. (దేవుని రాజ్య వ్యాప్తి కొరకు ప్రతి అవకాశాన్ని తీసుకోవాలి) దేవుడు ప్రతి యొక్క పరిచర్య అవసరాన్ని తీర్చగలడని ఆయన శక్తిని నమ్మి ఆయనపై ఆధారపడాలి.

ప్రతి విశ్వాసి జీవితంలో సమర్పణ యొక్క ఆవశ్యకత (పద్నాలుగవ అంశం)

ప్రతి విశ్వాసి వారి జీవితంలో మరియు సంఘాల్లో దేవుని ప్రణాళికలు నెరవేర్చబడాలంటే సమర్పణ అనేది ప్రాముఖ్యమైన విషయం. అనేక శ్రమలు పని మనం దేవుని రాజ్యంలో ప్రవేశించవలెనని బైబిల్ స్పష్టంగా చెప్తుంది. (అ.కా. 14:22). అపోస్తలుడైన పౌలు యవ్వనస్థుడైన తిమోతీకి వ్రాస్తూ, "క్రీస్తు యేసు నందు సద్భక్తితో బ్రదకనుద్దేశించు వారందరు హింసపొందుదురు" (2 తిమోతి 3:12).

మనపట్ల సంఘాలపట్ల దేవుని ఉద్దేశ్యాలు నెరవేర్చుటకు దర్శనం మరియు సమర్పణ రెండు ముఖ్య విషయాలు. సమర్పణ ద్వారా దేవుడిచ్చిన దర్శనం మన జీవితాల్లో నెరవేర్పులోనికి వస్తుంది. ప్రతి విశ్వాసి మరియు ప్రతి సంఘం ఈ ప్రపంచంలో నిత్యత్వానికి బలమైన ముద్రవేయవచ్చు. సేవకులముగా మరియు నాయకులముగా అనేకుల జీవితాలను ప్రభావితం చేయగల సామర్థ్యం కలిగియున్నాము, ఈ లోకంలో జీవిస్తున్నపుడు క్రైస్తవ జీవితాన్ని ఒక మాదిరిగా జీవించుట చాలా ముఖ్యం. (1 తిమోతి 4:12) (1 పేతురు 5:1-4) (తీతు 2:6-8). విత్తువాని ఉపమానంలో యేసు చెప్తూ, "ఇతరులు ముండ్ల పొదలలో విత్తబడిన వారు, వీరు వాక్యము విందురు గాని ఐహిక విచారములను, ధన మోసమును మరి ఇతరమైన అపేక్షలును లోపల చొచ్చి, వాక్యమును అణచివేయుట వలన అది నిష్ఫలమగును. మంచి నేలను విత్తబడిన వారెవరనగా, వాక్యము విని, దానిని అంగీకరించి ముప్పదంతలు గాను అరువద దంతలుగాను మారంతలుగాను ఫలించువారని చెప్పెను." (మార్కు 4:18-20) ఈ ఉపమానములో హృదయంలోని వాక్యమును చూచ్చివేయుటకు ఫలించకుండా ఉండుటకు అనేక విషయాలు ప్రవేసిస్తాయని స్పష్టంగా తెలియజేస్తుంది.

దేవుని ఉద్దేశ్యాలు మన జీవితంలో నెరవేర్చబడుట మనం చూడాలంటే మన క్రైస్తవ నడకలో క్రమశిక్షణ మరియు సమర్పణ రెండూ అవసరం. ఈలోకం అనేది ఒక ఉప్పెనవలె మనం దేవుని శ్రేష్ఠమైన యీవులను అనుభవించకుండా వెనక్కి లాగేస్తున్నపుడు మనం క్రైస్తవ నడకలో ఎదురీదే వారిమైయుండాలి. మనకు ఒక నిజమైన శత్రువు ఉన్నాడు, వాడు సాతాను. అతడు ఈ లోకంలో మనం నిత్యత్వ మార్పులు తీసుకురాకుండునట్లు నిరంతరం అభ్యంతరపడుతుంటాడు. యేసు చెప్తూ, "దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు, గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో

నిశ్చయముగా చెప్పుచున్నాను.'' (యోహాను 10:10). సాతాను (1 పేతురు 5:8), లోకము (ఈ లోకము ఆత్మమండలంలో సాతానుచేత ప్రభావితం అవుతుంది. ఈ యుగ సంబంధమైన ఆత్మ) (1 యోహాను 2:15-17) మరియు శరీరము (పడిపోయిన మానవ స్వభావం) (గలతీ 5:19-21) ఇవన్నీ కలిసి విశ్వాసులంగా మన జీవితాల్లో దేవుడు చేయనుద్దేశించిన ప్రణాళికలను ఆటంక పరుస్తుంటాయి. ఈ కారణం చేత మన జీవితాల్లోను మరియు సంఘంలోను దేవుని ఉద్దేశ్యములు నెరవేర్చబడుతూ మనం బహుగా ఫలించవలెనంటె విశ్వాసులమైన మనం సమర్పణ కలిగియుండుట చాలా ముఖ్యం. ప్రతి విశ్వాసికి దేవుడు అనేక విషయాలను సిద్ధం చేసి ఉంచాడు. అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నికంటెను, ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవునికి.'' (ఎఫెసీ 3:20).

మన జీవితాల్లోను మరియు సంఘాల్లోను దేవుడు కలిగియున్న ఉద్దేశ్యాల యొక్క సంపూర్ణతలో మనం జీవించి అనేకులను నిత్యత్వానికి ప్రభావితం చేయాలంటే ఇప్పుడు మనం కొన్ని విభాగాల్లో సమర్పణ యొక్క ఆవశ్యకతను చూడబోవుచున్నాం.

1. ప్రభువు కొరకు ప్రత్యేకించబడినట్లుగా జీవితంలో సమర్పణ కల్గిజీవించుట. ఇది అనుదినము మనం తీసుకోవాల్సిన నిర్ణయం. నిరంతరం ఉండాల్సిన ఈ సమర్పణ కలిగిన పరిశుద్ధ జీవితం లేకపోతే, మన జీవితం పట్ల దేవుడు ఉద్దేశించిన ప్రణాళికనంతా నెరవేర్చకుండా దారి తప్పి నిరుత్సాహానికి లోనౌతాము. యేసు చెప్తూ, "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతి దినము తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును.'' (లూకా 9:23-24). "గోధుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించువాడు దానిని పోగొట్టుకొనును, ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించువాడు నిత్యజీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఒకడు నన్ను సేవించిన యెడల నన్ను వెంబడింపవలెను. అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును, ఒకడు నన్ను సేవించిన యెడల నా తండ్రి అతని ఘనపరచును.'' (యోహాను 12:24-26).

2. దేవుని చిత్తాన్ని మన జీవితంలో నిత్యం చేయుటకైన సమర్పణ : అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి.'' (ఎఫెసీ 5:15-17).

3. ఆత్మతో నడుచుట మరియు పరిశుద్ధాత్మతో నడిపించబడుటకు సమర్పణ : అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేమి చేయనిచ్ఛయింతురో వాటిని

చేయకుందురు (గలతీ 5:16-18). యేసు చెప్తూ, "అనగా సత్య స్వరూపియైన ఆత్మ వచ్చినపుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును." (యోహాను 16:13).

4. దేవుని వాక్యాన్ని ధ్యానించుటకు సమర్పణ. దేవుని వాక్యముచేత మన మనస్సును నూతనపరచుకొని విశ్వాసంతో నిండిన దేవుని రాజ్యపు మనస్థత్వాన్ని పెంపొందించుకోవాలి. విశ్వాసులందరికి నిజమైన యుద్ధభూమి మన మనస్సే. యెహోషువ ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన దేశంలోనికి నడిపించుటకు ముందు దేవుడు అతనితో చెప్పిన మాట, "ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్థిల్ల జేసుకొని చక్కగా ప్రవర్తించెదవు." (యెహోషువ 1:8).

5. ప్రార్థన మరియు ఆరాధనా జీవితమునకు సమర్పణ : దేవుని యొక్క దృక్పధాన్ని పొంది మన జీవితంలో పరిచర్యలో నిరంతరం అద్భుతాలు చూచుటకు ఇది మూలం. (అ.కా. 16:25,26). మరియు మన విశ్వాసాన్ని సజీవంగాను శక్తివంతంగాను ఉంచుతుంది. ప్రార్థన మరియు ఆరాధన ద్వారా ప్రభువు పట్ల మన ప్రేమను మరియు వాంఛను సజీవంగా ఉంచగలము మరియు ఆయన కొరకు హృదయపూర్వకంగా జీవించగలము. (మత్తయి 6:19-21). అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "ఎల్లప్పుడు సంతోషముగా ఉండుడి, యెడతెగక ప్రార్థన చేయుడి, ప్రతి విషయమందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తు నందు మీ విషయములో దేవుని చిత్తము." (1 థెస్సలొనికయ 5:16-18).

రాజైన దావీదు వ్రాస్తూ, "దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును నీ బలమును నీ ప్రభావమును చూడవలెనని పరిశుద్ధాలయమందు నేనెంతో ఆశతో నీ తట్టు కనిపెట్టియున్నాను. నీళ్లు లేక యెండియున్న దేశమందు నా ప్రాణము నీ కొరకు తృష్ణగొనియున్నది నీ మీది ఆశచేత నిన్ను చూడవలెనని నా శరీరము కృశించుచున్నది. నీ కృప జీవముకంటె ఉత్తమము నా పెదవులు నిన్ను స్తుతించును." (కీర్తనలు 63:1-3).

6. ఇతర పరిపక్వత గల క్రైస్తవులకు, జవాబుదారి తనం కల్గియుండుటకు సమర్పణ. ఆలోచన కర్తలు అనేకులున్నచోట జ్ఞానం ఉంటుంది. మనం ఒంటరిగా ఉండిపోకూడదు. సామెతల గ్రంథం చదివితే, "నాయకులు లేని జనులు చెడిపోవుదురు ఆలోచన కర్తలు అనేకులుండుట రక్షణ కరము" (సామెతలు 11:14).

7. మనుష్యులను సంతోషపెట్టు వారు కాక దేవుని సంతోష పెట్టుటకై సమర్పణ : యుక్తమైన పనిని చేయుట కంటె దైవికమైన పనిని చేయుట ఉత్తమము. మనం నిత్యము దేవున్ని మహిమపరిచే పనిని చేయుటకు ప్రతి విషయములో నిర్ణయించుకున్నట్లయితే దేవుడు మనపట్ల కలిగియున్న ప్రణాళిక అంతా నెరవేర్పులోనికి రావడం మనం చూడగలం. దేవున్ని ప్రేమించుట మరియు సంతోషపెట్టుటయే మన యొక్క ప్రధాన ఉద్దేశ్యమైయుండాలి. మనుష్యుల దయ పొందుటకు మనం ఎన్నడూ సర్థుకుపోకూడదు. సరైన దాని కొరకు మనం నిరంతరం నిలబడినపుడు, దేవుడు మన కొరకు ఉద్దేశించిన సమస్తమూ నెరవేర్చబడటం మనం చూడగలం. (ఫిలిప్పీ 1:6).

ఆదిఖాండంలో యోసేపు జీవితాన్ని మనం చూసినట్లయితే, పోతీఫరు భార్య తనతో పాపము చేయమని ప్రలోభపెట్టినప్పటికి ఆ విషయంలో అతను ఏ మాత్రం సర్దుకుపోలేదు. (ఆది 39:6-13) అనేక సంవత్సరాలు శోధనలు మరియు శ్రమల తర్వాత దేవుడు యోసేపును ఒకే రోజులో చెరలో నుండి రాజభవనంలోనికి హెచ్చించాడు. (ఆదిఖాండం 41). దేవుని రాజ్యంలో పదోన్నతి అనేది పైనుండి వస్తుంది. మనం చిన్నవాటిలో నమ్మకంగా ఉన్నపుడు దేవుడు ఉన్నతమైన బాధ్యతల్లోనికి పదోన్నతి చేస్తాడు. (మత్తయి 25:14-23).

8. విధేయత గల జీవితం జీవించుటకై సమర్పణ. దేవుని యొక్క నిరంతర దయ మన మీద మరియు ఆశీర్వాదం ఉండుటకు మనపట్ల దేవుని ఉద్దేశ్యం నెరవేర్చబడటం మనం చూడాలంటే ఇది చాలా ముఖ్యం. మన మార్గాలకంటే దేవుని మార్గాలు ఎత్తైనవి. విధేయత అనే చిన్న సూత్రాన్ని మనం పాటించినపుడు ఏ మనుష్యుడు మూసివేయలేని విధంగా దేవుడు ద్వారాలు తెరుస్తాడు. (ప్రకటన 3:8). అంతిమంగా దేవుడు మనల్ని చేయుటకు పిలిచిన పనిలో మనం ఎంత నమ్మకంగా ఉన్నామనే దాన్ని బట్టే పరలోకంలో మనకు బహుమానం ఇవ్వబడుతుంది.

యెషయా గ్రంథంలో మనం చదివితే. "మీరు సమ్మతించి నా మాట వినిన యెడల మీరు భూమి యొక్క మంచి పదార్థములను అనుభవింతురు.'' (యెషయా 1:19). యేసు చెప్తూ, "ఆయన అవును గాను దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరిధన్యులని చెప్పెను.'' (లూకా 11:28).

9. దేవుడు మనల్ని చేయుటకు పిలిచిన పనిని విడిచిపెట్టకుండా ఉండుటలో సమర్పణ. దేవుడు మనల్ని పిలిచిన పనిని మనం ముగించడం చాలా ముఖ్యం. అలా చేసినపుడు మన ద్వారా అనేకుల జీవితాలు నిత్యత్వానికి ప్రభావితం చేయబడతాయి.

యేసు ఈ భూమ్మీద పరిచర్య ముగించినపుడు ఆయన చెప్తూ, "చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమపరచితిని.'' (యోహాను 17:4).

యేసు ఈ భూమ్మీద తన పరిచర్య ప్రారంభించినపుడు ఆయన చెప్తూ, "యేసు వారిని చూచి నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది.'' (యోహాను 4:34).

అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ, "మనము మేలు చేయుట యందు విసుగక యుందుము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోతము.'' (గలతీ 6:9).

హెబ్రీ పత్రికలో మనం చదివితే., "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు. మీరు మందులు కాక, విశ్వాసము చేతను ఓర్పుచేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని పోలి నడుచుకొనునట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిదివరకు కనుపరచిన ఆసక్తిని తుదముట్టుకు కనుపరచవలెనని అపేక్షించుచున్నాము.'' (హెబ్రీ 6:10-12).

తన పరిచర్య ముగింపులో అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ, "మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని, ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును.'' (2 తిమోతి 4:7-8).

10. అన్ని సమయాల్లోనూ మరియు అన్ని పరిస్థితుల్లోనూ దేవుని నమ్ముటకు సమర్పణ. దేవుని మాటనే మనం తీసుకొని మన పరిస్థితులను బట్టి కదలక మరియు ఇతరులు మన జీవితాన్ని బట్టి మరియు పరిస్థితులను బట్టే అనే వ్యతిరేక మాటలను త్రోసివేస్తూ జీవించాలి. మనం దేవుని యందు నమ్మికయుంచి మన అడుగులను ఆయన నిర్ణయించేలా అనుమతిస్తే మన జీవితంలో ఆయన ప్రారంభించినది ఆయన నెరవేరుస్తాడనే నిశ్చయత కల్గియుండవచ్చు. (ఫిలిప్పీ 1:6). రాజైన దావీదు దేవున్ని పూర్ణ హృదయంలో ప్రేమించినవాడు, దేవుని యొక్క గుణాన్ని మరియు ఆయన నమ్మకత్వాన్ని అత్యంత సన్నిహితంగా ఎరిగినవాడు. అతను వ్రాస్తూ, "నాకు భయము సంభవించు దినమున నిన్ను ఆశ్రయించుచున్నాను. దేవుని బట్టి నేను ఆయన వాక్యమును కీర్తించెదను దేవునియందు నమ్మికయుంచి యున్నాను నేను భయపడను శరీరధారులు నన్నేమి చేయగలరు?" (కీర్తనలు 56:3-4). "నేను దేవుని యందు నమ్మికయుంచియున్నాను నేను భయపడను నరులు నన్నేమి చేయగలరు?" (కీర్తనలు 56:11). "యెహోవాయందు నమ్మికయుంచి మేలు చేయుము దేశమందు నివసించి సత్యము ననుసరించుము యెహోవాను బట్టి సంతోషించుము ఆయన నీ హృదయవాంఛలను తీర్చును. నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము నీవు ఆయనను నమ్ముకొనుము ఆయన నీ కార్యము నెరవేర్చును." (కీర్తన 37:3-5). "నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలో నుండి యెహోవా వానిని విడిపించును." (కీర్తనలు 34:19). సామెతలు 3:5-6లో కూడా క్రైస్తవులంగా మన జీవితాన్ని ఎలా జీవించాలో గొప్ప జ్ఞానాన్ని ఇస్తుంది.

11. మన కుటుంబాలతో శ్రేష్ఠమైన సమయం గడుపుటకు సమర్పణ : మన కుటుంబాన్ని ముందుంచి బలముగా ఐఖ్యంగా ఉండుట చాలా ముఖ్యం. తల్లిదండ్రులుగా పిల్లలకు మాదిరిగాను మరియు ప్రభువులో వృద్ధినొందుచూ ఆయన మార్గాల్లో జీవించుటను బోధించుట మరియు పరిచర్య చేయుట ప్రధాన విషయమై ఉండాలి. సేవలో చాలా బిజీగా ఉన్నప్పటికి భార్యతోను కుటుంబంతోను శ్రేష్ఠమైన సమయాన్ని గడుపుటకు తీర్మానించుకోవాలి. ఇలా చేయడం ద్వారా మనం వివాహ జీవితాన్ని మరియు కుటుంబాలను సాతాను ప్రభావాల నుండి కాపాడుకోగలము. వీలైతే సాతాను మన కుటుంబాలను విడదీసి జయించడానికి ప్రయత్నిస్తుంటాడు. ఒక యిల్లు తనకు తానే విరోధమైతే ఆ యిల్లు నిలువదు అని యేసే చెప్పాడు. (మత్తయి 12:25). కుటుంబంలో స్థిరత్వమును కల్గియుండుట ద్వారా ఇతరులకు శక్తివంతంగా పరిచర్య చేయగలం. క్రైస్తవ తల్లిదండ్రులుగా మన పిల్లల జీవితంలో మన జీవితాన్ని వెచ్చించుట ద్వారా మన తర్వాత వచ్చే తర్వాత తరం విశ్వాసులుగా వారు ఎదిగి ఈ లోకంలో నిత్యత్వానికి మార్పులను తీసుకురాగలరు. కుటుంబం అంతా కలిసి ప్రార్థించుట ద్వారా కుటుంబాలు బలంగాను మరియు ఐఖ్యంగాను ఉండుటకు మూలం అవుతుంది. కలిసి ప్రార్థించువారు కలిసి జీవిస్తారు అనే నానుడి ఉంది. కుటుంబ జీవితానికి సంబంధించి కొన్ని ధ్యాన వాక్యాలు : (ఎఫెసీ 5:19-33) (ఎఫెసీ 6:1-4) (కొలస్సీ 3:18-21) (1 పేతురు 3:1-2) (1 పేతురు 3:7). సామెతల గ్రంథంలో మనం చదివితే, "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు." (సామెతలు 22:6).

12. సాత్వికముతో నడుచుటకు మరియు దేవునిపై ఆధారపడుటలో దీనత్వం కల్గియుండుటకు సమర్పణ : ఎల్లపుడు సమస్త మహిమ దేవునికే చెల్లునట్లు జాగ్రత్త తీసుకోవాలి. ముఖ్యంగా మన సంఘమును దేవుడు ఆశీర్వదించుట ప్రారంభించినపుడు. అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ, "కాబట్టి మీరు భోజనము చేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి." (1 కొరింథి 10:31). గర్వము అనేది చాలా తంత్రముగలది కాబట్టి మనము ఎల్లపుడు సాత్వికముతో నడుచుట అనేది దేవుని రాజ్యంలో పదోన్నతికి మూలం. దేవుని రాజ్యం ఈ భూమికి తలక్రిందుల రాజ్యం. మనం ఎంత తగ్గితే, (ఎంత దీనులుగా ఉంటే) అంత అధికంగా దేవుడు తన మహిమ కొరకు గొప్ప కార్యాలు చేయుటకు మనల్ని హెచ్చించును. యాకోబు పత్రికలో మనం చదివితే, "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును." (యాకోబు 4:10). యేసు చెప్పాడు, "గనుక యేసు తన యొద్దకు వారిని పిలిచి అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండ కూడదు, మీలో ఎవడు గొప్పవాడైయుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను, మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను. అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని చెప్పెను." (మత్తయి 20:25-28). క్రైస్తవులముగా ముఖ్యంగా సేవకులముగా మరియు నాయకులముగా, (అధిక తీర్పు పొందుదుము. యాకోబు 3:1) ఆయనకు వేరై మనము ఏమీ చేయలేమని ఎరిగినవారమై సాత్వికముతో ఆయన ఎల్లపుడు ఆధారపడాలి. (యోహాను 15:4-5) జీవితంలోను పరిచర్యలోను మనం చేయు ప్రతీ పనిలో దేవుని శక్తి పని చేయునట్లు మనం నిరంతరం ఆధారపడాలి. అపోస్తలుడైన పేతురు : "ఒకడు భోదించినయెడల దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెను, ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండునుగాక. ఆమేన్." (1 పేతురు 4:11).

అపోస్తలుడైన పౌలు, "తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులైయుండుడి." (ఎఫెసీ 6:10). "నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము నాకు శరీరములో ఒక ముల్లు, నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము, నన్ను నలగగొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెను. అది నా యొద్ద నుండి తొలగిపోవలెనని దాని విషయమై ముమ్మారు ప్రభువును వేడుకొంటిని. అందుకు నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతల యందే బహు సంతోషముగా అతిశయపడుదును." (2 కొరింథి 12:7-9).

13. బోధింపబడగలిగే ఆత్మను ఎల్లపుడు కలిగియుండుటకు సమర్పణ : మనం ఈ లోకంలోనికి వచ్చినపుడు ఏమీ తెలుసుకొనిరాలేదు. అలాంటపుడు ఇతరులు మన జీవితంలోనికి బోధించునట్లు మనం స్వాగతించే హృదయాన్ని కలిగియుండుట ఎంత ముఖ్యం. ఆలోచన కర్తలు అనేకులుండుట

రక్షణకరం (సామె. 11:14) (సామె. 15:22). మన సొంత పొరపాటుల నుండి నేర్చుకొనుట కంటె ఇతరుల యొద్ద నుండి నేర్చుకొనుట ఉత్తమము. మనం నేర్చుకొనేందుకు సిద్ధంగా ఉన్నపుడు ఎక్కువ గుండె నొప్పిని రాకుండా చూసుకోవచ్చు. మనం నిరంతరం నేర్చుకొనేవారమైయున్నపుడు వివేచనలోను మరియు జ్ఞానంలోను వృద్ధినొంది జీవితంలో మంచి నిర్ణయాలు దేవుని చిత్తానికి అనుగుణంగా తీసుకోగలము. నేర్చుకొనే ఆత్మను కలిగియుండవలసిన ఆవశ్యకతను గూర్చి బైబిల్ చాలా బోధిస్తుంది. సామెతల గ్రంథం చదివితే, "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట తెలివికి మూలము మూర్ఖులు జ్ఞానమును ఉపదేశమును తిరస్కరించుదురు." (సామె.1:7). "జ్ఞానముగలవానికి ఉపదేశము చేయగా వాడు మరింత జ్ఞానము నొందును నీతిగలవానికి బోధచేయగా వాడు జ్ఞానాభివృద్ధి నొందును." (సామె. 9:9). "శిక్షను ప్రేమించువాడు జ్ఞానమును ప్రేమించువాడు గద్దింపును అసహ్యించుకొనువాడు పశుప్రాయుడు" (సామె. 12:1). "నీవు ముందుకు జ్ఞానివగుటకై ఆలోచన విని ఉపదేశము అంగీకరించుము." (సామె. 19:20). "నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు.." అని హోషేయ గ్రంథంలో వ్రాయబడింది. (4:6).

14. అన్ని సమయాల్లో ఇతరులను ప్రేమించుటకై సమర్పణ. క్రైస్తవులంగా ఇతరులపట్ల అవధుల్లేని ప్రేమను చూపించుటయే మన సాక్ష్యం. పరిచర్యలో మనం చేయు ప్రతీది ప్రేమచేత పునాది వేయబడాలి. అపోస్తలుడైన పౌలు చెప్పు, ఎంత అద్భుతమైన వరాలైన మరియు వీర త్యాగాలైన ప్రేమ లేకపోతే వ్యర్థమే అని స్పష్టం చేశాడు. "మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునైయుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను, ప్రేమలేని వాడనైతే నేను వ్యర్థుడను, బీదలపోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమ లేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు." (1 కొరింథి 13:1-3). ఇతరులను ప్రేమించుట యొక్క ఆవశ్యకత గురించి యేసు చెప్పాడు, "మీరు ఒకరునొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను." (యోహాను 13:34-35).

థెస్సలొనికయ సంఘమునకు అపోస్థలుడైన పౌలు వ్రాస్తూ, "సహోదరులారా, మేమెల్లప్పుడు మిమ్మును గూర్చి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు బద్ధులమైయున్నాము. ఇది యుక్తమే, ఏలయనగా మీ విశ్వాసము బహుగా అభివృద్ధి పొందుచున్నది. మీ అందరిలో ప్రతివాడును ఎదుటివాని యెడల చూపు ప్రేమ విస్తరించుచున్నది. అందువలన మీ హింసలన్నిటిలోను, మీరు సహించుచున్న శ్రమలలోను, మీ ఓర్పును విశ్వాసమును చూచి, మేము దేవుని సంఘములలో మీ యందు అతిశయపడుచున్నాము." (2 థెస్సలొనికయ 1:3-4).

ఇక్కడ మనం థెస్సలొనికయ సంఘంలో ప్రజలు శ్రమలను హింసలను అనుభవిస్తున్నారు. అయినను ఇతర క్రైస్తవులందరి పట్ల వారికున్న గొప్ప ప్రేమను బట్టి వారు విశ్వాసంలో బహుగా

వృద్ధి చెందుతున్నారు. కాబట్టి క్రీస్తు శరీరంలోని వారందరిని నిరంతరం ప్రేమించుటకు సమర్పణ కలిగియుండుట ఎంతో ముఖ్యం. నశించిపోతున్న వారిని క్రీస్తు ప్రేమతో సంధించుట ఎంత ముఖ్యం.

మన క్రైస్తవ నడతలో ఈ విషయాలన్నిటిలో క్రమశిక్షణ కలిగి సమర్పణ కల్గి, దేవుడు మనల్ని మన సంఘాలని పిలిచిన విషయంలో వెనక్కి తగ్గకుండా ఉన్నపుడు, అనేకులను తాకునట్లు దేవుడు మనల్ని బలంగా వాడుకుంటాడు. ప్రజలందరికి సువార్త ప్రకటించవలెనన్న అపోస్థలుడైన పౌలు యొక్క గొప్ప సమర్పణ నుండి మనం చాలా నేర్చుకోగలం. ఎఫెసీ పెద్దలకు తానిచ్చే ఆఖరి మాటల్లో పౌలు వ్రాస్తూ, "ఇదిగో నేనిప్పుడు ఆత్మయందు బంధింపబడిన వాడనై యెరూషలేమునకు వెళ్లుచున్నాను, అక్కడ నాకు ఏమేమి సంభవించునో తెలియదుగాని, బంధకములును శ్రమలును నా కొరకు కాచుకొనియున్నవని పరిశుద్ధాత్మ ప్రతి పట్టణములోను నాకు సాక్ష్యమిచ్చుచున్నాడని తెలియును. అయితే దేవుని కృపాసువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుట యందు నా పరుగును, నేను ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నా కెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనలేదు." (అ.కా. 20:22-24).
ఈ కోర్సుతోపాటు మరికొన్ని విషయాలు దీనికి జతచేస్తు చర్చ్ ఆఫ్ హోప్ లీడర్‌షిప్ మ్యానివల్‌లోని, "యన్ ఓవర్‌వ్యూవ్ ఆఫ్ వాట్ ఇజ్ ఇంపార్టెంట్ ఫర్ ఆల్ చర్చి లీడర్స్" అనే పాఠం నుండి మీరు మా వెబ్‌సైట్ **www.coh.org.au** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
ఈ రెండు వారాల (16, 17) పాఠ్యాంశాన్ని కొన్ని వ్యక్తిగత పరిశీలనకు సంబంధించిన ప్రశ్నలతో ముగిస్తాను.

1. దేవుడు ప్రేరేపించినా పరిస్థితులు సరిగా అనిపించలేదని ఎప్పుడైనా దాన్ని నేను నిర్లక్ష్యం చేశానా?
2. ప్రభువు నడిపించిన దాన్ని బట్టి నా సుఖాన్ని విడిచి కొత్త సవాళ్లు స్వీకరించుటకు సమర్పణ కల్గియున్నానా?
3. నా జీవితంలోని ప్రతి అవసరం తీర్చబడుటకై మొదట నేను దేవునివైపు చూస్తున్నానా?
4. ఇతరులు విశ్వాసపు అడుగులు వేయునట్లు నేను చురుకుగా వారిని ప్రోత్సహిస్తున్నానా?
5. ఒకసారి గతంలోనికి వెళ్లి, ఒక కాగితం తీసుకొని దేవుడు అద్భుతంగా మీ యొక్క సంఘం యొక్క అవసరాలు అసాధారణంగా తీర్చిన విషయాలు వ్రాయండి. (దేవుడు నిజంగా ఎన్నోసార్లు గతంలో మీ అవసరాలు తీర్చిన సంఘటనలు చూస్తే ఆశ్చర్యపోతారు).
6. సవాళ్లు ఎదురైనపుడు ప్రభువు యొక్క నడిపింపు మరియు ఆలోచన కోసం ఆయన్ను వెదుకుచున్నానా?
7. నా ప్రతి అడుగు దేవునిచే నిర్ణయించబడేటట్లుగా అనుమతించుటకు నాకు సమర్పణ ఉన్నదా?
8. నా జీవితంపట్ల సంఘం పట్ల దేవుని ఉద్దేశ్యాలు నెరవేరుటకు కావల్సిన త్యాగాలు చేయుటకు గాను సిద్ధమేనా?
9. ఇతర విశ్వాసులకు జవాబుదారితనం కల్గియున్నానా? ఇతరులు నన్ను సరిచేయుటకు నేను సిద్ధమేనా?

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు కోర్సు**
**పరీక్ష ప్రశ్నలు**

ఈ సువార్తీకరణ మరియు పరిచర్య తర్ఫీదు కోర్సు బోధన విలువను గుర్తించునట్లు, మన పాఠ్యాంశాల్లోని కోర్సుల్లో నుండి కొన్ని ప్రశ్నలు ఈ క్రింద ఇవ్వడం జరిగింది. ఇది పరీక్షల్లో చదువుటకు ఉపయోగపడతాయి. ఈ కోర్సు చదువుటకు ఎంతో మెటీరియల్ అందించాము కనుక ఈ ప్రశ్నలకు జవాబులు వ్రాయుటకు అవి బాగా ఉపయోగపడతాయి. మీ పరీక్ష కోసం మీకున్న సమయాన్ని బట్టి ఎన్ని వీలైతే అన్ని ప్రశ్నలు ఎంచుకొని మీరు సిద్ధపడవచ్చు. ఈ కోర్సు మొత్తాన్ని చదివినవారు వారికి తెలిసిన ప్రశ్నలను కూడా చూసుకొని రావచ్చు. ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలు చదువుటకు అధిక సమయం కల్గినవారు, ఈ కోర్సు మొత్తంలో వారు నేర్చుకున్న విషయాలను మరొకసారి నెమరవేసుకోవడానికి మంచి అవకాశాన్నిస్తుంది. క్రింద కొన్ని ప్రశ్నలు సువార్తీకరణ మరియు పరిచర్య తర్ఫీదులో నుండి ఇవ్వబడ్డాయి. వీటి తర్వాత వీటికి తగిన జవాబులు ప్రతి ప్రశ్నకు ఇవ్వడం జరిగింది.

**1. మన ప్రార్థనకు జవాబు రాకపోవుటకు సాధ్యమైన అడ్డంకులు ఏమిటి?**
**2. మనం ప్రార్థనా జీవితాన్ని కల్గిజీవించుటకు ప్రాముఖ్యతను తెలియజేసే కారణాలేంటి?**
**3. మనం శక్తివంతమైన ప్రార్థనా జీవితాన్ని కల్గియుండుటకు సహకరించే సూత్రాలు ఏవి?**
**4. మన ప్రార్థనకు జవాబు పొందుటకు అవసరమైన రెండు ముఖ్య విషయాలు ఏవి?**
**5. దేవుని వాక్యాన్ని నిరంతరం ధ్యానించవలసిన అవసరత ఏమిటి?**
**6. బైబిల్‌ను శక్తివంతంగా చదువుటకు ఉపయోగపడే క్రమశిక్షణ పద్ధతులు ఏవి?**
**7. నిరంతరం దేవుని వాక్యాన్ని ధ్యానించుట వలన కలిగే ప్రయోజనాలు ఏవి ?**
**8. మనం బండమీద మన జీవితాన్ని కట్టుట వలన జీవన తుఫానులు వచ్చినపుడు బలంగా ఉంచగలిగిన, యేసు చెప్పిన ఆ రెండు విషయాలు ఏమిటి?**
**9. క్రైస్తవులందరూ ఒకరినొకరు హద్దులులేని ప్రేమను కలిగియుండాల్సిన ఆవశ్యకత ఏమిటి?**
**10. దేవుని అగాపే ప్రేమన మనం ప్రతిబింబించే కొన్ని మార్గాలు ఏవి?**
**11. దేవుని ప్రేమ మన హృదయాల నుండి ప్రవహించనియ్యకుండా ఆపగలిగే విషయాలు ఏవి?**
**12. యేసుపట్ల మరియు ఇతరుల పట్ల మనం ప్రేమను కలిగి నడుచుకొనునట్లు బైబిల్ బోధించే కొన్ని పద్ధతులు ఏవి?**
**13. మన జీవితానికి మరియు సంఘానికి దేవుడిచ్చిన స్పష్టమైన దర్శనాన్ని కల్గియుండాల్సిన ఆవశ్యకత ఏమిటి?**
**14. ప్రతి విషయములోనూ మన జీవితంలో దేవుని చిత్తాన్ని తెలుసుకొని దానిలో నడవడం వలన కలిగే ప్రయోజనాలేమిటి?**
**15. మన దర్శనం మరియు ప్రణాళిక కలిగియుండాల్సిన కొన్ని సంఘ పరిచర్యలు మరియు కార్యక్రమాలు ఏవి?**
**16. క్రైస్తవులందరూ ముఖ్యంగా సేవకులు మరియు నాయకులు దేవునితో సన్నిహితమైన సంబంధం కల్గియుండాల్సిన ఆవశ్యకత ఏమిటి?**
**17. ప్రభువుతో సన్నిహితమైన సంబంధాన్ని పెంపొందించుకొనుటకు అవసరమైన కొన్ని క్రమశిక్షణలు ఏవి?**

18. సువార్తలోని నాలుగు సాధారణ సత్యాలు ఏమిటి?

19. సువార్త సందేశాన్ని ఇతరులతో శక్తివంతంగా పంచుకొనుటకు మరియు సాక్ష్యమిచ్చుటకు అవసరమైన సూత్రాలు ఏవి?

20. ఇతరులకు సాక్ష్యమిచ్చునపుడు సహజశైలిలో ఉండుటకు అవసరమైన పద్ధతులు ఏవి?

21. క్రైస్తవులు వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు ఆటంకపరిచే విషయాలు ఏమిటి?

22. మనం శక్తివంతంగా ఆత్మలను రక్షించేవారం కావాలంటే అవసరమైన అతి ముఖ్య విషయం ఏమిటి?

23. నశించిపోతున్న వారికి సువార్త చేయుటకు ఆ ప్రేమ మరియు వాంఛను ఎలా సజీవంగా ఉంచగలం?

24. మన సంఘంలోని వారిని శిష్యులుగా చేయుటకు స్పష్టమైన దర్శనాన్ని ఎందుకు కల్గియుండాలి?

25. ఆది సంఘం అంతగా వృద్ధి చెందుటకు కారణమైన క్రమశిక్షణ మరియు విషయాలు ఏవి?

26. శిష్యులను లేపి వారికి తర్ఫీదు నిచ్చుటలో యేసు అనుసరించిన నాలుగు విషయాలు ఏవి?

27. కోర్సులోని అంశాలలో నుంచి పరిపక్వత గల శిష్యుని 7 విలువలు ఏమిటి?

28. విశ్వాసులు వాక్యానుసారమైన చిన్న కూడికలతో సంబంధం కల్గియుండుట వలన ప్రయోజనాలు ఏవి?

29. కోర్సులోని అంశాల ద్వారా ఒక మంచి బోధకునిగా బోధను పొందువారికి సరైన పోషణ అందించుటకు అవసరమైన 6 సూత్రాలు ఏవి?

30. గొప్ప నాయకుల యొక్క కొన్ని గుణలక్షణములను వివరింపుము?

31. కోర్సులోని అంశాల ద్వారా క్రైస్తవ గుణాన్ని పెంపొందించుటకు అవసరమైన 3 విభాగాలు వ్రాయండి ?

32. ఒక క్రైస్తవులంగా సీలింగ్ ఎంత వరకో అంతవరకే ఎదగగలం. మన జీవితంతాన్ని అన్ని విషయాల్లోనూ బలంగాను ఆరోగ్యవంతంగాను ఉండాలి. కోర్సు నుండి 4 విషయాలు వ్రాయండి?

33. నాయకుడు నాయకత్వంలో బలంగాను విధేయునిగాను ఉండుటకు సహకరించే క్రమశిక్షణలు ఏవి?

34. దర్శనం కల్గిన నాయకుల యొక్క కొన్ని గుణాలు ఏవి ?

35. నాయకునిగా మనం నడిపించే వారిని ఏవిధంగా అధిక ప్రభావితం చేయగలం?

36. హెబ్రీ గ్రంథంలో వ్రాయబడిన, విశ్వాసమునకు ఆరు పునాదులు ఏవి?

37. నిజమైన పశ్చాత్తాపమునకు అవసరమైన రెండు విషయాలు ఏవి?

38. రెండు క్రైస్తవ బాప్తిస్మములు ఏమిటి?

39. హెబ్రీ 6వ అధ్యాయంలో క్రైస్తవ విశ్వాస పునాదుల్లో నాలుగో విషయమైన హస్తనిక్షేపణలో ఇతరులపై హస్తనిక్షేపణ చేయుటకు ప్రత్యేక ఉద్దేశ్యాలు ఏమిటి?

40. "మొదటి పునరుత్థానము"లో ఉండే ప్రజలు ఎవరు?

41. ఆఖరి పునరుత్థానములో ఉండబోయే ప్రజలు ఎవరు?

42. దేవుని వాక్యంలో చెప్పబడిన దైవిక తీర్పులో నాలుగు ప్రధాన సూత్రాలు ఏవి?

43. హెబ్రీ 6లో చెప్పబడినట్లు ఆరు ఉపదేశాల్లో ఆఖరిదైన నిత్యతీర్పులో మూడు అంతిమ తీర్పులు?

44. మీ సొంత మాటలో త్రిత్వాన్ని వివరించండి.
45. మీ సొంత మాటలో త్రిత్వంలో రెండో వ్యక్తి యేసుక్రీస్తును వివరించండి.
46. త్రిత్వంలో మూడో వ్యక్తి పరిశుద్ధాత్మను, ఈ భూమ్మీద ఆయన పనిని వివరించండి.
47. కల్వరి సిలువలో జరిగిన ప్రాయశ్చిత్త పనిని వివరించండి.
48. మానవుని రక్షణ కొరకు ఒకే ఒక మార్గం ఏది?
49. సంఘంను గూర్చి బైబిల్‌లోనుండి వివరణ యివ్వండి.
50. మానవుడు పడిపోవుటను గూర్చి మీ సొంత మాటలో వ్రాయండి.
51. దైవిక స్వస్థత గురించి బైబిల్ ఏమి చెప్తుంది?
52. విశ్వాసి జీవితంలో జరిగే పరిశుద్ధతను వివరించండి.
53. క్రైస్తవులకు పరిశుద్ధాత్మతో కలిగే రెండు అనుభవాలను రెండు వ్యత్యాసాలను వివరించండి.
54. 1 కొరింథి 12 ప్రకారం ఆత్మ యొక్క తొమ్మిది వరాలను వ్రాయండి.
55. అ.కా. 2:42లో వ్రాయబడిన ప్రకారం ఆది సంఘం వృద్ధి పొందుటకు సహకరించిన నాలుగు విషయాలు.
56. కోర్సులో చెప్పబడిన ప్రకారం ప్రతి ఆరోగ్యకరమైన సంఘం దృష్టిపెట్టాల్సిన నాలుగు విషయాలు ఏవి?
57. ఆరోగ్యకరమైన సంఘం యొక్క లక్షణాలు వ్రాయండి.
58. నూతన నాయకులను తయారు చేయుటలో సేవకులు ఎందుకు నిరంతరం కృషి చేయాలి?
59. ఐదు పరిచర్య వరాల్లో ఉన్న వారి యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?
60. మన సంఘ ఆరాధనల్లో దేవుని శక్తి పనిచేయుటకు అవసరమైన కొన్ని సూత్రాలు ఏవి?
61. నాయకులను నియమించునపుడు బైబిల్ బోధిస్తున్న విషయాలు ఏమిటి?
62. పన్నెండు చిన్న కూడికలు ఏర్పాటు చేయుటకు రెండు ముఖ్య విషయాలు ఏమిటి?
63. మంచి బోధకునిగా ఉండుటకు కొన్ని సూత్రాలు వ్రాయండి.
64. శక్తివంతమైన పరిచర్య బృందాలను కల్గియుండుటకు సూత్రాలు ఏమిటి?
65. మన పరిచర్య బృందాల్లో ఐక్యతను కలిగియుండుటకు కొన్ని సూత్రాలు ఏవి?
66. బృందంలో ఉండుట ద్వారా కలిగే అనేక ప్రయోజనాలు ఏమిటి?
67. మన కోర్సులో నేర్చుకున్న దానిలో నుండి సేవకుడు మందను కాసేవాని మనస్థత్వాన్ని కలిగియుండుటకు మరియు మంద యజమాని మనస్థత్వాన్ని కలిగియుండుటకు వ్యత్యాసం ఏమిటి?
68. గొడవలు జరుగుటకు కొన్ని ప్రధాన కారణాలు ఏమిటి?
69. గొడవలు సద్దుమనుగుటకు చేయవలసిన కొన్ని పనులు ఏవి?
70. గొడవలను ఆరోగ్యకరంగాను మరియు ఫలితాన్ని తెచ్చే విధంగా సహకరించే విషయాలు ఏవి?
71. నిరంతరం అద్భుతాల్లో జీవించునట్లు సహకరించగల విషయాలు ఏవి?
72. మన జీవితంలోను పరిచర్యలోను మనం సమర్పణ కలిగియుండాల్సిన విషయాలు ఏవి?
73. మన జీవితాల్లో దేవుని ఉద్దేశ్యాలు నెరవేర్చబడవలెనన్న ఎడతెగని సమర్పణ ఎందుకు అవసరం?

**చర్చ్ ఆఫ్ హోప్ యొక్క సువార్త మరియు పరిచర్య యొక్క తర్ఫీదు కోర్సు**
**ప్రశ్నలకు జవాబులు**

**1. మన ప్రార్థనకు జవాబు రాకపోవుటకు సాధ్యమైన అడ్డంకులు ఏమిటి?**

- దేవునితోను లేక ఇతరులతోను మన సంబంధాలు సరిగా లేకపోవుట.
- మనల్ని బాధించిన వారిని బహుశా క్షమించకపోవడం (మార్కు 11:24).
- మన జీవితంలో దేవుని చిత్తం కాని విషయాన్ని ప్రార్థించుట.
- మన హృదయంలో ఒప్పుకోని పాపం దాచియుంచుట. (1 తిమోతి 2:8) (సామె 28:13) (కీర్తనలు 67:17-19)
- విశ్వాసంతో ప్రార్థించకపోవుట. (హెబ్రీ 11:6).

**2. మనం ప్రార్థనా జీవితాన్ని కల్గిజీవించుటకు ప్రాముఖ్యతను తెలియజేసే కారణాలేంటి?**

- దేవునిపై ఆధారపడేటట్లు చేస్తుంది. మన మార్గములకంటే దేవుని మార్గములు ఎత్తైనవి.
- సరైన నిర్ణయాలు తీసుకోగలము మరియు దేవుని ఉద్దేశ్యాలు బయలుపరచబడతాయి. (సామెతలు 3:5-6).
- మన జీవితంలో దేవుని సమాధానాన్ని కలిగియుండగలం. (ఫిలిప్పీ 4:6-7).
- ప్రార్థనలో మనం దేవుని సహాయమును అడిగితే దేవుడు సహాయం చేస్తాడు. (యోహాను 16:24) (యాకోబు 1:5).
- మన ప్రార్థనలో పరిస్థితులు మార్చగల శక్తియున్నది. (అ.కా. 16:25-26).

**3. మనం శక్తివంతమైన ప్రార్థనా జీవితాన్ని కల్గియుండుటకు సహకరించే సూత్రాలు ఏవి?**

- తండ్రియైన దేవునికి యేసునామంలో ప్రార్థించాలి. (యోహాను 16:23-24).
- ప్రభువుతో ప్రార్థించుటకు సమయాన్ని కేటాయించాల్సిన అవశ్యకత. (మత్తయి 6:6).
- మన ప్రార్థనల్లో స్పష్టత కలిగియుండుట.
- స్తుతితో కృతజ్ఞతతో ప్రార్థించుట (కీర్తనలు 100:4).
- సరైన ఉద్దేశ్యంతో ప్రార్థించుట.
- బైబిల్ తెరచియుంచి ప్రార్థించుట (కీర్తనలు 119:105) (కీర్తనలు 119:133).
- పరిశుద్ధాత్మ నడిపించబడి మన ప్రార్థనలు ఉండాలి. (రోమా 8:26-27).
- మన ప్రార్థనలకు జవాబులు పొందినట్లుగా ప్రార్థించుట (మార్కు 11:24).
- ప్రభువు నడిపించినట్లు ఉపవాసం ఉండుట మన ప్రార్థనల్లో జవాబులను అద్భుతాలను తెలుస్తుంది.

**4. మన ప్రార్థనకు జవాబు పొందుటకు అవసరమైన రెండు ముఖ్య విషయాలు ఏవి?**

- విశ్వాసముతో ప్రార్థించుట (మార్కు 11:24) మరియు
- మన జీవితంలో దేవుని చిత్తానికి అనుగుణంగా ప్రార్థించుట (1 యోహాను 5:14-15).

**5. దేవుని వాక్యాన్ని నిరంతరం ధ్యానించవలసిన అవసరత ఏమిటి?**

- నిరంతరం మన విశ్వాసాన్ని నిర్మించుకొనుటకు ఇది ముఖ్యం. (రోమా 10:17).
- సేవకులముగా మొదట మన ఆత్మను వాక్యముచేత నింపుకొనాలి అప్పుడే ప్రభులో బలంగా ఉంటాం.

- పరిచర్య కొరకు సిద్ధపడుటకు మరియు నిర్మించుకొనుటకు (2 తిమోతి 3:16-17).
- దేవుని రాజ్యపు ఆలోచనా విధానంలో వృద్ధి చెందుటకు మరియు దేవుడు మన జీవితం గురించి చెప్తున్న దాన్ని బట్టి తప్పుడు ఆలోచనలు మనస్సులోనుండి తొలగించాలి. ఫలితంగా మన జీవితం దేవుడు చెప్పిన దాన్నిబట్టి నిర్మించబడుతుంది.
- దీని ద్వారా మన జీవితానికి కావల్సిన మార్గాలను దేవుడి దగ్గర పొందగలం.
- జీవితంలో మంచి నిర్ణయాలు తీసుకోవడానికి జ్ఞానాన్ని పొందుతాం.
- జీవితంలో కొన్ని విషయాల్లో దారి తప్పుతున్నపుడు మనం సరిచేయబడతాం.

**6. బైబిల్‌ను శక్తివంతంగా చదువుటకు ఉపయోగపడే క్రమశిక్షణ పద్ధతులు ఏవి?**

- దేవుని వాక్యంతో సమయాన్ని గడుపుటకు ఎల్లపుడు కేటాయించాలి. (అనుదినము సాధ్యమైతే).
- అంతరాయం కలుగకుండా వాక్యాన్ని చదువుకోగలిగే స్థలం ఉండుట.
- దేవుని వాక్యాన్ని చదువుటకు ముందు నడిపింపు కొరకై ప్రార్థించాలి. ఆయన వాక్యంలోను ఆయన మీతో మాట్లాడాలని ఎదురుచూడాలి.
- దేవుని వాక్యాన్ని ధ్యానించవలసిన ఆవశ్యకత మరియు ఆవాక్యం మనల్ని మార్చునట్లు అవకాశం ఇవ్వడం (రోమా 12:2).
- బైబిల్ చదివేటపుడు తెరవబడిన మనస్సు కలిగియుండాలి అప్పుడే దేవుడు మన జీవితాన్ని గురించి మాట్లాడగలడు. (కీర్తనలు 119:105) (కీర్తనలు 119:133).
- విశ్వాసంలో బలంగా ఉండుటకు మరియు ఇతరులతో మన విశ్వాసాన్ని పంచుకొనుటకు గాను లేఖనాలను కంఠస్థం చేయాలి. దేవుని వాక్యాన్ని పఠించుట ద్వారా ప్రభువులో జ్ఞానంలో వృద్ధి చెందుతాం. (2 తిమోతి 2:15).
- దేవుని వాక్యాన్ని మన జీవితానికి పరిస్థితులకు అన్వయించుకోవాలి. (లూకా 11:28).
- బైబిల్‌లోని వాక్యాన్ని ఒంటరిగా కాకుండా మొత్తం బైబిల్‌లోని సందర్భాన్ని బట్టి చదవాలి.

**7. నిరంతరం దేవుని వాక్యాన్ని ధ్యానించుట వలన కలిగే ప్రయోజనాలు ఏవి ?**

- మన జీవితాన్ని గురించి స్పష్టమైన జ్ఞానం మరియు వెళ్లాల్సిన మార్గాన్ని తెలుసుకుంటాం. (కీర్తనలు 119:105)
- దేవుని వాక్యం నుండి ప్రత్యక్షతలను పొందగలం. (కీర్తనలు 119:129-130) (1 యోహాను 2:27).
- జీవితంలో ఎదురయ్యే తుఫానుల, మధ్యలో సమాధానంతో ఉండవచ్చు. (కీర్తనలు 119:165) (యెషయా 26:3-4).
- మనపట్ల దేవుని గొప్ప ప్రేమ విషయంలో నిశ్చయంగా ఉండవచ్చు. (రోమా 8:38-39).
- అనుదిన జీవితానికి కావాల్సిన జ్ఞానాన్ని పొందుతాం. (కీర్తనలు 119:97-98).
- పాత అలవాట్ల నుండి శుద్ధి చేయబడతాం. (కీర్తనలు 119:9-11).
- అనవసరపు మురికిలో పడిపోకుండా సరిదిద్దబడతాము. (సామెతలు 29:18).
- వాక్యాన్ని బట్టి మనం జీవించినపుడు దేవుని దయను ఆశీర్వాదాలను పొందుతాము. (యెహోషువ 1:8)

- మన విశ్వాసము నిరంతరం ప్రోత్సాహపరచబడుతూ ఎదుగుతుంది. (రోమా 10:17).

- మన విశ్వాసమునకు సరైన ఉపదేశము కలిగి క్రైస్తవ జీవితాన్ని బలంగా ముగించవచ్చు.

**8. మనం బండమీద మన జీవితాన్ని కట్టుట వలన జీవన తుఫానులు వచ్చినపుడు బలంగా ఉంచగలిగిన, యేసు చెప్పిన ఆ రెండు విషయాలు ఏమిటి?**

వాక్యమును వినువారము మరియు వాక్య ప్రకారము ప్రవర్తించువారమునైయుండాలి.

**9. క్రైస్తవులందరూ ఒకరినొకరు హద్దులులేని ప్రేమను కలిగియుండాల్సిన ఆవశ్యకత ఏమిటి?**

- ఇది మన ప్రభువు మనల్ని చేయమని చెప్పిన పని, "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను, నేను మిమ్మును ప్రేమించినట్లే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను." (యోహాను 13:34).

- మనం ఒకరిపట్ల ఒకరము ప్రేమకలిగియున్నపుడు ఈ లోకం మనం యేసు శిష్యులమని గుర్తిస్తుంది. (యోహాను 13:35)

- మనం ఇతరులను క్రీస్తు యొక్క అగాపే ప్రేమతో ప్రేమించినపుడు ఈలోకంలో ప్రకాశవంతంగా వెలుగుతాం. (మత్తయి 5:16) ఇతరులు క్రీస్తు యొద్దకు వచ్చుటకు ఇదొక గొప్ప సహాయపడుతుంది.

- నశించిపోతున్న వారిపట్ల మనకుండే ప్రేమ మరియు కనికరం సువార్త సందేశముతో అవిశ్వాసులను సంధించుటకు సహకరిస్తుంది. (మత్తయి 9:36).

- ఇతరులను ప్రేమించుట ద్వారా వారిలో, మంచి సంబంధాలు కలిగియుంటాము.

- ఇతరులను ప్రేమించినపుడు ఐఖ్యతను మన సహవాసాల్లో కుటుంబాల్లో చూడగలం. సహోదరులు ఐఖ్యత కలిగి నివసించిన చోట దేవుని ఆశీర్వాదాలు ఆజ్ఞాపించబడతాయి. (కీర్తనలు 133:1-3).

**10. దేవుని అగాపే ప్రేమన మనం ప్రతిబింబించే కొన్ని మార్గాలు ఏవి?**

- ఇతరులతో దయగా మరియు కనికరం కల్గియుండుట (ఎఫెసీ 4:32).

- ఇతరులలో ఎల్లప్పుడు శ్రేష్ఠమైనదే చూచుట ద్వారా.

- అవసరతలో ఉన్న వారికి అవకాశాన్ని బట్టి సహకరించుట ద్వారా (అ.కా. 4:32-35) (1 యోహాను 3:17-18).

- మనల్ని బాధిస్తున్న వారిని నిరంతరం క్షమించుట ద్వారా (మత్తయి 18:21-22) (మార్కు 11:25-26).

- వారి యొద్ద నుండి ఏదీ బదులు ఎదురుచూడకుండా ఇతరులను హద్దులులేని ప్రేమతో ప్రేమించుట.

- ఇతరులను సేవించుట కొరకైన అవకాశం వచ్చినపుడు త్యాగపూరితంగా చేయుట (మత్తయి 20:26-28).

- ఇతరుల మీద దృష్టి నుంచి వారిని ప్రోత్సాహపరచుటకు అవకాశాల కొరకు ఎదురుచూచుట (ఫిలిప్పీ 2:3).

- ప్రజలందరిని నిరంతరం ప్రేమించునట్లు ఎన్నుకొనుట. మన శత్రువులను కూడా ప్రేమించమని యేసు చెప్పాడు. (లూకా 6:27-36).

**11. దేవుని ప్రేమ మన హృదయాల నుండి ప్రవహించనియ్యకుండా ఆపగలిగే విషయాలు ఏవి?**

- ప్రభువుతో నడుచుటలో సన్నిహిత సంబంధాన్ని కోల్పోవుట (యోహాను 15:4-5).
- తప్పుడు స్వభావాలు పెరుగుట (శరీర క్రియలు), ఇతరులను విమర్శించేలా తప్పు పట్టేలా ప్రవర్తించుట, ఇతరులతో ఈర్ష మరియు అసూయ, స్వార్థ ఆపేక్షలు, గర్వంగా ఉండుట.
- మనుష్యుల భయం కల్గియుండుట.
- జరిగిన సంఘటనలను మనస్సులో ఉంచుకొనుట. ఇతరులను క్షమించలేకపోవుట. (హెబ్రీ 12:14-15)

**12. యేసుపట్ల మరియు ఇతరుల పట్ల మనం ప్రేమను కలిగి నడుచుకొనునట్లు బైబిల్ బోధించే కొన్ని పద్ధతులు ఏవి?**

- ప్రభువుతో సన్నిహితమైన సంబంధాన్ని కల్గియుండుట (కీర్తనలు 37:4) (రోమా 5:5).
- దేవుని వాక్యముతో నిరంతరం మనస్సును నూతనపరచటం (రోమా 12:2).
- జ్ఞానంతో స్నేహితులను నిర్ణయించుట. కోపిష్ఠులతో ఎక్కువ సమయం గడపకపోవుట మంచిది. (సామెతలు 22:24-25).
- క్షమించుటలో ఎల్లప్పుడు చురుగ్గా ఉండుట (ఎఫెసీ 4:26-27).
- ప్రతీది ఎల్లపుడు ప్రభు కోసము చేయుట. (కొలస్సీ 3:17) (కొలస్సీ 3:23-24) అప్పుడు ఇతరుల కొరకు మనం చేసిన దాన్ని ప్రజలు అభినందించక పోయినా దిగులుపడము.
- నిరంతరం ఇతరులను ప్రేమించుట. ఆ విషయాన్ని వ్యక్తపరచుట. (మార్కు 12:31).

**13. మన జీవితానికి మరియు సంఘానికి దేవుడిచ్చిన స్పష్టమైన దర్శనాన్ని కల్గియుండాల్సిన ఆవశ్యకత ఏమిటి?**

- ప్రభువుతో నడుచుటలో గురి కలిగియుండుటకు, శ్రమలు, సవాళ్ళు ఎదురైనపుడు దోహదపడుతుంది.
- సంఘంలోని వారు సంఘ జీవితానికి ఆకర్షించబడి దాని యొక్క పనిలో బాగస్థులౌతారు.
- మన జీవితంపట్ల సంఘం పట్ల దేవుని ఉద్దేశ్యాలు మరియు దర్శనం ప్రార్థనపూర్వకంగా నెరవేర్చబడుట చూడగలం.
- మన జీవితాలు మరియు సంఘాలు ఫలభరితంగా ఉండి ఈ లోకంలో నిత్యత్వ మార్పులు తీసుకురాగలం.

**14. ప్రతి విషయములోనూ మన జీవితంలో దేవుని చిత్తాన్ని తెలుసుకొని దానిలో నడవడం వలన కలిగే ప్రయోజనాలేమిటి?**

- మన మార్గముల కంటె దేవుని మార్గములు ఎత్తైనవి. (యెషయా 55:8-9).
- మన జీవితంలో దేవుని ప్రణాళికను వెంబడించినపుడే ఫలభరితంగా ఉండగలం. (యోహాను 15:16) (యెషయా 1:19).

- ఫలవంతంలేని పనులు చేసి సమయాన్ని వృధా చేయం మరియు ఇతరుల పనులను వారికి నియమించగలం. (ఎఫెసీ 5:16-17).

- మన వరముల్లో మరియు పిలుపులో నడిచినపుడు ఎక్కువగా అభిషేకించబడతాం. (రోమా 12:4-8) (1 పేతురు 4:11).

- ఏ మనుష్యుడు మూయలేని విధంగా దేవుడు ద్వారములు తెరిచి ఇబ్బంది లేకుండా పరిచర్య జరుగుట (ప్రకటన 3:8).

- మన జీవితంలో దేవుని చిత్తానికి కేంద్రంలో ఉన్నపుడే పోషణ మరియు దయను పొందుతాం. దేవుని చిత్తము అయితే దేవుడే బిల్స్ కడతాడు. (మత్తయి 6:33).

- క్రీస్తు సంఘంలో దేవుడు మనల్ని ఉంచినచోట మనం నిలిచియున్నపుడు సార్వత్రిక క్రీస్తు శరీరములో గొప్ప ఆశీర్వాదముగా ఉండవచ్చు. (దేవుడు మనల్ని పిలిచిన లక్ష్యాన్ని నెరవేర్చుటకు దేవుని ప్రణాళికలో ఉన్న ఇతర వ్యక్తులతో మంచి సహవాసం కలిగియుండుట ద్వారా మన జీవితంలో ఆయన ఉద్దేశ్యములు నెరవేర్చగలం).

- దేవుడు మనల్ని ఏ పని కొరకు పిలిచాడో ఆ పనిలో మనం నమ్మకంగా ఉన్నపుడే అంతిమంగా ప్రతిఫలం పొందుతాం. (మత్తయి 16:27) (1 కొరింథి 3:13-15).

**15. మన దర్శనం మరియు ప్రణాళిక కలిగియుండాల్సిన కొన్ని సంఘ పరిచర్యలు మరియు కార్యక్రమాలు ఏవి?**

- మన సమాజంలోని నశించిపోతున్న వారిని సంధించుకైన దర్శనాన్ని కలిగియుండుట (యోహాను 4:35) విశ్వాసులందరూ వారి విశ్వాసాన్ని అవిశ్వాసులతో పంచుకొనునట్లు తయారు చేయాలి. (సామెతలు 11:30).

- నాయకులను తయారు చేయుటకు దర్శనాన్ని కల్గియుండుట. (2 తిమోతి 2:2).

- క్రైస్తవులందరూ వారి వరములోను మరియు పిలుపులోను జీవించునట్లు తయారు చేసి వారిని ప్రోత్సహించుటకు దర్శనాన్ని కల్గియుండుట. (ఎఫెసి 4:11-13) (ఎఫెసి 2:10).

- విశ్వాసులందరూ పరిపక్వత గల శిష్యులుగా మారుటకు దర్శనం కల్గియుండుట. (మత్తయి 28:19-20).

**16. క్రైస్తవులందరూ ముఖ్యంగా సేవకులు మరియు నాయకులు దేవునితో సన్నిహితమైన సంబంధం కల్గియుండాల్సిన ఆవశ్యకత ఏమిటి?**

- ఇతరులను ముఖ్యంగా మనల్ని ఉపయోగించుకుంటున్న వారిని ప్రేమించుట మూలం. (మార్కు 12:31) (మత్తయి 5:44) అందుకు

- ఇతరులకు పరిచర్య చేయుటకు దేవుని పరిపూర్ణమైన ప్రేమ మన ద్వారా ప్రవహించాలి. (రోమా 5:5) (1 యోహాను 4:18) అందుకే

- సంతోషమును కల్గియుండుటకు (కీర్తనలు 16:11). యెహోవా యందు ఆనందించుటయే బలము. (నెహెమ్యా 8:10). అందునుబట్టి

- దీనివల్ల నిరంతరం బలాన్ని పొందుతాం మరియు నిరంతరం పరిశుద్ధాత్మ శక్తితో పరిచర్య చేసినపుడు గాయపరచబడము. (యెషయా 40:28-31) (1 కొరింథి 2:3-5) (1 పేతురు 4:11).

- దీని వల్ల ఇతరులకు మన విశ్వాసాన్ని ధైర్యముగా పంచుకోగలం. (అ.కా. 4:13).
- దీని వల్ల మనపట్ల దేవుని చిత్తమేమిటో నిరంతరం తెలుసుకోగలము. (యిర్మియా 23:18) (ఎఫెసీ 5:15-17).
- మంచి హృదయాన్ని కల్గియుండుటకు (సామెతలు 4:23) ఈ యుగ సంబంధమైన ఆత్మ చేత ప్రభావితం చెందకుండునట్లు దోహదపడుతుంది. (1 యోహాను 2:15-17).
- దీనివల్ల దేవుని హృదయాన్ని తెలుసుకోగలము మరియు సమయాన్ని బట్టి ఇతరులతో వాక్యాన్ని పంచుకొనగలము. (సామెతలు 15:23).

**17. ప్రభువుతో సన్నిహితమైన సంబంధాన్ని పెంపొందించుకొనుటకు అవసరమైన కొన్ని క్రమశిక్షణలు ఏవి?**

- నిరంతరం ప్రభువుతో గడుపుటకు సమయాన్ని కేటాయించుట. (కీర్తనలు 63:1-4).
- దేవుని వాక్యములో సమయాన్ని గడుపుట ద్వారా మనపట్ల దేవుని ప్రేమను అధికంగా తెలుసుకోగలము. (యెహోషువ 1:8).
- ప్రార్థన మరియు ఆరాధన జీవితాన్ని కల్గియుండుట. (యోహాను 4:23-24) (1 థెస్సలో 5:17) (ఫిలిప్పీ 4:6-7).
- నిరంతరం విధేయతతో నడుచట వలన సున్నితమైన హృదయాన్ని ఇస్తుంది. మన జీవితాల్లో మరియు ఆరాధనల్లో దేవుని సన్నిధిని చూడగలం (యోహాను 14:21).
- ఎల్లప్పుడు దేవుని యెదుట లెక్కఅప్పజెప్పగలం (పశ్చాత్తాప హృదయం) 1 యోహాను 1:9.
- వెంటనే గర్వాన్ని మరియు విమర్శించే స్వభావాన్ని పరిష్కరించగలం.
- ఇతరులతో నిరంతరం ప్రేమ కలిగి, వెంటనే క్షమించేవారిగా ఉండగలం (యోహాను 13:34) (మార్కు 11:25).

**18. సువార్తలోని నాలుగు సాధారణ సత్యాలు ఏమిటి?**

- మన పాపముల నిమిత్తమై తండ్రియైన దేవుడు యేసును మరణశిక్షకు అప్పగించాడు.
- క్రీస్తు సమాధి చేయబడ్డాడు.
- మూడవ దినాన దేవుడు ఆయనను మృతుల్లో నుండి లేపాడు.
- ఈ సత్యాలను నమ్ముట వలన నీతిని దేవుని యొద్ద నుండి పొందగలం.

**19. సువార్త సందేశాన్ని ఇతరులతో శక్తివంతంగా పంచుకొనుటకు మరియు సాక్ష్యమిచ్చుటకు అవసరమైన సూత్రాలు ఏవి?**

- ప్రార్థన యొక్క ఖచ్చితమైన అవసరత (1 తిమోతి 2:1-2).
- ఎవరికి సాక్ష్యమివ్వాలో పరిశుద్ధాత్మ చేత నడిపింపబడుట. (యోహాను 16:13).
- సాక్ష్యమిచ్చునపుడు మరియు ప్రసంగించునపుడు పరిశుద్ధాత్మ శక్తినిచ్చునట్లు ఆధారపడుట. (లూకా 21:14-15) (1 కొరింథి 2:3-5) పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందవలసిన అవసరత (అ.కా. 1:8).
- దేవునితో సహవాసము మరియు ఆరాధన చేసే జీవిత విధానం కల్గియుండాలి. నశించిపోతున్న వారి పట్ల దేవుని కనికరమును కలిగి మంచి హృదయాన్ని కల్గియుండాలి. (మత్తయి 9:36).

- కృపా సువార్తను మనం సరైన విధంగా అర్థం చేసుకొని దాన్ని ఇతరులతో స్పష్టంగా పంచుకోగలగాలి. స్వచ్ఛమైన సువార్త సందేశాన్ని ప్రసంగించవలసిన అవసరత (రోమా 1:16-17) బైబిల్‌ను పఠించుట (2 తిమోతి 2:15) మరియు వాక్యానుసారమైన సువార్త పత్రికలు చదువుట ద్వారా మనం ఇతరులతో మన విశ్వాసాన్ని ఇంకా శక్తివంతంగా పంచుకోగలం.

- దేవుని యెదుట పశ్చాత్తాపము మరియు యేసు క్రీస్తునందలి విశ్వాసము రెండూ ప్రసంగించాల్సిన అవశ్యకత (అ.కా. 20:21) యేసుక్రీస్తు మన ప్రభువును మరియు రక్షకుడును నైయుండాలి.

- సువార్త సందేశమునకు సంబంధించిన లేఖనాలను కంఠస్థం చేయుట వలన సులభంగా ప్రకటించవచ్చు. ప్రసంగించబడిన వాక్యములో శక్తి ఉంది మరియు వినుట వలన విశ్వాసము వినుట దేవుని వాక్యము వలన కలుగును. (రోమా 10:7) మనము ఇతరులకు సాక్ష్యమిచ్చినపుడు లేఖనాలను కూడా జతపరచుట మంచిది ఫలితంగా ప్రజలు సువార్తను నమ్మి యేసుక్రీస్తును వారి సొంత ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరిస్తారు. (యోహాను 3:16).

- ప్రతి వ్యక్తిపట్ల దేవుని మహాప్రేమను గూర్చిన అవగాహన మనం కల్గియుండాలి. (లూకా 15:4-7) ఎవరూ నశించకూడదు అనేది ఆయన కోరిక (2 పేతురు 3:9)

- అభిషేకించబడిన స్తుతి ఆరాధన అనేది ప్రజలు క్రీస్తును వారి జీవితాల్లోనికి సొంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించుటకు వారి హృదయాన్ని సిద్దపరిచే వాతావరణాన్ని కలుగజేస్తుంది. (కీర్తనలు 22:3) (రోమా 10:9-10).

**20. ఇతరులకు సాక్ష్యమిచ్చునపుడు సహజశైలిలో ఉండుటకు అవసరమైన పద్ధతులు ఏవి?**

- ఇతరులతో స్నేహంగా ఉండుట. మద్య గోడలను కూల్చి వారి గురించి మాట్లాడుట, పిల్లల గురించి వాతావరణం గురించి చర్చించుట.

- మన విశ్వాసాన్ని పంచుకొనుటలో తొందర ఉండకూడదు.

- మనం ఎవరికైతే సాక్ష్యమిస్తున్నామో వారి విషయంలో యదార్థమైన ఆసక్తి ఉండాలి.

- మొదట సాధారణ విషయాలతో ప్రారంభించి ఆ సంభాషణను పరిశుద్ధాత్ముడు మన విశ్వాసమును మరియు సువార్త సందేశమును పంచుకొనుటకు మలుపునట్లు అనుమతించవలెను.

- ఇతరుల యెదుట దాపరికము లేకుండా యదార్థంగా ఉండుట.

- మన సొంత సాక్ష్యమును మరియు జీవిత అనుభవమును పంచుకొనుట కూడా ప్రజలు క్రీస్తు యొద్దకు వచ్చునట్లు చేస్తుంది. (ప్రకటన 12:11).

- మనం మన విశ్వాసాన్ని పంచుకుంటున్న వారి పట్ల యదార్థమైన ప్రేమ అక్కర కల్గియుండాలి.

- మన విశ్వాసమును గురించి ఇతరులతో తర్కించుట, శరీర క్రియలను అనుమతించుట మానాలి.

- సువార్త పత్రికలు అందించుట ద్వారా అవి ఇంటికి తీసుకువెళ్లుట ద్వారా క్రీస్తు యొద్దకు రావడానికి గొప్ప సహాయం అవుతుంది.

- ప్రజలు విశ్వాసంలోనికి రాకముందే వారిచేత పశ్చాత్తాప ప్రార్థన చేయించుటకు తొందరపడొద్దు. ఎప్పుడు ప్రజలకు సువార్తను చెప్పాలో ఎప్పుడు ఆపాలో తెలిసి సున్నితంగా వ్యవహరించాలి. పరిశుద్ధాత్మ మాత్రమే ప్రజలకు వారి క్రీస్తు అవసరతను గూర్చి ఒప్పింపజేయగలడు. (యోహాను 16:8-11) క్రీస్తు యొద్దకు బలవంతంగా ప్రజలను నడుపుటకు ప్రయత్నించి ఫలాన్ని తొక్కివేయకూడదు.

- ఇతరులకు సువార్త సందేశమును పంచుకొనుటలో మనం ఆనందించాలి. అదొక భయాన్ని కల్పించే అనుభవంగా సాక్ష్యమివ్వకూడదు. నూతన స్నేహితులతో సువార్త పంచుకోవడం ఒక శుభవార్తలా భావించాలి.

- ప్రభువు మొదట మనల్ని సంధించినపుడు దేవుని యొద్ద నుండి మనం పొందిన కృపను ఎన్నడు మరువకూడదు. క్రీస్తులోనికి రాకమునుపుకు మనం ఎక్కడున్నామో ఎన్నడూ మరువకూడదు.

**21. క్రైస్తవులు వారి విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు ఆటంకపరిచే విషయాలు ఏమిటి?**

- సువార్తీకరణ విషయంలో సరైన బోధన లేకపోవడం తర్ఫీదు లేకపోవడం (ఎఫెసీ 4:11, 12).

- ఇతరులు వ్యతిరేఖిస్తారనే భయం / మనుష్యుల భయం.

- ఇతరులతో సువార్త పంచుకొనుటకు మనం తగిన వారము కాము అని చెప్పే సాతాను అబద్ధాలకు లొంగుట.

- గతంలో వారి విశ్వాసాన్ని పంచుకున్నపుడు ఎదుర్కొన్న నిరుత్సాహం, ఓటమి మరియు వ్యతిరేకత.

- నశించిపోతున్న వారి గురించి అక్కర లేకపోవుట. వారి సొంత విషయాలలో నిమగ్నమై వారికున్న వరములతో మరియు తలాంతులతో ప్రభువును సేవించుటలో నిమగ్నమైపోవుట.

- ప్రభువుతో సన్నిహిత సంబంధం లేకపోవుట. యేసు నశించిన దానిని వెదకి రక్షించుటకు వచ్చాడు. (లూకా 19:10). ఎంత అధికంగా ఆయన్ను ప్రేమిస్తామో అంత అధికముగా ఆయన హృదయాన్ని కలిగి సువార్త సందేశంతో నశించిన వారిని సంధిస్తాము.

- సువార్త చేయగలిగే ఇతర క్రైస్తవులు వారి జీవితంలో లేకపోవుట. సువార్తీకరణ బృందంలో పాల్గొనుట ద్వారా ఇతరులకు సాక్ష్యమిచ్చుటలో సజీవంగా శక్తివంతంగా ఉండుటకు మన దాహాన్ని వాంఛను పెంచుతుంది.

- ఈలోక ఆశలు మరియు అవసరాలు నిత్యత్వ విషయాలపై దృష్టిని మళ్లించుట. మరియు నరకం యొక్క వాస్తవం రక్షణ పొందని వారు నిత్యనిత్యమూ అగ్ని గుండంలో గడపవలసిందే అని గ్రహించకపోవుట వలన.

**22. మనం శక్తివంతంగా ఆత్మలను రక్షించేవారం కావాలంటే అవసరమైన అతి ముఖ్య విషయం ఏమిటి?**

మనం సాక్ష్యమిస్తున్న వారిపై ప్రేమ కలిగియుండుట. మనం అనేకులను ప్రభువు చెంతకు నడిపించాలి అంటే మనం సాక్ష్యమిస్తున్న వారి యెడల దేవుని ఎడతెగని ప్రేమ మరియు కనికరం కలిగియుండాలి.

**23. నశించిపోతున్న వారికి సువార్త చేయుటకు ఆ ప్రేమ మరియు వాంఛను ఎలా సజీవంగా ఉంచగలం?**

- ప్రభువుతో శ్రేష్ఠమైన సమయాన్ని గడుపుట, యేసు మనకు పరిచర్య చేయుటయే మన మొదటి ప్రాధాన్యమై ఉండాలి. (లూకా 10:38-42).

- ఇతర విశ్వాసులతో నిరంతర సహవాసం కల్గియుండుట. (హెబ్రీ 10:24-25).

- జ్ఞానంతో స్నేహితులను ఎన్నుకొనుట. మన విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడాన్ని అందరూ ప్రోత్సహించరు. సువార్త సందేశముతో నశించిపోతున్న వారిని సందించాలనే మనలో ఉండే ఆశక్తిని నిట్టూర్చి, నీరుగార్చే సాతాను సంబంధమైన ఔత్సాహికులను మన జీవితం నుండి తిరస్కరించాలి. (కీర్తనలు 1:1).

- నశించిపోతున్న వారి కొరకు ప్రార్థనలో సమయాన్ని గడుపుట. నశించిపోయిన వారికొరకు మనం ప్రార్థించినపుడు వారి నిమిత్తమై దేవుని హృదయాన్ని పొందగలం.

- ఇతరులకు సాక్ష్యమిచ్చునపుడు మరియు ప్రసంగించునపుడు పరిశుద్ధాత్మపై నిరంతరం ఆధారపడుట మరియు ఎవరికి సాక్ష్యమియ్యవలెనో పరిశుద్ధాత్మచే బోధించబడుట. దీని ద్వారా అనవసర వాగ్వాదాల్లో చిక్కుకోకుండా ఎందుకు ఉపయోగపడని తిర్కములు చేయకుండా కఠినమైన వ్యతిరేఖను పొందకుండా ఉండగలం. అనేకసార్లు వ్యతిరేఖను మరియు తిరస్కరణను ఎదుర్కొనుటకు కారణం మన విశ్వాసమును పంచుకొనుటకు వారి హృదయాలు తెరువబడకపోవుట మరియు పరిశుద్ధాత్మ నడిపింపు లేని వారికి ప్రకటించుట. పరిశుద్ధాత్మ నడిపింపుకు చెవి యొగ్గి మనం ఇతరులకు సాక్ష్యమిచ్చినపుడు అనవసర వ్యతిరేఖతను మరియు ఇతరులకు సువార్త ప్రకటించకుండా కృంగిపోయేటట్లు సాతాను తీసుకువచ్చే శ్రమల నుండి దూరంగా ఉండగలం.

- ఇతరులకు ప్రసంగిస్తున్నపుడు మరియు సాక్ష్యమిస్తున్నపుడు నిన్ను వ్యతిరేఖించే వారిని క్షమించుటకు సన్నద్ధుడవై ఉండాలి. (ఎఫెసీ 4:26-27) (సామెతలు 4:23) (మార్కు 11:25) మన హృదయాన్ని ఎల్లపుడు సున్నితంగా ఉంచుకొనుట ద్వారా ఇతరులకు పరిచర్య చేయుటకు పరిశుద్ధాత్మ ఒక పాత్రవలె మనల్ని వాడుకోగలడు.

- నిరంతరం పరిశుద్ధాత్మచే నింపబడియుండాలి. (ఎఫెసీ 5:18) (గలతీ 5:22-23)

- ఎల్లప్పుడు చేయు ప్రతీది ప్రభువు కొరకు చేయాలి. (కొలస్సీ 3:17) (కొలస్సీ 3:23-24) దేవున్ని సంతోషపెట్టాలి అనే హృదయంతో ఇతరులకు సాక్ష్యమిచ్చుట మరియు ప్రసంగించుట మరియు సేవచేసినపుడు, సువార్త ప్రకటనలో ప్రజలు మనల్ని వ్యతిరేఖించినపుడు మనం నిరుత్సాహపడము, యేసునందు విశ్వాసముంచుట ద్వారా

వారు నిత్యజీవము అను వరమును పొందునట్లు పని చేస్తాం.

- నిరంతరం మన దృష్టి నిత్యత్వ విషయాలపైనే ఉండాలి. (మత్తయి 6:19-21) (మార్కు 4:18-20)

**24. మన సంఘంలోని వారిని శిష్యులుగా చేయుటకు స్పష్టమైన దర్శనాన్ని ఎందుకు కల్గియుండాలి?**

- మొదటిగా ఇది గొప్ప ఆజ్ఞ. "మీరు వెళ్లి సమస్త ప్రజలను శిష్యులనుగా చేయుడి." (మత్తయి 28:19) అని యేసు చెప్పాడు.

- విశ్వాసులందరూ వారి విశ్వాసములో వృద్ధి చెందుటకు, దేవుని ఉద్దేశ్యాలు వారి జీవితంలో నెరవేరుటకు ఇలా చాలా ముఖ్యం. ప్రతి విశ్వాసి క్రీస్తు శరీరంలో నిర్వర్తించాల్సిన బాధ్యత ఉన్నది. మనందరం ఒకరికొకరము అవసరం. (1 కొరింథి 12:12-31). మనకు ఒక నిజమై శత్రువు సాతాను విశ్వాసుల జీవితాన్ని పాడు చేయాలని ప్రయత్నిస్తుండగా, (1 పేతురు 5:8-9) సంఘంగా విశ్వాసులందరూ ప్రభువులో పరిపక్వత పొందునట్లు దేవుడిచ్చిన లక్ష్యాలు నెరవేరునట్లు స్పష్టమైన దర్శనాన్ని కల్గియుండుట అవసరం. (ఎఫెసీ 2:10). అప్పుడే వారి క్రైస్తవ జీవితాన్ని బలంగా జీవిస్తారు. (2 తిమోతి 4:6-8).

- పరిపక్వత గల విశ్వాసులు ఉన్నట్టి సంఘం సమాజాన్ని మార్చే ఆరోగ్యకరమైన సహవాసం అవుతుంది. పరిపక్వత గల విశ్వాసులున్న సంఘం మన ఆరాధనల్లో ఐక్యత ప్రేమ గల సహవాసం అవుతుంది. సహోదరులు ఐక్యత కలిగి నివసించుచోట దేవుని ఆశీర్వాదాలు ఆజ్ఞాపించబడతాయి. (కీర్తనలు 133:1-3).

**25. ఆది సంఘం అంతగా వృద్ధి చెందుటకు కారణమైన క్రమశిక్షణ మరియు విషయాలు ఏవి?**

- దేవుని వాక్యము బహుగా ప్రాధాన్యతను పొందింది. (అపోస్తలుల బోధ) (అ.కా. 2:42).

- ఇతర విశ్వాసులతో సహవాసం కలిగియుండుట సాధారణ విషయంగా ఉన్నది.

- అన్ని కార్యక్రమాల్లోను ప్రార్థన ప్రాముఖ్యంగా ఉన్నది. (అ.కా. 2:42).

- క్రీస్తు కల్వరిలో వారి కొరకు చేసిన కార్యానికి గుర్తుగా అనుదినము ప్రభు భోజనంలో వారు పొందారు. (అ.కా. 2:42).

- సంఘంలోనికి అనుదినము నూతన విశ్వాసులు చేరునట్లు యదార్థమైన ప్రేమను కల్గిన ఒక సమాజంగా వారున్నారు. (అ.కా. 2:46-47) (అ.కా. 4:32).

- దేవున్ని స్తుతించుటకు వారిలో గొప్ప దాహముండెను. (ప్రభువు పట్ల యదార్థమైన ప్రేమను కల్గియున్నారు) అ.కా. 2:47.

- ఆది సంఘం అనుదినము దేవాలయములో ఆరాధించుటయే కాక గృహకూడికలు కూడికలు కూడా గొప్ప పాత్రను పోషించాయి. (అ.కా. 2:46).

- వారు అనుదినము ఏక మనస్కులై దేవాలయములో కూడుకున్నపుడు అక్కడ గొప్ప ఐక్యత ఉన్నది (అ.కా. 2:46).

**26. శిష్యులను లేపి వారికి తర్ఫీదు నిచ్చుటలో యేసు అనుసరించిన నాలుగు విషయాలు ఏవి?**

- ముందుగా యేసు ఎవరు శిష్యులుగా తయారవగలరో వారిని సమకూర్చాడు. (మార్కు 1:16-18) (మార్కు 1:19-20) (మార్కు 2:14).

- శిష్యులను సమకూర్చిన తరువాత, ప్రసంగించే ప్రయాణానికి వారిని తనతో తీసుకెళ్లాడు, దేవున్ని మహిమ పరిచే జీవితాన్ని మాదిరిగా జీవించి చూపాడు.

- పన్నెండు మంది శిష్యులను బోధించుట ప్రారంభించాడు.

- అఖరిగా, పరలోకానికి ఆరోహణమవడానికి ముందు, తాను చేయుటకు వారికి నేర్పించిన విషయాలను చేయుటకు వారిని పంపుచున్నాడు.

**27. కోర్సులోని అంశాలలో నుంచి పరిపక్వత గల శిష్యుని 7 విలువలు ఏమిటి?**

- దేవున్ని ప్రేమించుట. "నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మలోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణ బలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ." (మార్కు 12:30).

- ప్రజలను ప్రేమించుట. "రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ, వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను." (మార్కు 12:31)

- దైవిక జీవినాన్ని ప్రేమించును. "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు." (మత్తయి 5:48).

- సువార్త సందేశమును ఇతరులకు చెప్పుట ప్రేమించును. "మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి." (మార్కు 16:15).

- దేవుని కుటుంబాన్ని ప్రేమించును ఇతర విశ్వాసులతో సహవాసాన్ని ప్రేమించును. "మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను." (యోహాను 13:35).

- దేవుని రాజ్యమును ప్రేమించును మరియు ఈ భూమ్మీద దేవుని స్థాపించుట చూచుట కొరకు జీవించును. "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును." (మత్తయి 6:33).

- ఇచ్చుట ప్రేమించును. "ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను." (లూకా 6:38).

- వారు యదార్థవంతులును మరియు చేయునదంతటిలో నిజాయితీ పరులునైయుందురు. వారు మంచి స్వభావము గలవారైయుందురు. (తీతు 1:5-9).

- దేవుని మహిమపరిచే జీవితాన్ని జీవించి మాదిరి కలిగి అనేకులకు గొప్ప ఉదాహరణగా ఉంటారు. (1 పేతురు 5:1-4) (1 తిమోతి 4:12).

- వారి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారు. వారు వారి పనులను సరైన విధంగా సమయం లోపల ముగించేటట్లు ప్రణాళిక చేస్తారు. (సామెతలు 21:5).

- రాబోయే తరపు నాయకులను తయారు చేయుటకు సమర్పణ కల్గియుంటారు. (2 తిమోతి 2:2)

- ఇతరులలోని సామర్థ్యాన్ని గుర్తిస్తారు. వారు ప్రజల విషయంలో సహనాన్ని కోల్పోరు.

ప్రజల జీవితాల్లో నిరంతరం దర్శనాన్ని ప్రకటిస్తుంటారు. (యిర్మియా 29:11) (సామెతలు 15:23).

- సమస్త జ్ఞానమునకు మూలమైన దేవునియందు ఆరోగ్యకరమైన గౌరవాన్ని కల్గియుంటారు. (సామె. 1:7).

- వారు బృందంతో కలిసి పనిని నెరవేర్చుటకు పూనుకుంటారు.

- వారి పనులకు వారే బాధ్యత వహించి, వారి తప్పులను వారు గుర్తిస్తారు. (1 యెహాను 1:9).

- వారు సమీపించగలిగిన పారదర్శకమైన వ్యక్తులుగా ఉంటారు. వారితో గడపడానికి ప్రజలు స్వతంత్రంగా భావిస్తారు.

- ఇతరుల పట్ల ధారాళమైన ప్రేమ మరియు కనికరమును కల్గియుంటారు. (యెహాను 13:34-35). పరిచర్య అంటే ప్రజలే. ప్రజలు క్రీస్తు యొద్దకు వచ్చి దేవుడు కల్గియున్న లక్ష్యాలు నెరవేర్చుకొనునట్లు యదార్థమైన ప్రేమతో సహాయపడతారు. పరిచర్యలోను జీవితంలోను మనం చేయు ప్రతీది ప్రేమచేత నింపబడినదైయుండాలి.

-

- వారు బలమైన వారును మరియు ధైర్యస్తులునై దేవుడు వారిపట్ల కలిగియున్న ప్రణాళికల విషయంలో ఎన్నడు వెనక్కి తగ్గరు. (యెహోషువ 1:6-9).

- వారు నడిపిస్తున్న ప్రజల పట్ల గొప్ప ప్రేమ మరియు సమర్పణ కల్గియుంటారు. (యెహాను 21:15-17).

- వారు పూర్తిగా దేవునిపై ఆధారపడి విధేయత కలిగి జీవిస్తారు. (సామెతలు 3:5-6) (కీర్తనలు 37:3-5) (యిర్మియా 17:7-8). వారు గొప్ప విశ్వాసము కలిగినవారు (హెబ్రీ 11:1) (హెబ్రీ 11:6-12). దేవునికి అసాధ్యమైనది ఏదియులేదని వారు నమ్ముతారు. (లూకా 1:37). దేవుడు వారి పట్టణాలను మార్చి స్వస్థతను మరియు విడుదలను రక్షణను వారి సమాజంలోనికి తీసుకురాగల సమర్థుడని వారు నమ్ముతారు. (అ.కా. 8:4-8).

- వారు గొప్ప ప్రోత్సాహకులై ఉంటారు. (అ.కా.11:22-24) (హెబ్రీ 10:24-25)

- గొప్ప నాయకులు ఇతరులకు అధికారాలను మరియు బాధ్యతను అప్పగించుటకు యిష్టపడతారు. వారి నాయకత్వంలోను మరియు క్రీస్తులో వారికున్న గుర్తింపును వారు గుర్తించి ధైర్యంగా ఉంటారు. వారు ఇతరులకు బాధ్యతలు అప్పగించుట ద్వారా ఇతరులు చేయలేని పనులు వారు చేయుటలో నిమగ్నమవుతారు. (నిర్గమ 18:14-24) (అ.కా. 6:1-7).

- వారు పనిని ముగిస్తారు. (దేవుడు వారికి అప్పగించిన దానిని నెరవేర్చుటకు సమర్పణ కల్గియుంటారు). మోషే అంతము వరకు నమ్మదగినవాడుగా ఉన్నాడు. యేసు తన తండ్రి ఈ భూమ్మీద చేయుటకు అప్పగించిన పనిని నెరవేర్చాడు. (యోహాను 4:34) (యోహాను 17:4) (గలతీ 6:9) (హెబ్రీ 10:35-36).

**31. కోర్సులోని అంశాల ద్వారా క్రైస్తవ గుణాన్ని పెంపొందించుటకు అవసరమైన 3 విభాగాలు వ్రాయండి ?**

- దీనత్వం. - సేవకుని హృదయాన్ని కల్గియుండుట. - నెర్చుకొనే ఆత్మను కల్గియుండుట.

**32. ఒక క్రైస్తవులంగా సీలింగ్ ఎంత వరకో అంతవరకే ఎదగగలం. మన జీవితంతాన్ని అన్ని విషయాల్లోనూ బలంగాను ఆరోగ్యవంతంగాను ఉండాలి. కోర్సు నుండి 4 విషయాలు వ్రాయండి?**

- శరీరకంగా (ఆహారం, విశ్రాంతి, నిద్ర, వ్యాయామం, ఆరోగ్యం).
- ఉద్రేకపరంగా (ఆరోగ్యకరమైన సంబంధాలు, తప్పుడు ఉద్రేకాలను పరిష్కరించుట, స్థిరత్వం)
- మానసికంగా (ఒత్తిడిని పరిష్కరించుట, దేవున్ని నమ్మగల్గుట, ప్రాధాన్యలు నిర్ణయించుట, నియంత్రణ)
- ఆత్మీయంగా (ప్రార్ధనా జీవితం, ఆరాధన జీవితం, దేవుని వాక్య జ్ఞానం, విశ్వాసం / దేవునిపై ఆదారపడుట)

**33. నాయకుడు నాయకత్వంలో బలంగాను విధేయునిగాను ఉండుటకు సహకరించే క్రమశిక్షణలు ఏవి?**

- ప్రార్థనా మరియు ఆరాధన చేయు వ్యక్తియై ఉండాలి.
- విధేయత జీవన విధానం కల్గిన వ్యక్తిగా ఉండుట.
- దేవుని వాక్యంపై వారి జీవితాన్ని నిర్మించుకొనె వారైయుండాలి.
- ఇతర పరిపక్వత గల విశ్వాసులతో మరియు సేవకులతో జవాబుదారితనం కల్గియుండుట.
- దైవభక్తి గల స్త్రీలు మరియు పురుషులు విశ్వాసం మరియు దర్శనం గల వారిని ఎన్నుకొనుటలో జాగ్రత్తవహించుట.
- నేర్చుకొనే విధంగా తప్పులను సవరించుకనే విధంగా ఉండుట.
- ప్రభువు కొరకు సిలువ వేయబడిన విధంగా జీవించుటకు నిర్ణయించుకొనుట.

**34. దర్శనం కల్గిన నాయకుల యొక్క కొన్ని గుణాలు ఏవి ?**

- దేవునితో అధిక సమయాన్ని గడిపి తన జీవితం గురించి, పరిచర్యను గురించి, సంఘమును గురించి సరైన దృక్పధాన్ని పొందుతారు. వారు నిరంతరం క్రీస్తులో నిలిచియుంటారు. (యోహాను 15:4-5). నాయకుడు దేవుని పద్ధతుల కొరకు ప్రణాళికల కొరకు ఆయన్ను వెదకుతాడు.
- నాయకుడు తన సంఘానికి మరియు పరిచర్యకు తన సొంత జీవితానికి దేవుని ప్రణాళికను అనుసరిస్తాడు.
- నాయకుడు తన సమాజం / దేశం యేసుకు సొంతం కావాలని సమర్పణ కలిగియుంటాడు. (నెహెమ్యా 2:2-5).
- నాయకుడు ఇతరుల విశ్వాసంలో ఆసక్తికలిగి సహకరిస్తాడు.
- తన సొంత వరములోను మరియు పరిచర్య పిలుపులోనూ దృష్టి కలిగియుండేవాడు. (నెహెమ్యా 6:1-4)

- సేవచేసే నాయకుడు (ఇతరుల కొరకు తన ప్రాణాన్ని పెట్టేవాడు).

- నాయకుడు ఇతరులను పరిచర్య కొరకు ఆయత్తం చేస్తాడు. నాయకులుగా లేవనెత్తి తర్ఫీదునిస్తారు. (2 తిమోతి 2:2).

- నాయకుడు పరిపక్వత గల శిష్యులు తయారవడం చూడాలనే దాహం కల్గియుంటాడు.

- నాయకుడు దేవుడు నడిపించినట్లుగా ఇతరులకు బాధ్యతలు అప్పగిస్తాడు. (నిర్గమ 18:18-23).

- నాయకుడు తను కాపరిగా ఉన్న వారికి తన దర్శనాన్ని స్పష్టంగా తెలియజేయదగినవాడు.

- నాయకుడు ఇతరులు వారి వరములో మరియు పిలుపులో జీవించునట్లు ప్రేరేపించి ప్రోత్సాహపరిచేవాడు.

- నాయకుడు ప్రారంభించేవాడు. (చేసేవాడు) (నెహెమ్యా 6:15-16).

- నాయకుడు కనిపెట్టే ఆత్మ కలిగినవాడు కొత్త సవాళ్ళకు భయపడేవాడు కాదు.

- నాయకుడు సువార్త కొరకు దైవిక విలువలకు ధైర్యంగా నిలబడేవాడు.

- నాయకుడు ఐఖ్యతను నిర్వహించేవాడు, జ్ఞానమును మరియు వివేచనను కల్గినవాడు.

- నాయకుడు కాపరి హృదయాన్ని కల్గినవాడు (విశ్వాస తండ్రి) నాయక బృందాన్ని నడిపించేవాడు.

- నాయకుడు గొప్ప దర్శనం కలవాడు (ఇతరులను వారి పరిచర్య పిలుపులోనికి ప్రోత్సహించువాడు).

- నాయకుడు ఇతరుల శ్రమను గుర్తించి పొగిడేవాడు. (అదే ఐఖ్యతకు మూలం).

- నాయకుడు దర్శనం గలవాడైతే గొప్ప ప్రోత్సాహకుడౌతాడు. (నెహమ్యా 2:19-20).

- నాయకుడు దేవుని రాజ్య మనస్సుకల్గినవాడు. (ఇతర నాయకులతో / సంఘాలతో పనిచేయుటవాడు) మరియు

- నాయకుడు జీవించి మాదిరి చూపేవాడు.

**35. నాయకునిగా మనం నడిపించే వారిని ఏవిధంగా అధిక ప్రభావితం చేయగలం?**

మన జీవితాలు దేవుని మహిమ కొరకు జీవించునట్లు మరియు విశ్వాసంతో నిండిన క్రైస్తవ జీవితాన్ని జీవించి మాదిరి చూపుట ద్వారా (1 తిమోతి 4:12) (1 పేతురు 5:1-4).

**36. హెబ్రీ గ్రంథంలో వ్రాయబడిన, విశ్వాసమునకు ఆరు పునాదులు ఏవి?**

హెబ్రీయులకు 6:1-2 ప్రకారం మన విశ్వాసానికి 6 పునాదులు.

1) నిర్జీవ క్రియల నుండి మారు మనస్సు. 2) దేవుని యందలి విశ్వాసం. 3) బాప్తిస్మములను గూర్చిన బోధ. 4) హస్తనిక్షేపణ. 5) మృతుల పునరుత్థానము. 6) నిత్యమైన తీర్పు.

**37. నిజమైన పశ్చాత్తాపమునకు అవసరమైన రెండు విషయాలు ఏవి?**

నిజమైన మారుమనస్సులో రెండు విషయాలున్నాయి అవేవనగా :

1) నిజమైన మారు మనస్సు అనేది మనము పాపులము అని అంగీకరించుట. సువార్తలో ఉన్న అసాధారణమైన దేవుని శక్తి ఒక వ్యక్తి మారుమనస్సు పొందునట్లు చేస్తుంది. (మన పాపాలను ఒప్పింపచేయునది దేవుని కృపయే). 2) నిజమైన మారుమనస్సులో మన పాపాల నుండి దేవునివైపు తిరుగవలసిన బాధ్యతను కూడా గుర్తించాలి. మారు మనస్సు అనేది మనస్సుతో అంతరంగికంగా మార్పు జరిగి అది బాహ్యంగా వెనుదిరుగుటకు దారితీస్తుంది. లేక వెనక్కి తిరుగుట, కొత్త దిశలో నడుచుటకై. ఈ వెనుదిరుగుటలో మూడు విషయాలున్నాయి. నిర్జీవ క్రియల నుండి మరియు పాపము నుండి తిరుగుట, దేవునివైపుకు తిరుగుట, ఆయన్ను సేవించి ఆయన ఆజ్ఞలకు విధేయత చూపించే ఉద్దేశ్యంతో.

**38. రెండు క్రైస్తవ బాప్తిస్మములు ఏమిటి?**

రెండు క్రైస్తవ బాప్తిస్మములు ఉన్నవి. 1) నీటి బాప్తిస్మము మరియు 2) యేసుచే పరిశుద్ధాత్మలో పొందే బాప్తిస్మం.

**39. హెబ్రీ 6వ అధ్యాయంలో క్రైస్తవ విశ్వాస పునాదుల్లో నాలుగో విషయమైన హస్తనిక్షేపణలో ఇతరులపై హస్తనిక్షేపణ చేయుటకు ప్రత్యేక ఉద్దేశ్యాలు ఏమిటి?**

- ఆత్మీయ ఆశీర్వాదాలు ప్రసరింపజేయుటకు లేదా చేతులు ఉంచబడిన వ్యక్తికి అధికార యిచ్చుట. (ఆది 48:14) (మార్కు 16:17-18) (అ.కా.8:17-18) (రోమా 1:11-12) (2 తిమోతి 1:6).

- బహిరంగంగా కొన్ని ఆత్మీయ ఆశీర్వాదాలు ఆపాదించుటకు లేదా ఆ వ్యక్తికి అంతకు ముందే దేవుని యొద్ద నుండి పొందిన అధికారాన్ని చూపించుటకు (సంఖ్యా 27:18-20).

- ఒక ప్రత్యేక పని కొరకు బహిరంగంగా దేవునికి సమర్పించుట లేదా పరిచర్యకు పంపుట. (అ.కా. 13:2-3).

**40. "మొదటి పునరుత్తానము"లో ఉండే ప్రజలు ఎవరు?**

మొదటి పునరుత్థానములో ఉండబోయే వారు (నీతివంతులైన విశ్వాసులందరూ) "ఆశీర్వదించబడిన వారిలోను మరియు పరిశుద్ధులలో" ఉండేవారు.

- క్రీస్తు మరియు ఆయన పునరద్ధానములో లేపబడిన పాతనిబంధన పరిశుద్ధులు.

- ఆయన రాకడలో ఆయన సంబంధులు (విశ్వాసంలో ఉండి మరణించిన వారు).

- శ్రమ కాలంలో ఇద్దరు సాక్షులు.

- శ్రమ కాలంలో మిగిలిన హతిసాక్షులు, వీరు శ్రమకాలం ముగిసే సమయంలో పునరుత్థానమైన వారు, వీరు క్రీస్తుతో కలిసి ఇతర పరిశుద్ధులతో కలిసి భూలోక దేశాలను పరిపాలించే వారుగాను మరియు తీర్పు తీర్చేవారుగాను ఉంటారు.

**41. ఆఖరి పునరుత్థానములో ఉండబోయే ప్రజలు ఎవరు?**

‘ఆఖరి పునరుత్థానము’ అనేది ‘ఆత్మీయంగా మరణించిన వారి కోసమే.’ (పాపంలోను మరియు అవిశ్వాసంలోను మరణించిన వారు) జీవగ్రంథంలో వారి పేర్లు వ్రాయబడని వారు. వారు అగ్ని గుండంలో పడద్రోయబడుదురు. (ప్రకటన 20:11-15) ఏది ఏమైనా, ఆఖరి పునరుత్థానములో రెండు రకాలైన వ్యక్తులు నేరారోపణ నుండి తప్పించబడతారు. వారెవరనగా, యేసు వెయ్యేండ్ల పరిపాలనలో మరణించిన నీతిమంతులు, మరియు యేసు చెప్పిన షేబ దేశపు రాణి నీనెవె మనుష్యులు, వీరు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త బలిఅర్పణ యొక్క ప్రత్యక్షత పొందనివారు. (లూకా 11:31-32).

**42. దేవుని వాక్యంలో చెప్పబడిన దైవిక తీర్పులో నాలుగు ప్రధాన సూత్రాలు ఏవి?**

1) దేవుని తీర్పు సత్యాన్ని ఆధారం చేసుకుని ఉంటుంది. (వాక్యం) (యోహాను 17:17). 2) ప్రతి వ్యక్తి తాను చేసిన పనిని బట్టి తీర్పుతీర్చుట జరుగుతుంది. (ప్రకటన 20:12) (రోమా 2:16) (1 కొరింథి 4:5). 3) దేవుని తీర్పులో ఏ పక్షపాతము ఉండదు. (మనుష్యుల మధ్య వ్యత్యాసాలుండవు) (1 సమూ 16:7). 4) తీర్పులో తీర్పుతీర్చబడుతున్న వ్యక్తులు ఎంత వెలుగును పొందారనే దాన్ని బట్టి జరుగుతుంది. ప్రతి వ్యక్తి నైతికంగా ఎంత అవగాహణ సామర్థ్యాన్ని కలిగియున్నాడో దాన్ని బట్టి తీర్పు తీర్చబడుతుంది (రోమా 2:12) (రోమా 1:20).

**43. హెబ్రీ 6లో చెప్పబడినట్లు ఆరు ఉపదేశాల్లో అఖరిదైన నిత్యతీర్పులో మూడు అంతిమ తీర్పులు?**

- క్రీస్తు న్యాయసింహాసనం ఎదుట క్రైస్తవ విశ్వాసుల తీర్పు (క్రైస్తవ విశ్వాసుల తీర్పు అనేది నేరారోపణ తీర్పు కాదు) (1 పేతురు 4:17-18) (2 కొరింథి 5:10) (రోమా 8:1) విశ్వాసుల తీర్పులో వారి బహుమానాలు నిర్ణయించబడతాయి. (1 కొరింథి 3:11-15).
- మహాశ్రమ కాలం ముగింపులో అన్యదేశాల న్యాయతీర్పు - ఇది క్రీస్తు మహిమా సింహాసనం ఎదుట జరుగును. (మత్తయి 25:31-33) (జెకర్యా 12:9-10).
- వెయ్యేండ్ల పరిపాలన ముగింపులో మృతులై మగిలిన వారందరూ తీర్పు తీర్చబడుదురు - ఇది మహా దవళ సింహాసనం యెదుట జరుగును - వీరిలో అధికులు పాపంలోను మరియు అవిశ్వాసంలోను మృతినొందినవారు (ప్రకటన 20:11-15).

**44. మీ సొంత మాటలో త్రిత్వాన్ని వివరించండి.**

త్రిత్వం : సజీవుడు అయిన దైవత్వం యొక్క ఐఖ్యతను మనం నమ్ముతాం. ఆయన నిత్యుడు, ఉన్నవాడు, ఒక్కడైయుండి ముగ్గురు వ్యక్తులనుగా బయలుపంచుకున్నవాడు. తండ్రి, కుమారుడు (యేసు) మరియు పరిశుద్ధాత్మ, దృష్యమైన అదృశ్యమైన వాటి యొక్క సృష్టికర్త ఆయనే. (ద్వితి 6:4) (మార్కు 12:29) (మత్తయి 28:19) (ఆది 1:1) (కీర్తన 86:9-10) (యెషయా 43:10-11) (యోహాను 1:1-3)

**45. మీ సొంత మాటలో త్రిత్వంలో రెండో వ్యక్తి యేసుక్రీస్తును వివరించండి.**

ప్రభువైన యేసుక్రీస్తు : ప్రభువైన యేసుక్రీస్తు త్రిత్వంలోని రెండో వ్యక్తి అని మేము

నమ్ముతాం. ఆయన నిత్యము దేవుడు కుమారుడైయున్నాడు, ఆయన కన్యక మరియ గర్భాన పరిశుద్ధాత్మ ద్వారా శరీరధారియై వచ్చాడు. (మరియ గర్భంలో పరిశుద్ధాత్మ శక్తి ద్వారా యేసు జన్మించాడు). ఈ భూమ్మీద ఆయన 100% దేవునిగాను మరియు 100% మనిషిగాను ఉన్నాడు (యెషయా 7:14) (మత్తయి 1:23). ఆయన పాపము లేనివాడని నమ్ముతున్నాము. (పాపములేని వ్యక్తిగా జీవించింది ఆయన ఒక్కడే) (హెబ్రీ 7:26, 1 పేతురు 2:22, 2 కొరింథి 5:21), అద్భుతమైన పరిచర్య చేశాడు (అ.కా. 2:22, అ.కా. 10:38), మనకు బదులుగా పాప పరిహారార్థ బలమైనాడు (హెబ్రీ 9:12), శరీరంతో పునరుత్థానమైనాడు (లూకా 24:39), (1 కొరింథి 15:4), మహిమ గల విధంగా ఆరోహణమైనాడు (అ.కా. 1:9), ఇప్పుడు విజ్ఞాపన చేస్తున్నారు. (హెబ్రీ 7:25).

**46. త్రిత్వంలో మూడో వ్యక్తి పరిశుద్ధాత్మను, ఈ భూమ్మీద ఆయన పనిని వివరించండి.**

పరిశుద్ధాత్మ : మేము పరిశుద్ధాత్మను త్రిత్వంలో మూడోవ్యక్తి అని నమ్ముతాము. ఆయన తండ్రి యొద్ద నుండి మరియు కుమారుని యొద్ద నుండి బయలుదేరుతున్నాడు, ప్రజలను ఒప్పించుటలో నిరంతరం పనిచేస్తున్నాడు. (యోహాను 16:7-11) మరియు పాపిని నూతన పరచుటలో, పరిశుద్ధపరచుటలోను మరియు నడిపించుటలోను (రోమా 8:14) విశ్వాసిని సర్వసత్యములోనికి నడిపించువాడు. (యోహాను 14:26, యోహాను 16:13), (పరిశుద్ధత అనేది మనం క్రీస్తు పోలికలోనికి మారుటకు దేవునికి లోబడుట ద్వారా క్రమక్రమంగా జరుగును). (రోమా 12:1-2, 2 కొరింథి 3:18, 1 థెస్సలో 4:3, రోమా 8:29, 1 థెస్సలో 5:23).

**47. కల్వరి సిలువలో జరిగిన ప్రాయశ్చిత్త పనిని వివరించండి.**

ప్రాయశ్చితం : మానవుని పాపస్థితికి దేవుని కుమారుని మరణమే దేవుడిచ్చిన జవాబు, ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడాడు, ఆయన చిందించిన రక్తము ఈ లోక పాపములకు ప్రాయశ్చిత్తాన్ని కలుగజేసింది. అసలు పాపమునకు మరియు చేసిన పాపమునకు రక్షణ పొందుటకు ఇంకో మార్గము లేనేలేదు. (2 కొరింథి 5:18-21, గలతీ 1:4, కొలస్సీ 1:20, రోమా 5:9, ఎఫెసీ 1:7, కొలస్సీ 1:14, హెబ్రీ 9:25-28, 1 పేతురు 1:18-20, 1 యోహాను 1:7).

కల్వరి సిలువలో యేసుక్రీస్తు చిందించిన రక్తము పాపములేనిదై 100% మనుష్యుల పాపమంతటిని క్షమించుటకు తగినది. మనం చేసిన పాపము నిమిత్తమై శిక్షను పొందుటకు యేసు అంగీకరించాడు. మనుష్యులందరు వారి పాప శిక్ష నుండి విడుదల పొందుటకు వారికి అవకాశాన్ని యిచ్చాడు. పరిపక్వత గల వయస్సుకు వచ్చిన ప్రతి వ్యక్తి దేవుని యెదుట మారుమనస్సు పొంది యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచి ఆయన యిచ్చే నిత్యజీవం అనే బహుమానాన్ని పొందాలి. (యోహాను 1:29, ప్రకటన 1:5 & 5:9).

**48. మానవుని రక్షణ కొరకు ఒకే ఒక మార్గం ఏది?**

మానవుని రక్షణ : రక్షణ అనేది దేవుని యెదుట పశ్చాత్తాపము మరియు ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసము ద్వారా పొందేది అని మేము నమ్ముచున్నాము. దీన్నే

నూతన జన్మ అంటారు. (తిరిగి జన్మించుట) (యోహాను 3:3) ఇది వెనువెంటనే పూర్తిగా పరిశుద్ధాత్మ ద్వారా జరిగే పని, ఫలితంగా విశ్వసించే వారు నూతన పరచబడతారు, పరిశుద్ధులుగా, దేవుని కుటుంబ సభ్యులుగా దత్తత పొంది, క్రీస్తు యేసులో నూతన సృష్టిగా మారి (2 కొరింథి 5:17) మరియు నిత్యజీవానికి వారసులుగా మారతారు. (తీతు 2:11, తీతు 3:5-7, 1 పేతురు 1:23).

పశ్చాత్తాపము : అనగా మనం చేసిన ప్రతి పాపము నుండి తిరిగి మన జీవితాలు క్రీస్తును అనుసరించుట (అ.కా. 2:38, అ.కా. 3:19).

రక్షణ : అనేది దేవుడిచ్చే బహుమానం మనం సంపాదించేది కాదు. ఇది మానవుని కష్టము వలన మంచి పనుల వలన దొరికేది కాదు. (ఎఫెసీ 2:8-9) (గలతీ 2:16).

**49. సంఘంను గూర్చి బైబిల్‌లోనుండి వివరణ యివ్వండి.**

సంఘము : సంఘం అనగా క్రీస్తు శరీరము, దేవుని నివాసం, పరిశుద్ధాత్మ నివాసం, దేవుని చేత నిర్ణయించబడిన గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటకు. ప్రతి విశ్వాసి ఆత్మ ద్వారా జన్మించి సంఘంలో భాగంగా చేరుతున్నారు, పరలోకంలో పేరులు లభించబడినవారు. (ఎఫెసీ 1:22-23, ఎఫెసీ 2:19-22, హెబ్రీ 12:23).

**50. మానవుడు పడిపోవుటను గూర్చి మీ సొంత మాటలో వ్రాయండి.**

మానవుడు పడిపోవుట : దేవుడు మానవున్ని తన పోలికలోను మరియు స్వరూపంలోను సృజించాడు. నైతికంగా సరైన విధంగా నీతిమంతుడిగా చేశాడు. అయితే సొంత అపరాధము వలన పడిపోయాడు. ఫలితంగా, మనుష్యులందరూ నిజమైన నీతి నుండి వైదొలగిపోయాడు. ఆత్మీయ జీవం లేక దౌర్భాగ్య స్థితిలోనికి వెళ్లారు. (ఆది 1:26-28, ఆది 3:1-7, రోమా 5:12-21).

**51. దైవిక స్వస్థత గురించి బైబిల్ ఏమి చెప్తుంది?**

దైవిక స్వస్థత : లేఖనములు బోధిస్తున్న ప్రకారము, మనము మన శరీరాల నుండి అనారోగ్యంను స్వస్థపరచుటకు పరలోకపు తండ్రిని నమ్ముతున్నాం. (యెషయా 53:5). మన శరీరానికి దైవిక స్వస్థతను విశ్వసిస్తున్నాం. అన్ని విమోచనా ఆశీర్వాదాలతో ప్రాయశ్చిత్త మరణం మరియు పునరుత్థానము ద్వారా సమకూర్చబడ్డాయి. ఇది అందరి విశ్వాసుల ధన్యత మరియు మన పరలోకపు తండ్రి యొక్క వాగ్దానాలను విశ్వాసం ద్వారా సమీపించవలెను. (నిర్గమ 15:26, కీర్తన 103:3, మత్తయి 8:16-17, 1 పేతురు 2:24, యాకోబు 5:14-15, మార్కు 16:17-18, యోహాను 14:12-14).

**52. విశ్వాసి జీవితంలో జరిగే పరిశుద్ధతను వివరించండి.**

పరిశుద్ధత : పరిశుద్ధత అనేది చెడు నుండి మనల్ని ప్రత్యేకించుకొనేది. మరియు దేవునికై సమర్పణ. ఇది ప్రతి విశ్వాసికి ఇవ్వబడిన మహిమకరమైన సమకూర్పు, క్రీస్తులో హృదయ శుద్ధినొంది పరిశుద్ధతలోనికి మారుట, పరిశుద్ధాత్మ ద్వారా యేసు రక్తం ద్వారా మరియు దేవుని వాక్యం ద్వారా జరిగే పని ఇది. (1 థెస్సలో 5:23-24) (యోహాను 17:15-19,

అ.కా. 15:8-9, 1 థెస్సలో 4:3-5, హెబ్రీ 2:11, హెబ్రీ 10:16-19, రోమా 12:1-2).

**53. క్రైస్తవులకు పరిశుద్ధాత్మతో కలిగే రెండు అనుభవాలను రెండు వ్యత్యాసాలను వివరించండి.**

ఒక క్రైస్తవునికి పరిశుద్ధాత్మలో రెండు రకాలైన అనుభవాలుంటాయి. నూతన జన్మ "తిరిగి జన్మించుట" అనునది ఒక పరిశుద్ధాత్మ అనుభవం (యోహాను 3:3-7, యోహాను 4:14) ఒక విశ్వాసిలో పరిశుద్ధాత్మ వచ్చి నివసించుట ద్వారా మరియు యేసుక్రీస్తు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిచ్చుట ద్వారా వారిలో నుండి ఆత్మ సంపూర్ణంగా పనిచేస్తుంది. (మత్తయి 3:11, యోహాను 7:37-39, అ.కా. 1:5, అ.కా. 1:8). యేసు ద్వారా తృప్తిపరచబడిన వారు ఇతరుల ఆత్మీయతలో ఒక పాత్రగా వాడబడతారు. యోహాను 4:14లో చెప్పబడిన నీటి ఊట నూతన జన్మను సూచిస్తుంది. యోహాను 7:38లో చెప్పబడిన జీవ జలములు పరిశుద్ధాత్మ చేత నింపబడి ఆత్మ పరిపూర్ణతలో నుండి పొంగిపొర్లుటను సూచిస్తుంది.

**54. 1 కొరింథి 12 ప్రకారం ఆత్మ యొక్క తొమ్మిది వరాలను వ్రాయండి.**

1) జ్ఞాన వాక్యం, 2) బుద్ధి వాక్యం, 3) విశ్వాస వరము, 4) స్వస్థత వరము, 5) అద్భుతములు చేయు వరము, 6) ప్రవచన వరము, 7) ఆత్మల వివేచన వరము, 8) నానా విధమైన భాషలు మాట్లాడు వరము, 9) భాషలకర్థం చెప్పు వరము.

**55. అ.కా. 2:42లో వ్రాయబడిన ప్రకారం ఆది సంఘం వృద్ధి పొందుటకు సహకరించిన నాలుగు విషయాలు.**

ఆది సంఘం యొక్క విశ్వాసులు : 1) అపోస్తలుల బోధయందు ఎడతెగకయున్నారు. 2) ఇతర విశ్వాసులతో సన్నిహిత సంబంధాన్ని కల్గియున్నారు. 3) కలిసి ప్రభువు భోజనం చేశారు, అనుదినము ఇతర విశ్వాసులతో కలిసి, 4) బలమైన సమర్పణ కలిగిన ప్రార్థనా జీవితాన్ని కల్గియున్నారు.

**56. కోర్సులో చెప్పబడిన ప్రకారం ప్రతి ఆరోగ్యకరమైన సంఘం దృష్టిపెట్టాల్సిన నాలుగు విషయాలు ఏవి?**

1) క్రీస్తు చెంతకు ఆత్మలను సంపాదించుట. 2) పరిపక్వత గల శిష్యులను తయారు చేయుట. 3) ప్రజలను తయారు చేసి వారిని పరిచర్యలోనికి పంపుట మరియు 4) మన సహవాసములోని వారందరు అనుసందానం కలిగి మరియు పరామర్శించబడాలి. తప్పిపోయిన గొర్రెపిల్ల ఉపమానం ద్వారా ప్రతి వ్యక్తి యొక్క ఆవశ్యకతను యేసు వివరించాడు. (లూకా 15:4-7).

**57. ఆరోగ్యకరమైన సంఘం యొక్క లక్షణాలు వ్రాయండి.**

- వారు ప్రార్థించే సంఘంగా ఉంటారు (వ్యక్తిగతంగాను మరియు సామూహికంగాను) విశ్వాసులందరూ ప్రార్థనా జీవితం కల్గియుండుటకు ప్రోత్సహించబడతారు. (1 తిమోతి 2:1-2) (1 థెస్సలో 5:17).

- సంఘం స్పష్టమైన దేవుడిచ్చిన దర్శనాన్ని కల్గి సంఘంలోని వారితో దాన్ని నిరంతరం సంభాషించేవారై యుంటారు. (కనీసం సంవత్సర ప్రారంభంలోనైనా) ఫలితంగా సంఘంలోని వారందరూ సంఘ జీవితంతో అనుబంధం కలిగియుంటారు. (హబక్కూకు

2:2-3).
- వారు ఆరాధించే సంఘంగా ఉంటారు. సంఘం ఆరాధించే హృదయాన్ని కల్గి జరిగే ప్రతి కార్యక్రమములో దేవుని సన్నిధిని అత్యంత సమీపంగా అనుభవిస్తారు. (కీర్తన 22:3, యోహాను 4:23-24).
- నాయకులు, సేవకులు మరియు బోధకులు పరిశుద్ధాత్మ అభిషేకంతో దేవుని వాక్యాన్ని బోధించి విశ్వాసులందరూ వాక్యముపై వారి జీవితాలను నిర్మించుకొనునట్లు ప్రోత్సాహపరుస్తారు (2 తిమోతి 4:1-3).
- పరిపక్వత గల శిష్యులను తయారు చేయుట ప్రాధాన్యత కలిగి విశ్వాసులందరూ ఆరోగ్యకరమైన చిన్న కూడికలతో అనుసంధానం కల్గియుండునట్లు ప్రోత్సాహపరచబడతారు. (మత్తయి 28:19-20, 2 తిమోతి 2:2).
- సంఘం స్థానిక పరిచర్య విషయాలలో దృష్టిపెట్టి క్రైస్తవులందరూ ఆత్మలను రక్షించేవారుగా ప్రోత్సాహపరచి వారిని సన్నద్ధం చేస్తారు. (యోహాను 4:35, సామెతలు 11:30).
- సంఘంలోనుండి జీవాన్ని వెదజల్లే విధంగా నాయకత్వ బృందంలో గొప్ప ఐఖ్యత ఉంటుంది. మరియు ప్రజల మధ్య గొడవలు చెలరేగి విభజనను తీసుకువచ్చే పరిస్థితులను సంఘ నాయకత్వం వెంటనే పరిష్కరిస్తుంది. (కీర్తనలు 133:1-3, 2 తిమోతి 2:23, తీతు 3:9-11).
- సంఘం ద్వారా జరిగే ప్రతి పరిచర్య ప్రేమ చేత నడిపించబడుతుంది. ఆరోగ్యకరమైన ప్రేమ గల సమాజాన్ని నిర్మించడమే సంఘం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ప్రజలు ఇతరులపట్ల స్వచ్ఛమైన ప్రేమను కలిగి వారికి అవకాశం వచ్చినపుడు ప్రజల యొక్క అవసరాలు తీర్చుటకు కూడా సిద్ధంగా ఉంటారు.
- సంఘంలోని వారందరూ వారి ఆత్మీయ వరాలను వినియోగించుకొని సంఘానికి వారి పిలుపు మరియు వరముల ద్వారా సహకరిస్తారు (రోమా 12:4-8, ఎఫెసీ 2:10).
- సంఘం అవసరతలో ఉన్న వారికి సాధ్యమైనంత వరకు సహకరిస్తుంది. మరియు సంఘానికి, సమాజానికి క్రీస్తు ప్రేమను ఈ విధంగా ప్రత్యక్షపరుస్తుంది.
- సంఘంలోని వారందరూ ధారాళమైన హృదయాన్ని కల్గియుండాలని ప్రోత్సాహపరుస్తుంది. (లూకా 6:38)
- ఆరాధన కార్యక్రమాల్లో అద్భుతాలు మరియు స్వస్థతలు జరుగునట్లు దేవుడు బలంగా సంచరించునట్లు ఎదురుచూపు కల్గియుంటుంది. (మార్కు 16:17-18) (యాకోబు 5:14-15)
- నిర్వాహరణలో స్వస్థబుద్ధి గలిగి ప్రభుత్వ విధులకు తగినట్లు అన్ని వివరాలు సరిగ్గా సమకూరుస్తుంది. డబ్బు విషయంలో జవాబుదారితనం కల్గియుంటుంది.

**58. నూతన నాయకులను తయారు చేయుటలో సేవకులు ఎందుకు నిరంతరం కృషి చేయాలి?**

సేవకులైన మనము భవిష్యత్ నాయకులను తయారు చేయుటలోను వారిని పరిచర్యలోని ఆయా విభాగాల్లోనికి అనగా మరో ఆరాధనా లేక వేరే సంఘ స్థాపన వంటి వాటిలోనికి పంపుటకు సమయాన్ని కేటాయించాలి. సేవకులమైన మనము అపోస్తలుడైన పౌలును వెంబడించి విశ్వాస తండ్రులమవ్వాలి. (1 కొరింథి 4:15-16). పరిపక్వత గల నాయకులను వృద్ధి చెందించుట వలన సమాజంలో గొప్ప ప్రభావితాన్ని చూపిస్తుంది. మరియు సంఘం వృద్ధి చెందుతుంది. సేవకులముగా మరియు నాయకులముగా దేవుని రాజ్యమును నిర్మించవలెనన్న మనస్థత్వమును కల్గియుండాలి. దేవుని రాజ్యము కట్టబడుట చూడాలి. నాయకులను తయారు చేసి వారిని పరిచర్యలోని పనుల్లో నియమించుట ద్వారా సంఘం సంఖ్యలోను పరిపక్వతలోనూ వృద్ధి చెందుట మనం చూడగలం. విశ్వాసపు తండ్రులుగా నాయకత్వ వరాలు కలిగిన వారు వారి జీవితాల్లో దేవుని ప్రణాళికలను హత్తుకొనవలెనని ప్రోత్సహించాలి. సంఘం నిండా పరిపక్వత గల నాయకులు ఉన్నపుడు ఆ సంఘం ఆరోగ్యకరంగా ఉంటుంది. ముఖ్యంగా అనేక మంది విశ్వాసులకు వారి సేవకునితో వారికుండే అవసరాలు తీర్చబడుటకై ముఖ్యంగా పెద్ద సంఘాలలో చిన్న కూడిక నాయకులను తర్ఫీదు చేయుట ముఖ్యం.

**59. ఐదు పరిచర్య వరాల్లో ఉన్న వారి యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?**

ఐదు పరిచర్య వరాల్లో ఉండే అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తీకులు, కాపరులు మరియు బోధకులు అనే వారు పరిచర్య కొరకు పరిశుద్ధులను ఆయత్తపరచుటకు మరియు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి పొందుటకు ఇవ్వబడ్డారు. ఇవన్ని నాయకత్వ వరాలు క్రీస్తు సంఘ క్షేమాభివృద్ధి కొరకే (పని చేయుటకు యోగ్యమైనదిగా చేయుటకు), సంఘంలోని విశ్వాసులందరి కొరకు. ఈ పిలుపు విశ్వాసులందరిని తర్ఫీదునిచ్చుటకు, బోధించుటకు, శిష్యులనుగా చేయుటకు ఇవ్వబడింది. ఇవన్నీ సంఘం స్థిరపడి వృద్ధి చెందుటకు (ఎఫెసీ 4:13-16).

**60. మన సంఘ ఆరాధనల్లో దేవుని శక్తి పనిచేయుటకు అవసరమైన కొన్ని సూత్రాలు ఏవి?**

- దేవుని శక్తి ఆయన సన్నిధి మరియు అద్భుతాలు మన ఆరాధనలో జరుగునట్లు ప్రార్థించవలెను (అ.కా. 4:29-31).
- అభిషేకించబడిన స్తుతి ఆరాధన ద్వారా దేవుని సన్నిధి మన ఆరాధనలో పనిచేస్తుంది. (కీర్తనలు 22:3).
- మన ఆరాధనల్లో నిరంతరము ఐఖ్యత ఉండుట ఆవశ్యకము. ఎక్కడైతే విభేదములు, గొడవలు ఉంటాయో అక్కడ పరిశుద్ధాత్మ దుఃఖపరచబడతాడు. సున్నితమైన పావురము వలె ఆయన ఆశీర్వాదాలను నడిపింపును ప్రభువు నుండి పొందుతాడు. ఆది సంఘం వారి ఆరాధనల్లో గొప్ప శక్తిని పొంది అనేకులు సంఘంలో చేర్చబడుటకు కారణం వారందరు ఏక మనస్సుగలవారై ఉన్నారు. (అ.కా. 2:46-47, అ.కా. 4:32-33, అ.కా. 5:12, కీర్తనలు 133:1-3).

- మన ఆరాధనల్లో దేవుడు శక్తితో సంచరించునట్లుగా నాయకులమైన మనము ఎదురుచూపు కల్గియుండాలి. మన ఆరాధనల్లో అద్భుతములు జరుగవలెనని ప్రార్థించి విశ్వసించి దేవుని వాక్యంలోని వాగ్దానాలపై నిలబడినపుడు మన ఆరాధనల్లో దేవుని యొక్క శక్తిని అద్భుతాలను మనం అనుభవించగలం. (మార్కు 9:23, యిర్మియా 33:3).

- నాయకత్వంలోను మరియు పరిచర్య బృందంలోను ఉండేవారి జీవితాల్లో సాత్వికత మరియు ప్రభువు నందు గౌరవ ప్రథమైన భయం ఉండుట ఆవశ్యకం (అ.కా. 9:31). తన మహిమను దేవుడు ఎవరికి పోనివ్వడు(1 కొరింథి 10:31).

- మన ఆరాధనల్లో పరిశుద్ధాత్మ తనదైన శైలిలో పనిచేయునట్లు ఆహ్వానించాలి. మరియు ఆయన పని చేస్తున్నపుడు ఆరాధనను మధ్యలో ఆపుట లేదా మనల్ని కనబరచకొనుట ద్వారా పరిశుద్ధాత్మను మన దుఃఖపరచకూడదు.

- మన ఆరాధనల్లో అంగీకారభావన మరియు ప్రేమ వాతావరణం ఏర్పడినపుడు దేవుడు శక్తితో పనిచేసే వాతావరణం ఏర్పడుతుంది.

- దేవుని వాక్యముతో నిండిన అభిషేకము గల వర్తమానములు అందించుట ద్వారా ప్రజలు అద్భుతాన్ని పొందుకోగలిగే విశ్వాసము గల హృదయాన్ని పొందుతారు. (రోమా 10:14).

- యేసు నామంలో ఉన్న అధికారంతో ప్రజల కొరకు ప్రార్థించుట ద్వారా మన ఆరాధనల్లో అద్భుతాలను చూడగలం.

**61. నాయకులను నియమించునపుడు బైబిల్ బోధిస్తున్న విషయాలు ఏమిటి?**

నాయకులను నియమించునపుడు మనమెన్నడును తొందరపడకూడదు. ప్రభువు పరిశుద్ధాత్మ ద్వారా మనలను నడిపించి ఆయన సమయంలో ఆయా నాయకత్వ బాధ్యతల్లోనికి ప్రజలను నియమించుటకు ప్రభువు యొద్ద ఎదురుచూడాలి. (అ.కా. 13:2, 1 తిమోతి 5:22, 1 తిమోతి 3:6) “యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టు వారు ప్రయాసము వ్యర్థమే” (కీర్తనలు 127:1)

**62. పన్నెండు చిన్న కూడికలు ఏర్పాటు చేయుటకు రెండు ముఖ్య విషయాలు ఏమిటి?**

1) చిన్న కూడికలలో ఉండే నాయకులు ఇతర చిన్న కూడికలలో పరిచర్యను పొందుతూ వారి ఆధ్వర్యంలో ఉన్న కూడిక వారికి పరిచర్య చేసేవాడై ఉంటాడు మరియు 2) చిన్న కూడికలో ఉండే సభ్యులందరూ భవిష్యత్ చిన్న కూడికలకు నాయకులుగా చూడబడాలి. సభ్యులందరూ భవిష్యత్ చిన్న కూడికల నాయకులు అగునట్లు తర్ఫీదునిచ్చి ప్రోత్సాహపరచబడతారు.

**63. మంచి బోధకునిగా ఉండుటకు కొన్ని సూత్రాలు వ్రాయండి.**

- దేవుని మహిమపరిచే జీవితాన్ని మాదిరిగా జీవించి చూపాలి. (1 తిమోతి 4:12) మాదిరిగా ఉండి నడిపించాలి (యోహాను 13:14-15)

- మనం బోధించే వారితో కంటె ముందు ప్రార్థనా పూర్వకంగా దేవునితో సమయాన్ని గడపాలి. సమయానుకూలమైన మాట కోసం దేవున్ని వెదకుట మంచిది. (సామెతలు 15:23).

- ఎల్లపుడు సత్యమును ప్రేమతో మాట్లాడాల్సిన అవసరత ఉంది. (ఎఫెసీ 4:15).

- మనం బోధిస్తున్న వారితో విలువ అయిన సమయాన్ని గడపాలి, కలిసి ఉండాలి. (1 థెస్సలో 2:7-9).

- ప్రోత్సాహపరిచే వ్యక్తి మంచి బోధకుడు అవ్వగలడు (అ.కా. 11:22-24). మనం బోధిస్తున్న వారికి నిరంతరం దేవుని ప్రణాళికలను నిశ్చయపరుస్తుండాలి. మరియు వారి ద్వారా వారి మూలంగా దేవుడు ఏమి చేయగలడో వారికి ఎల్లపుడు గుర్తు చేస్తుండాలి. (ఎఫెసీ 3:20).

- మనం బోధిస్తున్న వారిపట్ల యదార్థమైన ప్రేమ మరియు పట్టింపు ఉండాలి. మనం విశ్వాస తండ్రులము గాను మరియు తల్లులముగాను ఉండాలి. (1 కొరింథి 4:15-16).

- క్రైస్తవులు అందరూ వారి జీవితాల్లోనికి బోధకుడు బోధించు విధంగాను మరియు వారు ఇతర పరిపక్వత చెందని విశ్వాసుల విషయంలో వారి జీవితాన్ని వెచ్చించువారుగాను ఉండుట మంచిది. (సామెతలు 19:20).

**64. శక్తివంతమైన పరిచర్య బృందాలను కల్గియుండుటకు సూత్రాలు ఏమిటి?**

- సంఘ పరిచర్య బృందం సంఘ దర్శనాన్ని కల్గియుండాలి. (హబక్కూకు 2:2).

- బృందంగా కలిసి ప్రార్థించుట యొక్క ఆవశ్యకత (బృందం యొక్క పనులన్నిటిలో దేవున్ని ఆహ్వానించుట).

- ప్రభువే బృందమును నిర్మించునట్లు అనుమతించుట. (కీర్తనలు 127:1).

- నూతన పరిచర్య బృందాన్ని ఏర్పరచుటకు ప్రార్థనపూర్వకమైన ప్రణాళిక కలిగియుండాలి.

- బృందంలో ఉండే ప్రతి వ్యక్తి విశిష్ఠమైన ఆత్మ కల్గియుండాలి (పరిపూర్ణత కాదు).

- బృందం సాధించుటకు గాను స్పష్టమైన ప్రణాళికలు మరియు లక్ష్యాలు కల్గియుండుట (సామె.21:5).

- నాయకత్వంలో ఉండేవారు ఆ బృందం యొక్క ఉద్దేశ్యం పట్ల దాహం మరియు ఆశక్తి గలవారై యుండాలి.

- బృందం మధ్యలో ఏర్పడే విభేదాలు లేదా గొడవలు వెంటనే పరిష్కరించే విధంగా ఉండాలి.

- బృందంలోని సభ్యులందరూ ఖచ్చితమైన తర్ఫీదును పొందాలి.

- ప్రతి ఒక్కరూ బృందంలోని మిగతా వ్యక్తులతో విలువైన సమయాన్ని గడపడం ద్వారా బలమైన ఆరోగ్యకరమైన సంబంధాలు ఏర్పడతాయి.

- బృందంగా కలిసి పనిచేయాలి. బృందం యొక్క పనిలో అందరూ కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత.

- బృందంలోని మరియు సంఘంలోని నాయకులు వారి బృందం కొరకు కొన్ని ప్రణాళికలు మరియు పద్ధతులు ఏర్పరస్తున్నపుడు ఆ బృందాన్ని ఏర్పరచిన ప్రధాన నాయకుల యొద్ద నుండి సూచనలు తీసుకోవడం అవసరం. (సామెతలు 15:22).

- బృందం మధ్యలో ఖచ్చితమైన ఐఖ్యత ఉండునట్లు చూడాల్సిన అవసరం ఉంది. (కీర్తన 133:1-3)

- బృందంలోని సభ్యులందరూ వారి విశిష్ఠమైన ఆత్మీయ వరాల్లోను మరియు పిలుపులోను జీవించునట్లు ప్రోత్సాహపరచవలెను. (రోమా 12:4-8)

- ఆఖరిగా సభ్యులందరూ క్రీస్తుపట్ల యదార్థమైన ప్రేమ కలిగియుండాలి. (కీర్తన 37:4) (కీర్తనలు 63:1-5).

**65. మన పరిచర్య బృందాల్లో ఐఖ్యతను కలిగియుండుటకు కొన్ని సూత్రాలు ఏవి?**

- జరిగే కార్యక్రమాల్లో ప్రజలకు ప్రాముఖ్యత నివ్వాలి. అన్ని పరిచర్య కార్యక్రమాలు ప్రజలు విశ్వాసంలో ఎదిగి విజయవంతమైన, ఫలభరితమైన జీవితాన్ని జీవించుటకై రూపొందించబడాలి. ప్రజలపై అక్కర మరియు ప్రేమను చూపించుట ప్రధాన విషయమై ఉండాలి. (1 కొరింథి 13:1-3).

- బృందానికి ఏది శ్రేష్ఠమైనదో ఎల్లప్పుడు దాని గురించి ఆలోచించాలి.

- బృందంలోని ప్రతి సభ్యుడు ఇతరులను తనకంటే శ్రేష్ఠుడుగా ఎంచాలి. (ఫిలిప్పీ 2:3-4). మనం ఇతరులలో తప్పులు వెదుకుట కంటే వారిలో ఉన్న శ్రేష్ఠమైన దానిని వెదకాలి. అపోస్తలుడైన పేతురు వ్రాస్తూ "ప్రేమ అనేక పాపములను కప్పును కనుక అన్నింటికంటే ముఖ్యముగా ఒకనియెడల ఒకడు మిక్కటమైన ప్రేమగల వారై యుండుడి. (1 పేతురు 4:8)

- ఇతరుల పట్ల కృపను కనపరచాలి. మనలో ఎవరూ పరిపూర్ణులుకారు. (రోమా 12:10). ప్రతి సభ్యుడు బృందంలోని ఇతర సభ్యులపట్ల యదార్థమైన ప్రేమను కల్గియుండాలి. మరియు ఒకరికొకరు సహకరించుకోవాలి (రోమా 12:9-10).

- బృందంలోని ఇతర సభ్యులను నిరంతరం ప్రోత్సాహపరచాలి. ముఖ్యంగా నాయకులమైన మనం దేవుడు వారిపట్ల కల్గివున్న ఉద్దేశాలు వారి జీవితాల్లో నెరవేర్చబడవలెనని ప్రోత్సాహపరచాలి. ఇతరుల ప్రయాసను బహిరంగంగా ప్రశంసించాలి. (హెబ్రి 10:24-25).

- బృందంలోని ప్రతి సభ్యుడు ఆ బృందం కోసం పిలుపును దర్శనాన్ని ఉద్దేశ్యాన్ని కల్గి ఉంటాడు మనకివ్వబడినటువంటి వరములో మనం పనిచేస్తున్నపుడు మనం అధిక ఆసక్తిని కల్గియుంటాము.

- ప్రతి సభ్యుడు బృందం యొక్క దర్శనం కొరకు సమర్పణ కల్గియుంటాడు. బృందం యొక్క నిజాయితీ ఆ బృందము లేదా సంఘం యొక్క ఐక్యతకు ప్రధాన కారణమైయుంటుంది.

- బృందంలోని సభ్యులందరూ సేవచేసే హృదయాన్ని కల్గియుండాలి. (మత్తయి

20:26-28)

- బృందంలో ఉండేటువంటి వారు క్రీస్తు వంటి స్వభావమును కల్గియుండాలనే యదార్థమైన కోరిక మరియు సమర్పణ కల్గియుండాలి. (2 తిమోతి 2:21) (కొలస్సి 3:12-14) (రోమా 8:28-29).

- బృందం యొక్క నాయకులైన వారు సభ్యులను బోధించి ప్రోత్సాహపరచవలెను లేదా వారిపట్ల దేవుడు కల్గివున్న ఉద్దేశములు నెరవేర్చబడి భవిష్యత్తులో గొప్ప బాధ్యతలు స్వీకరించుటకు వారిని సిద్ధపరచి సన్నద్ధులను చేయాలి. (2 తిమోతి 2:2).

- సభ్యులందరూ బృందము లేదా సంఘము యొక్క ఉద్దేశ్యము మరియు పరిచర్య నెరవేర్చబడుటకు దృష్టి కల్గియుండాలి.

- బృందం మధ్యలో విభజనను మరియు గొడవను తీసుకురాగలిగే వ్యక్తిగత విభేధాలను వెంటనే పరిష్కరించాలి (మత్తయి 18:15-17).

- బృందంలోని సభ్యులందరూ వారి విశిష్టమైన ఆత్మ వరములను వినియోగించునట్లు ప్రోత్సాహపరచాలి (రోమా 12:6-8) సభ్యులందరూ వారి ఆత్మ వరములలో పని చేస్తున్నపుడు ఆ బృందం చాలా శక్తివంతంగా ఉంటుంది.

**66. బృందంలో ఉండుట ద్వారా కలిగే అనేక ప్రయోజనాలు ఏమిటి?**

- బృందంలో సభ్యులుగా ఉండటం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. బృందంగా కలిసి పనిచేసినపుడు వ్యక్తిగతంగా సాధించిన దానికంటే అధికంగా సాధించవచ్చు. మనం ఒంటరిగా చేసినదానికంటే బృందంలో ఉండి చేయడం ద్వారా అధిక శక్తివంతంగాను ఫలవంతంగాను ఉండవచ్చు. ఒకే పని కోసం బృందమంతా కలిసి పనిచేసినపుడు ఒక గొప్ప అనుభూతి కలుగుతుంది. ఒక వ్యక్తి వెయ్యి మందిని తరిమితే ఇద్దరు కలిసి పదివేల మందిని తరుముతారు.

బృందంగా కలిసి ఒకే విషయం కొరకు పనిచేసినపుడు ఒకరి యొద్ద నుండి ఒకరు ప్రోత్సాహాన్ని పొందుతారు. ఆరోగ్యకరమైన పరిచర్య బృందంలో ఉండటం వల్ల మనకు ఆదరణ దొరుకుతుంది. ఫలితంగా ప్రభువుతో నడుచుటలో మనం పురికొల్పబడతాం. మరియు ఫలబరితంగా ఉంటాం. విశ్వాసులముగా మనందరము ఒకరికొకరము అవసరము ఎందుకనగా మనలాంటి పరిచర్య పిలుపు మరియు దర్శనం కల్గిన వారితో పనిచేయుట ద్వారానే దేవుని ఉద్దేశ్యాలు నెరవేర్చబడతాయి. బృందంగా మనం అధికంగా సాధించవచ్చు. అలాగే బృందంలోని ఇతరుల యొద్ద నుండి కొత్త విషయాలు నేర్చుకొనే అవకాశం కూడా ఉంటుంది.

క్రైస్తవులకు అలాగే ఉండిపోవుట కంటే ఒక బృందంలో ఉండి పరిచర్య చేయుట చాలా ముఖ్యం. ప్రస్తుత కాలంలో అనేక మంది విశ్వాసులు వారి విశ్వాసానికి అనేక వ్యతిరేఖతలు ఎదుర్కొంటున్నారు. బృందంలో సభ్యులుగా ఉండుట వలన ఇతరులకు ఆశీర్వాదకంగాను మరియు ప్రోత్సాహపరిచే వారిగాను ఉండగలం. మరియు మన పట్ల దేవుడు కల్గియున్న ఉద్దేశ్యాలు నెరవేర్చబడుటకు ఇతరులు మనకు ఎలా

సహకరించారో అలాగే ఇతరులకు వారి దేవుని ప్రణాళికలు నెరవేర్చుటకు మనం సహకరించాలి. బృందంలో సభ్యులుగా ఉండుట వలన ఇతరులతోపాటు విజయపథంలో ముందుకు దూసుకెళ్లగలరు.

**67. మన కోర్సులో నేర్చుకున్న దానిలో నుండి సేవకుడు మందను కాసేవాని మనస్థత్వాన్ని కలిగియుండుటకు మరియు మంద యజమాని మనస్థత్వాన్ని కలిగియుండుటకు వ్యత్యాసం ఏమిటి?**

సేవకుడు మందను మేపే మనస్థత్వాన్ని కల్గియున్నపుడు అతడు సంఘం అంతటియొక్క పరామర్శను మరియు సంఘంలోని ప్రతి వ్యక్తికి తన కాపరిత్వాన్ని అందించుటలో నిమగ్నమైపోతాడు. అయితే మంద యజమాని మనస్థత్వాన్ని కలిగిన సేవకుడు ఇంకా గొప్ప దర్శనం గలవాడై ప్రజలు అందరూ సంఘము ద్వారా కాపరి పరామర్శ క్రిందకు వచ్చేలా బృందాన్ని ఏర్పాటు చేస్తాడు. యజమాని గొప్ప దృష్ఠిగలవాడై సంఘంలో ఇంకా ఏఏ పరిచర్యలు అవసరమో గుర్తించి, దానికి తగిన పరామర్శ ప్రణాళికలు పద్ధతులు కల్గి వాటిని నెరవేర్చుటకు నిర్వాహణ బృందాలను తయారు చేస్తాడు.

మంద యజమాని అక్కరగలవాడై సంఘంలోని ప్రజలందరూ అతని క్రింది సేవకుల ద్వారా కాపరిత్వపు అవసరాలు తీర్చుకొనునట్లు పనిచేస్తాడు. (చిన్న కూడికలు) ఈ విధంగా సంఘం సంఖ్యలో పెరిగినప్పటికి ప్రజలందరూ కావరి ద్వారా పరామర్శించబడుతూనే ఉంటారు. యజమాని సంఘంలోని అవసరాలను పనులను గుర్తిస్తే బృందాల్లో ఉండువారు మరియు పరిచర్య బృందాలు ఆపనిని పూర్తి చేస్తాయి. యజమాని ఆయా వ్యక్తులకు పనులు నియమించి వారిపై విచారణ చేసే విధంగా వారి వ్యక్తిత్వానికి మరియు స్వభావానికి తగిన విధంగా వ్యవహరించే సామర్థ్యాన్ని కలిగియుంటాడు. క్రైస్తవులు నిరంతరం సన్నద్ధులై పరిచర్య విభాగాల్లో నియమించబడే విధంగా యజమాన్ని చూస్తుంటాడు. క్రైస్తవులు వారి ఆత్మీయ వరాలు వినియోగించబడే విధంగా పరిచర్యలను మరియు అవకాశాలను యజమాని వారికి కల్పిస్తుంటాడు. ఈ విధంగా సంఘం సంఖ్యలో వృద్ధి చెంది సమాజంలో శక్తివంతంగా ఉంటుంది.

అయితే మందను మేపే వారు ఇతరులకు బాధ్యతలు అప్పజెప్పుటలోను పరిచర్య బాధ్యతల్లో ఇతరులను నియమించుటలోను విముఖంగా ఉంటారు. మందను మేపువారు సంఘములోని ప్రతివ్యక్తి అవసరాన్ని తానే వ్యక్తిగతంగా తీర్చాలని బాధ్యత తీసుకుంటాడు. మందను మేపు వారు వారికున్న సమయాన్ని మరియు బలాన్ని దీనిలో నింపేసి గొప్ప దర్శనం కలిగి ముందుకు వెళ్లరు. ఈ కారణం చేత మందను మేపు మనస్థత్వాన్ని గల సేవకులు చిన్న సంఘాలుగానే మిగిలిపోతాయి.

**68. గొడవలు జరుగుటకు కొన్ని ప్రధాన కారణాలు ఏమిటి?**

- బాధించుట, - తప్పుగా అర్థం చేసుకోవడం, - ఒప్పుకోక పోవడం.

**69. గొడవలు సద్దుమనుగుటకు చేయవలసిన కొన్ని పనులు ఏవి?**

- ప్రతి కారు దగ్గర అరవద్దు (మాటిమాటికి తప్పు చేసే వారిని ఎత్తిచూపవద్దు).

- మీ బాటిల్స్ జాగ్రత్తగా పట్టుకోండి. (గొడవలను సద్దుమనిగే ప్రయత్నం చేయండి మరియు విభజించే మనస్థత్వం గలవారితో మాట్లాడండి).

- ఇలాంటి విరోధమైన ఫలితాలను తెచ్చే సమస్యలు మరియు వ్యత్యాసాలను మన సంఘ దర్శనం గురించి చెప్పుట ద్వారా పరిష్కరించగలం.

- కొన్ని ప్రధానమైన గొడవలు తలెత్తినపుడు దానికి కారణమైన వారిని ఎదుర్కొనే ముందు సంఘంలో పరిపక్వత గల ఇతర క్రైస్తవులు సలహా తీసుకోవాలి.

- ఆలస్యం కాకుండా తొందరగా దేవుడు కోరుకున్న దానిని మనం చేయాలి.

- గొడవల పరిష్కారానికి ముందు ప్రార్థన - ఉపవాసం యొక్క ఆవశ్యకత.

- నాయకులముగా సంఘ సభ్యుల గొడవ పరిష్కారం కొరకు ఎలాంటి పదాలు వాడాలో దాని కొరకు ప్రభువును వెదుకుట చాలా ప్రాముఖ్యం.

- గొడవ గురించి మాట్లాడుతున్నపుడు బహిరంగంగా అందరిముందు మాట్లాడవద్దు. అలా చేస్తే నాయకులమైన మన విషయంలో ప్రజలు వేరే విధంగా ఆలోచిస్తారు.

- సంఘంలో ఇద్దరు లేక అధికుల మధ్య గొడవ జరిగినపుడు దాన్ని ఎలా పరిష్కరించాలో బైబిల్ స్పష్టంగా చెప్తుంది.

"మరియు నీ సహోదరుడు నీ యెడల తప్పిదము చేసిన యెడల నీవుపోయి, నీవును అతడును ఒంటరిగా నున్నపుడు అతనిని గద్దించుము, అతడు నీ మాట వినిన యెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి, అతని వినని యెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతిమాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరి నిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము. అతడు వారి మాటయు వినని యెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము, అతడు సంఘపు మాటయు వినని యెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము." (1 మత్తయి 18:15-17). 17వ వచనం స్పష్టంగా చెప్తున్నట్లుగా వ్యక్తిగతంగా ఎవరూ వారి సమస్యలు పరిష్కరించుకోలేరు లేదా ఇద్దరు ముగ్గురు సాక్షులతో సంఘపు పెద్దల యొద్దకు విషయాన్ని తీసుకువెళ్లాలి.

**70. గొడవలను ఆరోగ్యకరంగాను మరియు ఫలితాన్ని తెచ్చే విధంగా సహకరించే విషయాలు ఏవి?**

- వినుట మరియు సంభాషించుట :- ఇతరులు స్పందించుటకు అనుకూలంగా ఉండాలి. వివాహ సమస్యల మధ్యలో పచ్చ కార్డు చూపించాలి.

- గొడవ పరిష్కారమునకు మన సహాయమును గుర్తించాలి.

- సరైన సమయాన్ని ఎంచుకోవాలి (తొందర పడకూడదు). "పాలు తరచుగా వెన్న పుట్టును, ముక్కు పిండగా రక్తము వచ్చును. కోపము రేపగా కలహము పుట్టును." (సామెతలు 30:33).

- నిజమైన సమస్యను గుర్తించాలి (ముఖ్యమైన వాటినే దృష్టించాలి).

- వాస్తవాల్లోనికి రావాలి - తోకలను, ఉద్రేకాలను, అతిచేయడం లాంటివి వినకూడదు.

- ఇద్దరి అంగీకారం ఉండాలి. చర్చించాలి, ఇద్దరూ బాధ్యులే, మన విలువల విషయంలో రాజీపడకూడదు. - క్షమాపణను నేర్చుకోవాలి. - ఇతరులపై నమ్మకాన్ని తిరిగి నిర్మించాలి.

- ఆరోగ్యకరమైన సరిహద్దులను ఏర్పరచాలి. - అవతలి వ్యక్తితో అంగీకార నిశ్చయతను కల్పించాలి. - మంచిగా ఉండాలి. "రిలాక్స్".

మన తరుపున చేయవలసిన పైన చెప్పిన విధంగా చేసి ముందుకెళ్లాలి. మన తరుపు మాత్రమే మనం బాధ్యులము, మన పై బాధ్యత నిర్వర్తించాలి. (రోమా 12:18).

**71. నిరంతరం అద్భుతాల్లో జీవించునట్లు సహకరించగల విషయాలు ఏవి?**

- దేవుని పద్ధతుల్లో పనులు చేయాల్సిన ఆవశ్యకత. యేసు చేయమనిన పనిని మనం చేసినపుడు అసాధారణమైన కార్యాలు జరుగుతాయి. (యోహాను 2:1-11).

- దేవుడు పిలిచిన చోట ఉండడం (అక్కడే దేవుని ఆశీర్వాదాలు దేవునిదయ నిలిచి ఉంటాయి) (1 రాజులు 17:15).

- దేవుడు మన అవసరాలను అనేక విధాలుగా తీర్చగలిగిన సమర్థుడు. దేవున్ని ఒక పెట్టెలో పెట్టి ఉంచకూడదు. దేవుడు వివిధ రకాలైన మనుష్యులను వివిధ రకాల సందర్భాల్లో ఉపయోగించుకొని మన అవసరాలు తీరుస్తాడు. మన అవసరాలు ఎలా తీర్చాలో దేవునికి తెలుసు.

- మన ప్రణాళికలన్నింటిలోను దేవున్ని ముందుంచాల్సిన ఆవశ్యకత (మత్తయి 6:31-33).

- పరిశుద్ధాత్మ శక్తితో పరిచర్య చేయవల్సిన ఆవశ్యకత (1 థెస్సలోనికయ 1:5).

- మన ప్రతి అవసరమును దేవుడు తీర్చునట్లుగా నిరంతరము మనము ఆయన యందు విశ్వాసముంచాలి. మన ప్రతి అవసరమును దేవుడు తీర్చునట్లుగా మనం ఆయన వైపు కన్నులెత్తాలి. (ఫిలిప్పి 4:6, ఫిలిప్పి 4:19).

- మన జీవితాల్లో దేవుని చిత్తాన్ని ఎరిగి విశ్వాసంతో దేవునికి ప్రార్థన చేయుట (1 యోహాను 5:14-15). దేవుని సమయం ఎల్లప్పుడు సంపూర్ణమైనది. మన ప్రార్థనలకు జవాబు రావడానికి ఒక్కోసారి ఆలస్యం అవుతుంది.

**72. మన జీవితంలోను పరిచర్యలోను మనం సమర్పణ కలిగియుండాల్సిన విషయాలు ఏవి?**

- ప్రభువు కొరకు ప్రత్యేకించబడిన జీవితాన్ని జీవించుటకు సమర్పణ. (లూకా 9:23-24) (యోహాను 12:24-26). - మన పట్ల దేవుని చిత్తాన్ని నిరంతరం నెరవేర్చుటకు సమర్పణ (ఎఫెసీ 5:15-17). - ఆత్మచేత నడుస్తూ నిరంతరం పరిశుద్ధాత్మ చేత నడిపింపబడుటకు సమర్పణ. (యోహాను 16:13). - నిరంతరం దేవుని వాక్యమును ధ్యానించుటకు సమర్పణ. నిరంతరం దేవుని వాక్యాన్ని ధ్యానించుట ద్వారా మనస్సును నూతనపరచి దేవుని రాజ్యపు మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలి. (యెహోషువ 1:8). - ప్రార్థన మరియు ఆరాధన జీవితాన్ని జీవించుటకు సమర్పణ. (1 థెస్స 5:17) (కీర్తన 63:1-5). - ఇతర పరిపక్వత గల క్రైస్తవుల పట్ల జవాబుదారితనం కల్గియుండాలి. (1 పేతురు 5:5). ఆలోచన కర్తలు అనేకులు ఉండుట వలన అక్కడ జ్ఞానం ఉంటుంది. (సామెతలు 11:14) మనం ఒంటరిగా మిగిలిపోకూడదు. - మనుష్యులను సంతోషపరిచే వారముగా కాకుండా దేవున్ని సంతోషపరచుటకు సమర్పణ కల్గియుండాలి. - విధేయత గల జీవితాన్ని జీవించుటకు సమర్పణ కల్గియుండాలి. (సామెతలు 3:5-6) (యెషయా 1:19). - దేవుడు చేయుటకు

మనల్ని పిలుపునిచ్చిన దాన్ని నెరవేర్చుటకు వెనుక తీయకుండా సమర్పణ. (గలతీ 6:9). - సాత్వికముతోను మరియు దేవుని యందు తగ్గించుకొనే వ్యక్తిత్వంతోను నడుచుటకు సమర్పణ (యాకోబు 4:10). - నేర్చుకొనగలిగే ఆత్మను కలిగియుండుటకు సమర్పణ. (సామె. 19:20) (సామె. 23:12) (సామె. 9:9). - ఇతరులను అన్ని వేళల్లో ప్రేమించుటకు సమర్పణ. (కొలస్సీ 3:14) (1 కొరింథి 13వ అధ్యాయం).

**73. మన జీవితాల్లో దేవుని ఉద్దేశ్యాలు నెరవేర్చబడవలెనన్న ఎడతెగని సమర్పణ ఎందుకు అవసరం?**

- శత్రువు నిరంతరం మనపట్ల దేవుని ఉద్దేశ్యం జరుగనీయకుండా కృంగదీస్తూ, దారి తప్పిస్తూ ప్రయత్నించే ఆత్మీయ పోరాటంలో ఉన్నాము కనుక. (1 పేతురు 5:8-9) (యోహాను 10:10) (మార్కు 4:15-19).

- మనపట్ల దేవుడు కలిగియున్న ఉద్దేశ్యమే శ్రేష్ఠమైనది. (ఎఫెసీ 2:10) (యెషయా 55:8-9).

- మనము దేవుని ప్రణాళికను సంపూర్ణ హృదయంతో వెంబడించినపుడు మనం బహుగా ఫలిస్తాము. (మార్కు 4:20).

- క్రీస్తు శరీరంలో మనందరం ఒకరికొకరము అవసరము. (1 కొరింథి 12:12-31). మనపట్ల దేవుని ఉద్దేశ్యాలు మనం వెంబడించినపుడు ఇతరులు కూడా దేవుని ప్రణాళికను తెలుసుకొని వాటిని నెరవేర్చుకొనుటకు సహకరించగలము.

- మన జీవితంపట్ల దేవుడు కల్గియున్న ప్రణాళికలో మనం నిలిచి ఉన్నపుడు మనం నిరంతరం పరలోకములో ధనమును సమకూర్చుకుంటున్నాము.

- ప్రభువు కొరకు మనం చేసిన వాటికి ఒక రోజున మనం ప్రతిఫలం పొందుతాము. (మత్తయి 16:27) (1 కొరింథి 15:58).

- మన జీవితాల్లో దేవుని ప్రణాళికను వెంబడించినపుడే నిజమైన సంతోషం మరియు అర్థం చేకూరుతాయి. (మత్తయి 25:14-23).

- ఈ లోకములో నిత్యత్వపు మార్పులు తీసుకురావడానికి మనకి ఒకే ఒక జీవితం ఉంది (మత్తయి 6:19-21).

- దేవుడు మనల్ని పిలిచిన పిలుపులో సమర్పణ కలిగియున్నపుడు జీవితంలో ఎదురయ్యే శ్రమలకు బలంగా నిలబడగలము. మార్గములేని చోట దేవుడు ఎల్లపుడు మార్గమును ఏర్పాటు చేస్తారు. దేవునికి అసాధ్యమైనది ఏదియులేదు. (లూకా 1:37).

- మనం ఇతరులకు మాదిరిగా ఉంటాము మరియు మనపట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికలు క్రమక్రమంగా నెరవేర్చబడతాయి. (ఎఫెసీ 3:20) (1 తిమోతి 4:12).